UNIVERSAL LIBRARY
OU_206169
UNIVERSAL LIBRARY

OUP—730—28-4-81—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T294'592 L75B Accession No. 11536

Author [illegible]

Title [illegible] 1927.

This book should be returned on or before the date last marked below

శ్రీ

బసవపురాణము.

వచనకావ్యము.

ఇది

శ్రీమదపర కాళిదాస కవిగురు సమస్తాగమ సర్వతంత్ర
స్వతంత్ర్యాద్యనేక బిరుదాంకితులగు,
బ్రహ్మశ్రీ పూడిపెద్ది లింగమూర్తి పంతులుగారిచే
వ్రాయబడినది.

శ్రీశైల సింహాసనాసీన పత్స్యకాంత భగీ శ్రీహత్తినీ పట్టద,శ్రీమ
ద్రాజా సిద్ధలింగదేవర దేశికసార్వభౌమ స్వాములవారి ప్రియ
శిష్యుడును శైవసిద్ధాంత శాస్త్ర కార్యదర్శి గార్న
శ్రీమద్భ్రమరాంభా వరప్రసాద విహారులగు
కాళహస్తి వీరయ్య దేవర గారి
పుత్రుడు తమ్మయ్య దేవరగారిచే
ప్రచురింపబడి,

మొదటికూర్పు 1,000 ప్రతులు.

శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.
రాజమహేంద్రవరము
1927

రిజిష్టర్ కాపీరైటు] [వెల 2—0—0.

పీఠిక

పాఠక మహాశయులారా!

బసవపురాణమను నుత్కృష్టగ్రంథమును తొల్లి పాలకురికి సోమనాథుడను కవిపుంగవుడు ద్విపదకావ్యమున రచియించెను. తదుపరి పిడపర్తి సోమనాథ కవి దానినే మాతృకగా గొని యేడాశ్వాసముల పద్యకావ్యముగా విరచించెను. ఈ గ్రంథరాజములు రెండును కర్ణాట కవులచే విరచింపఁబడియుండుటచే కర్ణాటపద విస్తారమైయుండి మన యాంధ్రులకంత యుపయుక్తము కానందున ఆంధ్రపాఠకులకు సులభగ్రాహ్యమగుటకై మే మీగ్రంథమును బ్రకటించియున్నాము. ఇట్టి యుత్తమగ్రంథమును రచియించి సర్వస్వామ్యసంకలితముగ మాకొసగినను ఉభయభాషాకోవిదులును, సుప్రసిద్ధ కవితాధురీణులు నగు శ్రీ పూడిపెద్ది లింగమూర్తిపంతులుగారికి మా వినయపూర్వక వందనము లర్పించుచున్నాము. వీరశైవుల ఆదరాతిశయముల ననుసరించి యింక నిట్టి యుత్తమగ్రంథములఁ బ్రకటింపనెంచి భక్తవరుల ప్రోత్సాహమునకై యెదురుచూచుచున్నాము.

ఇట్లు,

కాళహస్తి తమ్మయదేవర.

విషయసూచిక

నెం.		పుట
1	నారదుడు శివునకు లోకవార్త లెరిగించుట	2
2	నందికేశ్వరుని భూమిపై నవతరించుటకుఁ బంపెదనని నారదునకు శివుడు చెప్పుట	3
3	పార్వతి శివుని నందికేశ్వరునకు, దనకు, గల భేదత్వమునకు కారణమడుగుట	3
4	నందికేశ్వరునకు, దనకు, గలయా భేదత్వమునకు గల కారణంబు, శివుడు పార్వతికి జెప్పుట	4
5	శిలాద ఋషి వృత్తాంతము.	4
6	ధర్మదేవత వృషభ రూపమున జనించుట	5
7	నంది శిలాదునకు, పుత్రుఁడై, జనించుట	5
8	శివుడు బ్రహ్మాది దేవతలతో నందికేశ్వరుడు బ్రత్యక్షమైవరము లొసంగుట	8
9	మండ్రింగి మాదిరాజు కథ	10
10	మాదమాంబ నంది నోము నోచుట	11
11	మాదమాంబ గర్భవతి యగుట	12
12	నందికేశ్వరుడు మాదమాంబకు స్వప్నమునందు సాక్షాత్కరించుట	14
13	శ్రీ బసవేశ్వరుని యవతారఘట్టము	15
14	బసవనకు జాతకర్మ నామకరణంబులు	17
15	బసవన్న యుపనయన మక్కరలేదనుట	18
16	తండ్రి కుమారున కుపనయన మవశ్యకర్తవ్యమని చెప్పుట.	19
17	బసవన్న భక్తిమార్గమునకు బ్రాహ్మణ్యంబునకు గల భేదము తండ్రికి జెప్పుట.	20
18	బసవన్న తండ్రికి శంభ క్తిప్రకార మెరిగించుట	22
19	బసవన్న వివాహము	23
20	బసవేశ్వరుడు తన గురువును దరిశించుట.	25
21	బసవేశ్వరునకు గురువు హితోపదేశించుట	27

—*ద్వితీయాశ్వాసము*—

22	బిజ్జలరాజు బసవేశ్వరుని బిలువనంపుట.	33
23	మంత్రులు బసవేశ్వరు నామంత్రముఁ జేయుట.	34
24	బసవేశ్వరుని ప్రధానమంత్రిగా నభిషేకించి యూరేగించుట.	35
25	బసవేశ్వరుడు శివభక్తిని శాసనరూపముగా జేయించుట.	37
26	చెన్నబసవన్న చరిత్ర.	42
27	చెన్నబసవన్న శివభక్తుల గారవించుట.	43
28	అల్లమప్రభువు బసవేశ్వరునిజూడవచ్చుట,	44
29	అల్లమప్రభువునకు బసవన్న షోడశోపచార పూజఁ జేయుచుండుట.	45
30	బసవేశ్వరుడు ప్రభువును స్తుతిచేసి ప్రమథగణంబుల కీవృత్తాంతంబు చెప్పుట	49
31	బసవేశ్వరుఁ డల్లమప్రభువు, నీశ్వరునిగా నుతించుట	53
32	బసవేశ్వరునకు శివుడు వరములిచ్చుట.	53

33 వంకాయలు లింగాయలగుట 55
34 కుంచము శివలింగ మూర్తియగుట 55
35 మేకపెంటిక లింగమగుట 56
36 జొన్నలరాశి లింగాకారమగుట 57
37 జొన్నలంపి ముత్యములగుట. 58
38 గొడ్డుటావున బాలురాటను బత్రియదీసిన భక్తుడు 58
39 సంగమేశ్వరస్వామి, బసవేశ్వరుని మూడువకన్ను వేడుట 60
40 బసవేశ్వరులు, శివునివంచించి, నుతిసేయుట 61
41 బిజ్జలరాజునకు, బసవేశ్వరుడు తనప్రభావముజూపుట 63
42 సిద్దరామకృతి కథ 65
43 సిద్దరాముని కైలాసమునకేగుట. 67
44 శివుడు సిద్దరామునకు, బసవేశ్వరునిజూపి అతని ప్రభావమున్యశింపుట 69

—*తృతీయాశ్వాసము*—

45 బసవనిత్యోగమున కోర్వక తోడిమంత్రులు రాజునకుచెప్పుట 73
46 జంగమ విటుండొకండు తన లంజకొరకు బసవేశ్వరుని భార్య గట్టిన పట్టు
పుట్టంబడుగును ... 75
47 బసవేశ్వరులు తన భార్యకట్టిన పటుపుట్టము జంగమునకిచ్చుట 76
48 సంధ్యాకాల శివపూజ 77
49 ముగ్దసంగయ, కథ 78
50 ముగ్దసంకయ, బసవేశ్వరునితో, తానుచేసిన శివపూజ విధానము జెప్పుట 81
51 చెన్న బసవన్న, బసవేశ్వరులతో నిష్ఠి భక్తుల గూర్చి ప్రసంగించుట 82
52 బసవేశ్వరులవారు చెన్నబసవని కిరువ్రిపసుపతి వృత్తాంతమును చెప్పుట. 82
53 సక్రియవారికథ 85
54 బిజ్జమహాదేవమ్మకథ 86
55 గొడగూబకథ. 89
56 దీపకదలియూరుకథ. 91
57 నాట్యసమిత్తాండి కథ. 98
58 కాళహస్తి కన్నప్పకథ 99
59 సకలేశ్వర మాదిరాజుకథ 105

4 వ ఆశ్వాసము.

60 మడివాల మాచయ్యకథ 111
61 ఇరువత్తుని వృత్తాంతము 115
62 బాపూరు బ్రిమ్మయ్య కథ. 116
63 బిజ్జనరాజు మాదయ్యను చెరను బొందుట 119
64 బసవన్న మాచయ్యను చెరను బొందుట. 121

65	శంకర దాస్య కథ	123
66	జగదేవకమల్లు శంకర దాసును శోధించుట	124
67	జేవర దాసయ్య శంకర దాసయ్య ప్రీతుండగుట	125
68	నిమ్మవ్వ కథ	126
69	శిరియాల కథ	127
70	మృతుడయిన శ్రీయాళ సుతుండు బ్రతుకుట	132
71	నిమ్మవ్వ తన సుతుని జంపుట	134
72	నిమ్మకు శివుడు ప్రత్యక్షమగుట	135
73	నరసింగసైనారు కథ	136
74	హోయుదుని కథ	138
75	మరుదుంతుని కథ	145
76	భానుని కథ	149
77	కరికాల చోడుని కథ	150
78	వేనుమూర్తి కథ,	151
79	కడవలనంచి కథ	151
80	గుగ్గుల కలియారు కథ	152
81	హరిపాలుని కథ.	152
82	అడిభర్త నయనారి కథ	153
83	వేదాదినాథుని కథ	154
84	చేదివల్లభుని కథ	155
85	హరియూరు చోళుని కథ.	155
86	కలియంచిన యనారు కథ	155
87	యిరువదండి కథ.	156
88	దంగుల మారయ్య కథ	157
89	గణసాలుని కథ	157
90	కుమ్మరిగుండయ్య కథ	158
91	పూసల నరయనారి కథ.	160

—*పంచమాశ్వాసము*—

92	కిన్నర బ్రహ్మయ్య కథ	163
93	కలకేత బ్రహ్మయ్య కథ.	172
94	మోళిగ మారయ్య కథ	176
95	కన్నడ బ్రహ్మయ్య కథ.	179
96	ముసిడి చౌడయ్య కథ.	183
97	సురియ చౌడయ్య కథ.	189
99	తెలగా బొమ్మయ్య కథ	191

99 తిరునావుక్కరశుకథ 195

—*ఆరవ ఆశ్వాసము*—

100 యోగాంత రామయ కథ 198
101 ఇరువదాంధారికథ 202
102 పల్లవరాయనకు పార్వతితాళిచ్చిన కథ 202
103 నిమ్మమారునికథ 208
104 సామ్య తొండనకథ 211
105 కాపూరి బొమ్మయ్య కథ 213
106 కేవర దాసయ్య కథ 214
107 నాచి దేవయ్య కథ 226
108 సోమన్న కథ 227
109 డైబకవ్వ కథ 229
110 తిలకవ్వ కథ 231
111 షట్పలదేవు బాబయ్య కథ 235
112 బసవేశ్వరులవారు బిజ్జలరాజునకు గంటకర్ణాది శివభక్తు చరిత్రంబు చెప్పుట 240
113 శిరిశంకరయ్య కథ 243
114 శివశంకయ్య కథ. 243
115 శంకరదాసయ్య ప్రశంస. 248

—*సప్తమాశ్వాసము *—

117 శివ నాగయ్యగారి కథ 265
118 కల్లి దేవయ్యగారి కథ 268
119 చిబ్బాచయ్యగారి కథ. 270
120 మాదరదూడయ్య కథ. 273
121 ఉద్భటాఖ్యుని కథ 275
122 డోహార కక్కయ్య కథ 277
123 జోగిదేవయ్య కథ. 179
124 గుడ్డవ్వ కథ 281
125 భక్తులు విషాస్వాదన కథ 285
126 గజదేవుని కథ 287
127 ఏలేశ్వర కేతయ్య కథ, 291
128 సవరద నాగరయ్య కథ 292
129 మల్లయ్య మరువయ్య కథ 296

సంపూర్ణము

శ్రీమదుమామహేశ్వరాభ్యాం నమః

శ్రీ

బసవపురాణము.

వచనకావ్యము.

శ్రీమదనంతకల్యాణభాజనంబై, భూజనంబుల - కాశ్చర్యజనకంబగు దేవభూమియందు నానావిధపుష్పఫలంబులతో నతిశయించువృక్షజాలంబులు గలిగి, లతాగుల్మవితానంబుల నుల్లసిల్లుచుఁ బార్వతీపరమేశ్వరులకు విహారయోగ్యంబు లగు క్రీడోద్యానవనబహుళంబగు కైలాసంబను ప్రసిద్ధికెక్కిన పర్వతరాజంబొకటి కలదు. అందొకనాఁడు పార్వతీసహితుండైన పరమేశ్వరుఁడు నందీశభృంగీశాదిప్రమథగణపరివేష్టితుఁడై లోకోపకారార్థంబుగా వామాంకంబున నున్న కాత్యాయనీదేవి యడుగుఁ బ్రశ్నంబుల కుత్తరంబు నిచ్చుచున్న యవసరంబున శారదనీరదప్రభాభాసమానుండగు నారదమహా మునీశ్వరుండు శివుని దర్శింపనేఁగి యంజలిఘటించి నిలుచున్నతఱి నంబికానాథుండు తన చంద్రబింబాంబకంబు నందలి యపాంగదృష్టి నిలిపి కరుణాతరంగితాంతరంగుండై యాతని నిలువెల్లఁ దిలకించుచుండ నాత్మేశునభిప్రాయంబెఱింగి సమయజ్ఞయగుట నప్పరమేశ్వరి చేసన్ననారదు నిటురమ్మని యామంత్రణంబుసేయ నాతండభవునికి సమీపవర్తియై నిలుచున్నంజూచి స్వామియాతని ననూనయించి "వత్సా! లోకత్రయం

బున స్వేచ్ఛా విహారివగుని ననాలోక్యంబు [illegible] భావ్యంబునగు స్వర్గం బొక్కటియు లేదుగాన భూలోకంబు నందలి విశేషంబుల నామూలాగ్రంబులుగా నాకెఱింగింపుమని యానతిచ్చుటయు నాదేవముని వర్యుండు చేతులు జోడించి యూర్ధ్వాపతితో నిట్లని విన్నవించె.

శ్రీనారదుఁడు శివునకు లోకవార్త తెలియించుట.

దేవా! దేవుల కెల్లనాదిదేవుండవు నీవ కావె నీవలననే గదా యీ నకల చరాచర జంతుజాలంబుచే నొప్పుచున్న స్థావర జంగమాది భూతప్రపంచంబుల సృష్టిస్థితిలయంబులు జరుగుచున్నవి నీ సోమసూర్య నేత్రంబుల జగంబు లుద్భవిల్లుచున్నవి. నీవు సర్వదాయీ రెండు కన్నులు తెఱచియే యుంచుదువు వానివలననే సస్యౌషధ్యాదు లుద్భవించి భూతదేహంబులం బెంచి జీవాభివృద్ధిఁ గావించుచున్నవి నీ వగ్నినేత్రంబున లోకంబుల నీక్షించితివేని, బరాత్పరా, యేమిచెప్పుదు. సమస్తభూత ప్రపంచంబును బంచత్వంబు నొందుట యేగాక భస్మరూపాత్రవశిష్టంబగును. ఇట్టి మహానుభావుండవగు నిన్ను భజింపని వారెవ్వరు? ఏలోకంబునఁ జూచిన నీభక్తులే. అన్నిటికన్న భూలోకమున నీభక్తి యధికంబు. ఎక్కడఁ జూచిన నీయాలయంబులే వానిలో నెల్ల నీలింగాకార దైవత విగ్రహములే నీభక్తి చిహ్నంబు లేని యంగంబును నీనామస్మరణంబు లేని వదనంబును గల మానవుం డొక్కండును లేఁడు. ఐనను, అనాదియగు నీమతంబు భూలోకంబున నింత యభివృద్ధి దశయందుండఁగాఁ బ్రకృతమున, నో భూతేశా! ఏమికారణమునమో యది యడుగంటినది. నిత్యనకాల శివపూజాధురంధరు లెందునుఁగానరారు. కొందఱు భక్తులవలెఁ గనఁ బడుదురు గాని వారే దేవునారాధింతురో తెలియదు వారొకరికి బోధింపరు, ఇతరుల బోధలకుఁ జెవియొగ్గరు మఱి కొందఱు కేవల వీరశైవులు తమ యఱువది నాలుగు వేళల శివపూజలందు మునుంగుచు మౌనముద్ర దాల్చి

యతిగురులతో మాటాడకుండుటచే నీమతబోధకులు లేరు ఇట్టి సమయమున దేవా! నీవు భూలోకమున నవతరించి మతోద్ధారకుడవై మతబోధ సేయుచు నీదైవబలంబున లోకములోని మూఢులకును వితండవాదులకును గొన్ని ప్రత్యక్షప్రమాణములు గనపర్చుచు నమానుషకృత్యంబులం గొన్నిం జేసి ప్రజలకు నమ్మకము బుట్టింపవేనిం గొలంది కాలంబున బౌద్ధమత ప్రచారకుల దాడికినోడి నీమతము రూపుమాయునని నాకు భయంబు గలుగుచున్నది. కావున వేగ జనింపవయ్యా యని వినమితోత్తమాంగుండై విన్నవించెను

నందికేశ్వరుని భూమిపై నవతరించుటకుం బంపెనని శివుండు నారదునకుం జెప్పుట.

అది విని భగవంతుండగు పరమశివుండు "నారదా! నీవిట్లు విచారింపకుము నాకును నందికేశ్వరునకును భేదమించుకయును లేదు, నేనాతని భూలోకమున నవతరింపుమని చెప్పియుంటిని అతండును మదీయాంశంబున మానవరూపంబున జన్మించి నామతంబు నుద్ధరింపం గలవాండు" అని నారదునికిం జెప్పిన వాక్యంబులు విని యంబికాదేవి స్వామి కిట్లనియె

పార్వతి శివుని నందికేశ్వరునకుం దనకుంగల యభేదత్వంబునకుం గారణము నడుగుట

ప్రాణనాథా! నందికిని మీకును నావంతయును భేదము లేక మీరిద్దఱొక్క రూపులరని యీదేవమునితో నానతిచ్చితిరి. భక్తులకును మీకును సారూప్యసంబంధముండుటం జేసి వారికిని మీకును భేదము లేదని నేనెఱుంగుదును. మీయగ్రభక్తుండును ప్రమథగణాధినాథుండునగు నందికిని మీకునట్టి యభేదసంబంధమేనా మఱియొక హేతువేమైన నున్నదా యని యడిగెను అదివిని యీశ్వరుడు "దేవీ! నీ సంప్రశ్నంబులెల్లపుడును లోకోపకారార్థములు,

నందికేశ్వరునకుఁ దనకుఁ గలయభేదత్వమునకు వేఱుకారణంబు శివుఁడు పార్వతికిఁ జెప్పుట

ఇందుమూలముగ లోకమునకింకొక దేవరహస్యము వెల్లడి కాఁగలదు. నందీశునకును నాకునుఁ గల యభేదమునకు నొక పూర్వ వృత్తాంతము గలదు. అదివినిపించెద నాకర్ణింపుము" అని నారదుఁడు వినుచుండఁ దత్పూర్వచరిత మిట్లని చెప్పఁదొడంగె.

శిలాదఋషి వృత్తాంతము

ప్రేయసీ! పూర్వకాలమునందు శిలాదుఁడను నొక మునిశ్రేష్ఠుండు గలఁడు. అతం డతిఘోరముగ నన్నుఁ గూర్చి శ్రీశైల నైఋతి దిగ్భాగమునఁ గందమూలాదుల భక్షించి, చంద్రకిరణ గ్రహణంబున జఠరాగ్నినిఁ జల్లపఱచుకొనుచు నితరాహారములు లేక యావగింజ లంతటి చిన్నచిన్న రాళ్లె తనకాహారముగాఁ గలవాఁడై మూఁడుకోట్ల సంవత్సరములు తపంబొనరించెను. అట్టి తపంబునకు నే మెచ్చి యతనికిఁ బుత్రసంతాన వాంఛ దప్ప నితర కోరిక లతని మనంబున లేవని నేనెఱింగిన వాఁడను గనుక, ప్రత్యక్షదర్శన మిచ్చి వరంబుఁ గోరుకొమ్మంటిని. అంత నతండు దేవా! నీదివ్యదర్శనం ప్రాప్తించిన వరంబుకంటె నింకేమియున్నది. ఐనను వరదుండవగు నీవడుగుమని యాదేశించి నపుడు నే నూరకుండఁ గూడదు. నన్ననుగ్రహింప దలచితివేని నీయం దచలనిశ్చల భక్తిగల పుత్రరత్నమునకు నాకుఁ బ్రసాదింపుము. కాని, యోపరమేశ్వరా! నీవొసంగు కుమారుండు నీభక్తి లేనివాఁ డయ్యెనేని వానిం దక్షణము తలద్రుంచి చంపివేతును. అప్పుడు నీవడ్డుకొనినను విడువను. నీకిష్టమైన నిట్టివరం బొసంగుము. కాదేని నీవచ్చినత్రోవన యరుగుము. నాతదిపోతు నేనుండెద." అనుటయు నేను భావమాత్రమున నతికుతూహలుండనై "తథాస్తు" అని మఱలివచ్చి యెవ్వాని వీనికి సుతుఁగా నంపుదునని యోచించుచుంటిని. ఇట్లుండఁ దొల్లియుం

ద్వాది దేవతలును స్వర్గంబును దేవముని పుంగవులును లేని కాలమందు నాముఖంబున జనించి వృషభరూపమున సమస్త

ధర్మదేవత వృషభరూపమున జనించుట

లోకముల సంచరించు ధర్మదేవత కృతయుగంబున నాలుగు కాళ్ళతోను, త్రేతను మూఁడు పాదములతోడను, ద్వాపరంబునఁ జరణద్వితయంబుతోడను, కలివేళ నొంటికాలితోను సంచరించుచు నాయాయుగంబుల ధర్మాధర్మంబు లెఱుంగుచు నాకు నెఱింగింపుచు నావాహనంబై నన్నుం గొలిచియుండు నందిం గని, "యోనందీ! నీవు శిలా

ఈశ్వరుఁడు నందిని శిలాదునకుఁ బుట్టఁగాఁ జనుమనుట

దుఁడను మునికి నందికేశ్వరుఁడను నామంబునఁ బుత్త్రరూపంబున జనింపుము అతఁడు నన్నుఁ గూర్చి ఘోరతపంబు సేసెను నాయందు నిశ్చలభక్తిగల సుతుండు వృషమానుఁడని మపేక్షించెను అట్టిసుతుఁడవు నీవయగుదువుగాని యొరులు గానేరరు నీనిందుల కొడంబడని వాఁడు నేనయతనికిఁ బుట్టవలసి యున్నది" అనునంతలో నాతం డతిప్రీతుండై మహాప్రసాదంబని "దేవా! మీయాజ్ఞ నెన్నఁ జేని మీఱితినా? ఇఁక మీఱుదునా. నీయాజ్ఞానుసారంబుగా నతనికిఁ బుత్త్రుఁడనై జనించెద" నని తత్క్షణమున నే యాయాదివృషభంబగు నావాహన ధర్మదేవత శిలా

నంది శిలాదునకుఁ బుత్త్రుఁడై జనించుట

దునకు నందికేశ్వరుఁడను నామంబునఁ బుత్త్రుఁడై ప్రభవించె ఇట్లు దయించిన యానందికేశ్వరున కేమి సెప్పుదొనగాత్మజా, పుట్టువుతోడనే నాయందలి నిశ్చలభక్తయుఁడయించె. భక్తికిముందే పూర్వజ్ఞాన సంపన్నుఁడయ్యెను వేదవేదాంగపారంగతుఁడయ్యెను. గురుబోధ లేకయే తన కుఁదానే సమస్తధర్మంబుల నెఱింగి సంపూర్ణ శివజ్ఞాన పరిపూరిత మనస్కుఁడై శివాచారధురీణుఁడై యఖండిత శివపూజాపరత్వమున శివనిష్ఠాగరిష్ఠుండయ్యె ఇట్లుండి కొండొకకాలంబునకు నందికేశ్వరుఁడు దపం

బాచరింపం గడంగి హేమంతకాలంబునఁ బారుచున్న యేళ్లయందును నిర్మల శీతలజలోపేతంబులగు వారిపూరిత జలాశయంబులను జానుద ఘ్న కంఠదఘ్నంబులుగా నిలుచుండియు, మండువేసవిని బంచాగ్నిమ ధ్యంబునను శుష్క పర్ణ వాతాంబు భక్షణంబున క్షుదుపశమనంబుఁ గా వించుకొనుచు నేకాగ్రదృష్టిని పాదాంగుష్ఠంబున నిల్చి యుగ్రతపం బా చరించుచుండె. వానితపోగ్నిచే నుద్భవించిన ధూమజ్వాలలు లోకంబు నాక్రమించి దహింపంగడంగుటయు బ్రహ్మాదిదేవతలును దిక్పాలురు ను దేవమానవమునులును గైలాసంబున కరుదెంచి శివసూక్తంబులను బరమేశ్వరుండ నగు నన్ను స్తుతించిన నేను ప్రత్యక్షమై "యో దేవత లారా! యోమునులారా! మీయాగమనంబునకుఁ గారణం బే నెఱుంగు దును నందికేశ్వరుని యుగ్రతపంబునకు మీరెల్లరు వెఱచి తన్నివృ త్తికై నన్నుఁ బ్రార్థింపవచ్చినవారు. వానితపస్సునకుఁ గారణంబు నాకుఁ దెలియును వానికి బ్రహ్మవిష్ణ్వాదిదేవులక్కఱ లేదు తనకిచ్చెదనన్న నాపదవినైన నొల్లఁడు. వానియభిమతం బెఱుంగుదును ఈక్షణంబు న మీతోడనె నేఁగుదెంచి వానితపంబుఁ లోకంబులకు శాంతిగా వింతును పదం" డని చెప్పుచు నారదమహామునియుఁ దోడరా నిఖిల

శివుండు బ్రహ్మాదిదేవతలతో నందికేశ్వరునకుఁ బ్రత్యక్షమై వరంబొసంగుట.

ప్రమథగణసమేతుండనై యేఁగి నందికేశ్వరునకుఁ బ్రత్యక్షంబగుటయు నాతండు పరమహర్షోత్కర్షుండై సాష్టాంగనమస్కారము సేసి పులకితనిజత నూరుహుండై "స్వామీ! శివా! శంకరా! త్రిపురాసురసంహారీ! దక్షా ధ్వరధ్వంస! పార్వతీమనఃప్రియా! గజచర్మాంబరా! చంద్రశేఖరా! నాగ భూషణా! గంగాజటాజూటా! కపటకైలాటా! భక్తమనోభీష్టఫలప్రదాయ కా!" యని యనేకభంగుల స్తోత్రము సేసిన నేను సంతసిల్లి "నందీ! నీకుఁ గోరినవరము లిచ్చుటకు వచ్చితిని. కోరు" మంటిని. అంతనా నందికేశ్వరుఁ

డిట్లనియె. "దేవా! దేవతలకైన నలభ్యంబగు నీనిజరూపదర్శన మీరాయ ల్పతపంబున నొందఁజాలితి నాజన్మము సార్థకమయ్యెను. నాతపమ్ము పారము నొందెను నాకు మఱి యేవరంబు నక్కఱలేదు ఒక్కవరమేచాలును. అదియేమనిన, నీ దర్శనముల దు విశ్వలభక్తి నామనంబునఁ జిరంబుగా సర్వకాలసర్వావస్థల యందును నాటుకొని యుండెడవలె ననుటయె ఇంతకన్న మఱివరము లేల? ఇతరవరములు పదివేలు, పదిలక్షలు, పదికోట్లు, లెక్కలేల యసంఖ్యాకములైన నీవరంబునకు సాటిగావు." ఇట్లుపలికెను నందిముద్దుమాటలకు నాకపరిమితసంతోషము కలిగి యుబ్బితిగాత్రస్పర్శ సర్వదా నాకుఁ గావలె ననియెడి కుతూహలంబునఁ దాను తొలిజన్మంబున నాకు వృషభరూపంబున వాహనం బగుట నాతనికెఱింగించి తద్రూపమున నే వాహనముగా నుండుమని యంగీకరించితిని మఱియుఁ బూర్వజ్ఞానసంపన్నుండై వృషభరూపవాహనం బవును దేవరూప ప్రమథగణాధిపతివినై యుండు" మని యాశీర్వదించితిని. అంతబ్రహ్మాదిదేవతలు నన్ననేక విధంబులఁ గొనియాడి నిజనివాసంబుల కరిగిరి నారదముఁడొక్కఁడు మాత్రము నాయొద్ద నిలిచియుండెను. అది నీ వెఱుంగుదువు. నందికేశ్వరుఁడు తపస్సుసేసిన ప్రదేశమునకు నందిమండలమనిపేరు అచ్చోటఁ సంభవించు ప్రతిజీవికి నేను మోక్షంబ నపేక్షితంబుగా నొసంగెదను. ఈనందిచరిత్ర మెవరేని లిఖించి పూజించినను భక్తిశ్రద్ధలతోఁ జదివినను విన్నను, అట్టివారికి మనశ్శుద్ధియు, నాయుర్వృద్ధియు, నిర్మలబుద్ధియు, భక్తిసంసిద్ధియుఁ గలుగును. అనియిట్లు భక్తచే నుతింపఁబడిన నందికేశ్వరువృత్తాంతంబంతయు విని పార్వతియమందానందంబునొంది యాతనికిట్లనియె "హృదయేశ్వరా! నంది మిమ్ముఁ గూర్చి సేసిన ఘోరతపంబునకు మెచ్చిమీ రాతనికి మీ సారూప్య మిచ్చుటయేగాక సదాతద్గాత్రస్పర్శ కలుఁగునటుల వాహనంబుగా నంగీకరించితిరి సర్వదా మీశరీరమును దనశరీరము

నొకదానినొకటి స్పర్శించుకొనుచుండుటచే మీరిద్దఱు నేకదేహులరని స్పష్టపడుచున్నది దానంజేసిగదా మీరును నాతనికిని భేదములేదని తొల్లి మీరానతిచ్చితిరి. దానికాశ్చర్యమేమి యిప్పుడునాకుఁగల మీయభేదభావంబునందుల సందియంబువాసెను.' అనిపార్వతి యనునంతలో భగవంతుఁడు నారదునిఁ జూచి "నారదా! నందికేశ్వరు నుదంతంబంతయుఁ వింటివా" యనియడిగెను అందుకునారదుండును "స్వామీ! సాంబసదాశివా, మహాదేవా, మీమహిమ మేమనికొనియాడుదు మీరానతిచ్చినదంతయు సాకల్యంబుగావింటిని కృతార్థుఁడనైతిని మీదివ్యదర్శనలాభంబున నేఁడొక దేవరహస్యము వినఁగలిగితిని అనియనేకవిధంబుల నుతించి యూరకుండెను. ఈవిధంబునఁ బార్వతికిని నారదునకును దనపూర్వవృత్తాంతమంతయుఁ జెప్పియూరకున్న యీశ్వరునకు నందికేశ్వరుఁడు చేతులుజోడించి వినయభయభక్తులతో స్తోత్రములు సేయ నారంభించెను.

ఈశ్వరుఁడు నందికేశ్వరుని భూలోకములోఁ బుట్టుమనుట

అదిగని పరమేశ్వరుఁడు నందికేశునిఁ జేసన్నఁ దనసమీపంబునకుఁ బిల్చి "ఓయీ! నందీ, నీతపఃప్రభావంబును, నీపూర్వోత్తర సందర్భ సచ్చరితంబును పార్వతి తామె గోరినందున సవిస్తరంబుగా నెఱింగించి నీకును నాకునుఁగల యభేదత్వమును సైతము స్పష్టపఱచితిని. ప్రస్తుతము భూలోకమంతయు నాస్తికమత భూయిష్ఠమై జనులమనంబుల భక్తియనువాసనయె లేకయున్నది నీకృతంబునఁగాని భక్తిమఱల మొలకయెత్తదు గాన నీవు మానవుండవై బసవన్నయను పేరనాయంశతో భూమి యందావిర్భవించి యడుగంటిన శివభక్తిని మఱల జనుల మనఃప్రదేశంబుల మొలిపించి తగిన బోధలచేతను, తగినమహిమాతిశయంబులు గనఁబఱచి వారలకు నీవు దైవికసామర్థ్యాతిశయంబులు గల యవతారపురుషుఁడవని నమ్మకము పుట్టించుటచే తను శివభక్తి

యునెడు మొలకకుఁ దగిన దోహదంబొనర్చి దాని వృద్ధిఁ బొందింపవలెను. అట్లు సేసిన నీయుపరశంభుత్వము లోకమునకుఁ దేటపడును, అప్పుడు సమస్తజనులును నీవే నేనని నమ్ముదురుగాన మఱుమాటాడక తత్క్షణము భూలోకమున నవతరించుము చనుము" అనియానతిచ్చెను. అదివిని నందికేశ్వరుఁడు "స్వామీ! యీస్వల్పకార్యమునకు మీరిట్లు నన్ను బహూకరింపవలెనా! మీదాసుఁడను గానా మీయాజ్ఞ సర్వదా శిరసావహించువాఁడనుగానా మీరొక్కమాటలో నానతిచ్చినఁ జాలదా. నీవిటుతగా నన్నుఁ గ్రైవారము సేయవలెనా? "జోహారు"మ్మని మీయాజ్ఞ శిరంబునఁ దాల్చి మీపాదపద్మంబుల కెఱఁగి యీక్షణము భూలోకంబున కేఁగుచున్నవాఁడను. గాని, యోభక్తవత్సలా! యొక చిన్నవిన్నపము నాకెందున్నను మీయంఘ్రిసరోజములందలి నిశ్చలభక్తిమాత్రము పూర్ణముగా నుండవలెను అదితొలఁగిన నేనొకనిమిషమైనను బ్రతుకఁజాలను మీయనుగ్రహంబు నాయందుంచి మీదం ప్రదబాంబకశీతలదృష్టిమాత్రము నాయందుఁ బ్రసరింపఁజేసినఁ జాలును అట్లయిన నాకెందున్నను భూమియందున్నను సమానమే ఇదియ నా కోరికె ఇఁక నేనేఁగెద" నని వేడుకొని పోవుచున్న నందీశుని భగవంతుండు తనసమీపంబునకుఁ బిలిచి "నందీ! వేగమపద. నేఁజెప్పినట్లు నీయము నిన్ను నేవిడువను సర్వదా నీకు సన్నిహితుండనై యుండెద. నీకుఁ దాలిగురువును నేన యగుదును నీప్రాణలింగమనై నీకంఠంబున వ్రేలాడుచుందును నీతో నెల్లప్పుడు జంగమమునిరూపమునఁ గూడియుందును. నాదేహస్పర్శ నీకుఁ గలుఁగఁజేసి నీచేత ఘనకార్యంబులు సేయింతును. నీమూలమున ననేకములగు దేవమాహాత్మ్యములను లోకమునకుఁ జూపుదును. నీవే నాప్రాణమవు నాప్రమథగణములకును నీవే ప్రాణమవు. ఇంతయేల నీవే నేను నేనే నీవు" అని యనేకవిధంబుల నూరార్చియనిపెను అంత నందికేశ్వరుఁడు స్వామిపాదములకు మ్రొక్కి

వాసినె మరసాచూచుచు భగవన్నామస్మరణచేయుచు భూలోకమునకు వచ్చి యెవ్వనికిఁ బుత్రుఁడనై జనింతునని. ఏస్త్రీగర్భము పరమపవిత్రమైనదో యని యోచించుకొనుచుండెను.

మండెఁగిమాదిరాజకథ

అంత నిక్కడ (అనఁగా భూలోకమున) ఏదేశమందలి యొకల క్షణము గంగావతీతోయంబులో యెంతశిలలెల్లను లింగమూర్తులో యెచ్చటమనుజులెల్లను మహాత్ములో యెవ్వరికేళీవిహారములు యాత్రాక్రియలో యెచ్చట సేయుపనులు శివార్పితములో వాక్కులు స్తోత్రములో, నిద్రసమాధియో, పదచలనము ప్రదక్షిణమో యట్టి తన్మయభావంబునను ప్రజలుగలదియై సకలసంపదలతో విలసిల్లుచు శ్రీశైలమునకుఁ బశ్చిమదిశను, కర్ణాటకమను పేరుగల యొకదేశమున్నది. అందు భూదేవికిఁ గంఠహారమువలె నొప్పుచుండిన హంగుళేశ్వరమను నొకపట్టణంబుగలదు. అందుఁ గేవలశివభక్తిపరాయణుండును పాపరహితప్రచారుఁడు నగు మండెంగిమాదిరాజను నొకబ్రాహ్మణప్రవరుఁడు గలఁడు అతనికి సమస్తసద్గుణాలంకార యగుచుఁ బతిశుశ్రూషయే ప్రధానవ్రతముగాఁ గల మహాపతివ్రతాశిరోమణి యగు మాదమాంబయను ధర్మపత్ని యుండెను ఆమె భర్తయొక్క కనుసన్నచే నాతనియభిప్రాయంబెఱిఁగి యతిథిసంతర్పణంబునందును అత్తమామల సేవయందును బావలను మఱఁదులను గౌరవాదరభావంబునఁ గనుటయందును, అంగవైకల్యులు సన్నాతురులగు దీనులఁ గాంచి రక్షించుటయందును మొదలగు నింటిపనులయందు సర్వదా జాగరూకురాలై మెలఁగుచుండును. కలిమిచేఁ దులఁదూఁగుచు భర్తృమనఃప్రియకారురాలై యుండును. ఆమెకుఁ గలకొఱంత యేమియులేదు గాని సంతానరాహిత్యమను మహావ్యసనమొక్కటియే యామెమనస్సునందు దూఁగులాడుచుండెను. ఉత్తమసంతానప్రాప్తి నెట్లుగలుగునని పెద్దలనడుగుచుండెను.

మాదిమాంబ నందినోము నోచుట

ఇట్లుండగుచున్న మాదిమాంబకుఁ బెద్దలందఱు నేకగ్రీవముగా నందికేశ్వరు నోమునోఁచిన సంతానము గలుగునని చెప్పిరి. అంత మాదిమాంబ నందికేశ్వరుని మనంబునఁ దలఁచుకొని "స్వామీ! ఏపాటి సోమవారము మొదలు తొమ్మిదివారములు యథావిధిగా నీగుడికేఁగుచుంట నీనోము నోఁచెదనని మొక్కుకొని తొలిసోమవారమునాఁడు శుచిస్నాతయై సమస్తాభరణములును బసుపుఁబూసుకొని జలకమాడిన మేనధరించి భస్మాంకితము తిలకములనిడి రుద్రాక్షమాలలు మెడఁదాల్చి పతిసమేతంబుగాఁ గొప్పయుదాసదాసీజనపరివృతయై నందికేశ్వరునాలయంబున కేగి నవవారపరి సమాప్తిగా విధ్యుక్తముగా నోమునోఁచి దశమదివసంబున నవటినందివిగ్రహంబునకు సుగంధజలంబుల నభిషేకస్నానమొనరించి, పంచామృతస్నానంబును తదుపరి శుద్ధోదకస్నానంబునుఁ గావించి నిర్మలమృదుపట్టుకూలంబులఁ బీతయుక్త పట్టువస్త్రములుఁ గట్టించి, భస్మగంధ తిలకములలంకరించి, రుద్రాక్షమాలలు వ్రేలవైచి, బిల్వపత్రంబుల నానావిధ సుగంధపుష్పంబుల ననేకలక్షలఁ బూజసేసి ధూపదీప వసనైవేద్యంబులొసంగి, పిమ్మట పుష్పాంజలిపూర్వకంబు మహానైవేద్యము షడ్రసోపేతములగు భక్ష్యభోజ్యపదార్థములతో సమర్పించి, మంత్రపుష్పంబొసంగి, ప్రదక్షిణ నమస్కారంబులు గావించి నిశ్చలమనంబున "నో యీశ్వరవాహనా నమోస్తుతే, నమోస్తు, నీకును శంభునకును భేదమింతయును లేదు భక్తులను సర్వదా రక్షించుచు వారిలకోర్కెలు దీర్చుటయే నీకు నిష్ఠ నాకోరిక సమకూర్చి నీవంటి కుమారుని నాకు దయసేయుము నీపేరుపెట్టుకొని పెంచుకొని తన్మాలంబున నేనును నాభర్తయుఁ బున్నామనరకంబు నుత్తరించి నీసాన్నిధ్యంబున కైలాసంబునఁ బార్వతీ సహితుండగు శ్రీ సాంబమూర్తిని సేవించుచు నందుండెదమని బహుదీనముగాఁ బ్రార్థించి, నందిభక్తులకుఁ

గడువారి నపార సమస్తపదార్థంబులఁ దృప్తికరంబుగ భోజనంబిడి బహువిధదక్షిణలతోఁ గర్పూర తాంబూలంబులొసంగి, కేలుదోయి జోడించి ధ్యానించుచు నెదుట నిలువఁబడి యుండెను అంత నందికేశ్వరుఁడు జనులెల్లరుఁ జూచుచుండ, వాయువశంబునఁ దనకుఁ బూజగా విరపఁబడిన బిల్వపుష్ప ప్రసాదంబామె హస్తగతంబగు నటులసేసెను. మాదమాంబయుఁ దత్ప్రసాదంబు నక్కునఁ జేర్చి కండ్లనద్దుకొని మగనిచేతికిచ్చి యాయన వలను మఱల గ్రహించి శిరంబునందాలిచి, యథాప్రకారముగా నింటికేఁగి భార్యాభర్తలు సుఖంబునఁ గాలముఁ గడుపుచుండిరి. మాదమాంబ "నందికేశ్వరు ననుగ్రహం బెప్పుడువచ్చును. ఎప్పుడు గర్భవతినై సుతుంగనియెదనను తలంపు దక్క దన మానసంబున నితరచింత లేక యుండెను

మాదమాంబ గర్భవతి యగుట

నందికేశ్వరుఁడును గుప్త యవతారంబునకే యామెగర్భంబె తగునని తలంచుచుండెం గావున "నీయమ మహాపతివ్రత ఉత్తమ బ్రాహ్మణుని భార్య సకలైశ్వర్యములతోఁ దులదూగుచున్నది విశేషించి నన్నుఁగూర్చి నానోము నోచి నావంటి పుత్రునిఁ గోరినది. నావంటి సుతుఁడు నేనగాక మఱి యెవ్వఁడుండును. ఇంతకుఁ బరమేశ్వరు నానతిని నేను భూలోకమున నవతరింప వలసియున్నది కాలము కర్మముంగూడ సమకూరెను. పరమ పవిత్రమగు నీకుముదనేత్ర గర్భంబు సాధిమాత్రంబుసేసికొని యవతరించెదను" అని నిశ్చయించుకొని నిజచైతన్యంబు మాదమాంబ గర్భంబునం జొప్పించెను అంత నెచ్చెలులొకానొక దినంబున నామెకుఁ గలయట్టి గలకమార్చి గర్భలక్షణములంగనిపెట్టి "తల్లీ! నీమొఖంబు వెలవెలఁబాఱుచున్నది చెక్కిళ్ళు తెల్లఁబాఱినవి చూచుకములు నల్లఁబాఱినవి నడుముగనఁబడుచున్నది నల్లచీమలబాఱువలె నూగారు తీరుగానున్నది. హస్తికడుపు మూఁకు

డుబోర్లించినట్లున్నది ఈమధ్య నీ వెప్పుడెపుడు భుజించి వోకిలించుట యు మేము గనిపెట్టితిమి అవియు వేవిళ్ళను కొంటిమి" అని చెలికత్తె యలు చెప్పుచున్నతఱి నందొకతె మెల్లనఁ జనుప్రన సనవున సాహసించి పతికిచుఁచి 'అమ్మా! వాలిండ్లఁ బొలుసుం బడినవి ఇఁక గర్భవతివి గాని సామాన్యవనితవుగావు మేము నిశ్చయముగా నొక్కి వక్కాణింపఁగలము నంది కేశ్వరుఁడు మనలననుగ్రహించె. ఇది మూడవమాసపు గర్భము ఇఁక నాలుమాసముల నీకు సత్పుత్రుండు వుడమఁగలఁడు మాభాగ్యమేమని కొనియాడుదుము సఫలమనోరథవగు నినుఁజూచి నీయూడిగింబులు సేయఁగలిగితిమి నీవేదినములు ఋతుస్నాతవైతివొ జ్ఞాపకము దెచ్చుకొనుము నాఁటినుండి మాసగణన సేయవలెను" అని చెప్పెను అది విని మాదమాంబయు "సైదోడులారా! నన్నేల యొకసక్కెము లాడెదరు నాకింతటి భాగ్యముబ్బునా" యనుచుఁదానును వారు చెప్పిన గర్భలక్షణములను గుర్తించుకొని లోలోన సంతసిల్లుచు నంది కేశ్వరుని ధ్యానించుచుండెను ఇట్లు క్రమక్రమంబు సఁటాలు ముదిరి తత్తన్మాసంబుల నగుపడవలయు లక్షణాంబులు క్రమక్రమసూచితంబులు కాఁగా తొమ్మిది నెలలు దాఁటి పదియవ మాసముసైతము గొంచమెక్కువ తక్కువగా ప్రతిక్రమింపఁ గడఁగినది సుఖప్రసూతి ఎ మెపుడు సూచుచున్న పరిచారికలును దానును "పదియవ నెలయును దాఁటవచ్చినది ఇదియేమివింత. కలిగిన దానికి ఫలము లేకపోయెను ఇది యు నొక దైవశోధవలె నున్నది మనమేమి సేయఁగలము దైవానుగ్రహమునకే యెదురు చూడవలసినదే." యని దృఢనిశ్చయులై యుండిరి ఈరీతిని మూడు సంవత్సరములు గర్భములోలోనవృద్ధిబొందెను గాని ప్రసవము కాలేదు. అంత మాదమాంబ యొక దినమున సపరివారయై రహస్యముగా సంగిగుడికేఁగి "నాతండ్రీ! నందీశా, అపరరుద్రా. నీయనుగ్రహమున గర్భధారణంబు గలిగెను.

ఇది లోకసామాన్యగర్భమువలె నగుపడదు. సామాన్యమానవ మాన వతులు గర్భిణులై నవమాసవిస్ఫూర్తిచేఁ బరయువ మానసమున సుతు నింగనుట సర్వసాధారణవిధస్సమై యున్నది. అప్సర స్త్రీయందైనను నాకు సుతుమాత్రము పుట్టించు లంభము లేకుండుట నా నోము ఫలమా, నీయనుగ్రహలోపమా, లేక యిది సరికి గర్భమువలె నాయంతరంబుఁ గావించునా యేమోనా నీకు నాయందుఁగల కృప నెఱపుటకుచి నేఁగనుట, నీవు నాయెడల నిష్కారణకారుణ్యమునఁ జూపక సకారణ యనుగ్రహ ముఁజూపితివా, ఇట్టి గర్భంబు నాకొసంగి నన్నింత యవమాన పఱుచుటకు నీయెడల నేఁజేసిన ద్రోహమేమి ఆరసిన లేదన్న నాకింతవిచారము లేకపోవునే కలుగనిలేని విచారమున కున్న మొదలు లేని విచారమే మలవి పెద్దలు చెప్పుదురు ఇంకనైనను నాగర్భభారముఁ దొలఁగించి నాయథాస్థితి నాకు దయసేయుము. అట్లైన సర్వోచ్చావైయూనసమాని యుండెద" అని స్వామియొక్కటిఁ గొంతు తపవేసి యంతలో భగవద నుగ్రహంబున జ్ఞానసంపన్నయై యాత్మనిసమఃఖంబునఁ బశ్చాత్తాపయై "తండ్రీ! రక్షింపుము రక్షింపుము. అజ్ఞానురాలను అబలను, గర్భభా రము సహింపలేక నీయుడుట సలపెఁగా మొఱవెట్టుకొంటిని నాదీనాలా పంబుల నాలించుటకు నీవు దక్క మఱి నాకెవ్వరుదిక్కు. అన్యథాశర ణంనాస్తి త్వమేవ శరణంమమ, తస్మాత్కారుణ్యభావేన రక్షరక్షితుణా ద్యమాం" అని దీనమానసంబున వేఁడుకొనుచుఁ బదేకదృష్టి నశ్రులు మూసి ధ్యానించుచుఁ దన్మలరూపంబునఁ దన్నుఁ దా నెఱుఁగక నిశ్చైత న్యయై నేలవ్రాలె నదియ యొక్క తాత్కాలిక నిద్రాప్రాయమయ్యె.

నందికేశ్వరుఁడు ముడిదమాంబకు స్వప్నంబున సాక్షాత్కరించుట

తత్క్షణమ నందికేశ్వరుఁడు ముడిదమాంబకు స్వప్నంబుఁగల్పించి యందు నిజరూపంబునఁ దా సాక్షాత్కరించి యామెకిట్లనియె "తల్లీ!

నేను సర్వదా నీకు సన్నిహితుండనై యుండ నీకింతసంతాపమేల అమ్మా! నీవనుకొనినట్టుల నీవిదియొక యపూర్వగర్భముగాని నారీజన సామాన్య గర్భముగాదు నీయుదరంబున నున్నవాఁడు నిశ్చలశివజ్ఞానధురీణుండై నమహానుభావుండు శివునిముఖమునందుండి యావిర్భవించిన యాదివృషభమూర్తి నందికేశ్వరుఁడను నామంబునఁ దనయుండుగా జనించి, సమస్త మహాత్మసంపొనర్చి, పరమేశ్వరుననుగ్రహంబువడసి, భూతని యమాతి భక్తహితార్థంబుగా నీయుదరంబున నుండి భూలోకంబున నవతరింపనున్నవాఁడు ఇఁక నెల దాఁపవలెను. ఓజననీ! నీగర్భంబు లోనున్న పండుబాలుఁ డేలు సుమీ నావంటి సుతునిమ్మని నీవు నన్నభ్యర్థించితివి నావంటివాఁడను నేనెగదా కనుక నేనె యీభూలోకంబున నడుగంటిన శివభక్తిని మఱలనుద్ధరింప నవతరించుచున్నవాఁడను ఇట్టి నేను నీగర్భస్థుండనై యుండఁగా నీకింత భయమేల? నన్నునమ్మినదానవు. నీకు సర్వదా శుభమగును. అతిశీఘ్రంబునఁ బ్రసవించెదవు. నీకు బుట్టిన శిశువునకు బసవన్నయని పేరుపెట్టుము అతఁడు శ్రేయస్కాముండై బౌద్ధులనాస్తికత్వంబుఁ దొలఁచి శివమతస్థాపనంబు చేయఁగలవాఁడు" అని చెప్పి యంతర్హితుండయ్యె. అంత మాదమాంబ స్వప్నంబునఁ గన్నులారఁ గాంచిన పంక్తిని గన్నువిప్పి చూడలేక పరమాశ్చర్యంబునొంది యది నందికేశ్వరుని స్వప్నసాక్షాత్కారమని యెంచి సంతసించి నందీశస్మరణపూర్వకంబుగా చెలికత్తియల సమూహంబుతో నింటికేఁగి తజ్జన్మము సాఫల్యము నొందెనని కుమారాభ్యుదయంబెదురు సూచుచుండెను

శ్రీబసవేశ్వరుని యవతారఘట్టము.

ఇట్లుండ నొకనాఁడు శుభదినమ్మున శుభనక్షత్ర శుభగ్రహ సంపత్తిగల యభిజిన్మహూర్తంబునఁ గర్కాటకలగ్నంబున మాదమాంబగర్భస్థంబగు నందికేశ్వరచైతన్యంబు తదంతర్గతంబైన పరశివ

తత్త్వంబు దన్నుఁ బురికొల్ప వత్సరత్రయసంవర్ధమానంబగు భౌతిక దేహంబుతో శివధ్యానపరాయణుండై తదభిముఖముగఁ దనయెదుట సాక్షాత్కరించి యంతర్దృష్టిసమ్యగ్గోచరుండగుచున్న శివునకు సాష్టాంగదండప్రణామం బాచరించుచున్న దండంబున నూర్ధ్వప్రసారితబాహు మృణాళాగ్రకరకమలంబులు ముకుళించి దోర్ద్వయ మధ్యగతంబగు శిరంబుతో సధోముఖంబుగా భూలోకావతరణంబునకు రోసి, రాఁజాలక కాలవిడంబనము సేసి, భగవదాజ్ఞోల్లంఘనంబు సేయ నేరక, తుదకు విధి లేక వచ్చుచున్నవాఁ డన్నవిధంబునఁ గన్నులు మూసికొని సర్వసామాన్య శిశుజనసంస్థానావయవంబు వెల్వడి యధఃపతితుండై మానవ కిశోరంబై యావిర్భవించునంతలో నాతనియందంతర్హితుండై యున్న శివుండు మునివేషధారియై వచ్చి యబ్బాలునంగంబు సాంగలింగసంగతంబుఁ గావించి చనియె అమ్మునియట్లొనర్చుట యక్కడివారెవ్వరుం గనలేదు కాని బాలుదేహంబున లింగధారణంబుమాత్రము గానవచ్చుచుండెను. అది గని యందఱు నమందానందసంశయాశ్చర్యంబులు ముప్పిరిఁ గొన్న మనంబులఁ జూచుచుండిరి అంతనొకానొక మునిపుంగవుండు తెల్లనిదంతపంక్తిగలవాఁడై, చెవులరుద్రాక్షకుండలంబులు చవుకళించుచుండ, నాకర్ణాయతదీర్ఘలోచనుండై, ఫాలభాగవిన్యస్త భస్మరేఖలతో జటాజూటంబుగలిగి మేనరుద్రాక్షమాలలు వ్రేలాడుచుండ, కక్షభుజమున ధరియించిన విభూతిభస్త్రికఁ గలిగి యొకచేత ఛత్త్రంబును మఱియొకహస్తంబున డాలును బెత్తముఁ గలయఁ బట్టికొని, బవిరిగడ్డంబుతోఁ జూచువార కీతండాహారుండే యనినిశ్చయభావంబుల హృదివమునారంబులు సేయుచుండ నచటికరుదెంచి మాదమాంబం గాంచి యిట్లనియె. “సతీతిలకమా! నేనీసమీపంబుననున్న తప్పడి సంగమేశ్వరస్థానంబున మాదనయను నామంబున నివసించెదు మానిని. | ఈబిడ్డఁడు నాసుతుండు నేనెన్నఁడు వీనినెడఁబాసి యుండను.

లోకహితార్థంబు వీఁడు సేయుచుండెడి నేఁడుదయించినవాఁడు నాయ నుండగు వృషభుఁజూడు మదిగుదురుకుటచే నేఁడీతనిం గన నేగుదెంచితిని నీవతిధన్యురాలవు నీగర్భంబతి పవిత్రమైనది. వీనివర్ణకుఁగాఁ గనుటచేఁ బిూవంశతులు చరితార్థులైరి మిూకికఁ భవపాశబంధంబులు లేవు. వీనివ లన మిూకఖండయశంబు గలుఁగును వీనికి జన్మజన్మంబుల నేనే గురుం డను మఱియొక రహస్యము వినుము. నాపై నానవెట్టి నీకుఁజెప్పెదను వీనికన్నఁగను లింగార్పితము గానిపదార్థమేదియునుఁ బెట్టఁగూడదు సుమిూ" అని చెప్పి యంతర్ధానంబయ్యెను అప్పటి జనంబు లెల్లరు నీతండె హరుండని కొనియాడిరి. ఇట్లు కోటిరవి ప్రభాభాసమా నుండగు నక్కుమారుం గనినతోడనే తలిదండ్రులకు మానవసామా న్యంబైన యజ్ఞానతమంబు వాసి దివ్యజ్ఞానసూర్యోదయం బైనందున వారల హృత్కమలంబులు వికసించి పరమహర్షోత్కర్షంబులయ్యె అం తవారు లప్పుడంబువంగల సకలభక్తవరుల నామంత్రణంబుసేసి వారికి

బసవనకు జాతకర్మనామకరణంబులు

సభక్తిసాష్టాంగప్రణామంబులాచరించి యర్ఘ్యాసనాసీనులంగావించి య ర్ఘ్యపాద్యాది విధులనర్పించి తత్పాదపవిత్రతీర్థంబు సుతునకు గాత్రసేచ నంబుఁగావించి భక్తవరకరస్పృష్టభస్మంబు బాలకునకు తిలకంబిడి మె యినిండ నలఁది మంగళతూర్యనాదంబుల స్వస్తిపుణ్యాహవాచకంబుఁ గావించి తమసంపద కనుకూలంబులగు దానధర్మంబుల బ్రాహ్మణ స మారాధనంబును నిర్వర్తించి నందికేశ్వరాజ్ఞాప్రకారంబుగా భక్తవరు లనుమతిని "బసవన్న" యని నామకరణం బొనరించిరి ఇట్లు తలిదం డ్రులచే జాతకర్మనామకరణాది సంస్కారంబులు గావింపఁబడిన యబ్బాలబసవఁడు తనబాల్యచేష్టలం బితరుల కపరిమితానందంబు సం ఘటించుచు దినదినప్రవర్ధమానుండై శుక్లపక్షచంద్రాకరు నందంబునఁ గళాపూరితుండై పరమేశ్వరునంశ చేజనించినవాఁడగుట సపరదుర్గం

డనుపేర సకలజన సంస్తూయమానుండగుచు, సంస్మరణమాత్రంబునన సకలవిద్యాప్రవీణుండై యుపనయన సంస్కారార్హంబగు గర్భాష్టమ వర్షవయోమాత్రగాత్రుండై తదుచితౌన్నత్యస్థౌల్యబలపరిమాణంబులు గలిగి బాలగాత్రేందుమౌళియని జనులవలనం గొనియాడంబడుచుండెను.

బసవన్న యుపనయనమక్కఱలేదనుట.

ఇట్లుపనయనోచితవయోవిలాసియగు తనయుం గని జనకుండు గర్భాష్టమె యుపనయనమునకుం దగినయదని పెద్దలవలన వినియున్న వాఁడు గావునం దైవజ్ఞోపదిష్ట శుభముహూర్తంబున బంధుమిత్ర పరివారాదులం గూడి తనయుపనయన సంస్కారంబు గావింప నుద్యమించు తండ్రి యత్నంబుం గని కుమారుండే తండ్రికి మృదుమధురవాక్యంబుల సవినయంబుగా నిట్లని విన్నవింపం దొడంగెనదెట్లనిన - “తండ్రీ! నీవు శివభక్తుండవై యుండియు, నేకశివాచార పరత్వంబుమాని యుపనయనమను నితరకర్మంబునకుం బాల్పడందగునే? మనకు శివుండే యేకగురుండు తదితరులను మనము గురువులుగా భావించి కైకొనం గూడదు అట్టి శివుని మాని యితరమానవులను గురువులం జేసికొన వచ్చునే? పూర్వజన్మమున దుష్కర్మములం జేసిన వాని నీ జన్మంబున బ్రాహ్మణునిం జేయుట పాతకంబుగాదే? గురుకటాక్షంబున నొక్క జన్మమే గలవానికి జన్మభేదంబులుగల్పించి సంస్కారంబులు సేయుట మహాపాపంబుగాదే? గురుపదయుగమ్మున నర్పింపందగిన హవిస్సున గ్నిపాలుసేయందగునే? అనాదియగు పంచాక్షరీమంత్రజప పరులమగు మనము పరమంత్రజపం బొనరింపం గూడునే? శివభక్తులకెత్తుచేతులు పరభక్తులకెత్తవచ్చునే? మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపుము. అమితఫలప్రదంబులగు శివపదంబుల కర్చనం జేసి కర్మబంధంబులంబాసి పూర్వకర్మ నిర్మూలనంబునుం జేసి, పుణ్యావశంబుననైన

నీజన్మంబునకు శూద్రత్వంబాపాదించి కర్మద్విజత్వంబునుం బొలదింప నుత్సహించుట వెఱ్ఱితనముగాదె? కేవలభూతిరుద్రాక్షధారియగు వీరశైవుఁడు శివేతర దైవలాంఛనంబులుదాల్పఁ బాల్పడునే? నీవిమ్ముంచినను ద్రాటఁగట్టినను నీవేగతియని శివునేనమ్మి నిశ్చలచిత్తంబుననే శివాచారపరత్వంబున నైహికాముష్మికంబులను నుభయ కర్మబంధంబులంబాసిన నన్ను మఱలఁ గర్మసాగరంబునఁ ద్రోయఁజూచితివే, తండ్రీ? బ్రహ్మశిరంబుఁద్రుంచిన యీశ్వరుని ప్రమథగణ సంఘాతుండనగు నన్ను నల్పంబగు బ్రాహ్మణ్యంబునఁ జేర్పందగునే? జాతిగోత్రహీనుండగు సద్గురుకటాక్ష జనితుండవగు నన్ను జాతిగోత్రంబుల నాశ్రయించు వానిఁగా నెట్లొనర్చెదవు? పరమేశ్వరునివర్ణంబెయ్యది? అట్టి పరమేశ్వరుఁడే మనకైన యైశ్వర్యంబుగా నమ్మియున్న నాకు నువర్ణంబేది? ఇంత కాలము శివభక్తిపరాయణుండనై యుండియుఁ దద్భక్తి మర్మంబింతయేని నెఱుఁగని నీకు నావాక్యంబులు విన సహ్యంబులు కావు. ఐనను నేటినుండి నాకుపనయనమన్న మాట మఱిపలపెట్టవద్దు." అని చెప్పు సుతుని వాక్యంబులాలించి తండ్రి యిట్లనియె

తండ్రి కుమారున కుపనయన మవశ్యకర్తవ్య మని చెప్పుట.

నాయనా! కుమారా! బసవన్నా నామాటవినుము బ్రాహ్మణులకు షోడశ కర్మలు వేదశాస్త్రవిహితములు అవియన్నియు బ్రాహ్మణులకవశ్య కర్తవ్యములే. అట్లుచేసినవాఁడే సద్బ్రాహ్మణుఁడనిపించుకొనును. చేయనివాఁడు నీచుఁడు. శివభక్తుఁడైనను వేదప్రోక్త కర్మముఁ జేసినదోషమేమి? మనదిరుద్రగణము. నందిమొదలగు వారాగణములోనివారే. వారందఱు నుపనయనము చేసికొనవలసినదే. వేదమాతయైన ప్రణవంబు తారకబ్రహ్మమయ్యైన రుద్రదేవతాత్మకంబు. ఇఁక నుపనయనంపు తెఱంగువినుము. వటువు నట్టెడి భిక్షాపాత్ర శివుఁడేచేర

ధరించిన భిక్షాపాత్రమైన బ్రహ్మకపాలము చుట్టెడి త్రాళ్లు నాగభూషణములు పాలాశదండము (మోదుగకఱ్ఱ) విష్ణువిగిద పంచశిఖలు శివునిజటాజూటపంచకంబు కృష్ణాజినము (లేడితోలు) గజచర్మము. నొసట నిడెడు భస్మంబు మన్మథునిబూది ఇవి యన్నియుఁ గలగాయత్రిబ్రహ్మచారి వేషముగా భిక్షుని వేషంబగునా ఇది సాంబమూర్తి భిక్షాటనమునాఁడు నటించినచర్యయే ఉపనీతునకు స్వరూపము కేవలము మన శివుని భిక్షాటన స్వరూపముగదా ఇట్టియుపనయనము తంత్రమంత్రము నీవింత మాత్రమాలోచించెదవు గావు ఇట్టియుపనీత వేషము దాల్పనివాఁడు శివభక్తుఁడును బ్రాహ్మణుఁడు కానేరఁడు ఇందువలన మన్మహాదేవునియందలి నీభక్తికి లేశమైనను లోపము లేదు ఇదినీవు బాగుగనాలోచింపుము లేకలేకకన్నకుమారుఁడవు గనుక నీకు నొక్కవక్కాణింపవలెనన్న వాఁడను ఇంతేగా నీమార్గము వైఘాన సమతముగాదు వారికి యెఱింగిరేని నిన్ను వెలిబెట్టుదురు ఎప్పుడు నీకును నాకును నొక్కచోటునునికయొదఁగూడదు కులముద్ధరింప తనయుఁడవు నీవుగలిగితివని నేను సంతసిల్లితిని అట్టినీవు నాయనా! నాకులమును మూలచ్ఛేదము సేయుటకు గారణమైతివా? ఇట్లు చేసిన నీపొత్తు నాకుసరి పడదు. నీభక్తినీయదియె నీయిష్టానుసారముగ జరింపుము నీకును నాకును సంబంధము లేదు చిరకాల తపోలబ్ధుండవగు గర్భవాసార్భకుండవగుట నింతగా నీకుఁ జెప్పవలసివచ్చినది." అనినిష్ఠురోక్తులుపలుకు జనకునకుఁ దనయుండిట్లనియె. "ఓతండ్రీ! మాటిమాటికిని బ్రాహ్మణ్యము

బసవన్న భక్తిమార్గమునకు బ్రాహ్మణ్యంబునకును గలభేదము తండ్రికిఁ జెప్పుట

భక్తిమార్గముగానీ పుడిసియించుచుంటివి బ్రాహ్మణ్యధర్మమునకును భక్తిమార్గమునకును, బహువ్యత్యాసముగలదు. బ్రాహ్మణ్యంబు మంత్ర గురుదేవతాపూజావిధాన బాహుళ్యంబుగలది. ధ్యానధారణాదులు నం

దు వేఱువేఱనుండును. కావున బ్రాహ్మణ్యంబు భక్తిమార్గంబుగాదు. భక్తిమార్గమన్నది యేకగురువేక మంత్రైక దేవతైక పూజావిధానంబుగలది ధాన్యధారణాదులు నానేకవిధములుగానుండును. ఇంక నుపనయనప్రకారమువినుము దానికిఁ బ్రధానమంత్రము గాయత్రిగదా. అదినేగదా తొల్తనుపదేశింపఁబడును దానికిగదా బ్రహ్మోపదేశమందురు దానిలోనేగదా బ్రాహ్మణ్యంబు సిద్ధించును. అట్టిగాయత్రి బహుదైవకంబు అదియెట్లనిన గాయత్రికగ్ని ప్రధానముఖము. బ్రహ్మప్రధానశిరస్సు ఆరుద్రుఁడుశిఖ విష్ణువుహృదయము. ఏనువులు ప్రాణాపానవ్యానోదానసమానములను ప్రధానవాయువులును నాగకృకరకూర్మదేవదత్తధనంజయులను నుపవాయువులును గలసిన వాయుదశకంబు భూమియోని వర్ణము తెలుపు గోత్రముసాంఖ్యాయనసము అక్షరములిరువదినాలుగు పాదములుమూఁడు కుక్షులాఱు ముక్తావిద్రుమహేమనీల ధవళచ్ఛాయలుగల ముఖంబులతో విలసిల్లు ప్రధానాంగంబులో శిరంబులాఱు. ("శుక్లవర్ణా షడాననా" యని ప్రమాణముం గలదు.) ఇయ్యాఱును పృథగ్గ్రీవాన్వితంబులై ప్రత్యేకకుక్షియుక్తంబులు. ఆకుక్షులాఱును షడామ్నాయ పరిపూరితంబులు ఇట్లని మీయాజ్ఞికవిధానంబుల గాంచబడియెడి నుడియు "నగాయత్ర్యాః పరం మంత్రం నమాతుః పరదైవతా" యనులోకోక్తి మీరెఱింగినదే కావున నిక శివభక్తికిని గాయత్ర్యాత్మక బ్రాహ్మణ్యధర్మమునకు భేదమునే విశదీకరించెదను సావధానుండవై వినుము. దైవమననెద్దియు లేనిదే సాంఖ్యాయనమని యాదిసాంఖ్యాయన గురుండే చెప్పియున్నాఁడు సాంఖ్యాయనోక్తప్రధానమార్గ బహు గాయత్రిబహుదేవతోపాస్తిగలది. అనఁగా సమస్తదేవతాత్మకము గాయత్రిగనుక నట్టిగాయత్రినుపాసించువారితరదేవతల నుపాసింపనక్కఱలేదు గాయత్రీమాత్రంబున బ్రాహ్మణ్యంబు సిద్ధించును గనుక తదితరదైవంబుల నర్చించుటకు నవస

రము లేదు ఏలయన సమస్తదేవతాత్మకమని యిదివఱకే చెప్పఁబడి యున్నది కావున గాయత్ర్యుపాసకులు దానినమ్మియుండవలెను గాని యన్యమంత్రంబుల నాశ్రయింపఁగూడదు అందుచేతనే "న గాయత్ర్యాః పరంమంత్రి" మని చెప్పఁబడినది కనుక నాయనా! తొల్తగాయత్రి నుపాసించినవాఁడు శివభక్తుఁడు కాఁగలఁడు. ఇదిగాక గాయత్రిప్రాత ర్మధ్యాహ్నసాయంసంధ్యా సమయానుష్ఠితంబు గనుక కర్మభూయిష్ఠం బు కర్మమార్గంబు భక్తిమార్గమునకెల్లనరిపడును మఱియు, తొల్త నే మంత్రోపాసనంబు లేనివానికి గాయత్ర్యుపదేశంబవశ్యకర్తవ్యంబు గాని పుట్టువుతోడనె శివమంత్రోపదేశ పూర్వకంబుగా లింగసంగతి దేహుఁడనగు నాకు గాయత్ర్యుపదేశం బెట్లుకర్తవ్యంబగును "ఏకో దేవః" అనున్యాయంబున నేక దేవాశ్రయ ముండవలెను బహుత్వం బెన్నటికిని గూడదు కాఁబట్టి యీవిషయమై మఱివాదింపకుము

బసవన్న తండ్రికి శివభక్తిప్రకారం బెఱింగించుట

షడ్దర్శనాతీతుండగు పరమేశ్వరునియందలి భక్తిమార్గం బెఱిం గించెద వినుము "విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖ విశ్వతోబాహుః" అని శ్రుతిప్రమాణంబు గలదుగదా. అనఁగా దీనియర్థమేమి? (భగవం తుఁడు) విశ్వతశ్చక్షుః=విశ్వమంతయు వ్యాపించిన నేత్రములు గలవాఁడు ఉత=మఱియు, విశ్వతోముఖః=విశ్వమంతయు వ్యాపించిన ముఖముగల వాఁడు, విశ్వతోబాహుః=విశ్వమంతటను వ్యాపించిన బాహువులు గల వాఁడు ఇట్టివాఁడయ్యును "అత్యతిష్ఠద్దశాంగులం" అని చెప్పఁబడి యుం డెఁగదా అనఁగా నిట్టి విశ్వరూపముగల మహాత్ముఁడు సూక్ష్మరూపి యై దశాంగుళవైశాల్యంబగు ప్రదేశంబు నధిష్ఠించి జగదంతర్వ్యాప్తి నిం బొందియుండెనని భావము. "గురోరధికం" అనునటుల గరిష్ఠముకన్న గరిష్ఠమైనవాఁడు మఱియు "అణోరణీయాన్ మహతోమహీయాన్" అనికూడ చెప్పఁబడుచున్నాఁడు. అనఁగా దానణుస్వరూపముకన్న నణు

స్వరూపముకలవాఁడు మహాత్స్వరూపముకన్న మహాత్స్వరూపముగలవాఁడును ననియర్థము అట్టి సర్వాత్మస్వరూపుఁడును జగదంతర్బహిర్వ్యాప్తుఁడును సచ్చిదానందమూర్తియు (ఉమా సహితుండగు) శ్రీశివలింగమూర్తియే నాకు గురువును, పరమగురువును, పరమేష్ఠిగురుండును నైయున్నవాఁడు మంత్రరాజంబనంబను ప్రణవసహిత షడక్షరమైన ప్రణవపంచాక్షరియే నాజపమంత్రంబు జటాధారణంబును, విభూతిరుద్రాక్షమాలాలంకరణము నే నావేషము శివభక్తవైరులను ఘాటించు కుఠారమగు భక్తియే నాయాయుధంబు భక్తియుక్త సాష్టాంగదండనమస్కృతికే గదా భగవంతుఁడు ప్రసన్నుఁడగును అట్టి భక్తులదర్శనము పాపక్షయకరము మోక్షప్రాప్తికరము నగును భక్తియే జీవన్ముక్తి. కనుక నే భక్తికిని మాహాత్మ్యమునకు నైకమత్యము లేదని తొల్త నే నీకు నేఁ దెలిపియుంటిని" ఇట్లని బహుభంగుల భక్తిమాహాత్మ్యంబులు వేనువేలని నిరూపించి "నాకు భక్తియేగాని మాహాత్మ్యంబక్కరలేదని తండ్రికిఁ జెప్పి, నాకుఁ దండ్రియుఁ దల్లియు సమస్తబంధువులును శివుఁడేగాని తదితరులు గా" రనియు "మీ పొత్తు నాకక్కఱలే"దని తలిదండ్రులవిడనాడి, నాగాంబయను సహోదరి తన్ననుగమింప బయలువెడలి చూచువారు వెఱఁగొంద బసవన్న యొకశివాలయప్రదేశమునకుం జని యచ్చోటఁ గూర్చుండెను

బసవన్న వివాహము

అంత బిజ్జలదేశపురాజునొద్ద దండనాయకుఁడగు బలదేవుఁడు బసవనకు మేనమామయు, మాదమాంబకు సోదరుఁడును గనుక బసవన యుపనయనమహోత్సవదర్శనార్థంబువచ్చియున్న వాఁడగుటచేఁ దద్విషయిక పితాపుత్ర సంవాదంబు విని బసవనను మహాజ్ఞానిగా నెఱింగి యిట్టివాఁడు నాకల్లుఁడైన బాగుండునని యోచించి యతని నొడంబఱచి తనపట్టణంబునకుఁ గొంపోయి వివాహప్రయత్నము సేసెను పుర

ము శృంగారించి పంక్తిళ్ళ పాళలు వేయించి బంధువులను శివభక్తులను రావించి భక్తులపాదములుగడిగి, తత్తీర్థంబు వధూవరులపైఁ జల్లి వారికి భోజనతృప్తి సేసి, బహువిధ భేరీమృదంగాది మంగళతూర్యనాదంబులు సెలంగఁ గొందఱు పాడుచు మఱికొందఱు ఆడుచు, నింకఁ గొందఱు మఱికొందఱితో వివిధవిషయక ప్రసంగంబు లొనర్చుచు, శివభక్తులు శివగీతములం బాడుచుఁ దన్మయత్వంబున నాడుచుఁ నిట్లనేకప్రకారముల వినోదించుచుండిరి అప్పుడు బసవన్న ప్రతిభక్తునియొద్దకు నేఁగి, సాష్టాంగంబుగా నమస్కరించి, తద్దత్తవిభూతి బల్వపత్రపాదంబు స్వీకరించి, నిజతను శిరంబులం దాల్చి, భక్తాంఘ్రిరేణువులం దన శిరంబునం దాల్చుచు, తత్పదదర్శనం బతి కుతూహలంబునఁ జేయుచుఁ దన పాదంబులు వారికి గపడకుండ వెనుకకు ముడిచి ముకుళితకర కమలంబులైన ముంజేతులు ముంపుకుఁ జాచి, మోచేతులఁ దొడలపై నిడుకొని తనతొంటిరూపుఁ దాల్చెనోయనునట్టుల, నిజపూర్వచతుష్పద బసవాకారునిఁ జూచువారికిఁ దోఁప, భక్తమండలి చుట్టునుం దిరిగి మఱలయథాస్థానముఁ జేరి కూర్చుండి తానును వారితోఁబాటు గీతగానంబు సేయుచు శివతన్మయుఁడై యుండెను. అప్పుడు బిజ్జలరాజు దండనాయకుఁడగు బలదేవమంత్రి తనయల్లుని భక్తిజ్ఞాన శివతత్త్వవేతృత్వతన్మయత్వములఁ జూచి, రెండవశంభుండై నాకల్లుండయ్యెనని పరమానందమును బొందుచుఁ దనకూఁతురగు గంగమాంబికను దెచ్చి, భక్తులగు పెద్దలకుంగనపర్చి "ఈని నా మేనల్లుఁడగు బసవన్నకిచ్చి వివాహము సేయుటకు మీ రెల్ల రామోదించి శుభముహూర్త నిశ్చయంబు సేయుండని యభ్యర్థించెను వారందఱు నేకగ్రీవముగా "శుభస్య శీఘ్ర"మ్మని యున్నది గావున నీవిఁక నాలస్యంబు సేయుక యీమంచి ముహూర్తమె శుభతారాచంద్రబలంబులు గలది గనుకఁ దక్షణమె వివాహంబొనరింపుమనిరి, పామరులకు గ్రహతారాచంద్రబలంబులు గమనింపవలెను గాని

జ్ఞానులకేవిగావలెనా? వారికిఁ దలంచినదే ముహూర్తము. వెళ్లినదే త్రోవ. ఆడినదే మాట. చేసినదే పని కాని, వారికి మంచిముహూర్తముతోను, మంచిమార్గములతోను, మంచిమాటలతోను, మంచిపనులతోను నిమిత్తములేదు ॥శ్లో॥ కింకుర్వంతి గ్రహాస్సర్వే శన్యర్కాంగారకాదయః। ఏకాదశస్థే గోవిందే గురుర్దేవస్సనాతనః" అనుచాటువాక్యమె వారికిఁ బ్రమాణముగాని, యితరవేదశాస్త్రములతో వారికిఁ బనిలేదు. అనఁగా జ్యోతిషశాస్త్రానుసారముగా దేవగురువగు బృహస్పతి (గురుఁడు) శింశుమారచక్రంబునందలి మేషాదిద్వాదశరాసులలో, జన్మరాశియందుండఁగా (ఏకాదశమునకు లాభరాశియని పేరు.) తక్కన శనిసూర్యాంగారకాది గ్రహములు, మఱియేరాశి యందున్నను శుభాశుభభేదములు లేక' యాగ్రహములు శుభఫలములనేయిచ్చును. సనాతనగురుఁడైన శివుఁడు (ఇచట గోవిందశబ్దమునకు శివుఁడర్థము ఎట్లనిన—గాం వృషభం విందతీతి గోవిందః=ఎద్దును (వాహనముగా) బొందినవాఁడుగనుక గోవిందుఁడు) పదునొకండవ యింద్రియమగు మనస్సునందుండఁగా శనిసూర్యాంగారకాది గ్రహములు చెడుస్థానములయందున్నను, ఏమిసేయఁగలవు? (అనఁగా సర్వకాలసర్వావస్థలయందు భగవంతునియందే మనస్సులగ్నము సేసికొనియున్న వారికి గ్రహచారముతో నిమిత్తములేక వారుసర్వదా శుభఫలములనే పొందుదురనుట) అట్టి భగవద్భక్తులచే నియమింపఁబడిన సర్వశ్శుభముహూర్తమున బలదేవదండనాయకుఁడు తనకూతురగు గంగమాంబికను సమస్తాభరణాలంకృతఁ జేసి, భాగినేయుఁడగు బసవనకిచ్చి వివాహము యథావిధిగా "దశపూర్వేషాం దశాపరేషాముద్వంశ్యానా' మనుశ్రుతివాక్యప్రమాణానుసారముగాఁ గన్యాదానపూర్వకముగా శాక్యవైదికతంత్రమంత్రపూర్వకంబుగా నొనరింపబడెను. అంతభక్తవరులా వధూవరలను సకలసద్గుణైకాలంకారులుగాను పుష్పగంధన్యాయంబున సన్మో

న్యాస్పదులుగాను, పార్వతీపరమేశ్వరులమాకిట్టి నేఁతనేక మనస్సంకల్పులుగాను, శివజ్ఞానదీప్తిసంపిహిత నిజహృత్తనుస్కులుగాను, చిరకాలాభివృద్ధిం బొంది యీదుందురని యాశీర్వదించి సమయసముచితాలాపంబు లాడుచుండ బసవన వికసితహృదయారవిందుడై లేచి నిలుచుండి భక్తవరుల కభిమతార్థంబులొసంగి తదాశీః పరిపూర్ణుండై చేతులు జోడించి వారలకిట్లనియె

బసవేశ్వరుఁడు తనగురువును దర్శింప బోవుట

భక్తాగ్రేసరులారా ! ఈసమీపమునందున్న కప్పడిసంగమేశ్వరమున మద్గురుండు వసియించుచున్నవాఁడు నేనేఁగియాతని దర్శనం బొనర్చి తత్పాదంబుల కెఱఁగి ప్రియభాషణంబులం దనిం సద్బోధ నొంది వచ్చువాఁడ నన్ననుమతింపుఁడని సవినయంబుగాఁ బ్రార్థించెను. భక్తులెల్లరు వల్లెయనియంగీకరించి తమతమయథాస్థానములకుం బోయిరి. అంత బసవన నిజపత్నియగు గంగాంబికయు, నగ్రజయగు నాగాంబికయు వెంటరాఁ బయనమై పోనుఁబోను నానాదిగంతసమాగతులును, భసితరుద్రాక్షమాలాలంకృత దేహులునగు జంగమకులప్రధానులగు భక్తవరుల సంకులధ్వానంబుతోఁ గిలగిలలాడుచున్న గురునివాసస్థానమగు కప్పడిసంగమేశ్వర స్థానము దృగ్గోచరమయ్యెను అప్పురిమాహాత్మ్యంబేమని చెప్పుదు. దానివైభవమాదిశేషునకైన వర్ణింపనలవిగాదు దానిచుట్టును సర్వదా జీవనదులు ప్రవహించుచుండును అచ్చటిచిన్న గుట్టలన్ను, కైలాసశైలతుల్యములే. ఎచ్చటఁ జూచినను భస్మపుగనులే అందలయావులు కామధేనువులు అందలిదూడలెల్ల నందులే వృక్షములన్న నోరుద్రాక్షతరులే సకల కుసుమఫలవిలసిత తరుసమూహంబులగు నుద్యానవనంబు లనేకంబులుగలవు అచ్చటిపురుషులు ప్రమథగణదేవతలే. స్త్రీలు దేవతాస్త్రీలే సకలజనప్రలాపములు సభక్తికృత శివస్తోత్రకలాపములే, అందుదొంగలు లేరు. దొమ్మరులు లేరు. జారులు

లేరు చోరులు లేరు దుర్మదాంధులు లేరు లోభులు లేరు కాముకులు లేరు. క్రోధులు లేరు మోహవ్యామోహకులు లేరు భేదబుద్ధులు లేరు. అం ఱుపమచిత్తులే సత్త్వగుణప్రధానులే శివతత్త్వచింతాపరాయణులే. ఇట్టి కప్పడిసంగమేశ్వరమును జూచి యానందకందళితహృదయారవిందుండై, బసవన, యచ్చటిభక్తవరు లెల్లను దన్నుగాంచి యెదుర్కొని లోనికిం దోడ్కొనిపోఁగా నచ్చటికేఁగి స్వామియాలయంబు సొచ్చి ప్రాంగణంబున నిల్చినలుఁగడలం బరికించి ప్రాకారప్రదక్షిణంబు సేసి గర్భాలయముఖద్వారంబున స్వామికభిముఖముగా సాష్టాంగదండప్రణామంబుఁ గావించి కళ్యాణమండపంబు సందాసీనుండై పౌరాణికసూత్రంబుల స్తుతియించుచుండెను అంత నాయీశ్వరుండు తనపూర్వపు జంగముని వేషంబున శిష్యునకు ప్రత్యక్షంబుగా నాలయంబు వెలువడివచ్చి తన్నుగాంచి యుర్విపై సాష్టాంగంబుగా నెఱఁగి యెత్తఁగి యూరకున్న శిష్యుని దనచేతుల నెత్తి శిష్యమాత్రుండుగాక పుత్రప్రాయుండగుటఁ గౌఁగిటం జేర్చి తననిశ్చలభక్తికి మెచ్చి యిట్లనియె "బసవన్నా! ఇచ్చటికి వచ్చుచుఁ బొప్పుచున్న భక్తవరులచే నీసచ్చరితంబుఁ బలు

బసవేశ్వరునకు గురువు హితోపదేశంబు సేయుట

మాఱు విని యంతరంగంబున నిత్యంబును నిన్నె తలచుచుంటిని. ఇది సత్యముగాని యిచ్చకపు మాటగాదు. నేను భక్తపరాధీనుండ నగుట నీయంతరంగభక్తికి మెచ్చి నీకు నానారూపంబొసంగి నా యంతవానిఁగాఁ జేసి నీవలనఁ గొన్ని ఘనకార్యంబులు సేయింపందల కొంటిని నీకును నాకున భేదవ్యవస్థాప్రవృత్తి యగుటం జేసి నీవు సేసిన కార్యంబులన్నియు నేను సేసినట్లంగీకరింతును. ఈ నీస్వరూపమె నాస్వరూపము. నీయవతారమె నాయవతారము ఇంతయేల నీవె నేను కనుక నాయనా! నీకుఁ జిరకాలమునుంచి మనోగతంబుగా నెలకొనియున్న శివభక్తి మిటిమిటికుండునట్లుగాఁ గాపాడుకొనుచు మెలంగుచుండుము.

భస్మరుద్రాక్షలు ధరించినవారిని శివస్వరూపులుగ భావించుకొనుము. ఒకవేళ శివభక్తులందే దేని దోషమున్నయెడల దానిని దోషంబుగాం గొనక మేలుగుణంబుగనే భావింపుము. శత్రువులైనను లింగధారులై నీకంటంబడిరేని వారిని మిత్రులుగా నెంచుకొనుము. నీవు పట్టిన వీరవ్రతము అట్టి వ్రతంబున కెప్పట్టునను చ్యుతిలేకుండునట్లుగా గాచుకొనుము. నీమతంబు వర్ణాశ్రమధర్మంబులను బరిపాలింపని సర్వజనసమ్మతంబు నేక శివార్చనాపరాయణంబగు వీరశైవమతము. ఇట్టి మతంబున కెన్నండేని భంగము రానీయక శివభక్తులెల్లరు నేకజాతివారే గాని భిన్నజాతివారుగా వారి నెంచి కులభేదంబు వారియందారోపించి న్యూనాధిక భావంబులం జూడక సర్వసమత్వబుద్ధిచే నందఱ నొక్కజాతివారుగా నెంచి వారలతోం గలసిమెలసి యుండుము. ప్రకృతమున లోకము శివభక్తివైకల్యంబు నొంది యున్నది. అది శివభక్తిమార్గమును వదలి నూతన భక్తిమార్గములం గల్పించుకొని వితండవాదములు [illegible] జేయు దుర్జనులయెడ మృత్యుప్రాయుండవై వారల నిర్మూలింపుము. వేదోక్తమున వర్ణాశ్రమధర్మరాహిత్యంబగు నీజంగమ శివభక్తిని యథావిధిగా నీభూమిపై విలసిల్లం జేయుము. శివార్పిత శేషము నేగాని యితరపదార్థముల నెన్నండు గ్రహింపకుము. శివతాదాత్మ్యంబు గలవాండవగుటకుం దర్పుని దర్పమడంచి వానిని భస్మమాత్రావశిష్టుంగాం జేసిన శివుని మాడ్కి నీవును వానిని గెలిచియుండవలెను గాని, వానిబారికి లోనై మోహకామావేశంబుల నొంది పరసతులం దిలకించి భ్రాంతచిత్తుండవై వారలయందు బద్ధానురాగుండవుగాక, నారీస్తనజఘననాభీదేశంబులు దృగ్గోచరంబులైనం జిత్తచాంచల్యంబు నొందక యవి మాంసపిండవసాది వికారములని నిశ్చలమనోభావుండవై స్త్రీపురుషభేదము దేహమునందే గాని లోనియాత్మకు లేదని గ్రహించి యట్టి భేదరాహిత్యంబు సూచించుటకే, శివుండు సగమాండురూపును సగము మగరూపును దాల్చి దేహ

మాత్రమున భేదముంగనఁబడుచు నంతరంగమున భేదము లేదని పరం జ్యోతి రాకారంబున వెలుంగుచు మనల రక్షించుచున్నవాఁడని నీవు తెలుసుకొని యితరులకు సుబోధకముగా నెఱుఁగఁజేయుచు నిర్మోహ నిశ్చల తత్త్వంబులతోఁ గూడిన జీవన్ముక్తుని భావంబునను నీవు శివై కపరాయణుఁడవై వచ్చి శరణాగతభక్తులను వంచింపక రక్షించుటయే యధి కతరమగు శివభక్తుఁడని యెఱుంగుము స్థావరజంగమాత్మకమగు నీ సృష్టిప్రపంచంబులో జంగమమునకు సర్వంబును నాస్వరూపంబుగా నె ఱుంగుము ఆట్టి జంగమంబులకు సర్వదా శరణ్యుండవై రక్షించుచుం డుము కొందఱు వితండవాదులు నిన్ను వశపఱచుకొనుటకు నిన్ను బోధించి పరమతంబులకుఁ ద్రిప్పఁ బ్రయత్నింతురు వారి దుర్బోధ లకు మోసపోయి వశుండవు కాకుము ధన్యతం జెందియుండియున్న నీవు ధన్యత్వంగా పాడుకొనుము ఇట్టి చరిత్రమును చెప్పిన యెడల జ్యోతిస్స్వరూప నిరూపితుండగు ఫాలాక్షుండు వారిని రూపుమాపును. నీనీమంబును స త్యంబును ధీమంతుండవై యెంతమాత్రముఁ బోనీక నిలుపుకొనుము. సర్వదా సాంబసదాశివప్రజాధురంధరుండవు కావలెను." అని యిట్లు భగవంతుఁడందఱుం జూచుచుండ మునివేషంబున వచ్చి యందఱు వినుచుండ బసవనకిట్లుపదేశించి మఱల నందఱుఁ గనుచుండ గుడిలో ని కేఁగి యదృశ్యాకారంబు నొంది యెప్పటి లింగాకారంబున నుండెను. అదిగని సభాస్థ జనంబులు విస్మయులై యాశ్చర్యరస నిమగ్నులై

అప్పుడు సంగమేశ్వర పురజనులు బసవేశ్వరునిఁ గాంచి యాడుట

"ఇతఁడె శివుఁడు మునివేషమున వచ్చి నిజతనూజునకు హితం బులుపదేశించి యెప్పటి యట్లగుడిలో దూరి లింగాకారంబున డాఁగి యున్నవాఁడు కానిచో నింత యపూర్వముని పుంగవు నింతకుమున్నె న్నఁడేని మనము చటఁ జూచి యుంటిమె? ఇంతకు మనము చూచుచుండ మునివేషమున గుడిలోనుండి వచ్చి మఱల మనము చూచుచుండఁగనే

గుడిలో నంతర్హితుండయ్యె. ఇంతకన్నఁ బ్రత్యక్ష ప్రమాణ మేమి గలదు? ఆహా! ఏమి యాశ్చర్యము ఈబసవన్న భక్తి యెంత యపూర్వమైనది ఈతండు శివున కెంతయనాది సద్భక్తుఁడో గదా కానియెడల నీతఁడు రాఁగానే మునివేషంబున గుడినుండివచ్చి యీతనిఁ గౌఁగలించుకొని యనూనయించి మృదుమధురగంభీర భాషణంబులఁ బుత్రవాత్సల్యంబు దేఁటపడ నాతనికి హితోక్తులుగఱపి మఱల యథావిధిగా గుడిలోనికఱిగి తన లింగరూపంబున నున్నవాఁడు ఇది గని మనము ధన్యులమైతిమి బసవనివలె మహాదేవుని ప్రసాదంబుఁ బడయనేరని మన జన్మంబు లేఁదుకు? బసవన్నదే సాఫల్యమైన జన్మము. మనజన్మంబులు నిరర్థకంబులు" అని మెచ్చుకొనుచు బసవకుమారుని వంకఁ దిరిగి "భళిర! బసవా! భద్రరూపరుద్రావాహ, సర్వలోకైకపూజ్య, బసవకుమార, బసవేశ్వర, ఈశ్వరాభేదభావ, కీర్తివిస్తార, భక్తిసార, నీభాగ్యమే భాగ్యము నీజన్మమే సఫలజన్మము. నీవే ధన్యుండవు మాబోంట్లుండిన నేమిప్రయోజనము శివభక్తిసారమంతయు నీయందె యిమిడియున్నది. నీవిత పవిత్రజన్ముఁడవు గనుకనే పరమేశ్వరునకుఁ బుత్రప్రాయుండవైతివి తొల్లి భగవంతుండైన శివుఁడు జంగమరూపంబున భక్తుల భక్తిసారంబరయుఁగోరి విషమంబులగు కోరికలంగోర భక్తులు వానినోడఁగూర్చి తత్ప్రసాదంబు బడసిరి అందుఁగొందఱ చర్యల నెఱింగింతు వినుము భల్లాణచక్రవర్తి భగవంతుఁడు కోరినందునఁ దన భార్యను స్వామికి సమర్పించెను అంత స్వామిమెచ్చి యాతని భార్య ప్రక్కలోఁ బసిబిడ్డఁడై వారల కోర్కెఁదీర్చెను ఇట్లనె ప్రతివానిని విస్తరించి చెప్పవేల వారలు చేసిన విషమ కార్యములం బేర్కొందుము. మఱియొక భక్తుఁడు తన యొంటి వస్త్రమును స్వామికి సమర్పించి తాను దిగంబరుఁడయ్యెను. వేఱొకఁడు తన తనయుని శిరము వండిపెట్టెను. ఇంకొకఁడు తండ్రినిఁ జంపెను ఇట్టి యసంభవములగు కృత్యముల

నాచరించియు భగవత్కృపవల్ల నష్టమేమియు లేక యనుగ్రహింపఁబడిరి. అట్టి పురాతన భక్తులెవ్వరును బాలుఁడవగు నీ కీడుగారు. స్వామి నీభక్తికి మెచ్చి ప్రసన్నుండయ్యె నందుమా, నీవు సరిగా నెనిమిదేండ్లయిన వయస్సునఁ బూర్తికాలేదు గర్భాష్టమ శరద్వయస్కుఁడవు అందు గర్భగతవత్సరములు మూఁడువల బోను ప్రకృతమున నైదేండ్లు మాడుగల బాలుఁడవు ఇట్టి బాల్యమున నిట్టి భక్తిజ్ఞాన సంపన్నుండవు గనుక నే మాతులుండగు బిజ్జలదేవ దండనాయకుఁడు దివ్యనుంగుఁదనయను సమానవయస్కను నీకుఁ బెండ్లిసేసి బాలుండవయ్యును నర్హపాత్రుఁనిఁగా నిన్ను భావించి పనికూనను నీవెంట నంపివేసెను భగవంతుఁడు సర్వజ్ఞుఁడు, సర్వజగదంతర్యామి గనుక నీభక్తిఁ దాను పరీక్షింపకయే యెఱిఁగెను గాన నిట్టి నీకితరమనుష్యమాత్రు గురువులు చాలకని తానె నీకు గురుండై యుపదేశించి యేకగురుండై నీయెడలఁ బ్రవర్తించుచున్నవాఁడు. నిన్నుఁ జూచిన మామనంబు లాశ్చర్యభావంబు నొందుచున్నవి వేయేల, నిదానించి యోచించిన నీ యీశ్వరునకును నీకును భేదభావంబించుకంతయు నున్నట్లు మాకుఁదోఁపదు. శ్రుతియును దిలకింప నింకొక్క యంశంబు మామనంబులకు గోచరంబగుచున్నది అది నిజంబు కావచ్చును. ఏమన, భూలోకంబునఁ గర్ణాటదేశంబునఁ గేవలమడుఁగంటి యున్న శివభక్తినిఁ బునరుద్ధారణంబుఁగావించుటకుఁ దనయభేదస్వరూప స్వభావంబులు గల నిన్ను బోధించి యవతరింపుమని యానతిచ్చి యీశ్వరుఁడె యనిపె ననియు, మాదమాంబ సంతానాకాంక్షఁ గడునియమముతో నందినోము నోచి నీవంటి పుత్రునిఁ గోరుటయు నామెనె పవిత్రమైన గర్భముగా నీవెంచి దానినుపాధిమాత్రంబు సేసుకొని యవతరించితివనియుం దోఁచుచున్నది. ఇది యేమి నిక్కువంబుగానిచో నింత బాల్యంబున నిట్టి భక్తిప్రభావ బా

హాత్మ్యంబెల్లు గలుఁగును. మహావటవృక్షమంతయు నణుమాత్రంబైన
తద్బీజంబున నడఁగి యుండి యది భూగతంబుగాఁ గానందునుండి
బయలువెడలి వ్యాపించినట్టుల నతిబాలుండవగు నీలోనీమహద్భక్తియు
డఁగి యున్నది ఇఁకమీఁద దిగంతంబులకు దీని యూఁడలఁ బ్రసరిం
పఁజేసి విస్తరిల్లు వటభూరుహంబు చందంబున నీకీర్తిప్రతాపంబులును,
భక్తిజ్ఞాన ప్రభావంబులును, నీదైవికప్రజ్ఞావిశేషంబును నీవు సేయఁ
బోవు నమానుషకృత్యంబులును దిగంతప్రాంతంబులై నీకఖండశ్రే
యోదాయకంబులు గాఁగలవు. రూపంబున బాలుండవయ్యును వస్తు
తః మహామహుండవగు నిన్నుఁ గన్నులారఁ గాంచితిమి మానేత్రంబు
లు సఫలంబులైనవి మాజన్మంబులు సార్థకంబులైనవి నీమూలం
బున శివభక్తిమణుల మొలకయెత్తి భూమియందు వ్యాపింపఁగలదు
మేము కోరినదియు నదియే కాన, నో బసవకుమారా! మహానుభా
వా, ప్రత్యక్షరుద్రా, భద్రపూర్వస్వరూపా, మమ్మెల్లఁ నీయపాంగ
దృష్టిచేఁ గాపాడుము" అని యెల్లవారును దన్నుంగొని యాడఁగొలి
చియున్నవారలం గని మందహాసంబున నాదరించి వారి వీనులకింపుగ
దుర మృదుమధురస్వరంబున శివగీతంబులం బాడుచుఁ దొల్లి, శివుండు
బాలుండగు మేధా దక్షిణామూర్తి రూపంబున వటవిటపి సమీపంబు
నజ్ఞానముద్రా ప్రదర్శనంబున సకలమునీశ్వరుల సందియంబులు దీర్చి
జ్ఞానోపదేశంబు సేసిన చందంబున బాలుండయ్యునుఁ దన మందహాసం
బున వారిసందియంబులు దీర్చి తన మహానుభావత్వంబు వారలకుఁ
దెలిపెడు రీతిని శివజ్ఞాన తత్వబోధచే బసవేశ్వరుఁడు గొన్నిదినంబులా
కప్పడి సంగమేశ్వరమున నిల్చియుండెను.

బసవపురాణము.

ద్వితీయాశ్వాసము

ఆకళ్యాణపురమున బిజ్జలరాజు మంత్రియైన బలదేవుఁడు బసవన్నకుఁ దనకూఁతు నిచ్చి మహావైభవముతో వివాహంబుఁ గావించుట ప్రమథులు విని మిగులసంతోషించినవారై అట్టివాఁడు తమ సన్నిధానం బందుండఁ దగినవాఁడని పరమేశ్వరునకు విన్నవించి తదాజ్ఞచే నతనిఁ గైలాసంబునకు రమ్మని పిల్వఁ బంపినారోయనునట్లు మఱికొన్ని దినంబులకు బలదేవామాత్యుండు శివదూతాహూతుండై తదనుసరణసరణిం గైలాసగతుండై శివసాయుజ్యంబు బడసెను.

బిజ్జలరాజు బసవేశ్వరునిఁ బిల్వఁబంపుట.

ఆతని మరణంబునకు బిజ్జలరాజు మిగుల వ్యసనమునొంది యాతనికుటుంబమునందు సమర్థుఁడగువాని నాతనిస్థానమునందు నియమించి కుటుంబరక్షణంబు గావించు నుద్దేశముతో నాతని బంధువులం గలయఁ గనుంగొని యిట్లనియె "ఓబలదేవబంధువులారా! మీకన్న నెక్కువ విచారమును నేను బలదేవమంత్రి మరణవిషయమునఁ బొందుచున్నాను ఇఁక మీరు దేపదే యాతనిఁ గూర్చి వగవఁ గూరుట మాని యాతనిపదవికిఁ దగినవాని నొక్కని దనఁ కుటుంబములోని వానిం జేకొంటిరేని, నేనాతనిం దగు బహుమానంబున రావించి బలదేవుని పనిలో వానిని నియమించి తత్కుటుంబరక్షణంబుఁ గావింతు" నని ప్రభువు వచించిన తక్షణమే బంధువులందఱు నైకకంఠ్యముగా

రాజుతో నిట్లు విన్నవించిరిః "దేవా! మాబలదేవమంత్రి కల్లుడగు బసవేశ్వరుఁడున్నవాఁడు. ఆతండమానుష తేజోవిలాసి. మాదమాంబా గర్భశుక్తిముక్తాఫలంబు సమస్తసద్గుణాలంకారుఁడు. సకలవిద్యాగరిష్ఠుడు. వేయేల! అతనిమహామహిమంబెట్టి విషయంబున దేవరకు నాశ్చర్యజనకంబుగాకపోదు. అదిమనవిసేతుము సావధానులరై చిత్తగింపుఁడు నిజవివాహానంతరమాతండు భార్యయగు గంగమాంబయు నగ్రసోదరియగు నాగమాంబయుఁ దనతోడనరుదేర కప్పడిసంగమేశ్వరమునకుం బోవుచుండ నందఱుఁ గనుచుండ సంగమేశ్వరుఁడు మునియాకారముతో గుడినుండి బైటవచ్చి బసవేశ్వరు నాలింగనముసేసి "వత్సా" యని పిలిచి యనేకంబులగు హితోక్తులు గఱపి మఱలనందఱు నాశ్చర్యనిమగ్నమానమానసంబులం జూచుచుండ నాలయంబులోని కదే రూపంబుననరిగి యట నంతర్ధానంబు నొందె. కనుక మహాప్రభూ! ఇట్టిభగవత్సాక్షాత్కారంబుగల మహానుభావుఁడు మీకు ప్రధానమంత్రియై యున్న నిఁక మనరాజ్యంబు భాగ్యమేమనవచ్చు. అట్టివానిం దక్షణము పిలువఁబంపుఁడు. అతండిప్పుడు సంగమేశ్వరమునందే యున్నవాఁడు. "అలస్యాదమృతం విష"మ్మన్నటుల నాతండు స్వతః వైరాగ్యోపహతచేతస్కుండగుట నేక్షణ మెందేగునో కానవైళంబ పిలువఁ బంపుఁ" డని బంధుజనులువిన్నపం బొనర్ప, రాజు కుతూహలాయత్తమానసోల్లాసభాసమానుండగుచుఁ దనయితరమంత్రి జనంబును రథగజతురగపదాతిచతురంగ బలసమేతంబుగాను, బహువిధాలంకృత భద్రగజపురస్కృతంబుగాను, బసవేశ్వరుఁ దోడ్తేరఁ బుత్తెంచెను.

మంత్రులు బసవేశ్వరు నామంత్రణంబు సేయుట

అటుల ననుపఁబడిన మంత్రిజనంబులు కతిపయ ప్రయాణంబులఁ బసవేశ్వరు నతివేగంబునఁ సంగమేశ్వరాలయమున ముఖమంటపంబున దివ్యజ్ఞానవిగ్రహుండై, నిజాంగనాగ్రజలే తనకు ననుకూల

సహాయనులుగాఁ దదేకదీక్షా తన్మయత్వంబుల గీతగానంబు సేయు చున్నవాని, సబహుమానంబుగా, సవినయంబుగా సమానయించి యిట్లని ప్రశంసించిరి. "స్వామీ! బసవేశ్వరా! నీవు బాలుండవయ్యును సర్వజనసమ్మాన్యశీలు డవు. నీవాసంగమేశ్వరున కత్యంతప్రియ సుతుం డవని లోకోక్తి వినంబడు. తుచ్ఛంబులగు మానవభోగంబులం బరిహ రించి దివ్యజ్ఞాన సంపన్నుండవై జీవన్ముక్తుండవగు నీకుమానుష మర్యా దాధికారభోగంబులు రుచియింపవని మాకుఁ దెలియును. అయినను మేము నిన్నుఁ గోరుట మాకొఱకుఁగాని నీలాభమునిమిత్తముగాదు. ఒకవిధమున నీకును లాభకరమేయనవచ్చును అదియుంద వివరించె దము. నీమామయైన బలదేవమంత్రి కైలాసగతుండగుట నీకుఁ దెలిసిన విషయమే. అతనిస్థానమున నిన్నుఁ బ్రధానమంత్రిగా నియ మించుకొన నుద్దేశించి నిన్ను సవినయంబుగాఁ బ్రార్థించి తోడ్తెచ్చుటకు బిజ్జలరాజు మమ్ములను నీయొద్ద కిపుడు పుత్తెంచినవాఁడు. మాయం దాదరభావముంచి మాతోఁడ నరుదెంచి యీపదవిఁ గైకొమ్ము అది మాకువైభవముగా నుండును నీమామస్థానములోఁ నిన్నుఁ జూఁ చుచుండుట వలన మానేత్రములు సఫలములుగాఁ గలవు. మఱియు నిన్ను దర్శించుటకు బహుప్రదేశములనుండి బహువిధ ములగు భక్తులు చనుదెంచుచుందురు. వారల నాదరించి వలయు భోజ నభాజనంబుల వారలనుఁ దృప్తులఁగావించుటకు నీకును ధనమావశ్య కము. నీవీపదవి నంగీకరించితివేని మిగుల ద్రవ్యసంపన్నుఁడవగుదువు. రా జిచ్చుమాసవేతనమే నీకు సమృద్ధిగా నుండును. అది నీకవసరము లేక పోయినను నీకడకరుదెంచు భక్తులయందు వినియోగము కాఁగలదు గ నుక మమ్ముఁ ద్రోసివుచ్చక మావిజ్ఞాపన మంగీకరించి నీకై యలంక రించి తెచ్చిన యీభద్రగజంబు నధిష్ఠించిరమ్ము" అని బహువిధముల దన్నామంత్రణంబుసేయు మంత్రుల నాదరణపూర్వకముగా గారవించి

వారలతోఁ దాను నిజవనితాగ్రజాతా సమేతంబుగా గజవాహనంబు
నూని సామ్రాజ్యయోగంబునఁ బురంబునకరుగుచుండె.

అంతనిక్కడఁ గల్యాణపురాధీశుండగు బిజ్జలరాజు బలదేవామా
త్యుజామాత యేతెంచుచున్నవాఁడని విని యాతని యాగమనంబున
కతిముదంబున నెదురుసూచుచున్నవాఁడు గావునఁ బురము శృంగారిం
పించి చతురంగ బలసమేతంబుగా నెదురేగి నాతని మార్గంబున వాహనం

బసవేశ్వరుని ప్రధానమంత్రిగా నభిషేకించి యూరేగించుట

బుడిగిపాదచారియై వచ్చుచున్న బసవన్న నభివందనపూర్వకంబుగా నాలిం
గనంబు సేసి యాతనితో వచ్చుచున్న భార్యను నగ్రసోదరిని దెత్తుగుచిత
బహుమానంబులచే నిజాంతఃపురపరిచారికలతో గలదేవిని దండనాయకు
గృహంబునకనిపి బసవేశ్వరుం దక్కిన మంత్రులను దన యాస్థానంబునకుఁ
గొంపోయి యమాత్యభృత్యకోశాధిపసామంతపౌరజానపదసుహృద్బా
ధవ పురోహిత దైవజ్ఞానులతోఁ గూడి వందిమాగధులు కైవారంబులు సే
యుచుండ నిండుకొలువున బసవేశ్వరుని స్తుతిసన్మానముచే సింహాసనాసీ
నుం జేసి సభ్యుల యనుమతంబునఁ బసవన్నిష్టను దండనాయకులపైని బ్ర
ధానమంత్రిగా నాతని నభిషేకించి భద్రముద్రికఁ జేతికందిచ్చి "నన్నును
నా రాజ్యంబు సర్వంబును నీవ యేలు"మని యానతిచ్చుటయు నమ్మ
హానుభావుండు చిఱునవ్వు నవ్వి "రాజా! సర్వరక్షకుండగు పరమేశ్వ
రుని కొక మనుష్యమాత్రునిం బాలించి రక్షించుట యొక పెద్దకార్యమా!
నీవా భగవంతుని యందు నిశ్చలభక్తి గలవాఁడవై శివదాసుల యెడల
భయభక్తులుగల వాఁడవై మనుచుండుము. అట్లైన నిన్నును నీప్రజ
లను నేను గాపాడెదను. నీచేత నీరాజ్యమఖండసామ్రాజ్యంబుగా నే
లించెదను" అని చెప్పి ముద్రికఁ గైకొనెను. అంత బసవేశ్వరుని రాజు
భద్రగజారూఢునిం జేసి మంగళవాద్యములతో నతఁడే మనప్రధా
నమంత్రి యని భేరీధ్వని పూర్వకంబుగాఁ బురజనులందఱకుఁ జాటించె

ష్ఠాంచన యానతిచ్చి పట్టణపు వీథులందూరేగింపఁ బంపిన నట్టి యూరేగింపు మహోత్సవము దర్శించెడు పురజనులును రమ్యహర్మ్యంబుల పైగవాక్షములనుండి చూచుచుండెడు పురాంగనలు నాతనిపై సేసలు చల్లుచు “బసవేశ్వరుఁడను నితఁడేనా? ఇతనినేనా లోకులందఱు పరశంభుఁడందురు? ఆహా! యీ భవ్యసుందరాకృతి మాలాధారణాదులం దంచితంబగు నీతని యాకారముం గనినంత నేఁడల మహాలోకాభిప్రాయము కలఁడు దగినవాఁడు గానే యున్నాఁడు ఇతఁడేనా మండంగి మాదిరాజ భార్యయగు మాదలాంబ గొడ్డుపోఁగి జన్న ముద్దుబిడ్డఁడు? ఇట్టి సుకుమారుని, నవమన్మథాకారుని, జ్ఞానస్వరూపునిఁ గనుటకు నామె యెన్ని నోములు నోచినదో? ఈ భూలోకము మాటుకఁ జేయున్న శివభక్తిని పునరుద్ధారణ మొనరింప మానవరూపమున నిట నవతరించిన సాక్షాత్పర శివుండితఁడే నిశ్చయముగా సు” అని యనేక ప్రకారములఁ గొనియాడుచుండ నూరేగి మరలి నిజగృహంబున కేఁగి మజ్జనభోజనాది క్రియ లొనర్చి యాసాయంతనము నిజపత్నియగు గంగమాంబికతోడను సోదరియగు నాగమాంబికతోడను బలదేవ మంత్రి భార్యయగు తన యత్తతోడను గూడి సల్లాపంబుల సుఖగోష్ఠి నుండెను

బసవేశ్వరుని శివభక్తి శాసన రూపముగాఁ జేయించుట

మఱునాఁ డుదయమున బసవేశ్వరుఁడు యథాకాలప్రబోధితుఁడై నిత్యకృత్యస్నానసంధ్యావందన శివపూజాదు లొనర్చుకొని యుచిత వస్త్రాలంకారంబులఁ దాల్చి కొలువు కూటంబున కేఁగి ప్రజలనెల్లఁ రావించి యెల్లరు శివభక్తి శివపూజాపరులై సర్వదా తమతమకార్యములం దీర్చుకొను చుండవలయునని యాదేశించి, మఱియుఁ దనరాజ్యమందంతటను రాష్ట్రజనులు సదా తమతమ జీవయాత్రానుకూలంబులగు కార్యంబులు సేయుచున్న వారైనను నిర్మల నిశ్చల మనంబులతో శివపూజమాహాత్మ్యము తిథివార మాససంవత్సర నిర్ణీత సకాల పరి

వర్తింబుగానే నుండక సేయుచుండవలెనని చారులచే నాజ్ఞాపత్రంబు లనుపుటయేగాక యదియె యొక శాసనంబుగావించి ప్రకటించించెను. ఈశాసనము నందలి ముఖ్యవిషయములేమన:—

(1) శివరాత్రియందు నేడాదికొకతూరి మాఘకృష్ణచతుర్దశినాడు సర్వజనసమాచరణీయంబని జనసామాన్యవిశ్వాసము. అదినిజమేగాని భక్తులకుఁ బ్రతిరాత్రియు శివరాత్రియేగాన శివభక్తులెల్లను ప్రతిరాత్రియందును లింగోద్భవకాలముపర్యంతము శివపూజ జరుపుచుండవలసినదే. శివభక్తులనేవారలను దూషింపఁగూడదు. శివభక్తులే శివునిస్వరూపమని భావింపవలయును. భక్తులం దేదియైన దోషమున్న యెడల దానినుగ్గడింపఁగూడదు భక్తులనెన్నఁడు నెత్తిపలుకఁగూడదు

(2) సాక్షాత్తు పరశివుఁడైనను నాకిదికావలెనని యడుగఁగూడదు. శివభక్తులడిగినది లేదనఁగూడదు ఇచ్చుట యందాలస్యము కూడదు భక్తులను వంచింపఁగూడదు. భక్తులేమి యడిగినను మారుమాటాడక యిచ్చునది తనయొద్ద లేకున్నను వేఱొకని నడిగి తెచ్చి యిచ్చునది

(3) తనకెంత సామర్థ్యమున్నదో యంతియే సేతునని చెప్పునది గాని, చేతఁగానిపని సేతునని ప్రాగల్భ్యము లాడఁగూడదు. అది తప్పఁగూడదు అన్నదానికన్న నధికము సేసి కనపర్చవలెనుగాని తక్కువ గన పర్చకూడదు. ఆడినమాటలలో బొంకు యుండఁగూడదు

(4) కామక్రోధలోభమోహ మదమాత్సర్యంబులను నరిషడ్వర్గమును జయింపవలెనుగాని మనస్సున వానికెన్నఁడును జోటియ్యఁగూడదు. వానిని మన్నువలెఁ జూడవలెను పరులనెన్నఁడు సాధింపఁగూడదు. పరనిందను తానును పొందఁగూడదు. అందఱు శివభక్తిపూజాపరాయణులై యుండవలెను.

(5) ఇతరుల మర్మములను వెలిబుచ్చఁ గూడదు. శివమతేతరులకు సమయమిచ్చి వారితో మాటాడఁగూడదు పరమతవాదులను భంగపఱుపవలెను. శివదూషణము తనచెవులతో వినఁగూడదు

(6) శివభక్తులధనము నపహరింపఁ గూడదు. భక్తులకు ప్రీతి వాఁడు నతఁడై యుండవలెను. భక్తులనెవరు నాక్షేపింపఁగూడదు వారాడినదే మాట త్రొక్కినదే త్రోవ వారినెవ్వరును వారింపఁగూడదు. లింగముగల ప్రతిజంగమును ప్రాణలింగముగా భావించుకొనవలెను

(7) పామరుల నెన్నఁడును వేఁడఁగూడదు. భవులకు దండము పెట్టఁగూడదు. (భవులనఁగా లింగధారణ లేనివారు.) దుర్గ్రహులకైన భవులకు దానధర్మములు చేయఁగూడదు పాపబాధలకు లోనై యుండఁ గూడదు. అనఁగా పాపకార్యములను చేయఁగూడదు. సంసారమందెల్లపుడు మునిఁగి యుండఁ గూడదు. కుమ్మరిపురుగు బురదలోని వసించుచుఁ దనయొడలికి బురద నెట్లు తగులనీయదో అట్లు సంసారములో సైతము ప్రతిదాని నంటీయంటని రీతిగా నుండవలెను.

(8) ఇంద్రియములను జయింపవలెనుగాని వానికిలోఁగి యుండఁ గూడదు సర్వదా శివభక్తిపరాయణత్వమున నుండవలయును. వేదచోదితమైన యాదిశివమతములను నెలకొల్పవలెను.

(9) తలపట్టి ప్రమాణముసేయఁగూడదు శివశరణావ్రతులను వెదకిరక్షింపవలెను శివశరణుల నెటఁగన్నను చేతులెత్తినమస్కరింపవలెను. (శివశరణవ్రతులనగా "సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణంవ్రజ, అహంత్వాం సర్వపాపేభ్యోమోక్షయిష్యామి సువ్రత" అని అని భగవద్వాక్యము సర్వధర్మములను విడిచి యొక్కఁడనగు అనఁగా నాకన్నపరము లేదనే భావములో నన్నేశరణుపొందుము. అట్లయిన నిన్ను సర్వపాపములనుండి నేనుతొలగింతును, అనిభగవంతుఁడు భక్తు

నిరుపదేశించును గనుక యేమానవుఁడు పాపభీతిచే నేకర్మవలన నేపాప
ము సంభవించునో యేపాపమునకే శిక్షసంప్రాప్తమగునో అట్టివిచ
క్షణ సేసి కర్మ నేరక తన్నుఁజూసి రక్షించు భారము శివునియందే వైచి "అన్య
థా శరణం నాస్తి త్వమేవ శరణం మమ" యను భావముతో శివునే శరణు
పొందియున్నచో గాని పాపపుణ్యంబుల నెఱుంగి యాచరించుచుండునో
అట్టివాఁడు శివశరణాగతుఁడు. లేక శివగణుఁడు ఈలాగిది భక్తులను
వెదకి కాపాడవలెనని భావము,

అని యిట్లు ప్రత్యేకనిబంధనలు శాసనరూపముగాఁ బ్రకటించి
ప్రతివారును నిత్యము ప్రాతరాది ప్రాతః పర్యంతముఁ దాము సేసిన
కృత్యము లన్నియు శివార్పితములుగాఁ గావింపవలెనని సామాన్యవిధి
యొకటి సైతము ప్రకటీకృతంబు గావించెను సామాన్యవిధియనఁ
గా "ఆత్మాత్వం గిరిజామతిః పరిచరాః ప్రాణాశ్శరీరంగృహం, పూజా
తే విషయోపభోగరచనా నిద్రాసమాధిస్థితిః, సంచారః పదయోః
ప్రదక్షిణవిధిః స్తోత్రాణిసర్వాగిరో, యద్యత్కర్మకరోమి తత్తదఖిలం
శంభో తవారాధనం" ఓశంభూ! మహాదేవా, యీదేహమందలి యా
త్మయే నీవు మతిలేక బుద్ధియే పార్వతి. ప్రాణములే యనుచరులు శరీర
మెయిల్లు అనఁగా నీయాలయము ఇంద్రియ విషయభోగములన్నియు
నీపూజ నిద్రయే సమాధి పదసంచారమే నీకుఁ జేయు ప్రదక్షిణము
సర్వవిధములగు వాక్కులే స్తోత్రము ఇట్లు నాయొనరించు ప్రతిదిన
నిత్యకర్మ మేదియో అదియెల్ల నీయారాధనముగాఁ గైకొమ్ము', అని
ప్రతిదినమీ ప్రార్థనా పూర్వకముగా నిద్ర మేల్కొన వలయునని
సామాన్యవిధి

ఇట్లు తన మతప్రచారము రాజశాసనముగాఁ గావించి బసవేశ్వ
రుఁడు విధ్యుక్తముగాఁ బ్రజాపాలనంబు సేయుచు ననేకమహిమలు
గనపఱచుచు రాజుయొక్కయు బ్రజలయొక్కయు మెప్పును బడయు

చుండెను. ఇట్లు బసవేశ్వరు మాహాత్మ్యంబు బసవేశ్వరునకే యెఱుకలేక నాతొల్లి పరమేశ్వరునికి నార్యామహాదేవికిఁ బ్రమథగణనాథునకు గోచరమగును గాని వేయుశిరంబులుగల యాదిశేషుఁడైన నెఱుఁగఁజాలఁడు మఱియు నీబసవేశ్వరుని జనులందఱు భక్తిజ్ఞానవైరాగ్య సంపన్నుఁడనియు, వేదాంగపారంగతుఁడనియు, ధైర్యసాహసౌదార్యాద్యనేక గుణగణయుతుండనియు నీతికోవిదుండనియు, సకలవిద్యాపరిపూర్ణుఁడనియు, దృఢప్రతిజ్ఞుఁడనియు నిత్యసత్యవ్రతుండనియు, త్రిగుణాతీతుండనియు, త్రికాలవేదియనియు, శాంతస్వభావుఁడనియు, సర్వజ్ఞుఁడనియు సర్వసంపత్సమన్వితుఁడనియు వదాన్యోత్తముఁడనియు నిన్నేమేల కేవలము పరశివుని యవతారమని నుతించుచుండిరి. శివభక్తులెందఱువచ్చినను వారల కేది కావలసినను నదియెల్లం బరిపూర్ణముగా నిచ్చువాఁడనియు లోకమందంతట నొక ప్రవాదవ్యాపించెను. అందువలన లోకమందున్న భక్తజాలమంతయు బసవేశ్వరు దర్శనార్థము నిత్యము వచ్చుచుండెను ఈవచ్చువారిలోఁ గొందఱు నిజమనంబులఁ దమకోర్కెలు తమపట్టిన వ్రతములు బసవన సఫలములు సేయఁగలఁడను నమ్మకముతోడను కొందఱీతం డెట్టిచ్చునో చూతమను తలంపులతోడను మఱికొందఱు నిశ్చలవైరాగ్య భావులు తమ వైరాగ్యముద్ర నవలంబించి కేవలము భక్తివిగ్రహుండగు బసవేశ్వరుని దర్శించు భావంబులతోడను నానావిభక్తులు నానావిధములగు వేషభాషలతో నరుదెంచుచుండిరి ఇట్లు తీర్థయాత్రలకుఁబోవు తైర్థికావళివలె భక్తజనులందఱు బసవేశ్వరుదర్శనముచేసిన మాత్రమున దృఢభక్తిగలుఁగునను నమ్మకముతో బసవతీర్థ మాడఁజనుదెంచుచుండిరి అందుఁ గొందఱు కరితురగాందోళికారథారూఢులై తమతమ బిరుదనిశానులతో సందుకుందగువాయిద్య విశేషంబులుగల మహాధిపతులగు కిరీటస్వాములును మఱికొందఱు భస్మరుద్రాక్షమాలాలం

కృతదేహులై శివచిహ్నంబులఁదాల్చి రెండవశంభుఁడను నాకృతుల
తో వచ్చువారును లింగాంగసంగతదేహులు లింగతన్మయులు
నైయుండెడి వారలకిందఱకు వలయువస్తువులను గిరినుండివచ్చుటకు
పూజాద్రవ్యంబులు సమకూర్చి వారివారి శివపూజలు యథాప్రకార
నిర్వర్తితంబులుగా [illegible] జేయు [illegible] వారి నియోగించి
వారలకు భోజనపదార్థములు కావలసినట్లొసంగుచుండ నవి యె
ల్లనారగించుచు వారలు నిర్విచారులై సకలోపచారంబులం బొందుచు
దేవేంద్రభోగంబు లనుభవించుచుండిరి. ఇట్లరుదెంచు భక్తనివహసం
ఖ్య దినమునకు మూఁడు నాలుగు వేలకుఁ దక్కక నంతమాత్రము సడ
లియనుచు తేమ భక్తులకరతి నిష్ఠాకసత్త్వపూర్ణులనుగా జేయుచు నుదిన
ము వారలయోగక్షేమ మరయుచు [illegible] వారిసేవఁజేయుచుండును

చన్నబసవని చరిత్రము

ఇట్లుండఁగా బసవేశ్వరుని యగ్రసోదరియగు నాగమాంబ
తమ్మునియందలి వాత్సల్యముచే నాతని విడువనేరక యింటఁజని
కనిపెట్టుకొని యున్నదిగావున నాతనివివాహకాలమునందే తానును రూ
పవయోవిలాసియగు నుచితవరునకు మేనమామచే నొసఁగఁబడి విధివిహి
తపరిణయంబు గావింపబడినదై నిజభర్తృసమేతంబుగా బసవేశ్వరు
నొద్దనేయుండెను. ఆమెయొకానొక మంచిముహూర్తమున నొకకుమా
రునిఁగనియెను ఆచిన్నవాఁడన్నివిషయములలోను మేనమామనే పోలి
యుండెను ఆచిన్నవాఁడును సకలసద్గుణసమేతుఁడై భక్తిజ్ఞానవైరా
గ్యంబుల మేనమామకెంత మాత్రమీషత్తీయక యాతనికే
శిష్యుఁడై యనువర్తనంబున నుండువాఁడు లోకులందఱు నీతనిం
గని పరమాదరభావంబులఁ గొనియాడుచు బసవేశ్వరుని కీర్తిఁ దగిన
మేనల్లుఁడని యనుచుండిరి తలిదండ్రులునయితమా లోకాభిప్రాయముం
బట్టి యాచిన్నవానికి చన్నబసవేశ్వరుఁడని నామకరణంబొనర్చిరి ఈచన్న

బసవేశ్వరని లింగధారణంబును పంచాక్షరీమంత్రోపదేశంబును బసవేశ్వరుఁడే యొనరించి నిజాగ్రశిష్యునిఁగా బరిగణించుచుండెను. అతండు "గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ" యనున్యాయానుసారంబున బసవేశ్వరుఁడె సమస్తంబు నని నమ్ముకొని యాతనిసేవయే సర్వదా యేమఱకసేయుచుండెను ఇట్లుండి చన్నబసవేశ్వరుఁడు లోకులచేఁ జన్నబసవేశ్వరుఁడుగా భావింపఁబడుచుండెను. ఈ చన్నబసవన్న మాతులునకు నంతేవాసియై యాతనియడుగులఁజాడనే చరించుచువాఁడుగనుక మేనమామనుదర్శింప నచ్చు భక్తులకెల్లఱకుఁ దగినయుపచారంబులు తానే యొనర్చుచుండెను

చన్నబసవన్న శివభక్తులను గారవించుట

నిజమాతుల దర్శనార్థము శివభక్తులు దెంచుచున్నారన్న వార్త వినిన తక్షణమునందే యెంతదవ్వైన నెదురుగా నేగి వారలనుచిత సత్కారముల గౌరవించి వారలకై యలంకరింపఁబడిన రాజమార్గమున వారలఁ దోడ్కొనివచ్చి కస్తూరికల్లాపి చల్లఁ గలయంపిసల్లి ముక్తాఫలంబులు ముగ్గులుగా నిడఁబడియుండులమీఁద గొందత్రోవఁబాదిళ్ళలోఁ గొందత్రోవఁ బాకలలోఁ గొందత్రోవ మందిరములలోఁ గొందఱని విడియించి విభూతి గంధపుష్ప బిల్వపత్రధూపదీపనైవేద్యములగు శివపూజాద్రవ్యంబులు సమృద్ధిగా సమర్పించి పూజాసమయంబున పరిచారకులచే శంఖకాహళి తూర్యాదినాదంబులు గావింపఁబడునటుల నేర్పాట్లు చేయించి పూజానంతరంబున షడ్రసోపేత భోజనంబుల వారలఁదృప్తులగా నొనర్చి యేవిషయమునకైనను లోటులేకుండునటుల సర్వంబును సమకూర్చుచుండెను. ఇదియు భక్తులు తమకు కావలయునని కోరినవెల్లను వారికిఁ దానే సవరణచేయుచుండువాఁడు. ఒకానొక సమయమునందు భక్తులితని సామర్థ్యముఁ బరీక్షించుటకో నిజముగాఁ దమకుఁగావలసియో మనము నిశ్చయింపనేరముగాని, తమకు

నతిచతురలగు వనితలు కావలెనని కోరుచుండెడివారు. చన్నబసవఁడును తమ మదినెంతమాత్రముఁ గినియక వారల దూఱక యవ్వారి నెల్ల నైనట్టి వేశ్యాభుజంగులఁ గావించుచుండెడివాఁడు ఇట్లు భక్తులుకోరిన వెల్లను మేనమామయును వాఁడుగనక్క యలేకసేం తానే వారల కొసంగుచు తత్క్రియగునపుడు వారలను నిజగురు (మేనమామ) సామీప్యంబునకుం గొంపోనివోయి గురుస్తుతిప్రార్థనముగా భక్తులరాకయాలని కెత్తింగింపుచుండును. నిజాగ్రశిష్యుఁడును సుత్రప్రాయుండును భాగినేయుఁడునగు చన్నబసవన్న భక్తుల నెదుర్కొనుటయు వారలకు సాష్టాంగ దండప్రణామంబు లొనర్చి తదంఘ్రిరేణువులఁ దననొసలం బూసికొని పాదధూళి శిరమునఁ దాల్చి కుశలప్రశ్నపూర్వకంబుగా సంభాషించుచు తన దాసానుదాసత్వంబు తెలుపుచు వారలనుపచారపూర్వకంబగు కైంకర్యము సేయుచుండుటఁగని బసవేశ్వరుఁడు మిగుల నానందంబునొంది యానుకుఁడగినవాఁడగా నాతని నియమించి తన శివధ్యానమంత్రజపము జాలెన్నియుత్వంబు నుండియు నే మఱక రాజకార్యనిర్వాహకత్వంబు నందును దడబిల్లుచుండెను

అల్లమప్రభువు బసవేశ్వరునిఁ జూడవచ్చుట.

ఇట్లుండ నొకానొకదినమున బసవేశ్వరునిఁ జూచు నుత్సాహముతో సంగమేశ్వరస్వామి కృపచే సంగమేశ్వరపురాధిష్ఠాతయగు నల్లమప్రభురూపంబున జంగమవేషంబు గైకొని శివధ్యానపరాయణుండై సకలవిద్యాసంపన్నుండగు పరమయోగిచందంబున ద్వంద్వాతీతుండై సమకాంచనలోష్టాశ్మదృష్టితో భక్తిరసం బుట్టిపడుచుండఁ జూచువారలకితండే పరశివుఁడను భ్రాంతి గలుగఁ జేయుచు లింగసంగతదేహుండై ఆహా నాసికాగ్రలగ్నంబుల కంటిని కెందుచేతులం జూపుచు శివతన్మయత్వంబునఁ దన్నుఁ దా నెఱుఁగక యిది మొలక యిది పల్లం యిదిపుట్ట యిదికట్ట యిదిచెట్టు, ఇదిగట్టు ఇదికొండ ఇది

యేమి ఇదిస్థలము ఇదిజలము అను భేదదృష్టి లేక సర్వసమదృష్టితో నరుదెంచు నతని కావలి తొలఁగి మార్గమిచ్చుట చూచువారల నాశ్చర్యరసమగ్నులఁ జేయుచుండె ఈతీరునవచ్చుచున్న యల్లమప్రభువును బసవన్న చూచి కేవలము సంగమేశ్వరస్వామియే వచ్చుచున్నటుల భావించుకొనియె. సర్వసామాన్యముగా శివభక్తులనెల్లను బసవన్న శివస్వరూపులనుగాను భావించువన్న విషయములో సాక్షాత్తు శివుఁడేయారూపముతో వచ్చినప్పుడాతని శివునిఁగాఁగనుట బసవన్నకొక వింతగాదు. రత్నపరీక్షకునియొద్దకు రత్నము తనంతనఁ దాఁ జన్నయట్లు భక్తిరత్నపరీక్షకుఁ డగు తనయొద్దకు మూర్తిభవించిన భక్తియే వచ్చుచున్నటుల సాక్షాత్కరించిన యల్లమప్రభువును సంగమేశ్వరస్వామియగు శివునిరూపంబుగా భావించుకొన్న బసవన్న పరమానంద సంభరితమానసుండై భక్తిపూర్వకంబుగా నెదురేఁగి సాష్టాంగ దండప్రణామంబులు పదేపదే గావించుచు వినయవినమితోత్తమాంగుఁడై తోడితెచ్చి నిజాంతర్గృహ ప్రవిష్టుం గావించి మణిమయాసనాసీనుం జేసి బహువిధముల స్తుతించి బహువిధోపచారంబులు బూజించె

అల్లమప్రభువునకు బసవన షోడశోపచారపూజ యొనర్చుట.

ఆపూజ చేయుటయం దొనరిన సుస్తుతిపూర్వకంబుగాఁ బూజించె నెట్లన — అఖండతేజోరూపంబున నఖిలాండకోటి బ్రహ్మాండంబు బహిరంతర్వ్యాప్తుఁడవగునో దేవా! నిన్ను నా చిన్న పూజాగృహంబున నిమిడి యుండెడి సూక్ష్మరూపునిఁగా నామనంబున భావించి యావాహించుచున్నవాఁడను అఖండభూమండలంబే పాదపీఠముగాఁ గల నీకునో దేవా! యుపశమించుటకొక చిన్ని మణిమయాసనము సమకూర్చుచున్నవాఁడను ఏ ఆకాశగంగచే సర్వప్రక్షాళనంబు సేయఁబడు నీ పాదంబులకో దేవా! పాద్యంబుగా నంబుకణంబులం జిల్కుచున్నవాఁడను. ఏనీచేతను విడువఁబడ్డయొక్క బిందువు హిమవంతంబునఁబడి

యందు బిందుసరంబను పేర నొక పెద్ద సరస్సు యందుండి ప్రవహిం
చెడు జాహ్నవీనది సగరఖాతకుల్యాబడి సాగరంబై యధోలోకంబు
నం జేరి సగరసుతుల యరువదివేల భస్మరాసులపై పొరలిపారి వార
లకు సద్గతిం గలుగం జేసి భోగులకు విహారయోగ్యంబగు భోగవతియను
నామంబునం బ్రవర్తిల్లుచున్నదో అట్టిసీచేతికి పుడిసెడునీళ్లు నేనర్ఘ్యంబు
గా సమర్పించుచున్న వాఁడను అలకానదీ నిర్మలతోయంబులనాచమ
నించుసీకునో దేవా! నేను మాయూరి తటాకోదకం బాచమనీయంబుగా
నొకయుద్ధరిణెడు సమర్పించుచున్నవాఁడను. ఆకాశగంగా సంతతధారా
పాతాభిషిక్తుఁడవగు నీకునో దేవా! నేను పరిమితవారి పూరంబగు పాత్రి
నుంచి సూచీముఖవ్యాసపరిమాణ స్వల్పరంధ్ర నిస్సరద్ధారా పాతంబున
నభిషేకంబుగా నించుచున్నవాఁడను మానప్రమాణాతిరిక్తనిర్మితాంబ
రావృతుఁడవగు నీకునో దేవా! నేను మానవతంతువాయపేడకలి పను
హస్తమానప్రమాణావధి విశిష్టంబగు కర్పటతంతువినిర్మితవస్త్రయుగ్మం
బొసంగుచున్నవాఁడను. భస్మరాగ యజ్ఞోపవీతుండవగు నీకునో దేవా!
నేమరిజాతకర్పట సూత్రవినిర్మితంబగు యజ్ఞోపవీతంబర్పించు చున్న
వాఁడను "సర్వోపచారపీఠ్యం భస్మపరిత కింతవ" యనున్యాయంబున
సర్వదా భస్మధవళితాంగుండవగు నీకు చందనముతో నున్నను స్వామీ
నీమేచక కంధర ప్రదేశంబునకు తాకదు. శ్రీగంధ బలుపుచున్నవాఁ
డను. ఆకాశంబే కేశపాశముగాఁగల నీకు నక్షత్రంబులే యక్షత ప్రా
యంబులుగా శిరంబునందుఁగానుచుండ, మందబుద్ధినగు నేను తండుల
శ్వేతాక్షతల నర్పించుచున్న వాఁడను అభ్రపుష్పంబులను పుష్పవంతా
లంకృత శివస్కుండవగు నీకునో దేవా! నేనుకతిపయపుష్పపత్రంబుల
సమర్పించి పూజసేయుచున్నాఁడను సర్వలోకంబుల వారికి భక్తిగంధ
పువాసననీవు గల్గఁజేయుచుండ నీకునో దేవా! నేను గించిత్తువాసనగల
ధూపద్రవ్యపరిమళము జూపుచున్నవాఁడను. అఖండజ్యోతి స్వరూపుఁ

డవగునీకుకో దేవా! నేనొకచిన్నవృత్తి దీపమును దర్శించుచున్నవాడను. హాలాహలాశనుండవగు నీకు నో దేవా! నేనుద్ధరిణెడుగంగ నాపోశనము నర్పించుచున్నవాడను. కపాలభిక్షాన్నభోక్తవగు నీకో దేవా, నేను నాయింటగలుగు షడ్రసోపేతాన్నంబును నానేతి స్వయముగాఁ దిని పించుచున్నవాఁడని యొకబంగారుపళ్లెరంబున నానాభక్ష్యభోజ్యాహారంబులు వడ్డించి పాలు పెరుఁగు నేయి తేనె పప్పు పాయసాపూపాదులు వీని నన్నింటిని వడ్డించి నివేదనమాత్రముగాఁ దనచేతఁ గలిపి కళ్లుసేసి యొక్కొక్కకడి స్వామినోటి కందించుచుండెను

చేతశూలపాణి భోజనము గొనునట్టు కళ్లు తాను స్వయముగా నారగించినంతల నీడు బసవన చేతికళ్లు సంగమేశ్వరపురాధినాథుండగు నల్లమహారాజు రూపంబునవచ్చిన సంగమేశ్వరస్వామి యారీతి ననే స్వయమారగించెను ఇట్లు బసవనయుండిచ్చు కళ్లలను ప్రభువారగించుటలో లక్షయు నెనుబదివేల శివస్వరూపజంగమ భక్తులభిక్షకై యక్షయంబుగా వొడఁగూర్పంబడిన భోజనపదార్థంబు సర్వంబు నగ్నియందాహుతి కాబడిన యాజ్యంబువలెఁ బూర్ణంబైన సుజలన తి నామాత్రి సమకూర్చుట కవకాశము లేకపోయెను ప్రభువుతృప్తిఁ బొందినట్లుగుపడలేదు మఱిచుఱిఁ గళ్లు వెనుటకు నోరాగలించుచుండెను. అది గని బసవన స్వామిని దృష్టినొంచెంచుబలి వేఱుపాయంబుగానక యాత్మోపహారం బొసంగుటయే మంచిసాధనం బని భోజనభాజనం బగు స్వర్ణస్థాలికయందుఁ దానొక కడిగానుంచి భూతసర్వాంగుండై పిండి రూపంబున భగవంతుని వదనంబు కెగయు నుంకించు నంతలోఁ బ్రభు

బసవేశ్వరుని అల్లమప్రభునగు శివుఁడు కొనియాడుట.

వరిగాంచి పుత్త్రవాత్సల్యంబున నాతనిఁ గౌఁగిలించుకొని ముందుగా నిట్లని ముద్దులాడఁదొడఁగెను "భళిరబసవా! శాభాసురాబసవా! వహ్వా బసవా! నాచిన్నిబసవా, నాచిట్టిబసవా, నాముద్దుబసవా, నాబుద్ధిబసవా,

నాసుద్దిబసవా, నాకీర్తిబసవా, నాభక్తిబసవా, నామంత్రిబసవా, బంధురబసవా, నాభాగ్యబసవా, నాముద్దులమూటబసవా, నునవ్వులచన్నబసవా, నానందిబసవా, నావృషభబసవా, నావాహనబసవా, నాప్రమథగణబసవా, నిన్నెంతముద్దులాడినను గనివితీరకున్నది ఆత్మావై పుత్రనామాసి" అంగాదంగాత్సంభవసి" ఇత్యాదిశ్రుతి ప్రమాణవాక్యములకు మూలకారణుండనగు నాయనుంగు దనయుండవు. విశేషించి నా దయాదిశిష్యుండవు, భక్తుండవును నీయందునాకుఁగల ముద్దుమోహంబునకు దనివి లేక సర్వదానీగాత్రస్పర్శంబునాకుఁ గలుగుచుండునట్టుల నిన్ను నావృషభవాహనంబుగాఁ జేసికొంటిని అట్టి నాయాదివృషభేశ్వరుఁడవగు నీవు నేఁడు భూలోకంబున నవతరించుచున్న నాభక్తిని మఱల నుద్ధరించుట కిరూపావతారంబుఁగొని యవతరించినాఁడవు ఇట్టి నీయందు నాయుందలిభక్తి యత్తమిల్లివిత్రంబుగా నెలకొని తన నత్తావినిసిలికి బుత్తెంచి తన్నాఘ్రాణించిన జనులను దనయొద్ద కాకర్షించుకొనుచున్నది దానం జేసి భక్తులెల్లను నీరూపరేఖావిలాసంబులను భక్తిగంధ పరిమళమును గన్నవారు నిన్ను జీవముగల పుత్తడిబొమ్మయని నిశ్చయ భావంబుల భావింతురు నీలోవెలుఁగొందు భక్తింగని మెత్తికొందఱు నిన్ను నంతర్దీపకళగల మహారత్నంబవందురు నీభక్తిఫలరసాస్వాదకులగు నన్యులు నిన్నుఫలాగ్రంబగు నిక్షుదండంబందురు మఱియు నీవుభక్తుఁడవును, జ్ఞానులలో జ్ఞానివి పండితులలోఁ బండితుఁడవు మంత్రులలో మంత్రివి, రాజులలో రాజవు, భాగ్యవంతులలో భాగ్యవంతుఁడవు, విలాసములలో విలాసవంతుఁడవు, సిద్ధులలో సిద్ధుఁడవు. మునిపుంగవులలో మునిపుంగవుఁడవు, సత్యమునకు సత్యంబవు, ధర్మమునకు ధర్మంబవునై యుందువు అన్ని సర్వతోముఖుండగుట నొడలెల్లను నోళ్లుగలవాఁడును, సర్వతఃపాదంబగు ప్రావాహజలంబు తనువెల్లను గాళ్ళుగలదియు నెట్లయ్యెనో అట్లే నీవుసర్వతో

భక్తిభావుండవగుట నీశరీరమంతయు భక్తిరసమునే వెలిగ్రక్కుచుండును. నీగాలి తగిలినంతమాత్రమున పశువులకును పక్షులకును క్రూరజంతువులకైనను, భక్తిగలుగును. బసవా, బసవా యని నీ నామోచ్చారణసేయు జనులకడ మెలఁగెడి జంతువులకైనను ముక్తిగలుఁగును. బసవాయని నిన్నుఁ దలఁచుకొని విషము ద్రాగినను నది యమృతమగును. బసవాయని నీ నామస్మరణసేయువారికి నగ్ని జలమగును వజ్రాయుధము కుసుమబాణంబగును. కార్చిచ్చు వెన్నెలయగును. మఱియు నవియే నీనామ మంత్రోచ్చారణపూర్వకంబులుగాఁ బ్రయుక్తంబులయ్యేనేని శత్రువులపై జలమే యగ్నియగును. కుసుమబాణమే వజ్రాయుధంబగును. వెన్నెలయే కార్చిచ్చగును. నీనామస్మర్తలగువారికి శత్రువులు మిత్రులగుదురు. ఇంక నీకట్లగుట యొకయాశ్చర్యమా. నీకుఁగల లింగైక్యసౌఖ్యకేళీవినోదంబును, జంగమ ప్రాణానుసంధానానుమోదంబును భక్తజనపామరప్రసాదంబును ముల్లోకంబుల నెవ్వరికిఁగలవు నాతండ్రీ నాయన్న, నాచిన్న, బసవ, బసవసేవక, బసవభక్త, బసవమూర్తి, బసవరాజ, బసవేశ్వర నాముద్దుపట్టీ యని మఱియు ననేకప్రకారములఁ గొనియాడి పునఃపునరాలింగనంబులచేఁ దన్నోలిందనుపుచున్న ప్రభువునకు బసవన భూయోభూయస్సాష్టాంగదండప్రణామపూర్వకంబుగ నిట్లనియె.

బసవేశ్వరుఁడు ప్రభువును స్తుతిచేసి ప్రమథగణంబులకీర్తి వృత్తాంతంబు సెప్పుట.

దర్పక దర్పాపహారా! హరా, శర్వా, శంభూ, స్వామీ, నేనా నీకు కడుపునిండఁగ భోజనము పెట్టువాఁడను. తొల్లి పార్వతీదేవి హరగణంబులను నిందచేసి యందు నొక జట్టిబాలుని మహిమంబునకు నత్యాశ్చర్యయై యభవునడుఁగ నతఁడు తన గణంబుల మాహాత్మ్యంబు భవానీదేవికిఁ దెల్ప నామెలజ్జావనతవదనయయ్యె. ఆవిధంబు వినుపింతు వినుము. నీవెఱుంగనిది కాదు అయినను నీవుమఱియొక వేషంబున

నన్ను మాయచేయవచ్చితివి గనుక నీమహిమ నీకే వినిపింతును. పూర్వ మొకానొక దినమున సాంబమూర్తి నిండుకొలువునందుండ నాతని దర్శించుటకు బ్రహ్మ విష్ణు దేవత లెల్లను వచ్చియుండిరి. వారందఱు నగజ చూచుచుండఁగనే యున్నవా రున్నట్టున శివసారూప్యులైరి. అందఱు జటాజూటులే. అందఱు త్రినయనులే అందఱు పంచ ముఖులే. అందఱు నాగభూషణులే. అందఱు పినాకపాణులే మఱియు నందుఁ గొందఱు శివరూప చిహ్నంబులుగలవారై బహుబాహులు బహుపాదులు, బహుముఖులు, బహువర్ణులు, బహునేత్రులు, బహుశిరస్కులునగుచు మఱియు నందఱు సింహగజశరభశార్దూలాది వనమృగాకృతులను అగజమహిషగోశ్వఖరసూకరాది గ్రామ్యమృగజంతురూపంబులను గండభేరుండ శరభసాళువ గరుడరామబంధు హంసకార గృధ్రోలూకాది ఖేచరరూపంబులను, మకరకచ్ఛప కూర్మమత్స్యాది జలచరరూపంబులను, వాసుకితక్షక కర్కోటకాది పాతాళవానుల రూపంబులను, సిద్ధసాధ్యాది దేవయోనులరూపంబులను, దేవతల రూపంబులను, దిక్పాలకులరూపంబులను. మఱియు ననేకంబులగు శివరూపంబులు గొన్నవారై, పరమేశ్వరుని జగము విశ్వరూపంబును వారిని నందఱం గని దాక్షాయణీదేవి మిగుల నానందంబునొంది వారలకు విందుసేయఁ దలఁచి భర్త్రనుజ్ఞఁగొని వారల నుండ నియోగించి యున్నేమిషమాత్రన్ననిపన్నభువనావళియగు నాలోకమాత బ్రహ్మాండంబులే పాత్రభాండంబులుగాను దిగ్భిత్తులే భోజనమందిర ప్రాకారములుగాను, సంకల్ప మాత్రంబున సమస్తపదార్థంబులను షడ్రసోపేతంబులగు భోజనపదార్థంబులు సంగ్రహించి యందఱికిం దృప్తిగ భోజనముబెట్టించుచుండెను అప్పుడశంభుని ప్రమథగణంబు లవిగని తమయునొక్కబాలుని జూచిర మ్మనిపంపిరి ఆ బాలుఁడునచ్చి యెడ తెఱపిలేక భోజనముచేయుచున్నవారలను, పదార్థసంగ్రహంబును జూచి, యాశ్చర్యనిమగ్న మానసుం

డైయంబయొద్దకేగి తల్లీ! నాకాకలియగుచున్నది. పట్టెడుకూడు పెట్టింపుమని వేడఁగా నాయమతత్క్షణమే వానికిఁ బెట్టించెను వాఁడుఁగూర్చుండి వడ్డించిన పదార్థము లేనుఁగుతలకాయలంతేసి కళ్లు సేసి యొకయరలిప్తలో భుజించి యింకా పెట్టుమనుచుండెను పార్వతిపరిచారికులు వడ్డించినకొలఁది నాతఁడు దినుచుండెను గాని యాతినుట కంతము లేదు. ఇట్లు సమస్తదేవమానవ జాతంబులకు సిద్ధపఱుపఁబడిన ప్రియాన్నపదార్థమంతయు నీయొక్క బాలుఁడే యారగించుటఁ గని హైమవతీదేవి భర్తృసాన్నిధ్యమునకుఁ బోయి, దేవా! యీ లోకోత్తరుం డగు బాలకుండెవండు? వీనిశ్చర్య నాకత్యాశ్చర్యజనకం బగుచున్నది. పరిమాణంబున పండ్రెండేండ్ల బాలకునివలె నున్నవాఁడు. వడ్డించిన పదార్థములను దినుటకుఁ దాఁజేసిన కడి యంతెగియొప్పు తానుండుఁ డనుకొందును. అట్టి కళ్లు సంఖ్యాతములుగా వడ్డించినకొలఁది దిగమ్రింగుచు సకలభువన దేవమానవగణంబులకుఁ జాలినంత ప్రియాన్నపదార్థంబులఁ దానొక్కఁడే సరిపెట్టినవాఁడు ఇంకను దినవలసినవాని లెందఱో యున్నవారు. వారలకెట్లు నేను తృప్తిగా భోజనంబెట్టుదానను ఇదియునీమాయవలెనే యున్నది. నీగుణములయొక్కయు నీయొక్కయు మహిమలు నీకే తెలియును." అని లజ్జావనతవదనయై నిలుచున్న దేవింగని భక్తవత్సలుండగు భగవంతుడు "దేవి! సకలానివారంబు వలదు. నీవు సంగ్రహించిన భోజనపదార్థంబు లక్షయంబులైనవి నీవిందువలన భక్తగణరూపుఁడ నగు నేను తృప్తిఁగొంటిని" ననునంతలో సమస్తదేవగణంబులు తల్లికడ కరిగి "యోలోకమాతా! మాకందఱకును తృప్తికరమగు భోజనముఁబెట్టితివి ఇఁక మేముమెసవఁజాలము కుత్తుకలబట్టి తింటిమి ఇంకను పదార్థజాలం బపరిమితంబుగా నున్నది. పాపమీపిల్లవాఁడెందుండి వచ్చెనో ఇంకనుదినఁగోరుచున్నవాఁడు. వానికిఁ బెట్టింపు" మనవుడు దేవిసనిమాచుసంతలో మఱల యథాప్రకార

ముగా సామగ్రియుపారముగాఁ బడియుండె. పిల్లవాడుఁను వడ్డింపుచును చుండె. అప్పుడు పరిచారకులు వడ్డించిన పదార్థములలో మరి రెండు కళ్లు కళ్లు "తృప్తోస్మి" యని యాబాలుఁడను నంతలోఁ బ్రతిధ్వని విన బడినట్లు సమస్తభూతకోటియు నైకకంఠ్యముగాఁ "తృప్తోస్మి యను నాదంబు వినఁబడెను. ఆబాలుం డదృశ్యుఁడయ్యెను. భూతజాలంబు నదృశ్యమయ్యె. బ్రహ్మాదిదేవతలు లోనగువారందఱు నదృశ్యులైరి. అదిమొదలు పార్వతి యమందానందాశ్చర్యంబులు మనంబునం బెనం గొన నభవుపాలికిఁ జని నిలుచుండెను. పరమేశ్వరుండుఁ నామెంగని "దేవీ! చూచితివా నాప్రమథగణంబుల మహిమ? నీవుచూచిన బాలుఁడు నాబాలప్రమథగణము గానివాఁడు ఈగణమునే భూలోకము లో నాభక్తులందఱు జ్ఞగణమందురు. ఇట్టిబాలకుల నేకులున్నవారు. ఇట్టిబాలకునొక్కనిచే నీయజాండంబుల నేకము లుత్పన్నములగుచున్నవి. ఒక్కనిసామర్థ్యమే లోకాతీతమనుటలోఁ దక్కినయందఱి సంగతి వేఱ సెప్పనేల? అట్లగుటనే వేదములుసైతము నాగణంబుల వేలువేల సెప్పలేక యసంఖ్యాసహస్రములని యూరకున్నవి కనుక నాప్రమథులు బాలకులైనను మహామాహాత్మ్యసంపన్నులు. ఇఁక మునులమాట తలపనేల? వారందఱు నారూపములు. నేనువారిరూపము. నాకును వారికిని భేదమెంతయును లేదుగాన నీవునాభక్తులకును ప్రమథగణం బులకును ప్రసన్నురాలవై వారలనరయుచుండుము నీవనవేతే? నీవునా అర్ధాంగివి. నీవేనేను నేనేనీవు. నీకునునాకును భేదములేదుగదా కనుక నాభక్తులు నీభక్తులు నాగణంబులు నీగణంబులు. నీవులోకమాతవు. ఆదిశక్తివి. అందఱు నీదాసులే నీవులేని ప్రాణంబొక్కటిలేదు. ఇన్నియు నెఱింగిన దానవై నీవిట్లులాశ్చర్యపడుట నాకాశ్చర్యంబుగా నున్నది." అని పార్వతినుగ్గడించి యానందముఁ గలుగఁజేసిన భర్తకు నమస్కార పూర్వకంబుగా నామెయనునయోక్తులఁ బ్రసంగించుచు ననుకూలవర్తి నిగా యుండెనఁట.

బసవేశ్వరుఁ డల్లమప్రభువు నీశ్వరుఁగా నుతించుట.

మహానుభావా! యట్టి భగవంతుండగు నీశ్వరుఁడవు నీవె కావా. నన్నుఁ బరీక్షింప నొకమనుష్యమాత్రుండగు నల్లమప్రభు వేషంబున నీవిచ్చటి కరుదెంచినను నీయనుగ్రహంబున నాప్రాక్తన జన్మసంస్కారంబున నాకుంగల్గినయంత దృష్టిచే నిన్నుఁ దక్షణమ నాప్రభువగు సంగమేశ్వరునిఁగా నెఱింగినవాఁడను గనుక నే యీషోడశోపచారపూజ నీకు గావించితిని. కొండంత దేవుని గొండంత మేటిపదు పత్రితోఁ బూజించు వారుకలరా? భక్తితోఁ బత్రినీకునమర్పింతురు "త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచత్రియాయుధం, త్రిజన్మపాపసంహారం ఏకబిల్వంశివార్పణం" మని యొక్కబిల్వదళముతో మాత్రమె నిన్నుఁ బూజింతును. నీకు నేను కడుపునిండ భోజనము పెట్టఁగలనా? నీకడుపునింపెడు భోజనపదార్థము నేనే గనుక నే ఆత్మోపహార మొసంగి సమకట్టితిని. లోకంబుల కాదిభూతంబవు నీవు. నీవల్లనే సమస్తలోకంబు లుద్భవిల్లుచున్నవి. వృద్ధిఁబొందుచున్నవి. లయంబులగుచున్నవి సృష్టికర్తయగు బ్రహ్మయు పోషణకర్తయు జగత్పరిరంతరవ్యాప్తియుఁనగు విష్ణువును సంహారకారకుండగు ప్రళయభైరవుండును నీయందుద్భవించిరి వారందఱు నీప్రమథగణము లోనివారే. నాదృష్టికి సమస్తంబు నీస్వరూపంబుగాఁ గనఁబడుచున్నది ఇట్టి యంశములో నిన్ను భిన్నభావంబుల నేమని నుతింపఁజాలుదు" నని యనేకవిధంబుల నుతించు బసవన్నను దయార్ద్రదృష్టినీక్షించి యల్లమ రాజాతని కిట్లనియె.

బసవేశ్వరునకు శివుఁడు వరములిచ్చుట

బసవేశ్వరా! నీవు దలంచినట్లు నేను నిక్కంబుగ నాయాదిశివుండనే. నీయందలి ప్రేమచే నాఁడు నీ జననకాలమందు నీశరీరంబున లింగ సంగతంబు గావించి నీయమ్మతో నీవు నాసుతుండవని చెప్పియుం

టిని పిమ్మట నీవు సంగమేశ్వరమునకు నీయక్కయు నీయతివయుఁ దోడరా నేతెంచినపుడు నిన్నాలింగనముచేసి నీకు జ్ఞానోపదేశంబు సేసితిని ఈనడుమ నీమామ స్థానంబున నిన్ను బిజ్జలరాజు నియమించుటయు నీవు నీయుద్యోగంబు సేసికొనుచు భక్తినేమఱక భక్తులవరయుచు పరమభక్తుఁడవై యుండుట చూచి నీకు నెలయు వరంబులొసఁగి మఱియొకసారి తొల్లిచేసిన జ్ఞానోపదేశంబును స్థిరీకరింపవలెనని యిప్పుడీ రూపమున వచ్చితిని శివభక్తులకు నీవొనరించుచున్న యాదరణకు వారలకు నీవొసఁగుచున్న ధనధాన్యాది వస్తువాహన సదుపాయములకుం దగినటుల కల్పవృక్షము కామధేను చింతామణులు నీయింట సర్వదా యుండునటులు జేయఁ దలఁచితిని గాని యట్లొనర్చుటవలన, వానిలోపము దేవతలకు బాధకరముగా నుండును గనుక నీకు సమస్త పదార్థ సమృద్ధి యెల్లప్పుడు నీయింట నుండునటులను వలయు సామగ్రులు, వలయు ధనములు, వలయుభోజన పదార్థములు, వలయు ధనకనక వస్తువాహనాద్యనేక సంపదలు, వివరమేల, నీవెప్పుడేవి కావలయునని కోరిన నదియెల్ల నమర్చియున్నట్లు నీవు సిద్ధముగ చూచునటులను నే వరంబులిచ్చితి మఱియు నీవు పల్కినదె బంగారము, ఆడినదె మాట, పాడినదె పాట, నడిచినదె త్రోవ, నీవు శాపానుగ్రహ సమర్థుండవు ప్రతివాది భయంకరుఁడవు విజయుఁడవు సకలవిద్యా పారంగతుఁడవు ఇఁక వేర్వేఱ వివరింపనేల? నీవు దేవత్వంబు నొందితివి. ఇవి నాయిచ్చిన వరములు ఇదిమొదలు బసవన్ననగు నీవు నేటితో బసవేశ్వరుఁడవైతివి నేనే నీవు నీవే నేను ఇఁక నాభక్తిని భూలోకంబులోఁ బ్రజ్వలింపఁ జేయుము. దిగ్విజయంబు నొందుము" అని యనేక వరంబులొసఁగి మఱల జ్ఞానోపదేశంబు సేసి రాజనీతులు గఱపి సాంగంబగు ధనుర్విద్యయుఁ దగు నస్త్ర పరికరంబులతో నొసంగి బసవేశ్వరునిచేఁ గొడువ యుపచారంబులం గొని యిట్లు షోడశోపచార పూజాంతంబున నాతండు చూచు

చుండ నచటనే యంతర్ధానంబు నొందెను. బసవేశ్వరుండును దన్నుఁ దా మఱచి రాచకార్యమును దక్క తక్కిన యన్నివేళల యందును లింగతన్మయుండై యుండెను. ఈ యల్లమప్రభు బసవేశ్వరుల సమాగమ కథ వినువారును జదువువారును సమస్త సుఖంబులు నిహలోకంబున ననుభవించి యంతమున శివసాయుజ్యంబు నొందుదురు.

వంగకాయలు లింగకాయలగుట

ఒకానొక దినమున బసవేశ్వరులవారు శివపూజ గావించుకొని భక్తులనారాధించు సమయమునఁ గొందఱు లోనికరిగి భక్తులతోఁ దామును భుజింపఁదలఁచి లింగధారణంబు లేనివారు లోని కరుగఁగూడదని తమపై మీఁక వంచలుగుడ్డ పీలికలుచింపి నొక్కొకదానియం దొక్కొక్క వంకాయలమూటగట్టి లింగకాయలవలె మెడలఁగట్టుకొనివచ్చి కూర్చున్నవారలను బసవేశ్వరుండు గాంచి "భక్తవరులారా! మీరు లింగధారణ లేనివారు శివభక్తులయుండ్లకు రాఁజాలరు. మీకును శివపూజసేసి కొందు మీమెడలలింగంబులఁ జేయు" మని యాజ్ఞతిచ్చిన వారలొండొరుల మొగంబు వీక్షించికొనుచు సిగ్గుపడి మూఁటలపైఁ జేయినిడి విప్పలేక తమవాంఛగతవయి కైటబమునను భయంబునఁ నొండొరుల మొగంబులు చూచుకొనుచుండ బసవేశ్వరులవారది యెఱింగి "భయపడకుఁడు మీమెడలలోనివి లింగకాయలేగాని వంగకాయలుగావు విప్పిచూచుకొనుఁ" డని బలిమినివారిచే మూటలువిప్పించిన నవియెల్లను లింగకాయలయ్యె. వారును శివపూజలుగావించుకొనిభక్తులతోఁబాటు దామును విందారగించి బసవేశ్వరులవారివలన బహుమానాలు బహుమతిగాఁ బొందినాటంగోలె లింగమతధారులై బసవేశ్వరులమతంబు నవలంబించిరి

కుంచము శివలింగమూర్తి యగుట.

పూర్వము మల్లనయను నొకశెట్టి బేరమాడుటకు గ్రామాంతర వెళ్ళియుండెను ఈమల్లనకు తుదకు దీకుశ్రీనాలయుశిఖర మెనను దర్శించేక

భుజించనను వ్రతముగలదు. ఆగ్రామములో నట్టిశివాలయము లేమిం జేసి తోడిబేహారులు కుంచమునొకదాని నొక్కచో బోర్లించి దాని ప్రక్క నొక్క యశ్వత్థవృక్షశాఖను పాతించి కుంచముపైఁ గొన్ని శివప్రీతికరంబులగు దెల్లని కర్ణికారపుష్పంబులను బూజించి మల్లనతో "మేము శివాలయముం గంటిమి. రమ్ము. చూపుదు" మని తోడ్కొనిచని యా కుంచమును జూపి నీమల్లన బహుభక్తితో నాకుంచమును లింగమూర్తిగా భావించి నమస్కరించి చని భుజించుచుండ వణిజులు నవ్వుచు నొక నాఖరును బిలిచి "యోరీ! మా మల్లన్న కుంచమునకు మ్రొక్కి శివుని మ్రొక్కితినని తనవ్రతభంగము సేసికొనియెను. నీవేగి వేగ మాకుంచము నొకింత తెమ్ము" అని యనుచుండ మల్లన చిఱునవ్వునవ్వి "యోరి కుక్కలారా! మేల యిట్లుఁ జెచెదరు! అక్కడ ప్రతిష్ఠింపఁబడిన లింగమూర్తిని బెఱుక మీతరమగునా? పదపడి చూతమని యందఱం దోడ్కొని యేగు నంతలో నక్కడ నొక దేవాలయంబును దాని నావరణమునుండి మ్రానునుండి శాఖలు పైకి వచ్చిన యశ్వత్థవృక్షమును దానిలో లింగాకారముగానున్న కుంచమును దానిపైని పూజింపఁబడిన కొండగోగుపుష్పంబులను గని యందఱును మల్లన ప్రభావమునకు నమితాశ్చర్యమునొంది మల్లన నొక దేవసమానునిగా నాటినుండి భావించుచుండిరి. ఆయీశ్వరుఁడె మల్లేశ్వరుఁడయ్యె. ఆమల్లనె మల్లేశమల్లనయని ప్రసిద్ధికెక్కెను.

మేకపెంటిక లింగమగుట.

కోటకోటండను నొక్క గొల్లపిల్లవాఁడు తనకు సహజముగా నంకురించిన శివభక్తికి నిత్యము లింగాభిషేకము సేయనిది భుజించువాఁడు గాఁడు. ఇట్లుండ నొకనాఁడు వాఁడు మందగాయుచుండఁగా నచటికి వానితండ్రి వానికై యాహారములుగొనిపోయి తినుమని యిచ్చి తాను మందఁగాయుచుండెను. ఆపిల్లవాఁడు లింగాభిషేక మొనర్చుట కక్కడ లింగమూర్తి దొరకనందున వెదకఁగా నొకరావిచెట్టు క్రింద నొక మేక

పెంటిక పడియుండఁగా నది యేలింగమూర్తిగా భావించి యొకమేఁకను దోలుకొనిపోయి దాని పాలన్నియు నాపెంటికపైఁ బిదికి పిమ్మట తాను పూజించెను. మందగాయుచున్న వానితండ్రి దూరముగానుండి నీవీ చర్యగాంచి యట సని వాఁడు క్షీరాభిషేకం బొనర్చిన మేకపెంటికను జూచి వానిపైఁ గోపించి యాపెంటికను గాలఁ దన్నఁగాఁ బిల్లవాఁడు కోపమునఁ దండ్రి తన్నినది పెంటిక కాదు శివలింగమనుకొని తండ్రినిఁ దన చురికతో నేయ నది మెడకుఁ దగిలి పీక తెగి వాఁడు సచ్చెను. వెంటనే రక్షకభటులు వానిఁ బట్టుకొని నిష్కారణముగా వీఁడు తండ్రినిఁ జంపెనని రాజునకు విన్నవింప జేఁడు సనిచూచుసరికి మేకపెంటికయే లింగమూర్తియై తొలిమేక యాపెంటికపై నిలువంబడి తనపొదుగుపాలను లింగమూర్తిపై నభిషేకముగాఁ దానే కార్చుచుండెను. గొల్లవాఁడు బ్రతికినవాఁడై మందగాచుకొనుచుండెను. రాజును గొల్లవాఁడును మిగుల నాశ్చర్యరస మగ్నులైరి. పిల్లవాని మనోభక్తిమెచ్చుకొనిరి నాటినుండి రాజును గొల్లవాఁడును పిల్లవానితోఁ బాటు లింగధారణమును బొంది శివభక్తులగుటయే గాక రాష్ట్రమంతయు శివమతముగ మారెను.

జొన్నలరాశి లింగాకారమగుట

బ్రహ్మఘనుఁ డను నొక జంగమభక్తునికి శివలింగమూర్తిని దర్శించి నమస్కరించనిది భుజింపనను వ్రతమొకటియుండెను ఆతం డొకనాఁడు గ్రామాంతరము బోయి యచ్చట నొకకాపు జొన్నచేనిలో వంటచేసికొని భుజింపఁబోయి లింగమూర్తికొఱకు నలుదిక్కులఁ బరికించి దూరముననున్న యొక తెల్లని జొన్నలరాశిని జూచి "వందే శంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణం వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాంపతిం వందే సూర్యశశాంక వహ్నినయనం వందే ముకుందప్రియం వందే భక్తజనాశ్రయంచ వరదం వందే శివం శంకరం" అని ధ్యానించి నమస్కరించునంతలో నదియొక లింగాకా

రమయ్యెను. అంతనా కాపు వచ్చిచూచి భక్తునిప్రభావమునకు మిగుల నాశ్చర్యమునొంది యాలింగమును బూజించుకొనుచుండెను. ఇట్టిచిత్రములను భక్తులనేకు లనేకములగుపర్చిరి. బసవేశ్వరుడు దొంగలమొసల వంకాయలు లింగకాయలను జేయలేదా. బసవేశ్వరుప్రభావమున జొన్నలరాశి మంచిముత్యములయ్యె.

జొన్నలరాశి ముత్యాలగుట

ఒకనాడు బసవేశ్వరులవా రభ్యంగన మాచరించు సమయంబున నొకజంగమువచ్చి "నాలింగపూజకు నిత్యము దినమునకు మూడుకుంచముల మంచిముత్యములు కావలెను. ఈచాతుర్మాస్యదీక్ష యిక్కడ జరుపవలెనని వచ్చితిని. పదిపెట్ల మంచిముత్యములు కావలెను. అవి నీవు సమకూర్పఁగలవని వచ్చితిని" అని చెప్పఁగా నాయన స్నానము యినపిమ్మట ముత్యములెట్లిత్తు నని యోచించుచు సమయమున నెదుటనున్న యొకజొన్నలరాశి మంచిముత్యములై తనకు గనిపించినదాని నిభక్తునకుఁ జూపి "నీయిష్టమునచ్చినన్ని ముత్యములు తీసికొమ్మ"ని యాజొన్నలరాశిని గనుపఱచెను. అది చూచి భక్తుఁడు బసవేశ్వరుల ప్రభావమునకు నాశ్చర్యపడుచుఁ దనకునలయు ముత్యములం గొనిపోయెను. అతఁడు పోయినపిమ్మట మఱల జొన్నలరాశి యెప్పటివలె నుండెను. బసవేశ్వరునొద్దకు వచ్చుభక్తులు పూర్వపుభక్తుల ప్రభావంబులు సెప్పకొనుచుందురు.

గొడ్డుటావుచఁబాలు రాటనుబత్తియుఁ దీసిన భక్తునికథ

ఒకానొకభక్తుఁడు వేఱొకనితోఁ దొల్లియొకభక్తుఁడు మొరటదవెంకయ్యయను భక్తునింటికిఁ జని తనశివపూజకు, బ్రతిదినము నొకయావుపాలును బుట్టిపోణకెడు బిల్వపత్రియుఁ గావలెననియు నట్లులేనిచో నాటిదినము శివపూజలేకపోవుట యేగాక తనకును శివపూజ (భోజనము) లేదనిచెప్పుచు "వెంకయగారూ! మీరుభక్తులనియు మీరట్లు సమకూర్ప

గలదను నిండునమ్మకముతో నేఁటిరాత్రి మీయింటికివచ్చితిని. ఈయర్ధరాత్రమున నాశివపూజ జరగవలెను. మీరుననుకూర్చిన నిప్పుడె సమకూర్చుఁడు. రేపుమీకు నేనుగానరాను.'' అనిచెప్పినంతలో వెంకయ్య మిగులవ్యసనము నొంది జంగమదేవరకు సాష్టాంగదండం బొనరించి యాసనాద్యుపచారములు సలిపి స్వామీ! మీరుశివపూజకు సిద్ధపడుడు. మీరుకోరినపాలును బత్రియు మీకుఁ దెచ్చెనేను మీశివపూజయగు నంతలో మీకు శివపూజకు (భోజనమునకు) వలయు సంభారంబులు సిద్ధపాకంబు గావింతునని దలగొని యొకపాత్ర శుభ్రముగాఁగడిగి దొడ్డిలోఁ గట్టియున్న గొడ్డుమొదవు నొద్దకుఁబోయి పొదుగుగడిగి చనికట్టులు రెండు రెండుసేతులఁబట్టి పితుకనంతలో "జయజయ" మని ధారలుపడి నిమిషమాత్రములో నాపాత్రనిండిన నదిగొని జంగమయ్య ముందరనిడి పెఱటిలోఁ బందిరిపడిపోయిన దానికిఁ గ్రాలవడియున్న యొకమద్దితాటనుజూచి దీనబ్రతిఁగోతునని తట్టఁబట్టిచెట్టెక్కి తట్టలకొలఁది బ్రతిఁగోసి పుట్టిపొణకెడు కాఁగా తాటయెప్పుడుతాటవలె నుండెను. ఆపత్రి జంగమయ్యయెదుటఁబెట్టెను జంగమదేవరయాపాలను బత్రితోఁడను తనశివపూజముగించి విందారగించి వెంకయనూచుచుండ నక్కడనేయంతర్ధానమొందెను. ఇట్టిదైవశోధలకాఁగెడి భక్తులుగలరా యనరెండవభక్తుఁడు" ఇట్టిపుక్కిటిపురాణములు మనపెద్దలు సెప్ప వినుమేగాని మనమెన్నఁడు నెక్కడను జూచి యెఱుఁగమనెను. అది విని మొదటిభక్తుఁడు "ఏమీ! మనబసవన్నమొన్న జొన్నలరాశిని ముంచిముత్యములుసేసి యొకజంగమయ్యకుఁ బదిపుట్లిచ్చెనని వినలేదా? బసవనకుమించిన భక్తులు మఱిగలరా? అతనిం దర్శింపఁబోదముపద. నిదర్శనంబులింకను ననేకములుసూడఁగలము. ఒకానొకప్పుడు శివుఁడే జంగమరూపమునవచ్చి ఆతనిభక్తినిశోధించిపోవుచుండును. అని యిట్లిద్దఱునను కొనుచు బసవేశ్వరుదర్శనమునకుఁ బోయిరి. ఇట్లు భక్తపారి

జాతమని పేరుపొందిన బసవేశ్వరులయొద్దకు సర్వదాసంఖ్యకు మించిన భక్తులువచ్చి యిష్టార్థసిద్ధులు పొందిపోవుచుండు భక్తగణము తనయొద్దలేనియొకనిమిషమైనను బసవేశ్వరులకు లేదు. ఒకొక్కవేళ జంగమదేవరలు రాత్రినిశీథసమయమున బసవేశ్వరులునిద్రించుసమయమున నేతెంచి తమనడివిన్న నాయన మేల్కొనును నిద్రాభంగము సేయఁగూడదని నిశ్శబ్దముగా వేచియుండురు. అప్పుడుతన్నెవ్వరో లేపినటుల బసవేశ్వరులుమేల్కొని యాయర్ధరాత్రమునందె వారల కతిథిసత్కారంబులు గావించువారు

సంగమేశ్వరస్వామి బసవేశ్వరులను మూఁడవకన్ను వేఁడుట

భక్తులేదియడిగిన నది బసవేశ్వరుఁ డిచ్చుచున్నాఁడని బసవేశ్వరుఁ బ్రతీక్షించుటకు సంగమేశ్వరస్వామి యొకదినంబున జంగమరూపంబున నరిగి భక్తపూజాపరత త్పుడగు నాతనింగని "ఓబసవమంత్రీ! నీకీర్తి దిక్కుదిక్కులయందు వ్యాపించినది భక్తమందారుఁడవఁట ఇదినాధ్యమిది యసాధ్యమనిలేక. భక్తులేదిగోరిన నదితప్పకయిత్తువఁట. నీయుదారసాహసంబులు నేవిన్నదిమొదలు నినుఁజూడవలెనని యువ్విళ్లూరుచుంటిని నేఁడు నిన్నొకటి యర్థింపవచ్చితిని. అదినాకొసంగితివేని నీకీర్తిసమస్తలోకంబులం దేజరిల్లును" అనియనునంతలో బసవేశ్వరులు చేతులుజోడించి 'స్వామీ! యిచ్చువాఁడెవఁడు? పుచ్చుకొనువాఁడెవఁడు? "మహేశః ప్రతిగృహ్ణాతు మహేశో వై దదాతిచ మహేశస్తారకోభాభ్యాం మహేశాయ నమోనమః" యనున్యాయము వినలేదా సమస్తము మహేశస్వరూపమె ఇచ్చువాఁడనను నేనుఁ బుచ్చుకొనువాఁడవను నీవును మహేశుఁడు భక్తస్వరూపుఁడు. అట్టిభక్త స్వరూపమున నన్నుఁ గృతార్థుజేయవచ్చిన నీవే యామహాదేవుఁడవు.

బసవేశ్వరులు శివునివంచించి నుతిసేయుట

కావున సోమశేఖరా! యిదిగో యీయద్దముఁ దిలకింపవయ్యా, నీకు మూఁడవకన్ను లలాటఫలకంబున విస్పష్టంబుగా గోచరించెడిని.' అని యొకయద్దముఁ జేతికిచ్చెను. భక్తరూపంబునవచ్చి నసంగమేశ్వరుఁ డాదర్పణంబు నతిదర్పంబుతో నీక్షించి తనుఁ బ్రతిఫలించిన నిజఫాలలోచనంబుం గని విస్మయమంది బసవనచే బహునేర్పుగ వంచితుఁడనైతినని నవ్వుకొని లేచిపోవుచుండఁగా బసవేశ్వరులు లేవనీక చేయిఁబట్టి కూర్చుండఁబెట్టి" దొంగజంగమా! సంగమేశ్వరస్వామీ! నన్నుభ్రమియింపఁబోయి నీవేభ్రమపడితివి "భూసురో బ్రాహ్మణశ్చైవభూరుద్రో జగన్మైవచ" యనులోకోక్తి వినలేదా? ఇప్పుడు జంగమరూపంబున వచ్చిన నీవే ప్రత్యక్షరుద్రుఁడవు. నీకు మూఁడవనేత్రముండఁగా నన్ను యాచింపవచ్చితివా? నీవెక్కడ దాఁచితివి ఎవరికైన నెఱువిచ్చితివా శంకరదాసయ్య కిచ్చినది మఱలఁ జేకొనలేదా? ఇట్టి దొంగచేష్టలెక్కడ నేర్చుకొంటివి? కనుకనే నీచేతి యద్దమిచ్చి నీకన్ను నీకుఁగనపర్చి నిన్ను నేమాయచేసితిని ఈవిషయములో నీవోడితివి. నేగెల్చితిని "పుత్రాదిచ్ఛేత్పరాజయ" మ్మనుట సిద్ధంబేకదా నేను నీప్రియసుతుండనుగానా? సర్వతంత్రుండవగు నీవెట్లు ప్రవర్తించినను నీకేజెల్లును గాని యుత్తమ శివభక్తులెవ్వరిని విడవన్నమాట నీకుఁ దెలియదా నీవు నిజమైన భక్తుఁడవైనయెడల నీవును లాతివారి నడుగువాఁడవుకావు. భగవంతుండవు గనుక భక్తులనడుగుటకును వారలకిచ్చుటకును నీవేతగుదువు. దేవరదాసయ్యకుఁ దవనిధినొసంగితివి. శంకరదాసయ్యకు నీఫాలలోచన మొసంగితివి. శిరియాలురాజుశెట్టి సుతునిఁ జంపించి యాతనిభార్యచేఁ బిలిపించి మఱల బ్రతికించితివి. కుమ్మరగుండయ్యకు నిండుయౌవన మొసంగితిని. ఇట్టి వేవియు నిన్ను నేఁ గోరలేదు. నాకవసరం

బును లేదు. నాకు స్వర్గాదిభోగము లక్కరలేదు. సంపద లవసరము లేదు భక్తభుక్తశేషమే నాభుక్తికిఁ జాలును. నీసేవ భక్తులనేకుల నేకవిధంబులఁ జేతురు. ఒక్కొక్కరొక్కొక్క కైంకర్యమునవే దృష్టిపెట్టి దాననే వారు నీసాయుజ్యంబు నొందుచుండిరి. ఒకభక్తుఁడు కేవల మభిషేకమె ప్రధానసేవగా నియమించుకొని దానికిఁ గొన్నినియమంబు లేర్పఱచుకొని తనజీవితమంతయు దానియందే వెళ్ళఁబుచ్చి తుదకు నీసాయుజ్యంబు నొందెను. మఱియొకభక్తుఁడు పుష్పకైంకర్యమె ప్రధానసేవగా నేర్పఱచుకొని పలువిధములగు కుసుమంబుల సేకరించి దండలుగుచ్చి నీకు సమర్పించుచు జీవితంబుగడపి పరమపదంబు నొందెనుఁ వేఱొకభక్తుఁడు నీకు గంధంబు సమర్పించుటయె ముఖ్యసేవగా నమ్ముకొని ప్రతిదినము నిండ గంధముతీసి నీకు నలఁదెదనని నియమముచేసికొని యానియమముఁ దప్పక నెఱవేర్చునని నీప్రసాదంబు నొందెను ఇట్లనె వేఱవేఱ చెప్పనేల? కోటకోటయ్య, పుష్పదంతుఁడు, పూజారికన్నప్ప, ఇందిరేకవ్వ, నమ్మినంది, ఒడయపల్లఁడు, ఏణుమూర్తి, ఓహిళయ్య, నరిదసోమప్ప, మాళిగయ్య, చోళవిభుఁడు చిరుతొండనంబి, సంకళవ్వ, కరికాలచోడరాజు, హలాన్నయ్య చెన్నయమ వీరచోడయ్య, రేచయ్య, బిచ్చిబాచయ్య, నమిత్రాండి, కల్లిదేవయ్య నామవేది, మాయిభట్టు, కళియంబ నయనారు శ్రీపతిపండితుఁడు మల్లికార్జునపండితుఁడు, సకలేశ్వరమాదిరాజు, కక్కరదేవుఁడు కేశిరాజు దండేశ్వరుఁడు గణేశ్వరుఁడు ఇరవంతుడు చరమయ్య కరయూరిచోడు ఏకాంతరామయ్య, బల్లహుండు శంకరదాసు ఏణాధినాథుడు శివలెంక మంచయ్య బంకేబంకవిభుఁడు సురియచౌడయ్య కులచిరియాండు, బెజ్జమహాదేవి రుద్రపశుపతి కిల్లయ్య, శివరాత్రిశంకరయ్య, భోగిదేవయ్య దేవదాను, కిన్నరబ్రహ్మయ్య, మడివాలుమాదయ్య, కడవలనంబి, కోటమల్లయ్య,కుమ్మరగుండయ్య, తెలుగుబొమ్మయ్య, కోవూరిబ్రహ్మయ్య,

సురియచండయ్య, (చమడయ్య) బల్లేశుమల్లయ్య, బిబ్బబాచయ్య, మొరటదనంకయ్య, గొడగూచి యీమొదలగు శివభక్తులనేకులు స్త్రీపురుషులు నీకొక్కొక్కరొక్కొక్క యుపచారంబుసేసి తరించిరి. సర్వదా సర్వజ్ఞా అధీశ్వరా పరమేశ్వరా సర్వాంతర్యామీ భక్తవత్సలా భక్తస్వరూపా భక్తభావ్య హరా శంభో మహాదేవా అనంతనామ వేషధారీ నిన్ను నాకేమియు నిమ్మని యాచింపను మహేశు నోదయానిధీ! నీవు కాలకూట భక్షణంబు గావింపని మునుపును, బ్రహ్మవిష్ణుముఖ్యులు గాకపూర్వమును, త్రిపురసంహారము గాని నాఁడును పార్వతీపరిణయంబునకుఁ దొలుతను, ప్రథమసృష్టి స్థితిలయంబుల కార్యకాలంబున నీవొక్కండవే దేవుండవు నేనొక్కండనే నీభక్తుడను కనుక నోదేవా! నేను నిన్నుఁ గోరదగు మఱియేదియు లేదు గాని యిప్పటివలె సర్వదా నీయందుఁ నిశ్చలతన్మయభక్తినే నాకిమ్మని వేఁడుచున్నాఁడను. ఇట్లనేకవిధంబుల భగవంతుని స్తుతించి తన్ను వంచింపవచ్చిన యీశ్వరునివంచించి బసవేశ్వరులవా రానందవార్ధి నోలలాడుచుండ నిదే సమయమని జంగమరూపధారియగు నభవుండంతర్ధానంబు నొందెను. బసవేశ్వరులు నిజరాజకార్యప్రవర్తకుండయి యుండె.

బిజ్జలరాజునకు బసవేశ్వరులు తమ ప్రభావమును జూపుట.

ఒకనాఁడు బిజ్జలరాజు నిండు కొలువున వందిమాగధ నటవిట గాయక కవిపండిత వేశ్యాజన వినోదంబులు జరుగుచుండ, మంత్రి సామంతాప్త జనంబులు తమతమ యథాస్థానాసనంబుల నాసీనులై యుండ, నిజ సింహాసనాసీనుండగు బసవేశ్వరుఁడు సభాసదులెల్లను నదరిపాటునఁ దిరిగి తనదిక్కు చూచి నవ్వునట్టుల ఓయని పలికి భయపడకుము. నేఁ బట్టుకొంటినని బయలఁ జేతులు సాచి యేదియో గట్టిగాఁ

బట్టినట్టుల పట్టియుండెను. అదిసూచి సభికులందఱు పక్కున నవ్వసాఁగిరి, రాజును నవ్వి "బసవన మంత్రీ! గోరంత బూఁడిద మేన నలఁదినఁ గొండంత వెఱ్ఱి పట్టునను సామెత నిజమాయెను. నీశివభక్తి నీకుఁ దలకెక్కిన కొలంది పిచ్చిచేష్టలు పెచ్చుపెరుగుచున్నవి యెందుకిట్లు చేతులు సాచి బయలుపట్టితివి? నీచేతుల నేమియు లేదే. పట్టుకుంటి నంటివి. ఎవరితో మాట్లాడితివి? ఏమియీ వెఱ్ఱి ప్రేలాపనము. అని నవ్వుచు ననెను అదివిని బసవేశ్వరులవారు తన ప్రభావము తాఁ జెప్పుకొనఁ గూడదని యూరకున్న సమెల్లందన్ను వాతులుఁడని (పిచ్చివాఁడు) యనాదరణ సేతురుగానఁ జెప్పక తీరదని రాజునకిట్లనియె. "వినుమెహా భూపాల తిలకమా! నేను పిచ్చివాఁడనుగాను. మన త్రిపురాంతకేగు గుడికిఁ దూరుపుగా నాఱామడ దూరమునఁ గపిలేశ్వరమను నొక గ్రామము కలదు. అందు నెలకొనియున్న కపిలేశ్వరునకు నొక తపసి నన్నూఱుపుట్ల పాలు మహాన్యాస పూర్వకంబుగా రుద్రాభిషేకం బొనర్చెను. సోమసూత్రియు వెంబడిన బైటఁబాఱిన యా క్షీరప్రవాహము పురంబున నెల్లవీథులను నిండి కాలువలై పాఱుచుఁ బ్రజల గమనా గమనంబుల నడుగు దుమ్ముగ బురదయై కాళ్ళఁ ద్రొక్కఁబడి పెను ఱొంపియై నడచువారి పాదము కూరుకుపోవుటయు జాఱుటయు మొదలగు నిక్కట్టులు గలుగఁ జేయుచున్నది. అత్యుత్తమురాలు వయోవృద్ధురాలునగు గాళవ్వయను నొక గొల్లగత్తె వెన్నయు మీగడయుఁ జల్లయు నమ్ముకొనఁ బోవుచుండఁ గాలుజాఱి బోరగిలఁ బడఁబోవుచు "బసవా!" యని నన్నుఁ దలఁచుకొనెను. అంతనే నవ్వాభయవడకు నేను పట్టితినంటిని. ఇంతియు. ఇంతకన్న మఱి విశేషము లేదనెను. అదివిని రాజును సభికులును మఱింత నవ్వి యిదియొక యున్మత్తప్రలాపము. ఆఱామడ దూరమందున్న యువ్వను నీవు పడకుండఁ బట్టితివా యని తక్షణమ రాజు దండనాయకు నొకనిఁ బిలిచి యొక యుష్ట్రంబు నాయత్తంబు

సి నిమిషమాత్రమున నాయవ్వను దోడితెమ్మని పంప వాఁడట్లు సేసె ను. అవ్వను రాజు సభలోనికిం బిలిచిన నామెవచ్చి బసవేశ్వరులవారు సెప్పిన వృత్తాంతమును జెప్పి తన కాలి బురదను తన తలపైనున్న భాండమును జూపి యిదియొక వింతగా మీరు గనుచున్నారా. ఈ బస వేశ్వరుగారి ప్రభావము మీరెఱుఁగరా. తొల్లి యఱువది ముగ్గురిలో నొకండగు తిరుచిత్తంబుఱుకను శివభక్తుఁడు తన శివపూజ నిమిత్తము పుష్పములు పత్రి కోసుకొని సజ్జలో బెట్టి పట్టుకొని యింటి మార్గమ ధ్యమున వెనువాన గురిసి త్రోవయంతయు నడుసై బురదలోఁ గాలు జాఱి పసుపు పువ్వులు పత్రియు పాడగునను భయమున "సామీ! రక్షింపు" మని యొక కేక వేయునంతలో నచట శంభుఁడు సాక్షా త్కరించి యతనిఁ బడఁకుండ గాఁపాడెను. ఆ సాక్షాత్కరించిన శివుఁడు యిప్పుడు లింగాకారమున భక్తశంభుఁడను పేరఁ బరఁగుచున్నవాఁడు. నాఁడా శంకరుఁడు భక్తునిఁ గాపాఁడినట్లు నేఁడీ బసవశంకరుఁడు నన్నుఁ గాపాఁడెను. ఇదియేనా ఈ బసవేశ్వరుల మాహాత్మ్యము మీరింకను వినలేదా అట్లయిన నేఁజెప్పెద వినుండు

సిద్ధరామకృతి కథ

నేనొకనాఁడు సొన్నలిగకుఁ బోతిని. అక్కడ భక్తులనేకులు శివ ధ్యానపరులై శివమననంబున సద్గోష్ఠి నుండుకు. అచటికా దినమున సిద్ధరామకు కృపియను నాతఁడరుదెంచెను. అతనినిఁ జూఁచి వారందఱు దురేఁగి సవిన[illegible]వ భక్తికంబుగాఁదో[illegible]తెచ్చి యుచ్చాసనంబునఁ గూర్చుండఁబెట్టి యందఱు నెదుట ముకుళిత కరకమలులై నిలిచి యా తని కిట్లనిరి. "ఓ సిద్ధరామా! జగత్ప్రసిద్ధయశోభిరామా, సమస్తసద్గు ణ ధామా, మునికుల సోమా, నిర్జితకామా, నీ మహిమను గొనియా డ నెవరికిఁ దరమౌను, అనాది ప్రసిద్ధమగు శ్రీశైలమునకుఁ బ్రతినిధిగా

నీవ్వొక యభినవ శ్రీశైలమను పురము నొకదానిని నిర్మించి యందు శ్రీశైలమునుంచి తెచ్చి మల్లికార్జున లింగమూర్తినిఁ బ్రతిష్ఠించి యందఖిలతీర్థంబులు మూర్తీభవించునటుల సమస్తతీర్థమయంబు గావించి యారామతటాకాదులను సైతము వెలయఁజేసి యన్నసత్రంబు గట్టించి యఖండయశోవిరాజమానుండవగుచుఁ దపస్వులలో నగ్రగణ్యుండవై దేదీప్యమానంబుగఁ బ్రకాశించుచున్నవాఁడవు. నీవు భూలోకములో నవశనవ్రతుండవు అన్నపానములజోలికిఁ బోవు నినుఁబోలు నింద్రియనిగ్రహులు యోగసిద్ధులు మఱిభూలోకంబున లేరని మేమనుట యతిశయోక్తియు నిన్ను నిచ్చకంబు గానుపించుటయుఁ గాదు సత్యము సత్యము ముమ్మాటికిని సత్యమిది నీవు ప్రతిదినంబును శివజ్ఞానంతరము ప్రమథలోకంబునకు, యోగగమనంబునఁ బోయి వారలతో నిష్టగోష్ఠి గొంత జరిపి పిమ్మటఁ గైలాసంబునకువచ్చి యాభూతేశుసందర్శనం బాచరించి మఱల భూలోకంబునకు సాయంకాలమునకు వచ్చుచుందువు మాకంతకంటె నొక సందియంబు గల్గినది అదె నీవది స్పష్టంబుగా విశదీయవలెను. అందుకై నీకొఱకు మేము పేకలు వెన్నిదికొఱకె దురుసూచుచుండంబునఁ జూచుచున్నారము. అది యేదియనిన అఖండప్రతాపంబునఁ గుతపరవివతె భూలోకంబునఁ బ్రజ్వరించుచున్న మన బసవేశ్వరులను ప్రతిదినమును కైలాసంబున సాంబమూర్తివారి సాన్నిధ్యంబున నుండునని జనప్రవాదము వినుటయెగాని చూచివచ్చి చెప్పినవారు లేరు నీవు నిత్యము నటకేగుచుందువు గనుక బసవన్న యట నున్నదీ లేనిదీ చూచివచ్చి మాకుఁజెప్పు వాక్రుచ్చితివేని నీమాటమాకుఁ బ్రమాణము మేము నిజముగా నమ్మెదము. దయచేసినా మనోభీష్టసిద్ధి నొనర్చు' మని భక్తులు కోరుచుండగా సిద్ధరామయోగి "నేడు తప్పక నేను కైలాసమునకేగి చూచివచ్చి మీకుఁ జెప్పెద" నని నాఁడె తాఁ కైలాసమునకు సిద్ధగమనంబునం బోయెను.

సిద్ధరామముని కైలాసంబున కేగుట

అట్లు సని కైలాసంబున రవిశతకాంతితోఁ బ్రకాశించుచున్న పరమేశ్వరుని సభాసదనంబున కేగునంతలో నచట విష్ణుబ్రహ్మలోక చోనున్నతాసనములను, ద్వాదశాదిత్యులొక్కటను, వసువులెనమండ్రొక్కతలయునను, నవగ్రహంబు లొకచక్కని, దిక్పాలాష్టకం బొక్కనంకను, దేవతాపితానం బొకచాయను, విద్యాధరాప్సరోయక్షరక్షోగంధర్వకిన్నర పిశాచ గుహ్యకసిద్ధసాధ్యగరుడ కింపురుషులను సంజ్ఞలచే వెలయుచున్న దేవయోనులొకొక్క చెక్కనను భృంగీశనందీశాది ప్రమథగణంబులును బాలప మధులు నొక్కప్రదేశమునను, వీరభద్రగణేశషణ్ముఖకుమారత్రయంబు సమీపంబునను, యోషిద్గణంబు వెనుకభాగంబునను, నృత్యాభినయగానవిద్యా ప్రవీణతా ప్రపద్మనులగు గణికానికరంబులు పురోభాగంబునను వందిమాగధులు పార్శ్వప్రదేశములను, సనకసనందనసనత్సుజాతాది దేవమునులును, విశ్వామిత్రాత్రి భరద్వాజగౌతమ వాల్మీకివసిష్ఠ వ్యాసభరద్వాజాంగిరః ప్రభృతి మధ్యమలోక తాపసులును, కపిలాది పాతాళలోక మునులును, శుకాద్యవధూతలును, వాసుకి, శేష, తక్షక, కర్కోటకాది నాగలోకవాసులును, స్త్రీరూపంబుల సకలాభరణాలంకృత లై మూర్తీభవించిన నర్మదాసింధ్వరావతీయమునాసరస్వతీ, గౌతమీ, తపతీ, కావేరీ, తామ్రపర్ణీ, ఫల్గునీ శోణా, గండకీ, కృష్ణావైఘాది పుణ్యనదీనదంబులును, పురుషరూపముల నావిర్భవించి తత్తదుచిత ప్రదుచిత మణిమయమకుటాంగద మౌక్తికరత్నహారస్వర్ణచేల భర్మాంశుకూలాలంకృతులగు హిమవన్నిషధ వింధ్యమాల్యవత్పారియాత్ర గంధమాదన హేమకూటములనుకుల పర్వతములును, మలదర్దురరోహణాదులగు నితరధరణీధరంబులును మృతపతులచితులం బ్రతిష్ఠంబులగు నగ్నిహోత్రంబులు దిదనుగమనానుకూల సరణి యదియగుట నందు నానంద సుందరవదనారవిందంబులతో నిజత

నూలతలం బూర్ణాహుతులుగా వ్రేల్చిన మహాపతివ్రతాశిరోమణులు దమతమ మగలతో దివ్యదేహంబులు దాల్చినవారై సురనారీపరివీజిత చామరాందోళనంబున నుద్వేల్లితంబగు భుజవల్లీ కంకణఝణత్కారంబు నిజవిజయసూచకంబగు జయశబ్దవాచకంబు ననుకరించుచు వింతసొంపు గలిగింప విమానారూఢులై యరుదెంచిన పుణ్యస్త్రీపురుషమిథునంబు లొక్కొక్కయెడను, స్వస్వయోగ్యతానుకూల నానావిధాసనంబులం దాసీనులై పరివేష్టించియుండ విచిత్రమణిగణాలంకృతంబగు సమున్నతంబగు కనకాసనంబున గంగాగౌరు లంగోత్తమాంగంబుల నలంకరింప గంగాయమునా సంగమస్థానంబునుం బోలిన సితాసితదేహదీప్తిం బ్రకాశించుచు నిజభూతగణంబులు తమతమ యథోచితసేవలొనర్చుచుండ హాకినీ శాకినీ డాకినీ యాకినీ ప్రభృతి మహాచతుష్షష్టి కోటియోగినీగణంబు లంబాసేవాతత్పరలై పార్వతిం బరివేష్టించి వారుగొలుచుచుండ, నాంగోపాంగంబులగు వేదంబులును, చతుష్షష్టికళలును, మూర్తిమంతంబులై యూడిగంబులు సేయుభసితరుద్రాక్ష ఫణిహారనాగయజ్ఞోపవీతాది భూషణంబుల దేదీప్యమానంబగు నిజదేహకాంతి ప్రసరించి సభాభవనంబును ధౌతసర్ణమయంబొనర్ప దానియందంబును జూడఁజనిన భక్తులకెది యపారంబగు ఘూర్ణితపయఃపారావారంబున నందగించుచుండ నిండుకొలువున్న చంద్రశేఖరు నాస్థానంబుం గని, సిద్ధరామయోగి హర్షోత్కర్షాంకురితపులకాలంకృతి నిజదేహుండై యామృడునకు సాష్టాంగదండప్రణామంబాచరించెను అప్పుడు పార్వతితో లోకోపకృద్భాషణగోష్ఠినున్న యప్పరమేశ్వరుండ సిద్ధరామభక్తుని ననుగ్రహపూర్వకంబుగా నాలోకించి "యెందుండిరాక విశేషంబులే" మని యడిగెను. సిద్ధరాముఁడును "స్వామీ! భూలోకంబున నుండి వచ్చుచున్నవాఁడను. అందలి భక్తులందఱు బసవేశ్వరు లిటనున్నవారో లేరో చూచిరమ్మని నన్నుఁ గోరి"

రని లలాటఘటితాంజలిపుటుండై విన్నవించెను అప్పుడు పినాకపాణి సిద్ధరామమునిపుంగవుని దయార్ద్రదృష్టి నవలోకించిసిద్ధరామా! బసవునిప్ర

శివుఁడు సిద్ధరామునకు బసవేశ్వరులంజూపి యాతని ప్రభావంబు లుపన్యసించుట.

భావంబు గనవచ్చితివా భక్తులెల్ల నాతనిం బరీక్షింపఁగోరిరా. అట్లయిన బసవనిమాహాత్మ్యం బభివర్ణించుటయేగాక నీకునిప్పుడ విస్పష్టముగ నాతనిజూపెద బసవలింగ మాలోకమీలోక మనక యన్నిలోకములలో నెక్కడఁ జూచిన నక్కడయున్నవాఁడు నాయందున నాప్రమథులనడు మనుసర్వదాయుండును క॥ ఇందుఁగలఁ డందు లేఁడని సందేహమువల దునాబసవలింగఁడునీ వెందెందు వెదకిచూచెదు వందందే సిద్ధరామ యమిగలఁడుసుమీ। లోకములోగురు లింగజంగమంబులు మూఁడును బసవనిస్వరూపములే. అనఁగా లింగతత్త్వము నుపదేశించు గురువును, లింగమూర్తియు, నారాధించు జంగమంబును (భక్తుఁడును) బసవరూపముమూఁడు నొక్కరూపమే ధ్యానధ్యాతృధ్యేయరూపములుమూఁడు నొక్కరూపమే ఇక్కడక్కడనన నేల? మూఁడుము బసవలింగము నాహృదయమున నున్నవాఁడు అఃముక్కంటి తనహృదంతరమును జూఁప నందుధృతజ్ఞానముద్రుఁడై యరమోడ్పుఁ గనుదోయితో ధ్యాననిష్ఠాగరిష్ఠుండై పద్మాసనాసీనుఁడై భూలోకములోఁ దానుగనిన బసవనమంత్రి నిజరూపము కేవలలింగాకారంబున బసవలింగమూర్తియై దృగ్గోచరుండగుటయు నాసిద్ధరామమునియు నచ్చటి సమస్తసభ్యులు నతులాశ్చర్యరసనిమగ్నులై దర్శించుచు చేతులుమోడ్చి యీశ్వరునకు నమస్కరించుచుండ పార్వతిదేవి యదిగని పరమాశ్చర్యం బొందుచుండెను. అదిగని పరమేశ్వరుఁడో గిరిజా! చూచితివా నాబసవనిప్రభావంబు నేను నాయూదివృషభవాహనరూపంబగు బసవఁడు నొక్కరూపులమని తొలుతనీకు శిలాదముని వృత్తాంతమునఁ గొంత యెఱింగించితి గదా.

వినుము. ఇంక నామూలాగ్రముగా బసవనిమాహాత్మ్యం బభివర్ణించెద బసవఁడు లోకపావనుఁడు నేను లోకాధీశుఁడను బసవఁడు సకలలోకోపకారి. నేనుసకలలోకసంహారకుఁడను బసవఁడుభక్తులకు రత్నభాండాగారము నేను భక్తదేహుఁడను బసవఁడుభక్తిరాజు నేనుముక్తిరాజును బసవఁడేభక్తిపట్టభద్రుఁడు నేనులింగపట్టభద్రుఁడను. బసవండుసచరాచరలోకానీకింబులం జరించు చరలింగమూర్తి. నేనుస్థాణులింగమూర్తిని బసవండపరశంభుండు నేను కేవలము శంభుఁడను మమ్మునెమ్మదినమ్మువారికి భక్తిగలుగును బసవనిఁదలంచినవారికి ముక్తిప్రకటంబగు భక్తివైరాగ్యంబులు జనించును మఱియు నేనుభక్తులాసంగిన వారి ప్రాణదేహార్థంబులఁ గైకొందును బసవఁడో భక్తులడిగినఁ దనప్రాణదేహార్థంబులు వారలకుఁ దప్పకయిచ్చును. ఒకప్పుడుగాక పోయినను దానగ్రహించియిచ్చును. బసవయను నక్షరత్రయమూలమంత్రంబు నెవ్వడెవ్వరుజపించెదరో వారియందు నేనును నాగణంబులును సర్వదా గాచియుందుము. ఇది నిజము. మఱియు నో పర్వతరాజపుత్రీ! వినుము ఎవ్వండు మన్మోహాచ్చారణంబు సేయుచుండు బసవాంశజుండే ఎవ్వండు మత్పూజసేయు నతండు బసవాంశజుండె ఇంతయేల బసవని యంశలేనిది భక్తిగలుగదు కనుక భక్తులందఱు బసవయంశలవారె బసవం డెల్లవేళలయందు నాయందున నాప్రమథగణము నడుమను తానలరుచుండును. బసవనికి భక్తుల సరిసిపోవుటకన్న నితరసంసారసుఖంబు లక్కరలేదు '' అని యగజకు గజచర్మచేలుండు నిజప్రతాపంబు వినుపించునంతలో నతనిహృదంతర్వర్తిమైయున్న బసవన్న స్వామికిట్లను దేవా! నీకు భక్తుఁడొకండునులేఁడు నేనొక్కఁడనె నీభక్తుఁడను ఏమనఁగా నీవు భక్తస్వరూపుఁడవు. భక్తులందఱు నీయొక్కరూపే యని వేదంబులు ఘోషించుచున్నవి. లోకములోని భక్తులందఱు నీస్వరూపమెయగుటయు నేకభావముగాని నపుఁడాయేకవస్త్వారాధనము

సేయువాఁడెవఁడు? నేనె గనుక నేనొకండనె భక్తుఁడను. నీవ్రేకండవె భగవంతుఁడవు భక్తాంఘ్రిరేణువును దలధరించి భక్తభుక్తశేషమును క్షుధోపశమనార్థ మారగించి భక్తశుశ్రూషాపరతంత్రవ్యాప్తినున్న నాకుమఱి యపవర్గమన్న వేఱనున్నదే? ఇదియే నాకు మోక్షము. ఇంతికన్న మఱినాకు మోక్షప్రాప్తి యవసరము లేదు కానవో భక్తవత్సలా నాకు క్రిమికీట సరీసృపస్థావర జంగమంబులగు పర్వతోర్వీరుహములందుగాని, నగమృగాది భూచరంబులందుఁ గాని, గృధ్రగోలూకాది వాయుచరంబులందుఁ గాని, గరుడగంధర్వాదిఖేచరంబులందుఁ గాని, మత్స్యకూర్మాది వారిచరంబులందుఁ గాని, సింహశార్దూలాది వనచరంబులందు గాని, మఱియేయితరజంతు జీవరూపంబున జన్మగలిగినను భక్తిమాత్రము నన్ను విడువకుండ నిచ్చెమాత్రమునాకుఁ బ్రసాదింపుము కీర్తించినవరమొక్కటియు నాకిక్కర లేదు అనివేఁడుకున్న బసవనికి భగవంతుండు బసవదేవా! "నీవే నేను నేనేనీవు" అనియుభయమునొకటిగా సిద్ధరామలింగని చూచితివా. సిద్ధరామా వింటివా బసవనిమాహాత్మ్యంబు. నీలోచన తృప్తిగ బుగా బసవనిఁ దిలకింపుమని బసవనిఁజూపెఁ జూచిసిద్ధరామునయు నాశ్చర్యసముద్రనిమగ్నుఁడై మఱియుమఱి శూలికిసాష్టాంగదండంబు లాచరించి ముదలఁగొని భూలోకంబునకు వచ్చి భక్తులకెల్లరకుఁ దద్వృత్తాంతంబు వినిపించె. వారలకతఁడు సెప్పుచున్నతఱి నేనక్కడనుండివింటిని ఇట్టి బసవన్నకు లోకాంతరంబునంగాక దేశాంతరంబునంగాక సమీపభూప్రదేశంబునఁ బంకపదచ్యుతివేళ నొఱుఁగఁ బోవు ముసలవ్వను జెంతఁబట్టి కాపాడుటయొకవింతయె'యని కాళవ్వ సెప్పఁగావిని బిజ్జలరాజు గోపవృద్ధనుఁజూచి యామెయుండున్న పంకచిహ్నంబులఁ దిలకించి బసవేశ్వరుల ప్రభావంబుఁ దలఁచి బహుళాశ్చర్యంబునొంది యా కాళవ్వయను గొల్లముదుసలికి ధనకనకవస్తువాహనాభరణాలంకరణంబుల నొసంగి

పంపెను మఱియు నారాజు బసవేశ్వరు లయనల్పదైవికప్రాభవంబుఁ దలచిఁ తనమనంబునం దెవ్వరికరసగోడంబున నిశ్చలుండగు లింగమూర్తి నిశ్చలభక్తిలో నారాధింపఁబడుచుండునట్టి భక్తులే ధన్యులు. సర్వగతుఁడవగు నీభక్తులకు సర్వగతత్వములవడుట యాశ్చర్యంబె సర్వమయుండైన యభవుభక్తులకు సర్వమయత్వంబు సహజంబుగాకపోవునె? అణిమాద్యష్టాంగయోగసిద్ధుఁడగు కాలకంఠరునిభక్తుల కాసిద్ధులు వశగలింబగుట భగవదనుగ్రహంబుగాదె అట్లుగాక పోవునె? దూరజ్ఞాన దూర శ్రవణ దూర దృష్టులు శివభక్తులకుఁ గరతలామలకంబులుగావె. భక్తులకుం దనసారూప్య సాయుజ్యంబు లిచ్చిన యా యాకాశకేశుండు దనకుఁ గల సర్వజ్ఞత్వాదిసిద్ధులు భక్తులకుం బ్రసాదింపకున్నె? భగవంతుండు భక్తులఁ దనకన్న నధికులనుగాఁ జూచుననుట సిద్ధమె. నన్నుదూఱిన నేసహింతునుగాని నాభక్తులదూఱిన సహింపనని భగవంతుఁడు సెప్పియున్నవాఁడు దైవశోధ కోడుంబడును గాని భక్తశోధ కొప్పఁడు తనభక్తులఁ బరీక్షించువారలకు దాఁబరీక్షించి వంచించును ఒకానొక వేళలయందు భక్తులను దాఁబరీక్షించునపుడు వారలచేఁ దానువంచితుఁడగుటకు సిద్ధపడియె యట్లొనర్చును. ఇందుకుఁ దార్కాణము భల్లాణరాజు మొదలగు పూర్వపుభక్తు లనేకులు గలరు. అంతయేల నిన్నటూబసవన భక్తరూపమున వచ్చినశివునికి దర్పణము చేతికిచ్చి దర్పమడఁచలేదె ఆహా! బసవా, బసవమంత్రి, బసవరాజ, బసవేశ్వరా, ఎంతవాఁడవుర, యని య నేకవిధంబులుగ బసవేశ్వరులను గొనియాడి యనేకంబులగు ధనకనకవస్తువాహన దాసదాసీజనమయ భర్మాభరణమృదుదుకూల రథగజతురగాది బహుమానంబులొసంగి తానునుశివభక్తి పరాయణుడైయుండె. ఇట్లు రాజుచే బహుబహూకరింపఁ బడినవాఁడై బసవేశ్వరుఁడు తన రాచకార్యంబులం దేమఱక శివభక్తులను సర్వదా గారవించుచు వారికివలయు పదార్థం

బులొడఁగూర్చుచు వైదిక రాజకీయవ్యాపారంబులందే యగ్రదృష్టి గలవాఁడై యమాత్యత్వంబు నివర్తించుచుండెను.

తృతీయాశ్వాసము.

బసవనిత్యాగమున కోర్వక తోడిమంత్రులు రాజునకుఁ జెప్పుట.

ఇట్లు రాజసన్మానంబు నొందినబసవేశ్వరుఁడు తనరాచకార్యంబులు యథావిధిగా నెఱవేర్చుకొనుచుండఁగా నొకానొకమాసాంత దివసంబునఁ దనసైన్యములకు వేతనంబులుపంచి యిచ్చుటకు ధనంబు పేటికలం దిడికొని శకటంబులపైఁ బెట్టించుకొంచు నేఁగుచుండుట మార్గమధ్యమున నొకవిటజంగమగాంచి యాతనిభక్తవేషంబున వంచించి గొనుకపెట్టించుచుండుచున్న ధనంబుసర్వంబుఁ దనకిమ్మని యడుగఁదప్పక యట్లనే యాధనమంతయుఁ దీసియాతని కిచ్చెను అదిగని తనతోడిమంత్రులు రాజుగారికి జూపని "స్వామీ! చెప్పినపాపము చెప్పకున్నదోషమును సంభవించును గనుక విన్నవించుచున్నవారము. బసవన్నమీ యొక్కసమంపద్ధనమంతయు పెట్టెలకొలఁది భక్తులకు ధారవోయుచున్నవా" డనిరి. అదివిని రాజుమిక్కిలిగోపించి బసవేశ్వరులఁ బిలిపించి నీమంత్రిత్వము మాకక్కఱలేదు మాధనము మాకిచ్చి నీవేగుము నీవు భక్తుండవని పరధనమును లోష్టవత్తుగా భావింతువని మేము నమ్మినచో మాధనమును మీతాతతండ్రులు గణించిన యాస్తివలె వ్యయపఱచుచున్నావు. ఇదియేనా నీదైవభక్తి. ఇదియేనా రాజవిశ్వాసము అని యాగ్రహదృష్టితో నడిగెను. బసవేశ్వరులును మందహాసను దరవదనారవిందుండగుచు "ఓవెఱ్ఱిప్రభువా! ఇంతమాత్రమునకింత యనుమానము పడవలెనా? నిర్మలశివభక్తుల ధన మునకాశపడుదురా! ఈశ్వరభక్తుల

నైశ్వర్యంబునకుఁ గొదువయుండదు. కల్పవృక్ష కామధేను చింతామణులు వారలయిండ్ల నెపుడును గొలువుండును. మానససరోవర నిర్మల నీరపానంబానర్చు కలహంస ముత్తెకిగుంటలకరుగునా? మందారమాకందాదిపుష్పముల మధురసంబుఁ గ్రోలు తుమ్మెదయుమ్మెత్తపూవులపై వ్రాలునా? పరమేశ్వరదత్తమహదైశ్వర్యంబు నందులందూగుభక్తుఁ డితరధనంబుల కాశపడునా? ఇవిగో తాళపుచెవులు ఈపెట్టెలు దీయించి మీధనమును మీరు లెక్కపెట్టుకొనుఁడు అందొక చిల్లిగవ్వయైనఁ గొఱఁత యుండిన నీచేత నేఁగరినశిక్షకుఁ బాత్రుండఁ గాఁగలను" అని మృదూక్తులఁ బ్రతివచనంబులఁ బలుకుచు పెట్టియలబీగంబులు దెఱచి యందున్న ధనంబు సర్వంబును లెక్కప్రకార మొకదమ్మిడియైనను దక్కువలేక గనపర్చెను అప్పుడక్కడనున్న జనంబులు గొందఱు తమలోఁదాము పరస్పరాశ్చర్యరససంమగ్న మానసులగుచు నిట్లనిరి తొల్లి మథురాపురినాథుండు తనప్రధానమంత్రిచే నధికధనం బశ్వంబులం గొనుటకుఁగాను దేశాంతరంబుఁ బంపుమండ మధ్యమార్గంబున నొక భక్తుఁ డాధనంబును గోరకుంటియిచ్చివేసి గుఱ్ఱములనుగొనుటకు ధనంబులేమి యడవిలోనుచ్చులఁబన్నించి నక్కపోతులం బట్టించి తెచ్చి చక్కనయనారి యనుమంత్రి రాజున కొప్పింప నవియే వేలకువిలువ గుఱ్ఱంబులై పుడమిఱేనికిం బ్రమోదంబు బుట్టించె భక్తుల ప్రభావం బిట్టుండును మనబసవనమంత్రి రాజుసొమ్ము సరిగాఁగనఁబఱ్చుట యేమివింత యని తమలోఁదాము సంభాషించుకొనుచుండ బిజ్జలరాజది విని బసవేశ్వరుల ప్రభావంబున కాశ్చర్యపడి యాతనిననేకవిధంబుల గారవించి యపచారంబు చెప్పుకొనియున్న మంత్రులంగని యీమీఁదమాబసవనపై మాతోఁ గొండెములం జెప్ప గుక్కలనాలుకలు గోయించి కొత్త సున్నంబంటించి నోటిలోఁ దుమ్ముఁ గొట్టింతునని కట్టడము సేసెను.

జంగమవిటుండొకండు తనలంజకొఱకు బసవేశ్వరుల భార్యగట్టిన పట్టుపుట్టంబడుగుట

మఱియొకనాఁడు జంగమవిటుం డొకండు లంజయింటనుండి బసవేశ్వరులనడిగి ధనము తెమ్మని యాలంజ దాసినిఁ బంపెను అదిసని బసవేశ్వరుల నగరికిఁబోయి యట నాతని భార్యయగు గంగమాంబిక గట్టియున్న పట్టుపుట్టముం గని ధనము మాట యటుండనిచ్చి వేగమ తిరిగివచ్చి యాలంజను గని "అక్కా! నీకేమని సెప్పుదును. బావగారు నన్ను బసవేశ్వరులనడిగి మన కర్చువెచ్చములకు ధనముఁ దెమ్మని యంపినారు బసవేశ్వరుల నగరికి నేనేగి సూచునంతటిలో నాతని భార్యయగు గంగమదేవి గట్టియున్న పట్టుపుట్టము నాకనులకు మిఱుమిట్లు గలుగంజేసినది. ఏమియాచీరెయందము ఏమి దానినిగనిగలు ఏమి దానిజరీయంచు ఏమి దానిమార్దవంబు ఇఁక నేవేఱవేఱఁ జెప్పలేను ఆచీరెవంటిచీరె యీ భూలోకంబున నేగాదు ఏలోకంబున నేనాకిమునియొద్దను లేదని నేను దృఢముగా నొక్కి వక్కాణింపఁగలను బావగారినిఁ బంపి యాచీరఁ దెప్పించి నీవు ధరించితివేని నీజన్మ సార్థకంబగును. అట్టిచీర ధరింపని యాడుజన్మం బేల? అని దాసి చెప్పిన మాటలు విని యాపసుపుంబోఁటి తనవిటునిం డాసి "ప్రియుఁడా! బసవమంత్రిభార్య గంగమదేవి గట్టిన పట్టుపుట్టము నీవు దెచ్చి నాకిచ్చినసరే. లేనిమొదల నేటితో నీస్నేహము నాకక్కఱలే" దనియెను విటులు కామాంధులు గదా లంజకోరినఁ దనమానప్రాణములకైన నీయసిద్ధపడుదురు సిగ్గన్నమాట మొదలేయుండదు. లంజకోరిక దీర్చుటకు జంగమవిటుండు మైనిండ భూతినలఁది రుద్రాక్షమాలలుధరించి రుద్రాక్షకిరీటంబు తలపైనిడి రుద్రాక్షాంగదంబులు రుద్రాక్షకటకంబులు రుద్రాక్షాంగుళీయకములు రుద్రాక్షపావలు రుద్రాక్షఛత్రంబును ధరియించి యడుగడుగున "శంభో, శంకర, మహాదేవ, సాంబ, సదాశివ" మొదలగు శివనామోచ్చారణంబు సేయుచుఁ బ్రత్య

తురుద్రునివలె వేషమునై యొకని బసవేశ్వరుల దివ్యభవనంబున కరిగి శివపూజానిష్ఠా సమయంబగుటఁ దానును లోనికరిగి బసవేశ్వరులచే నతిథిసత్కారంబులంగొని “బసవనమంత్రీ! నీకడ కొకముఖ్యమగు పని గలిఁగి నేవచ్చితిఁ నాకు ధనధాన్యంబు లక్కఱలేదు భోజనభాజనంబులును పనిలేదు. నీయంగనధరించు దుకూలపుట్టంబు నాకొసంగి యతిశీఘ్రంబున నన్నంపితివేని నీకుఁ బదివున్నెంబులఫలంబు గలుఁగును” అని యింకయుఁ జెప్పఁబోవుచున్న జంగమవిటుని బసవేశ్వరులు మఱి చెప్ప నవసరములేదని తనభార్యను రావించి “చెలీ! నేఁడు మనభాగ్యమే మని కొనియాడుదును. పుట్టువెలుఁగని యీజంగమ పుట్టువేల్పు సాక్షాద్భూరుద్రుఁడు. మనగృహపావనంబు సేయ నేతెంచి మనల జన్మలుసార్థకంబగునట్లు నీకట్టినపుట్టం బభ్యర్థించుచున్నవాఁడు ఇప్పుడీతని కిదిస

-సవేశ్వరులు తనభార్య కట్టినట్టిపుట్టము తానుస్వయం విప్పి జంగమున కిచ్చుట.

మర్పించితివేని మనకు మఱి పుట్టువుండదు కాన నామాటఁ ద్రోసివేయక నీ వా పుట్టం బిచ్చివేయుమని తానామెపైటచెంగు పట్టి చీరెలాగుచో మఱల నెప్పటియట్లు నాపైటచెంగట్లమఱియుండెను చీరెయంతయు దేహమునుండి తొలఁగించుచుండలో మఱియుఁ జీరెయు నమరియుండె. ఇట్లు బసవేశ్వరులామె కట్టినపుట్టంబు గట్టినది కట్టినట్లుండఁగా ననేకచీరెలామె శరీరమునుండి యొలిచి యిచ్చుట నేలపై నొకరాశిగా చీరెలుపడవైచెను. అదిచూచి జంగమవిటుండు సిగ్గుపడి “ఏమి యీబసవనప్రభావము ఈయన తీసినకొలఁది చీరెల క్షయంబులగుచున్నవి. అయిన నిదియొక వింతగాదు శివభక్తులకివి సామాన్యకృత్యంబులే. తొల్లియిడుగుఱి నాయనారి తనభార్య చీరలిట్లే యొలిచి యిచ్చియుండఁడ లేదా? బల్లహుఁడు తనభార్య నీయలేదా? ఇంక మఱెందఱెన్ని యీయలేదు. అన్నిటికన్న చిత్రమైనది మఱియొకటి మానకంజారుఁడు

తనకూఁతు పెండ్లి మహావైభవముతోఁ జేయుచుండ నొకబక్కరి తపసి వచ్చి యాపెండ్లికూఁతురి శిరోజములఁ దనకు జడలుగా ధరించుటకు నిమ్మనియడుగ నాయన యెంతమాత్రము మనంబునఁ గ్రొత్త పెండ్లికూఁతురను శంకలేక యావెండ్రుకలు గత్తిరించియివ్వలేదా? శివభక్తులు దమప్రాణములైనను గొంకులేక యడిగినతక్షణము సమర్పింతురు గావున బసవనమంత్రి యీచీరెలొసఁగుట యొక యాశ్చర్యంబుగా" దని తనమనంబున ననుకొని నాప్రియురాలు నేనిచట జాగుసేసినందుకు మనంబునఁ గినియునేమో యింకనిటఁ దడయరాదు వలసినన్ని చీరె తెత్తికొనిపోయెదనని తననెత్తిమీఁద నొకచీరెలమూటఁ బెట్టుకొని మసలిక త్వరగ మనంబున వెలయాలి యిల్లుఁ జేరెను అంత నక్కడిజనులందఱు బసవేశ్వరుని యుదారభావంబునకును సిద్ధాంగియంగీకారంబునకు నతులాశ్చర్యానందంబుల నొందుచుండఁ గింగిమాంబక యంతఃపురంబునకుం జనియె.

సంధ్యాకాల శివపూజ

అంత దినకరుండు పగలంతయుఁ బసవేశ్వరులు సేయుచున్న దానగరిమనుఁ జూచుచుండి కరయుగంబున నాతఁడు సేయుచున్న దానమునకు సహస్రకిరంబులఁ దాఁ జేసెడిదానము సరిరాదని నాతనిప్రతాపంబున కోడిపాఱెనో యన్నటుల సూర్యాస్తమానంబయ్యె తనయింటికతిథిగా నేతెంచుచున్న సూర్యభగవానుల కహఃపూజలు గావించుటకు నపరదిగ్వధూమణి లక్షపుష్పపూజకునై సేకరించిన కెందామరల రాశియనఁ బడమటిదిక్కున సంధ్యారాగమతిశయిల్లెను అట్టి సంధ్యారాగసమయంబున శివార్చనలు శివభక్తులు సేయుచున్న సమయంబున బసవనమంత్రియుఁ దనశివపూజకుద్యుక్తుఁడై యొకయవసరంబునఁ గొందఱు తృతీయపురుషార్థపరులగు జంగమవిటులు దమశివపూజలు తమతమభోగవనితల యిండ్ల దీర్చుకొనువారై ఫలయుగంధకుసుమాది పరి

కరములు బసవననడిగి తీసుకొని తదనుమతి నడుగుచుండిరి. ఇట్లువిశులగు జంగమును వేశ్యలయిండ్లకుఁ జనుటగని, ముగ్ధసంగయయను

ముగ్ధసంగయకథ

నొకభక్తుఁడు కేవలలింగపరాయత్తచిత్తుఁడు ప్రథమ పురుషార్థపరుండు లింగశబ్దము తత్సంబంధసేవాపూజావిషయక పరిభాషతప్ప తదితర శబ్దార్థమైన నెఱుంగనివాఁడు తనమనంబున నిట్లువితర్కించుకొనెను. పంపెడువాఁడుబసవనమంత్రి వెళ్లెడువారు మహాదేవభక్తులు తోఁడుగొని పోవుచున్నవి శివపూజాద్రవ్యసంభారములు. ఈభక్తులందఱు శివపూజలొనర్చుకొను స్థలము లంజలయిండ్లఁట ఒక్కొక్కభక్తునికొక్క లంజయిల్లు విడిదిగా నేర్పఱుపఁబడెను వీరందఱచ్చటికి శివపూజార్థముపోవుచున్నవారు లంజలయిండ్లశివపూజలు బహునిష్ఠతో నిశ్చలత్వముతో నే ప్రతిబంధకములు లేక జరుగునేమో? నేనునుబసవనమంత్రి నడిగియొక లంజయిల్లు విడిదిగానడిగి యచటకేఁగినిశ్చలముగా శివపూజసేసికొనియెదనని లంజయన్ననేమోయెఱుఁగని యామహానుభావుఁడు బసవదండనాథునికడకేఁగి తనకును వలయుసంభారములతో శివపూజకై యొకలంజయిల్లు విడిదిగానియమింపుమనివేఁడెను ఈతనియమాయకత్వమునకు మౌగ్ధ్యభావమునకు బసవేశ్వరులవారు మందహాసముసేసి తగిన సాధనసామగ్రిసంభారములతో నొకయతిచతురురాలగు మనోహరాంగియను వేశ్యయింటికిఁ దోడిచ్చిపంపిరి ఆవేశ్యయునిట్టిపరమభక్తాగ్రేసరుఁడు దనయింటికివచ్చుచున్నవాఁడని ముందుగానెఱింగినదికావునఁ దనగృహంబునకు ననేకశృంగారములుగావించి పచ్చనితోరణములు గట్టించి కస్తూరికలపినసీటఁ గలయంపిచల్లించి ముత్యాలముగ్గులు వెట్టించి శయనగృహంబలంకరించి బొమ్మలుపటములువెట్టించి మణిదీపములుంచి పందిరిమంచమందు పట్టుపరుపునుబఱపించి దానికిఁజుట్టునుం బూలదండలు వ్రేలించి తలగడలుదిండ్లువెట్టించి వాసనద్రవ్యంబులు సిద్ధపఱ

చి లోనికిఁ గాలుపెట్టడముతోఁ గామోద్రేకంబు గలుగునటుల సేయించి తానును బన్నీటజలకమాడి పసుపుమేనలఁదికొని కుంకుమచందనంబులనుం బూసికొని కస్తూరితిలకంబిడి దివ్యవస్త్రదివ్యాభరణంబుల ధరించి వేచియుండి తనగృహసమీపమునకు ముగ్ధసంగయ్యరాఁగానే యెదురుగాఁ బోయి యడుగులకెఱఁగి కైదండయొసఁగి యర్ఘ్యపాద్యంబులచేహస్తపాదప్రక్షాళనంబులు సేయించి యాతండుగొనివచ్చిన నౌకర్లచేతి పూజాద్రవ్యంబులం దనదాసిచేలోనికంపి శయ్యాగృహంబున కాతనిఁ జేర్చునంతలో నాతండదిగని వెఱఁగందియది పరమేశ్వరునాస్థానమని యామంచంబు వారునాస్థానమంటపంబని యెంచి శివపూజకు నిది సరియగు స్థలమనిమనోల్లాసంబుగనుర నచ్చోఁదనంబళి విప్పిపరచి కూర్చుండి శివపూజకుఁ దాఁదెచ్చిన సంభారముల నందుకొని యమర్చుకొని విభూతి మేన ధరించుచు వేశ్యనుపై

✦ ముగ్ధసంగయ వేశ్యాశయనగృహములో శివపూజ సేయుట. ✦

తమోభర్తనిఁగా భావించి స్త్రీపురుషవిచక్షణాత నెఱుంగని యామహానుభావుండు నీవేలభూతి మేనఁ బూయవనియడుగ నామె "స్వామీ! నామేనఁ బచ్చనిబూదిబూసితి నిదియే పార్వతిధరించు విభూతియని దారాసుకొని పసుపుజూపెను. రుద్రాక్షమాలలుదీసి తనమెడలోవైచుకొని నీవేలరుద్రాక్షలు ధరింపవని యామెనడుగ నాముగ్ధయు నతిచతురగావున స్వామీ! యివిగో నామెడలోని రుద్రాక్షలు" అని మౌక్తికహారంబులు గనపర్చి "స్వామీ! రుద్రాక్షలు లవణసముద్రప్రాంతములం దుప్పునీటిచే వృద్ధియగు రుద్రాక్షచెట్లయం దుత్పన్నంబు లగుటవలన మీవినల్లగానుండును మావిదుగ్ధసాగరమధ్యంబునం బడియుండి సర్వదా పాలలోఁబడియుండు దానియడుగున నిసుకలోఁ గూరుకొనియుండు శుక్తిరుద్రాక్షతలంబులలోని గింజలగుటచే మారుద్రాక్షలు తెల్లగానుండు" నని తనహారములు సూపించెను ఇట్లు సంగయ సేయు ప్రశ్నలకెల్ల

తానుమారుత్తరంబు లిచ్చుచు నతని మనసునకెక్కునట్లుగ దన యా ర్యామతంబును బోధింపనదియు నొకశివమతంబని యాతఁడనుకొని “భక్తాగ్రేసరుఁడా! నీమతంబు బహువిచిత్రమైనమతము ఈమతమునకు గురువులెవ్వ” రనిన నాతలోదరి స్త్రీపురుషభేదములేక తన్ను భక్తుఁడా యని పురుషవాచకంబున సంబుద్ధిసేయునాతనికిఁ దద్భేదంబుఁ దెలుపు నదై యిట్లనియె “స్వామీ! మీది శివమతము. మాది పార్వతీమతము మామతమున కాదిగురుఁడు సదాశివుఁడె ఆతనివలన పార్వతి యుపదేశ మునుబొంది యామె మాకెల్లరకు నుపదేశించెను కాన మేము పార్వతీ మతస్థులము పార్వతియన శివునిభార్య శివుఁడు పురుషవ్యక్తి పార్వతి స్త్రీవ్యక్తి లోకములోని భక్తులందఱు వారిస్వరూపులు మీవంటిపురు షులందఱు శివస్వరూపులు. నావంటిస్త్రీలందఱు పార్వతీస్వరూపులు శివ పార్వతులిద్దఱు నేకాంగులు అట్లనే భక్తపురుషులు, భక్తవనితలు నే కాంగులు. అట్లనే భక్తస్త్రీపురుషు లందఱు నేకాంగులే బసవనమంత్రి మొదలగు మహాపురుష భక్తులందఱుఁ దమతమ కొక్కొక్కయర్ధాంగిఁ గలిగియుండురు. వానితో వారు సమస్తసుఖంబు లనుభవించుచుందురు ఇఁక మీవంటి ప్రత్యేకస్త్రీలులేని భక్తులకు మేము స్త్రీలుగా నర్ధాంగ మలంకరించు స్త్రీభక్తులము మీరు నేను నేకాంగులమై చరింపవలెను కాన వినుము. ఈరాత్రి సమస్తభోగము లంగీకరించి నామాట యంగీ కరించి మీరునాతో నేకాంగత్వమున నీరాత్రి సుఖింపవలెనని కోరుచు న్నా ననెను. అదివిని యట్లనే సేతము. ముందుమన శివపూజ కానిమ్ము పిమ్మట నీచెప్పినయట్ల చూతము” అని తనశివపూజ పెట్టియఁ దెమ్మ న నామె శివపూజ సామానందిచ్చి తనదాసీజనంబుల నాటపాటలకె సిద్ధపఱచి శివపూజా సమయమందుఁ దానును వినోదంబు జరుపుచుం డెను. ఇఁక శివతన్మయత్వంబున నాతఁడు శివపూజ ముగించునం తటితోఁ దెల్లవాఱెను సూర్యోదయం బయ్యెను. బసవేశ్వరుల

ముగ్ధసంగయ బసవేశ్వరులతోఁ దాను చేసిన శివపూజా విధానము సెప్పుట

త్యాగశీలత్వమును దారసాహసంబులకు వెఱఁగంది సిగ్గుపడి తాతిపోయి నముగ్ధ్యుఁడు మఱలఁజూచు నుత్సాహంబున వచ్చినాఁడాయను నటుల సూర్యుఁడుదయించెను అప్పుడు ముగ్ధసంగయ బసవనమంత్రి గృహంబునకే తెంచి తనకన్నములు మునచ్చి కాదియున్న విటభక్తులందఱు వినుచుండ తనచేసినపూజావిధానం బెట్లని సెప్పఁదొడగెను "అయ్యా! బసవేశ్వరులవారూ! నేను గడచినరాత్రి శివపూజయుంట బహుబాగుగా నెఱవేర్చితిని ఆలంజయు నాకన్న నధికభక్తుఁడువలె నన్నుగారవించెను మీరుగూడ నాతోవచ్చియున్నయెడల నావినోదంబునకు మీరునానందించియుందురు నాలోకకొత్తసంగతి తెలిసినది పార్వతీభక్తులు స్త్రీలట. శివభక్తులు పురుషులట పార్వతీశివుఁడు నెల్లు సమ్మదాయేకాంగులై [illegible] పుట్టినఁ స్త్రీభక్తుఁడు పురుషభక్తు లేకాంగులై యుండవలెనట. శివునికిఁ బార్వతియున్నట్టుల మీవంటిభక్తులకొక్కొక్క స్త్రీభక్తురాలేర్పడియుండునట. ఇట్టి మావంటిస్త్రీలు శివభక్తులకొఱకుఁ దామేర్పడిరట స్త్రీపురుషవాచకముల భేదములు తెలిసినవి స్త్రీలు ధరించునది పచ్చనివిభూతి తెల్లరుద్రాక్షలునట వారుమున్నుఁగూడ రుద్రాక్షధరింతురట అవిపెద్దదియై తెల్లవారుజామునఁ దూర్పుదిక్కునఁ గనఁబడు వేగుఁజుక్కవలెనుండును. ఇంకయునెన్నో ఆభక్తుఁడు—కాదు భక్తురాలు—నాకుపదేశించెను తనయొద్దనున్న భక్తబృందమును బిలిచి నాశివపూజాకాలమందు గానవాదామోదంబు గలిగించెను. శివునిమోలలనామనాదం బనియొకదా స్త్రీపురుషభక్తు లేకాంగులు కావడమె శివానందమట ఆయేకాంగత్వము రాత్రులయందేగాని పగలు లేదట పగటిపూట భిన్నాంగులుగానేయుందురట ఈయేకాంగత్వ విషయము నాకంతగా బోధపడలేదు. కాని స్త్రీపురుషభేదముమాత్రము

దెలిసినది. పార్వతీపరమేశ్వరులు సమర్థులు గనుక వారలేకాంగత్వమునఁ జరింపఁగలరు. మనము మనుష్యులగుటచే నట మనకేకాంగత్వము రాత్రులయందే గాని సర్వదా లేదట ఇంకయు ననేకరహస్యములు నేటి రాత్రి శివపూజాసమయమున నుపదేశింతు నని యామె చెప్పెను.” అని సంగయ్య చెప్పుచున్నతఱి వినువారలందఱు నొకరితో నొకరు రెకసక్కెములాడుకొనుచు కడుపులు చేతఁ బట్టుకొని యాతని యమాయకత్వమునకు నవ్వుచుండిరి. బసవేశ్వరులవారు మందహాసము సేయుచు నాతనికిఁ గొన్ని హితమార్గములు బోధించి యుచితసత్కారములు సేసి పంపెను

చెన్నబసవన్న బసవేశ్వరులతో నిట్టిభక్తులఁ గూర్చి ప్రసంగించుట.

అప్పుడు సమీపముననున్న బసవేశ్వరులవారి మేనల్లుడు చెన్నబసవన్న యాముగ్ధసంగయ్య మూఢభక్తికి నాశ్చర్యపడుచు నిట్టిమూఢభక్తులు తొల్లి యెందునైన నుండిరా? ఇప్పుడున్నారా? ఇకముందు నుండఁగలరా? యని తనగురువగు బసవేశ్వరులవారి నడుగ వారు మునుపున్న భక్తులచర్యలు గొన్ని వారి కెఱింపఁదలంచి యిట్లనిరి

బసవేశ్వరులవారు చెన్నబసవనికి ఋష్యపశుపతి వృత్తాంతంబు సెప్పుట

ఓయి చెన్నబసవన్నా! చూచితివా యీభక్తుని మాహాత్మ్యము ఈతండు మనము పురాణములలో వినియెడి తొల్లింటి ఋష్యశృంగునివంటివాఁడు. ఆతండును స్త్రీలను సైతము మునులుగానె భావించుచుండెడివాఁడు. విభాండకుండను మునికి నొకయప్సరస దర్శనంబున రేతస్స్ఖలనం బయిన నాతండు రేతంబుతోఁ దడిసిన కౌపీనంబు నొకసరోవరంబునఁ బ్రక్షాళనంబు సేయ నో యాఁడు లేడి తృషార్తయైవచ్చి యాసరు ద్రావినఁ దానికి సద్యోగర్భంబున మృగచిహ్నంబుతో నొసలనొక శృంగంబుగల సుతుండుదయించిన నాముని యాబాలుని నాశ్రమంబునకుం

గొంపోయి పెంచెను. ఆతఁడె ఋష్యశృంగుఁడు తుదకాతండు వేశ్యల వలన నాలోకజ్ఞానమును బొంది స్త్రీపురుషభేదము నెఱింగి తుదకు మహానుభావుండయ్యెను

పూర్వకాలమునందు రుద్రపశుపతియను నొకభక్తుఁడు తనయింటిలో నొకపౌరాణికుఁడు భాగవతంబు పురాణంబు సదువుచు క్షీరసాగరమథన కథాప్రసంగమున నయ్యీశ్వరుండు హాలాహలమును జగన్నాశనకృద్భీకరాట్టహాసంబు నొందు విషము బయలువెడలిన దాని బ్రహ్మాదిస్తోత్రములు కోరినందున శివుండు మ్రింగెనని విని యాపౌరాణికుని మఱలమఱల నాతఁడయ్యె యడిగెను "ఏమీ లోకాంతకరంబునగు విషమును శివుఁడు మ్రింగెనా? ఇది నిజమేనా?" యని గుచ్చిగుచ్చి యడుగుటయు నప్పౌరాణికుండది నిజంబని చెప్ప నాభక్తుఁడు నేలబడి కొంతవడికిఁ జైతన్యము దప్పి ఏమ్నటు తెలివిరాఁగానే 'నాతండ్రీ!' శివ్వన్న నీవు విషమేలమ్రింగితివి నీవు మ్రింగితివన్న మాటవిన్న నేసేయవస్థను వచ్చినపుడు నిజముగా మ్రింగిన నీవే యవస్థ నొంటివో కదా రొమ్ము కట్టినయెడల నది చంపును కాన నాతండ్రీ వేగము గ్రక్కివేయుము. క్రక్కకున్న నీకు మరణంబు సంభవించును ఆమహాత్మ నేను వినఁగలనా? అయ్యో! విషము మ్రింగుమని నిన్ను కోరుటకు వారలకు నోరెట్లాడె? వారే మ్రింగఁగూడదా? తామే యూపదయు లేక సుఖముగా నుండవలెనట నీవు విషము త్రాగి చచ్చిపోవలెనట ఏమి వీరిగడుసుతనము నీకుఁ దల్లియున్న నట్లుమ్రింగనిచ్చునా? నీయర్ధాంగమున నున్నయగజ యెట్లొప్పుకొనియె వీరభద్రాదిసుతత్రయం బెటుపనియె వారు నిన్నుఁ ద్రాగనిత్తురా? ఇఁకనైన వేగము గ్రక్కుము నాతండ్రి. నేభరింప లేకున్నాను ఈవార్త నాగుండె బ్రద్దలుగొట్టుచున్నది. నేనేమిసేతును ఎంతకువార్త వింటిని విషము గ్రక్కివేసితివా లేదా? పౌరాణికుండా! ఆవిషము గ్రక్కివేసెనా లేదా? నిజము సెప్పు" మని పలువిధంబుల పలవించుచున్న

యారుద్రునిపలికిఁ బౌరాణికుండింక యుమియ నులేదు. కంఠమున నున్న దని చెప్పెను అదివిని "అయ్యో! కంఠగతమైన దేవిషము ఇక నాకేది దిక్కు ఆవిషము కంఠము దిగినయెడల ముక్తి చెప్పనదేమి? ఆపయిని మరణవార్తయే ఇకనేఁ బౌరాణికునడిగిన నావార్తయే సెప్పెను ఇక నేను మఱెవ్వరినడుగక మరణవార్త చెవులఁ బడకమున్న నేనేమరణం బునొందెద నని యద్దేనున్న యొకయగాధసరోవరంబులంగని యం దుదుముక నుంకించునవసరమున ప్రమథగణంబులతోడను గంగాజటా జూటంబులతోడను శాలేయ శిరశిఖాభూషణముతోడను వాసుకినామ కసర్పరూప పాశంబుతోడను నాగరత్నప్రదీపితంబుతోను దుర్గాస మాక్రాంతవామార్ధదేహంబుతోడను సూర్యశశాంకవహ్ని నేత్రంబు లతోడను పరమేశ్వరుండు ప్రత్యక్షమై "భక్తవరుడా! నీమూఢభక్తి కి నేమెచ్చినాఁడ నీకుఁదలయు వరము గోరు" మనవుడు భక్తుఁడు "స్వా మీ! నావరంబు మాట దైవంబెఱుంగు నీవు విషము నుమిసివైచితివా లేదా? ఆమాట ముందునాకు జెప్పుము ఆపైనావరముమాట చూచు కొందును" అనునంతలో నీశ్వరుండు వానినోదార్చి "నేను విషము గ డుపులోనికి మ్రింగలేదు గరళము నిముడ్చుకొన్నవాఁడను. కానినేగ దా భక్తులునన్ను నీలకంఠుఁడందురు ఈవిషంబిట్లుండుట నాశరీరంబు నకు మూర్ఛమియు రానేరదు. నేను యథారోగ్యముగా నున్నవాఁడను" అనునంతలో భక్తుఁడు విషమెప్పటికైనను ప్రాణహాని జేయును గనుక నాతండ్రీ! వేగము యుమిసివైవుము కంఠములో నెల్లకాలమునుండు నా? కంఠము దిగినయెడలఁ దప్పక ముప్పుదెచ్చును అదుగో దిగుచు న్నట్లు నాకగుపడుచున్నది అని యాపరమేశ్వరుని కంఠముదిక్కునను ఱదేకదృష్టితోఁ జూచుచున్న భక్తునిఁ దగతోడపైఁ గూర్చుండఁబెట్టు కొని" ఈవిషమెప్పుడు నిట్లనేయుండును క్రిందికిదిగదు నీవు నమ్మవేని నమ్మనకముపుట్టువఱకు నట్లనే చూచుచుండు" మని శంభుఁడనునంతలో

భక్తుఁడు "నేనిట్లనె చూచుచుండెను ఈవిషము కంఠమెప్పుడు దిగితే యప్పుడు నాశరీరంబు విడుతు" నని చూచుచుండెను ఇప్పటికి రుద్రపశుపతి యీశ్వరునిఁగూడపైని కూర్చొనియున్నాఁడు. వింటివా చెన్నబసవా మూఢభక్తుల చర్యలని బసవేశ్వరులు చెప్పి మఱియు నిట్లనియె

సక్కనయనారికథ

సక్కనయనారియను నొకభక్తుఁడు తనభార్యయుఁ దానునొక శివపూజసేయుసమయమున నొకలింగమూర్తిని వారు వామకరంబున నుంచుకొని ధ్యానావాహనాదిషోడశోపచారంబులఁ బూజించుచుండిరి. భర్తమిగులనిష్ఠగా శివపూజ సేయుచుండెను భార్యతనలింగమూర్తి నకచేతనుంచుకొని యేకాగ్రచిత్తంబునఁ దిలకించుచుటచి నాలింగమూర్తి తనువుపైని జలజలమని చలిదిప్రాకినట్లగపడెను అదిగని యారోగము దేహమంతయు వ్యాపించెనని శరీరమునకుఁ హానివచ్చునని దానికిఁ జేయవలసిన ప్రతిక్రియ యాలోచించెను. ఆచలిదిరోగమునకుఁ జేయవలసిన శాంతి యేమనఁగ నపశివనోటనే యాతనువుపై నారోగమంకురించిన భాగమునఁ దతుగాముయుమిసి బూడిదెపామొటగను నానయనారిభార్య యట్లనే తొంబింపసి యారోగనివారణముఁ గావించెను. ఆ యుమియుటలో నామెనోటితుంపరలు సక్కనను శివపూజసేయుచున్న భర్తచేతిలో నున్నలింగమూర్తిపై కొన్నితుంపరలుపడెను అదిగని యామెమగఁడు మిగులఁగోపించి "యోసీపాపీ, నీకుభక్తియనువాసనయే లేదు. మూఢురాలవు చూడు నాలింగమూర్తిపైన నోటితుంపర లెట్లుపడినవో. నీనుంచినాశివపూజ భ్రష్టమయిపోయినది ఇఁక నిన్ను నే నొల్లను నీయిచ్చవచ్చినచోటికిఁబొమ్ము" అని ప్రియురాలి నెటకేని వెళ్లబుచ్చి తానుశివపూజయెటులనో ముగించి మఱునాఁడు పగలంతయు నేకాకిగాఁ గాలయాపనముసేసి రాత్రిశివపూజకై లింగమూర్తిని బైటఁదీసి చేతిలోనిడుకొని చూచునంతలోఁ దొలిరాత్రి తనభార్య

నెంతవఱకు దూఁపాడిచెనో యంత మేరదప్పఁ దక్కినలింగమూర్తి దేహమంతయు నెత్తురుపొక్కులతో చలిదిరోగముచుమెన్న యల్లలనాడుచుండెను. అదిగని యానయనారి తానుభార్యను దణిమిచేసిన దోషమునకు బశ్చాత్తాపమునొంది భార్యయొక్క భక్తికిమెచ్చుకొని యామెను వెదకి తెచ్చి మనోహరాంగీ, నీభక్తిని నేఁగనుఁగొనవేరనైతిని నాలింగమూర్తినిఁ జూడుము. నీవుగతరాత్రి దూపాడిన మేరదప్ప తక్కిన మేనంతయు నెట్లురోగపూరితమైనదో” అనియామెను సాష్టాంగవందన మాచరించి యీవ్యాధి నివారణసేయుమని కోరుటయు నామె దేవుని మేనపొక్కులుకనిపెట్టి అయ్యో! నిన్న నామగఁడు నన్నుకోపపడి పొమ్మన్ననుఁ బోక మొండితనముఁ జూపి నేను స్వామిశరీరమంతయు నప్పుడె దూపాడిచినయెడల నింతజబ్బుదరకుండును ఇప్పుడు దేహమంతయు వ్యాపించె నే నెట్లు బాగుసేయఁగలను దేవునియొడలు పడిపోకము దేనాయంగమునేను విడిచెద”నని తనువుఁదొరగఁ బ్రయత్నించు నామెకు శివుండు సాక్షాత్కరించి “అమ్మా! నీభక్తికినే మెచ్చితి మీభార్యాభర్తలిద్దఱికి వలయువరంబులుఁ గోరుఁడిచ్చెద”నని యడిగెను అందుకు వారు “దేవా! నీదివ్యదర్శనంబయ్యెను. ఇంక మాకుఁగోరవలసిన వరములెవ్వియో మాకుఁదెలియవనిరి అందుపైని భగవంతుఁడు వారియమాయకృత్యమునకు సంతసించి వారలకు భూలోకమున నున్నంతకాలము సకలైశ్వర్యములతోఁ దులఁదూఁగుఁగాఁగునను తుదిని కైలాసంబునకేఁగి తననాయూష్యముక్తినిఁ బొందులాగునను వరంబులిచ్చి యంతర్ధానమయ్యెను

బిజ్జమహాదేవమ్మ కథ

మఱియు బిజ్జమహాదేవమ్మ యనునొకపెద్ద యతివ శివార్చనాపరతంత్రురాలై యొక్కనాడు తనమనంబున నిట్లని వితర్కించె “శివునికిభార్యయుండి, తదితరపరిచరులుండఁబుండి, యొక్కతల్లి లేకపోవు

టకుం గతంబెయ్యది యగునో, తల్లిలేక యితండెట్లు పుట్టి యుండును. లోకములో సకలజీవులు జన్మించుటకుఁ దల్లియే గదా మూలకారణంబు అట్టి తల్లివలన నేయితండును బుట్టియుండనోపును తల్లి యున్న నీతనికిన్ని పాల్లువచ్చునా? తల్లి యున్న నీతనినిల్లు తిరిపెమెత్తనిచ్చునా తానయి నఁ బడియుండ్ల నడిగి తెచ్చి బిడ్డనిసాకునుగాని యుపేక్షించునా. తల్లి యున్న నితనినిల్లులోలు దాల్పనిచ్చునా? విసము త్రాగనిచ్చునా వల్లకాటిలోఁ దనబిడ్డనుండి బూడిదె బూసికొనుచుండ నేతల్లి చూచి భరింపఁ గలదు. ఇతనికిఁ దొల్లియొకతల్లి యుండి గతించి యుండవచ్చును. అయ్యో, లోకములో నిండు స్త్రీలు, బిడ్డతల్లులున్నారు ఎవరైనను తమబిడ్డఁడని శివుని గాపించి యుట్టింపనులు సేయనీక కాపాడుచుండఁగూడదా కానినేనొక నీక్రమాన నాబిడ్డఁడుగా భావించుకొని సకలవిఘ్నంబుల నాతని కలుగకుండ సేయుచుండును" అని నిశ్చయించుకొని యప్పుడు జనించిన శిశుపరిమాణముగల యొకలింగమూర్తిని దెచ్చి ముద్దాడుకొని నాయనా, నీవు నాబిడ్డఁడవు. నిన్ను నేఁ గంటిని. ఇదిగో నేఁటినుంచి నీకు బాలోపచారంబులు సలిపి నిన్నుఁ బెంచి పెద్దవానినిఁ జేసెదను." అని నూనె మేనఁ బూసి నలుగిడి యుష్ణోదకంబులు మీఁదఁ జలికి నోటిలో నీరునడవకుండఁ జేయియడ్డపెట్టి నీరుగ్రుమ్మరించి కడుపవిమి యొడలు దోమి మణులమణుల నీరువ్రాపి జలకమాడించి తడియొత్తి పొత్తిళ్ళుపెట్టి యందుఁబరుండబెట్టి లాలిపాటలుపాడి నిద్రపుచ్చి మఱుమేలుకొలుపాడి లేపిపాలిచ్చి మఱలఁ బరుండఁబెట్టి యిట్లు దినదినము శైశవకర్తవ్యములగు నుపచారంబులు సేయుచుండును నేలఁబ్రాకుటీమున నాతండ్రి, ప్రాకుచుంటివాయని లేవనెత్తి యక్కున నదుముకొని మోకాళ్ళను చేతులనంటిన మన్నుఁ దుడిచి చేయూతనిచ్చి నడిపించును. విద్దెములు సేయించును నడిపించును పరుగెత్తించును. చిన్నచిన్నమాటలను నేర్పును పెండ్లిసేసెదనని యోదార్చుచుండును

అయిదుసంవత్సరములయీడు బాలుఁడగునంతకు నాశూలియు నవ్వ యందలివాత్సల్యంబున నామె సేయు నుపచారంబులుగైకొనుచు నిజమైనబాలునిక్రియ నామె ముచ్చటలు దీర్చుచుండెను. ఇట్లుండి యొకా నొకనాఁడు భగవంతుఁడు ముసలవ్వకు మోక్షమిచ్చుటకు నుద్దేశించుకొని యేదైననొకమిషగల్పించి యామెకుఁ బ్రత్యక్షము గాఁదలంచి మిగులరోగపుంబిశునివలె నోరుదెఱవక కండ్లుమూసి తల్లియొద్దఁ బాలుద్రాగుచు నోటనున్న కుచచూచుకము మెల్లనవదలి యూరకపరుండెను అదిసూచి యాయవ్వ "అయ్యో! నాతండ్రీ! నీకెక్కడరోగము వచ్చినది నీరోగము నాకైవచ్చినదికాదు నేఁబోయి నీవున్నలోకమున కెంత మేలుగలుగునోగదా నాచిన్నికుమారా! నిన్ను విడిచి నేనెట్లు బ్రతుకఁగలను నాతోనేమాటలాడవేమి కన్నువిప్పిజూడవేమి. ఇదియేమిజబ్బో తెలియదు ఏవైద్యునికి జూపుదును ఒడలుచల్లగానేయున్నది నాడి బాగుగానే కొట్టుకొనుచున్నది. పెదవిగట్టి మూసినయెడల జబ్బేమియు గనపడదు పిల్లవాఁడుమాత్రము గిడిమోక్షణమో యూర్పిరి విడుచువానవలెఁ గనిపించుచున్నాఁడు. ఇదియేమి మాయరోగమో తెలియదు నేనేమిసేయుదును నాకేదిదిక్కు ఎవనిబోదును. నాయనా మాటాడవేమి నాబిడ్డా, నీకొకయిక్కట్టు వాటిల్లిన నాగతియేమికాను. తండ్రీ! ఒక్కసారి నీముద్దుమాటలు నాచెవినిఁబడనిమ్ము కన్నువిప్పుము ఈయూపిరి రవంతయు బోయినతమ్మనట నీముఖము చూచి నేను జీవించియుంట కన్ను విప్పుడే యీపాటి నీవుసూచుచుండఁగనే నాప్రాణంబులు విడుతు"నని యుఱిపెట్టుకొనఁ బ్రయత్నించెను. అంతలో భగవంతుఁడు తనప్రమథగణంబులతోడను, నందీశభృంగీశాది రుద్రగణంబులతోఁడను నారదాదిమహామునులతోఁడను, వాగీశలక్ష్మీశారదులతోఁడను సాక్షాత్కరించి "అవ్వా! నీకేమికావలయునో గోరుము. నిన్నుద్ధరింప నేను బ్రత్యక్షమైతిని నీభక్తికిమెచ్చితిని నీభ

క్తికిలోబడితే నేను బిడ్డఁడనై నీయొద్ద మెలఁగితిని ఇక నీకు మోక్షముగావలెనా? ఇహలోకజీవనముగావలెనా చెప్పుము. నా యనుచరులు సైతము నీభక్తికి బహుసంతసించుచున్నవా'రని సాంబశివుఁడు తనతోఁ బ్రసంగించుటవిని యాముదుసలియవ్వ తనయమాయకత్వముఁ దేటపడునట్లుగాఁ జూచువారలాశ్చర్యము పడునట్లుగా నాదేవుని దేవుఁడని యెఱుంగక తనబిడ్డఁడనియే భావించుకొనుచు "నాతండ్రీ! నాకేవరము నక్కఱలేదు నీకేరోగమును లేక చిరకాలజీవివై నాకన్నులయెదుట లీలావిహారంబులమనుచుండి లోకోద్ధారణంబు సేయుచుండుట యొక్కటియే నాకుఁ గావలసినవరము" అనియూరకుండెను అంతనా సాంబసదాశివుఁడు చిఱునవ్వునవ్వి "అవ్వ, నీవు తల్లివై నన్ను సంరక్షించుచుండ నాకుజబ్బేమియుండును. నాకేమియు దేహమునందస్వస్థత లేదు. నిరామయదేహుఁడనై యున్నాను, నీవేమియుఁ గట్టివిచారము మనస్సునందుం చుకొనవద్దు నీవు రోదనము జేయవద్దని బహుమాఱును అని యామెకు భక్తిననుగ్రహించి మఱికొంతకాలమిహలోకంబునందుండి పిమ్మటఁ గైలాసమునొందునట్లు ననుగ్రహించి యంతర్ధానంబు నొందెను

శ్రీగొడగూచి కథ

మఱియు శివదేవుఁడను నొకభక్తుఁడు తనభార్యయుఁ దానును గ్రామాంతరము వెళ్లుచు నింటియొద్దఁ దమ కడసారికూఁతునుంచి యామెకుఁ జెప్పవలసినబుద్ధులు సెప్పి యేమఱిన నొక్కపనిమాత్రము మానవద్దని సెప్పిరి" అమ్మా! నీవుబుద్ధిగా నిల్లు గాచుచుండుము. నీయాటపాటలనే మఱి మేము నిత్యము నియమముగాఁ జేయు శివకైంకర్యము మాపమాఱుగా నీవు సేయుచుండుము, మేము ప్రతిదినమును కుంచెడుపాలు మనయావుముంతలోఁ బోసి తీసికొని శివాలయమునకేఁగి యీశ్వరునకర్పణము సేయుచుండుము ఈమనముంత నానవా

లుంచుకొని యుండు నీవా సవాలుం గొనిపోయి భక్తిపూర్వకముగా
శూలికి సమర్పించివచ్చి యాపైని నీయితరపనులు సేసుకొనుచుండుము."
అని యనేకవిధంబులం దనయుడుం బదింబది బోధపర్చి వారుగ్రామాంత
రమునకుం బయనమైపోయిరి. ఆకన్నియయు మిగుల భక్తిశ్రద్ధలతోం
బాలుపిదికి బాగుగం గాచి యాకాగినపాలను దానాసవాలుంచుకొన్న
తూమునం బోసి దేవాలయమునకుం గొంపోయి యాలింగమూర్తిమెదు
టనుంచి "స్వామీ! నాతండ్రి నీకీపాలు ప్రతిదిన మీకొస్పనసమర్పింపు
మని నాతోం జెప్పి దేశాంతరము వెళ్లెను నేనీయానవాలు నీకొఱకు మా
యయ్య యిచ్చిన యీయానవాలు ముంతతోం దెచ్చితిని. మెచ్చుకొను
మని మాయీయనుముంతయూనో కాదో, పాలు తెప్పగాం గాగినవో లేదో
సూచుకొమ్ము ఏలోపమున్నను నాకెఱింగించితి వేని భక్తిసేతును కను
క నాయందు దయయుంచి యీపాలు త్రాగి ముంతనాకిమ్ము నిచ్చట
నె గాచియుండెద"నని గుడి బయటికి వచ్చి కొంతసేపు కూర్చుండి మఱల
లోనికింబోయి సూచునరికి పాలప్పటివలెనే యుండెను అదిగని యా
చిన్నది ఏమిదేవా! నాపై కోపమా, నేనుకన్నెననియా, భక్తికి చిన్న
పెద్దతనంబులనవసరంబులు కొలదెక్కువయనియా, కొల్చి చూచుకొ
మ్ము మామూలుకన్నమఱి గిద్దెడో, సోలెడో, పెచ్చుండునుగాని
తక్కువయుండవు ప్రాతకుకొలబుఱ్ఱకు సరిగాం దెచ్చితిని ఒకవిందుపై
నను దొణకనీయక బహుజాగ్రతగా దెచ్చితిని. పాలలోం బాచదారకల
వ లేదనియా మాతండ్రి నాకుం జెప్పలేదు కావలసిన యెడల నరనిముష
ములో నింటికిం బోయి తెచ్చియిచ్చెదను లేదా వానికిం దోడటుకులు
గావలెనా నీమనసులోమాట నాకెట్లు దెలియును నీవీపాలారగింపనిచో
నాతల్లిదండ్రులు నన్నుం గొట్టితిట్టుదురు. కాంబట్టి నాతండ్రి నన్నిట్టులు
సేట్టక నీమనస్సులోని యభిప్రాయము వెలిబుచ్చి నాచేత నాప సేయిం
చుకొని పాలారగించినన్నంపుము నేనింటికడ నింకయునకపనులు సే

నుకొనవలసియున్నది నీవునీయభిప్రాయము సెప్పునంతవఱకు నేను లేవను" అనిసాష్టాంగపడి యేడ్చుచుండెను ఇట్టుగొంతసేపు విలపించి తుదకు స్వామిపాలుత్రాగియుండునని లేచికన్నులుతుడుచుకొని చూచు సరికిఁ బాలువట్లనెయుండెనుగాని యొకబొట్టయినను దఱుఁగలేదు. అదిగని చూపుచు పెద్దగొంతుతో "దేవా! నీకుఁగనికరములేదు విషముఁద్రాఁగిన కఠినచిత్తునకుఁ గనికరమెక్కడనుండివచ్చును విషము మెసవిన నీనోరుచేదెక్కి యున్నది. ఈతీయనిపాలుద్రాగిన ఆనోటి యరుచిపోవును నీవిపాలుద్రాఁగనిచో నాతండ్రి నన్నుఁబడఁగొట్టును వానిదెబ్బలచేఁ గుల్లి చావవలసివచ్చును అట్టి దుర్మరణంబునొందు టకంటెనో ముక్కంటీ, నీముందగల నీశిరంబుపై నాశిరంబుమోపి యొక్కనాటి కపాలమోక్షము సేసుకొని నీలోనైక్యమైపోదును. ఇంతక న్నమఱొండు మార్గము నాకుఁగానరా" దని యాలింగము నెత్తి మొత్తుకొనుట తలకించుటలో నాలింగమూర్తి తటాలున రెండుచేతులునాని యొకచేతను పాలముంతఁబట్టుకొని వేఱొక్కచే త నామెఁ గిరియుంబట్టి యాముంతెడుపాలు గుటుకు గుటుకున నొక బెట్టుగాఁ. తడియైనను లేకుండునటుల ముంతను నాకివేసినటుల నారగించి యాముంత నాయింతిచేతికిచ్చి మాఱుమాటాడక విడిచిపెట్టెను ఆము ద్దియవద్దయునోద్దితోఁ బాలుశూలిత్రాగెనని కడుమోదంబున నింటికేఁ గి యితరపనులుచేసికొనెను ఇట్లు ప్రతిదినము నావనిత గొనిపోవుపాలు మామూలుప్రకారము స్వామి త్రాగుచుండెను. ఈప్రకారము కొన్ని దినములు సనినవెనుక నొకనాఁడుముంతతోఁ బాలుగొని యాచేడియ వాడుకప్రకారము స్వామిచేతికందియ్య నాతియ్యవిల్తుని గొంగ దొంగ వలె పాలారగించి శుష్కపాత్రంబు నాబింబోష్ఠి కిచ్చిపుచ్చిన నామెసం తోషముతో నింటికిఁ బోవుచుండ నా మార్గముననే గ్రామాంతరము నుండి వచ్చుచున్న తల్లిదండ్రులాబిడ్డగని యెక్కడినుండివచ్చుచుంటివని

యడుగ నాబుడుత శివాలయమునుండి యని బదులుసెప్పెను. "ఇంత
లో బాలేవి" యని తండ్రి యడిగెను "శివుండారగించె" ననిమించుచుం బో
డి జవాబుచెప్పెను "ఓసి! రాతిలింగమూర్తి నిజముగాఁ బాలు త్రాగు
నో, నివేదికయిన నిచ్చితివా? లేక నీవే త్రాగివేసితివా నిజము చెప్పుము.
నిజము సెప్పకున్న నిన్నుఁ జిక్కకట్టించెదను" ననియెను అందుకామె యదు
మూఢ! యెంతమాత్రము గొనకుంతే నిశ్చయముగా దేవుండవి లన్ని
యుంద్రాగెను ముమ్మాటికిం ద్రాగె" నని నిశ్చయముగా ధైర్యము
తోఁ జెప్పెను తండ్రియుమఱునాఁడు సిద్ధమైనము సంగవచ్చునని నా
టికూఁతుకుండె మఱునాఁడు తెల్లవారఁగనే పాలు గొనకూడదే తనే వెలుగా
పించి పట్టించుకొని దేవాలయమునకు లింగమూర్తి యెదుటఁ బెట్టించి
యూరకుండెను పల్లెనేయుండెను తండ్రి "యోవమ్మా, దేవుఁడు పా
లు త్రాగఁడే" యనెను. అంత నాపె "స్వామీ! పరమేశ్వరా, ఆశ్రి
తరక్షకా, శరణాగతవత్సలా, నిన్న[illegible]ను యథేచ్ఛగా నా చేతిపాలు
ద్రాగి నేఁడేల త్రాగవు. మాతండ్రి నన్ను మందలించెను కానిమ్ము,
నేను మాతండ్రిచేఁ గొంతకును వెఱ్ఱిదాననైతిని వేగముగఁ ద్రాగుము
అని "తండ్రీ! నాయనా! మనమును చూచుచుండఁగా స్వామి త్రాగఁ
డుగనుక మనమాచాటునకుఁ బోదముర" మ్మని మఱలివచ్చి చూచెదము
నిన్న త్రాగినవాఁడు నేఁడేల త్రాగఁడు" అని తండ్రిని చేయిపట్టి కొంచ
ము చాటునకుఁ గొనిపోయి యొక కొంతసేపాగి మరలివచ్చి చూచునప్ప
టికిఁ బాలొక బిందువైనఁ గానరాక యట్లేయుండెను అందుపైఁ దండ్రికిఁ
బట్టరానికోపమువచ్చి పండ్లు పటపట గొఱుకుచుఁ గన్నులెఱ్ఱఁజేసి
యగ్గలంబగు నలుకఁ దేంద్రదృష్టిఁ దీక్షించుచు తన కూఁతురను మోహ
పాశమును డెగఁగొట్టి పరమశత్రువువలెఁ జూచి "యోపిశాచీ! యిట్టి
దొంగపను లెప్పుడు నేర్చితివి పాలన్నియు నీవు త్రాగితివో లేక నీమా
డగాండ్రకిచ్చితివో నోరులేని యీ నిశాకరశేఖరున్పైఁ బెట్టితివా? ఇతం

డొక్కఁడతాఁగనే రాకాశీ. నిన్నుఁ బొట్టబ్రద్దలగునటుల నొక్కతాపు దన్ని యమలోకమున కంపెదఁ జాగుము నీవు కూఁతురవా. కాదు. నాదేవుని తలు పూచ్చినపాతకవు ఇక నిన్నుంచఁగూడదు" అని డొక్కఁబెట్టెదన్న యత్నించుచుంతలో నాచంటిగమన యశ్వగమనమై యొక్కపోటున "శంభో! శరణు శరణు శరణు నాస్యర్థాభవితం మయాదుష్కృతం క్షమస్వ శరణాగమమ" అనిపెద్దగొంతుతో నేడ్చుచు లింగమూర్తిపైఁబడెను అపాటుతోలి గము భిన్నమై రెండుపాయలు కాఁగా నామగువ మూలోనికిం బోవుచుండెను. "బిడ్డా! నీకుభయము లేదు నాలోనీవప్పెచి కాలమునాయుండుదువు." అనిభగవద్వాక్య ము వినఁబడెను. అప్పుడాభక్తురాలు తనసయాభక్తి దెలుసుకొనఁ జాల క "బిడ్డా! పోతివా" యని పట్టుకొనఁబోవునంతలో నంతయు లోనికిఁ బోయి దానితలవెండ్రుకలు మాత్రమాశివదేవుని చేతిలోఁ జిక్కెను అంతలో లింగాకారమ్ముద్భవించి పోయెను దానిపై నామెతలవెండ్రుకలు మాత్రము తప్పించుకొనిపిడిచి వి వ్రేలుచుండెను ఇట్లు భగవంతుఁడా ముగ్ధభక్తురాలిపఁ దినలోనైన్యముసేసి కొనెను ఆ లింగమూర్తి హృదయమున వ్రేలుచుండిడి వెండ్రుకలాఱు నెలలకొకసారి యెదుగుచుండుటచే కత్తిరించుచుండుదురు. యిప్పటికి నాయాలయంబున నాశివలింగమువై వెండ్రుకలు కనఁబడును. ఆఱు నెలలు కాఁగానె యెదిగినంతమట్టు కత్తిరించి వేతురు ఆశివదేవుఁడును భక్తునికూఁతురువంటి భక్తులు ముజ్జగంబులంగలరే మూఢభక్తికిని గూఢభక్తికిని భగవంతుఁడు ప్రసన్నుఁడైనటుల మఱియేభక్తికిని బ్రసన్నుఁడుకాఁడు. ఆగాఁడగూఁడయను నాచిన్నదాని మూఢభక్తికిఁ బ్రత్యక్షప్రమాణ మిప్పటికి నా లింగమూర్తియే. ఈకథఁ జదివిన వినినవారికి సకలసుఖంబులు నీశ్వరకరుణచేఁగలుఁగును.

దీపకదళియారుకథ

కంచియను పట్టణమున నొకశివభక్తుఁడు దీపకదళియారను నామంబున వాసంబుసేయుచుండెను ఆతఁడొకనాఁడు వేఱే యొకవ్యాపకమువైని గ్రామాంతరము బోవుచు మార్గమధ్యమున నొక యడవిప్రదేశమున నొకపాడుపడిన శివాలయముఁ గాంచి యిట్లు చింతించెను "ఆహా! ఏమియీవింత శివుఁడీయరణ్యమున నున్నవాఁడు. శత్రులవలన నేమికీడుమూడునోగదా, ఈతనికెప్పుడును పెద్దవారితో వైరము త్రిపురములంగాల్చెను మఱియుఁ బెక్కురక్కసుల నుక్కడంచెను తాను దయాళువని లోకప్రసిద్ధికదా ఇట్టివానిలఁజంప వారివారితో తనకేల విరోధముఁగొని పెచ్చుకొనవలెను. తనదయాళుత్వము దేవతలకు మేలును రాక్షసులకుఁ గీడును గలుగఁ జేయుచున్నది రాక్షసులో బలవంతులు వారి విరోధముగూడదు ఇట్టివిరోధులుగల యీతఁడు కారుచీఁకట్లు గ్రమ్మిన మహారణ్యమున నుండవచ్చునా? ఇఁతకు గుడిపడిలము లేదు చుట్టును ప్రాకారము లేదు. తలుపులు ద్వారబంధములు లేవు సోమసూత్రము గానరాదు పార్వతియుండు చోటు గానరాదు ఇంత కట్టుదిట్టము లేని యీయాలయమునఁ బూజానమస్కారముల యిట్లుంచుటకుఁదన కేమి భయము వచ్చినది కానిమ్ము. ఇక్కడ నొక పెద్ద గోపురములతోడను చుట్టుప్రాకారములతోడను గిట్టిపట్టువట్టి నేనొక పెద్దగుడి నిర్మించెదను" అని తిరిగి గ్రామమునకుఁ బోయి తన యాస్తినంతయునమ్మి యా ధనంబుఁగొనివచ్చి యచ్చట నొకగొప్ప ప్రాకారముఁగట్టించి దానినడుమ నొక పెద్దయాలయమును గోపురద్వారబంధకవాటగవాక్షములతోడను చిత్రంబులగు బొమ్మలతోడను నిర్మించి యాలయంబునకుఁ గ్రమముగ సోమసూత్రము నెత్తించి పార్వతీదేవి యాలయము వేఱఁగట్టించి యర్చకుల నిర్ణయించి వారలచే యథాకాలయథావిధిపూజలు

నిత్యంబు సత్యాంతవిభవంబుతో నీశ్వరునకు నీశ్వరికిఁ బ్రదక్షిణలు జరుగు నేర్పాట్లుసేయించి యంగళ్లుపెట్టించి యిండ్లుగట్టించి యందు సంసారులనుదించి వారలకుభోజనసదుపాయల నేర్పఱచి స్వామినిత్యసేవకుఁ జాకళ్లు నుంగళ్లు వేశ్యలు కులాలురు స్వస్తివాచకులు మొదలగుసేవకార్లనియమించి తానుఘనమైన రాగభోగాదులు క్రమంగా నెరవేర్చుచుండెను. ఇట్లు గుమభక్తిపరాయణుండగుచు గ్రీపకళియాను భగవంతుని సేవచేయుచుండ గా గొప్పసంవత్సరములు పూర్తిగాఁ బూజజరుగుచుండఁ బిమ్మట క్రమక్రమముగా మానవస్త్రీలకు సకాలమున నీయలేకపోయినందున వారలకునూనుకొనిరి. ఆభక్తుఁడు నుస్సంతనటకు గాత్రమస్తులచేఁ బూజగావించుచుండెను కొన్నాళ్లకువారును మాను కొని యూరుబిడి నితొలఁగా భక్తుఁడు తానే పూజసేయుచుండెను. పూజావస్త్రంబులేవియున్నను నవిలేకపోయినను శివప్రసేవమాత్రము తప్పవలేదు. రాత్రిందినములు ప్రజ్వలించు దీపము వెలుఁగునటుల సేయుచుండెను. ఈయనకుగొన్నాళ్లకు దీపమునకుఁ జమురును దుర్ఘటమయ్యెను. అప్పుడు భక్తుఁడు తనపట్లనున్న చెక్కలకొయ్యలు తెచ్చి కాల్చుచు నీపమునకుఁ గలుఁగఁజేయుచుండెను అంతనాచెక్కలును సంపూర్ణములయ్యెను. తాను కట్టించిన యిండ్లమొగులపైకప్పును, దూలములు వాసములు నెలుపులు ద్వారబంధములు కాల్చి వెలుంగుఁ గలుఁగఁజేయుచుండెను అవియును జెల్లిపోయెను. తుదకాభక్తుఁడు తానుమాత్రము మిగిలి మఱి యేవస్తువును లేకయుండెను. స్వామియాలయమునకు దీపము లేదయ్యెను. అప్పుడాభక్తునికి మఱి యేయుపాయమునుఁ దోచక తనతలవెండ్రుకలుమీఁదికినిఁ గట్టి యాకొనలనలంబుఁదగిల్చి రగిల్చి వెలిఁగించి యిదియే దీపంబుగా నాలయముచుట్టును దిరుఁగుచుండెను వెండ్రుకలు గాలితలలోని మెదడంటుకొని కాలుచుండి వెలుఁగుచున్నను వానికిఁ జైతన్యములేక యట్లనేతిరుఁగు

చుండెను. అప్పుడు భగవంతుఁడు తనప్రమథగణంబులతోఁడను వా మాంగోత్తమాంగవిరాజమాన గౌరీగంగలతోఁడను బాలచంద్ర శిరోభూషణములతోఁడను నాగయజ్ఞోపవీత నాగచర్మనాగాభరణంబులతోఁడను ప్రత్యక్షమై "నీభక్తికిమెచ్చితి వరమడుగు" మననా భక్తాగ్రేసరుఁడు 'నాకేవరమునక్కఱలేదు మనమీ యరణ్యంబుననుండవద్దు పద పోదమాగుడితోఁ గైలాసంబునకు" కని విన్నవించెను. అదివిని యుమశశివులు తాళనీ నేత్రుఁడాయాలయముతోఁడ నాతనిఁ గైలాసంబునకుఁగొంపోయెను. ఇట్టిచిత్రంబులుగలవె గుడితోను కట్టితోను కైలాసంబునకేగిన యీనేకదళియాను కథఁ జదివినను విన్నను మిన్నవాక వాల్ప నల్పంబులగు నాయురారోగ్యంబులిచ్చి ధనకనకవస్తు వాహన సమృద్ధులొసగి రక్షించును

నాట్యసముత్తాండికథ

కంచిలోఁ గాపురము న్న నాట్యసముత్తాండి యనునొక భక్తుఁడు కొండొకనాఁడు శివాలయమునకేగి యందు తాండవలింగమూర్తి దర్శనముసేసి యామూర్తి వీక్షించి పైకెత్తఁబడెన కాలొకటియు నేల మోసిన కాలొకటియు వంగినవపువు సక్రమముగను వికృతాకారమును జూచి యాగుడిపూజారితో నాముత్తాండి యిట్లనియె. "ఓయీ! నంబీదేవుని యాకారమిట్లేల వికృతముగానున్నది చూడుమదిగో! ఒకపాదము నేలనుమోపియు మోయనట్లున్నది - మఱియొకపాదము నిగికెత్తిబడి యామిన్ను వెన్నుదన్నియున్నది. నడుమువంగి యపియాడుచున్నది శరీరమంతయు నొకదిక్కునకు నొరిగియున్నది చేతులు కదలుచున్నవి పిడికిట నేమియో పట్టినట్లున్నవి అవి యాచేయికదలుట నొకవిధమైన ధ్వనిఁ గలిగించుచున్నది కన్నులు మూయఁబడియున్నవి భూషణములు సడలియున్నవి. మెడలోనిహారములు సిక్కువడియున్నవి కేశపాశము విడియున్నది ప్రక్కలోని పార్వతి గానరాదు ఒకప్రక్క దగ్గఱఁ గూ

ర్చుండీ సూచుచున్నట్లున్నది ఇదియంతయుఁ గన నాకు భయమొదవు చున్నది ముక్కంటి యొంటికొక్క యిక్కట్టువాటిల్లదుగదా నిజముసె ప్పుము" అని మఱిమఱియు నడుగు భక్తుని యమాయకత్వమును గని యాయర్చకుఁడు వాని వంచింపఁదలంచి "భక్తవరుఁడా! నీకేమిసెప్పుదు. ఇప్పరమేశ్వరుని కిది యొకమహావాతరోగము గన్పించినది నేనునునీవలె నిదిగని యాశ్చర్యపడుచుంటిని. తగినమందు పడకపోయిన నదిప్రమా దించు" నని యనునంతలో నాభక్తుఁడు సతగునఁ బరుగెత్తి యింటికిఁ బోయి తనకున్న యావదాస్తియుఁ దెగనమ్మి ధనమువట్టుకొనివచ్చి యానంబిచేతికిచ్చి వైళంబమందు సేసి యిమ్మనియడిగెను. "మఱియు నీ రోగమెంత వేగముగా నివారణచేయుదు వంత వేగము నేనును నాదార యు సుతులును నీదాస్యము సలుపుచుందుము ఈభగవంతుఁడె సా క్షి" యని బహువినయముగా వేఁడుకొనెను. అంత నాటక్కరిపూజారి యొక్కప్రాయ్యాపెట్టి యందుండి కొంత నూనెయుఁ గొంతయాముదము ను బోసి యాముదపాకులు, జిల్లేడాకులు, మొదలగు కొన్నియాకులపస రుదీసి పిండిమఱిగించి పొంగినదించి వడియఁగట్టి "ఇదియొకతైలము దీని పేరు మహావాయుతైలము. దీనికిదియె మందు నీవుప్రతిదినము దే వుని దేహమున నిది మర్దనాసేయుచుండుము రోగముకుదురు "నని చెప్పి యిచ్చెను. ఆభక్తుఁడు నిదేక్రమమున నిత్యము నాతైలము మృత్యుం జయునొడలికి మర్దించి కొన్నాళ్లు కాచమురు ముగిసినను లేశమైన గుణము లేకుండుటచే తాను మఱికొంత తైలమువండి యాయాకుల రస ముతోఁ గలిపి స్వామిశరీరమునకుఁ బూయుచు నినుపగొట్లములతోఁడ ను వేఁడిసేటియావిరిఁ బట్టిన బట్టచెంగుతోఁడనుఁ గాచుచు రవంతయైనఁ గుదురకుండుటచే విసిగి "ఇంక నీరోగము మానదు ఇట్టివాతములకు మహామారియె తగిన మందు మహామారియనఁగా సలసలమఱిగెడు నూనె సెగటిలో ముంచిన సర్వావయవోపేతమానవదేహపు మాంసపు

ముద్దుఁగదా. నేను యిట్టిముండుగాకున్న నీరోగనివర్తిగాదు కనుక ని న్విడేయుట్లయ్యెద" నని క్రాగెడునూనెలో దుముకనుంకించు నాతనికి నిజపరివారసమేతుండైన చంద్రచూడుండు ప్రత్యక్షుండై "వత్సా! నీభక్తికిమెచ్చితి, కోరినవరములనిచ్చెద నడుగు" మనభక్తుఁడు "దురాదర్శా నావరములమాటలేమి, నీయెడలకీ తగనిరోగంబెట్లుసంప్రాప్తించె. ఇది యెట్లుమానును? ఈ తెవులుమాన్పుకొని నీయనామయదేహమున్నాకుఁజూపు" మని యడిగెను. మిసుసితదయ్యుండాయయ్య నాయ్యనఁజేరఁ దీసి "నాయనా! నాముగ్ధభక్తుఁడా! యిదిరోగముగాదు. నేను మహానటుండను. నాట్యముసేయఁ దలకొంటినేని నాయాకారమిట్లుండును. నేను జగన్నాటకసూత్రధారుఁడను. భూమియేనానాట్యరంగము. ఆకసంబునల్లయు. ఈచోట రెండుపాదములుంచి నటింతును. లోకంబులును, లోకేశులును, లోకస్థులును, సనినపిదప నలోకంబుగ నీవిశ్వంబున నేతాండవమాడునపుడు నేనొకఁడనేయుందును. అప్పుడనాయర్ధాంగమందున్న యుంగన నాతాండవమునకు సాక్షియై యీక్షించుచుండును. దానంజేసియే యామెకు మహేశ్వరమహాకల్ప మహాతాండవసాక్షిణి" యనునామాంతరంబు వొదవెను. ఇదిగాక నాకాదిలోకపాలకులును, లోకస్థులును, సమస్తభూతగణప్రపంచంబును, మార్కండేయాది మహామునులును ప్రహ్లాదనారదవసురుద్రాదిత్య ప్రముఖబర్హిర్ముఖపురస్కృత బ్రహ్మ విష్ణువులకుఁ గనులపండువులగా నొకానొకప్పుడు తాండవమాడుచుందును. ఏనెప్పుడునాట్యముసేసినను పార్వతినాప్రక్కనే గూర్చుండ చూచుచుండును. ఈతాండవవేషమేగాని రోగము లేదు. ఈనాతాండవరూపమును దర్శించినవారికి మఱిజన్మలేదు. కాన నీవునాతోఁగూడఁగైలాసంబున కరుదెంచి మఱిభూమియందు జన్మించక దేవత్వముచుబొందిన యీతనువుతోఁడనే నాసన్నిధినుండు" మని ధూర్తటిం దనతోఁగొంచుసేగెను. కాఁబట్టియట్టిభక్తుండగు నీనాట్యన

మర్త్యాండికథ వినువారును, జదువువారును భూలోకంబున ననేకాబ్దం బులాయురారోగ్యైశ్వర్య సంపన్నులై సమస్తసుఖంబు లనుభవించి తుదకుముక్తిభాజనంబగు కైలాసంబున శాశ్వతముగానుందురు.

కాళహస్తికన్నప్పకథ

దక్షిణకైలాసంబనఁ బ్రశస్తికెక్కిన కాళహస్తియను పురప్రావరణంబున నొక్కింతదూరమున నుడమూరను పేరనొకబోయపల్లె కలదు. అందుకన్నప్పయను నొకబోయనాయకుఁడు శివభక్తిపయఃపయోధినిర్మగ్నమానుండగుచు శివపరతంత్రవృత్తినుండును. అతండొకనాఁడు వేటకై తనబోయలు కొందఱు వెంటరా నరణ్యంబునకు నాఖేటంబున కరిఁగియలసి యందునొక శీతలచ్ఛాయాసమావృతంబగు నొక భూరుహంబుచెంతఁ బరుండికించిన్మీలితనయనుండై నిద్రించుచుండెను. అప్పుడుగంగాధరమూర్తి యాతనియింగితంబెఱింగి తనసేవాకైంకర్యం బతనికొడఁగూర్ప నుద్దేశించిస్వప్నసాక్షాత్కారంబున నతనితో "ఈమార్గంబునఁ గొంతదూరం బేఁగితివేని నీకుదివ్యాంగంబగు నొకలింగంబు దృగ్గోచరంబగు నదియనీప్రాణలింగముసుమీ. ఏమఱక దానికిసభక్తిసేవాకైంకర్యంబు సేయుచుండుము. దాననీకుమేలుగలుగు" నని యానతిచ్చి తానంతర్ధానంబునొందె. అట్టిస్వప్నంబుగని యాకన్నప్పయదిరిపడిలేచి, యున్నట్టుండి నలుదిక్కులంగలయంగనుఁగొన నొక తూర్పుదిక్కునఁ గాలిత్రోవని, యామార్గంబునఁ గొంతదవ్వేగునంత లోనపూర్వలింగాకారం బటఁగాంచి "భళి! నాకలయెంతనిక్కువంబు. ఈదివ్యలింగంబట నాకొఱకే వెలసెఁ గనుఁగొంటిని. ధన్యుఁడనైతిని. వాయుమహాశక్తికంబును ఫాలలోచనంబునుం గలయీశునిచటఁగంటి. ఈతఁడెనాప్రాణలింగ" మనిసాష్టాంగదండమిడి ప్రదక్షిణముసేసి చేతులు జోడించి మఱిమఱిమ్రొక్కి నాభాగ్యవశంబున నీవుండుట నాకుఁ బ్రత్యక్షంబయ్యె. నాకలనిజమయ్యె. ఈయీశ్వరునిచట విడిచి నేఁబోఁద

గను. ఈతని బుజ్జగించి యొడంబఱిచి నాగ్రామంబునకుం గొంపోయి పాకఁగట్టి యందు బ్రతిష్ఠించి పూజించుచుండెద"నని నిశ్చయించి మఱల నద్దేవునకు పునస్సాష్టాంగంబు గావించి కైమోడ్చి సభక్తికంబుగా గద్గదస్వరంబున నిట్లని విన్నవించె—"నాతండ్రీ, నాదేవా, నాయీశా నాప్రాణలింగమా, నీవిచట నొంటినుండుటకుఁ గతంబేమి? ఎవరిపైఁ గోపమున నిచటకేఁగుదెంచితివి? నాఁడు దక్షాధ్వరంబున నిజయోగాగ్ని ని దగ్ధయైన సతీకోరిక హిమవత్పర్వతంబున నట్టియొక్క తపము మెంత వ్రతపంబొనరించి పార్వతీస్వరూపంబు నొందితివి వామభాగమున నామెను ధరించితివి నేఁడట్లనే నీదేహదక్షిణభాగం బలంకరించుటకు వేఱొక సతిగావలెనా? అట్లయినఁ జెప్పుము మాయూర నీకుఁ దగిన కిరాతాంగన యొండుగలదు దాని నీకుఁ గూర్చెదను. దుష్టదనుజులతోఁ బోరాడునపుడు నీయొక్క గిబ్బ నిచ్చటకు మోపికొనవచ్చి నేలబడవైచిపోయెనా? అట్లయిన నిప్పుడే పరుగెత్తిపోయి దానిం బట్టితెచ్చెదను లేక శత్రువులెవ్వరైన తరుముకొనివచ్చిరా? అట్లయిన నాయొక్క విక్రమంబున నట్టిపగ పగతుని నొక్కకోలను నేలఁగూల్చి నీభయంబుఁ దీర్చెదను లేవా భక్తుడనగు నన్ను దరిసించుటకై యిచటఁ గాచియుంటివా? అట్లయిన నాతోడ రమ్ము మాబోయపల్లె నీకొక మంచియిల్లుగట్టించి యందు నీకు భోజనభాజనములకు దగిన వసతుల నేర్పఱిచి నిత్యము నేను సేవచేయుచుందును. అసలైన పుట్టతేనెయు మంచివెదురుబియ్యమును గలవు కాయగూరలనేకములు గలవు బహువిధములగు మాంసాహారములు గలవు. లేచిరమ్ము వేగము పోదము" అని యెన్నివిధములఁ బిలిచినను స్వామి మాట్లాడక స్థాణువై యూరకుండెను అదిగని కన్నప్ప తనలోనిట్లని వితర్కించె. "నేనెంత బ్రతిమాలినను శూలి మాఱుమాటాడలేదు కారణము తెలియదు.. ఐనను చిరకాలమునుంచి యీనిర్మానుష్యారణ్యప్రదేశమున నొక్కఁడ పడియుండుటచే భోజనములేక శుష్కించి నీరసపడియున్నాఁడు. అం

దువలనఁ బలుకలేకున్నాఁడు కాఁబోలు! కానీ, నేనిచ్చటనే కొంతకాల ముండి యాతనికి భోజనము తృప్తిగాఁ బెట్టి కొంతబలము మనస్థైర్యము గలుగఁ జేసి మఱిపిల్చుకొనిపోదును అని నిశ్చయించి యాచోట చుట్టును శుభ్రముచేసి యాహారాన్వేషణములకై యేగుచుండెను ఇటులుండఁ దొల్లి కొందఱు దైత్యులు శివునిఁ గూర్చి యుగ్రతపంబొనర్చిరి వారలకు నాతఁ డత్యంతప్రత్యక్షమై "వరముఁ గోరుఁడిచ్చెద మీకువలసిన బ్రహ్మవిష్ణ్వాది పదవులనైన నిచ్చెద" ననియెను. అందుకారాక్షసులు "దేవా! మాకా యాపదవు లేల? బ్రహ్మాదులు మా రాక్షసులకు లొంగినవారై మా బాధలుపడలేక మమ్ము నిగ్రహించుటకు నిన్నుఁ బ్రార్థించుచుందురుగదా! వారలకై చేయుటైనట్టి మాయంధక, గజ, త్రిపుర తారకాద్యసురుల నీవనిర్జించితివి వారు నీచే హతులై నీసామీప్యమును బొంది నీసన్నిధినుండిరి గాని నీలోనైక్యము గాలేకపోయిరి మేము పునర్జన్మ లేక నీయుదరంబున నుండఁగోరి మా దేహముల నీకాహారముగా నొసంగవచ్చితిమి మమ్ము మెసవి మాకు నీగర్భగోళములో శాశ్వతావాసము నిమ్ము అందుండి మేము జన్మరాహిత్యులమై సుఖించెద" మనిరి అందు కాయంధకాసురభంజనుఁడు "ఓదనుజులారా! మీరు కోరిన కోరిక బహుకష్టమైనది అయినను తప్పక దీర్చెదను. మీరు శ్రీకాళహస్తిపుర సమీపారణ్యమున మృగరూపమున జన్మించి యెవరికింటం బడక సంచరించుచుండుఁడు కలియుగాదిని నామహాభక్తుఁడు బోయవాఁడొకఁడు మృగాన్వేషణకై వచ్చును అప్పుడు వానికి దొరగుఁబడుదురు మిమ్మువాఁడు సంపి మీదేహములను నాకువండిపెట్టును అవి నేనారగించి మీకుమోక్షం బొసంగెద" నని చెప్పి యంతర్హితుండయ్యె అదితిసుతులు వెంటనేవచ్చి యాయరణ్యంబున మృగరూపంబున నున్నవారు. కన్నప్పకు దృగ్గోచరులు కాగానే యామృగయుల వేటాడివాని మాంసంబులు రుచిపుట్టునట్లు వుల్లలగుచ్చి కాల్చి ప్రక్కనున్న సరోవ

రంబున పుక్కిడునీరు నోటఁబట్టుకొని, యెడమచేతం దనకోలలువిల్లును బట్టి కుడిచేతమాంసద్రోణికలు బట్టి తలపైఁ బూలదాల్చి వేవేగవచ్చి యెడమకాలి చెప్పుతో నిర్మాల్యముఁదీసి పుక్కిటినీళ్లతో మార్జనము చేసి తలపైబువ్వులతోఁబూజనలిపి కుడిచేతినంజుళ్లు భోజనముపెట్టి యిట్లు దినదినముఁ దప్పక సేయుచుండెను లింగదేవుఁడును బ్రత్యక్షము గా నారగించుచుండెను. ఇట్లుండఁగా మహారణ్యమగుటచే నిత్యపూజ యొనర్పలేక మొకమిూగి యాఱునెలలకొకసారి గడుయత్నమున నచ టకుఁ జని దేవునికిఁబూజానమస్కారంబులు గావించిమఱల వచ్చుటకుఁ బోయిన వాఁడొకనాఁడు దనమామూలుపూజ సేయుటకు వచ్చిచూచి యీస్థలమంతయు నపవిత్రమైనదని శుద్ధిసేసియధోపచారాపచారముల తోఁ బూజించి రహస్యముగా నటనేగాచియుండెను ఇంతట గన్నప్ప తన పూజాద్రవ్యంబులు దెచ్చి పూజించువిధానముంగని యయ్యోయీ మాహాత్ముఁడు దేవునెంగిలిసేసెను వీఁడుతన పాదమున నిర్మాల్యవిస ర్జనంబుసేయుట, యెంగిలినీటమార్జనంబు సేయుట, మాంసమునివేదిం చుట మొదలగు నీకార్యములెల్ల స్వామియెట్లుసహించె వీనినెట్టియైన నంతంబునొందింపవలెను నేనువీనితోనిగ్రహించరాదు. తొంటియేనుం గును సాలెపురువుసంపినటులనేఁ జేయవలెను. ఒకయరణ్యముననొక తంతువాయంబు భూరుహంబుపొంత వెలసియున్న యొకలింగమూర్తికిఁ దనతంతువులచే వృక్షశాఖలందిలయ నల్లియొక యాయాకారముగా నిర్మించి దానికిఁ బ్రాకారగోపురద్వారకవాటాదు లొనరించి యాగుడి యందు దేవునికిఁ దానుకుసుమంబులుదెచ్చి పూజించుచుండెను ఒక నాఁడొకద్వీపి యాయూర్ణనాభం బొనర్చినయాపనిగని యెవరిట్లు స్వా మియగుపడకుండ మూసిపెట్టిరని తనతుండంబుననాపట్టెల్ల తెగఁద్రోసి తుండంబునఁ దెచ్చిననీళ్లతో మార్జనంబొనర్చి శిరంబునఁదెచ్చిన పచ్చనిపూవులతోఁ బూజించెను ఇంతలోసుమంబులు దేఁబోయిన

సాలెపురువు ద్విరదచేష్టితంబునుఁ గని తనయంతరము వానియంతరము పరస్పరతారతమ్యము నఱయక సాహసించి యాకరితుండంబు వెంబడి శిరంబున కెగఁబ్రాకి లోలోనలిచి దోమ స్తిమ్ముమాయు చేసి దాని తో నాయిభంబును జావునటులఁ జేసి నంపి తనక్రోధముఁ దీర్చుకొన లేదా. నేనును నట్లే వీనిం గపటోపాయంబునఁ బరిమార్చెద' నని మఱి మఱిఁ జూచుచుండ నాఖంతపరశుంతు వాఁడు దెచ్చి మాంసము నార గించి యొకకంట నీరుగార్చుచుండెను. ఆనీరుగారుట కనప్ప గాంచి "అయ్యా, నాదేవుని కంటికి రోగము వచ్చినది. దీని నేనెట్లు మాన్పుదును ఇది యేమిరోగమో పోల్చువారెవరు మందిచ్చువారెవ రు. తెచ్చువారెవరు." ఇట్లని యనేకవిధంబుల నాలోచించి "యిన్ని పాట్లుపడుటకన్న నాకుడికన్ను నవలీలఁ బెఱికి స్వామి కంటిమీఁద నతికి యానీరుగారుట మాన్పెద' నని యట్లనే చేసెను వెంటనే కన్ను నీరుగా రుట చూపివేసెను. అప్పుడు కన్నప్ప రెండవకంటి కెన్నడైన నిట్టిరోగ ము వచ్చునేమో అట్లురాకుండ నిప్పుడె నాయెడమ కన్నా కంటికి ముందు గా నతికివేతునని కన్నుఁ బెఱుకఁబోవునంతలో నంతకాంతకుండు పాద మూపి యాకన్నప్ప మొదటఁ దనకిచ్చిన కన్నాతనికి మఱలనిచ్చి "నీభక్తి కి మెచ్చితిని. నీవు వేఱుగ నాకియ్యవలెనా? నాకన్ను లేనీకన్నులు. నీక న్నులే నాకన్నులు. నేనే నీవు. నీవే నేను." ఇట్లని సంభాషించుకొనుస మయంబున తొంటియోగి యదిగని తానున్నస్థలమునుంచి గాయలుపడి కన్నప్పకు సాష్టాంగదండంబుఁ బ్రొక్కి "నీయెడ నేఁ జేసిన యపరాధంబు నకు నన్ను క్షమింపుము. భక్తుఁడవన నీవే భక్తుఁడవు. శివైక్యంబన్న నీదే. నీవంటి శివైక్యపరతంత్రులు మఱిలేరు మహాభక్తుఁడవు నిన్నుఁ బూ జించినఁ జాలును. శివునివేఱఁ బూజింపఁబనిలేదు." అని బహువిధంబుల నాతనిఁ గీర్తించుచుండఁ జూచుచున్న తల్లి భవానీదేవియు నక్కడ ని క్కటివి నిలుచున్న భక్తులగు ప్రమథగణంబులు నతికుతూహలులగు

చుండిరి అంతలోఁ గన్నప్పది దిక్కుమక్కుంటిరను వన్నగభూషణుని దిక్కుఁ గన్నప్పయుఁ బరస్పరాలోకంబులు సేసికొనుచుండ వారిదృష్టు లన్యోన్యంబు నేకీభావంబులగుట నెల్లఱుంగాంచి మించినభక్తియో గంబునఁ దదేకదృష్టులై వారిరువురుఁ బఱఁగిఁచుచుండిరి. అప్పుడప్పరమే శ్వరుండు గన్నప్పను గాఢాలింగన పరితుష్టునిఁ జేసి "నీకుఁబురుషార్థంబు లు నాలుగునిచ్చెద ఇంద్రాదిదేవపదవులనైనఁ గోరిననిచ్చెదఁ గోరు" మనినమ్ముగ్ధభక్తుండు మృదునితో "దేవా! నాకు మోక్షమన్న నేమి యో దెలియదు పురుషార్థంబుల తెలివి మొదలేమున్న ఇంద్రాదిపదవు లేల? నాకుఁ గావలసినదొక్కటియె అదియేమన నీదృష్టిసర్వదా నాప యింబ్రసరించుచుండవలె నాదృష్టియెల్లవేళల నీయంఘ్రులయం దనిలిచి యుండవలెను మనమిద్దఱముఁ బరస్పరాలోకనే పాదన్యోన్యదృగ్జాలుర మైయుండవలయు నింతియనాకోరిక" అని యూరకున్న కన్నప్పను గ రుణార్ద్రదృష్టింగాంచి తనయెదుటనుంచుకొని యొకరినొకరు సర్వదా నిరీక్షించుకొనుచుందురు నేఁటికనిఁగా శ్రీకాళహస్తిలో నీశ్వరసాన్నిధ్యంబు నఁ గన్నప్ప విగ్రహంబునుగలదు ఆకన్నప్ప పుక్కిటినీరె దేవునికిమా ర్జనముసేయుచుందురు ఆకన్నప్పను ముందుబూజించి యాశేషించిన పుష్పాదిద్రవ్యంబుల శివునిఁ బూజించెదరు శివునికిఁ గన్నప్పనము సేసి నవాఁడగుటచేఁ గన్నప్పయను పేరనాభక్తుఁడు ప్రసిద్ధికెక్కెను ఈకన్న ప్పకథ జదివినను, విన్నను, వ్రాసినను సద్యోముక్తికలుఁగును వింటిరా భక్తవరులారా! భగవంతునికి భక్తులయందున్న గౌరవము తనభక్తుని కగ్రపూజయిచ్చి యాతనిశేషంబును దాఁ గొనుచున్నవాడు ఇట్టిముగ్ధ భక్తులనెందఱినో యీశ్వరుఁడు కాపాడుచుండుట వినుచుఁటిమిగదా వారలచరిత్రంబు లీతీరున నేమనము ప్రసంగించుకొనుచుండుటలో లోక వ్యాప్తంబులైనవి" అని చెన్నబసవన్న యడిగినప్రశ్నపై నతండు విను చుండ భక్తులకు బసవేశ్వరులు ముగ్ధభక్తులకథలు వినిపించి మఱియు

నాభక్తులను సంబోధించి మున్ను కళియంబనాయనారను భక్తుఁడు సర్వదా యిట్టిమాహాభక్తులకథలు సెప్పుచు మీవంటిభక్తులను దనుపుచుండెడివాఁడని మఱవఁలేవా? అట్లనే నేఁడు నేను మీచెవుకింపుసొంపొదవెడికథలవినిపించి మీసేవ సేయఁగలిగితి నింతకన్న నాజన్మంబునకు వేఱసార్థకతయున్నదె" యనుచు వారలగోష్ఠినిఁ గొలువుదీర్చియుండెను

సకలేశ్వరమాదిరాజు కథ

భూదేవి కంఠహారమున నాయికామణియనందగి నంబెయనునొకపురంబున కధీశుండై పురమర్దనునిభక్తుఁ డొకండు సకలేశ్వరమాదిరాజను భూనాయకుండు దపనాయవృత్తినిఁ బ్రజాపాలనంబు సేయుచుండెను అతండు సకలసుగుణనికరప్రపూరితుండును, శమాదిషట్కసంపన్నుండును, కుశిరూన్వష్టాంగయోగసిద్ధుండు, నమలినచిత్తుండును, ప్రవిమలస్ఫూర్తియు నజరిత్తపతాంనదీగజ్జ పూర్వ్యసుంపలుండను బాసితాఖండలప్రతిసంపదలుగలవాఁడును, త్యాగభోగభాగ్యసకలవస్తుసంపత్తిప్రపూరితాశాలుండును, సంగీతసాహిత్యవాగ్వైభవసమగ్రుండును దాసీదానాది సరిజప్రజాపాలనానురక్తుండును, వీణాగానవాయిద్యనిపుణుండును, వేదవేదాంగపారగుండును, శ్రితకల్పభూరుహంబు నగుచు నవనినేలుచుండును. ఇట్లుండ నొకానొకకాలంబున కాతనికి జంగమలింగానుభవ ప్రపత్తి గలిఁగి ప్రతిదినము గడియగడియకు నితరచింతలుమాని, రాజ్యభారంబు మంత్రిపైనిడి లింగపూజ సేయుచుండును పూజానమయమునం దనేకవిధంబులగు ననేకచిత్రవిచిత్ర రూపంబులదంబుమీఱెడు ననేకాహ్వయంబులగు వీణెలననేకరాగంబులను మేళగించి వాయుఃశంబున నాయారాగంబుల నాయావిపంచులు పలుకుచు నునటుల నేర్పఱచియుంచును శంకరాభరణము మున్నగు శివప్రీతికరంబులగు రాగంబులు పలుకఁజేయు సమయంబుల నాయుమాధవుఁ డావీణెయం నన్

నమర్చుకొని తా ననేకరాగంబులం బాడుచుండ నయ్యండజయాన యగు జలిగొండ్డచేలి కూర్మికూఁతురు నాదంబునకుఁ దగులయ్యగ్రశుతుల నతుల వినోదంబునఁ బరిగొల్పుచుండును. అదిగని ప్రమథులు నితాంతప్రమోదవంతులిత స్వాంతులగుచుఁ జూచుచుందురు ఇట్లత్యంత భక్తిసమంచితుండగు నయ్యత్యుత్తమ భక్తుండు కాత్యాయనీ భర్తృపూజాతత్పరుండై యొకానొకనాఁడు శివభక్తులెల్లఱుం గలసిమెలసి సుఖగోష్ఠినుండ మాదరసువినుచుండ శ్రీశైలంబున మల్లయను లేక మల్లికార్జున నామకభక్తుండొకండు రాజ్యంబువిడనాడి భక్తియోగంబున జ్ఞానయోగ బునొండొంట నేకభావంబులుగొన దేవత్వంబునొంది శ్రీశైలమల్లికార్జునుండనఁ దానె యాపర్వతాధిష్ఠాన దేవుండై యున్నవాఁడని విని యాతని దర్శింపఁగుతూహలుండై తనరాజ్యంబువిడిచి యతిప్రయత్నీకృతప్రయాణంబుల నాశ్రీశైలంబునకుఁ జని యందలి విశేషంబులం గనుచు పోవుచుండెను ఆపర్వతరాజంబున సమస్తంబును లింగమయంబై చెట్లు నదులు గండశిలలు గుహలు మృగములు పక్షులు సరీసృపములు లోనగు సమస్తస్థావర జంగమ పదార్థంబులన్నియు నాతనికిఁ గేవల లింగాకారంబులవలె గనుపట్టుచుండెనివి ఇట్టివిశేషంబులఁ గనుచుఁ బాతాళగంగలో మునింగి ముక్తిగుండంబునఁ గ్రుంకువిడి మూలవిరాళ్లింగ దర్శనంబుగావించి యింకమల్లిఖర్జున లేక మల్లయ్య ప్రత్యక్షలింగమూర్తి దర్శనంబున కాతని నన్వేషించుచుఁ బోవంబోవ మార్గమధ్యంబున నొకచోట నతనిదృఢభక్తి నరయఁగోరి మల్లరసు తనయోగప్రభావంబున విశ్వరూపంబుదాల్చి త్రోవనరికట్టి యడ్డంబుగా నితనికేగుటకు దారిలేకుండఁ బండియుండెను మాదిరాజు చనిచని యావిశ్వరూపునిఁ గాంచి యువికాళ్ళుసేతు లివితలయును సంగవిచక్షణలేక పడియున్న యీరూపంబేమి ఇదియొక కొండయో, బండయో, భూతమో, మృగమో, నదీప్రవాహమో, సత్వతత్రఖాత్రికహమో, నిరూపింప శక్యంబుగాకున్నది.

ఏనను దీనితల యెక్కడనున్నదో సూతమని చని మూఁడుసంవత్సరము లేకప్రయాణంబుగా నరిగినను దలగానరాలేమ మఱలివచ్చి కాళ్ల దెస గనుఁగొంపమని యాదిక్కున నెనిమిదిసంవత్సరముల నవరతప్రయాణం బొనర్చినను తాళ్ళు కనఁబడలేదు. అంత యథాస్థలంబునకు మఱలవచ్చి సాష్టాంగదండంబాచరించి చేతులుజోడించి "మహానుభావా! నీమహాత్మ్యం బుఁగనుంగొన నాయింద్రాదులైనం జాలరన నేనెంతవాఁడ. నన్నను గ్రహింపు" మని యనేకవిధంబుల నమ్రుఁడై క్రమవాగ్రసంబాలని చె విసోకం చేయుటయు నానుల్లరుసు ప్రత్యక్షంబై మాదిరాజు నాలింగనం బుసేసికొని నీభక్తికిమెచ్చితి నీవిట శివపూజ సేసికొనుచుండుమని యత నికొక యాశ్రమంబుఁ గల్పించి యీ చెట్టు గొమ్మనీడ బహు దూరప్రసారి నీ విక్కడ నిశ్చల జప సమాధి నిష్టనుండుమని చెప్పి యాతనిమరల భూమికిబంపనూహించి, యాతలో కొంతకాలంబునకుఁ దానొకగొల్లని రూపంబుధరించి యేతెంచి యామాదిరోజున్న చెట్టుకొ మ్మనతికెక్కైచెను అంత నామాదిరాజయోగి యా గొల్లవానింగని "రోరోరి మూఢుఁడా, పాపాత్మా, నీకునలుకుటకు మఱిచెట్టుకొమ్మ లులేకపోయెనో? నాయున్నవృక్షశాఖయే ఖండింపవలెనా? చూడు. నిన్నునాకోపానలంబున భస్మముసేయ గలనుగాని తపస్వికిఁ గోపము కూడదు" అని తన్నసేక విధంబుల దూషించుచున్న మాది రాజుంగని కపటగోపకుండగు మల్లరుసు నవ్వుచు "నేమయా, యోగిపుంగవా! మహాతపశ్శాలీ, నీయాగ్రహంబునకు మేఱయేమి? నీవు తపస్వివా? తాపసికిఁ గోపముండవచ్చును నేను పాపినంటివి లోకులు పాపాత్ములు గాని వారెవ్వరు?" పాపాత్మా పాపస భవ, యను నార్యోక్తి విన లేదా? మనపుట్టువు పాపరూపమునందుండి మన పెఱుఁగుట పాపలోక మున మనమరణము పాపమువందే నాకుఁగొట్టుట కొక చెట్టులేదా యుని యడిగితివి నీకు నివసించుటకు మఱియొక్క చెట్టు లేకపోయెనా?

సంసారము త్యజించి మీవంటి సన్న్యాసులు మఱల సీమణాత్రయాభిలాష వెంపుటఁ గాదే నీవిప్పుడు కోపంబవలంబించుట సర్వసంగపరిత్యాగి యగు యోగికి కాలస్థలవిచక్షణంబు లేల? తినతపంబున కేచటనైనను సరె యెప్పుడైననుసరె" ఇట్లని యనేక విధంబుల సోదాహరణంబుగ నాతనిమందలించుచు నిజరూపంబు చూపిన మల్లికార్జునస్వామినిఁ గని మాదిరాజు సిగ్గుజెందిన మొగంబుగలవాఁడై తన్నుఁ దానిం దించుకొనుచు నపరాధంబు క్షమింపుమని బహుభంగులఁ బ్రార్థించెను. అంత నా మల్లికార్జున మాదిరాజ గని నిన్నుఁ మఱల భూలోకంబునకుఁ బంపనేఁ జేసిన పన్నుగడగాని, నీ భక్తికి లోటులేదు పరమేశ్వరునానతిని నదికేశ్వరుఁడు భూలోకమున బసవేశ్వరరూపంబునఁ గల్యాణపురంబున బిజ్జలరాజమంత్రియై యవతరించినవాఁడు ఆతనికి సహాయుండవై శివభక్తియోగంబున నతనితోఁ గూడ వర్తించుచు నీ భూలోకంబున నీవు నేఁ బదిసంవత్సరములు నుండవలెను ఇప్పుడు నీకారు నూటయేబది సంవత్సరములైనవి. మఱియేబది యబ్దంబులు బసవనమంత్రితో నుంటివేని నామీఁద నిన్ను నాసన్నిధికి రావించుకొనియెదను ఇప్పటికి నీకుఁ గావలసిన వరంబులు గోరుమిచ్చెద వానిం గైకొని బసవనమంత్రిం జూడనుండుము" అనుకంపతోఁ జూచి రాజు పునఃపునర్వందనంబులొనరించి "దేవా! నీవు వరంబు లొసంగెదనంటివి ఏమివరంబులు కావలయును? స్త్రీలఁ గోరుదునా? అందఱును పరస్త్రీలే ఆయువందునా అదిమాయ దానిని గుర్తెఱుంగఁజాలము ఆ మాయ వచ్చు నెప్పుడో పోవు నెప్పుడో వచ్చుట నెచ్చటనుండియో పోవుట యెచ్చటికో తెలియదు పోనిమ్ము ఇంద్రపదం గోరుదునా? అదియేమి శాశ్వతము ఇప్పటికెట్టి యింద్రులెందఱైరో? బ్రహ్మత్వమందునా? అదియు నధ్రువమె ఇది యెన్నవసృష్టియో ఇంక నెన్నిసృష్టులుగానున్నవో శాశ్వతమైనది యనపాయమైనది శివపద మొక్కటియె అది నేఁ గోరనక్కఱలేదు.

గాన మహాప్రభో, నాకేవరంబులక్కఱలేదు నీయనుగ్రహంబను వరం బొక్కటియె సాలును నిన్నుఁ బొడఁగని నీచేనుఁ గలావితుఁడనగు నాకు నితరవరసముదాయమునందుఁ గోరికయుండునే మందారకుసుమంబు నాఘ్రాణించు నిందిందిరమధనకుసుమంబు నొందునె నాకు నీయంఘ్రిద్వయభక్తి దప్ప వేఱువరంబక్కఱలేదు" అనుచు మఱిమఱి భక్తిపరవశత్వంబున సాష్టాంగంబాచరించుతఱి గిర్రున బుఱ్ఱతిరిగి కళ్యాణపురంబున బసవేశ్వరుల యాస్థానమంటపంబు సమీపంబునఁ బడి లేచిన, నంతకు ముందొకనాఁడు బసవేశ్వరులు సంగమేశ్వరుం దర్శనంబునకుం బోయి తల్లింగాకారమధ్యంబు వెలువడి యీమాదిరాజువంటి యొక వ్యక్తి పైకివచ్చి తన్నుం గలసినటులఁ గనిపెట్టియుండెను గనుక నీమాదిరాజును బసవన చేయూఁతయిచ్చి లేవనెత్తి సాష్టాంగంబెఱఁగియును నమోక్తుల నుపచారంబులు సలిపి తనయొద్దనుంచుకొని కన్నతండ్రివలె నాతని భావించుచు నతిభక్తిగౌరవంబులాతనిపైఁ గనపఱచుచు శివార్చనాపరత్వంబున నిద్దఱు నేకనిష్ఠాగరిష్ఠురగుచు రాచకార్యంబు వేమఱక విధ్యుక్తంబులుగా నెఱవేర్చుకొనుచు కొన్నిరాజుచే మన్ననలంగొంచుఁ బ్రజలచేఁ గీర్తింపఁబడుచు, శివభక్తులచే నాదరింపఁబడుచు మహావైభవంబున శివమతస్థాపకుండగుచుండె. అట్టి బసవేశ్వరులయందు వాత్సల్యంబున మాదిరాజును సహోత్సాహశివునియపర రూపంబన నాతనియొద్దన సర్వకాల సర్వావస్థలయందుండి యాతని నేక హితోక్తులు గఱపుచు నతనికిం దోడుఁ నీడయై యుండెను మల్లికార్జునస్వామి యాజ్ఞం దాల్చి యాదేవుండానతిచ్చిన కొలువ యేఁబదియేండ్లు బసవేశ్వరులతోఁ గడిపి పిమ్మట మఱల శ్రీశైలంబునకరిఁగి వారియాస్థానంబున వారిసద్గోష్ఠినుండంగలవాఁడు ఈమాదిరాజుచరిత్ర మింతచిత్రమైనదిగనుకనే యన్నిఁటికన్న నిది మిన్నయైనది కావున నీతని సత్కథసావధానమనస్కులై వినువారెల్లరు శివసాయుజ్యమును బొందుదురు. చదివి

నవారును, వ్రాసితగ్రంథంబును నిత్యపారాయణంబుగా పూజాపీఠంబు నందుంచుకొని భక్తిశ్రద్ధలతోఁ బూజించువారికిం గలుఁగుఫలము నిర్వర్ణింపశక్యముగాదు. చతుష్షష్ట్యుపచారాంచిత చతుష్షష్టిసమయ సమాచరిత నిశ్చలసద్భక్తిపూర్వక శివపూజాఫలంబు సద్యఃప్రాప్తంబు గాఁగలదు.

బసవపురాణము.

నాల్గవయాశ్వాసము

మడివాలు మాచయ్య కథ

ఈభూమండలమున నెప్పరిగెయను నొకచిన్నపల్లెగలదు. అందు మడివాల మాచయ యనునొక శివభక్తుఁడుండెను ఆతం డయోనిసంభవుండు కులమున రజకుఁడు. శివభక్తికిమూలకందము జితేంద్రియుఁడు జ్ఞానసంపన్నుఁడు సర్వదా జంగమార్చనా సక్తచిత్తుఁడు వీరశైవుఁడు. న్యాయశీలుఁడు. నిష్ఠురప్రగల్భవాగ్వైముఖుఁడు. భక్తిప్రసంగసుముఖుఁడు అరిషడ్వర్గదుర్గర్వాపహారి. అపునర్భవాపవర్గమార్గప్రచారి మహాభక్తానుసారి, దీనజనోపకారి దుష్టజనాపకారి భక్తివిరోధమారి దురాచారదూరి. లింగజంగమార్చనప్రకారప్రచారి భక్తాంఘ్రిరేణువు. ఇట్టి మహానుభావుఁడు కులమునఁ జాకలియయ్యును దన యయోనిజత్వమున మహానుభావుండు కావచ్చును కల్యాణపురంబున బసవేశ్వరుల భక్తిజ్ఞానవైరాగ్యంబులును జంగమభక్తార్చనదీక్షయు విని తానాపురంబునకేఁగి బసవేశ్వరులంగని వారిచే సాక్షాత్ఫాలనేత్రునివలెఁగాఁ బరిగణింపఁబడి సపర్యలనందుచు నందేయుండెను. తన కులవృత్తి యగు బట్టలుతుకుట యెయ్యొకముఖ్యకర్తవ్యంబుగా నిశ్చయించుకొని హరభక్తుల మాసిన బట్టలు పరిశుభ్రముగానుదుకుచు వారలకిచ్చుచుండును బట్టలుతుకు కాలంబున మిగులనాచారసంపత్తి గలిగియే సంపర్కముఁ దగులనీక యుదికినవస్త్రములం దనతలనే ధరించి మోయుచు సహజబలసంపన్నుఁడుగనుక నొకకేలనొక సురకత్తిధారాకరవాలంబు దాల్చి రెండవచేతనొక గంట వాయించుచు ''శివభక్తుల మడిబట్టలు తెచ్చుచున్నాను. వీనికే

విధమైన మైలయు సోకఁగూడదు చేరరాఁబోకుఁడు. వచ్చినఁ దెగనఱికెద దూరంబుగఁబొండు అడ్డురాకుఁడు "అని నోటఁ జాటుచు గంటమీ. టుచు కత్తి పైఁజూపుచు నిటికినేఁగి యొసరిబట్టలువారి కిచ్చుచుండు. తానొకొకవేళభక్తులెవరైన నేఁగియడిగిన వలసినన్ని మడుగుధావళు లువారికిచ్చును. ఇట్టిశిష్టాచారసంపన్నునియొక్క వీరభక్తిప్రతాపంబు భక్తులచేవినుచు బసవేశ్వరులు వేయువిధంబుల నాతనిఁ గొనియాడు చుండును. అదివిని పురజనులందఱు నిట్టిభక్తుఁడు లేఁడని పొగడుచుండిరి జనులనుతికిఁ బాత్రుఁడై వీరాచారపరాయణుండగు మాదయ కళ్యాణ పురంబున నట్లుండి యొకానొకదినమున యథాప్రకారముగా నుదికిన భక్తాంబరముల నంబరమంటెడు తనశిరంబుపై మూఁటగట్టిపెట్టుకొని యింటికిఁ బోవుచుండ నొకమనుజుండావలి కేకలు ఘంటానాదమువినుచు న్నను చేతనున్నకత్తి గనిపించుచున్నను ప్రమాదవశంబున దాయం జనుదెంచి తప్పించుకొనిపోవుటకు సందుఁద్రోవ లేకునికి నాతనికెట్టెదుర నెట్టనిలువఁబడి విస్మితుఁడై యూరకున్నవానింగని తలద్రెవ్వనేసి కత్తినెత్తి యొత్తగునిసుత్తలంబున కెగమీటును అదిగని పురజనులం దఱు నేకముఖంబున ఱేనిపాలికిఁ జని "ఓయీ యెకిమీఁడా! యింతకా లము నీ చల్లని రాచరికమునఁ బ్రజలందఱు నీప్రజలయట్లఁ దమదేహ దనానులపట్ల నిశ్చింతులై సుఖులైయుండిరి నేఁటికాలమునకు మనపురం బున నొక మహామారి యేతెంచి వీపు వారు నాకపురజనులఁ దననోట వైచుకొనుచున్నది ఆమారి యేదియన నోమహారాజా! యేచాకలి వానిని పరమభక్తుండని యయోనిజుండనియు నపరశంభుండనియు మన బసవేశ్వరులవారు సేవించుచుందురో యాచాకలి మాచఁడే. వీని మూర్ఖత గాలిపోను. బట్టలులికి యింటికిఁదెచ్చుచు దగ్గఱరాకండి. వచ్చినఁ బుచ్చెకాయ దెగనఱికెదనని బిగ్గరగాఁ జాటుచు గంటవా యించుచుఁ గత్తిఝళిపించుచు వచ్చుచుండు వాని భీకరాకారధ్వనులు

గని వినిన మానవులె గాక పశుపక్షిసముదయమును క్రిమికీటకాదులు ను సైతము వానికి నోరుకలిపోవునుగాని వానిదృష్టి గోచరత్వంబు నకు దూరంబగుచుండును అదియేమిచిత్రమో కాని నేఁటిదినమొకవింత మేమెల్లఱముం బరమాశ్చర్యంబుతోఁ గాంచివచ్చితిమి పాపమొక యనామధేయుఁడు ప్రమాదవశంబున సమీపించి యోసరిలిపోవుటకు మారుదారిలేక దగ్గరిలిన నగ్నడమిండఁడు చెందుగతి వాని మొండెం బునుండి ముండంబును గత్తివేటునఁ దూలించెను అది మీఁదికెగయుట గనఁబడెనుగాని మఱిపెగుట మేము చూడలేదు మహావాయుపదంబున నాఁడు మహాభారతయుద్ధంబున భీమునిచే మడియింపబడి యేనుఁగుల యంగంపుడెక్కలు నేఁటికి నెగురుచున్నవని పెద్దలగు పౌరాణికులు సెప్ప నొప్పతికింపక మనమువిని నవ్వుచుండుటయేగాని నేడు మన మడివాలు మాచభీమునిచే నెగమీటఁబడెన మనుజశిరంబు దిరంబుగఁ దిరుగుచున్నటులఁ బ్రత్యక్షగోచరము గనుచున్నారము కాన నోదయా నిధీ రాజునకుఁ బ్రజలు బిడ్డలు ప్రజలకు రాజుతండ్రి రాజునకుఁ బ్రజ శరీరము అట్టి దేహంబున నున్న దేహిరాజుకాఁబట్టి యీపురంబున కాపాడింపఁబడిన యీకాళరాత్రిని దేవరవారు పాఱఁదోలనిచో నిఁక గొన్నిదినంబులకే మనపురంబు నిర్మూలంబగుటకు లేశమైన సందియం బులేదని యొడయని పాదంబుల వ్రాలి లేవకున్న జనులంగని రాజు బసవముఖాలోకనంబుగావించి బసవమంత్రీ! వింటివా ప్రజాలాపంబు లుచాకివాని నీవింత పెద్దసేసినందున మనకు మూడినకీడు చూడుఁ డుము ఇఁక మాఱుమాటాడక వీని మాఱువిడిచి పోవువానిఁ గాఁ జేసెను అందు కుపాయంబు నిరపాయంబగు దాన నీవ యూరయుము" అనునంతలో బసవేశ్వరులు "రాజోత్తమా, ప్రజలరిత్త మాటలకు భయపడవలదు వాఁడు మహానుభావుఁడు. దైవాంశసంభూ తుఁడు. అట్లగుటనే యయోనిసంభవుఁడు. విస్తరించివచింపనేల? వా

స్తవంబుగాఁ బ్రశస్తంబగు నాభూతేశుని యుపహారావతారుఁడు. ఒకమనుజునిఁ జంపెనని మనము చంపింపఁగూడదు చంపినను సామాన్యమైన చంపుగాదు. శిరంబిప్పటికి నంబరముననున్నదని మనవారె చెప్పుచున్నవారు. ఇదియొకవింతగాదె? మఱి యతని శిరముఁదెచ్చితిమేని మఱలవాని బ్రతికింప నతండోపునని నానమ్మకము కనుక వానిజోలికిఁ బోఁగూడదని నాయభిప్రాయ" మని బసవేశ్వరులు బదులుచెప్పెను. అదివిని రాజు "ఈబసవనమంత్రి యెప్పుడు నిట్టిపిచ్చితలంపులే తలంచుచుండు" నని యాయనకుం దెలియకుండఁ దనచుట్టలం జీరి "మీరు మన భద్రగజంబును పురికొల్పి యామాచఁడు వచ్చుదారిఁగాచి, యడ్డంబుసొచ్చి తొలఁగుమన్నఁ దొలంగకుండు. ఏనుంగుండికొలిపి వానిమట్టించి పీనుంగుంగావింపు" డని యానతిచ్చెను. అంత నాసామంతమావంతు లేనుఁగును కట్టాయితంబుసేసి రాజాజ్ఞ నెఱవేర్పవిధిలేక భయంబొనఁగూడుచు మాచయ్యవచ్చుమార్గము నరికట్టికాచియుండిరి మాచయ్యాధీరుండు. తననిత్యకృత్యంబగు బట్టలుదుకు పనిపూర్తిసేసికొని యథాప్రకారము ఘంటానాదంబుతోఁడను, నిజసింహనాదంబుతోఁడను "రాకురాకుఁడు తొలఁగిపొం" డనుచు నేనుఁగు సమీపించి యరణ్యంబున మృగరాజై స్వేచ్ఛావిహారంబున నుండవలసినగజము నిజప్రారబ్ధవశంబున నొక్కమనుజనాయకునకుఁ జిక్కి దుఃఖంబుపాలగు నీక్షుద్రమాతంగంబునకానేఁ దొలంగుటయని మావటీండ్రు ప్రాణంబుల కాశపడదరేనిఁ దొలఁగిపొండని చెప్పి పాఱిపోఁ జూచుకరిరాజు రాజభటుల ప్రోత్సాహంబునఁ దనపైకుఱుకఁబోవ నద్దానిండాసి తుండంబునందికొని ముక్కముక్కలుగా ఖండించి యంతఁబోక శుండాలంబు నంగంబున మాంసంబిది తోలిది యెమ్ములివి యన విచక్షణలేకయుండునటుల. జిందఱవందఱగా నఱికితుండఖండంబుల నాకాశంబున కెగఁజిమ్మియాడించుచు గారిఁజేసుకొని గజకనుఱాం బరిమార్చి మఱలిచను మినుసికయ్యయొయ్యనఁ దననెలవుఁ

జేరి “నావై నీస్తంబేరమంబు దంబుమీఁతిన గర్వంబున డీకొల్పిన యీయల్పమతియ గుక్షితిపతిని గతజీవుం జేయక యూరకుండువాఁడం గా” నని శపథంబొనర్చెను అవవిని బిజ్జలరాజు బసవేశ్వరులం జేరఁజేరి యంఘ్రులపైఁబడి యీయిసుముఁ దప్పింపుమని బహుదీనముగాఁ బ్రతిమాలుకొనెను బసవేశ్వరులును రాజును దయార్ద్రదృష్టిం గని “యో వెఱ్ఱిరాజా' నామాటవినవైతివి మడియాలువాఁడను భ్రాంతిచే వానిని సామాన్యమనుజునిఁగా భావించి వానిం జంప యత్నించితివి. చంపఁబోయిన భద్రదంతి యంతంబునొందె. పరమభక్తులకిల నసాధ్యంబులుగలవె?

ఇరువత్తుని వృత్తాంతము.

మున్ను ద్రవిడదేశంబునఁ గరయూరను గ్రామమున నిరువత్తను నొకశివభక్తుఁడు గలఁడు అతండా చోడరాజురాజ్యమున నఱువదిమువ్వురు భక్తులలో నిరువదియవవానివంటివాఁడగుటచే నిరువత్తను నామనంబున బరఁగుచుండును మఱియు నతఁడు సర్వసంగపరిత్యాగి. సమస్త శివపురాణార్థవేది షడ్విధలింగార్చనార్పితావధానుండు జంగమపూజా తత్పరుఁడు ధనయౌవనసంపన్నుఁడు సర్వదా పురాణగోష్ఠిం గాలంబు గడపువాఁడు ఇట్టివాఁడై యొకగొప్పవ్రతంబున నుష్ఠించుటకు మనోనిశ్చయంబు చేసికొనియెను. అది యేమన—నీశ్వరభక్తుల కపచారంబులు సలుపు నేమనుజునైనను జంతువునైనను భూతంబునైనను దేనినైనను కనికరములేక ప్రాణవియోగంబు సేయుటయే ఇట్టి గట్టిపట్టుఁబట్టియా యిరువత్తు తత్తఱలేని చిత్తంబున మత్తగజంబునైన మొత్తజాలు బలశాలి గనుక నానియమంబున జనులకుఁ బురాణంబులు సెప్పుచుండెను. ఇట్లుండఁ గొండొకనాఁడు పట్టపురాజు పట్టపుటేనుఁగు మదోద్రేకంబున గట్టువదిలించుకొని బయటఁబడి మీఁద నాథోరణుండు మళ్లించుచున్నను మళ్ళక వానిని సరకుసేయక పురవీథులం దిరుగుచు నెదుటఁబడ్డ యే

జంతువునైనను మనుజునైనను విసర్జించుచు పురమెల్లఁ జిందరవందర సేయుచుండెను. ఆయూర నొకశంభుభక్తుఁడు శివపూజకుఁ గుసుమవిసరంబులఁ గోసుకొని తెచ్చుటకుఁ దెల్లవాఱుజామున లేచి తోఁటతోఁటను జెట్టుఁజెట్టును వెదకి సద్యోవికసితంబులును సువాసనావాసితంబులు నగుపుష్పంబుల నేఱికొని సజ్జనిండించుకొని యింటికేఁగువాఁడు కర్మవశంబున నాయిభంబు బారిఁబడియెను. దానినది తుండంబున నెత్తిమీఁదికెగమీఁటి దంతంబులమధ్య వ్రేలునటులఁ బట్టి యుంచెను. ఆభక్తునికి గజదంతంబొకటి ప్రక్కనుగ్రుచ్చుకొని ప్రాణావసాన సమయమ్ముఁ జేరి కొలుఁకులతోఁ బ్రాణంబుల ధరియించి "శంభో, శంకర, మృత్యుంజయ, మృత్యుముఖంబుననున్న నన్నుద్ధరింపు" మని దీనముగా మొఱవెట్టెను. ఆనేవరోదనము ద్వాదశనామక భక్తుని వీనులసోఁకిన సతఁడు విని "యిది యేమి! భక్తునకెవ్వనికో యాపదవాటిల్లినది పోయిచూత" మని బయలువెడలి చూచునరికి శుండాలంబు తుండాగ్రంబున దంతములనడుమ గాయపడిన ప్రక్కనుస్రవించుచున్న రక్తముతో మినుకుమినుకులాడుఁగ మనోన్ముఖంబులగు ప్రాణములతోనున్న భక్తునియవస్థ గానఁబడియెను. అదిచూచి యిరవత్తు భక్తుఁడు తనచిత్తముకఁ జేసికొన్న ప్రతిజ్ఞంబరిపాలించుటకు నిచుకేనియు వెనుదీయక హస్తిహస్తంబు నిజహస్తంబున నాక్రమించి లాగి మెడవంచి దానిపైనున్న మావంతునొక మోఁదిమోఁది నంపి పిడికిటిగ్రుద్దుచేఁ గద్దనన మొగ్గమొగంబును వికలితకుంభంబై నేలఁబడఁజేసి కొమ్ములనడుమ నిమిడియున్న భక్తునిఁ బయటఁదీసి వానికి నుపచారంబులు సేయుచుండునంతలో "నిరువత్తు భక్తునివలనఁ గలభంబు మృతినొందింపఁబడిన" దని భటులువిన్నవింప చోడరాజువిని యిరవత్తు నొద్దకుఁ దానేఁగుదెంచి సాష్టాంగంబెఱఁగి కరమలమ్ములు ముకుళించి "స్వామీ! నాసామజంబు భక్తునిమొడఁ జేసినయపరాధంబు నాదిగాని దానిదిగాదు భృత్యులు సేసినదోషమునను రాజశిక్షార్హుఁడు

తిర్యగ్జంతువగు నావంటి కేమి తెలియును? అట్టిదాని లోఁగడసికొన నేరని నాదోషంబున భక్తుఁడు ప్రాణావశిష్టుండయ్యెను ఈతండు బ్రతుకునో బ్రతకఁడో నిశ్చయింప నలవిగాకున్నది ఇట్టి స్థితిలో భక్తునుండి నే జీవించుట నాదితప్పు నన్ను బరిమార్పుఁడని మీరట్లానర్పరుగాన నాశిరంబు నేనఖండించుకొనియెద" నని గండ్రకత్తెరతోఁ గలఁ గత్తెరించుకొనఁబోవునంతలో సాక్షాత్పరశివుఁడు వామభాగాంగీకృత శ్యామాదేవితోను ప్రమథగణంబులతోడను బ్రహ్మవిష్ణులతోడను నందివాహనారూఢుండై గంధర్వాప్సరోగణ పరిసేవితుండై ప్రొడసూపి రాజభక్తికి మెచ్చుకొని "నీభక్తిసాహసంబులు నాకుఁ బరితోషకంబులయ్యె." నని యిరువత్తువంకఁజూచి నీప్రతినకును రాజభక్తి సాహసంబులకును నేను పరిపూర్ణతృప్తుండనైతి. ఇఁక నీవును, రాజును గోరినవరంబుల నిచ్చెదఁ గోరు"డని యాతకు మున్నె సచ్చిన కిరి బ్రతికించి దానిమాపటీనికిఁ బ్రాణంబులొసఁగి దానిదంతంబుల మధ్యనుండి యూడఁదీయఁబడి ప్రాణసందేహావస్థయందున్న భక్తునికి యథాస్థితినొసఁగి యున్న దేవుని నిరవత్తుగాని, రాజుగాని వరము లేవియుఁ గోరలేదు. భగవంతుఁడు వారలకు సద్యోమోక్షమిచ్చి మీయిష్టానుసార మీలోకంబునఁ జరించి తుదకుఁ నాలోకంబున ప్రమథులతోఁ బాయి మీరును నాగణములోనివారై యుండుఁ"డని యానతిచ్చి యంతర్హితుండయ్యె. వింటివా, రాజా, భక్తులయొక్క ప్రభావ"మని బసవేశ్వరులు రాజునకుఁ జెప్పి యీయిరువత్తుకథ విన్నవారును జదివినవారును బహుబలధనసంపన్నులై సకల భోగముల ననుభవించి తుదకు మోక్షంబునొందెద"రనియుఁ జెప్పి మఱియునిట్లనియె

బాపూరిబ్రహ్మయ్య కథ

బాపూరు బ్రహ్మయ్యయను వీరశైవుని వృత్తాంతము మఱియుఁ జిత్రంబది వినుము. బ్రహ్మయ్య వీరశైవుఁడు వీరాచారతత్పరుఁడు సం

తతజంగమలింగార్చనాసక్తుఁడు ఉత్తమోత్తముఁడు. భోగిగాఁడు. రాగిగాఁడు త్యాగి విరాగి శౌర్యధైర్యస్థయిర్యౌదార్య దేహబలధనసంచయసమన్వితుఁడు ఇట్టివాఁడు శివపూజాపేక్షణంబులగు పుష్పవృక్షంబులతోఁటలనేకంబు లుత్పాదించి దినదినముఁ దెల్లవారుజామున లేచియును మాపచయంబుసేసి యింటికిఁదెచ్చి వానితోఁ దండలుగ్రుచ్చి యాపూలదండలతో భక్తులనలంకరించుచుండును. వారిశివపూజలకు విడిపువ్వులంగూడ నిచ్చుచుండును. మఱియును నేనుసంతర్పణంబుల భక్తులం దృప్తులంగావించుచుండును. ఇట్లుండ నొకనాఁడొకరాజు మఱియొకరాజుపై దండెత్తిపోవుచు బాపూరునొద్దకువచ్చి యచ్చటిపూవదోఁటలును బ్రహ్మయ్యతొల్లి నందిరూపుశివునికి జొన్నలుమేపుటయు నొకవాదంబునఁ బట్టుపట్టిగట్టురాపట్టిని జెట్టవట్టిన యాజగజెట్టిని ప్రత్యక్షంబు గావించి యాతనిచేఁ గొన్నియంశముల నిదర్శనంబులుగాఁ బలికించుటయు లోనగుబ్రహ్మయ్య ప్రభావమునువిని తాను దండుదిగుటకు వసతియగు స్థలమిదెయనియచ్చటఁ బసగృహంబుల నిర్మించుకొని వసతులనేర్పఱచుకొని బసదిగియుండెను

అంతనారాజన్యుని గజరాజంబు మదించిమావంతుని లెక్కసేట్టక స్వేచ్ఛావిహారంబు సలుపుచుఁ గట్టుటకుఁదొరుకక యడ్డపడిన జనులనుగాని జంతువులనుగాని తుండంబునఁబట్టి విసరివైచుటయు, దంతంబులఁ బొడుచుటయుఁ గాలందొ్రక్కుటయు మొదలగులీలల యమలోకలీలల నాలోకింపఁజేయుచుండెను అప్పుడు బ్రహ్మయ్యభక్తుఁడు పూలసజ్జసంకనంకించుకొని యత్యుత్సాహముతో నింటికేఁగుచుండ నడిత్రోవలో నీమదకరియెదిరింగని "ఎచ్చటికేఁగుచుంటివి తొలఁగిచనుము" అని తుండంబుఁబట్టి వెనుకకుఁద్రోసిన యావేదండం బేనులాడుకొనుచు వెనుకవెనుకం దిగజాఱి తుండంబుమీఁదికెత్తి యొక్కఘీంకారగర్జనం బాచరించి తోడనవిగతజీవియై నేలంబడియె. ఆదిగనిరాజభటులు సని

రాజునకునివేదింప నాబూబానియు దిగ్గనలేచి పరువునఁగాలినడక నేతెంచి బ్రహ్మయ్యయకుగులవైఁబడి యుపచారంబులు సెప్పుకొని తన్ను రక్షింపుమని వేఁడుకొనఁగా భక్తుఁడుకరుణించి కరిజింబిచ్చి యనుగ్రహించె ఇట్లుబ్రహ్మయ్యభక్తు నాశ్రయించి రాజుకృతార్థుండయ్యె. ఇట్టి విగడభక్తులసామర్థ్యాతిశయములు. వారలుశరణన్న వానినెంతపాపాత్ముఁనయినను గాచిరక్షింతురు పురసింపువానినెంత బలవంతునైననుఁ బొరిగొనియునజపాలికిఁ బంపుదురు. కావుననోబిజ్జలరాజన్నా! ఇఁకమనకొకదారిలేదు నామాటపెడచెవినిఁబెట్టి మడివాలు మాచయ్యను నీచునిఁగానెంచి చంపనెంచితివి మనమాతనిపాదంబులపైఁబడి శరణుసొచ్చుటకన్న నొండుసాధనాంతరములేదని బసవేశ్వరులు సెప్పునంత

బిజ్జలరాజు మాచయ్యను శరణుబొందుట

టఁ నొక్కచాటునఁబోయి మాచయ్యకాళ్లుపట్టుకొని సాగిలిమ్రొక్కవిడువకున్నంజూచి బసవేశ్వరులును మాచయ్యకు సాష్టాంగదండంబువెట్టి రాజుకొఱకుఁదాబ్రతిమాలుకొనియెను. అందుకుమాచయ్య రాజుననుగ్రహించి తొలుత నేనుండుగును, దానివియంతను బ్రతికించి యాపిమ్మటఁ దానుతొలుదొల్త చంపినమనుజునిప్రాణంబులిచ్చి యనిపెను. రాజపారముదంబునఁ దనయునుండు నేనుండును మావటీలు బురజనునిఁ దోడ్కొనినిజప్రాసాదంబునకు వేంచేసెను బసవనమంత్రియు మాచయ్యకనేక భక్త్యుపచారంబులు గావించియాతనిమకరంబున కాతనిఁ బుత్తెంచి నిజమదిరంబునకుఁ దానేఁగి సుఖాపవిష్టుండైయుండె. ఈ పూరిబ్రహ్మయ్య భక్తాగ్రేశరునికథవిన్నను జదివినను చెప్పినను బహువిధసుఖసంపదలతో నీలోకంబున నాయువున్నంతకాలము నోలలాడి పిమ్మట శాశ్వతశైవసాయుజ్యమోక్షమును బొంది శివలోకంబున నుందురు. మాచయ్య నిజనిత్యకృత్యంబులను యథాక్రమంబున నివర్తించుచుండఁగా బసవేశ్వరులును భక్తగోష్ఠిఁగడు సుఖంబున దినం

బులుగడంపుచుండి యొకానొకదినంబున నొకగీతంబుపాడెను ఆగీతం

మడివాలు మాచయ బసవేశ్వరులం దూలనాడుట.

బున భక్తులయొక్క దైన్యమునుగూర్చి కనికరముగలిగించు ధోరణిగ నం బఱచెను లోకంబుననున్న భక్తులలోం గొందఱు తన్నాశ్రయించివచ్చి నవారును మఱికొందఱు తనత్యాగశీలతవిని యేతెంచువారును, తాను వెదకించి సగౌరవంబుగా రప్పించినవారునై యనేకమందిభక్తులు తనయొద్దనే సకలసౌఖ్యోపేతులై యుండ సంతసించుచు దీనులగువారుం మఱిలేరుకరాయని విఱ్ఱవీఁగుచుండువారికి నాఁడాకస్మికంబుగా "కౌపీనవంతః ఖలు భాగ్యవంతః" అను శాస్త్రోక్తిప్రకారముగాఁ గొందఱు భక్తచూడామణులు నిజ జటాజూటాలంకరిష్ణులు రుద్రాక్షచూడామణి మయ మకుటాంగద కటకాంగుళీయక కర్ణకుండలాది భూషణంబులోం గౌపీనధారులై భిక్షాపాత్రలం గేలం గీలించుకొని కేవలపరశంభు స్వరూపంబులతో భిక్షుకులై తనమఠంబునం బ్రవేశించినవారిం గని జ్ఞానసంపన్నత్వంబున వారలప్రభావంబెఱుంగక పేదవారనుకొని "అయ్యో! భక్తజనదారిద్ర్య తిమిరంబునకు నేనొకమిహిరుండనై మూలమూలలనున్న పరిపరివిధంపు హరదాసుల వెదకి తెప్పించి వారివారికి వలయు గోరికలం దీరుచుచుండ సిరిక్త భక్తు లెచ్చోటనుండి వచ్చిరి" అని వారిబహిర్దృష్టంబగు దీనవేషంబునకు మనంబు శోషింపవారివిషయమై తానొందిన జాలి, నాలిలగీతరూపంబున నుద్ఘోషించెనుగాని వారు దన్నరయుటకు గపటవేషంబున నరుదెంచిన మాచయధీరుసగటిం గితవభిక్షులని యెఱుంగకపోయెను. అట్టి బసవాద్గీతంబగు నాగీతంబును విన్నభక్తజనులు మాచయయొద్దకుంబోయి యట గానంబుగావించిరి. అదివిని మాచయ్య కటకటంబడి భక్తజ రిక్తస్థితి శ్రవణపరాఙ్ముఖుండుగావున నట్టిదానిం దన చెవిని సోఁకించిన బసవేశ్వరుల ననేకవిధంబులదూషించి పరమభక్తుల పేదఱికము నా చెవినిం బడఁగూడదు భక్తులెన్నఁడు దరిద్ర

లుగారు "అపికౌపీనవాన్ శంభుస్తథాపి పరమేశ్వరః" అనునట్టుల నీ భక్తులును భగవదైశ్వర్యసంపన్నులుగాని, నీవనుకొనినటుల దరిద్రులుగారు. నీధనమదాంధత చే నీవేలోకంబున ధనాఢ్యుఁడవని, మహాదాతవని నీయొద్దకుఁ వచ్చువారందఱు దీనులనియోచించి నీయహంభావమును నీవుప్రకటించితివి నీత్యాగమనవెంత. నీవిచ్చినభోగమన్న దెంత? ధనకనకవస్తువాహన దాసదాసీజనభూక్షేత్ర గజాశ్వాందోళికా ద్యైశ్వర్యంబులన్న వెంత. నీకంటికి భక్తులంతదరిద్రులు గాఁగనఁబడిరే. నీవిచ్చినదేపాటి? చూడు నాసామర్థ్యంబు నేఁటినుంచిభక్తులకు నీవొకకాసైన నొసంగనవసరము లేదు ఇదిగో నేనవనిధులవారకేర్పఱచెదను. నీవుధనదునివలె నానిధులంగాఁచియుంచి వచ్చినభక్తులకిచ్చుచుండుము. అని బసవన్ననుద్దేశించి కొండను శుద్ధోదకంబుఁ బుసిసిటఁగాని యభిమంత్రించి లింగసంగతంబుఁ గావించి నేలచల్లునంతలో నాబిందువులన్నియు నానావిధములగు నవరత్నజాలంబుల కుప్పకుప్పలై యచ్చోఁబడియుండెను అంతకుమున్నె బసవేశ్వరులు మాచయ్య తన్నుదూషించుటవిన్నవాఁడై వెంటనేయటకేఁగియున్నందున నామణులనెల్లం బోగుసేసి తానేభక్తుల భాండాగార ద్వారపాలకుఁడను నటులఁ గాచియుండి వారలకెల్ల వేళలనిచ్చుచుండెను.

బసవన్న మాచయ్యను శరణుబొందుట.

ఇట్లుండి బసవేశ్వరులు నిజాహంభావంబునకు భావంబునన సిగ్గునొంది మాచయయొద్దకుఁ బోయి యడుగులఁబడి దేవా! నీవుసాక్షాత్తు సంగమేశ్వరుఁడవు నన్నేల భ్రమియించెదవు నన్నఱయుట కొక్కొక్కవేళ నొక్కొక్కవేషంబున వచ్చుచుంటివి. నాఁడల్లమనుపాలు లీఁనేతెంచి నన్నువంచింపఁబూనితివి నేఁడీమడివాలురూపంబున వచ్చినన్ను మోహపెట్టుచుంటివి గాని, ప్రారంభమునుంచి నిన్నుదైవభావ బున

గనుచున్న నేను నీమాయచే నావరింపఁబడినవాఁడనై నిన్నెఱుంగలేక నీరూపంబున నేతెంచినభక్తులను నిన్నుఁగాఁ గనఁజాలక నీయుపాలంభనమునకుఁ బాల్పడితి దానికితప్పుదండంబులతో సరిగాదె. నీకును నాకును హస్తిమశకాంతరముగలదు ఏనుంగుకన్న పెద్దజంతువును దోమకన్నఁ జిన్నజంతువును మఱిలేవుగదా అట్లనేనీకన్నఁ బెద్దయగుదైవంబును నాకన్ననధముండగు భక్తుఁడు లేడు. మఱియు "అణోరణీయాన్మహతోమహీయాన్" అన్నభావము నీయందేగలదు అధికములో నల్పమిమడునుగాని, యల్పములో నధికమడంగదు అధికుఁడవునీవు, నల్పుఁడను నేనని తొలుదొల్తనే విన్నవించుకొనియె యుంటిని కాన నన్ను లోఁగొని నాతప్పుసైచి నాకుసర్వదా సహాయుండవై యుండవేఁడెద "నని యనేకవిధంబులం బ్రార్థించుచు పాదంబులంబట్టి వదలకున్న బసవన్నంగరుణార్ద్రదృష్టినవలోకించి" యోబసవా? నీవుచెప్పినటుల నీభక్తిపారవశ్యంబును భక్తజనాదరణంబును త్యాగశీలతయు భోగవిముఖతయు నిత్యాన్నసీకరణంబుల నరమఁవివికరక ఋట్టిమాఱువేషముల నీయొద్దకువచ్చుచున్నవాఁడను మనుజునికిఁగల దుర్గుణంబులెన్నియైనను తమనూన్యంబులుగాఁగలవు. కాని యహంభావమునకుఁ దుల్యమగు దోషంబునొండులేదు అహంకారవిదూరుఁడు భగవత్సాన్నిధ్యంబు నొంది తద్దైక్యభావముంగనును. అహంకారవశంగతుండధఃపతితుండై యూర్ధ్వముత్పిండమువలె నడుగంటునుగాని కందుకముమాదిరి మీఁది కెగయనేరఁడు. కావున నిట్టియహంకారస్వరూపము నీకుబోధపఱిచి దానిలోఁబడవద్దని నీకుపదేశింపవచ్చిన నీయిష్టదైవంబగు సంగమేశ్వరలింగమూర్తి నేనే "యనిస్పష్టపఱిచి మఱియు, గొందఱియహంభావుల యవస్పష్టముగా మనోగోచరంబులగునటుల వారలచరితంబులు కథారూపంబున వెల్లడిసేయువాఁడై మఱల నిట్లను. వింటివా బసవన్నా! నాయన్నా, తొల్లియహంభావంబునవర్తిల్లిన భక్తులకు వాటిల్లినయవస్థలు

శంకరదాస్యకథ

జడయశంకరమను నొకమహాస్థలమందు శంకరదాశను పేరుగల భక్తుఁడుగలఁడు అతఁడువీరశైవుఁడు త్రినేత్రముఫాలనేత్రము గలవాఁడు అపరవీరభద్రుఁడనఁదగు రౌద్రరసముగలవాఁడు సంసారవిమోచనుఁడు అష్టైశ్వర్యసంపన్నుఁడు. జరామరణంబులు లేనివాఁడు నిర్మలజ్ఞానస్వరూపి. శివపూజాధురంధరుఁడు ఇట్టివాఁడు గంతలుబొంతలుగుట్టి యంగడినమ్మి నిత్యమును దక్షిణక్రియమున నైదుమానికులువడ్లు దెచ్చుచుండెడివాఁడు ఆయైదుమానికలవడ్లతోఁడనే కోట్లకొలఁది జంగమభక్తులకు సంతర్పణ సేయుచుండెడివాఁడు. ఇట్లున్నశంకరదాసయ్య చరిత్ర విని కనఁగోరి యనేకశిష్యకోటితో దేవరదాసయ్య యేతెంచి కాంచి మిగులసంతసించి మగుడఁదనమరంబునకేఁగి "యహహా! శంకరదాసయ్యభక్తియేమి శివదాసులకుఁజేయు నాసంతర్పణము లేమి." యని కొంతతడవు పొగడికొనుచు లిదయగలవాని వలెవిచారించి దుగ్గవ్వను బిలిచి శంకరదాసయ్య యింటిలోఁగోడకుఁదప్పకు లేదు గనుకనీగంపెడు చిట్టుగొనిపోయి యి'మ్మని చెప్పి మలమలమాడు కాంతాండలోఁబంపెను అదిమోచి శంకరదాసుమిగుల హర్షించిచవాని వలెఁ జైకిసంతసించి "ఓహో! దేవరదాసయ్యంగారు మాయందుదయదలఁచి గంపెడుచిట్టుపంపినారు. మమ్మేమిగోరఁదలచినారో కూలివానికి గొకయిచ్చికొన్నతవుడిది యని యొకచేయిగంపలోనుంచి పిసికిలించఁగా నాగంపెడుచిట్టును బిడికిటిలోనిమిడిపోయెను దానితోవాలింటనున్న యామదాస్థియు నడఁగిపోయెను అంతశంకరదాసయ్య 'అయ్యో! పీనింటిలో కొంతిజ్జ్ఞ నను లేకపోయెనా? ఉన్నదొకగంపెడు అదిమనకుఁబంపివేసెను మఱివాని కెక్కడిది" యని గర్వంబునఁబలికెను దుగ్గళవ్వమరంమున కేతెంచి యావృత్తాంతంబు సెప్పనంతలో దేవరదాసయ్య సిగ్గుజెంది దానొందినయవమానమునకు నగచుచుండగాఁ దుగ్గళవ్వ యాతనితోనిట్లనియె 'దేవ

రదాసయ్యగారూ! మీరిట్లు శివదాసులను శోధించుటతగునా? ఏపుట్ట లో నేపామున్నదో ఎవరిమహిమ యెట్టిదో తెలియఁగక పలుకఁగక నైదు మానికెల్ల గింజలలోఁ గోట్లకొలఁది జంగమభక్తుల నారాధించెడు నమ్మ హానుభావునకుఁ దప్పుగం బెడంపుట యాతని నవమానించుట గాదే. వెతిపింపఁబోయి వెతిచినట్లు మీ రాతనిఁ బరిభవింపఁబోయి మీ రేయవ మానితులైతిరి. శంకరదాసయ్యమహిమ మీరు వినలేదుకాఁబోలు! తాను జేయు జంగమార్చన కీశ్వరుఁడు వెఱఁగంది సాక్షాత్కరించి వరంబు వేఁడుమనఁ దన కేవరము నక్కఱలేదనియు నట్లు భగవంతుఁడు గోరుమన్న పుడు గోరకుండుట యాతని నధిక్షేపించుట యని "స్వామీ! మీరు కోరుమనుటయు నేఁ గోరకుండుటయు లోకవైపరీత్యమగును కనుక నాయందు దయ గలదేని నాకింగలపుఁగన్ను దయసేయు"మనెను తత్క్ష ణమయు వృషవాహనుం డాతనికి లలాటమం దొక వేఁడిగన్నుఁ బొందు పఱిచెను. దానితోఁ బరమతవాదులఁ బూదిసేయుచుఁ బరదైవవిగ్రహ ములను దదీయాలయములను నాశనము సేయుచు నన్యమతశుండాలగం డభేరుండాకారుండై వెలుంగుచున్న యాతనితట్టు దేరిచూడలేక క్షుద్ర దైవతంబులతని కూసిగంబులు సేయుచు శునకములవలె నాతనిముడంబు ముట్టునుఁ గాచుకొనియుండెను ఇట్లాలాతిజనులర్చించు గ్రామదేవతలను దనకావలి శునకంబులు గాఁగొని యాశంకరదాసు ప్రభావంబు విని గని యోర్వలేక జగదేకమల్లుఁడను రాజు దనయుల్లంబున వెల్లిగొను

జగదేకమల్లుఁడు శంకరదాసును శోధించుట

నసహ్యభావంబునఁ దనపురమున నొకవిష్ణ్వాలయంబు నిర్మించి రఘు దుక్కు విగ్రహంబులను జేయించి పంచలోహములలోఁ బోదిగించి ప్రతిష్ఠించి నిత్యపూజానమస్కారంబులు గావించుచుఁ "జానీశ్వరు మెప్పించి ఫాలనేత్రంబుం గొనుటనిజంబయేని మీ శంకరదాసయ్యయీ యాలయంబున నెలకొనియున్న యత్యుగ్రజ్వాలానృసింహస్వామి దర్శ

నంబొనర్చి చలింపక మఱలివచ్చినఁ జాలు"నని యాతనిశిష్యులచే వా ర్తనంపెను. అదివినిశంకరదాసయ్య ముసిముసినగవుతోఁ దనశివభక్తు లవెంటఁ దోడ్కొనివచ్చి—"వందేశంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణం, వందేపన్నగభూషణం, మృగధరం వందేపశూనాంపతిం వందేసూర్యశశాంకవహ్నినయనం వందేముకుందప్రియం వందేభక్తజనా శ్రయంచవరదం వందేశివంశంకరం॥ శ్లో॥ బ్రహ్మమురారిసురార్చితలింగం నిర్మలభూసురసేవితలింగం జన్మదుఃఖనివారకలింగం నౌమిసదాశివనా మలింగం॥ శ్లో॥ భూధరతనయాపూజితలింగం భూధరకాన్యకశోభితలిం గం భూధరభిత్ప్రతతంనుతలింగం సాంబసదాశివనామలింగం॥ పంకజగర్భ సమర్చితలింగపె పంకజగర్భసురావనలింగం పంకజగర్భవశీకృతలింగం నౌ మిసదాశివనామలింగం॥ శ్లో॥ నారదముఖ్యానమస్కృతలింగం నారదము ఖ్యమనోగతలింగం నారదముఖ్యపురస్కృతలింగం నౌమిసదాశివనామ కలింగం॥ శ్లో॥ లింగాకారసదాచరలింగం లింగప్రాణసదాస్థిరలింగం లింగధ్యావిధిసంగతలింగం నౌమిసదాశివనామకలింగం॥ అను లింగపం చరత్నంబులను జపించుచుఁ గన్నులుమూసికొని దేవళంబుతలుపులు దెఱచి చూచునంతలో నాభీకరనరసింహమూర్తి శుద్ధసతరలింగాకారం బై కన్పట్టినఁ జూచువారల్లుమును శివభక్తులు నత్యాశ్చర్యనిమగ్నమా నసులైరి రాజునుశంకరదాసయ్య యనుగులంబడి యాతని బహువిధంబు లంబూజించి ధనధాన్యసమృద్ధునిఁ జేసియుంపెను

దేవరదాసయ్య శంకరదాసయ్య ప్రాణంతుండగుట

అట్లు జగదేకమల్లుఁడు శంకరదాసును శోధించుకాలమునఁ దే వరదాసయ్యయు నచట నుండినకతంబునఁ దానును శంకరదాసునకు సా ష్టాంగంబొనరించి తన్నుమన్నించి రక్షింపుమని వేఁడుకొనెను. అదికని శంకరదాసేమియు నెఱుఁగనివాతె "మీరెవరు? దేవరదాసయ్యగారా? మీరు మహానుభావులు, శాంతమూర్తులు నిరహంకారులు గర్వరాహిత్యు

లరు దాసచూడామణులగు ఎప్పుడిచటికి వేంచేసితిరి? మాకొ కేమి తెచ్చితిరి? కూలివానికిఁ గోకయిచ్చి కొన్నతవుడేమైనఁ దెచ్చితిరా? పోనిండు. మీవంటిమహానుభావులు పూడ్చిపెట్టిన ధనమందేమైనను డవచ్చును. త్రవ్విచూడుఁ"డని దేవరదాసయ్యచేత నటఁద్రవ్వించగా నట నొకగని బయలువెడలి యందు బంగారుకన్న వేలును వేలయంతయు బంగారుటిసుకయు గన్పడెను. అంతదుగ్గళవ్వయు దేవరదాసయ్యయు పాదాక్రాంతులై లేవకున్న మీరిచ్చిన గంపెడుతవుడుకు బదులుపదిగంపల యిసుక గొనిపొండు. పేదసాదలననుగ్రహదృష్టిఁగో వారలనాదరించి యారాధించుచుండుఁడు ఈయిసుక నానబెట్టి యేసలు సేసి యెండఁబెట్టి బంగరునూలు దారములాడి కికనక చేలంబులం గట్టుకొండు. దాసులకెండు నెనరుగలిగి బ్రతుకుఁడు లెండు" అని యనేకవిధంబులఁ దృణీకరించుటయు దేవరదాసయ్య లేవకనె "పాపాత్ముండ, గర్విని, క్షమింపుము నీదానుల గొవేయవకాదు పదివేలవయంశను బోలువాఁడ నుగానను దీనాలాపంబులఁ బ్రతిమాలుచుండ నిద్దతిని లేవఁదీసి సగౌరవంబుగా నింటికిఁబంపెను. దేవరదాసయ్య స్థితియెప్పటియట్ల యుప్పొంగుచుండె ఇట్లు దేవరదాసయ్య నహంకారంబున నవమానించిన శంకరదాసయ్యకు నహంభావదోషంబున నీశ్వరునివలనఁ బడసిన నేత్రంబులోపించెను గనుక, బసవా, శివదాసులెన్నఁడైన సహింరించివచ్చునా మఱియువినుము.

నిమ్మవ్వకథ

నిమ్మవ్వయను నొకయమ్మక్క పరమభక్తురాలు. వీరశైవాచారిణి. కుమ్మరిపురువ్రవతె సంసారమందుండియుఁ దల్లేపమేమియులేనిది సర్వదా జంగమార్చనాసక్తురాలు భక్తులరుదెంచిన మించినసంతసంబున వారలకు విందొనర్చుచుండును ఆమె కొకతేనయుఁడు పండ్రెండేండ్లయీడువాఁడు కలఁడు. వాఁడు శివభక్తులయిండ్లకు గావిండ్లపైగాయగూరలు మోయుచు వారియావులం గాయుచు వారలిచ్చు వత్సర కేత

నంబుం దెచ్చి తల్లికి నివేదించుచుండును ఆమె తద్ద్రవ్యంబున సర్వదా జంగమలింగసమారాధనా పరాయణాత్మకత్వంబున నట్లు కాలక్షేపము సేయుచుండఁగా, కాంచీపురంబున సిరియాలను నొకవీరశైవభక్తుఁడు

సిరియాల కథ

నిత్యము నైదుగురు జంగమయ్యలకు షడ్రసోపేతముగా భోజనము పెట్టి వారలం దృప్తులం జేసి పిమ్మట తా భుజింతునను వీరవ్రతధారణంబు సేసి యెడతెగక వ్రతాచరణంబు సమధికభక్తితో జరుపుకొనుచుండువాఁడు. ఇంతియగాక జంగమదేవరులు కోరిన వస్తువులు వారికిచ్చుచుఁ గోరిన యాహారంబొసఁగూర్చుచుఁ దృప్తిఁగావించుచుండును అట్టి వానిభక్తి లోతు గనుఁగొనఁ గుతూహలంబుగలవాఁడయి యొకానొక దినంబున భగవంతుండగు పరమేశ్వరుండు జంగమయతివేషంబుఁ బొడసూపి నూతనాంబరించిన సంపదంబుల్గొని యఘ్యపదంబులందియున్న తావనంబునఁ బాఁచి యాతనిచే భిక్షార్థంబు నిమంత్రితుండై యంగీకారంబొసంగకయున్న కొన్ని యుచ్చకంపుమాటల నతనిం గైవారంబు సేసి ఓయి సిరియాలశెట్టీ, నిత్యము నైదుగురయ్యల కొయ్యనభోజనంబు పెట్టక నీవు భుజింపనని యొకవ్రతముఁ బట్టితివి. సంతసించితిమి. నేఁటికొక హాయనమువంది మేమొకవ్రతముఁ గైకొంటిమి. అది మా కుసరి పెట్టువారు కనపడలేదు మాంసంబులలో నరమాంసంబు మిగుల రుచ్యంబని లోకులు వచింతురు. మృగమాంసంబుదిను శార్దూలంబైతము విధివశంబున నెన్నఁడేని మనుష్యమాంసముఁ దినఁగలిఁగునేని నాటనుండి మఱి మృగపలలంబునకాసపడక నరామిషంబునకే దారిఁగాచి నరమేధంబు సేయుచుండును కనుక మాకును నరమాంసభక్షణాసంగినవారి యింటనే వారిచ్చిన షడ్రసోపేతభక్ష్య భోజ్యాహారంబులఁ గైకొందుముగాని లేనియెడల జలపానంబు సేసి యుపవసించెదము ఇట్టి

నాకోరికదీర్ప సమర్థుండెక్కడనుం గానరాకుండుట మేమూయూర నిట్లు కోమలబాలకామిషంబు రుచిసూడ నోరూరc దిరుగుచున్నారము. నీక ట్టిసామర్థ్యము గలదేని మాకుభిక్షపెట్టుము కాదేనిcబోయివచ్చెదము" అనుటయు నాశిరియాలుసెట్టి "స్వామీ' దీనికింతవిచారమేల. పండ్రెం డేండ్ల గాలకుండొక సుతుండు నాకుcగలcడు. వానిమాంసంబున మీ కుc దృప్తిగావించెదను, కొంతతడవిట విశ్రమింపు" డని యాతని నట నుంచి యింటికేcగి నిజసతికపూర్వ జంగమాగమనం బెఱిcగించి చేతులు పిసుకుకొనుచు నోరుతడcబడc జెప్పలేక సెప్పcబోవుచున్నట్ల నిలు వంబడియుండెను ఆమెయాతనికై ఖరింగని" యేమి యనుమానించె దరు. చెప్పcబూనినది వేగమయానతిండు. మీమనంబునంగల గొఱc తయే" మని గ్రుచ్చిగుచ్చి యడిగెను అందుకా యజమానుcడు విషా దంబునం గుందువానివలెc గితపతపసికోరిన కోరిక యెఱిcగించిన నమ్మ హాపతివ్రత మహానందంబున లేచి భర్తృపాదంబులకెఱగి "మేల యిం తవగచెదరు కోరినవాcడు మహేశుండు. ఇట్టి కోరికదీర్తు ననినవారు నాహృదీశులరగు మీరు మీయాత్మజుననcదు నాకుcగల స్వాతంత్ర్యం బు మీకులేకపోయెనే. ఇcకc దడయనేల? వైళంబగావింతము మీరు మ్మాలికింపకుc" డని సంగళవ్వచేc బాఠశాలం జదువుకొనుచున్న బా లకు నోలింబిలిపించి తనయంకతలంబునc గూర్చుండబెట్టుకొని చుంచు దువ్వుచు ముద్దుమాటలcబలికించుచుc దానును బ్రతివచనంబులు వలుకుచు వానిం బారాయత్తచిత్తుంగావించి వెనుకదిక్కున వాcడియు గు కరవాలంబు కేలంబూని యొండొక దెస దేనినోసూcచుచున్నవాని వలెనుండి నిమిష నిమిషముc దనవైపుదిరిగి చూచుచున్న భర్తనా గ్రేcగంటందిలc దరుcగుమన సైగచేసిననతం డట్లొనరింప నిట్లునుతున నూనయుంచి వంచనంపును మాదిరిలయొక చోడాటి లెక్కిన యంగం బునందలి మాంసపుకండలు వందుట కనువువడునటులc జిన్నచిన్న తు

ముకలుచేసి గరవటపాలఁబోసి యుప్పు, పులుసులం బోసి నేయివేయించి
కమ్మనికూరచేసి మఱికొన్ని యితరభక్ష్యభోజ్య లేహ్యపానీయంబులగు
చతుర్విధాహారంబులు సిద్ధపఱచి పూజాగృహంబున శివపూజాపరికరం
బు లాయత్తంబులుసేసి యాసన్యాసికై యెదురుచూచుచుండ నాతం
డెప్పటికిని రాకయుండుటచే నాశెట్టి నేఁ బోయిపిలుచుకొనివచ్చెదనని
భార్యకుం జెప్పి యాచాయంజని యచటనొక వృక్షమూలంబునని మీలిత
తనయనుండై స్నానాద్యనుష్ఠానంబులు దీర్చికొని యోగనిష్ఠాగరిష్ఠతను
న్న యాయన్నం గని «స్వామీ! దయసేయుఁడు. సర్వంబు సిద్ధంబయ్యె
తమరెచటికేఁగితిరోయని వెదుకవచ్చితి" నని మిన్నకుండ విన్నవించిన
నమ్మహానామహేశుం «డిదిగో వచ్చుచుంటిని. నాకై యింతయరయనే
ల. ఇక్కడక్కడనక యెక్కడున్నను నేనయుందును. సంసారపరిత్యాగం
బుసేసి సర్వత్రవ్యాపకంబైనట్టి యానంటి భిక్షులకు నీవంటిగృహస్థు
మునంగొంగుఁ బసిఁడిగాఁ జేసి వంటఁబెట్టి చిత్రపటము దూలమున బుట్టి
న తేనెపట్టు, సాలనున్న లేఁపుబూవు, గోడపాతనుమూటగట్టిన దేవమ
ణి, పెరటఁ బండిన కల్పతరువు అట్టివాడవుగనుకనే నా హిరణ్యాత్మవ
రమును బ్రసాదించితివి » అని యాతనివెంట గృహంబునకరిగెను.
ఆశెట్టియు దమ్ముల్లాలు సువర్ణకలశంబునఁ దెచ్చియిచ్చిన నిర్మలోదకం
బున నాజటివాదంబులుగడిగి యర్ఘ్యంబొసంగి యాసనాసీనుం గావించి
యాతనికి శివపూజకై తానేపట్టుపెట్టి పూజాద్రవ్యంబుల నచటనుంచి
శివపూజగావింపుఁ డనుటయు నమ్మహానుభావుండు «నాకై యొడఁగూ
ర్చిన పలలపదార్థంబుం జూపుఁ" డన సిరియాలుశెట్టి భార్య పాకపాత్ర
తోఁ దెచ్చి ముందటఁ బెట్టుటయు నద్దానిం బరిశోధించి «దీనం దలకాయ
మాంసమేది? అదియ బహురుచికరమైనది మాంసభుక్కులు మిక్కిలి
యాసతోఁ గటికివాండ్రడమ్మెడు మేకతలలనుగొనిపోవుట పట్టణంబులం
దఱచుగ నే జూచుచుందును. అదిలేని యీమాంసమునాకేల" యని

లేఁచిపోవుచున్న యాభిక్షుని బ్రతిమాలి యాశిశుశిరంబుఁ దెచ్చి కనఁబఱచి «దేవరా! యిది క్లేశసంకలితంబు. క్లేశదూషితంబగు నరమాంసాహారంబుఁ దొల్లి యగస్త్యవర్గీయ మునివెట్టి యాతనిచే శపింపఁబడి నరాకుంఠమయ్యె. ఈతనిమాంసము యీతలవండించి తెచ్చెద" నను సంతలో నాతని సతియు నతిశీఘ్రంబున వండి తెచ్చెను. అంత నక్కపట నిటలతలనయనుండు మఱియొక యుపాయంబు పన్నెను. «శెట్టీ! నీవును నీకుఁదగిన యర్ధాంగియు నాయెడలఁ గనపఱచుచుండిన దృఢభక్తికిని, ఓరలలి వేగంబున సమకూర్చు పదార్థంబులకును నామనంబతి కుతూహలకలితంబైనది. కాని, యొకపని గావలెను. అది యేమంటివేని, నీకుడిప్రక్క నేనును నాయెడమప్రక్క నీవును గూర్చుండి నీయంగనయగు తిరవెంగదాది వడ్డింప యిష్టగోష్టిసల్లాపంబులు నలుపుచు రుచులుగ్గడించుచుఁ దృప్తికరముగ భుజింప వలెను. ఇట్లయిన నాకు భోజనము పెట్టుము. కాదేని మేము పోయివచ్చెదము. నీకుణంబు నీవగొనుము" అని మాటల లేవఁబోయెను నా యిందుమౌళికి బదులుసెప్ప నోరురాక వికవికలాడు మగనిం గని యాలాతనిం జేరి «యేల చింతించెదరు? మనచేతులతో మనముసంపుకొన్న తనయుని మాంసము భుజించుట మాత్రము తప్పగునా? జంతువధ సేయువారికిఁ దజ్జంతుమాంసము తాముభుజించినఁ జంపిన దోషము లేదని పెద్దలు సెప్పుదురు కనుక నిఁక నెంతమాత్రము మనంబునఁ గొంకక నిశ్శంకతో నాతనియండఁ గూర్చుండి భుజింపుఁ" డనియుద్దతికిఁ బ్రత్యేకాసనంబులు బెట్టించి రజతపాత్రంబుల నమర్చి సుతుమాంస సహితంబుగా సమస్తపదార్థంబులు వడ్డించి' యారగించుఁ "డన నక్కపటకాలకంధరుండు తనమనంబున ఘనంబుగ మెచ్చుకొని" యాతఁడు దేనికిని వెనుదీయలేదు. ఇఁక నాచేత వంచితుఁడగుఁగాఁడు. వీనికన్న వీనిభార్యసాహసం బెక్కుడుగనున్నది. «సాహసంషడ్గుణంచైవ» యను నుక్తులు స్త్రీలకున్న మనోనిబిడత్వము

పురుషులకుండమగదా?" యని తలపోసి మఱియు నాతనికిట్లనియె "ఓనోయి శెట్టీ, యీ యన్నియు నీకు కూడినవి. ఘనభోజనమె తలవాయి. కాని యింకొక గొప్పలోపముగలదు. దానింగూడ దీర్చుదవేని నే సుఖముగ నీతోడ విందారగించి యథేచ్ఛం బోదును లోకమున నెవ్వరేనిం దమయింట నొకరికి విందొనరించినపుడు దనపుత్త్రమిత్త్రకళత్త్ర దాసదాసీజనంబులతో నానంది పడెనుగదా. నీకున్న కుమారులం బిలువుము. వారలతో నారగింత"మనుటయు సిరియాళు కన్నీరుగ్రమ్ముచుండ దీనస్వరంబున "మహేశా, నాస్థితి మీరెఱింగియు నన్నిట్లు ముప్పుల ద్రిప్పుట న్యాయమె దేవా! నేనుదొలుదొల్తనే దేవరవారితో నొక్కఁడె కొడుకున్నవాఁడని వానిమాంసంబున మీకు విందొనరింతునని మనవిసేసి యట్లనెగావించితిని. చచ్చినసుతుఁడు మఱలనెటుల వచ్చును, ఎఱిఁగియుండి నేనేమనిపిలుతును? ఎటకేనిం బోయియుంటి నేనిం బిలువఁగలను. పిలిచిన వాఁడెట్లువచ్చు? ఇఁకనిట్టి మీ దుర్భ్రమలు మాని మనస్ఫూర్తిగాఁ దినుఁ"డనియె. అందుపై దొంగజంగమదేవర కోపించిన వానివలె మహోద్రేకముగా "ఛీ! నీవపుత్త్రకుండవు" 'అపుత్త్రస్య గతిర్నాస్తి" యనిశ్రుతులు ఘోషించెడి నీయట్టి గతిమాలినవాని యింట భుజించుటకన్న నాఁటికిఁ బస్తుండుట మేలు" అనివిసువుకొనుమునికి మాఱుమాట సెప్పలేక కోమటిపిఱికి మనసునసూఁకుండెను అంతనక్కంతుమర్ధనుండు దయకలఁచి యాతనిభార్యం జీరి "తిరువెంగడాంబా! నీమగనికెంత సెప్పినను వినడయ్యెను నీవైననామాట మన్నించి నీచిన్నికొమరునిఁ బేరువెట్టి పిలువుమమ్మా తల్లిపిలిచిన రానిబిడ్డఁడుగలండా? బిడ్డలకు దేనికయిన నడ్డమున్నదిగాని, మాతాహ్వానమున కెచ్చటను నడ్డంబులేదు జననిపిలిచిన నో యని తనయుఁడు పరుగుపరుగున పాఱి వచ్చును." అనియానతిచ్చునతనికి మ్రొక్కి మహాప్రసాదంబని తిరువెంగడాంబ యిట్లని నలుదిక్కులఁ దిరిగితిరిగి కొడుకును బిలిచెను.

మృతుఁడైన సిరియాలుసుతుఁడు బ్రతుకుట.

"పున్నామనరకము నుండి తల్లిదండ్రులమగు మమ్ముద్ధరించెడు నాచిన్ని కన్నకొడుకా! నాపంచప్రాణేంద్రబాలకుమారా! నవమన్మథాకారా! సకలసుగుణాగారా! సంసారపంకనిమగ్నపితరసముద్ధరణా సముద్ధనిర్భరానందకార్భకా, నిర్భరమశ్శోకశమునా, నాకన్నతండ్రీ! నాసిరాలా, నాముద్దుపట్టీ మీయయ్యసుడిభుజమును నాయెడమకన్ను నదురుచున్నవి మమ్మాఁరడిపెట్టక సీగజ్జెలందెల ఘుల్లుఘుల్లుచప్పుడుతో చప్పున పరుగెత్తుకొనివచ్చి నీముద్దుమోముజూడ నీఁడగాచియున్న నన్ను వెనుక పాటువచ్చి కౌఁగలించుకొనుమని నలుదిక్కులనాలుగుమూలలఁ బిలుచుపర్కి నబ్బాలుఁడుపరుగెత్తుకొనివచ్చి తల్లింగాంచి దండంబు పెట్టుటయు, నాసిరాలుండును దల్లియుఁదండ్రియుఁ గలుసుకొని నిజపరివారముతోఁ దపసికడ పంబోవ సమకట్టియేఁగునరికి నటనా పినాకియదృశ్యుండై తక్షణము మూడువారల వెంగంటి రుద్రాక్షజటామకుటంబుతో నాగశిఖాపాశంబుతో నాకాశగంగాప్రవాహ సంకలితజటాజూటంబుతో వామార్ధదేహాలంకృత శ్యామాదేవితో గజచర్మపరిధానంబుతో బ్రహ్మవిష్ణురుద్రగణ ప్రమథగణ వీరభద్రాది కుమారవర్గంబుతో శూలవజ్రఖడ్గపరశ్వాద్యాయుధాద్యాల కరిష్ణుండగుచు వృషభవాహనారూఢుండై నిరూఢభక్తపరిపాలదక్షుఁడగు కటాక్షనిరీక్షణంబుచేఁ బ్రత్యక్షుండై తనయెదుట నుదుటకెత్తంబడిన ముకుళితహస్తంబులతో నిలువంబడియున్న సిరియాలును దత్స్త్రీపుత్రులంగాంచి యభినందించి తత్పరిజనంబులనె గాక సమస్తపురజనంబులను కైలాసంబునకుం గళేబరంబులతో గొంపోయి యట నిజప్రమథగణంబులతోఁ గలుపుకొని సుఖస్థితినుంచెను. ఇట్లు భద్రరథుండగు నారుద్రుండు కాంచిపురంబునంగల సకలజీవులం గైలాసవాసులంజేయ సిరియాలుశెట్టి ప్రమథగణంబులతోఁ గలసిమెలసి సంచరించుచు నొకదినంబున నందరువిన "నిజపు

త్రుంజూపి యీశ్వరునికి విందొనర్చి మెప్పించి మరల పుత్రునింబడియు టయేగాక పరిజనసమేతంబుగా గైలాసంబుం జొఱఁగొన్న నావంటిభక్తుఁడు ముల్లోకంబులం గలఁడే" యని గర్వంబునంబలికె ఇట్లు చిరుతొండనంబికిఁ (సిరియాళు) గలిఁగినగర్వం బపనయింపందలంచి యీశువిలుకానిం బరిమార్చిన యార్చిష్మన్నేత్రుండు తెలియనివానివలె నటించి యొకనాఁడు దరహాసముఖంబున నాతనిం గని నవ్వుచు "శెట్టీ, మనమొ

శివుఁడు సిరియాళుశెట్టిం దోడ్కొని నిమ్మవ్వకడకు వచ్చుట

కమారు భూలోకంబునకుం బోయివత్తము రమ్మని చెయివట్టి యిద్దఱు జంగమరూపంబులుదాల్చి నిమ్మవ్వ సదనంబునకురాఁగా నాయవ్వయుంగడుముదంబున వారలఁగాంచి సంతసించి మద్గృహపావనంబు గావింపవచ్చిన భూరుద్రులను మీరు నాయింట భిక్షగైకొండని వారల కాసనంబులుగల్పించి శయ్యలంబఱిపించి యిందుఁగొంతతడవు సుఖసుప్తులరుగండు. నేవంటసేసి మీకుస్నానంబునకు జలముసిద్ధముసేసి లేపెదనని ప్రార్థించి వారలఁ దనయింట నిడియుంచి తానువంటసేయుచుండె వీరిద్దరును సుఖగోష్ఠిం బొద్దుపుచ్చుచుండిరి. మఱికొంతసేపటికి నిమ్మవ్వ షడ్రసోపేతంబులగు భోజనపదార్థంబులు సిద్ధపఱచి స్నానంబునకు నీరునాలవని ఘటంబుగొని చేటికి పానీయంబుంగొని రానేగెను.

ఇంతట నామెకొమరుండు పసువులఁగాయుచుండి యాఁకలియగుటచే నింటికివచ్చి వంటయిలుసొచ్చి "అమ్మా! యమ్మా!" యని తల్లిని పదిసార్లు పిలిచి పలుకకున్న నెందుఁబోయెనోయని యొకతెబుకులో పక్వంబులైయున్న రెండుబూరెలందీసికొని తినుచుండఁబోవుచున్నంతలో నీరుదీసికొని వచ్చినయవ్వ వానింగని "యోరికుఱ్ఱా, భక్తులకొఱకు సిద్ధపఱిచిన పాకద్రవ్యంబుల నంటిమ్మైలబుట్టితివా? ఇట్టి నీవంటి కొడుకుండి నేమి లేకనేమి" యని వానిం జావమొత్తి గాడిలోఁ ద్రోసివేసి

నిమ్మవ్వ తనసుతునిఁ జంపుట.

యాశవముపైఁ దొక్కకప్పి శుచిస్నాతయై మఱల పునఃప్రయత్నంబు సేసి పరిశుద్ధపాకంబొనర్చి జలంబుంగొనివచ్చుటకై మఱల నేటికింబో యెను. ఈనడుమ శివుండు సిరియాలుండొక్కని గాఁడియొద్దకుం బోయి చచ్చినసుతునిఁ గప్పినతొక్కను గాలితోఁదూలించి యాశవమును జూఁచి కంటివా, యీమగువసాహసము మనకై సిద్ధపఱచిన పదార్థం బుల పీఁకు స్పర్శించుటచే నవి యపవిత్రంబులైనవని గోతిపాలుగాఁ జేసి మఱల వంటసేసి మనస్నానంబునకు జలంబు తేఁబోయినది.'' అని యవ్వ సేసిన సాహసకృత్యవుపూర్వోత్తరం బతనికిఁ జెప్పి యెప్పటియట్ల నిద్రిం చువానివలె వారిద్దఱుఁ బండఁగొనియుండిరి అవ్వయే తెంచి వారలను స్నానంబునకు లేపి ''వేగమ శివపూజ గావింపుఁడు, ఆలస్యమైనది. మిగుల సొకలిగొనియుండుదురు గాఁబోలు ''నని స్నానోదకం బచటనుంచి గృహం బునవారికి సివపూజా సామగ్రియంతయు సిద్ధముసేసి కాఁచియుండెను వారునుకృతస్నానులై ధౌతవస్త్రంబు లుధరించివిభూతిరుద్రాక్షలు ధరిం చి లింగపూజలుగావించి యవ్వ యొడ్డించిన పదార్థంబు లారగించుటకు మున్నమిన్నేటి వాకదాలుపు నిమ్మవ్వం జేరి'' అవ్వా! నీకొమరుండింటి కుమున్నిచటికే తెంచి నిన్నుఁ బదిపర్యాయములు పిలిచినను నీవు పలు కకున్నికి నెటనోపోయెను. పాప మెంతయాకలిగొనివచ్చెనో, అట్టిబాలకు విడిచి మేము భుజించుట శ్రేయము గాదుగనుక వానిం బిలిచి తోడ్కొని రమ్ము. మేము మువ్వురముఁ గలిసి భుజించెదము. అంతదనుక మేముగా చియుందుము శీఘ్రంబుగ బిలువుమమా ''యని యానతిచ్చిన నాయిం తియెంతయు దరహాసంబుతో'' నోకటకంతా! నన్నేల మాయసేసెద వు. ఆఁడుదాననని యా నన్ను భ్రమింపవచ్చితివి ఈనీవేషంబులు మాను, నేను సిరియాలుచిరుతొండ ననుకొంటివా? సుతుఁ జంపి నిన్ను మెప్పించి మఱలఁ దత్సుతునితో సీవ్రుసంగిన కైలాసము నేనొల్ల. నాసుతుండు స్వ

కృతాపరాధా ఘుఘోషంబులవమ్రగ్గ. వానిపాదంబులవవాఁడు. పాతుండ యెా. అట్టి పాపిష్ఠికుమారుండు నా కేల. నేనువానిం బిలువను. వాఁడు రాఁడు. పొద్దుపోయినన్నది. ప్రొద్దుఁ డఁగాని యాఁకుభుజింపుఁడు. నాకు తువా_ర్త యీ కేల? పాపాత్ముఁడు నావక బ్రతుకునా? చచ్చినవాఁడుమర లవచ్చునా? వచ్చినను నేనుమెచ్చను. ఇఁకఁ దడయక సుఖభోజనముకా నిం ..డని వారలఁ దొందరపెట్టనిమ్మవ్వ ధైర్యస్థైర్యంబులకు సిరియా

నిమ్మవ్వకు శివుఁడు ప్రత్యక్షమగుట.

లంకిప్పుఁజెంది మొగంబు వాల్చుకొనియెను. మఱియునత్తఁడు నిర్భరనిర చింతార సనిర్మగ్నపూన మానసుండై నిశ్చేష్టుండై యిన్నకున్నతఱి నప్పరమేశ్వరుండు ఉమాసమేతుండై నందివాహనంబెక్కి ఫాలలోచ నంబువిలసిల్ల నీలకంధరంబు బంధురద్యుతి ముఱుంగుగా హిమవచ్చి ఖరంబుజట్టుకొన్న వస్త్రాకాలకాలజీమూతంబుపగిది నిగనిగలాడుచుండ నజహరిప్రముఖ నిఖిలగీర్వాణులును దమతమదేవీసమేతులై తోడనరు దేర రుద్రప్రమథగణంబులతోఁ జతుర్భుజుండై నిజనాథోచ్ఛంభురూ పంబునఁ బ్రత్యక్షుండై యెదుటనిలిచినఁ గని యయ్యంగన యిట్లనియె.

నీలకంఠా! యేమి యీనీవేడబములు. భక్తులయెడ భగవంతుఁ డుపడుపాట్లెట్టివె తొల్లినొక కొంటితనపు మాయావేషమున నేతెంచి భక్తులపెట్టి తుదకు నిజరూపుచూపి వారమ్మనిపిలుచుట, వరంబులు వేఁడుమనుట, యిదిమొదలగు పనులు నేనెఱుంగనిగానను గాను. ఘాని నిక్కైవను సీమాళ్లులకు లోనుగాను ఆకలిగొనిన స్తనంధయుఁడు తల్లి చనుబాలకపేక్షించి యేడ్చుచుండ నాతల్లిబాల్లియాటలచే బిండ్డియుండ యొకటిచేతఁబెట్టి లాలించి పాలుపూలియేసుగతి, నాయింటఁగూడువచ్చి నాచేత త్రోక్కుతక్షణఁ బింకివంటలతో శాకంబుసేయించి సిద్ధపఱచియున్న భోజనముమాని, యిట్టిమాయారూపములం జూపిన నేఁబోనిచ్చుదానను గాను. తొల్లింటిభక్తులభంగి నేనీభక్తులకు లొంగి నీవిచ్చువరంబులం

బడసి యీలోకంబునఁ జిరకాలంబు బ్రతికి తుదకుఁ గైలాసంబుఁ జేరు దానను గాను. మఱియు నిప్పుడే నీవెంటనె మన్నని చేరినఁ జేరుదాననుగాను. ఇఁక లేనిపోని యనూనమానితాకారంబులం బూనక మానక తిన్నగఁ గూర్చుండి నేనడ్డించిన యన్నంబు వంటకంబులతో నారగించి మఱిపొమ్ము. నమ్ము. వదలను కదలనియ్యను" అని గట్టిపట్టుపట్టియున్న యున్నామిన్న కోరిక దీర్పఁ గూర్చుండి దండిగ భుజించి సిరియాలుం దనుమని యాతని చింతదీర్చి ముఖంబెత్తి "నీవేల యిట్లు చిన్నవోవుచున్నావు? పన్నగభూషణు భక్తుల చరితంబులు వినలేదె తొల్లి కాటకోటచండీశాదులొక నిమిత్తమునఁ దమతండ్రుల నాప్తులనెంతయుఁ గొంకక ఖండించి కండకండలుగాఁ జెండి యావెంటనె సాక్షాత్కరించిన నాలీలన మఱల వారలు జీవంబులం బొందలేదె?

నరసింగనైనారుకథ

మఱియుఁ బరభక్తులలో నొండగు నరసింగనయ్య నారనువాఁడు భూరమణీకంఠహారతరళాయమానంబై మాననీయంబగు ద్రవిడ దేశంబునకు రాజైయుండె. యొక్కనాఁడు రాణివాసంబుతో నుద్యానవనంబునకేఁగి యందున్న పన్నగాభరణు మందిరంబునకేఁగి యందు నిందుశేఖరుం బూజించుటకుఁ బూలు దెమ్మని తోటమాలి కాజ్ఞాపింప వాఁడు వాడసనద్యోనికృత్తంబులగు పూలగుత్తులఁ గంపలోనిడి దేవపూజకుఁ గొనిరా నారాజరాణి యందొక పూవుందీసి తనముక్కున మూసూఁడ నాపూలవాఁడు భూవిభు దేవి ముక్కుఁ గ్రక్కునఁ గోసెను. అది గని తోటిబోటులు ఘూకునఘోషించుచుఁ బరువులిడి రాజునకావార్త నివేదించిన భూపతి యాపువ్వులకాపరిఁ బిలిపించి "దూరీ, మూర్ఖా, నీకు శివపూజావిధానంపు పరిపాటి తెలియదు శివపూజకునాయత్తము సేయఁబడిన పూలగుత్తులలో నొకపూవుందీసిన చేతినిముందుగ నఱక నుముక్కునా చక్కఁగోసితివి? ఛీ పోయని వానిం బంపి యింపుమాట

లతో సొంపుకత్తెం బిలువ నంపి "యోసీ! నీవాపూవు నెట్టు చేయిజాపి తీసి
తివి మాతము చాఁపుమా యని చేయిచాపించి యాకరంబుం దనకరవా
లంబునఁ బ్రకోష్ఠంబునొద్దనుఁ దద్దయుకయంబునఁ దెగనఱుక నేముప్ర
త్యక్షమై తెగినముక్కుఁదునకయు హస్తకమలంబును మఱలనయ్యె
ప్పోట్లనతికి యవింగితజ్ఞ వాలగు సిరియాలికి నట్టిబుద్ధిపుట్టించిన దోషంబు
నాదిగాని యామె నేఁగాదని యొకఁబరచి యొప్పగించి గైనుమన నిండు
మనంబున మఱిమఱియుఁ బ్రాంగుచు శేన్నవాఁడు గాఁడె? మఱియొ
కనాఁడు పుడమిత్రేఁడు దనచేడియు కొట్లనున్న ధాన్యమంతయు వెచ్చఁ
బెట్టినదని కోపించి గర్భిణియగు నను మానమైన లేక తలఁదఱిగిమఱల
నాకృపచే నామె ప్రాణములం బడయు లేదె? ఇట్టివి గా భక్తులచర్యలు;
ఇఁకమన యన్వయోత్పన్నుసేసిన తనయుని చప్పుడుగాని వెలువునఁ జంపి
వెట్టియు నేఁబ్రసన్నుండనైన నిముగిచ్చెద వేఁడుమన్న మిన్నకుండి
మఱలఁ జాలనాసించిగాఁ సూనుని ప్రాణంబులఁ బ్రయనఁగోరెనా? నిజ
మెఱుఁగ, నీపతియును జంపుమన నాయాజ్ఞమున్ను విప్రపంబు సేసి
నాయనుజ్ఞపైఁ జంపితివిగావ నేఁ బిలువుమననీయుంగన పిలిచె. తనయుఁ
డు సనుదెంచె. నిమ్మన్వయో, మనమెఱుంగకుండఁ గను మొఱఁగి ఛడ్పి
నదిగావున మనముపిలువమన్నను బిలువకయ్యె ఇట్టిభక్తులు, భక్త
రాండ్రు సనేఁ బలుగలరు కాఁబట్టి నేనె భక్తాగ్రేసరుఁడవని యహంక
రించి విఱ్ఱవీఁగరాము" అని పరమేశ్వరుఁడు సెప్పనంతలో సిరియాలు
పెడతలవెట్టుకొని తనయహంకారమునకు సిగ్గువడుచు దిక్కులుసూఁచు
చుండెను అప్పు డప్పరమకారుణికోత్తముండగు నమ్మత్తగజాసురారి
సిరియాలునూరార్చి యహంకృతిమాన్పించి నిమ్మవ్వసుతునకుఁ బ్రాణ
ములిచ్చి లేవఁజేసి తల్లిదండ్రి జెల్లినప్రాణంబులం గొల్లగొంచి యుల్లసిల్లెడు
కొడుకునుం గలిపి కైలాసంబునకు రమ్మనిపిలువ నామె "నాకు ముక్తి
యక్కఱలేదు భక్తియ చాలును. చరలింగసేవయొనరించుచు నీభూలో

శంబునను యుండెడి"నని పోనాడ్లని యాయిల్లాలికి, నామెసుతునకుఁ చిరంజీవిత్వపదవి నొసఁగిన నాయవ్వయు సత్క్రియ లాచరించుచు పుత్త్రుండునుం దానును దమచరిత్రను లోకుల నేకవిధంబులఁగొని యాడుచుఁ గ్రీడించుచుండ నిరంతరంబును జీవించుచున్నవి. ఈసిరి యాలు నిమ్మవ్వలకథలు వినువారికి నాయుష్యముళ్లై సనుతులు గలిఁ గి వారలుందామును చిరజీవులై యుందురు. అట్లు శివుడానతిచ్చిన కథ విని సిరియాలు కైలాసంబునకుఁ బోనుంకించుటఁ గని మినుసిక దైవంబు వైనీక యాతనిగరంబునఁ దెమల్చి పట్టిరమ్మని జంగమవేషంబు లిద్దఱుఁ దాల్చి యింక యుభీస్సులఁ జూడనో హలాయుధపురమున కరిఁగిరి. మా ర్గంబున వచ్చువారల నల్లంతదూరమునఁ జూడఁగానే హలాయుధుండను

హలాయుధునికథ

నప్పుడమి యొకిమీదుల్లాసంబుతో నెదురువోయి యర్ఘ్యపాద్యములొ సఁగి గృహంబునకు దోతెచ్చి షడ్రసోపేతంబులగు పదార్థంబుల భోజ నతృప్తులఁగావించి కుశలప్రశ్నసల్లాపంబులఁ బొద్దుపుచ్చుచు, "హర మూర్తులారా! మీరెందుండి యిటకేఁగుదెంచితిరి? మద్గృహపావనంబు సేయ నిటకే చనుదెంచితిరా? మఱియెందేనిఁ బోవుచు మార్గాయాసం బపనయించుకొన నిటకరుదెంచితిరా? భవద్దర్శనంబున మన్మనంబున కమితానందంబు వొడమినది. నాచేఁ బూజలందుచు నింకఁగొంతకాలం బుండుం"డను హలాయుధునికి హలాధిపతులు దక్షిణాస్యప్రాకటాక్షం బున నాతని నీక్షించి యిట్లనిరి.

"భక్తాగ్రేసరా! మావంటి జంగమంబులను నీవంటి గృహస్థు లేగదా సర్వదా నిర్వహించెడివారు. మేమొక చోనుండెడివారము గాము. భక్తులవలనఁ బూజింపబడుచు నెడతెగని సంచారంబున నూహారఁగల శివవ్రతధుర్కీణుల నీక్షించుచుఁ దిరుగుచుండెడివారము. మేము భక్త లెందున్నను వెదకి వారిండ్లకుం జనియెదము. వారును మమ్ముఁ దమ

ప్రాణలింగంబులని భావించి యనుభవించుచుందుము నీవెఱింగినతొల్లిం
టిభక్తులలో నీలకంఠుఁడు కరికాలచోడుఁడు అర్యమయ్య, చంగళీ
మారఁడు ఏకాంతనాథుఁడు చేదిరాజు, వాగీశనైనారు సోమాసిమారఁ
డు పళ్లనయనారు, మొదలగుభక్తుల గృహంబులమేమర్చనంబుల నంది
నవారమె. మమ్మెఱుఁగనివారును మాకుఁ దృప్తిఁ గలుగఁ జేయనివారు
ను భక్తులీలోకంబున లేరు మేమాదిని జన్మించినది నిరాలంబపురము.
మాజననీజనకులెవ్వరో మాకుఁ దెలియదు మమ్మునాఁటినుండి పెంచిపెద్ద
లం జేసినవారు మావంటిభక్తులే మాకు బాల్యంబునం దలయంటినలు
గిడి నీళ్ళోసి జలకమార్చిన దొకభక్తురాలు భక్తుండొకఁడు మమ్మును
చిన్నప్పుడు కేలుంగేల్పట్టి నడిపించె. మాకుముద్దుమాటలునేర్పి బుద్ధి
గఱపించినవాఁడు మఱియొకభక్తుఁడు కట్టవస్త్రములిచ్చిన వాఁడొకఁడు.
భోజనముదినిపించినవాఁడింకొకఁడు గండుమిండలమై దుండగంబుననొ
కనాఁడు మేముపడఁతుల యందుఁ బవళింపఁగోరినపు డొకభక్తుఁడు
మాకట్టెదుట సుముఖులం బొందుపఱచి మాముద్దుసెల్లించెను జడలు
దాల్చివిరాగత్వమొంది భక్తసంచారంబు సేయఁగమకించు మాకునొక
భక్తుండు తనకూఁతు నూతనవివాహితకొప్పుగోసి మాజడలకర్పించి మ
మ్మునిజమైన ప్రస్తుతజంగమరూపంబునకుఁ దెచ్చినయచ్చపుభక్తుఁడు
వేఱొకండు. ఇట్టిభక్తులవలననే సమస్తసదుపాయంబులం గనుచుమను
చున్నవారము ఇంతయేల మొన్నశిరియాలుసెట్టి యీశ్వరునకొక గొ
ప్ప విందొనర్చి తనబంధుమిత్రాపులగు పురజనంబులనందఱితోఁ గై
లాసంబుఁ జూఱగొన్నవాఁడుగాఁడె? కంచిలోసిరియాలుఁడు భక్తసమా
రాధన సేయుచుండ నొకదినంబున శివుండాతనిమనంబులోఁ దరయఁగోరి
తనదూతలననేకులఁబంప వారలవచ్చితిని ఎలపినంత చెఱుకునమిచ్చి తృ
ప్తులం జేసి యీశ్వరునింగెలిచె. మఱియు నాకంచిలోనే యిరువదియొక్క
దినంబులెడతెగని వానఁగురిపించిన నెప్పుడును బదివేల జంగమదేవరలుం

డెడిపట్టణంబున నొకండును లేక యందరు నేఁగిరి. అంత సిరియాలు జంగ
మాన్వేషణాండ్రగుచుఁ దిరుగుచుండఁ గొండవిలుకాఁడు జంగమరూపంబు
నఁగన్పించి యాతని తనూభవుమాంసంబున విందుఁ గోర నతండట్లొనర్చ
సంతసించి మఱల నాతని సుతుని బ్రతికించి పురజనులం డెత్తి తో నాతని గై
లాసంబునకుం గొంపోయెను. అప్పుడు మేమచ్చట నేయుండి కన్నులారఁ
గాంచితిమి. ఇది తథ్యము. రవంతయు వింతగాదు మేముమాచినదిగాని
విన్నదిగాదు అట్టి భక్తులీ భూలోకంబున నెవ్వరేనిం గలరే?" యని చెప్ప
చున్న యప్పరమేశ్వరునకు హలాయుధుండు "ఏమీ! సిరియాలుని శివు
డు జంగమరూపమున వచ్చి నీతనయుంజంపి యామాంసంబు నాకుఁ
దినఁబెట్టుమని నిజముగాఁ గోరెనా?" యని యడిగిన వానివలె సమగు
టయు నాగట్టురాపట్టి మగఁడు" నిజమే మేముగంటిమని చెప్పితిని
గాదా నీవుఁ దమ్మ వేనిఁ జూడుమాతని చరితంబు లోకంబున పద్యకావ్య
ముగాను దృశ్యకావ్యంబగు నాటకంబుగాను వచనకావ్యముగాను మ
హాకవులచేఁ జేయఁబడి బహుజనులచేఁ జదువంబడి వినంబడుచుఁ బ్రసి
ద్ధింపంబడి యుండఁబడుచున్నది మఱియు నాటకము సూచునపుడు
పశ్యన్నహాజను లందరు దమతమ తనువులం బులకలు గురింపఁ గనుచుండి
యిట్టి భక్తులెందును లేరని ప్రశంసనేయుచుందురు. ఇంతియగాక పసుల
కాపరిపిల్లకాయలు దమసామ్ములు మేయుచుండఁ వారందఱొకచోఁ
గూడి సిరియాలుకథను పాటగాఁ బాడుచు నాటకమాడుదురు. స్త్రీలు
తిరుగలిమ్రు దఱుబండి విసురునపుడును, రోఁకటిదంపునపుడును సిరియాలు
పాటయే పాడుచుందురు" ఇట్లని మఱిమఱి నెఱనమ్మకము పుట్టునట్టుల
సిరియాలుకథ నుడివెడు నాయఁడు పనాయకశేఖరుమాటలు వినివిని తన
మనంబున ఘనంబగు కోపంబంకురింప ముఖము జేవురింపఁ బండ్లు పటపటఁ
గొరుకుచు. అహా! ఏమియాశ్చర్యకరమగు గాథ వింటిని దనుజుఁడు ది
నుమనుజమాంసమును శివుఁడు తినఁ గోరెనా? కోరెను బోదయావిహా

నుండగు యమునివలె సుతుం జంపఁ దండ్రికెట్లు బుద్ధిపుట్టెను? పుట్టెనుపో రక్కసివలె తల్లియు నెట్లుల్లసితభావంబునఁ దనచేతులారఁ గన్నకొడుకునుఁ జంపించెను తనతనూజుఁ డైనను వానిం జంపుటకు వీనికేమి స్వాతంత్ర్యముగలదు? ఒకనిజీవంబును బోఁగొట్టి నొకనికిహక్కుగలదా? తుదకుఁ దనజీవమును దాను తీసికొనేని ఇట్లు నిజీవత్యాగము తనంత దాఁ జేయువాఁ డాత్మహత్య యను పాపఫలం బనుభవింపఁడా. పరజీవహాంతయునట్టి యధికపాపభాక్కుఁ డగును ఇంతకు నరమాంసముఁ దెమ్మని శివుడు గోరెను గాని సూనునిఁ జంపుమని కోరలేదుగదా? అట్టిచో శిబిచక్రవర్తివలెఁ దనదేహంబుఁ గండలుకోసి వండించిపెట్టఁగూడదా? బిడ్డనిజీవముకన్నఁ దనజీవము హెచ్చగునా? పూర్వమొకకోతి తనపిల్ల కడుపున నంటుకొనియుండఁగా నొకకాలినవెనముదెచ్చి దానిపై నాకోఁతిని బలవంతముగ గూర్చుండఁబెట్టి నదికడుపునన్నపిల్లను దిగజార్చి యావెనముపైఁ బడవైచి దానిపై దాను గూర్చుండెను తనముద్దికాలకుండున ప్పుల పిల్లనడ్డువెట్టుకొన్నదిగాని దానిబాధ నిని పెట్టినదిగాదు కనుక నేమర్కటకిశోరన్యాయమునఁ బిల్లనిట్టెగాని తల్లిపట్టులేదు. అప్పుడు పుట్టినపిల్లమైనను దన్నుఁదాఁ గాపాడుకొనవలెను గాని తల్లిగాఁపాడదుగదా? అట్టితల్లియే యీసిరియాలునాలియు కినికించుకమాటలేక పాపభీతి రినంతయుఁ దోఁపకే సుతునిఁ జంపె వారి భక్తియననెంత? అట్టి మాహాభక్తిం బరీక్షింపఁబోయిన యామహేశ్వరుని యొక్క దైవత్వమననెంత? ఇట్టి బహువ్యసనకరంబగు ఘోరకృత్యం బాచరించిన యాశివునకు సిరియాలునకుం బ్రమథగణంబులకు వెలిసుమండో జనులారా! యనిమహాకోపంబున ఘంటానాదంబుసేసి బాహువులప్పళించి తొడఁ దన సింహనాదంబున లోకంబునఁ జాటించెను అప్పుడు సిరియాలును దమపై కేమివచ్చునోయని భయపడుచుండ జంగమరూపంబున వచ్చిన వాఁడు గావున మిమ్ము మన్నింపవలసివచ్చినది గాని, లేనియెడల మీరును

దబ్బహిమప్పుడారాహూఁతె" యని మాఁడిపడుచు శివుఁడు ముదిసిమతిచెడి తొండముదిరి యూసరివిల్లియైనటులఁ దాను దానవుండయ్యెను. రాక్షసులచే నుపాసనీయుండగు దైవంబుఁగాను రాక్షసత్వమె సిద్ధించునుగాని దేవత్వమెట్లునిల్చును? నరాముఁడు సేయుకృత్యములు నరాదకృత్యములుగావా? కనుకనే యట్టికృత్యంబు సిరియాలుచేఁ జేయించెనని చిందులుద్రొక్కుచుండెను అదిసూచి సిరియాలును సిరియాలు నేస్తుఁడును సిగ్గునమొగంబులు వంచుకొని యొకమూల నొదిగికూర్చుండిరి అప్పుడప్పినాకి తనమనంబున దిగులొంది మఱియు హలాయుధుని నామవచనంబులఁ దానోడఁబడఁజేయలేమిని శ్యామలాంబను మనంబునఁ దలంచుకొనెను

అంతనా హిమవంతునికూఁతురు పెనిముత్తైదువయగు జంగమభక్తురాలి చందంబున నందంబగుమేన పసుపుఁబూసి కుంకుమబొట్టు వెట్టి భ్రూమధ్యంబున విభూతిరేఖవనర రుద్రాక్షమాలలు మెడఁదాల్చి శివస్మరణపూర్వకముగా నచటఁ బ్రత్యక్షంబైన, హలాయుధుఁ డెదుర నేగి భక్తివందనం బాచరించి యుచితసత్కారంబుల లోనికిఁగొంపోయి యాసనాసీనంగావించిన నాయమయు నాతనిసంబోధించి "ఏంటివా! హలాయుధా! విష్ణువు తనభార్యయగులక్ష్మిని వక్షస్థలంబున నిడుకొని కాపాడుకొనుచుండెను బ్రహ్మ సరస్వతిని ముఖమంది ముద్దుకొని యానందించుచున్నవాఁడు ఇట్లగుటను లక్ష్మీసరస్వతులకు జాతినీతులులే నిఖిలజాతిపురుషులను దామువరించి వారితో వివహరించుచున్నవారు. అట్టివారలస్థితియె యట్లుండఁగా నిఁకలోకములో స్త్రీలకెక్కడ యింగితజ్ఞతగలదనిచెప్పవచ్చును సర్వకాలసర్వావస్థలయందుఁ గందర్పహరుని యర్ధాంగంబుననుండి పరపురుషులఁ గన్నెత్తియైనఁజూడని పార్వతియొక్కతె లోకములో మహాపతివ్రతయనిచెప్పవచ్చును అట్టిపార్వతివంటిదానను నేనునిన్నుఁ జూడవచ్చితిని. హలాయుధుండను శివభక్తాగ్రేసరుఁడు

జంగమభక్తులకును, భక్తురాండ్రకు నేమికోరిననది యెల్లనిచ్చుచున్న వాఁడను ప్రతీతిలోకమంతంతటను వ్యాపించినది ॥అని చెప్పుచున్నయ వ్వార్వతిమాటలువిని హలాయుధుఁడు" భక్తులలో నధమాధముఁడను నేను నన్నిట్లునుతింపవచ్చునాతల్లీ! ఇచ్చుటకు నేనెవండను? మీభక్తి యమీకునసుస్తుబులిచ్చును. ఇఁకేమిగావలెనో కోరుమమ్మా ॥యని హలాయుధుండనెను. అంతనాయుగళయుని గజగమనంబునకు ననువగు పాదంబులు నేలమోపి లేచినిలువంబడి చేతులుమోడ్చి ఆవెంటనే సిరి యాలును లేచినిల్చి కైదోయిజోడించి నేలకొరిగి సాష్టాంగంబుగా న మస్కరించుచు ॥ఓయి హలాయుధా! నీవు శివపూజాధురంధరుఁడ వు పరమపవిత్రగాత్రుఁడవు లింగసంగితుండవు నిజశైవుండవు భక్తు లయెడను రక్తుఁడవు ఇట్టి సుగుణశాలివిగనుకనే నీ కేను భక్తురాలివై పంబున నన్నుమెచ్చితిని. నామునుగల్గించిన కష్టములఁబాయ వికసింపం జేసి పెట్టినారంగ గాత్రంబుపైనుంచి" నాతల్లి విన్నము నిజముతిం గించెను నేనుమానినిగాను ఈశాముని వామభాగంబునుండి నీవంటిభక్తులకడకువచ్చియుమందు శ్యామలాదేవిని ఈజగమ సూపంబులకుఁ గన్నవి యుక్తాలు చేతులుజోడించి నీకుసాష్టాంగ దండంబు పెట్టుచున్న యీభక్తుఁడుసిరియాలు అవ్వలనెవ్వగనివ్వటిల్లెడు మూనుకొనిపోయిన మెడపువ్వుతో చిన్నవోయిన మొగంబుతోఁ దల వాల్చుకొని నిల్చియున్నయమ్మహానుభావుఁడె సుమీ హలాయుధుఁడు నీ దృఢభక్తికి మెచ్చి వీరిద్దఱు నీవేషంబులవచ్చి నీకులొంగి నీచేనర్జింపంబడి యోడితమని సిగ్గునఁ నీకోమాటాడనేఱక నన్నుంపలందుకొనిన నేవచ్చి యున్నరూపు నీకెఱింగించితి ఇఁక నీవు వారలను గారవించివమ్ముల నను పుము పోయివచ్చెదమనిన హలాయుధుండు లజ్జావనతవదనుండై ॥శివా భవా, యభవా, మృత్యుంజయా, కాలకంఠా, భక్తపారిజాతమా శాక్తేయపశుపాలకా! పశుపతీ, మాయాజంగమరూపంబున నాసదనం

బున క్కరుదెంచి నన్నుమాయసేసిభ్రమపెట్టి లేనిబోనికాఱుకు తలు
నాచేతఁ గూయించి నన్నోడించి నేనొంకవలసినలజ్జాభావము నీవహించి
యేమియెఱుంగనివానివలె నిలుచుంటివా? మిక్కిలికంటిదేవరా! ఈ నీ
వ్వునరించిన యీయసంగతపుపనికి నీవాయాసపడి యింతప్రయత్నం
బున నీసిరియాలుంగూడ వెంటఁబెట్టుకొనివచ్చి యీపాట్లుపడుటేమొగాక
యెక్కడో కైలాసంబులోనున్నని మాయమ్మనుగూడ నిటకుఁ రావిం
చితివా? హా! మఱచితిని. ఎటనో యున్నదననేల? నాదిపారిజాటు నీవు
పరశివుండవు. ఆయమ్మనీవామభాగ బున నె యున్నదికాదా? దాననే
గదా నీవుసర్వదాయర్ధనారీశ్వరుఁడని జగత్కీర్తిగాంచుడవు నేనుధన్యుం
డను. బహుజన్మకృతసుకృతపరిపాలకుండను నీవుతొలుతనే నీనిజరూ
పంబునకు గానుపించినచో నామూఢత్వంబు లోకులకెట్లుగోచరింబ
గును మఱియు భక్తుల నహంభావంబునడంపఁ జెంబుత్తె యిట్టివేష
బాబులు నీవు బూనుచుందువు చాయు! ఇంకనైన నీయుద్ధ్ఘటిః మయం
బగు నీనిజాకారంబు నా ... న్ను కాంక్షిం ... నయ్యా, లేవ
యూ" పని భగవంతునితోఁ బ్రసంగించి పడియున్నసిరియాలుం దినకే
లలేవనెత్తి "లేవయ్యాయి సిరియాలా! నీవంటిభక్తుఁ డీము ల్లోకములలో లేఁ
డునిజమె నీవిట్లనుకొనుటకుఁ దగినవాఁడవె యీయనను మన మట్లనుట
మనయహంభావమును వెలిపుచ్చును అహంకారముమాయ దాఁజ
యించినవాఁడె మాయనుజయించినవాఁడు భగవంతుఁడు భక్తులయ
హంకారమును దొలఁగింపఁ దేని తనభక్తవత్సలత్వమునకుఁ గళంకము
వాటిల్లును గనుక నేనీయహంకారముఁ బోగొట్టవిన్నుఁ నాయొద్దకుఁ
బిల్చుకొనివచ్చి మంకిద్దఱకుఁదగినబుద్ధి సెప్పెను నీచరిత్రసకలజనంబు
లును బండితపామరులు స్త్రీబాలురు పాటగాను పద్యాములుగాను బఠిం
చుచుండుట నేనాటకమాడుచుండుటయే నీభక్తాగ్రేశరత్వంబునకు సా
క్షి ఇట్లనిసిరియాలునితో ముచ్చటించుచున్న సమయంబునఁ ద్రియంబ

కుంకుండు భద్రరథారూఢుండై శూలవజ్రఖడ్గాద్యాయుధంబులతో జటాజూటంబులతో, నద్దాననెలకొనియున్న గంగావాహినితో, పన్నగశిఖాపాశముతో చంద్రచూడామణితో భసితవిభూతికోలతో రుద్రాక్షమాలలతోఁ గపాలభిక్షాపాత్రంబుతో నభయహస్తంబుతో నడటఁ దోలుత జంగమరాలిరూపంబున హలాయుధునికిఁ గన్పడి తోడ నదృశ్యంబై యీశ్వరుని వామార్ధాంగంబునదూరి ముసిముసినవ్వులతోఁ దొంగిచూచుచున్న శ్యామాదేవితోఁ బొడసూపెను. హలాయుధుండును సవినయభక్తి నమస్కారంబులు గావించిన నించుతల్తునిఁ గాంచపఱచిన పంచముఖుండు "హలాయుధా! నీభక్తికిమెచ్చితి. తెమ్ము. రమ్ము కైలాసంబున" కని యంతనిలువక సకలజనంబులతో నతండేలు నవపురంబులలోని సకలజీవులను నాలుగంగుళములలోతువఱకు నూర్ల మన్నును పెల్లపెల్లుగాఁదీయించి కైలాసంబునకుఁగొనిపోయెను. ఇట్లు పిరియాలునకుఁ గరిగించిన యసహాభావమునడచుటకు నిటలనయనుండు హలాయుధునిఁ గల్పించి, యాడగన్నాటకిసూత్రధారుఁ డీకపటనాటకమాడెను కాన నీకథవినువారును జదువువారును పెఱవారికిం జెప్పువారును హలాయుధునివలెఁ గైలాసంబునొందెదరు. కావున నోబసవకుమారా! భక్తులకెన్నఁడైన నహంకారముగూడునా?

మరుదుండుని కథ

మఱియుఁ జెంగొండయను నొకపురంబున మరుదుండండను నొక మహాభక్తుఁడు గాపురముండెను అతండు లింగసంగత దేహుండు. భక్తార్చనారతుండు. నిర్వికారి. నిరహంకారి. నిస్తులుండు భక్తిభావణుండు. ముక్తసంగుండు సత్యంగసక్తచిత్తుఁడు దైవికసామర్థ్యసంపన్నుఁడు శివానుగ్రహాదక్షుంబగు తపోమహిమగలవాఁడు. ప్రతిసంవత్సరము బహునిష్ఠతో శివరాత్రివ్రతమునలుపువాఁడు ఇట్టిమహానుభావుఁ

డుగు నామిష్టునుండనయునారు తనయూరశివరాత్రిదీక్ష యేకాధ్వరమ్ముగా బండ్రెండువత్సరములు నిచ్చలువచ్చుపుబత్తి నొనరించి పదమూఁడవ యేటఁ దిరువారూరనుగ్రామంబునకుఁబోయి శివరాత్రిదివసంబున నందున్న వల్మీకేశ్వరుఁడను మహేశుంగొలువఁ దదాలయంబునకరిఁగి యచటనున్న శివభక్తులతో నిష్టగోష్ఠింగాలక్షేపంబు సేయుచుండెను. ఆసమయంబున న్నాపురంబునఁ గలనంబియను నొకధనికుండు సంతతవేశ్యాలంపటుండగు జారశిఖామణి తనపరిజనంబులిరుదెలంకులఁ గొలువ కవిగాయకజనబుల స్తోత్రపద్యగద్యగీతంబులఁ జదువుచుఁ బాడుచుఁ జేతుల మద్దెలల తాళంబులఁగొనినవారు తాళంబులవాయించుచుఁ దమకాక దెలుపుచుఁ దోడ రాఁ దానొకయాందోళికనెక్కి వేత్రహస్తులు దారిసేయుచు ముందునడవ శివభక్తులుగొందఱు ద్రవ్యాశచేఁదన్ను బహువిధంబులఁ గైవారంబులుసేయుచు దీవనలిచ్చుచు ననుసరింప మహావైభవంబుతో గుడికిఁబోయి వాకిలఁబల్లకి దిగి లోనికరిగి చూచెనుభక్తులనైపు దిరిగిమాఁటికి నిర్లక్ష్యభావంబునఁ దనయుంపుడుకత్తెను మనంబునధ్యానించుచు దానివిలాసంబులం దలంచుచుఁ దనలోఁదానెనవ్వుకొనుచుఁ దననీడఁదానె చూచుచుకొనుచు నతివేగంబున గర్భగేహంబులోని కేఁగబోయి దేవునిఁదనపడియెమ్మని యడుగుచుండఁగా మురుమిండనయనారదిగని యీఁడెవ్వఁడు దిగ్గజంబులవంటి పరమశివభక్తులిట నుండవారలంగనక గారవింపక సగర్వంబుగానిట బోవుచున్నవాఁడు వీఁడెవండు భక్తులననాదరభావంబునం బరిహరించి గుడిలోనికిఁ బోవుచున్నవాఁడు. ఇట్టివీనిగర్వమును సర్వమ్మంగళాధవుండెట్లుసహించెఁ? శివుఁడలిఁగినభక్తుఁడు కాయఁగలఁడుగాని, భక్తుఁడలిఁగిన శివుఁడుగాయఁగలఁడె? చూతముకీవిపంతంబు. తత్క్షణమ్ముబైటకుఁదఱుముఁడు. ఇదివీనిసాహసమో లేకయూదేవునిమన్ననయో" యనివానిమెడబట్టి యర్ధచంద్రప్రయోగముసేయనుంకించువవసరంబున నాగుడితంబడి. [పూజారి]పరుఁగుపరుఁగున

బాఁగు బాఁగు వానిఁజోలికిఁబోకుఁడని యామరుమిండఁడయనారిపాదంబు లంబడి సాష్టాంగదండంబు వెట్టి చేతులుజోడించి" దేవా! వీనిమీఁదరోయుం గరా ఈనల్లికేశ్వరునిముద్దఁడు. వీనితోనాదేవుఁడు ప్రతిదినమునిష్ట గోష్ఠిఁజరుపుచుముద్దుసేయుచు దినమునకువేయినిష్కంబులు వానియి ష్టానుసారము భోగించుటకిచ్చుచుండును వీనివంటివిటుఁడీలోకంబునఁ గాదేలోకంబుననుండఁడని నానమ్మకము వీనివేశ్యకును వీనికినిదగవు వచ్చినపు డీశ్వరుఁడు తగవరియై మధ్యనిల్చి హాస్యరసంబులగు సరసస ల్లాపంబుల వారలఁగొలుపుచుండును. వీనిజారత్వమును దానెట్లుస హించెనో ఆజారత్వమునకుఁదగినధనము దినమునకువేయినిష్కములిచ్చు నని తొలుతమనవిసేసికొనియుంటిని. "శ్లో. దాస్యమానధనాహంతి వేశ్యాధనాధికం ఆయూంషివిప్రవాహంతి సర్వంహంతిపరాంగనా" అ న్నటుల వేశ్యాలంపటున కెంతధనమునుజాలదు అందుకనియె దినము నకువేయుమాడలధనమిచ్చుట జారులనుశిక్షించుటకుజారమాత వీనిజార త్వమునోర్చుట యాశ్చర్యము ఏమి యాశ్చర్యమేమి! దారువనముని మానినీమాన ధనాపహారుండగు నమ్మన్మథసంహారకుండు వీనిజారగుణంబు సహించుట యొకవింతయగునా? జారుఁడుజారులనేగదా మెచ్చును. వారలనేగదా చేరదీయును" అనిచెప్పుచుపూజారిమాటలువిని "ఓహో యిట్టివాఁడా యీబూచులతేఁడు వీనిననఁబనియేమి ఇట్టివానింజేరఁదీసి గర్వోన్మత్తునిఁజేసిన యాశంభునిదితప్పు కనుకనోభక్తులారా! నేఁటి నుండి పంచశరసేవకునికి ననుంగుఁజెలికాఁడగు మనపంచశరారికి, వాని గణంబులకు వెలిబెట్టుదము లెండిలెండిమనముపోదము. గుడి[illegible]ందుం డువలదని "ఘంటానాదంబున వాడు వెట్టిభక్తులతోఁడం దానును వెడలి పోవుసమయంబున నాగచర్మాంబరుండు మెండగుసిగ్గుతో నాదేవళం బందుండఁడనోఁడి, భక్తులుసూడకుండునటులును పూజారులకనుమొఱఁ గియు సూక్ష్మరూపంబున నంబియఁ దన్ననుసరించి వెంటరాఁబయలు

వెడలుమార్గంబుగానక భక్తులుగనిన నవ్వాదరనుసిగ్గున నగ్గలికంబగు నెవ్వగమదిగదుర గర్భగుడినుండి సోమసూత్రద్వారంబున బయటవచ్చి యంతట్టమంటపదీపస్తంభంబుల నీడలందనువుదాచుకొనుచు మొగం బునం జేతమూసికొనుచు గోపురద్వారంబుదాటి గుడివెనుకకుం జని యా తెలువునం బాఱిపోవుచు మార్గమధ్యంబున నొకగండశిల చతుష్కో ణంబులుగలది యడ్డుపడియున్న దానిం గండ్రించి యారంధ్రంబున దూరి యవ్వలనని వెనుకకుం దిరిగి చూచుచు నదరిపడుచు బెదురుగుండె యగలవాఁడై పోయిపోయి యెదురనొక నానావిధతరులతాగుల్మంబు లను శుకపికాదివిహంగమమృదుమధుర రవంబులను పుష్పఫలసుగంధ గంధపరత్వంబునను హరిణశంకురామమరుశశాదినిర్భావకమృగసంకుల త్వంబునను మనోహరంబగు నుద్యానవనంబుగని యందుసందడిసంచ రించుచుం దావచ్చినతోఁ దానెఱుంగక తిరుగుచుం గొంతదూరంబున నిర్మలనీహారశీతలసలిలపూరంబును కమలకుముదశైవాలభారంబును హం సకారండవాదిజలవిహగసంచరసంచారంబును మత్స్యకూర్మాదిజలచరవారం బును మణిమయసోపానతీరంబును దేవతావిహారంబునగు నొకకాసారం బుగాంచి దానితటంబుల నలుదిక్కుల నిక్కుజంబులగు జంబూ ప్లక్ష సాల, రసాల తమాల తాల హింతాల పనస ఖర్జూర, పూగ నాగరంగ నాళికేర నింబ రంభాది భూరుహచ్ఛాయలం గలయం దిరుగుచు దివ్యల నొకసంతాన మహీరుహంబుం గని దాని ధౌతమయకాంతింగని దూరం బునుండి చూచినదిగనుక దావిడిచివచ్చిన గుడి తానితోలుతభ్రమించి విడానించి యందలిఫలపుష్పంబులం గని దేవభూజంబుగానెఱింగి దాని నీడను విశ్రమించి యెదపై చెయ్యిడి బ్రతుకుజీవుఁడాయని యూర్పిరిని గుడించుచుం గొంతవడికి శ్రమదీరంగన్నులుమూసి నిదురించువానివలెఁ బండుకొనియుండెను అంత నానంబి మనంబునంగల గర్వంబపనయించు కొనిభక్తులకోపంబునకు భయపడి భగవంతుండై పాఱివచ్చినప్పుడు తన

గతియేమగునో యనుభయంబున నంబాసతితోనిట్లను "అయ్యా! నీకే లయిట్టి భయమునొంద నిందులకేతెంచుట. నీకేయిట్టి భయమున్న నాగతియేమగును?" అని యడుగ నామృడుఁడు "నాయనా, యేమిచెప్పను భక్తులునారూపము నేనువారిరూపమను. వారునాకు వెరవరుగాని నేవారికి వెరతును వారిసంతోషము నాసంతోషము వారిదుఃఖము నాదుఃఖము వారినిఁబూజించిన నన్నుఁబూజించుటయ వారికిచ్చిన నాకిచ్చుటయె వారలెనాప్రాణంబులు నేనేవారిప్రాణంబులు. నేనలిగిన భక్తులుగాయఁగలరు. భక్తులలిఁగిన వారినినేఁగాయలేను భక్తులతప్పులు భక్తులే మన్నింపవలెను. భక్తులనుదూరుట నన్నుదూరుటయె. స్థావరజంగమ లింగపూజలు రెండునుశేయవలెను జంగమలింగపూజ లేని స్థావరలింగపూజయేల? అదినిరర్థకము భక్తులె జంగమలింగంబులు, స్థావరలింగంబు నేన నీవుస్థావరలింగనిష్ఠదృఢభక్తుండవు జంగమలింగభక్తివిముఖుండవు. విశేషించి జంగమలింగద్రోహకర్తవు. నేనుభక్తవత్సలుఁడను. భక్తివిగ్రహుఁడను భక్తపరాధీన మనస్కుఁడను భక్తాశ్రితుఁడను. భక్తసేవకుఁడను. అదియెట్లన్న వినుము

బాణుని కథ

తొల్లిబాణుఁడను భక్తవరుండు చతుస్సముద్ర ముద్రితమగు భూమినిఁబరిపాలించుచు సర్వంసహా సమస్తజనంబులకు వలయుపదార్థంబుల నిచ్చుచు నర్థిజనకల్పద్రుమ బనఁ బేరుపొందిన బలిచక్రవర్తి నూర్వ్యుఁబులైనయూలలో నగ్రసుతుండు దినమునకు వేయితడవలు నాపూజసేయుచుండెడివాఁడు. అట్టివానికి నాపూజకేకాలము చాలకపోయియుండుటచే రాజ్యభారముఁ జూచుకొనవకాశము లేకుండుటచే నేనాతనిఁగరుణించి యేకకాలమునందే నాసహస్రావృత్తిపూజ ముగియునటుల వానికి సహస్రకరంబుల నొసంగితిని. వానితోవాఁడు సహస్రావృత్తి శివపూజ నొకనిముసంబులో నొనర్చువాఁడు అట్టివానికీర్తి లోకమందం

తటను వ్యాపింప వానిఁజూఁచుటకు భక్తగణంబులు తదితరులు నయుత నియుతసంఖ్యలు బయలుదేఱ నారంభించిరి వారలతోఁ బ్రసంగించుచుండ నాతనిఁ బూజాభంగమగునను దలంపుననే నాఁటిపూజ ముగిసి యతఁడు ప్రసాదము స్వీకరించువఱకు నాతనిద్వారముకడఁ గావలి యుండువాఁడనుగానా.

కరికాలచోడుని కథ

వెండియు ముదిగొండ యనుపురంబును బాలించెడి కరికాలచోడుఁడను చోళదేశపురాజు కావేరికిఁగట్టి దిట్టతనంబున నింటికొకరుచొప్పున వెట్టితట్టలుమోసి మట్టి తెచ్చి గట్టుపెట్టుడని నియమించినఁ బట్టవు భక్తికిమెచ్చి తానును బురజనులతోఁ బాటు వెట్టితట్టలుమోయలేదా? మఱియు స్వామిభృత్యసంబంధంబు దిగనాడి నంబియనువాఁడు వేశ్యనుంచుకొని నిర్భయంబుగఁ జరించుచు స్వామిచేత నే యూడిగంబులు సేయించుకొనుచుండ నూరిలోనివారేమియు వానినానవెట్టలేక యూరకుండిరి నునపవాద తనచే వినఁబడకుండ దాగియుండెడి కరికామదేవుని కథవిని నట్లకాపాడివచ్చితిని ఆకరికామదేవునివలెఁ గాక నే నీయూరిజనంబులతో వికటించక వారలలోఁగలచుకొని యేకభావంబున మెలఁగుచుంటినిగానా? నేనేమి? మీతాతకుమాతాతకు యచ్చియున్నాఁడా? నీయెడల నేనేల యింతభక్తి చూపవలె ననినీవడుగ బదులుసెప్పలేక నీభక్తికి మెచ్చియేకదా నేనన్నిపనులకొడఁబడి నీయూడిగంబులు సేయుచుంటిని నేఁడునీవు నాభక్తులలో నహంకరించి వారలధిక్కరించితివి ఇఁకనీవెట్లు బ్రతుకఁగలవు? నేఁగాయలేను "సంసర్గయాపాపగుణాభవంతి" యను లోకోక్తి సార్థకంబయ్యెను నీతోటిసాంగత్యంబున నాకు నాభక్తులలో దలవంపులాయెననుచు ననేకనిదర్శనంబుల భక్తులమాహాత్మ్యంబులును వారల దివ్యచరితంబులును నుగ్గడించు నాయుగ్గికను దేవరకు మ్రొక్కి—" దేవా! దీనదయాపరమూర్తి! నేనపరాధంబు సేసితి నన్ను మన్నింపుము.

భక్తులకు నాపైఁగినుక పొడమినది గనుక దాని నాభక్తులవలన నేఁటో గొట్టివారల ప్రసాదంబునకుఁ బాత్రుండనయ్యెద నిఁక నెన్నివిధంబుల నయినను వారిం బ్రతిమాలి మ్రొక్కి ప్రసన్నులం జేసికొనియెద" నని బయలువెడలి పురాభిముఖుండై తాళంబులు వాయించుచుఁ బడిపడి దండంబులం బెట్టుచు భక్తిచరితంబుల గీతంబులం బాడుచుఁ బురంబునకేఁగుచు నందరుభక్తులు విను తెఱంగున వేఱవేఱ భక్తులచర్యల ననివార్యసింహనాదంబున నిట్లని వేఱవేఱ గణుతింపం దొడంగె నట్లనిన.

ఏణుమూరితి కథ

ఏభక్తుండు నిత్యముఁ ద్రికాలములయందు నిందుజూటునకుఁ జందనసమర్పణంబు సేత యొకనియమంబుగాఁ గలవాఁడై యొట్టకేలకు గంధసంపాదనమునకు దనకు ధనంబు లేమి నిజమనంబున ధనసంపత్తియొ కసంపత్తియె భక్తిసంపత్తియ నిజమగుసంపద. అట్టిభక్తి నాకుఁ గొదువయగుటనె గాఁబోలు శూలపాణికిసమర్పింప నాకు దివ్యగంధం బలవడకున్నది. కానీ, నా దేహమంతయు గంధంబుగా నరగఁ దీసియీశునకర్పించెదనని తనకుడిమోచేయి గంధపుసానపైనుంచి లింగోదకంబున నరగదీయ, దేహమునకేమియు నాయాసము లేక చేయియరగక రక్తముగారక రంగుమారక దుర్వాసనగాక శ్రీచందన గంధంపు వాసనగలిఁగి ముద్దముద్దలుగా గంధంబుబయలుదేర నాచందనమును దండశూకభూషణునకు సమర్పించి జనులందఱు చూచుచుండ దివ్యవిమానారూఢుఁడై కైలాసంబుఁ జొఱఁగాననో యట్టియేణమూరితికి దాసానుదాసుఁడను.

డవలనంచి కథ.

తనప్రాణలింగమునకు నిత్యమును వేయివత్తులు చమురునందడిపి దీపసమారాధన సేయుటయె యొకనిత్యవ్రతముగాఁ గలయొకభక్తుఁడు దీపమునకుఁ జమురుసంపాదించుటకు ధనంబు లేమిఁ దనువున లేనినూనెమతియెందుగలదు? అట్టినాతనువును వెలిఁగించి దీపారాధనమొనర్తు

నని కేశపాశము నిరవకాశముగ బంధించి కొనలననువుగ వెలిగిం
చి నిశ్చలుండై యాదీపమును పాపతేనిసామ్ముల దొరకుసమర్పించి
యుండఁజూఁడ విమానారూఢుండై యారూఢింగైలాసమును జూడఁ
గొన్న యాడకపల నంబికింటి పనులు సేయుబంట నయ్యెదను.

గుగ్గులకళియారి కథ

ఏమహానుభావుఁడు నిత్యమును ఏనప్రాణలింగమునకు వృకధూపంబు సమర్పణసేయుచు నట్టిధూపద్రవ్యము సమకూర్చుటకుఁగా నిల్లునమ్మి పుస్తెపూసలు గొదువపెట్టి తుదకుఁ దెగనమ్మి యదియుం జాలక చింతించుతఱిఁ దిరుపకుం డామనుపురంబు పాలించు రాజు తాను నట్టివ్రతంబుగైకొని పెట్టలేక చిక్కువడుచుఁ జింతించుచున్న యవసరంబు నఁదానట కేఁగి నిచ్చలుఁగొల్లగ గుగ్గిలముడిన నాధూపంబున నీకునిత్యతృప్తి సేతునని యొప్పించి యాగుగ్గిలముందెచ్చి శివాలయంబున కేఁగి యందునా గుగ్గిలము ధూపమువైవి యొక కొత్తచీరఁదెచ్చి దానిరెండుచెంగులు శివలింగమునకుఁ జుట్టుముడివెట్టి కడమ రెండుచెంగుల నొకమ్రాని దాపుగలకత్తినంటఁగట్టి యాకత్తిఁ దన మెడకుఁ దగిల్చుకొని "యోదేవా! యింతదనుక నిర్విఘ్నముగా నాంబ్రాణిధూపము నీకు సమర్పించు నేనిత్తఱినే నదియర్పింపలేక నాసిగ్గు నేనపొందుచు నట్టి నాయసామర్థ్యజీవనమికేల "యని గొంతుతఁగుగుకొనుచున్నా" నని వెనుకకొలుగ, నీశ్వరునికటాక్షంబునఁ గత్తిసాకారమును కైలాసనివాసంబును గన్నవాఁడయ్యెనో యాగుగ్గిలకళియారికి సేవకాధముఁడనగుచున్నాను.

అరివాలుని కథ

నిత్యమును శివపూజాకాలమునఁ గాలకళునకు మహానైవేద్యమురాజనమల బియ్యపుటన్నముగాని మఱియొకరకము బియ్యములోవండిన యన్నంబిడనని యొకవ్రతంబుపూని కాలక్రమమునఁ బేదఱికము

నమునంగి యట్టిబియ్యముచే కూరమింగొడవలిపట్టి కూలిచేసి తనకూలి
చేతనము ౘకుంగా నారాజనాలబియ్యమిచ్చు నిర్ణయంబుసేసికొని, యా
తీరునఁ గొన్నిదినంబులుగడిపి తుదకవియును దొఱుకక వ్యాపకముసేసి
యైదుదినంబులు తండులాభావంబున కటికియుపవాసంబుసలిపి యాఱవ
నాఁడు చేరెడుబియ్యములభింపఁగా నవియైన స్వామి నివేదనంబొనర్తు
నని వేవేగనింటికిఁజనుచు మధ్యమార్గంబునఁ గాలుజాఱిపడి యాబియ్య
ముమంటఁగలియఁ గనుఁగొని యతివిచారించి, ఛీ, బియ్యమైన నీశునకర్ప
ణ సేయఁజాలని నాబ్రతుకేల” యని యొంటనున్న కొడవలిఁదీసి మెడ
కుఁదగిలించుకొని కోసుకొనయత్నించుతఱిఁ బ్రమథగణంబుతో, ఫాలనే
త్రంబుతో శ్యామలింగితవామాంగంబుతో నగజదమనుండు ప్రత్య
క్షమై కైలాసంబునకుఁ దోడ్కొనిపోవ పునర్జన్మరాహిత్యమగు శాశ్వ
తపదవి నందే భక్తుఁడు నిత్యజీవియై మనుచున్నాఁడో యాయరివాళున
కంగిన భక్తిపరిచర్యలు సేయు దాసులదాసులకుం దాసుండను

అడిభక్తనయనారి కథ

పాండ్యదేశమునందున్న యే మడిభక్తనయనారను భక్తుఁడితర
వృత్తులనేమియు నెఱుంగక వలఁగొని చేఁపలుపట్టు వృత్తి నవలంబించి
జాలంబునఁ జిక్కిన తొలిమీలను శివప్రీతికరంబుగా విడిచి రెండవత
డవఁజిక్కినవె యమ్మి యాధనంబున జంగమార్చనలు సలుపుచుండ
నొకతరి యైదుదినంబులు వేఁటసాఁగక డస్సివిసికి యాఱవదినంబున
వలఁబుచ్చుకొనిపోయి యొకతటాకంబున వైచినంతనొక బంగారుమీను
చిక్కిన దానిందీసి మఱలనీటఁబడవైచి పునర్జాలవిసర్జనంబుసేయ మఱల
నదియొదగులుకొన్న దానిబోవిడిచి యెన్నిసారులు వలవైచినను నాచే
పయే దొరుకుచున్నందున నాఁడుసైతముపవసించి యేడవనాఁడు వేఱొ
కస్థలంబున జలచరంబులతో మిగులడంబుమీరిన యొక పెద్దసరోవరంబు
న వలవైచిన నాఁటిదినంబునను తొలినాఁటి పైడిమీనెచిక్కి తొల్లివిడు

నంబడి, మఱియు లవిడువంబడిన వలలోనదియె చిక్కువడి యిట్లెన్నిసారులు వలవేఁటయొనర్చిన నన్నిసార్లు నదియె తగులుచున్నందున నాఁటిదినంబెట్లు యట్లనె సైఁచి పదునాఁ డవదినంబున వలఁగొని వేఁటాడఁబోవుచు "నేఁటిదినంబునఁ జేఁపలు దొరకవేని మఱి వలఁ జేపట్ట" నని భీష్మించి విను చుట్టయు బ్రహ్మాండ మహాజీవనంబులను దనమాయయ నెడివలలోఁ జిక్కువెట్టుచున్న యాపన్నగభూషణుండు భక్తియనువలలో భగవంతుండు చిక్కుకపోఁడను నార్యోక్తి నిజంబుసేయ నాఁటివలలోఁ దానే నిజస్వరూపంబుతోఁ జిక్కువడి ప్రత్యక్షుండై భక్తునిఁ గటాక్షించి ప్రమథాధిపత్యం బొసంగి కైలాసంబునకుఁ జేరిచిన నఖండసామ్రాజ్యం బను భవించుచుఁ బ్రమథగణసేవితుండై మనుచున్నాఁడో యట్టియుడి భక్త నయనారింజేరి బ్రతికెను దశశత భృత్యవర్గమునకు నేను దశశతతగభృత్యుండను.

(ఏకానినాథుని కథ)

విభూతిరుద్రాక్షధారులెల్లఱుఁ దనకు గురులింగంబుగా భావించుచు నేలాపురంబున రాజ్యమేలుచు నమితశక్తివంతుండై పరరాజులగెలిచి వారలవలనఁ గప్పంబులఁగొనుచు రాజులకెల్ల నుముక్కులోని ముల్లయియుండ నాతనిమీఁదికి నొకరాజు తనమంత్రినిఁ బార్వతీశశాసనధురీణుం జేసి మేనెల్ల భూతిఁ బ్రామి యుద్ధంబునకంప నాతనితోఁ దలపడి మొదలిభూతిఁ జూచి "నమశ్శివాయ" యని కత్తి నేలఁబడవైచి "శివశరణు శివశర"ణని వాదంబులపై బడిలేచి స్వామీ, దయచేసి పూజలఁగొనుం డన నాసచివుండట్లు కాదు నీవు మాకు శత్రుఁడవు నినుఁ దలఁదునుము మని మారాజనన్నంపె"నని కరవాలంబెత్తి నఱుకఁ దొడఁగెను నవసరంబున నాఖడ్గంబును పుష్పమాలయై మెడఁజుట్టుకొన హరశాసననిష్ఠాగరిష్ఠుఁడగు నేకానీశుఁడు నిజరూపంబున బొడసూపి మోక్షమొసఁగి కైలాసంబునకుం గొంచునేఁగిన యేకాదినాథునకు భృత్యానుభృత్యుఁడను.

చేదివల్లభునికథ

మఱియు నఖండశివభక్తిధురీణుండగు చేదివల్లభుండు రుద్రాక్షభసితమండనుండై రుద్రుండను భావంబున నట్టివారల మన్నించుచు పరభూపతులను భండనంబునఁ బోరిగొనుచుండ నొకదిన మేడులు పదముప్వుఱు బలవంతులగు శత్రుయోధులు జేసి వారల దేహంబులకు శివచిహ్నంబులగు రుద్రాక్షభస్మంబులలంది పంత వారుం గాంచి మించుభక్తిని శివభావంబున సాష్టాంగదండంబిడి వారందఱుఁ దమనిగూఢాయుధంబుల నాతనిం బొడువ దేహంబునఁ బొడమెడు రక్తంబున కెంతయుఁ జింతింపక నిశ్చలమానసంబున వారల నిజగురుజంగమరూపులుగా నెంచి మఱి మఱి మ్రొక్కుచుండ ఖండశశిమండనుండు సాక్షాత్కరించి మోక్షం బొసంగి యక్షయపదలింగలకాలము నిలిపినట్టి చేదివల్లభునకు నూడిగంబులుసేయు నసంఖ్యాకదాసగణంబులలోఁ గడపటివాఁడను

కరయూరిచోడునికథ

శంభుచిహ్నంబులం దాల్చినవారిని శంభుస్వరూపులుగాఁ గైకొనుచు నరఘరారమణులపైఁ దనసేనలనంప వారు వారలఁ గెల్చి పోరులో నీల్గినవారి శిరములు ముప్పదిబండ్లఁ గొనిరాఁగ నందునొక బుత్తడిగుల రక్తసిక్తమై యూసవాలుపట్టి సలవిగాని కీలింగనుపట్ట నట్టిదుర్నిరీక్ష్యంబగు ప్రధానాంగంబునకుఁ దనతలను మెఱుఁగువెట్టెదనని తలఁదఱుఁగుకొని దానిపై శివార్పితముగా నుంచిన వానిసాహసంబునకు మెచ్చి పచ్చవిల్తుని సూఁడు నిజరూపమున నచట నావిర్భవించి శాశ్వతపదవికిఁ గొంపోయిన భక్తవర్యుండగు కరయూరిచోడునకు నూడిగంబులుసేయు నధమాధముండనగు గోలుపుకాఁడను.

కలియంబినయనారుకథ

తనపనివాండ్రలో నొకఁడు తన్నుకను మొఱఁగి పాఱిపోయి లింగధారియై జంగమభక్తులం గూడి యేతెరవారలనందఱి కష్యాద్యుపచా

రంబులు సలుపుతఱి వారలఁగోసివాఁడగు నిజపరిచారకునికి సైతము లింగధారణామాత్రమున శివస్వరూపింగా భావించి కాళ్లుగడుగ నీరువ్రా యుదనవారలు «వీనిమీఁదెఱుఁగరాని వీఁడుమనచేతనపుబనివాఁడు. వీని కాళ్లుగడుగవ"ద్దని నీరువ్రాయుటమానినఁ జూనినఁగని శివునకు నర్ఘ్యం బిచ్చుచుఁడు నీయండజయూన వానిబరిహరించుచున్నది ఇట్టియపచారంబు లుసేసిన యూసతి నెట్లుచేకొందునని దానిచేతులుఖండించెను. నీశ్వరుండు సాక్షాత్కరించి తెగినహస్తములవనికి యతులోకంబునకే భక్తవరు నిఁగొంపోయెనో ఆ కిలియారంబవయునారికి నౌకరులగువారికి నేను నౌకరును.

ఇక వదాండికథ.

ఏమహాభక్తుఁడు జంగములపూజ నిష్ఠతోఁ నోనరించుచుం డ నాతనిభక్తి నరయుఁగోరి గౌరీపతి జంగమరూపంబున వచ్చి పూజ లు గొని గోచియుబొంతయు నిచ్చియుఁ భద్రపఱచుకొని యుంచుము. నేనిప్పుడంగడికిం బోయివచ్చితీసుకొనియెదనని యొప్పించి గడియతాళి గోచియుబొంతయు మాయనుసేసి తిరుగనుదెంచి «నాదీనాగోచిపాత యును నాబొంతయునాకి"మ్మనఁ బెట్టియయుంటుభద్రపఱచిన వానిం దీయఁబోయి చుండుంగానక యిల్లెల్లవెదకి యెచ్చటగానక తొల్లింటి గోచిపాతకును బొంతకును వానియెత్తు బంగరునొసంగెదనని యొడఁబ ఱచి యొక్కత్రాసు దెప్పించి యదివిజయించి బంగారముఁ దూచనారం భించిన గోచిపాతబొంతలే బరువెక్కుడగుచుఁ దనపసిడిసొమ్ములు మల కవడుచుండుటఁగని పెద్దకాలావేయించి యందుఁదూచుచుఁ డనింటను న్న నగలునాణెములు వస్తువులు సమస్తంబువెట్టినను సామగ్రిపహించి నభాగమెపైకివేచుచుండుట యూకాలాపైఁ దానెక్కఁగ నీశ్వరుండు నిజరూపంబుసూపి యాయఁబడిన మోక్షంబుఁ గొల్లగొనెనో య ట్టియుడువదాండికి నడెలొందాసుండను.

దంగుళిమారయ్యకథ

సకలసంపదలు జంగమభక్తుల కొసంగుచుండెడు వేదస్థుడైన నుశక్తి కాలంచె నట్లనెడుపుచున్న నీశుండు భక్తివరయవచ్చి యర్థరాత్రం బున వాడలో విడిచి యొడలెల్ల వణకుచుండె నొకపాకను చేకిని చి మంటలు సేసి చలిపెట్టిన నాకలి యువ్వుచున్న దప్పుడు యింటబియ్యము లేమిం దొలిరేయి విత్తనపిత్తులు వెతికితెచ్చి వెచ్చచేసి దంపిబియ్యము నుశుభ్రముగు గాంగడిని పాకమొసంగి చూచుటే పరమేశ్వరుండు నిజరూపంబు న ప్రత్యక్షమై యాకమొదనికొసంగనట్టి దంగుళిమారునకు ననుంగు బంటను.

గణపాలునికథ

తనపరిపాలనలో నెవండును భవియుండకూడదు అందఱును లింగసంగత దేహులు గావలెను. మొదలటొ ధింతము వినకున్న నాచె సృష్టిక్రమము తెలుపుదము ఆదిగాకున్న శాస్త్రములు గిసపర్చెదము. అట్లుశికి వినకున్న వలసినఫలము త్తము దానికిలొంగకున్న జరిపింతము. ఎన్నిచేసినను వినక లింగధారి కాకున్న మిడకొండల పట్టనేయుటయే యను నిశ్చయించి రాజ్యమంతటిలి జనులంపెదని లింగుల జేయుచున్న యారా జా నివ్వటరికొంతమంది యీతుండొ వెలుకొలువేషంబున ఒకనాడం చి రాజద్వారంబునొసకరిగ ప్రభువా! నేనుతిస్తుబాకిలేదు కిట్టము లుగానుకలు నాతాహాత్తుకు డిగి లలిచ్చుచున్నాను బకాయలేదు హాలునాలుస బాకిలేదు నావంతు వెట్టిగొట్టములవిధవిహితముగాం జేయు చున్నాను ఇట్టినన్ను మీ యుద్యోగులిలకొ యంతడివెట్టుచుండురు విచా రించి న్యాయమొసంగుడు, దేవరా యని బహువినయముతో మొఱవెట్టు కొను రైతు గని "ఓరీ! వాకిటంగావలివాడుండంగా వారలంగనుం భ్రామినీవిట్లు కెటులనరుదెంచితివి. ని భవులుమాలోనికి రాంగూడదు నీస్థితిగతులువివారించి నీకుసదన్యాయము సేతుగాని తక్షణముపోయి లింగధారివై రావలయు"ననవుడు "దేవా! మాకిలవాటులేదు. మావంగి

డమున నెన్నఁడును లింగధారులు లేరు నేనెట్టుల లింగసంగతి దేహుండఁ గాఁగలను? నాకది రుచింపకున్న" దిన "నీకు వలసినంత ధనమిత్తునట్లు సేయుము" అనుటయు "అది నాకక్కఱలేదన" నీకు వలసినంత ధనమిత్తునట్లు సేయుము" అనుటయు "అది నాకక్కఱ లేదన "నీతలఁ దునిమెద" నని కత్తి దూసి తెగవైచు నవసరమునఁ గత్తి వేటు మెడపై బడియుఁ బడని యెడ నీశ్వరుండు నిజరూపంబునఁ బొడసూపి "యోయీ! నీకుఁగావలసిన వరంబుల వేఁడుమిచ్చెద" నన "దేవా! నీవరంబులు నే నొల్ల తొల్లియే నెలమ కాపురూపమున నేతెంచితివి యారూపంబున నె లింగంబు మెడ గట్టుకొని వచ్చినఁగాని నీమోము నేఁజూడ" నని తక్షణము శివకాపును లింగధారిగా నొనరించిన గణపాలునకు నధముభృత్యుండను

కుమ్మరిగుండయ్య కథ.

మఱియుఁ బెనుబెట్టయను పురంబునఁ గుమ్మరిగుండయ్య యను భక్తుఁ డొకఁడు గలఁడు. అతండు సంతతశివదీక్షామతియు జంగమార్చనాలాలసుండునై యొకనాఁడు శివాలయంబున కేఁగి యందునీశ్వరుని సేవించి తిరిగియింటికిఁబోవు నవసరంబున నొకవేశ్య యన్నముదిని కంచము ద్రొలిచి గిరగిరఁద్రిప్పి యానీరు తాసరుగుమీఁద నిల్చి పైకిఁబారఁజిమ్ముటయు నాయెంగిలినీరు తనపైఁబడకుండఁ జేసికొనుటకుఁ జీఁకటిరాత్రియగుటచేఁ దప్పించుకోలేక "శివశివ" యని భగవన్నామస్మరణ మొనర్చుచుఁ బోవుచున్న యాతని గుండయ్యఁగా నెఱిఁగి లోనికిం గొంపోయి సుగంధనూనెలఁదలయంటి పన్నీటజలకమార్చి కర్పూరతాంబూలంబు విడెమొసంగి యుపచారములు సెప్పుకొని పంపుటయు నాతండింటికిజని భార్యతద్వర్తనం బెఱుంగనిదై సను దనవంటి గంధంబువలన నాతనికి వేశ్యాలంపటము గలిఁగెనని యోచించి తన్నుస్పర్శింపవద్దన నామెతో సరసోక్తులాడుచు వేశ్యచేసినతప్పును దానికై యది సేసిన యభ్యంగనమును నాయకు నివేదించి కొంగుబట్టఁబోవ "నన్ను ముట్టవద్దు నీకును

నాకునింతటితోసరి'' యని మిట్టనీయకుండుటయు శివుండు జంగమవే షంబున నాతనియిల్సేరి పూజకుఁగైకొని తనచేతికమండలు నాతనిచే తికిచ్చి "యిదిభద్రపఱచి యుంచుమా నేనుమఱలివచ్చి పుచ్చుకొని యెద'' నని చెప్పిపోయి యాకొప్పెరమాయఁజేసి మరికొంతసేపటికి వచ్చి నాపాత్రినాకిమ్మనియడుగ గుండయ్య, దానిదాచిపెట్టిన పెట్టియ దీసిచూడ నదికనఁబడలేదు భార్యనడుగ నామెయు నేనెరుఁగననియె. అంత నామాయజంగము "మీభార్యాభర్తలిరువురు నేకమయి నాకొప్పెర నపహరించి యేమియునెరుఁగనివారివలె నటించుచున్నారా? ఇదే నాకమండలువు నీకుణము నాకొప్పింపలేని మిమ్మునను తగవునకు రచ్చకీడ్చెద. కాదేని, మీ రుభయులు చెరువుకోమునిఁగి స్నానముచేసి భార్యశిరంబుపై భర్తయు భర్తభుజంబుపై భార్యయుఁ జేతులుంచి యాకొప్పెర మీరుదాచలేదనియు నెటులమాయమైనదో మీరునిజముగా నెఱుంగరనియుఁ బ్రమాణముచేసి చెప్పవలెననుటయు నాంధూనరులు "స్వామీ' నేఁడొండుప్రమాణముసేయుమాని కొండొరుల శరీరంబులు దాకను నేఁటికెనిమిదిపదులు సంవత్సరములనుంచి మేము భార్యాభర్తలమయు నొకరినొకరుఁ దాకక పరస్పర సంభాషణములే గాని స్పర్శలేకయే గాపురముసేయుచుంటి "మనమాయ జంగముకొను వప్రయాణంబులు నాకుఁబనిలేదు. మీకిష్టమున్న దేని నేఁగోరినశపథం బుఁ జేయుఁడు లేనిచో మిమ్ము రాజదండనంబున కొడంబఱతు'' అని యామొకలగు ననేకమాటలుచెప్ప వారలశపథంబున కొడంబడిచి మడుగున బుడకలిడువాయుఁజేసి మొండొరులు శుద్ధజలంబులవార్చి 'స్వామీ! మేము నిర్దోషులము మమ్ము నీజంగమదేవర నమ్మునటుల నీవెసాక్షివి. దక్షయజ్ఞవినాశనా! పాపనాశనా! సాంబసదాశివా! "యని యొకరిశిరంబుపై నొకరుహస్తంబుపై నొకరియరచేయియుంచి పరస్పర స్పర్శనంబులు శేసికొనుటయు నాకపటజంగమదేవర తక్షణమేయదృశ్యుండై

నిజశివస్వరూపంబున దాక్షాయణీదేవీ సమాశ్రిత వామభాగంబుతోను గంగాతరంగిణీ సమలంకృత జటాజూటంబుతోడను, దండశూకభూషణంబులతోడను, నీలనేత్రంబుతోడను, వృషభారూఢుండై, ప్రమథరుద్రగణంబులతో వాగీశలక్ష్మీశాదులతోడను సాక్షాత్కరించి గుండయ్యా! యెనుబదిసంవత్సరము లేకనిష్ఠగా జరిపిన మీదంపతుల బ్రహ్మచర్యవ్రతంబునకు నేఁ దనిసితిని మీరిద్దఱుసరిముదుసలులైతిరి మీరిపుడె నేఁ గరుణయావనంబు మఱలఁ బ్రసాదించితిని. మీరు త్రిదశవయస్కులరై త్రిదశుల భంగి యీలోకంబున మఱియెనుబదియబ్దంబులు యిష్టసుఖగోష్ఠి బరస్పర సరససల్లాపసంభోగాద్యాచరణంబులఁ బరమసుఖంబనుభవించి యాపైని మీరెప్పుడు నాలోకంబునకు రావలెనను కోరికగలుగునప్పుడు నన్నుస్మరింపుఁడు మీకువిమానంబు నంపెదను దానిపై నారోహించి వచ్చినా ప్రమథగణంబులతోఁ గలసిమెలసి వారలకధీశులరై యుండుఁడని యనుగ్రహించె నమ్మృడుం డెమ్మెయి నట్టి మహిమాఢ్యు కు భృత్యాగ్రణియుండెను.

పూసలనయనారి కథ

విక్రమచోళుండు బంగారులింగంబును బానువట్టంబును జేయించి శివాలయమునఁ బ్రతిష్ఠించుట గాంచి తానునిజదేహాలయంబున నాత్మలింగంబును బ్రతిష్ఠించి మనఃపూజలుగావించి యీశ్వరప్రసాదంబు నొందిన పూసలనయనారికి దాననుదాసుండను

మఱియు రాజ్యమునొల్లక జడలుదాల్చి పరమయోగియై మోక్షమొందిన తిరువాలునిబంటను తిరునావకరుశుని నారాధించి యాతని కరుణచే నీశ్వరుని యథాస్వరూపంబెఱిఁగి సేవించిన తిరుకురుపికి బంటుబంటను రోహిణియు దానువనాయాసంబునఁ బురహరప్రసాదంబు వడసిన తిరుప్పూరితిరుమూలదేవునికి భృత్యుఁడను సంతతభక్తపరాధీనమానసుండై వారలసేవయె ప్రధానవృత్తిగాఁ గలిగి మెలఁగిన చిరు

పులిదాసునకు దాసానుదాసుండను దీనముఖంబునఁ దనకొకసమయం బుని శివుఁడు లింగరూపంబునఁ గనఁబడిన సతిమెత్తింగి యాలింగమూర్తినిఁ జేతనిడుకొని యౌదార్యమాటలాడిన చిరుతనయనారికిం బాదసేవకులలో నధమగణ్యుఁడను ఇప్పటికిఁ గనుపించిన భక్తులవశపార్శ్వపు భక్తులిండ్లఁ బనులుసేయు వారికిఁబని సేయు నౌకరునేన వర్తమానభక్తులకుఁ గైంకర్యంబులుసేయు గింకరులకుఁ గింకరుండ ఇంకముందు శివభక్తులై పుట్టఁగలుఁగు భాగ్యంబుగలవారియింట నొంటరిబంటనై యుండఁగలవాడను ఈతీరున ననేకప్రకారముల భక్తులచరితంబులు పాడుచు నడుగడుగునఁ బడిబడిదండంబులిడుచు సాష్టాంగంబుగాఁ బొర్లుదండంబులుపెట్టుచు మఱియు దీనస్వరంబున “మీభక్తుఁడ, రిక్తుఁడ, మీదాసానుదాసుండ, మీసేవకాధముండ, మీయడిమెడదాసుండను, నాన్యథాశరణుండ, మీరేనాదిక్కు నన్నుఁగావరే, దీనదయాపరులారా శివభక్తచూడామణులారా,” యనియఱచుచుఁ దనవెంటం బంచశతదనుండు పొంచిపొంచియరుదేర భక్తవరులాతనింగాంచి వెంటవచ్చు నీలకంఠుం బరికించి నమస్కృతులొనరించి యాతనింగాంచి తమలోఁ జేర్చుకొనిన వారలతో నీశ్వరుండు “మీరుమండని భక్తికి మెచ్చి సాహసంబునఁ జన్మావేశ వెట్టినందుకు మునమూని య దక్షైలాంబునకుఁ గొనిపోయెను కనుక బసవదండాధీశా! భక్తులకుగర్వము తప్పానో కాదో నీవే సెప్పుమని పూర్వభక్తుల చిత్రచరిత్రకథ నమిషంబున బసవేశ్వరులకు గొన్నినీతు లుపదేశించి యాతనికిఁగలిఁగిన గర్వంబు బెడఁబాపి, వచ్చిన భక్తులకు మణిసుమధనరాను లొనంగి వీడుకొల్పిన బసవన్న పాదాక్రాంతుండై వీడ్కొని భక్తజనసమేతంబుగా నిజగృహంబునకేఁగి సుఖంబుండె

బిజ్జలరాజును పురజనులు నాతండు కేవలము మంచుమలయల్లుండుగాని సామాన్యమనుజుఁడు గాఁడని శిరంబులువంచి హస్తంబుల

మోడ్చి దండంబులవెట్టి తమతమ నికేతనములకరిగిరి. మాచయ్య తన భక్తిమార్గంబునకుఁ దానేఁగెను. ఈమడివాలు మాచయ్యకథ భక్తితో జదివెడువారును విన్నవారు నొరులకుఁ జెప్పువారును మాచయ్యవంటి ప్రభావముగల భక్తులై ధరలో ననేకవిధములగు సుఖంబు లనుభవించి యంతంబునఁ గైలాసంబుం జూఱఁగొందురు.

బసవపురాణము.

పంచమాశ్వాసము

కిన్నరబ్రహ్మయ్యకథ

పుడమిపడతికి మెసరతసదండలోని కొలికిపూసవలె నందగించెడి పేరూరను నొకపురవరమున కిన్నరబ్రహ్మయ్య యను నామంబునఁ బరఁగుచుండెడు భక్తుఁడొకఁడుగలఁడు. అతఁడుపూర్వశైవుఁడు. భూతదయగలవాఁడు లౌకికవృత్తులనేకములు నేర్చినవాఁడు లోకపూజ్యుఁడు లోకవంద్యుఁడు. అఘటనఘటనాపటిష్ఠుఁడు భక్తపరతంత్రుఁడు లింగసంగతదేహుఁడు శివభక్తాగ్రేసరుఁడు బహువిధవృత్తులఁ దానార్జించిన ధనమంతయు భక్తాయత్తంబుసేయుచుండును ఇట్లుభక్తపరత్యాగము కొఱకుధనముసంపాదించు చు నతండొకనాఁడు కిన్నరమీటుచు రాగంబు పాడుచుండఁ గిన్నరనారదాదిగాయకు లటకేఁగి యాసంగీతమాధుర్యమున నోలలాడుచుండఁ ఖండేందుమౌళియు నాతనిగీతగానంబునకలరి బ్రహ్మయ్య నాదబ్రహ్మములయబ్రహ్మము రాగబ్రహ్మము దానయై యొప్పునని యప్పరమేశ్వరుండు దినదినమాతనికి నొకమాడయు నొక చిన్నంబునొకపాతికయు నిచ్చుచుండును ఈశ్వరునివలనఁ గొనుధనమును సైతముభక్తులకే వినియోగపరచుచు నిత్యము జంగమపూజయొక్క విధికృత్యముగా నిర్ణయించుకొని యాతండుకాలంబు గడపుచుండ బసవేశ్వరుల భక్తివాసనలు సర్వదిగంతరాళముల వ్యాపించి మించుచుండుట గాంచి బసవనాయకుని దర్శనముసేయవలెనను కుతూహలంబున బిజ్జలరాజు నేలుబడిఁ బ్రధాననగరంబగు కళ్యాణపురంబునకరిగె. అట్లతని రాక

యూంతకుముందె బసవేశ్వరులు తమలింగమూర్తియందు నిత్యశివార్చనావిధానమునఁగనుఁగొని తాఁగనినయట్లు తన్నుఁగానవచ్చిన కిన్నెరబ్రహ్మయ్యకుఁ గతిపయపదంబు లెదురేఁగి సాష్టాంగవందనం బాచరించి యర్ఘ్యపాద్యాదివిధులఁ బూజించి యాతనిపాదోదకంబు శిరస్సునఁజల్లుకొని బిల్వప్రసాదం బందుకొని కర్ణోపరిభాగంబున ధరియించి గృహంబునకుఁ దోతెచ్చి షడ్రసోపేతభోజనంబునఁ దృప్తునింజేసి తత్త్వచింతలు సేయుచు నిద్దఱుండిరి. ఇట్లుయిద్దఱుఁ దద్దయుఁ బెద్దతెకెఁబున సన్నగరింబున నెకొనియున్న త్రిపురాంతకేశ్వరు నాలయంబునకరిగి, యందుఁ గిన్నెర బ్రహ్మయ్యమాత్రము గొంతతడవు మృడభక్తజనగోష్ఠి నుండఁగోరి బసవేశ్వరుల వీడుకొలిపి గోపురద్వారంబున భక్తగోష్ఠిని బ్రహ్మయ యుండునవసరమున నొకవిటుఁడు పండుగనెపంబునఁ దనవేశ్యకు సమర్పింప నొక కండక్రొవ్విగల పెద్ద గొఱ్ఱపోతును వెలకుఁగొని దానిమెడనొక త్రాడుఁగట్టి వీధిఁగొనిపోవుచుండ నాలయసమీపప్రాంతమున వచ్చునంతలో నామెండమేకకు మిండఁడుగట్టినత్రాడుఁ దెగి యది తప్పించుకొని యాలయంబులోని కరిగి గర్భకోవెలమఱుగున డాఁగియుండెను దాని బట్టి నావిటుఁడును, తోఁడెకసనుచు గుడిలోని కరుగఁ గిన్నెరబ్రహ్మయ్య వాని గని మృదువచనముల నిట్లనియె — “నాయనా! ఇఁకలోనికిరాక యిచట నేనిలుపుము నీబారిఁబడిన యీపోతులు దైవవశంబునఁదప్పి యీ మహేశ్వరనాలయంబుఁ బ్రాణభయంబున మాశరణుసొచ్చెను. గాన దీనిఁజంపుట నీకున్యాయముగాదు. ఎంతమూర్ఖుఁడైనను శరణన్నవానిఁగాచును గాని విడువఁడు అట్టిస్థితిలో పశుపతిభక్తులు తమ్ముశరణంబునొందిన పశువిశసనంబునకొర్తురే? నేనీనిఁ జంపనియను నీకువలయునేని. గొఱ్ఱెయో గొప్పయో నీగాత్రవిలువ మాచేఁగొనిపొమ్ము ఇదియ మానిశ్చయ” మని పానిఁబోనని నెను అంతవాఁడు పకపకనవ్వి “క్రొవ్విన గొఱియపోతును పండుగ

వేఁటకై రొక్కముచ్చి గొనితెచ్చి దానింబోవిడుతునే? గుడి జొచ్చినను, మడిఁజొచ్చినను విడుచువాడనుగాను నాగొఱ్ఱెను నాకిమ్మని జాగు సేసిన నాబోగిని కోపించువను భయమున నెంతప్రేలినను దాని బ్రహ్మయ్య విడువకుండెను. అంతనావిభుఁడు దివ్యమనంబున నిట్లని వితర్కించె— "ఈదాసుఁడు దీనివిడువఁడు వృథా విళంబమునాకేల? దీని కితఁడిచ్చిన వెలఁబెట్టి మఱియొక మంచిక్రొవ్విన గొఱియనుఁ గొనిపోయి యూతెరవకొప్పించి దానిప్రసాదంబువడసెద నీతనివలన మిగులధనంబు గొనియెద" నని మిగులకోపంబునఁ బోవువానివలె బోవనుంకించు వానింబిలిచి తట్టివేయిమాడలు దెప్పించి యిప్పించి యూచొప్పునఁ బంపివేసెను. వాఁడును మఱియొక మంచిగొఱ్ఱెనుగొని సానియింటికింగొంపోయి 'నాయికామణీ! యిదిగోనూఁడుము నీనిమిత్తమెంతమంచి పొట్టేలునుఁ దెచ్చితినో దీనివేఁటగ్రాఁగొని పండుగఁగావించి దానిమాంసంబున సుఖభోజనము సేసి యూపైననాకు నీభోగభోజనము వెట్టించుము" అని మంచిమాటలాడుచున్న వానికినామె' ఓరీ, నీగుండతనముసాలును నలుగురిలో నగుబాటు నీకును నాకునుఁ జేకూరెను. తొలుతఁగొన్న వన్నెగల ఒలిపిన వెలగల వేటఁ మ్ముకొని యల్పక్రయమునకు విధిలేక కొన్నదీనిం దెచ్చి నామొగంబునఁ బాఱవైచితివా? నీతోటివిటులు నీ మోలమిగని నవ్వుచున్నారు. నాతోటివెలబోటులు నన్నుఁగని నీవంటిమధనమవిటునిఁ జేపట్టినందుకు నవ్వుచున్నారు గనుక నీచేతనైనఁ వాలునోటిలగటనె గొనిరమ్ము కాదేని నాతోవనెపోమ్ము మఱిరావద్దు నేటితో నీకును నాకునుసరి. మఱిపొత్తులేదు పోపొమ్మని మెడబట్టిగెంటెను వెలయాలిపొత్తు కలకాలముండునని నమ్మినవాఁడు మూఢుఁడుగాని యింగితజ్ఞుఁడుగాఁడు బుద్ధిదప్పియుఁబగు ప్రాయంబు నాపాయంబని కాయంబుసతమని మదవతులవలపులలోఁ బడిన మిలమిలలాడెడి గంధమీన బులుగాదె. రోయింతుల పంతంబులు నెఱవేర్చువా

రుఅట్లు యీచొప్పఁడు తెనాశంబునకే మఱలి యాగుడికిఁబోయి గో
త్రంబట్టఁబోవ బ్రాహ్మణుఁగని "యోగీ! దానిఁబట్టకుము అది గోత్రపో
తుగాదు వెలచూడలు సెల్లినపుడే యదివృషభంబై యంబాపతివాహ
నంబైనది ముట్టకుముట్టకు" మని యడ్డువడ నాబోవుడు వాలువెతికి
బ్రాహ్మణుని నలుకనుఱుకు సమయంబున నాయనయుఁ దనచేతికరవా
లమున వానితలదునిమె నదియు నీశ్వరునిగుడి వెనుకప్రక్కఁ బడియె
అప్పుడచట నున్న యాబోపుని చుట్టములు మిగులదుఃఖించి రాజుపాలికిం
బోయి "దేవా! యిదేమివింత మనపురంబున శివభక్తులు పెచ్చుమీ
తిమయిచ్చవచ్చినట్టుల పురజనంబుల నాశంబు నొందించుచున్నవారు.
వారల బారిఁబడి మేము బ్రతుకఁజాలము వారలనె పురిలోనుండనిచ్చు
మమ్మెటకన్నఁ బొమ్మన్నఁబోదు" మని మొఱవెట్టుకొనిరి. బిజ్జలరాజు
మిగులఁగోపించి బసవేశ్వరుల పాలికరిగి "బసవమంత్రీ! మీహరభక్తుల
చరితంబులు విన మాకు వెక్కసంబగుచున్నది. వారు హింసాదూరులని
దయాపారులని సన్మార్గసంచారులని విందు నేఁడది చోద్యంబయ్యె
మనశివాలయమున నొకభక్తుఁడు గోత్రపోతునకై పోయి యొ నితలము
నిమెనఁట సంసారులప్రసంగంబు తనకేల? ఇట్టి యాగడములు మీకే
దగును. తొల్లింటి భక్తులమార్గములు నిట్లేయున్నవి. ఒకఁడు బాలునిఁ
జంపె. మఱియొకఁడు శివలింగమును గాలఁదన్నెను. ఇంకొకఁడు తండ్రి
నిఁ జంపెను వేఱొకఁడు మాంసపుకండలు తినఁబెట్టెను వెండియునొ
కండు తనయాలినిచ్చెను ఇట్లెందఱో క్రూరకృత్యంబులు సలిపి యవి
యెల్ల భక్తికృత్యంబులందురు. ఇతరుల ధర్మంబు లధర్మంబులందురు.
మీయధర్మముల ధర్మంబులందురు. మీభక్తిమర్మంబులు మీకే తెలు
సును ఇట్టిమారున్నచోట మావంటి రాజులు ప్రజాపరిపాలనంబు సేయ
వెఱతురు కాన నికమీఁద మీరే రాజ్యమేలుఁడు. మేమెటకేనింబోదు"
మనెను. బసవేశ్వరుల వారదివిని "రాజా! దేవరవార ట్లనఁదగునా?

శివభక్తులన్న నంతమొరకులా? వారివంటి భూతదయాపరులు మతిలేరు ఏవినవారు ముందువెనుకల నారయక భక్తుల నిట్లు తూలనాడఁదగునా? ఎవ్వరేరిది సెప్పినను వినఁజెల్లును గాని విన్నంతమాత్రమున నమ్మఁ గూడదు అట్లు నమ్మ యాపన్నాకారము నడుచుపుడమితేఁ డెద్దినననఁగొట్టంబునం గట్టుమన్నవానిపాటవాఁడు. శివభక్తునకును బాపునికిని గాటియువిష యంబునఁ బ్రవర్తివికలహ కారణమును విచారించి ముందెవరియందు దోషమున్నదో వారలశిక్షింపవలెను. మంత్రులనంపి యాకారణమా రసిరమ్మని యానతిందు తొలితప్పుసేసిన గుండఁగీఁడును దండితము. ఇంతకు నట్టివాఁడె తనతప్పునకుఁ దగినదండమును దానె బొందియుం డెను ఇఁక మనము శిక్షింపనవసరమేలే" దనవుడు బిజ్జలేశ్వరుఁడు "మంచిది. కానిమ్ము ఇప్పుడె మంత్రులమూలమున సర్వంబునిర్వహిం చెద" నని యమాత్యులనల్వురఁ రావించి యాలయంబునకేఁగి వేఁగుల వారిచందంబునఁ దొల్త గొంతవిచారించి పిమ్మట శివభక్తునిగోటియు కరాదు గొనిరండని పంపెను వారునుశివాలయమునకేఁగి యచటిజనం బుఁను రహస్యప్రకారంబునఁ గిన్నెర బ్రహ్మయ్య భక్తవికారంబుగొం త యరసి యామీఁద నాతనియొద్దకుంబోయి నమస్కరించి "భక్తవ రా! ఏమియీవింత. భూలోకమున శివభక్తుల హింసాపరులనియెడి కీర్తి బొందియున్నచో నేఁడు మీరుమాబొప్పనిఁ బొటులునకుఁగాను నంపితి రని యపవాదప లగుచున్నారు దీని నిజానిజములు మీనోటనె వినిర మ్మని యిమ్మహీపాలుఁడు మమ్మంపె. శీఘ్రంబసెలవిండు. పోయివ చ్చెద" మని విన్నవించిరి బ్రహ్మయ్యభక్తుఁడును "శివశివా" యని చెవులుమూసికొని కన్నులరమోడ్చి భగవద్ధ్యానంబుఁగిలించి "రాజమం త్రులారా! వినుండు. నేనీయాలయంబున హరకైంకర్యము సేసికొనుచు న్నకాలమున నీబొప్పవిటుఁడు దనల౦జకుఁగాను పండుగవేటకై యొకమం చిబలిసిన మేండపోతునుగొని మెడకుఁద్రాడుగట్టి యీడ్చుకొనిపోవు

చుండ గాలవశంబునఁ ద్రాడు తెగి యాగొఱియతల నఱకఁబడు నపా యంబుఁ దప్పించుకొని యుపాయంబునఁ గపాలపాణి యాలయంబుసొ చ్చినఁదద్భక్తులు తన్నుఁగాతురని యెఱిఁగినదానివలె గుడిసొచ్చి వెను కప్రక్కను డాఁగియుండెను. ఇటుఁడును దానింబట్ట మిట్టిపడుచు గట్టి పట్టుదలతోఁ బట్టఁబోవుచుండ నేగిన "ఓయయ్యా! యిది దేవాలయ ము. భగవద్భక్తులున్నచోటు భక్తులు భూతదయాపరులు పిపీలికాది బ్రహ్మపర్యంతముఁ బ్రతిజీవికిఁ దనజీవమందాశ సమానము నిన్నెనఁ జేని నఱుకఁబోవునపుడు నీవుదప్పించుకొని పాఱిపోవుటకుఁ బ్రయత్నిం పవా? అట్లనే నీతగఱును నీవుదన్నుఁజంపుటకుఁ గొనిపోవుచుంటి వని యెఱిఁగినదివోలె నిటవచ్చి మాశరణుసొచ్చినది. మేముదీని విడువము వల సినంతధనమిచ్చెదముకొనిపొ"మ్మంటిమి వాఁడునుమాపట్టుదలసూచి ఇక వీరె తసొమ్మయిన నిచ్చితీరుదురుగాని గొఱ్ఱెను విడువరని నిశ్చయించుకొ నిమాచే నేయిమాడలుగొని దీనివిడచిపోయెను మఱికొంత సేపటికి నీవు ఆలి వచ్చిమాతోఁ బ్రసంగింపకయె గొఱ్ఱెంబట్టఁబరుగెత్తి పట్టునప్పటికి మేము గని యిదియేమిరా, యయ్యా, నీయాగడము "ముండయమూటయు దక్కె" నన్నలోకోక్తి వింటివా, ధనమునుగొఱ్ఱెనుగూడ దక్కించుకొనియె దవా? ఇఁకనీవు ధనమువాఁడవుగాని ఘాటులువాఁడవుగావు మేముదీని వెల నీకొసగినతక్షణమె దీనినిలింగసంగతంబు గావించితిమి చూడుము దానిమొడలనున్న శివచిహ్నంబులు వానింగనియు నీవుఁబట్టభయము లేక చేతులెట్లాడినవి అదియుఁగాక మీఁద నీశ్వరునివృషభవాహనంబుగాని నిజముగాగొఱియగాదు కనుక నీకుజీవమందాశయున్న దానివిడిచి పొమ్మంటిమి వాఁడునిప్పుద్రొక్కినకోఁతివలె మండిపడుచు నోటిలోని కత్తిబైఁకిఁదీసి నన్నేయఁబోవుటయుఁ బ్రతిజీవునకు నాత్మరక్షణంబు ప్ర ధానకర్తవ్యంబుగావున నేనునునాకత్తి నెత్తి యొక్కవేటున శిరఃకళేబ రంబుల వేఱుసేసి నాతనువునేను గాపాడుకొంటిని ఆశిరంబును దేవా

లయమునకుఁ బృష్ఠభాగమునందుఁ జేయుచున్నది మీరు పోయి గనివచ్చి తొలిత ప్పెవరిదో తెలిసికొని మీ యినునకెఱింగింపుఁడు. వానికి నాకును వేఱునాథులు లేరు. మీరు నమ్మకేని నా నిజంబు మీకుఁ బ్రత్యక్షగోచరంబు గుటకుఁ గాను త్రిపురాంతకు చేత నె పలికించెద'' నని యమలు సెప్పెను. అమాత్యులు జరిగినప్రసంగమును మహీపతికెఱింగింప భూజానియును నాశ్చర్యంబునొంది "యేమీ! తాఁ జేసినపని సేయుటయే గాక దేవుని చే బలికించి తనమాట నిలుపుకొనునా? కానిమ్మదియుఁ జూతము. రమ్మని మంత్రివర్గంబు తోడను బురజనంబుతోడను జనినిలుచున్నతఱి వారలతో నేఁగిన బసవేశ్వరులు కిన్నరబ్రహ్మయ్యకు నమస్కరించి చేతులు జోడించి యిట్లని స్తుతించెను శృంగారులకెల్ల శృంగారకుఁడును విరాగులకు విరాగిగను భక్తులకు భక్తుఁడుగను, దేవతలకు దేవుఁడుగను సత్త్వులకు సత్త్వి గాను రాజసులకు రజోవంతుఁడుగాను తామసులకు తమఃప్రధానుఁడుగను దీనులకు దీనుఁడుగాను ధనికులకు ధని గను బేదలకుఁ బేదవాఁడుగను సల్పులకల్పుఁడుగా మహాత్ములకుఁ మహాత్ముఁడుగా సజ్జనులకు సజ్జనుఁడుగా దుర్జనులకు దుర్జనుఁడుగా దొంగకు దొంగగాను సంసారికి సాంసారిగా నగుపడుచుఁ బ్రత్యక్షదైవంబలై యున్న యో కిన్నరబ్రహ్మయా! భూలోకహరా సీకు నమస్కారము

తొల్లి యొకభక్తుఁడు శివరాత్రినాఁడు పరాకున నిటియింటికిఁబోయి లింగోద్భవకాలమున దాని కుచపీడనంబునకుఁ దలఁకొనుదన చేతులనందొక దానినంటి యప్పటికి శివరాత్రి స్ఫురణకు రాఁగా 'హరాహరా' యని యూఁదుకగలుచుకొని మనంబు శివపరంబుగాఁగా నామెకుచంబునే లింగముగా భావించి హరహరమహాదేవశంభో' యని కేకవైవ 'నో'యని యొకనాదము ప్రతిధ్వనిఁ బలికింప లేదా? చీమయందు భగవంతుఁడున్నాఁడా? దినమునకెన్ని మనకాలిక్రిందఁబడి మడియుచున్నవని సోదా చూచుట కొకచీమను బట్టి పిడికిటఁ మూసి "యో శంకర! పాపభయంకర!

భక్తసుఖంకర!" యని యొకపిలుపుపిలువ "నోయి" యని వానిచెవి యొద్ద నుంచఁబడిన పిడికిఁటిలోని చీమనుండి ప్రతిధ్వనివినఁబడలేదా? మఱియు బాపూరి బ్రహ్మయ్యభక్తుఁడు జొన్నలరాశియందుభగవంతుఁ డున్నాఁడని చెప్పి యారాశియొద్దకుఁబోయి "పార్వతీమనోహరా, పరాత్మా, పరమేశ్వరా" యని యాహ్వానంబొనరింప "నో" యని దాని నుండి భగవంతుండు ప్రతిధ్వనియియ్యలేదా? అట్టిభక్తులకన్న నీవేలయ లంతివాఁడవగుదువు రాజును మంత్రులును బంట్లును పురజనులు నాబాలగోపాలము జూడవచ్చిరి గనుక యీశ్వరునిఁబలికించి కీర్తి చే నందఱము చుమనివేసికొనెను. అప్పుడా యీశ్వరునికంఠధ్వని వినుటకు నందఱునని విన సక్కడక్కడదాఁగియుండ నాగుడిపూజారియు మెల్లనఁగుంచెకోల దిప్పి తాఁజనియొకమూల నొదిగియుండెను బ్రహ్మయ్య యప్పుడు కన్నులరమోడ్చి యాలయంబు తలుపులుదట్టి శివాశివాశివా' యని మూఁడుతట్టులు తట్టినంతలో దడాలున తలుపులుపీడి వెనుకకుఁ దెరువఁబడి ద్వారంబువెల్లడియయ్యెను అప్పుడు పురజనులు తొల్లి భక్తులకుభగవంతుఁడు తలుపులు దెఱచెనని వింటిమిగాని యిపుడుకన్నులార గంటిమి ఇఁకనితఁడు దేవునిమాట్లాడింపఁ గలఁడన కిలకిలమనుసంకులధ్వనులతోఁ జూచుచుండ బ్రహ్మయ్య "యోయయ్యా! త్రిపురాంతకేశ్వరా నామనతుఁలుమేలుచేసు నిన్నుఁ నేఁగోరుకొంటిని నాచెప్పినది నిజమో యబద్ధమో నీవేచెప్పవలె నీయొక్క గంభీరకంఠనాదంబు విని నందఱు నేడుకపడుచున్నారు. కాన వైశంబదెలుపుమో దేవా" యని బిగ్గఱగా నఱమఁడు గుడిలోనుండి "నీవుసెప్పినదంతయు నావాంతమైన నబద్ధము లేక పూర్తిగానిజమోయీ" యను నాదంబువినఁబడి యాధ్వనియాతీరున నేఁడువినంబులవఱకు నాగక యంతకంతకు హెచ్చుచుండెను ఇట్లేడహోరాత్రము వెస గినయానాదంబు ప్రళయకాల గర్జనము వలెఁ దరతరము వృద్ధినొందుచుండ భూతప్రపంచంబంతయు సకలప్రళయం

బున కేమి హేతువో యని కల్లోలితమానసులై పరుగువిడ మొదలుపెట్టిరి
వేధ సంక్షోభంబునొందెను విష్ణుండు వెఱచిచనఁబోయెను దేవతలు భీతి
చేత బ్రహ్మవిష్ణుల నాప్రళయంబు మాన్పుమని ప్రార్థింపనరిగిరి. ఆకా
శము దిరుగఁబడెను చుక్కలు మొక్కలువోయెను సూర్యచంద్రాదు
లు గతులుదప్పిరి. భూమి సుబ్రద్దలై పాతాళంబునకు మార్గమిచ్చెను.
అందున్న బలియుఁ దాతయగు ప్రహ్లాదునిఁ దోడుకొని కైలాసంబునకేఁ
గి యటనీవార్తవిని భూలోకంబునకుఁ జూడవచ్చెను భూకంపంబు గలిగె
ఇట్టి యుత్పాతంబులు పుట్టినంగని బిజ్జలుండు బసవేశ్వరులం జేరి యీ
యమోఘగర్జానాదంబు మాయింపుమని ప్రార్థింప నాతండు బ్రహ్మ
య్యయొద్దకుం బోయి సాష్టాంగదండంబు పెట్టి తొంటియట్ల మఱల స్తుతిం
చె నట్లన భక్తియనువలలో భక్తుఁడుచిక్కెను. చేఁపలవానికి చిక్కిన
చేప తప్పించుకొను నుపాయంబులేక తనుకుఁ దనజీవంబులె వానికిసమ
ర్పించుచున్నది భగవంతుఁడన్ననో మాయాసహాయుఁడుగాన భక్తునే
క మాయోపాయంబులచే శ్రమపెట్టఁదలంచి వానినన్నింటిని దాటి యొక
వానికిని భక్తుఁడు లొంగకపోవుటచేఁ దుదకు సర్వశక్తిసామర్థ్య
ము లాభక్తులకిచ్చి తాఁ దప్పించుకొని పాఱిపోయి దాగియుండును కను
క భగవంతునివలన బొందబడిన యఘటనఘటనాసామర్థ్యంబున నీభ
యంకరధ్వని నణఁగింపుమా స్వామీ, భక్తశిరోమణీ, మీయది మేన్
దాసుండ" నటయు నాబ్రహ్మయ్య భక్తుఁడు సర్వునియొద్దకుఁబో
యి "హా" యని యొక్కమాఱను నంతకు నిశ్శబ్దముగా నాఘోష
మెటుపోయెనో తెలియక లోకంబులు సుస్థితిని దనరినవి. అప్పుడు బి
జ్జలధరానాథుండును తనదండనాథులతో పురజనులతో బ్రహ్మయ్యకు
సాగిలిదండంబు పెట్టి "పరమభక్తుఁడా! నీవిట్టివాఁడవని యెఱుంగక నీలో
తరయగమకించిన నాతప్పుమన్నింపుము నీమహత్వముగనుగొన నేనెవ్వ
డను నీభక్తికి మెచ్చి బ్రహ్మదులెవ్వని నిజభావంబు గనుగొనలేకపోయిరో

యట్టిగట్టువిల్తుఁడ నీకుబంటయి నీయిష్టానుసారము మసలుచున్నాఁడు నీవుపలుకుమన. బలికి మానుమన మాని నీవాడించినట్టుల బొమ్మలాట పాటిచేతి బొమ్మవలె నాడుచున్నాఁడు ఇఁక నీశరణుసొచ్చితిని నన్నుఁ బాలముంచు నీటముంచు నీదే భారమని మఱిమఱి దండంబులువెట్టి నిజపరివారంబులతో బోవనున్ముక్తుఁ డగునంతకు నందరుసూచుచుండ గనే బ్రహ్మయ్య తనసామర్థ్యంబును నాబోపుని మఱలబ్రతికించి బుద్ధులుసెప్పి విఱ్ఱవీఁగక భక్తులను భయపడుచు వారలసేవచేయుము నీవును భక్తుఁడవై మనియంతంబున నాయంతకాంతకు నుపాంతంబునకు విమానంబున నఖండతేజో విరాజమానుండవై యేఁగి ప్రమథగణంబుల తోటివాఁడవు గానందగియుండుమని చెప్పి వెంటనె వానిదేహంబు లింగసంగతంబు గావించి పంపెను రాజును బ్రహ్మయ్య ననేకవిధంబుల గారవించి తనపురంబున దిరంబుగనుండుమని కోరి సెలవుగైకొని చనియె. బసవేశ్వరులును గొంతవడి నాతనితో నిష్టాలాపంబులఁ గాలక్షేపము సేసి యాయనందనగృహంబునకు గొంపోయి యిద్దఱును సుఖగోష్ఠినుండిరి. ఈకిన్నరబ్రహ్మయకథ వినువారును జదువువారు నోరులకుఁ గథరూపంబున నుడువువారునుఁ జిరంజీవులై యీభూలోకంబున స్వేచ్ఛమనుగానుండి తమయిచ్చవచ్చినప్పుడు కైలాసంబున కేఁగుదురు

కలకేతబ్రహ్మయ్యకథ

మఱియు శివపూజాపరుండును భక్తనిత్యసంతర్పకుండును లింగసంగతానుభవాద్భుతవ్రతుఁడును గతకలుషుండును కనికలోష్టసమబుద్ధియు నగు కలకేతబ్రహ్మయ్యయను మహానుభావుఁడొకఁడుగలఁడు ఆతండు జీవన్ముక్తుండై నిరాశుండును, నిర్మోహుండును నిరహంకృతుండై యొకచేతఁ దగఁబొమ్మను వేఱొకచేతనొక గుదియయు ధరించి శివుడే యీవేషంబున దినదినమునకు గుదెంచుచున్నవాడని భక్తులనుకొన నిత్యంబును భక్తులయిండ్లకేఁగి "అమ్మలారా! యక్కలారా, పరమతపతి

తులఁ దాకిపోఁడి సేయఁగల రుద్రునినిట్లాగ్ని వచ్చెఁజూడుమా. మతేతర జనకమలంబులనాళంబులతోఁగూడ నూడఁబెఱుకు వీరభద్రభద్రగజం వచ్చెఁదిలకింపుఁడు భూతలంబునఁగల భక్తులయిండ్ల విందుగొనుపాపపు భక్తాధముఁడు వచ్చెఁగనుఁడు ప్రమథులముందునను సోదరుఁడను దుగ్గళవ్వకు ముద్దుకొడుకును సంగళవ్వకు ననుజుండు నగువాఁడు సనుదెంచెనని వారలతోఁ బలుకుచునవ్వించుచు నిత్యమును వారలొసంగెడి తెండులాదిపదార్థంబులు దెచ్చి వారితో జంగమార్చనాసంతర్పణంబుల భక్తతృప్తిగావించుచుండును. ఇట్లుండ నొక్కనాఁడొక శివభక్తుడలసిసొలి యతనికడకేఁగి యేమియుమాటాడలేక యాయాసంబునఁ గొంతవడి యూరకుండుట బ్రహ్మయ్యగని యేలయింతయలసినాఁడవు. ఇంతప్రయాసపడి యిటురాఁగారణంబు సెప్పవచ్చునేని జెప్పుమనవుడు నాభక్తుఁడు పెదవులార్చుకొని చేతులుపిసికికొనుచు నిట్లనియె "శంకరుడు భక్తవశంకరుఁడును పరమేశ్వరుఁడుగనుక దనభక్తులకే కొఱఁతయు లేక వారికివలయుధనంబొసంగుచుండు తొల్లినంబికి నిత్యమునుం బదివేలు రూప్యంబుల నిచ్చినటుల నేఁడు కిన్నెరబ్రహ్మయ్యకు నిత్యమును గొంత సొమ్ము నిచ్చుచుండునని విని యాతనిదర్శనంబుసేసి యేమైన నొకతృణముఁబట్టుకొనిపోయి కుటుంబపోషణము సేసికొందమని పోవుచున్నాను. వారిమఠమిక్కడికింకయు నెంతదవ్వున్నదో" యనెను అదివిని బ్రహ్మయ్య కోరికగలిఁగి శివునిఁదలచుటతప్ప నిష్కామసేవయొనర్చుచుండవలెను నిష్కాములకువలయు భోజనపదార్థంబులు శంభుండె యెవరో యొకగృహస్థుమూలమున నిప్పించుచుండును ఈతృణప్రాయమగుధనంబునకు నీవంత దవ్వరుఁగనేల? వలసినధనము నేనిత్తును గొనిపొమ్మని చెప్పి తనయొద్దనున్న గుదియను గంటతోఁ దాటించిన గనిగళ్ళుమని బంగారుచినచిన్నవి పెదపెద్దవి కణికెలు జల్లున నేలమీఁద నొకరాశిగఁబడెను. అదిగని బ్రహ్మయ జంగమదేవరనుబిల్చి నీకువల

యు నన్ని కణికెల నేత్కొమ్మని చెప్పినపై నాభక్తుఁడు, పడిసకుండనపు బంగారుకణికెలు దనకుమోయుటకు భారంబుతలఁపఁ దగినమూటఁగట్టి నాఁటికచట శివపూజఁ గావించుకొని మఱునాఁ డుదయమున మూట నెత్తిఁబెట్టుకొని తిన్నగా మోయలేక పడుచులేచుచు నక్కడక్కడది౦చుకొనుచు నెట్టకో యొకతీరున బసవన్నయున్న కళ్యాణపురంబునకేఁగి మోతదించి లోనికింజని బసవనమంత్రింగని యాతనికిఁ దాఁ దెచ్చిన ధనంబువిధ బతము నెఱింగించి యాధనంబు దనయింటికి మోచికొని పోవుటకు నొకరిద్దఱుపరిచారకులం బంపుమని ప్రార్థించిన విన్నబసవేశ్వరులా బ్రహ్మయ్య యీవికి నచ్చెరువంది యాభక్తునకు ధనము మోయుటకు నిద్దఱునౌకర్ల నిచ్చిపంచి తనమనంబుననిట్లు వితర్కించె—కలకేతబ్రహ్మయ్య యెంత భక్తుఁడోగదా ఎంత మేటిభక్తుఁడుగాకున్న మాకిన్నెరబ్రహ్మయ్య బత్తినీసడించునా? అట్టిమహనీయుని దర్శనము నర్చి యాతనియనుగులంబడని జన్మమొందు"కని కిన్నెరబ్రహ్మయ్యను గూడఁదోడ్కొని యిద్దఱునరి కలకేత బ్రహ్మయ్య సదనంబునకరిఁగి యాతని యనుకుఁదమ్ములకుఁ దమశిరంబులసోఁక సాష్టాంగనమస్కారంబుగావించిన వారలవిద్దఱ సగౌరవంబుగా నాదరించి యాసనంబుల నాసీనులంగావించి కిన్నెరబ్రహ్మయ్యం జూచి బసవేశ్వరులుఁ గొంత ప్రసంగబు సేయఁదలంచి యిట్లనిరి, 'బసవన్నా! మన కిన్నెరబ్రహ్మయ్యనుఁ బోలినభక్తులు లోకంబున నెవ్వరేనిఁగలరె? తొల్లి నంబిశివునివలన దినదినంబును నిత్తెబత్తెంబునకు గాను వేయిమాడలు గైకొని నట్టులఁ గిన్నెరబ్రహ్మయ్యయు మనుపికయ్యవలన నిత్యమును గూడ యుం జిన్నంబును బాతికయు ధనముఁగొనుచున్నాఁడు. శివునిఁ బలికించినవాఁడు. మఱియుఁ గైలాసంబున కేబొంకితో నేఁగి మఱల నేతెంచినవాఁడు శంభునివలనఁబడిగొనుటయు నాతనిసాక్షిగాఁగొని గంభీరధ్వనితో నాతనిచేసాక్ష్యమిప్పించుటయు, యథేచ్ఛగాఁ గైలాసంబున కేఁగి

మఱలివచ్చుటయు సామాన్యభక్తులు సేయఁగల కృత్యములుగావు. మఱియుబ్రహ్మయ్య శివభక్తులనేకమంది నొందఱువచ్చినను దృప్తిగా విందొనర్చుచుండును. బహువృత్తులచేఁ దానార్జించినధనమును శివుఁడిచ్చు ధనంబును నొకప్పుడుచాలక పోవునేమో. ఆధనంబునకుఁ దోడు మావద్దఁగూడఁ గొంత ధనమున్నఁగాని పొమ్మను. వేనవేలుబండ్లకొలఁది ధనమాతనికిచ్చినను మాకేమియుఁ గొఱత లేదు మీరిప్పటికేగి కిన్నెర బ్రహ్మయ్యను బండ్లిచ్చి పంపుము తాఁ జేయుధర్మకార్యములలో మా ధనము సైతము గొంతకలియనిమ్ము ఎవియోకొన్ని యల్పవృత్తులవలన మేమార్జించి పాతిపెట్టిదాచుకొన్న ధనంబేగాన మాకుశివుఁడు ధనమివ్వలేదు. ఇంతకాలమునుగాను భక్తులమై యుండి మేము తన్నెంతేఁ బూజించినను మాపై నాయుమాపతి చిఱికన్నువైచెను గాని తన యీశ్వరత్వము స్థిరపఱచుకొనుటకు మాకెంతనైశ్వర్యమివ్వలేదు. మేము మఱుగ లేదనిచూచెను అడుగక పోయిన నివ్వవలెనని యాతండెఱుంగఁడా? కాఁపున్న శివుఁడు పేదవాఁడా పేదవాఁడుకానిచో భిక్షాటనమేల సేయును? ఆతనిభక్తులము మేమును బేదవారమె పేదలమనిమమ్ము ననాదరభావమునం జూడకుఁడు మాకునెన్ని వేలబండ్లపై బంగరుగావలెనో యన్నివేలుశకటంబులు నికటంబుగాఁ బంపుదు శంకరదాసయ్యకు ననుంగువెకలమగు మాపుధనంబు లేదని మీరు మనంబున శంకింప వలదు నమ్మరేని జూడుడు. చిల్లరవృత్తులచే మేముసంపాదించి పూడ్చి పెట్టిన బంగారుధనమ్మని కలకేతబ్రహ్మయ్య యటఁ బడియున్న యొక మట్టిబెడ్డను జేతఁబట్టిచూపెను అంతలోనది బంగారు దిమ్మయైకనఁ బడెను అదిచూచి బసవేశ్వరులును గిన్నెరబ్రహ్మయ్యయు కలకేత బ్రహ్మయ్యకుఁ బునస్సాష్టాంగంబొనరించి పాదములపైఁ బడిలేవకున్న చిఱునవ్వునవ్వుచు వారలనిద్దఱ లేవనెత్తి యాలింగనంబుసేసి మంచిమాటలనాడి వినయము వారల శివపూజలుదన యింటఁ జేయించి బహూకరించి

పంపెను. కలకేత బ్రహ్మయ్యయుఁ దనయథాస్థితినుండెను అట్టిమహా నుభావుఁడగు కలకేత బ్రహ్మయ్యచరిత్రము జదువువారును విన్నవారును వ్రాసినవారును నిష్కాములై యీలోకంబున నెల్లసుఖంబులనుభవించి యంతంబునఁ గైలాసంబుఁ జూఅగొని మోక్షపదవి నొందెదరు.

మోళిగమారయ్య కథ

సర్వదా శివభక్తుల నర్చించెడు పరిపూర్ణచిత్తంబు గలవాడును శుద్ధసత్త్వగుణోపేతుఁడుఁ దత్త్వజ్ఞానియు జీవన్ముక్తుఁడును, కామక్రోధ లోభమోహ మదమాత్సర్యంబు లనెడు షడ్వర్గాపహారులగు నిపుణతస్కరులు జ్ఞానిరత్నము నపహరింప గాఁచియున్నను దానిని వారిబారిఁబడనీక నిశ్చలమనంబను దృఢపేటికయందు దాచి కాపాడుకొను వాఁడును కాష్ఠకేతృవృత్తిని జీవించుచున్న మోళిగ మారయ్య యనునొక శివభక్తతల్లజుండు గలఁడు అతండు నిత్యంబు నడవికేగి యొండుకట్టియల మోపొకటి మోపెకొనివచ్చి యంగడినమ్మి తనమ్మాలంబున జంగమారాధనంబు సల్పుచు భక్తసంతర్పణ బు సేయుచుచుండును ఇట్లాతం డొనర్పుచుండ దన్మందిరమున నొకనాఁడు కొందఱు జంగమభక్తులారగించి బసవేశ్వరు గృహంబునకు మఱునాఁడునని యక్కడ షడ్రసోపేత భోజనంబుఁగావించి భుజించుతఱి "బసవనుంత్రీ! నీయింటఁగుడిచిన నానావిధరుచ్యంబులగు భక్ష్యభోజ్యలేహ్యపానీయాది చతుర్విధాహారభోజనంబును మోళిగ మారయ్య యింటఁదిన్న యంబలికి సరిరా" దని యాతనితోననిరి అదివిని బసవేశ్వరులవారు మారయ్యయింటికిఁజని భుజించి చూడవలెనని మనను వ్రేకమిని నపుడయొక నిరుపేద జంగమవేషంబున మారయ్య యింటికేగి యాతండరణ్యమునకు బోయియున్నను తద్ధర్మపత్ని యర్ఘ్యపాద్యాంబులొసంగి యెదురుగాఁజని పూజింపసమకట్టుట యు నవిసేకొనక కొంతదడవుట మసలి మఱికొంత సేపున్న యెడల నెత్తిఁగి

యున్నవారెవ్వతేని విచ్చేసిన మొదలఁ దనగుట్టు బయలువడునను భయం బునఁ దటాలున లేచి గుబుక్కున నొక్కదాటున శివపూజాస్థలంబునకే గి యటఁగూర్చుండి "అమ్మా! మాలింగమూర్తి యాకొనియున్నవాఁ డు మాశివపూజయైనది. మహానైవేద్యము తరువాయిగనుక వేగముగ నీయింటఁగల పదార్థ మెదియేని దడవుగొనక నానిమిత్తము మఱల వండ కసిద్ధముగానున్నది. యింతయుం బలిమైనను సరే శీఘ్రముగవడ్డింపుమా, తెమ్మా, రమ్మా" యని మారయ్య భార్యనడుగ నామెయు మిక్కిలి భక్తితో నంబలిమె తెచ్చి యొడ్డించిన మిగుల నాప్యాయముతో దానిం దిని కడుపునిండినదనుటకు సూచకంబుగా త్రేనిచి కడుపుఁదడవుకొనుచు నాయమ్మకు మ్రొక్కి శివపూజాస్థలంబున లింగమూర్తి నలంకరించి నా గాభరణము పడగ వెనుక రెండుబంగరుమాడలుంచి లేఁచిపోయెను పో వుచు బోవుచు మారయ్యామహిమ కలరి "నేఁడుగదా జన్మంబు సార్థ కమగు నది. ఈతనియీవికి కల్పవృక్షకామధేను చింతామణి మేరున గంబుల త్యాగంబుగ్రిందనుమున్నది ఈతనియింటి చూరునుండి రాలు ధూళి యెవనిశిరంబునఁబడునో వానిశిరంబు శిరంబు ఈతనియింట గుడి చిన యంబలియె యమృతము దాని నారగించినవారికి ముక్తిభుక్తుల్లభ్య లగును ఈతండు రెండవ విశ్వనాథుండు ఈతనిధర్మపత్ని యన్నపూ ర్ణమ్మ ఇట్టి భక్తుఁడింక నీభూలోకమున మఱియొకఁడుండఁడు. పేదవా నివలె నున్నను భక్తసమారాధనము దనయింట నలువదిగడియలు నిరాఘాటముగా జర్గుచున్నది" అని యనేకవిధంబుల నాతనిం గొనియా డుచుంబోయెను అంత మధ్యాహ్నముగాఁగా మారయ్య మోపు నెత్తి నిఁబెట్టుకొని యింటికివచ్చి భుజించుచున్న మరికొందరు భక్తులంగని మ హాసంతోషంబునొంది "నాయింట నెల్లవేళల నిట్లు భక్తులాసక్తితో విం దారగించుచుండవలె" నని మనంబునంగోరుచు లోనికినరుదేర నాయమ యెదురుగానేఁగి మోపుదింపి గోడకుఁజేరవైచి యుష్ణోదకంబుల నాతని

పాదంబులు జానువులవఱకుఁ బిసికి కడిగిపథశ్శ్రమంబు గొంపోవఁజేసిన నొక్కింతతడవు కూర్చుండి లేచి స్నానమాచరించి శివపూజకుం గూర్చుండి లింగమూర్తి నాగాభరణంబెసఁగించి యభిషేకంబు సేయఁ బోవుచు దాని చాయనునుంచిబడిన మాడలుగని యివి యెవ్వరుంచిరని భార్యనడుగ నామెయు నదిరిపడిచూచి యిందాక నొక భక్తుఁడు శివపూజఁజేసె నతండుంచియుండవచ్చు” ననెను ఆతనిం బసవేశ్వరులుగా నెఱింగి మారయ్య మిక్కిలి సంతోషించి “ఏమి బసవనియౌదార్యము! తానుధనవంతుఁడు. మేము పేదలము మాడలమొగమె మెఱుఁగము. గానమాకు రెండుమాడలిచ్చి పోయెను ధనవంతులకు ధనహీనులయందిట్టి దయయుండుట మంచిదెగదా” యని తానుశివపూజ దీర్చికొనిభుజించి యభిషేకంబొనర్చిన యాలింగోదకంబు దానప్పుడు తెచ్చి గోడకుఁ జేరఁబెట్టిన యెదుకట్టియలమోపు పైఁజిలుకరింపఁ నాకట్టెలన్నియు బంగారుకట్టెలయ్యె వానినన్నిటిని జిన్నతునకలుగాఁ గొట్టించి వెయ్యేసిమాడలయెత్తున నొక్కొక్కతునకగాఁజేసి బసవన్నయిచ్చిన రెండుమాడలు నిద్దఱు భక్తులకిచ్చి కొమువభక్తులకుఁ దాఁదెచ్చిన బంగారుమోపు వెయ్యేసిమాడల తునుకలు నొక్కొక్కరికి నొక్కొక్క వేయిమాడల యెత్తుతునుకలనిచ్చి యంపెను వారందఱు బసవేశ్వరుల పాలికింబోయి మారయ్య యిచ్చినట్టి మాడలయెత్తుగల తునుకలఁజూప బసవేశ్వరులు సిగ్గుపడి తానిచ్చినరెండుమాడలు నిద్దఱుభక్తులయొద్దఁ దీసికొని వానికిబదులు వేయేసిమాడలిచ్చి తక్కినవారితో సమానధనవంతులుగాఁ జేసి వారలనంపి దాను చిన్నమొగంబుతో మారయ్యయొద్దకరిగి యడుగులకెఱఁగి నంజూచి “బసవన్నా! యేలచిన్నబోయెదవు? నేనన్నతప్పు లేదా. భాగ్యవంతుకవీవు నిర్భాగ్యులముమేము మమ్మెఱిగి మాకుధనంబిచ్చితివి మేలయ్యె దీనికిరోషంబేల? నీవంటి భక్తుఁడె దుఁగలము? నేడుమాకిచ్చినటుల దినదినము నీకడకువచ్చు భక్తులకందఱి కట్లిచ్చుచుందుము. అప్పు

డుగదా నీభాగ్యము బయలుపడను నిన్ను మెత్తురు మడివాలయ్య మొదలుగు కులము మేము మమ్ము నీలోఁగలుపుకొనుము. నీయౌదార్యమునీ శుండు మెచ్చుకొనఁగలఁడు" అని యనుచున్న మారయ్య చరణంబుల నిరుచేతులంబట్టి శిరంబుననతిసేసి దేవరున్న బసవన్నను మారయ్య లేవ నెత్తి శిరంబుమూర్కొని యాలింగనము సేసి "భక్తవరా! నీవు కలహం సవు, నేఁగాకంబను నీవు పరసువేదివి నేనయఃఖండంబను నీవు హస్తిని నేను మశకంబను నీవు రత్నంబవు, నేఁశర్కరంబను నీవుజ్ఞానివి, నేనజ్ఞానిని నీవు విరాగివి, నేను రాగిని. నీవు గుణివి, నేను గుణహీనుండను. నన్నుఁగటా క్షించి తత్త్వోపదేశంబు సేసి భక్తిమార్గంబునం బరికొల్పుమా" యని యనేకవిధంబుల నుపచారంబులు సెప్పుకొని యాతనివలన ననుజ్ఞాతుఁ డై నిజపురంబునకరిఁగె. మారయ్య యుదినయథాస్థానంబున యథాస్థి తితో సుఖంబుండె. ఈ మారయ్యచరిత్ర వినువారును జదువువారును మోక్షంబున నపేక్షింపంబుగాఁ జూఱఁగొనుట కేమియాశ్చర్యము

కన్నడ బ్రహ్మయ్య కథ

మఱియు శివభక్తులలోఁ నగ్రగణ్యుండును జంగమలింగోపాసకుల లో మొదటివాఁడును వీరశైవవ్రత ప్రధాన నియముండును బహిర్యా గంతర్యాగ క్రమారాధితార్యాపతియు లింగార్పిత నిజధన శరీరుండు ను, జంగమ లింగార్చనా పరాయణుండును, భక్త సంతర్పణార్పిత మానసుండును, శివార్పిత సకలపదార్థ పరిత్యాగుండును, రెండవ శం భుండని లోకవిఖ్యాతినొందిన కన్నడ బ్రహ్మయ్య యనునొక భక్తుఁడు గలఁడు. ఆతండు చౌర్యవృత్తియె తనకు సుఖవృత్తిగా నవలంబించి తదా ర్జిత ద్రవ్యంబుల జంగమార్చనలు నియమంబుతో నెఱవేర్చు చుండును. దొంగతనంబునకు వలయు పరికరంబులు, కన్నముత్రవ్వ సాధనములు, చిన్నగునపము, కత్తెర, కత్తి, త్రాఁడు, తోరపడము, పలుక, నారస ము, కాటుకదోకి, కాటుక, యీటె, మంత్రాక్షతలు, మెట్టుకాలిగోచి,

నల్లపాత తలచుట్టు, కుక్కల నోరుకట్టు, ఒకటియట్ట చెప్పులు, పాది,
సంచి యీ మొదలగు దొంగతనపుఁ బనిముట్లుగొని ప్రతిదినము గృహ
స్థుల యిండ్లకరిఁగి ధనంబులు దొంగిలించి తెచ్చి శివభక్తుల కిడుచుండు
ను. తా దొంగతనంబునకుఁ జొఱఁబడిన యిండ్లు కాలవశంబున భక్త
లయిండ్లయ్యేనేని దీపంబులు వెలిఁగించి వారలలేపి మీయింటి దాసుఁ
డను. కాపుగాయు కుక్కను మీ భక్తుండను. కన్నడ బ్రహ్మయ్యను
నన్నెఱుఁగుఁడు. మీ ధనధాన్యంబులు భద్రపఱచుకొనుఁడు నేనున్నంత
కాలము మీయిండ్లకు వచ్చిన భయంబు లేదు నేఁ గాచుచుండెద" నని
తొలఁగి పోవును. భక్తులుగానివారల యిండ్లలో ధనకనక వస్తువాహ
నంబులంగొంపోయి శివార్పితంబుగా శివభక్త సమారాధనం బొన
ర్చుచుండు నిట్లుండ నొకనాఁడాతని యింటికి ననంఖ్యాకతంబగు భక్తసం
ఘాతంబు చనుదేర వారలకు విందొనర్ప ధనంబు కేమి, నన్యుల యిం
డ్లకుఁ బోవ నింతవేగముగా సిద్ధముగానున్న బిజ్జలుని భాండాగారము
దప్ప మఱియొక్కడను దొఱకదని పట్టపగలు రెండుజాములవేళ పరికర
ములం దాపెగి రాజగృహంబునకు దొంగతనంబున కరిఁగి తొల్తబసవే
శ్వరుల యింటికిం జని దొంగతనపు బనిముట్లనాతనికిం జూపి నొసంగి
"రాజధనముకొల్లకు కన్నము వేతము రమ్మ"ని పిల్చి యాతఁడుతోడు రాఁ
గన్నము ద్రవ్వి లోని కరిఁగెను అచటఁ గన్నముత్రవ్విన మన్నంతయు
నాతఁడడుగిడిన చోట్లనున్న మన్నంతయు బదియాఱువన్నె బంగార
మయ్యెను. లోనఁగలపెట్టియలం దెఱచి వలయు ధనంబుగొని మఱలి
చనియె. ఎచ్చటనాతఁడు దొంగతనము సేసినను నిండుసంచులువిప్పి కొం
తధనంబుఁగొనిన నాసంచులు మఱలభర్తియగుచుండును. కానసీతని
దొంగతనమువలనఁ బిజ్జలకు నష్టము లేదు. మన్ను బంగారగుట వలన
మఱింతలాభమె. అట్లుబ్రహ్మయ్య యనిన నాతనిఁబట్టఁబోయిన భటు
లు పట్టలేక మగుడినరుదెంచి "స్వామీ! మన భాండాగారమునఁబట్ట

పగలు నిన్నడబ్రహ్మయ్యదోచుకొనిపోయెను వానికిసహాయంబు మన
బసవనమంత్రియు దొంగవేషమునవచ్చి యచటమీరాక కెదురు
చూచుచున్నవాఁ"డని విన్నవింపరాజును మిగులసంతసంబున విచారం
బును బొరిఁగొనుచుమన బున „నేఁడుబసవన్ననాకు దొరికెను. పట్టపగ
లు నాధనముకొట్లను గొల్లవెట్టఁదలంచినవాఁడు మఱిదేనికిసహింపఁడు
నన్నడిగినఁదనకువలసినంత ధనంబీయకపోదునా? ఏలయిట్టియప్రశస్తపుఁ
బని సేసెనో" యనితలఁచుచు వచ్చి కన్నముఁజూచి మన్నుబంగారుకావి
డలుచూచి మార్గముననాతని యడుగులుబడ్డచోటను గన్నపుమన్నంత
యు బంగారపుమన్నుఁదిలకించి యాశ్చర్యపడి కోపంబుమాని ,బసవన
మంత్రీ! యేమి యీచిత్రము! ఈబంగారమేమి?" యనియడుగ „దేవ
రా? మీరెఱుంగరా ఈశ్వరునిరెండవరూపమటుల నుండెడువాఁడు
దొంగతనమెతనకు వృత్తిగాఁగల మోళిగమారయ్యయను భక్తుఁడొ
కఁడు దనయింటికి నసంఖ్యాతమహాభక్తులను దేర వారలఁదృప్తి సే
య భోజనపదార్థములకు ధనము లేమిఁబట్టపగలు దొంగతనమునకుఁ
దగినపరికరములఁగొని బయలుదేరి మనధనముకొట్లు దోచుకొనఁదలచిఁ
నన్నుఁబిలిచిన నేను మఱుమాటాడ లేక యాతనివెంటనంటివచ్చితిని.
వచ్చుతోవలో నాతనిశ్రీపాదముద్రిత చిహ్నంబులంటిన యిసుకయుఁ
గన్నముత్రవ్వినమన్నును బంగారమై యిట్లుమెఱయుచున్నవి ఇఁకమన
పెట్టియలలోని ధనంబుగణించిచూతము అన్నియునిండుసంచులేగాని
వెల్తిసంచియొకటియు లేదుగదా. వానింగలిపి యీవెలితిసంచిలోని
నాణెములు జమాఖర్చు చిట్టాప్రకారము లెక్కపెట్టిచూచిన సరియుసరి
గానున్నది. దొంగయనుపేరేగాని యతనిదొంగతనమున మనకుఁగలిగిన
నష్టమేది? పైపెచ్చుమనకుమఱింత విలువలేనిబంగారము దొరికినది వింటి
వా రాజా! భక్తులచరిత్రము వారునడచినదే త్రోవ పట్టినదేబంగారము.
వారొకప్పుడధర్మంబునఁ బ్రవర్తించిన నదియెపరమధర్మంబగును దాన

నెగడా “అధర్మో ధర్మతాంవ్రజేత్” అను నానుడిపుట్టినది. ఒకరికిఁ గష్టము నిచ్చిన పనియె మఱియొకనికి సుఖముఁ గలుగఁ జేయును. ధర్మరాజు జూదమాడి తమ్ములతోడను, ధర్మపత్నితోడను వనవాసాజ్ఞాతవాసంబుల నియమలంబడెను ఆజూదమున నెగడా దమునినారవు మహాదేవు సాక్షాత్కారంబుగనెను రాముఁడు వేఁటాడి యాలిం గోలిపోయెను కన్నప్ప వేఁటాడి శివునిం గలిసె హింసవలన మాండవ్యమహాముని కొఱ్ఱతవడియె. ఆహింసవలననె చండేశ్వరుఁడు శివప్రసాదంబు వడసెను ఎరసతులంగూడిన వారందరు నరకమున యమభటుల పట్టుఁ గోలలపాలైరి. పరసతిని సర్వదా యుంచుకొన్ననంబి యీశ్వరసాయుజ్యంబు నొందెను బ్రముచ్చులు శిక్షాపాత్రులైయుండ గొఱియ మ్రుచ్చగుసౌరాద కుంభు నఱకున బడి వధ్యశిలకెదురేఁగుచు మహేశుభక్తుండై విడువంబడియె. మఱియు “రాజ్యాంతే నరకం ధ్రువమ్” నుడికు బ్రతిహతంబుగా చోడఁడును బేసమరాయుడును రాజ్యాంతమున మోక్షంబు నొందిరి వారలచర్యలటుండనిమ్ము కన్నడ బ్రహ్మయ్య మాహాత్మ్యం బెఱింగించెద నాకర్ణింపుము - భక్తులాఁకొని యన్నంబునకై తనయింటికే వేళవత్తు రా వేళ నేయతండు రాత్రియనక పగలనక సాధనసపత్నితో దొంగతనమునకు బయలు వెడలును కన్నము ద్రవ్వి లోనికరిఁగి యాయింటిలోని వారలు ధరించిన శివచిహ్నంబులం బట్టి యవి భక్తులయిండ్లని తోచినఁ దొలఁగిపోవును ఇతరులగృహంబులైన సంచితధనంబులు గొల్లఁగొని జంగమార్చనకు వినియోగించును. పట్టపగలరేండు కన్నము త్రవ్వునపుడుగాని, లోనికేఁగి ధనసంచయంబులఁ గొనునపుడుగాని యితరులకదృశ్యుండుగానుండును. ఇంటికాపులు భక్తులైనవారికి గనఁబడి చెప్పిపోవును ఇతరులైన వారలధనముఁ గొని తాఁబోయినను వారిధనమెప్పటి యట్టులనుండును గాని తఱుఁగదు. అదియేమిచిత్రమో నరనాథులుగాని, భాగ్యవంతులుగాని, తన్నుఁ బిలిచి లక్షలొసంగినను దొంగతనపుసొమ్ముగాని యాలకు

లు గిసలు లక్ష్యము సేయువాఁడుగాఁడు. ఇట్లు కన్నడబ్రహ్మయ్య ప్రభావంబును చెప్పిన బసవేశ్వరుల బిజ్జలుండును సంభావించి తనధనంబును మఱి యకుటిలగాంచి సంతసించి వీడ్కొని నిజనివాసంబునకుం జనియె. కన్నడబ్రహ్మయ్యయుఁ దాఁగొన్న ధనం బిలుసేర్చుటయు, నాతనిభార్య మొసరుపని మూటలందుకొని భద్రపఱుచును ఇట్లు సంతతజంగమార్చనా పరతంత్రుఁడై కన్నడబ్రహ్మయ్య జీవవృత్తి నడుపుచుండెను అట్టి బ్రహ్మయ్యచరిత్రంబు వినువారును జదువువారును కొదువలేనిసుఖంబు లనుభవించి యంత్యంబున ననుత్తమోక్ష సామ్రాజ్యంబునకుం బట్టాభిషిక్తులగుదురు

ముసిడిచౌడయ్యకథ

ముసిడియనునొకపురవరంబున చౌడయ్యయనునొకభక్తుఁడు కలఁడు. అతఁడుసర్వశైవుఁడు రెండవవీరభద్రుఁడు ఆచరితసకలపుణ్యకర్మ ఫలత్యాగి అమోఘపరాక్రమశాలి శాపానుగ్రహదక్షుఁడు విజ్ఞానఘనుఁడు. విద్యాపారంగతుఁడు. అనఘుఁడు. జంగమలింగార్చనావినోది శ్రౌత క్రియాపరతంత్రుఁడు సాంసారికవాసనారహితుఁడు ప్రాజాపత్య బ్రహ్మచారి. ఖడ్గపాశియగు నసియుంచుమునుండి యతఁడొకానొక దినంబున వీరువారనక సకలజనంబులును బసవేశ్వరులభక్తిసామర్థ్యంబులు పొగడుచుండుట విని యత్యంతగన నతికుతూహలంబు గలవాఁడై భక్తగణంబుతోఁ గలిసి యరుగుచు ముందునొక యరణ్యంబు గని యందు విశ్రమించెను. ఆయడవిని ముసిడిచెట్లు ఫలభరితంబులై బలిసిపెరిఁగి యొక్కొకమేరునగంబు భాతిఁ గన్పట్టుచుండె. తోడనున్న భక్తగణంబులు చౌడయ్యపాలికిం జని "దేవా! యీముసిడిపండ్లను శివార్పితంబులుగాఁజేసి కడుపార మెసవవలెను నానమూఁ బొడమినది నీయానతి! నెదురుచూచుచున్నవార"మనిన ముసిడిచౌడయ్య ముసిముసినగవు మొగంబునలంకరింపఁ దనచేతికరవాలంబా చెట్లమూలంబులకుఁ

దగులనిచ్చి యొకరాపురాచి యథేచ్ఛఁగా భుజింపుఁ"డని పిలువ సంగ భక్తులందఱా పంక్తుల మెండుగఁ గూర్చి లింగసంగతంబులుగావించి కడు పులసింప భుజించి "నేఁడుగదా ముసిఁడిచౌడయ్య నామము సార్థకమయ్యె"నని యాతనిం బొగడిరి అంతమఱునాఁడు చటఁగదలి చౌడయ్యయు భక్తులును కళ్యాణపురంబునకుం జనిరి. తొలినాఁటి తనశివపూజాసమయమున బసవేశ్వరులు తనయిష్టదైవమగు సంగమేశలింగమూర్తియందు చౌడయ్య స్వరూపమును బొడఁగని యాతండరుదెంచుచున్నవాఁడని యెఱింగినవాఁడు గావునఁ గొన్నియడుగు లెదురేఁగి పాదంబులకుఁ బాద్యంబును హస్తంబులకు నర్ఘ్యంబునొసఁగి యింటికిఁ గొంపోయి శివపూజచేయించి విందొనరించి కళ్యాణపురంబునఁ గొన్నాళ్లుండుమని ప్రార్థించి యీశ్వరభావంబున నాతని నారాధించుచుండెను ఇట్లుండఁగొండొక దివంబున వీరశైవము రాచూరు తెల్లరు నాతనికిం గళ్యాణంబు గావింపనూహించి యచేకపేవనలిచ్చి పెండ్లికిం బొమ్మని బహునంబుగావించి తామును తోడఁ జనుచు వివాహంబునకొఱకని గొనిపోవుచున్న సమయంబున మర్త్యలోక చతుష్పథమార్గంబున నొకతపస్వి మృతకళేబరమును వాహకులు పరేతభూమికిఁ గొనిపోవుట చౌడయ్యగని పెట్టి "ఔరా! యీమహాతపసిచే దీవనలొందమి నీతఁడుఁగూడ రామి నాకీపెండిలి యేలయని యావాహనంబు నాపి దింపించి ఖడ్గంబునూడఁ బెఱికి యాతపసితనువు రెంటఁ జేసి "మునివరా! గ్రుక్కనిక్కి లేచిర"మ్మనవుడుఁ గట్టిన త్రాళ్లు దెగి యందుండి తపసి లేఁచి నిద్రమేల్కొనినవానివలెఁ గండ్లు నలుపుకొనుచు వచ్చి చౌడయ్యకు నమస్కరించి నిలుచున్నవానింగని చౌడయ్య "యోయయ్యా! నీవు సాక్షాత్తు మనుసికయ్యావు ఏలయీనరవాహనంబున నయలు వెడలితివి నీసంగడీఁడు కుబేరుఁడు నరవాహనుండని నీకు నట్టికోరిక పుట్టెనా? ఇఁకఁ జాలు నావాహకులం బొమ్మనని నాలోఁడన పెండ్లికరుదెమ్ము నీయాశీర్వచనరహితంబగు పెండ్లినాకక్కఱలేదను

టయు నాతపస్వియు ముందఱనడువఁ జొచ్చెను అంతమఱికొంత దవ్వు లనరుగుచో నచ్చటఁ బసులకాపరిపిల్లకాయ లాడుకొనుచుండెను. యా పులమేయవిడచి యవిచేవరితోఁ ద్రోవదప్పి వెడలునపుడు వానిమళ్ళించుచు పాటలుపాడుకొనుచు గెంతుచు చెట్లెక్కుచు విహరించుచు నొకవిషయంబునఁ దమకువివాదంబు గలిఁగిన నాతిగవ్వఁదీర్ప నందలియొక పెద్ద పెయ్యలవాఁ డందఱఁ బిలిచి యీతగవునకుసాక్షి యీబసవ వటవిటపియె యనుట చౌడయ్యవిని వారలఁ జేరఁజీరి "యోరి' పాపలారా, బసవమఱ్ఱియేమిరా?" యనియడిగెను అయ్యా! దీనికొకగాథగలదు తమతాతచే వింటినని మాతాతమాకుఁ జెప్పెడివాఁడు. వినవలదేని దద్వృత్తాంతంబంతయు నెఱిఁగించెదనని యిట్లు చెప్పందొడఁగె

"పూర్వకాలమునందు రెండువృషభంబులు బలదర్పితములై యొండొంటితోఁ బోరాడి యహోరాత్రములు మల్లయుద్ధముసేసి తుదకొకదానిచే నొకటి యోటుపడియె నంతనిచట శివభక్తులావచ్చి యదాని నిటు సమాధియొనర్చి దానిపై నీమఱ్ఱి మొలిపించిరి నాటంగోలె నీమఱ్ఱి చెట్టునకు బసవమఱ్ఱియనిపేరు, దీనిఫలంబులు మాంసఖండంబులం బోలి యుండి మాంసపురుచి గలవియైయున్నవి దీనిరసంబును (అనఁగా చెట్టునఱికిన వచ్చెడిపాలు) రక్తప్రాయంబు కడునెఱ్ఱగానుండు" నని చెప్పెను. అదివిని చౌడయ్య నేఁడు బసవనిచావువింటిమి బసవనందియం దిబుగా ముందునని వివాహంబునాకేల యని రొంటనున్నకత్తి దానిమొనలవత్తి "మఱ్ఱిమూలంబుననున్న యోబసవనందీ! లేచిరా" మ్మనెను అప్పుడు నాఁడు పూడ్వఁబడిన యావృషభంబు దుంబురారి తొంటిరూపంబున గుబాలున లేచి యొకగంతువైచి చౌడయ్యను మూచూచి చెట్టుమొదల వాసనఁజూచి మూత్రవిసర్జనంబుఁ గావించి కాలుద్రువ్వి తోఁకయూడించి గిరగిరఁదిరిగి మఱ్ఱిప్రదక్షిణించి ఘణిల్లుమని ఱంకెవైచి ముందున్న తపస్వితోఁ దానును బురోగమనంబున వివాహంబు

నకరుగుచుండె నిట్లు దపసియు నాంబోతును గొలిచిరా వివాహంబుకే
గుడు మార్గమధ్యమున నొకయతి దీర్ఘ ప్రసారితంబగు మహాసరిత్తుంగని
యాకసంబున కంటుచుండెడు నందలియలల కల్లోలంబుగాంచి తొలం
గిపొమ్మని చౌడయ్య తననిస్త్రింశం బానదీకీళులం ఝుళిపించి గంభీర
ధ్వానంబునం బలుక నాకాశగంగచే శివభక్తులప్రభావంబు విననేఁగనో
యన్నట్టుల మీఁదికెగయునలలతో నొకపాయయయి ప్రాఁగవతిల్లిఁ జెలిమి
సేయఁబోయెనో యన్నట్టుల గ్రావకపాలోప నింకిగాత్రేః నూర్మికార
హితంబగు నల్పప్రవాహంబుగల పాయయొకటియుఁ గాఁ ద్రాడువాయమై
నడుమ వెడల్పుతోఁ బ్రవహింపంగిన చౌడయ్య ముందునడుచుచు గత్తినెత్తి
చూపుచుఁ రండని పిలువ నందఱునాయేఱుదాటి యవ్వలఁ జనినిలుచున్న
చౌడయ్య తిరిగిచూచి మోఱుంజేసి తుళ్లులేక మెల్లనఁ బొమ్మనియా
నతిచ్చి మునివృషభుంకును వృషభంబును మునుసనుపఁ గళ్యాణంబున
కుంబోయి క్రియాలోపంబు గాక వేద మంత్రపూరితంబుగా వివాహ
క్రియా నివర్తి యొనరించి కల్యాణపుర పునరాగమనంబున ముందున్న
బుసివృషభములు చంతంబుఁ బురిజనులువిని యమందానందంబునం
బౌరలుఁ బురప్రవేశంబుగావించి యగజాప్రయోగ మంత్రఘోషంబగు
వైదికవీధి నరుగుదఱి నొకబాలశశిముఖి యాతనికి నెదురై నమస్కరించి
శతాయుఃపరిమాణపుగమ్మని దీవనఁబొంది నాఁటిరేయి సుఖంబుండి మ
ఱునాఁడరుణోదయంబున నరుణకిరణ తనయునాయుంబునకుం బయనంబై
పోవుదాని నావాహనంబుతోఁగూడ మోసికొనివచ్చి దానితలిదండ్రులు
చౌడయ్య ముందఱఁబెట్టి నిన్నఁగడా యీబాలనీచే శతాయుఃపరిపూ
ర్తిగా వరంబునడసి నేఁడు మిడిసినది. నీయాశీర్వచనమె గుఱిదప్పెనె
డల నిఁక నెవ్వారి యాశీర్వచనము నిలుచును" అని యేడ్చువారలం గనిక
రించి శానాశవంబునొద్దకుఁబోయి మండలాగ్రంబున దాని తన్వగ్రంబు
నంటి 'బాలేందుముఖీ! ఏల యీలీలనిద్రించెదు పగటినిద్దుర పద్మముఖు

లకుఁదగునా? కమలనయనవలన యనకమలంబులు పగటిపూట వికసించి యుండవలెఁగాని ముకుళింపవచ్చునా?" యనుఁడు నిద్రమేల్కొనిన భాతి నానాతి లేచి కూర్చుండెను అంతకుమున్న దానితలిదండ్రులు చేతులు జోడించి నిలుచున్నవారలతోఁ దామును కరకమలంబులు ముకుళించిరి సలువురకు నప్పటికిగతించిన వయఃపరిమాణంబుగాక ప్రత్యేకశతాయుః పరిమాణాయువు నొసంగి గమ్ముమ్మఱను లింగసంగత దేహులఁగావించె అంత నాపుజనులు వీరువారనక యెల్లవారును జచ్చినవారి ప్రాణంబులు మరలనొసఁగి వారలకక్షీణ నాదతత్త్వరక్షాంశి యోపుఁగాని యన్యులోపుకురే యని తన్నుఁ గాని పొగడుచుండఁ జోడయ్యయెప్పటి యట్లఁ దనయథాచిత వర్తనంబునను చెట్టెమెడఁ గొందఱు పరమతావలంబకులు తనులోఁదామ చౌడయ్య ప్రభావమునుగూర్చి ప్రశంసించుకొనుచు" సీతంబా దాడనాడుకొని పాపాస్మాంకంబు నొందినవారి ప్రాణంబులు వారికిమరల నొసఁగు సమర్థుండు గాని, యెన్నఁడో సచ్చి కుళ్ళి కంపుగొట్టుచున్న మృతకళేబరమును పునర్జీవితఁ బుగఁ జేయఁ జాలునే? చూతము" అని వారందఱుఁ గలసి యొకగోనెసంచి దెచ్చి దాని జీని కాళ్ళుచేతులు కన్నులు ముక్కు చెవులు,తల కడుపు, వీపు, వ్రేళ్ళు, గోళ్ళు, మొదలగు నవయవంబులు గలుఁగట్టి లోనగడ్డికూరి యొక్కడక్కడఁ దాళ్ళతోఁ గట్టులుగట్టి యూరివెలుపల నొకపాడుగుడి వెనుక బదిలపఱచి వేర్వేఱ నొకరినొకరు చౌడయ్యకు వినఁబడువట్లున "ఊరికడనున్న పాడుగుడి వెనుక నొకజంగమతపసి కళేబరమున్నది. ఏనాడుసచ్చి యటఁబడినదో తెలియదు కుళ్ళి కంపుగొట్టుచున్నది ఎవ్వరునట సన వెఱతురు పాపమా గతజీవునికిఁ బ్రాణదానంబుసేసి చౌడయ్య బ్రతికింప నోపునేమో?" యని సంభాషించుకొనుచుండ నందుఁ గొందఱు "మనమితరులవలె భయపడినలాభమేమి? మనము మతేతరులమైనను శవము జంగమమతశవము అదిగో శివచిహ్నంబు లగువిభూ

తిరుద్రాక్షాదులు గనఁబడుచున్నవి. దానిని చౌడయ్యతప్పక బ్రతికింపఁ గలఁడుగాని వానినొక విమానమున నెక్కించి మనమండలము మోసి కొనివచ్చి యాయనయెదుటఁ బెట్టుఁడని యనుకొనుచుండఁగని యొకఁడు తనచేతికఱ్ఱతో దానిం బొడిచి “యౌరా! కుళ్ళుగుమ్మడికాయవలె లో లోనఁ గుళ్ళినదిరా. కఱ్ఱగుచ్చినంతనే బగిలినది ఎంతనీరు పైకిఁబుస్సునఁ గారుచున్నదో. కంపు కంపు బాయఁజాల” మనుచు నొకవాహనముఁ గల్పించి దానిపై నాశవమును బెట్టి నలువురు మోసి చౌడయ్యకడ్డెదుర బెట్టిరి దానినామహాత్ముఁడు గని యిది భక్తులు చేసిన మాయగాని మఱి యొకటిగాదు కానీ, దీనినిఁ జూచి జనులందఱు వెఱఁగందఁ నొకజంగమ మునిఁగాఁ బొందుపఱచెదనని డాయుంచఁబోలు నవకరవాలంబు నేలనాని దాని నాశవంబు శిరంబున మోపి “యోబుధనుత నెలదాల్పా! యల్పంబగు నీరూపంబున నేలయడంగితివి? నిన్నుంగనునిచట భక్తులెందఱు వేచియు న్నారో చూడుము. ఈక్షణము వేగమ లేచిరమ్మా” యనుఁడు నామా యాశవంబె యొక యమానుష రూపంబున లేచివచ్చి చౌడయ్యపాదము లపైఁబడి “భక్తపోషకా! నేనొక జంగమభక్తుఁడను తొల్లియేజన్మంబు నులేక యిదియేనా తొలిజన్మంబుగా నీచేతన సృజింపఁబడిన వాఁడను పామరులగు భక్తులునన్ను గోనెసంచులతో నిర్మించి నీమూలమునఁ బ్రాణములు గలవానిఁగాఁ జేయించిన కన నేఁటినుండి నేను గోనెదా సుఁడను నామంబుతో నీకడ నీయనుగుబంటనై పరిచర్యలు సేయుచుం డెద. నన్నుఁ గాపాడి రక్షింపుమా” యని సాష్టాంగదండంబిడి లేవకున్న నాతని లేపి పరిచారకగణములో గలుపుకొని యామాయఁ గావించినపా పమతులగు పరమతాచారులను హతులఁ గావింప దలఁకొన నాతనికిన మ్రులై వారెల్ల నతిలజ్జావనతశిరస్కులై వేఁడుకొన్న వారలను గటాక్షిం చి యితరమత చిహ్నంబులం దీయించి లింగసంగతదేహులం గావించి బుద్ధిగలిగి మసలుకొం”డని బుద్ధిసెప్పిన వారలు అసమానధైర్యవీర్య

ప్రతాపధాముండవగు నోచౌడయ్యభక్తవరా! శరణాగతత్రాణకృపాణధురీణా! పాపచిత్తులము దుష్కర్ములము జ్ఞానవిహీనులము శివభక్తివిరహితులము నీయెడల నపరాధంబొనర్చినవారము "అన్యథాశరణం నాస్తి త్వమేవ శరణమస్మాక"మ్మని నీయడుగులఁ బడ్డవారము. మమ్మురక్షింపుము నీవేమావాలిటి ఫాలాక్షుండవు మాయనేకజన్మసుకృతపరిపాకంబున నీపరిచర్యసేసి నీదాసానుదాసులమై యిలఁగలకాలము మనఁగోరుచున్నార" మని యనేకప్రకారంబులఁ గైవారములుసేయుచు చౌడయ్యకునమ్రులై యుండిరి. ఈమసిఁడిచౌడయ్య చరితము జదివినవారును విన్నవారును వ్రాసినవారును వ్రాసితేని యీశభక్తులై సకలసుఖంబుల ననుభవించి నిటలాక్షుని లోకంబునఁ దుదిని శాశ్వతపదవినుందురు.

మడివేలు సురియ చౌడయ్యకథ.

మఱియు సురియచౌడయ్య యనునొక భక్తుఁడు జితేంద్రియుండును భూతదయాసాగరుండును విగళితసంసారబంధుండును శ్రద్ధానుష్ఠితకర్ముండును సజ్జనసిద్ధాంతుండును సంగవిహారదూరుండును సదావిశ్వనాథనత్యంతును కారుణ్యమున్నండును మాయాప్రపంచవిర్వాంచితుండును నగుటరసాన్ భక్తాజిహాస్య్రగేయును లోకోక్తిననుసరించి గురులింగభావంబులఁ జరలింగంబులనారాధించుచుండును అతఁడుకల్యాణపురంబుననున్న భక్తులనాశక్తితోఁ బ్రార్థించి గృహంబునకుం గొంపోయి పాలును నేయియు పప్పుఁగూరలుఁ జాయఁబులును బెల్లుగు గారెలు బూరెలు సపూపంబులు నరిసెలుఁ బంచపక్వాన్నంబులు షడ్రసోపేతంబులగు నాహారపదార్థలం బౌతౄలలో నొడ్డనసేయించి వారలశివపూజలు సేయించి చేతులుజోడించి శిరంబునఁదాల్చి "మహానుభావులారా! భుజింపుఁ"డని ప్రార్థింప హరభక్తులకు జంగమలింగమూర్తులు కడుపులకింపార భోజనంబులు సేయుచుందురు ఇట్టుభక్తులకు శివపూజలుగావించి తానును

గూర్చుండి నిజలింగమూర్తిని బూజించునపుడు దానభిషేకమొనర్పక పూర్వమె యాశివుని నేత్రములనుండి హర్షాశ్రులు గారుచు దేహమంతయుఁ దడుపుచుండును. సజ్జయందలి పువ్వులఁగొని పూజించుటకు మునుపె నిజమనస్సరసిజము హరునిశిరంబునఁ దనరుచుండును. వృకధూపం బొగ్గియందు వైవకమున్నె యీశ్వరునందలి వాసనలు పై వెడలును దీపము వెలిగించుటకు మునుపె యాత్మజ్యోతి భూతేశుముందఱ వెలుఁగుచుండును. పక్వపదార్థంబు లర్పింపకమున్నె దనప్రాణముపహారమై యమరుచుండును ఇట్లా శర్వహిర్నిష్టల లింగముఖమనోభావంబున నిత్యంశివపూజసలుపుచు నైవేద్యంబొసంగు తఱుణమునకుఁ దనయొద్దనున్న సురియయొఱఁబాసి ప్రాణమునకడ్డమునిల్చిన దానినందుకొని పూజావేదికకొకమూల బెట్టి "స్వామీ' నీవునాచేతియన్నంబుఁ బ్రత్యక్షంబుగా స్వీకరింపలేనిచో నీసూరకత్తిచే గొంతుఁగోసుకొనియెదఁ దలచి యొకబంగరుపళ్లెంబున సకలపదార్థంబులుం బెట్టిచి వానింగలయఁ గలపి కళ్లుకళ్లుగాఁ జేసి యొక్కొక్కటి నెక్కవమనంబున మిక్కిలికటి దేవరనాహ్వానంబు సేయుచు నందియ్య నయ్యాదుశేఖరుఁడును దన చేయుసాఁచి యా ళ్లంపుకొని యత్యాప్యాయముతో నారగించెను. ఇట్లుప్రతిదినమునఁ ద్రిసంధ్యలయందు సురియచౌడయ్యతోఁ జంగ్రచుండును ప్రత్యక్షముగా నాతని చేతిప్రసాదం బారగించుచుండె సంసారసంక్లేశపారావారంగతుండై యాతండుని-డుమనంబున మెండగుభక్తిసలుపుచుండును. ఇట్టుపూర్వకాలమందు సైతము భవంతుండగు వేదండచర్మాంబరుండు భక్తవాత్సల్యంబున వారలయిండ్ల నారగించుచుండెడివాఁడనివిందుము కరికాలచోడుఁడను కాలకంఠుఁ భక్తుఁడొకఁడు దొల్లి యెత్తిగాఁగాఁగిన మిగడపాలు మున్నూటయిరువదిపుట్ల నూతనతులుం బులవించి యందుకుందగిన శాకంబులను ముప్పందుమువిరియాలతోఁ బాకంబుసేయించి పళ్లెరంబులలో భక్తినునిచి యాయుధహస్తు

డై యీశేషముం దఱఁ బెట్టించి యారగించుచప్పుడు వినవలయునట్లు వినఁ
వినఁబడని నో మెసఁగోసుకొని మెద ననియు వినయముతో నిలుచున్న
యాతనికి శ్రుతిగోచరం బగునట్లు బుడబుడఁ బీల్చి జుఱ్ఱినచప్పుడును
మీఁగడయుఁ గాయగూరలును నమిలినధ్వనియుఁ బిప్పినుమిసి వైచిన
స్వనంబునుఁ గలుగ॥ జేసి యారగించెనట మాదర చెన్నయ్య తొలిచి
నమున ఘనముగ భక్తితో సేవున కంబళివెట్టి మఱునాఁడు నట్లే యొన
ర్చి యామెంగిలి పాత్ర నిత్యము నంబలి ద్రాగు పాత్రగా నుంచుకొమ్మ
న నది యాతనియందలి యాదరంబుఁ నంబాధముండఁగాఁ గ్రహించె ననివిం
దుము. మఱియు శ్రీరామమున వీర గోడన్న తాఁ భుజించుచుఁ దన
కుమిఁగల జలిన్నైన కడి నగమునిని మఱిచెన మనసాప్పక దానినొకచి
న్న పళ్లెరంబున నుంచి తనదాసిచేత నీశ్వరాలయంబున కనుప నదిసని
యద్ది మాయక్క నిన్నఁ డినుమని యా పీఠమ్మైకో" మ్మని యుంచి
య్యా! మేశ్వరఁగిందా కో పినసంనుకొం మా మెంగిలిముద్దఁ దిని యా
పాత్ర నాకో వెలి చలుపల బసవైచునని పెద్దలు సెప్పగ వినుదుము ఇ
వ్వశండఁజాఁ గను గొనుచుండె నరియ చౌడయ్య చేతి కళ్లందుకొని
భుజింపలేనా? అట్టి యీసుకియ చౌడయ్య కథ వినువారును, జదువు
వారును వ్రాయువారును, నొరులకు వినుపించువారును, వ్రాసినపాత్ర
ములను బత్తితోఁ బూజించువారును సద్యోముక్తిం గందురు.

తెలగాగొమ్మయ్యకథ

శివభక్తియుక్తుడును బాపహితుండును చిదగ్నినిర్దళితశుభా
శుభకర్ముఁడు కారణజన్ముఁడు నిస్తులయశుఁడు వీరశైవుఁడు సంగరహి
తుండును సతతజంగమలింగార్చనాసక్తుఁడును కిరాతిపురారి యీరూపం
బున నవతరించెనో యనునట్టుల శివసారూప్య శారీరచిహ్నుఁడునగు తెలఁ
గుబొమ్మయ్య యనుభక్తుఁడుగలఁడు. తండసమానదానవిద్యాపరా
క్రమధురీణుండై శివభక్తిపరతంత్రుండనై లోకహితార్థంబు జన్మించి

నవాఁడుగావున నిత్యజంగమలింగపూజావిధానుండై కళ్యాణపురంబు
ననుండును

ఆతం డటులనుండఁగా శ్రీశైలంబున శివానందుఁడను నొకముని పుంగవుండు తపశ్చరణైకవృత్తి నొకయాశ్రమంబు కల్పించుకొని తపోనిష్ఠనుండ నాతనియొద్ద తెల్లఁబుట్టిబలిసి నీలాద్రిపతె నగువడుచుండెను. అచటికొకనాఁడు గంధర్వులుతమ భార్యలతోఁ గూడి స్వేచ్ఛావిహారంబులుసలుపుచు నాతపోవనాకాశగమనంబున నేఁగుచుఁ గొండవలెనున్నతంబుగాఁగన్పట్టు నాతపసిపుట్టంగని యిదియేమొచితమ్రను. ఇచ్చట నున్నది కొండగాదు కేవలము ఉత్పయనుంగాదు లోనబురబురగ ఉరుకు వినబడుచున్నది ఇదియొక కదలమెదలలేని యొకమెలుగుగొడ్డయియుండునని తమలోఁదామనుకొనసమయంబున నచటనున్న యాముని శిష్యుండు తనగురువును భృంగీశనివాసస్థుఁడున కలుపించి "యోయిగంధర్వులారా! మీరైదరగమనంబునకు గర్వించి క్రిందుమీదు గానక మహానుభావుండగు మాగురు నిమ్రుగ్రప యునిఁగా మాటాడుచున్నవారు. మీగర్వమె మిమ్ము నలచినచున్నది నేఁటి మొదలు మీరండఱు నాలుబిడ్డలుసహా మృగంబులై యారణ్యములఁ దిరుగుచుండుఁడు" అనికఠినంబుగాఁ బలుకు నాతనికి గంధర్వులునమ్రులై "మేము తృణీకారభావంబున ననలేదు అమాయకంబుగా కట్టుగనఁబడినది కనుక మమ్ము క్షమింపు" మనవుడు "వాఁడు నా వాక్యం బమోఘంబు బ్రహ్మలిఖితమైన నొకప్పుడు తప్పవచ్చునుగాని నాశాపంబు దప్ప"దనెను వారుమోక్షణంబుఁ బ్రసాదింపుమన నాతండు మీరెల్లఱు కళ్యాణపురపరిసరారణ్యంబున మృగంబులరై తెలుగు బొమ్మయ్యచే వేటాడంబడి మీరుమీగంధర్వ నులంబడిసెదరు. పొండు" నవాడు తక్షణము మృగజన్మంబులనొంది పూర్వజ్ఞానసంపన్నులై యెప్పుడు బొమ్మయ్య వచ్చి నెప్పుడు మనకీశాపవిమోక్షణం బగునని యెదురుసూచుచుండ

టు రెండు చెక్కలగునటులగా ఖండించి పాఱవైచెదను. నీవంటిమూర్ఖులిం దుఁ బ్రయోజనము లే'దని వానితోఁ గఠినముగాఁ జెప్పెను. అంతనా జైనుఁడు చిఱునవ్వునవ్వి "యోమూఢుఁడా! నీమూఢభక్తి విడువుము, జ్ఞానమార్గమవలంబింపుము. 'నిస్త్రైగుణ్యేపథివిచరతాం కోవిధిః కోనిషేధః' అనెడు శంకరసూక్తి వినలేదా? మేము గుణరహితులము. గుణావలంబకులము గాము. గుణాతీతులము. మా గురుబోధ నీవు వినలేదు కాఁబోలు! మేము విగ్రహారాధన సేయము. మాది కేవలము సమాధ్యవస్థనుండు ధ్యానమతము. మనోనైర్మల్యము ప్రధానము గాని, బాహ్యనిర్మలత్వమేల? పాకుడుపట్టినపాత్రకు బైని తోమి శుభ్రపఱచినటులనె నీబాహ్యపవిత్రప్రవర్తనంబును. నీవంటిమూఢభక్తుఁడొకఁడు చెప్పుకాలితో నీశ్వరునిపైనున్న నిర్మాల్యముఁ దీసెనని వింటిని. నీ వెఱుఁగవా? భ్రాంతిలేక నిశ్చలమయిన మనసుతో నేమి చేసిన నదియెల్ల జనసహ్యమగును. ఇంత సుళువాయుంబునకు నీయధికారమేమి? ఇదె సర్వజనగమ్యంబు. ఎవరి భక్తిమార్గము వారు పోదురు. మా భక్తిమార్గమిదియ. ఇఁక నీ చెడుగును పొగులుడుగుము. కాదేని నీతల నీశ్వరార్పణము సేసి మఱలఁబడయుము. అట్లైన నీ సాహసము నీశ్వరు నిఘనతయు లోకంబునకు వెల్లడికాఁగలదు" ఇట్లని జైనుఁ డనునంతలో నేకాంతరామయ్య "ఛీ! పిచ్చిజాపుట మొంతపని కానీ, నీకు తల శివునికిచ్చి మఱలఁ బడయుమనెను, అరిమొంత! ఒక్కసారి నాశిరంబు ఖండించి హరాయుని సమర్పించి మఱల మొలిచిన శిరంబు గలవాఁడనై పిచ్చప్పుడు నిర్బంధం నన్వారును నన్నాటంక పెట్టలే'రని మనంబునననుకొని వానింజేరి యిట్లనెను "ఓరీ! జైనాధమా, నీవు కోరినది యొక ఘనకార్యముకాదు శివభక్తులకసాధ్యములు లేవు శిరమిచ్చి తెచ్చుకొనుట యొకగొప్ప కాదు తొల్లి జంబూనగరనివాస నొకభక్తుఁడు, మహాకాలుండను పేరుగలవాఁడు మహాకాలుండగు శివునికి శిరము సమర్పించి తిరిగిపొందలేదా? అవ్వార్త

గోవిందభట్టునాఁబడు నొకభక్తుఁడు విని తలదేవునికి సమర్పించి మూఁడు నాళ్లకు వేఱొకతలను బడయు లేదా? అదివిని మొదట దసంకయ్యయను నొకభక్తుఁడు నవ్వి "ఆ! యిదియేమి యింత నఱుకఁబడిన తలమూఁణ్ణాళ్ల

మొదట దసంకయ్య తఁ తలనఱికి శివునికిచ్చుట

కాతిరిగి మొలచుట! ఈమూఁడుదినములు శివుఁడచట లేకుండెనా? నఱుకఁబడిన తలగల మొండెము నచ్చికుళ్ల లేదా? వెంటనే మొలువవద్దా? ఐయినను భగవత్సర్పితము సేసినతలను మఱలఁగొనుటగూడునా? నేనట్లు గ్రహింపను. మారు మిన్నితలలు భగవంతుఁడు మొలిపింపునో" అని యెల్లఱుఁజూచుచుండఁ దనతలఁగండ్రకత్తిచేఁ జుట్టుకొనగత్రెంచి శివునిపాదంబులపైఁ బడవైచినఁ దక్షణమునటియొకతల మొలిచెను. దానిందిరిగి ఖండించెను తక్షణమునటియొకటి మొలిచెను. దానినిసైత ముఖండించెను వేఱొకటియుప్పుడ మొలిచెను ఇట్లు మొలిచినకొలఁదిఁ దలలనఱుకుచుండెను నఱికినకొలఁదిఁ దలలు మొలచుచుండెను ఇట్లునఱుకుటకు భక్తుఁడు విసువలేదు. నఱుకఁబడినతలలుభూమిపైన కుప్పకుప్పలుగాఁ బడియుండెను. ఎప్పటికప్పుడు మొలిచినతలయొక్కటి యట్లపై మిట్టిచూపులఁ జూచుచుండెను భక్తునిచే నఱుకఁబడిన తనతలలు నజీవంబులై యీశ్వరసన్నిధిని నిలువంబడి నవ్వుతలయు, వెక్కిరించుతలయు కనువఁబోవుతలయు పాదములపైఁబడుతలయు శిరంబునవిలుచుతలయు ప్రదక్షిణమాచరించుతలయు దండయిడినటుల నేలకొఱుఁగుతలయు స్తోత్రము సేయుతలయు పరిహాసోక్తులువలుకుతలయు నై యనేకవిధంబులనుండఁ దుదకునొకతల పార్వతిపాదంబులకు మ్రొక్కి "అమ్మా! చూచితివా, మాయయ్యసామర్థ్యము. నఱికినకొలఁదిఁదలలు మొలిపించుచున్నవాఁడు నిర్లక్ష్యముగా వాఁడు నఱుకుచునెయున్నవాఁడు తుదకు మేమీఘోరకృత్యముఁ జూడలేక విసుగుకొనుచున్నాము గాని యాభక్తునికిని భగవంతునికి విసుగుదల లేకయున్నది. నీవైన పీరలపంతంబులు

మాన్పింపవే తల్లీ" యని మొఱపెట్టును. అప్పుడు లోకమాతయగు భూతే శునితో "మనభక్తునితో మనకింత పంతమేల. భక్తుఁడు మనకు ప్రియుఁడు. నిజముగఁ గన్నతనయుఁడు. 'పుత్రాదిచ్ఛేత్పరాజయ'మ్మని తమకెఱుం గరే? ఇఁక నీతలకాయలనెల్ల నంతర్ధానంబుసేసి భక్తునితో నీకు నేతోఁ డిటనని చెప్పిమందలించి వానిశిరంబుతో వానినుంచుకొని నియోగిం పు"డని మనవిసేసెను. మనోనాయకివాక్యమును గారవించి యాకాల కంఠుఁడు వాఁకటిచేయువట్టి మఱిఖండింపనీక నీకు నేనోడితినని యతని తలలన్నియుఁ దనశరీరమున నంతర్ధానంబును సేసి నీభక్తి నిదలఁచిచూడ నాకలవిగాదని నిజపరాజయంబు నంగీకరించి భక్తుని సమాధానపఱచె. చూచితివా, జైనా! భక్తుల సామర్థ్యము ఇదియునుంగాక భయంకరా కారులగు ననేకుల మీజైనులను మాభక్తులు పఱదోలిన చరిత్రలు గలవు చెప్పెదవినుము

తిరునావుక్కరసి కథ

తిరునావుక్కరసియను నొకశైవముని యుండెను అతని కాకస్మి కముగా నొకశూల (కడుపునొప్పి) పుట్టెను. అదియెన్నిమందులు తినిన ను కుదురలేదు లోకమునఁగల మందులు మాకులు మంత్రములు తం త్రములు కడుపునొప్పిని మాన్పలేదు ఓర్వలేక యాబాధపడుచుండు నాతనిసోదరి వచ్చిచూచి శివమంత్రప్రభావంబున శివభక్తులాదరమున నిచ్చు తీర్థప్రసాదముల నీశూల కుదురును గాని, యన్యథా దీనికి నివార ణోపాయంబు లేదని యన్నకుబోధించి యతనిని శివభక్తిపరాయణునిఁ జేసెను. అతండును చెలియలిమాటలు గైకొని శివభక్తులశరణుసొచ్చి వారిపదరజంబు శిరంబునఁ దాల్చి వారిచ్చిన తీర్థప్రసాదంబులు గైకొని నంతటఁ దనబాధమాని యనాయాసంబున నిరామయదేహుండై చె ల్లెలింబిలిచి "నీకతంబున నాశూల నివారణమైనది. నేను బ్రతికితిని. ఇఁక నేసర్వదా శివభక్తుఁడనై దాసానుదాసత్వంబు దాల్చి భక్తులసేవయొ

నొకనాఁడు శివపూజార్థంబు బిల్వపత్రిఁ గోయుటకు నరణ్యంబున కేఁగి నా
తని గని మృగంబులు "ఈతఁడె బొమ్మయ్యగా నోపుఁ గాకేని వీనింగని
న మనకు నానందము వొడముచున్నది" యని యనుకొనునవసరమున
నందొకవృద్ధమృగంబు బొమ్మయ్యపాలికిం జని దండము వెట్టి "అయ్యా
మేము గంధర్వులము ఒకమునికుమారుని శాపవశంబున నిప్పాట హ
రిణ జన్మలమై మృగరూపంబులఁ బడియుంటిమి మాఖేచరగమనంబును
గంటె. నీచే వారితులమై మోక్షంబునొందెదము ఇదియ మా కుపర
మావధిగా నాతండు నియమించెఁ గావున మమ్ముఁ బరిమార్పుము
నా కూటనిజమనుట కొకనిదర్శనంబు గనవలెను పెఱవేటకాండ్రకు
మేము దొరకక నీచేతియాయుధపాతంబునను యీ దేహంబులం విడిచి
దివ్యదేహులమై ఖేచరగమనంబునఁ గైలాసమార్గంబున నరిగెదము.
కనిపెట్టు" మనవుడు బొమ్మయ్యయు నిజయోగదృష్టిచే సర్వంబును
సత్యంబుగా నెఱింగి నల్లెయని పురంబునకుం జని మఱునాఁడు వేఁట
కాండ్రం బిలిచి "రేపు మనము వేఁటకుం బోవలెను మనపురంబునఁ గల
వేఁటకాండ్ర నందఱ బిలువుఁడు రానివారల దండింతునని దప్పువేసి
చాటింపించి తానును చిత్రసాయుధములఁ ధరియించి పచ్చట్టుపంచగట్టి
ఖండువా మీఁద వైచి తమతమ సన్నాహంబులతో వేఁటకాండ్రు
తోడనడువఁ జనిచని ముందఱ సాలరసాలతమాల హింతాలాది వృక్ష
జాతంబులతోడను హంసకారండవాది జలవిహంగమములతోడను విల
సిల్లు సరస్సులతోఁ దులదూఁగు నయ్యరణ్యంబుఁ గని మృగయావినోదం
బునకుం దవిలి వేఁట కుత్తరువీయ వారలు కుక్కలగొలుసులు విప్పి వదలి
యాయుధంబుల నేయ నమకట్టిరి ఒక్క మృగమైనను దొరకక బొమ్మ
య్యకట్టెదుటికిఁ బోవుచుండెను అతండు గురిపెట్టి వానిం గూల్చుచుం
డెను. ఇట్లు తమచేత నొకజంతువైనను దొరకకపోవుటయు నవియెల్ల
బొమ్మయ్య చేతఁ జచ్చుచు వెంటనే దివ్యరూపంబులు దాల్చుచు ఖేచర

గమనంబులఁ గైలాసంబున కేగుట వారుచూచి యవికారణజన్మమృగ
ములని యూహించిరి బొమ్మయ్య దినమున కేడేసిమృగంబులఁ జంపి శివ
పురంబున కనుపుచుండగా బొమ్మయ్య వేఁటాడురీతిఁ జారులవలనవిని రా
జును బసవేశ్వరులును గలిసి యరణ్యంబున నాతనివేఁటసూచి యరుదం
దుచుండిరి అప్పుడు బసవేశ్వరులు రాజుతోడను పురజనులతోడను
"గురుధ్యానమను బిండివాలమున సంసారసింహంబును బరిమార్చి భక్తి
సమాధనమను ముద్గరము పూర్వజన్మ దుష్కృతములను భల్లూకముల
నడంచి గుర్వాజ్ఞయనుఖడ్గంబున శ్రమపుండరీకంబు నాళంబుతో ని
ర్మూలంబు సేసి సుజ్ఞానమను దీర్ఘాపిచే నజ్ఞానమను వరాహంబుగ్రుచ్చి
ఘొత్తి భక్తియనుతోమరమునఁ బ్రపంచమాయ యను మనుఁబోతు
గ్రుళ్లడంచి నిత్యప్రసాదంబను వింటి నింద్రియంబులను వేళ్లను పాఱఁ
ద్రోలి నిర్మలశివనామస్మరణమును కిరాపిచే లోకజాలంబను మిండకాని
గండడఁగించి భావప్రాప్తియను నీషణత్రయమును హరమహిమయను
పట్టణంబున, పరమతవాసులను మృగంబులం జంపి యిట్లుబహిరంతర్మృ
గయావిహారుండగు బొమ్మయ్య కాటవిమృగంబుల నరనిమిషంబులో
దునుముట యొకయాశ్చర్యమా? వెసను బ్రకృతిననుసరించి దినమునకే
డేసి చంపెను" అని బొమ్మయ్య మహత్త్వంబు గొనియాడుచుండ
బొమ్మయ్యయును యథాస్థితిం గనరె. ఈబొమ్మయ్య చరితంబుఁ జదువు
వారు విన్నవారు వ్రాసినవారు శాశ్వతసుఖసంపదల ననుభవింతురు.

బసవపురాణము.

షష్ఠాశ్వాసము

—— 'o' ——

(ఏకాంతరామయ్యకథ)

మఱియు మహాకాలాక్రమశాలియు యథావిధి సదా సమర్చిత శూలియు, జైనమతమేఘపటల ఝంఝామారుతుండును, జితేంద్రియుండును, భువిసంస్పర్శనమాలాపాది వ్యాపారదూరుండును నిర్భీతుండును, పరమతావలక ప్రహారణగుణోదరుండును రౌద్రరసవీరభద్రుండును వీరశైవమార్గప్రచారుండును శంభుపదసేవానావధానుండును రహస్యభక్తి సంయుక్తమానసుండును ధైర్యశౌర్యౌదార్యగాంభీర్యాది సమస్తసుగుణోపేతుండును స్వచ్ఛందయోగమార్గగమనప్రవీణుండును నగు నేకాంతరామయ్య యనుభక్తుఁడొకఁడుగలఁడు అతఁడు ప్రతిదినము శివపూజానంతరము ప్రమథగణలోకంబునకరిగి వారలతో నిష్టాగోష్ఠినుండి మఱిల పూజాసమయంబునకు భూలోకంబునకేతెంచి, పూజానంతరమున తిరిగ యచ్చోటికినేగి యీప్రకారంబున నిత్యత్రికాలశివపూజాసమయములందు భూలోకమున శంభుపూజాసముగుండై, తదితరకాలముల నుగ్రనిప్రమథగణలోకంబున తద్గోష్ఠినుండుచు నుభయలోకంబులకు గమనాగమనంబులు యధేచ్ఛగాసలుపుచుండును ఇట్లుండనొకనాఁడు చంద్రహాసుఁడు భూలోకమున నడుగంటిన శివభక్తినిమఱల నుద్ధరించి వృద్ధిసేయుమని నందికేశ్వరు నియోగించి యంప నతండు బసవావతారంబునఁ గళ్యాణపురంబున బిజ్జలరాజుమంత్రియై యున్నవాఁడని యాతనికీర్తి ప్రతాపంబులువిని తద్దర్శనార్థము కల్యాణకటకమున కరిగి తనరాక బసవేశ్వరు లెఱుంగక మునుపె యొక దేవాలయంబున కేగి యందుశివలింగ దర్శనస్పర్శనపూజాధ్యానాది క్రియాలోల

త్వంబునఁ గొంతప్రొద్దుపుచ్చి బయటవచ్చునవసరంబున నొకశైవుఁడు
శివాలయంబులోనికిఁ జెప్పుకాలితోఁ జనుచుండఁ జూచి "యోరీ
మూర్ఖా! పాపాత్ముఁడా! పశువా! యేమిరా నీయాగడము. చెప్పుకాల
తో నాలయములోని కేగుచున్నావు ఛీ! భక్తిహీనుఁడా! నీముఖముఁ
జూడరాదు తక్షణమా జోడవతల విడిచివచ్చి స్వామికభిముఖముగా
నేలనొరఁగి సాష్టాంగదండంబు వెట్టి యోయీశా! యభవా! నేనజ్ఞుఁ
డను మూర్ఖుఁడను నెఱుఁగక సేసినయీపాపమును క్షమించి నన్ను
రక్షింపుము అని వేఁడుకొనిపొమ్ము అట్లయిన నీయెడల నీప్రాణంబు
లుండును. కానిచో నాచేతియీకఠారంబు జూచితివా? దీనితో నీశిరం
నర్చుచు నద్దుష్టుం డొక్కండు లింగధారణంబు స్వీకరించి మనియెద"నని
చెప్పి యావెంటనే పగలూరను (దీనికే యిప్పుడు కడపజిల్లాలోనున్న ప్రొ
ద్దుటూరందురు) గ్రామమునకుంబోయి యచ్చటనున్న యొకశైవగు
రుంగాంచి నమస్కరించి "దేవా! నన్ను మీకింకరుఁగా గైకొని నాకుశి
వజ్ఞానోపదేశంబు సేసి రక్షింపు"మని నిలుచున్న యాశైవగురుండాగాం
చి యాశైవగురుం డాతని గురూపసేవాభక్తిని జేపట్టి తొలు
దొల్తఁ బంచాక్షరీమంత్రోపదేశంబు సేసి దానిని యథావిధానంబున
న్యాసపూర్వకంబుగా నుచ్చరింపఁ జేసి దీక్షయొసంగి పుణ్యకలశోదకంబు
ల నభిషేకంబొనర్చి లింగప్రాణగావించి యాతని దేహంబు తల్లింగసంగ
తంబు గావించి లింగమయప్రాణునిఁగా నొనర్చి పాంచభౌతిక దేహా
భిమానంబుం జెడఁగొట్టి లింగదేహాభిమానం బుపదేశించి వాయుమ
యంబులగు ప్రాణంబుల చాపల్యంబును పృథ్వీమయంబగు దేహంబు
ల యస్థిరతము నగ్న్యాపోమయంబులగు క్షుత్పిపాసల స్వరూపంబును
తన్నివారణోపాయంబులు నాకాశమయంబగు తృష్ణాగరిష్ఠత్వంబును
శమదమాదుల దానినడంచుమార్గంబును జ్యోతిర్మయంబగు జ్ఞానదీప
ప్రభావంబును దానియఖండతేజోవిరాజత్వంబును కామక్రోధలోభ

మోహ మదమాత్సర్యంబులను నరిషడ్వర్గనామకాంత స్సత్రుస్థితియు జ్ఞానరత్నంబునపహరింప వారలాగ్గురు సర్వదా వేచియుండుటయు శత్రువులకుఁ దస్కరులకగమ్యంబగు దుర్గంబున ధనగుప్తియొనర్చి దానిఁగాఁ పాడుకొనునటుల గృహస్థాశ్రమ దుర్గగుప్తిని జ్ఞానధనసంరక్షణోపాయంబును మఱియు ననేకంబులగు శివరహస్యంబులును దేటతెల్లంబుగాఁ దెలిపి యాత్మలింగార్చనా విధానంబులును వీరశైవులకు సర్వంబును లింగార్చనమెయనియు లింగవీక్షకన్న వేరుదీక్షలేదనియు లింగదేహాలింగవార్గులే వీరశైవులనియు ననేకంబులగు తప్పూజాద్రవ్యవిశేషంబులును వేళావిశేషంబులును భక్తపరిపాలనలాలనాదికంబులును సవిస్తరముగాఁ దెల్పి యనల్పశివభక్తునిఁగా నొనర్చుటయు నాతిరునావుక్కరసియు వీరశైవుండై విభూతిరుద్రాక్షల ధరియించి యథాకాలశివపూజలు గావించుచు భక్తులనారాధించుచు శివదీక్షా పరతంత్రుండై యుండఁ దక్కినజైనులు "వీఁడు మనమతముఁ విడిచి శివమతము నవలంబించెను గాన వీనిఁ నేనుఁగు కాల ద్రొక్కింతు" మని కాలుసేతులుఁగట్టి యేనుఁగు కట్టెదుర బాఱవైచి మీఁద నేనుఁగును డీకొల్పిన నది తొండమున వానినెత్తి యోరఁగిల నొకవాఁకు మెల్లనఁ దాలఁగించె ననియె గాని వాని మొదలికిఁ గిరిచిత్తైన భూమియందుంచ నెత్తి మఱల మెల్లగ దిగవిడచెను గజాసురారిభక్తుల నొకసామాన్యగజంబెట్లు బాధింపఁగలదే? ఒక్క పర్యాయము చంపుదమని విషభోజనము బెట్టిరి అదియుజీర్ణమై శరీరమునకు మఱింత మెఱుఁగుఁ గాంతిఁ గలిగించె విసపు మేతరిబత్తులకు విసమమృతంబు గాకుండునే? పిమ్మట నాపక యిడుతుమాయని యనేకకట్టియలం దెచ్చి యగ్నిఁగల్పి మంటగావించి యా పెనుమంటలో వానిఁ బడవైచిరి ఆమంటయుఁ జప్పనఁ జల్లారియా నిప్పులన్నియు నీరయ్యెను. అగ్నిదేవుని లలాటమున నేత్రముగా ధరించిన యా పావకాక్షుని భక్తుల దహింపఁ గాక కాగ్ని కెట్లు దీక్షత్వంబు వర్తించు? ఇఁక వీఁడు దెసను జానాడు. "అగా

ధమగు బొద్దనబావిలోఁ బడవైతమని యట్లు గావించిరి. ఆబావిలోని నీరంతయు నింకి యుండున్న రెండు గొప్పనాగుఁబాము లొకదానితోఁ కనొకటి యంటఁగరచి పట్టి గట్టుననుండి యడుగువరకు నిచ్చెనత్రాడు వలె వ్రేలాడుచు నాతనికి దృగ్గోచరంబయ్యె. వాఁడా త్రాటినిఁబట్టి పయికెక్కివచ్చి మఱల వారలకు శివబోధ యొనర్పఁజొచ్చెను. మహా గంగ జటాజూటమం దిమిడ్చికొని దానిచుట్టును నాగపాశమును శిగపా శముగాఁ జుట్టుకొన్న యాగట్టువిల్తుని దాసులకు కూప గంగ యడంగు నుగాదె ? మఱియు నాగపాశుని భక్తులను నాగపాశమె రక్షించును గాదె. ఇచట నాగపాశ మెవానిని పయికెక్కించెను. ఇట్లెన్ని మార ణోపాయములను వాఁడు చావకుండుటఁజూచి వారెల్లరు "మనమింతిం తలుగాని మహామారణ కృత్యంబులఁ బఱఁగించియు నాయించు విలు కాని దాసానుదాసునిఁ బంచత్వంబు నొందింపఁ జాలమైతిమి. ఇక వానికిఁ బరమభక్తులమై వాని మతమునె యవలంబించి కూడియుండు ట మనకును శ్రేయస్కర" మని వారందఱు నమ్మువారై చేతులుసాచి శిరంబును వంచి సాష్టాంగ దండంబులువెట్టి వారల జైనచిహ్నంబులు విడనాడి శివచిహ్నంబులు ధరించి శివభక్తులై వానితోఁగూడి సంచరిం చుండిరి.

ఇట్లు బహుజైనుల శైవులఁజేసి జైన సమయ కోలాహలుండ ను బిరుదంబు వడసి తిరునావుక్కరసి మహాశైవ మతోద్ధారకుఁడై తా నొక మతబోధకుఁడై తన జైన శివభక్తగణంబులోఁ బ్రమదగణంబు తో బైలువెడలిన సాక్షాచ్ఛంభుండునుం బోలెఁ బయిలువెడలి యనే క నిదర్శనంబులు మహాత్త్యంబులు ప్రజలకుఁ గనఁబఱచుచు మతబోధ కుఁడై యొక యాశ్రమంబు గల్పించుకొని యొకమఠాధికారియై [illegible] డె. వింటివా, జైనాధమా ! మీ జైనమువి పడిన యవస్థయు మాఱల

శివభక్తానుగ్రహంబున వాని మహోన్నత దశయు. నీవు నట్లయగు మని చెప్ప యేకాంతరామయ్య మఱల నిట్లనియె.

తిరువదాందారి కథ.

ఓరీ! వేఱొకయాశ్చర్యము చెప్పెద వినుము. తిరువానూరను గ్రామమున నొకభక్తుఁడు చైత్యాంధుఁడు సదాశివాభిషేకరతుఁ దిరువదాందారియనువాఁడు తనభక్తిరసంబు వెల్లిగొన నభిషేకార్థము నీరు మోపి తెచ్చుటకు గ్రుడ్డివాఁడగుట నోపిక లేక శివాలయముప్రక్క నొక బావి త్రవ్వఁగోరుచుండి నిశ్చయించుకొని తట్టయుఁ బాఱయుఁ గొని శివాలయంబుప్రక్క నొకయిమ్మగు తావు నేర్పఱచుకొని మన్ను ద్రవ్వనారంభించి త్రవ్విన మన్ను దూరముగా మోసుకొనిపో లేక చుట్టును గట్టుగా వేసుకొందునని యూహించి తానావరణగావించిన బావికిఁ బ్రక్క నొక రాటయు లోన నొకరాటయు బాతి యారెంటికి నొకత్రాడుగట్టి యా త్రాటియానవాలున దానిం బట్టి యదేదారిని మన్ను మోయుచు బైట తట్టతోఁ జిమ్ముచు నిట్లు మిగుల నోపికతోడను శ్రద్ధాభక్తులతోడను నూయి ద్రవ్వుచున్నవానిం గని జైనులనేకవిఘ్నములు లేని యవివిఫలంబులగుట నా రాటలనూడఁబెఱికి త్రాటినినతికి బైటఁబాఱవైచిన నా యందభక్తుఁడు మిగులఁ గోపించి భగవదనుగ్రహంబునఁ బ్రత్యక్షదృష్టి బడసి జైనులనెల్లం బాఱఁద్రోలి వారివసతులమూలనొంటుఁ గఁజేసిన యి తిరువదాందారి యాశ్చర్యచరిత్రమును వినలేదా? వినకున్న నిపుడువింటి వికదా! ఇకనైన బుద్ధిదెచ్చుకొని బ్రతుకుము. మఱియొకచిత్రకథఁ జెప్పెదవినుము.

వళ్లనైనాయనకు బార్వతిపాలిచ్చిన కథ.

శ్రీకాళీక్షేత్రంబున నొకశైవబ్రాహ్మణునికి నీశ్వరపుత్త్రుండగు కుమారస్వామియంశచేత జనించెనను ప్రఖ్యాతిగల యొకచిన్నవాఁడుపుట్టెను. వానికిఁ బిళ్ళనయనారను పేరుపెట్టి తలిదండ్రులు మిగులగారా

బమునఁ బెంచుచుండిరి. ఒకనాఁడు తండ్రియాబిడ్డ నెత్తుకొని యొకసరో
వరతీరంబునకుఁ జని తనయునట తటంబునఁ గూర్చుండఁ బెట్టి తానులో
నికిదిగి స్నానమాడుచుండెను. ఆకాశమార్గంబున నాతితివిమానంబు
నఁ బార్వతీపరమేశ్వరులు భూలోకవిహారంబు సేయుచు నాసరస్సునొద్దకు
వచ్చిరి. పార్వతియాచిన్నవానింగాంచి వానిని సుతప్రాయంబుగాభా
వించి భర్తంజూచి "స్వామీ! యాచెరుగట్టున నాడుకొనుచున్న
పిల్లవానింగాంచితిరా? వాఁడుమన కుమారునాకారంబున నామనం
బునకుఁ గనిపించుచున్నవాఁడు. వానింజూడ నాకుఁ బాలిండ్లఁ బాలుచే
పుచున్నవి. ఒక్కపర్యాయము వానినెత్తుకొని ముద్దాడిపాలిచ్చి వైళం
బె మళ్ళివచ్చెదను. అంతదనుక తమరీవిమానంబు నిచట నాపుఁడు."
అని ప్రార్థించి వేగదిగివచ్చి యాపాపనెత్తుకొని శిరంబు మూర్కొని
యద్దాలనిడుకొని పాలిచ్చి యంతఁబోక యొకసువర్ణపాత్రంబునఁ గొన్ని
పాలుపిదికియిచ్చి మఱలిపోయి విమానంబెక్కి భర్తృసాన్నిధ్యముం
బొందెను అంత స్నానంబు సాలించి కొలనువెడలివచ్చిన తండ్రి మొగ
ము నాండ్రించుకొని మిగులఁ గోపముతో "ఓరీ! నీకీపాలముంత నెవ
రిచ్చిరి? నీకుఁబాలిచ్చినన్న యామగువయెవ్వతె? తెలియనిపాలఁతుల
పాలట్లు త్రాగవచ్చునా? ఎవ్వరేమోసమొనరింతురో. ఇప్పుడు నీకుఁ బా
లిచ్చిన యావాలుఁగంటిం జేర్కొంటివేని సరి లేనిచో నాచేనీక్షణము
నీవుమడిసెదవు" అని యత్యుగ్రదృష్టితోఁ దన్నడుగుచున్న జనకునకుఁ
దనయుండు భయముచే వడవడవణఁకుచు "నాయనా! నాకుస్తన్యమి
చ్చిన యామచ్చెకంటిఁ జూడుము. అదిగో! విమానమింకనక్కడ నేయు
న్నది. ఆపరమేశ్వరుని యర్ధాంగమున దేదీప్యమానమై వెలుంగుచున్న
యాయంగనం గుర్తింపుము. ఆమెయే నాకుఁ బాలిచ్చినది. ఆలోకమా
తయే నాకుఁ బాలిచ్చి నాదేహంబు లింగసంగతంబు సేసి కొన్ని సంగతులు
సెప్పి సనియె" నని కొడుకు సెప్పునంతలో నాపుడమివేల్పు విమానంబు

ను దానియందున్న పార్వతీపరమేశ్వరులను కన్నులారఁగాంచి నేలసుం డియై వారలకునమస్కరించి యందుఁబార్వతికి మఱిమఱి మ్రొక్కి యక్కొమరునంసపీఠంబున నెక్కించుకొని నిజాలయంబునకుండని జరిగి నవృత్తాంతంబంతయు నేకాంతంబున దనయింతికిం దెల్పి యిద్దఱు నమం దానందంబున నందనునతిప్రేమమున బెంచుకొనుచుండిరి. పార్వతిస్త స్యపానవిశేషంబుఁ వానికి జ్ఞానోదయంబయ్యె.

అంతనొక్కనాఁడు రెపకడనబ్బాలుండు ఖండపరశునాలయంబు నకుఁబోయి యటభక్తిపారవశ్యంబున నాడుచుబాడుచు గంతులువైచు చు నీశ్వరునుతించుచున్న వానికిఁ బార్వతియొకనురియయు నొకసువర్ణ మయమగు తాళములజతయు నిచ్చిన నాసూరకత్తిని ముఖలనుధరించి తాళమువాయించుచు నారదాదులగానంబును మించురాగజ్ఞానముతో గానంబొనరించి యీశ్వరునుతించిన నాతండునుబ్రీతుండై యసమాన హేమసింహాసనంబును ముత్యాలపల్లకియు శ్వేతఛత్రము నక్షయనిధి యునొసంగెను.

ఇట్లాపశ్చనయనారు శంభునివలన దినపడసెనయుండలుంబెక్కి యు క్కడంబగు మొక్కవ్రాని ధైర్యగాంభీర్యాదార్యాదిగుణంబులచేతు డై సక లవిద్యాపరిపూర్ణుఁడై భేరీకహాళాదివాయిద్యములతో సంచారంబ్రారం భించి యుత్తుంగచోడుని శివభక్తునిఁజేసి రెండువేలబౌద్ధులను శైవులు గామార్చి వారలచే సేవలనందుచు జైనమతస్థులకు తలలువంచునట్లుచేసి మధురానగరపురాజుభార్య శివభక్తురాలగుట నామెపిలుపింప నచ టికేగెనుఁ

అప్పురంబుననున్న జైనబౌద్ధులందఱుఁగూడి రాజసముఖంబు నకుంబోయి “రాజా! జ్ఞానసంబంధియనుపేర నొకబాలుఁడువచ్చి వేద బాహ్యులరని మనలదూషించుచు బౌద్ధులనాశంబు దెలుపుధూమకే తువన పల్లెలోవిఱ్ఱవీగుచు దిరుగుచున్నవాఁడు. వానినెట్లైన నూరువెడల

గొట్టవలె' నన్న రాజును దూరమాలోచించి ప్రజలంగని వారలనోదార్చి "యిత్తుంగ వోమని గురువఁట యీపిల్లవాఁడు ఎంతవాఁడుగాక పోయిన సంత రాజునమ్ముఁడగును. అట్టివానినేదైన వాదముననోడించిపం పుటయొప్పుఁగాని యూరక యెట్లుపంపనొప్పు" ననియెను.

అంతఁ బదునెనిమిదివేల జైనమునులాతనితో వాదించి యోడిపోయిరి. వారావేలుమొగంబులతో జాటకువచ్చి యాతని వంచించు నుపాయంబుగానక యర్ధరాత్రిమున నాతనిచిన్నయింటికి నగ్నిదగిల్చి దానిఁ బరశురామప్రీతిగావింపనిశ్చయించుకొని రాత్రియగుడు నిట్లనే మండుచున్నకొఱవి దెచ్చి యాతనియింటినడి కొప్పునఁబెట్టిరి. అయగ్నియునాతని గృహంబు దహింపనొల్లక ముందఱవచ్చి నిల్చినఁ జూచి "యోహవ్యవాహనా! నా గేహంబు దాహంబుఁగావింపవచ్చితివా? యనియాతండుపలుక నగ్నిదేవుండును చేతులుజోడించి "స్వామీ! నే నట్లుసేయనోపుదునా? మీప్రభావంబునాకుఁ దెలియదా? తొల్లిదక్షాధ్వరవిధ్వంసనంబొనర్చు వీరభద్రుండు మదీయజిహ్వలుగోసి నన్నువిహ్వలుంజేసె నాతనియనుంగు సోదరుండవగు కుమారుఁడ వీవగుట నే నెఱింగియు భవదీయగృహదాహకకృత్యంబున కొడంబడక మీయాన శిరసావహించి నెరవేర్పవచ్చితిని సెలవి"డని భయభక్తులతో నిలుచున్నయనలుంగని" యోదహనా! నాశక్తిసామర్థ్యంబుల వెనుకటిగఁ దలఁతువుగాని యిప్పటికి భూపాలుదేహంబును బొంది యాతనికిఁ దాపోద్రేకంబు గలిగింపుమూ" యనెను. అంత నాహుతాశనుండా రాజు మేన మితిలేనిమంటలెత్తింప బాధకుఁదాళఁజాలక తేఁడు కుయ్యోమొఱ్ఱోయని రోదనంబుసేయ నాతని భార్య మంగయక్కగనిరాజాజ్ఞవడసి జ్ఞానసంబంధించి బిలిపించి రాజుతాపంబుఁబాపుమని నాతిల్లనయు నాడిట్లను. "ఈమూగినజైనులందరు నొకయెత్తు నేనొక్కరుండ నొకయెత్తు ఈభూజాని సర్వాంగంబుల దేహమంతయు వ్యాపించిన యీ

బాధ సగము శమింపఁ దక్కినసగము మీరు పోఁగొట్టుఁ"డని నీరు మంత్రించి యారాజునొడలికి దక్షిణభాగంబునకు లేపనంబు సేయించిన దక్షిణమయామంట లెత్తుటమాని యా భాగంబు నీటఁ దేలినటులఁ జల్లగానుండె వామపార్శ్వమంతయు నింతింతనరానిపొగలేని మంటమండుచుండెను. అప్పుడుజైనులందఱు నొక్కుమ్మడిఁదమతమ మంత్రంబుల జలంబులుమంత్రించి ప్రోక్షించి తుదకు శుద్ధిస్నానంబు సైతముఁగావించిరి మంట యినుమడించెలుఁగుచుండెను. తుదకు నెకిమీఁదు జైనులందఱు వినుచుఁ గనుచునుండఁగ్రైదోయిసంధించి "పిళ్లనయనారీ! నీవుమహానుభావుఁడవు సామాన్యమానవ బాలకుఁడవుగావు పార్వతీప్రియసుతుండగు కుమారస్వామివే నీవు నాఁడు కృత్తికలుగని విడిచిన యాషడాననుం బరమేశ్వరిగాంచి చేరఁదీసి పాలిచ్చి తత్క్షణమసమగ్రవయో విశేషుంగావించి యఖండదైవత్వంబొసంగి యాతని దేవసేనానింగావించి వానిచేఁ దారకాసురుంజంపించెఁగాదె? నేఁడట్లనె యొక సామాన్యజైనమతస్థుఁడగు గోపనయ్యకు నర్భకుండవుగా నుదయించిన నిన్నుఁగని నీకుఁ బాలిచ్చి జ్ఞానవంతుంగావించి యనుగంటిన శివభక్తిని నీచే మరలభూలోకంబున నెలకొల్పండలంచియె యిట్టిమహానుభావంబు నీకొసఁగినది. నీయాజ్ఞనాయగ్నిదేవుఁడె శిరసావహించినపుడు నేనెంతటివాఁడను. నాబాధమాన్పి నన్నురక్షింపు"మని పరిదేవనంబు సేయఁగ నికరించి భస్మంబు మంత్రించి యాతనిదేహంబున వామభాగంబునకు బూయించిననదియుఁ జల్లనయ్యె. అంతనా భూపతియు, నాతని సతియు పిళ్లనయనారునకు సాష్టాంగదండంబు లాచరించి యాతనియాజ్ఞ శిరంబునందాల్చి శివమతంబవలంబించి లింగధారణంబుఁ బొంది వీరశైవులైరి. అపుడుపిళ్ళనయనారు జైనులనెల్లఁగాంచి "యింకనుమమ్ము మాడ్కినఁజాలెడువార లున్నయెడల శీఘ్రమయ్యందుకుఁ గడంగుఁడు తామీమానంబుల నిప్పుడవమానంబులఁగావించెద"ననియెను. అందు

కావైనులు లేచి "అయ్యా! మాకును మీకును మాటలువేయేల? ఒక్కశపథము వినుఁడు! మాచిన సర్వజ్ఞనామమును మీశివనామమును వేఱువేఱ చీట్లపైఁ బంచాబ్దంబులబాలకునిచే వ్రాయించి యగ్నిముఖంబునఁ బడవైతమందుఁగాలినవి మోడినవి. కాలకున్నవి గెల్చినవి దీనికి మీరొడఁబడెదరా?" యనిరి

అంతట పిళ్ళనయనారు "సరే! దానికేమియు సందియము లేదు. కుక్కపల్లు బంగారురేకన రాచినమాత్రమున బంగారు రేకయిన వెలితివచ్చునా? కావడిభారము సరిపెట్టుకొనుటకు నొకతలఁ బాలును రెండవతల రాయియుఁ బన్నిన కావటిబరువులో రాయి రాయియుఁ బాలుపాలునె యగునుగాని రాయిపాలగునా? అట్లనె జిననామము శివనామ మగునా? కానిండు! మీరుకోరినట్లె సేతమ"ని యొకబాలునిచే శివ జిన నామములు రెండును రెండు తాటియాకు తునకలపై వ్రాయించి రాజుచేతి కియ్య నాతఁడది యగ్నిముఖమునఁ బడవైచెను. తత్క్షణము జిననామమున్న తునక చుఱచుఱ గాలిపోయినది. శివనామమున్న తునక కాల్చిన బంగారు రేకువలె మఱింత వన్నెదేరినది. అదిచూచి జైనులు తలచచ్చి తోఁకచావని పామువలెఁ దోఁకలాడించుచు "అయ్యా! యొక పందెము నందేమి గలదు. మూఁడు పందెములు గెలువవలెగదా. యీసారి యాతీరునన వ్రాయించి కావేరీ ప్రవాహమునఁ బడవైతము పాఱిపోయిన తునక యోడినది. యేటికెదు రీదుతునక గెల్చినది." అనుటయు "నట్లనె కానిం"డని మఱల నొక బాలునిచే జిన శివనామములు వ్రాయించి కావేరికిం జని యందుఁ బ్రవాహమధ్యమునఁ బడవైచిరి. జిననామము మున్నయాకుముక్క మీఁదఁమీఁదనే తేలుచుఁ బ్రవాహము వెంబడి ని పాఱిపోయెను. శివనామమున్నతునక కప్పదాట్లువైచుచు నేటికి నెదురీదుచుఁ జనుచుండెను. చీట్లుగొని కావేరికి బోవునపుడు పళ్ళనయ

నారు రాజుంగని ॥ఓరాజా! యీజైనులసంగతి నాలోచింప నన్ను గొట్టినవాఁడవు మాయన్ననుఁ గూడఁగొట్టుచూ చూతమను కోమటి చందంబున నున్నది. వీరాడినదాట పాడినదిపాట యగుచున్నది. వీరే యేశపథంబులఁ గోరుచుందురో వానికెల్ల నేనోడబడుచుండుట వలన వీర లింకయు నెన్నెన్నో యిట్టిమాయోపాయమును పన్నుచుందురు. ఎన్ని జైనులమాయలు మంత్రములైనను శంభుమంత్రమునకు సాటి కాఁగలవా? కనుక యీసారి శపథమేమన నోడినవారు తప్తలోహ శూలంబులం గొఱఁతలువడుటయె యని యొప్పించినవాఁడగుట నటుల నేటికెమరీదు శివనామముగల తునకల తునకలం దీయించి తనజయు బొప్పించి వారల పరాజయంబు స్థిరపఱిచి పనునెనిమిదివేల జైనులనం తకు ముందు నిడియాలను రాజుసేయించి యుంచిన సూదిమొనగల యినుప గాలులఁ గాల్పించి వాటిపై నందఱం గొఱఁతవెట్టించెనుగదా. ఇట్టులాపళ్ళనయనారి తిరువ్వూరు మహాత్వంబు నిలుపుట నీవువినలేదా? ఓరీ! జైనా! యింకను బెక్కుమాటలు పేలెదవా. అట్లయిన మఱియు వినుము.

నిడుమారునికథ

నిడుమారుఁడను నొకభూపతి తానేలు దేశంబునం దెక్కడను జైనులఁ గాపురముండనీక యందఱ శివభక్తులం జేసి తానును శివభక్తాగ్రేశరుండై రాజ్యమేలుచుఁ దన దేశంబునం దక్కుఁ దదితర సీమ యంతయు జైనమత భూయిష్టమగుటకు మనంబెనరోసి యెట్లు వీరల నీశానుభక్తులం గావింతునని పరితపించుచున్నతఱి నాజ్ఞానసంబంధి యను పళ్ళనయనారు జైనులజయించి చోడభూవిభునిఁ దనకింకరునిఁ జేసికొని యనేకవేలమంది జైనుల నినుపతొట్టియల దింపించెనని విని తత్క్షణము జైనులనెల్ల రావించి వారలతో నిట్లనెను. ॥ఓవేదబాహ్యమతావలంబకులారా! మీరింతకాలము మాప్రజలకు మీశూన్యమత

మును బోధించుచు సర్వజ్ఞనామధేయుఁడగు శిష్యునివిడిచి సర్వజ్ఞశబ్ద
ము జినునియందు వర్తింపఁజేయుచు బౌద్ధమతబోధసేయుచు నజ్ఞాన
మార్గంబునకు వారలం ద్రిప్పుచు బాధచేయుచున్నవారు మాజ్ఞాన
సంబంధియను శివభక్తుఁడు జైనులనేకవేలనుజయించి చోడరాజును
దనవశముచేసుకొని జైనుల నినుపత్రొట్టియల దింపించినవాఁడని వినలే
దా? ఇకమీఁదు బ్రతుకునందాశయుండెనేని మీరందఱుశివభక్తులై
నుండుఁడు కాదేని మిమ్మునుపశూలంబులగుదియించెద'' నని చేత
నొక భీకరకరవాలంబుబట్టి యిట్టట్టుదిరుగు నతనింగాంచి జైనులీవి
డుమారుడిక మనలను దప్పక లోహశూలంబులం గ్రుచ్చునుగాని విడు
వఁడు వీనిచేఁబట్టి ఘోరంపుఁజావు చచ్చుటకన్న శుభప్రదమగు శివమత
మునంగీకరించుటమే'' లనితలపోసి యందఱుశైవమార్గానుగులైరని నీవు
వినలేదా? యోజైనా! యల్లచెల్లతిరువారూరను నొకనగరంబున
జినమతద్రోకంబు వెచ్చుపెఱిగి యతిశయిల్లుచుండ నందొక్కవీరశై
వుఁడు నమనంబియను వాఁడూరెల్ల ద్రిమ్మరియాచించి నేయిదెచ్చి యా
నేతితో దినమునకు వేయివత్తులు ప్రత్యేకదీపంబులు శంభునకు వెలిగిం
చుచుండువాఁడు అట్టివానివ్రతభంగముసేయ సమకట్టి జనులింటింటికి
బోయి యెల్లవారలకు "వీఁడు మీయిండ్ల నేయిగొంపోయి యూరుబైట
నున్నపాడుగుడిలో దీపములు వెలిగింతునను మిషచే నేలపాలుగావించు
చున్నవాఁడు. తానునుభవింపఁడు మీకుంచఁడు. కాన వీనికింక నేయిబో
యకుఁ'' డనిచాటిచెప్పిరి. అందుపై బ్రజలకు వానపై నసూయజనించి
మఱి యాజ్యంబుపూజ్యంబు పూజ్యంబని చెప్పఁబొడంగిరిగాని యొక
రైననొకబొట్టయిన నీయరైరి. అతండు నేయిదొరకనందుకు దిగునొం
ది భగవంతునిగూర్చి యిట్లని ధ్యానించి మొఱవెట్టెను "గట్టుపట్టిచేప
ట్టినయోదిట్టా! నాదిట్టతనంబీవెఱుంగుదువు వేయింటికినొక్కదీపంబు
దక్కువయైనను మఱిబ్రతుకను. దానికిబదులు నాశిరంబుఖండించి నా

తో వెలుంగుచున్న యంతర్జ్యోతి నీకు సమర్పించెదను. ఇందుకు దప్పితి నేని నీయడుంగులాన" యని సాష్టాంగంబుగా మ్రొక్కి వేడుకొన్న భక్తవత్సలుండగు భగవంతుండు వాని దృఢనిశ్చయం బెఱింగినవాఁడుగావున దయగలుగఁ బ్రత్యక్షమై యాతని జేయూతయిచ్చి లేవనెత్తి యోవెఱ్ఱివాఁడా! నీకేల యూరూరు దిరిగి నేతికై ముష్టియెత్తుట? నే బిచ్చగాఁడనై నను నాభక్తులను మహదైశ్వర్యసంపన్నులం జేసెదను. వారలబిచ్చమెత్త నీవు నీదీపంబులు దినమునివేయిగాదు లక్షలు గోట్లు వెలిగించినను తరగనితంపఁగా నీయూరనున్న స్నానవాపియుండ నీకు నేతికిఁ గాసిపడనేమి? ఆకూపమందలి నీరంతయు నేయి కన్న మఱింత స్ఫుటముగాను కాంతిమంతముగాను దీపంబును వెలిగించును. కనుక నేఁటినుండి దినదినము స్నానవాపి యుదకంబుతో దీపంబుల వెలిగింపుము. నీకాజ్యంబు పూజ్యంబన్నవారల త్రొక్కులన్నియు నశించును" అని చెప్పి యంతర్ధానమునొందెను. అంతనాతఁడు సంతసమంది స్వామికి మనసా యనేకనమస్కారంబులాచరించి నిత్యమును కూపోదకంబున దీపంబులు వెలిగింప నవి తొల్లిటికన్న పదునొంతంబగు కాంతితో వెలిగెను. మఱునాఁడుదయమున గ్రామస్థులందఱు మేల్కాంచి నంతలో నెవరి గోష్ఠంబున నున్న పశువులు వారి గోష్ఠంబులనే కాష్ఠప్రాయములై నిలిచినవి నిలిచినట్లుగానె, పడినవి పడినట్లుగానె కిక్కురుమనక నొక్కసారి చచ్చినట్లు పడియుండెను. అదిచూచి పౌరులు తమదోషమును దాముగ్రహించి యాభక్తునిపాలికింబోయి తమ్ము క్షమింపుమని మించినభయభక్తి వినయంబులతోఁ బ్రార్థించిన నాతండును గనికరించి వారియాలప్రాణంబులు నొసంగి వారినే గాక చచ్చిపడియున్న యెనుములు, మేకలు, గొఱ్ఱెలు, మున్నగుపశువులపొదుపుల నన్నిటిం బ్రతికించి వారలకు శివదీక్షయిచ్చి మన్నించి యంపెను. ఇంటివా రొకరిద్దఱు దురాత్మా! యింకయు నొక్కవిశేషంబు,

సామ్యతొండని కథ

చోళదేశంబున శాతమంగయను బౌద్ధజన సమృద్ధంబగు నొక పురంబు గలదు. అందు సామ్యతొండఁడను నొక శివభక్తుఁడు తన పూర్వజన్మఫలంబున నొక జినకుటుంబములోఁ బుట్టి భక్తి పెంపున జైనుల భయంబున శివుని-గూర్చి యిట్లని ధ్యానించెను. "ఓశివా భవా! భవానీపతీ! నీభక్తి నాకుఁ గలిగినందువలన లాభమేమి? బాహ్యభక్తుఁడనై నేమెలఁగిన మావారు నన్ను బ్రతుకనీరు. మనంబున నిండగు భక్తిగలిగి, యది లేనివాఁడుగా నెట్లు మెలఁగనేర్తు? నీభక్తుఁడనగు నన్ను భక్తిలేని తలిదండ్రుల గర్భమున నేల ప్రసవింపఁ జేసితివి? దీన నీకుఁగల లాభము? అయిన నిదియు నొక మేలుకొఱకే యని నేననుకొనియెద నీయందు గూఢభక్తి గలవాఁడనై పైకిభక్తి లేని వాఁడుగ నటించుచు నీయనుగ్రహము నాపై బ్రసరించి యీపాపాత్ములగు జైనులు నీవు నిర్మూలించి నీ బాహ్యభక్తి లోకమున బహిరంగవ్యాప్తిం బొందుపర్యంతము నిగూఢుండనివలె నటించుచు బ్రతిదినమున నీత్రికాల శివపూజా సమయంబుల నిమ్మఁ బుష్పంబులఁ బూజించుటకు మాఱుగా నీపైని మాఁ జేసి రాళ్ళు రువ్వుచు నిట్లు శిలాపుష్పంబుల నీపూజఁ గావించుచుండెద. అది మావారి కత్యంతామోదప్రదంబగు" నని నిశ్చయించుకొని యట్లు సేయుటకు నైదుదినంబుల వఱకు ననువుగాక యాఱవదినంబునఁ బోలికె యైదుదినముల రాళ్ళు ముంకురువ్వి పిమ్మట నాఱవదినమున విసరం దలఁచి రాళ్ళు వెదకి యేఱితెచ్చి విసరివిసరి వేసరి "యోభగవంతుఁడా! నీపై రాళ్ళువిసి నా చేయి నొప్పి యెత్తినది గాని నీవు కదలమెదలక యట్లె యుంటివి నా రాళ్ళు నీకుఁదగుల లేదా? తగిలినను లక్ష్యపెట్టవైతివా? ఈసా నీవు త్రుళ్ళిపడి లేచి పాఱిపోవులాగున పెద్దఱాయి నీతలపైఁ బడవైతు"నని యొకచాపఱాయి యెత్తి విసరనుంకించు నవసరమున శివుఁడ

నిజరూపంబుతో మునిగణపతి సేవింతుండగుచు నెదుట నిలిచి తాయి యున్న చేయిపట్టినిలిపి "నీసాహసంబునకు మెచ్చితి. వైరమునఁ బ్రాస న్నుండ నగునంత వేగము భక్తిని బ్రసన్నుండఁగాను నీకుఁ గోరిన పదవి నిచ్చెద నడుగు" మనెను. అంత నాసామ్యతోండడు "స్వామీ! నీయఖండ లింగాకారమును బ్రహ్మయు విష్ణుండును జూచి, పాదములు నూతునని బ్రహ్మ పాతాళంబు నడుగుపర్యంతము దిగి నూచి కానలేక మఱలివచ్చి చూచితినని యబద్ధమాడి భూలోకమునఁ బూజలేనివాఁ డయ్యె. శిరంబుఁ జూచెదనని పైకెగసిపోయిన విష్ణువు చూడలేక తిరిగి వచ్చి చూడలేదని నిజమొప్పుకొని నీకత్యంత భక్తుడై నీయనుగ్రహం బునకుఁ బాత్రుండయ్యె. అట్టినీలింగాకారము స్వరూపమిట్టిదని వేదం బులుద్ఘోషింప లేకపోయెను. సమస్తలోకములవారు వచ్చి దానిని దర్శించి చేతులుమోడ్చి యాతతభక్తిసమగ్రులై పూజింప మొదలు పెట్టిరి. సనకసనందనాది మహాయోగులైనం దమ యోగదృష్టినిఁ గన నేరని నీయసమానచిన్మయలింగమూర్తి యాకారము స్పష్టముగా నేఁడు చర్మచక్షువులఁ గనఁ గలిగితిఁ. నింతకన్న వేఱు వరమేమున్నది. దేవా! నీకు దూషణభూషణ తిరస్కారంబులు సమానంబులు ఇతర పదవులకన్న నాకిప్పుడున్న యీపదవియె చాలును ఈదేహము తోడ నే నీలింగమూర్తి సేవఁ గావించుచుఁ దరించెద. ఈసీమ నాచే యెత్త ఁడిన యీరాయియె యనేక పావురంబుల నాకారంబున నీగుడిచుట్టు హాళ్ళలో నివసించుచు దినదిన ప్రవర్ధమానంబై స్త్రీపురుష భేదంబు ాగు నాకృతులు గలిగి పార్వతియు నీవు నెట్లు జోడువిడువక యేక దేహులై కలసియుండుదురో యట్లనే మగపావురాయియు నాసతియు ోడుగట్టియు జంటవీడక సంతతిం గాంచుచు వృద్ధినొంది ప్రాతస్స్నా నం సంధ్యాసమయంబుల బైట సంచరించుచు నీకీర్తిం దేటపఱచు చుండుగాత! నేను నీయథావిధి ప్రకటపూజలు సలుపుకొనుచుండెదను

ఈ నీమతంబునకు విరుద్ధమతాచారులును వేదబాహ్యులునగు జైను
లం గడతేర్పుము" అని యిట్లు ప్రార్థించిన భక్తుని కోరిక ప్రకారము సర్వ
ము నట్లనే చేసెను. జైనులు నచిరకాలంబునఁ దమలోఁ దామీ సాహ్య
తొండఁడు దప్ప దక్కినవారందఱు మడిసిరి పిమ్మట శివభక్తి ప్రాబ
ల్యము గలిఁగెను. ఇట్లు సాంవ్యతొండఁడు శ్రుతి బాహ్యంబును నరకకూ
పాయనంబునగు మీమతావలంబకుల నిట్లు నిర్మూలించుట నీవు విన
లేదు రాజైనా" యని చెప్పి మరల నిట్లనియె

కోఁపూరి బ్రహ్మయ్యకథ

జైనాధమా! ఇంకను వినుము కోఁపూరిబ్రహ్మయ్యయను నొక
శివభక్తుఁడు తానున్నపీటఁగల జైనులకుం దనకుఁ నొకవాదము గలుగ
హేతూదాహరణంబుల వారలు నచ్చఁజెప్పవారలు సమాధానముఁ జెప్ప
లేక యోడి యాలుబిడ్డలుతోడను దాసదాసీజనసామంతాదిబంధువుల
తోడను వెడలి పఱపఁగడఁగి, యంతనొక వటమహాకుహంబుంగాంచి
శివభక్తునిం జేరి యీ వటవిటపిని వేళ్ళతోడను శాఖలతోడను నాకులు
పిందెలు కాయలు పండ్లు పూవులతోడను దానినాశ్రయించి యుండు జీవకో
టులతోడను భస్మమాత్రావశిష్టంబు నీవు సేతువా? మేమట్లొనరింప
నీవు పునర్జీవితంబుగ నొనర్తువాయని యడుగ నతండు నాశంబునొం
దించుట మాపనిగాదు నశించినదానిని పునరుద్ధారణంబుఁ గావించుట
యె మాగురువాజ్ఞయన సంతసంబుగూడి యతిప్రయాసంబున మంత్రం
బుల నామత్రిచెట్టును దాని యందున్న జీవరాసులతో భస్మంబుగా
నంప నాబ్రహ్మయ్యయు నంతభస్మంబు మంత్రించి యాభస్మంబుపై
జల్లి యాన్యగ్రోధమును సమగ్రముగ తొంటియాకారంబున నిలువఁజేసి
యునవ్వునవ్వుచున్న యాతనిసామర్థ్యంబునకు వారలోడిపాఱిపోయిరి
గారివసతులనెల్ల బ్రహ్మయ్యతీసికొని శివభక్తులకిచ్చెను. పాఱిపోవుజైను

లఁబట్టి తెప్పించి యమపురికతిథులుగాఁ బంపెను. ఈకథవినలేదు రాజై
సా! మఱియొకటివినుము

దేవరదాసయ్యకథ

బొట్లచెఱువనునొక పురమున పురజనులుపదివేలమంది తన్ను
సేవించుచుండ నొకజైనుఁడు దేశింగుబల్లహుఁడనురాజునకు నమ్మకై
యేమునూర్గుజైనాగ్రహారములిప్పించుకొని మహావైభవముతో జై
నజనసంతృప్తిఁగావించుచుండెను ఆదేశింగుబల్లహుఁడను రాజుభార్య
శ్రీసంగళదేవి దేవరదాసయ్యకు శిష్యురాలై లింగదీక్షఁబొంది తనభర్త
జైనమతస్థుఁడై తనయాచారాదులయు జైనులపాలు సేయుచుండుట గని పె
ట్టి జైనులనోడించి భర్తను శివమతస్థునిఁగాఁ జేయుటకు నుద్దేశించి నిజగు
రువగు దాసయ్యకు దయసేయుమని యొకకమ్మవ్రాసిపంపెను అతఁడు
ను జైనులతో వాదించి వారిని, రాజును శివమతస్థులుగాఁ జేయుటకుఁ దన
శిష్యవర్గముతో బొట్లచెఱువుపురమునకు విచ్చేసెను అప్పటికే జైనగు
రువునొద్ద పురజనులిరువదివేవురుశిష్యులు పోగుపడి యతనినే విశేషము
లసేవించుచుండిరి. దాసయ్యవచ్చువార్తమానము జైనులువిని మార్గమ
ధ్యమున నాతని కెన్నియో యంతరాయములఁ గల్పించి రాకుండునటుల
బ్రయత్నములు సేసిరి గాని దాసయ్య వానినన్నిటి నుపసంహరణ చేసుకొని యు
దకు పురమునఁ బ్రవేశించెను దేవియు నాతనిరావించి పంచనమస్కార
ములు చేసి యొకభవనము బసగానిచ్చి వారికిగావలయు సదుపాయముల
జరుపుచుండెను ఇట్లు దాసయ్య తన శిష్యులతో వచ్చియుండుట జైనగురువు
రాజునకెఱిఁగించి యాతనిరాక తమ జైనులకుఁ బ్రతికూలము గనుక
నాతనిఁ బురము వెలువరింపుమని రాజునకు విన్నవించెను. రాజును
తనభార్య యొద్దకు నంతఃపురంబునకేగి "దేవీ! లోకము భార్యాభర్త
లిరువురు నేకమార్గానుసారులైనవారి సంసారము యుక్తముగానుండు
ను గాని భిన్నమతస్థులైనవారి కుటుంబస్థితి "యెద్దెండకు నెనుపోతు

నీకెట్లాగు సిద్ధమును నెఱుఁగోతును బ్రాహ్మణుఁబడిన బండిరెక్క దుర్గతిని బొందియుందువు నీవు నామతమవలంబించుట శ్రేయస్కరము. భార్యకు భర్తయే దైవము పతిదైవికయగు భార్యయె పరమపతివ్రత. నీవట్టిదానవేని నామతమవలంబించి యీదాసయ్యను శిష్యసమేతముగా బంపివేయుము జైనులు విన్న నతనికిబ్రమాదము పుట్టును." అని చెప్పు భర్తవాక్యములు విని భార్య యిట్లనియె — దేవా! యీమతవిరుద్ధము మనయిద్దఱికిని నడుమవచ్చినదికాదు మనవివాహమునాఁటినుండియు నున్నదే. మీరు నన్ను వివాహమాడునపుడు నామతమును నేను విడువక దానినే పరిపాలించునట్లుగ మీరంగీకరించి యట్టినియమము ముందు నాతో గావించి పిమ్మట వివాహమైతిరి. శ్లో॥ గురుత్యాగీ భవేద్రోగీ మంత్రత్యాగేదరిద్రతా । గురుమంత్రపరిత్యాగే రౌరవం నరకం వ్రజేత్" అనియొకు సమస్తాగమశాస్త్ర సారసంగ్రహ మను నొక మంత్రశాస్త్రప్రమాణమును మీరు వినలేదా? మీజైనమతమున గురూపదేశము మంత్రజపము దేవతారాధన గురుశుశ్రూషాదులు లేవు కాఁబోలు ! మీరు నాకు దైవస్వరూపులేగాని, యీవిషయములో మీయాజ్ఞనే శిరసావహించి గురుమంత్రముల వెంటనేవిడిచి రౌరవనరకమును జూడఁజాలను. మీజైనమతమునకుఁ బుణ్యపాపములు లేవు. స్వర్గనరకములులేవు దేహత్యాగానంతర మాజీవుఁడేమగునో వారు సిద్ధాంతము అనంతరము సర్వము శూన్యమని మీసిద్ధాంతము శూన్యమగుటయు జీవుఁడును శూన్యుఁడవునని కాఁబోలు మీసిద్ధాంతము. అట్టిశూన్యసిద్ధాంతమతమును నేనవలంబింపలేను. ఇంతకు మీయాజ్ఞదాటుటకు నామనసుపడకపోయినను మనవివాహమునాఁటి సమయప్రతిపాలనమువలన నాకాదోషము లేదు. మీకు నేను సర్వాధీనాశిని, మతమునువిడిచి మఱియొకమత మవలంబించుట మీజైనులకుదోషము లేదుగాని, మాశైవులకు మతత్యాగముకన్న మహాపాతక

ములేదు. ఒకలాగైన మీకునునాకును ప్రత్యవాయముండదు. మాగురువులురాకనేను. మీజైనులవాడించి శైవమతసిద్ధాంతముసేయుటకే. మీగురువులుగెల్చిన మాగురువుగారిని వారిశిష్యులను మీమతములోనికి చేర్చుకొందురు. మాగురువులుగెల్చిన మీరునుమీగురువులును వారియితరశిష్యులును శివదీక్షపొంది శైవులుకావచ్చును. అట్లయినమీకునునాకును మతత్యాగదోషము కలుగదు. ఎవరోడినవారన్యమతమువలంబింపచ్చును. గనుక వారికివీరికి వాదము జరిపింపు" డని భర్తను బహువిధముల బ్రతిమాలి యట్టివాదమునకు జైనులనొప్పించి వారికి దాసయ్యగురువునకు వాదము సభాభవనమున స్థిరపఱిచెను.

ఇట్లుభయవాదులను మధ్యవర్తులను ప్రోగుచేసినసభయందుగూర్చి యుభయపక్షములవారును దమతమ శిష్యప్రశిష్యసమువాయముతో సింహాసనీనులైయుండ నిజజైనగురుసేవసేయుచు రాజును తనసైవగురుసేవసేయుచు రాజభార్యయు చెఱియొకసింహాసనము నలంకరింప జైనులకు దాసయ్యకు వాదమారంభమయ్యె అందుజైనులకు మతగ్రంథములు, శాస్త్రసిద్ధాంతములులేవు వారికి తంత్రవాదము నింద్రజాలాదిమాయలు ప్రధానములు వారిది ద్వైతమతమునుగా దద్వైతమతముగాదు. కేవలము శూన్యవాదమతము. ఇట్టిజైనులతో దాసయ్యవాదమునకుఁగడంగి తొలుతసగుణప్రకారమును పిమ్మటనిర్గుణప్రకారమును వెనుక వేదాంతసిద్ధాంతమును తదుపరి జీవాత్మ పరమాత్మస్వరూప నిరూపణమును తదుపరి జీవదేవస్వరూపములును వారి వారి శాశ్వతాశాశ్వతత్వంబులును కట్టకడను శివమతప్రాధాన్యమును, లింగస్వరూపమును లింగసంగతదేహపారిశుధ్యమును మున్నగు ననేకవిషయములు వారికిఁదెలుపుచుండ సభికులు తలలూఁచుచు వారుసేయుబోధలకచ్చెరువందుచు జైనులమూకీభావముఁగని నవ్వుచుండిరి "దిక్కాలాద్యనవచ్ఛిన్నానంతచిన్మాత్రమూర్తయె స్వానుభూత్యేకమానాయ

యువులను మనస్సు లేక హృదయమను నంతరింద్రియమును నాలుగుభాగములుగ విభజించి మనోబుద్ధిచిత్తాహంకారములను నట్లుభాగములుగా విభజించి వానియధనమందా యవయవములనుంచి వానిచేతనాయాకర్మలఁజేయించుచు నిట్లుస్థూలదేహమును గావించి దానిచేకర్మలుచేయించుచుండును. పైనిచెప్పినమొదటిపదియు తరువాతిపది వాయువులను కడపటినాలుగును కలిసి యిరువదినాల్గును ప్రకృతులనఁబడును. ఆప్రకృతులే నిర్గుణబ్రహ్మముయొక్క స్వరూపము. ఈ యిరువదినాల్గు తత్త్వములేతపు సూక్ష్మాంశలచే నీస్థూలదేహమం దంతర్భూతమై లింగములేక లింగదేహముఅను పేరఁ బరఁగుచుండును. స్థూలదేహము నశించునుగాని యీసూక్ష్మదేహము నశింపదు. దానియొక్క బహిర్గమనమె మరణమనఁబడును. మరణించిన దేహముయొక్క లింగము దేహాంతరములనొంది తనస్థూలముతో దాఁజేసిన కర్మలఫలము ననుభవించుచుచుండును. ఈసూక్ష్మలింగదేహము భిన్నమగుటయే మోక్షము. అప్పుడే సూక్ష్మదేహమునన్న తేజస్సు మహాతేజస్సు నైక్యమగును. సూక్ష్మదేహమున తేజోమయంబున నుండి పరబ్రహ్మము కర్మసాక్షియై సూక్ష్మదేహ లింగదేహము నధిష్ఠించి యుండి యందున్న పైయిరువదినాల్గు తత్త్వములను తనప్రకృతియే జీవుడను పేరఁ గావించు కర్మల నీక్షించుచు నాయాకర్మలఫలముల వానిచే ననుభవింపఁ జేయుచుండును. ఇట్లు సూక్ష్మరూపమున లింగదేహము నందుండి స్థూలదేహమునకు తానధిపతియై యుండును గనుక నీ లింగదేహమునే జీవుఁడందురు. ఆజీవుఁడు స్థూలదేహము నందుండుట వలన స్థూలదేహముగల మనదేహమె దేహియనబడును ఇట్టి దేహములనేకములు గలవు. ఇవి భూచర, ఖేచర, జలచరము లని మూడు విధములు. ఈమూడువిధములకు దేహములకు—"ఆహార నిద్రాభయ మైథునంచ సమానాధిచేష్టాని నరోమృగాణాం" అన్నటుల పైచర్య

లన్నియు సమానములే ఏనుఁగుమొదలు నుసము (చిన్నదోమ) వఱకు నున్న దేహములు వానియందు లింగసజ్ఞగల సూక్ష్మదేహమున్నవి పైనజెప్పిన నిర్గుణబ్రహ్మము తన యిచ్ఛామాత్రమున "ఇచ్ఛామాత్రం ప్రభోస్సృష్టిం" అన్నట్లు సృష్టించి యందుమానవ దేహమందు గల జీవునికి తక్కిన యన్ని దేహముల యందున్న జీవునిపై నాధిపత్యమిచ్చి యతనివశము వానినిఁ గావించి వానికాహారాదులు నియమించి యితరాహారపదార్థములను వానిలో వానినే బలిష్ఠభూతములకు బలహీనములభూత మాహారముగా నియమించి మానవ దేహ జీవునికి స్వతంత్రశక్తి యొకటి యధికమిచ్చెను. యుక్తాయుక్త విచక్షణజ్ఞానము నధికముగాఁ గలుగఁజేసి భావనాశక్తియుఁ గలిగించెను. ప్రతిజీవుఁడును "ఆత్మవత్సర్వభూతాని" యనున్యాయమునఁ దాఁజూడని భూతము యొక్క స్వరూపము తనస్వరూపమువంటిదే యనుకొనుట స్వాభావికము. మనలో కొందఱిప్పుడును కాశీయెన్నడు పోనివారు శ్రీకాశీ ప్రశంస చేయుచున్నప్పుడు చూడనివాఁడు తనయూరివలెనే యని యుండుననుకొనును అట్లనే మానవజీవుఁడు జననమరణములయందు తనకు స్వతంత్రము లేకపోవుటచేఁ దనకన్న నధికుఁడు మఱియొక జీవుఁడున్నాఁడనియు, నట్టివాఁడె పరబ్రహ్మమనియు దేహమనంబులం దలంచుచుండును పైనవివరించిన సృష్టి రెండువిధములు అనఁగా స్త్రీ పురుష భేదరూపములుగాఁ జేసి యారెంటి సంస్పర్శలవల్ల మఱలఁ బ్రజోత్పత్తి యగునట్లుల నిర్ణయింపఁబడెను కనుక కొందఱా పరబ్రహ్మస్వరూపమును పురుషరూపముగాను కొందఱుస్త్రీరూపముగాను భావింతురు. "యాదృశీ భావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ" యని యేరూపముగలవాని భావింప బడునో ఆరూపముగానే వారి దృష్టికి గోచరమై వారుభావించిన కృత్యములను చేయుచుండును. కనుక మనవలెనే సంసారాదివ్యవహారమును పరబ్రహ్మమునం దారో

పింపఁబడినవి. త్రిమూర్తులు, త్రిశక్తులు నిట్టి భావితరూపములే పర బ్రహ్మమేరూపమని యెవరుభావింతురో వారికారూపముగానే గనఁబడి వారివారికృత్యములనరసి వారికి మోక్షమిచ్చుచుండును ఇది సగుణపరబ్రహ్మస్వరూపము శివుఁడే యట్టిపరబ్రహ్మస్వరూపియని మావాదము ఆశివుఁడు శాశ్వతుఁడు జీవుఁడును శాశ్వతుఁడేగాని, స్వతంత్రశాశ్వతుఁడు భగవంతుఁడు అస్వతంత్ర శాశ్వతుఁడు జీవుఁడు. అట్టిస్వతంత్రుని ఆశ్రయించి తద్బలమున జీవుఁడును స్వతంత్రుఁడగును అట్టిశివునినిర్గుణస్వరూపము మనస్సునభావింపలేక సగుణస్వరూపమును భావించువారుశైవులు సగుణములోనే భేదములుగాని నిర్గుణములో భేదములేదు శివపూజ విగ్రహస్వరూపపూజయుఁ గేవల లింగస్వరూపపూజయుననరెండుతెఱఁగులు రాజునకుపచారములు నౌకరులెట్లుచేయుదురో అట్లు దేవునకుపచారములు దేవునిసగుణభావము విగ్రహాకారమునభావించి చేయుదురు రాజునకు కోటవలెనే విగ్రహాకారదేవునకుగుడి శివపూజలో విగ్రహస్వరూపపూజకన్న లింగస్వరూపపూజయందు ఫలమధికము గుళ్ళలో సాధారణముగా శివుఁడు కొన్నిలింగాకారముతోను కొన్నియంగనిరూపణముగల విగ్రహాకారముతోను సేవాద్యుపచారములు గొనుచుండును. ఈశుఁడని దానియందుండు లింగాకారమును సర్వదా తమమెడలియందు ధరించువారు వీరశైవులు. "దేహోదేవాలయం ప్రోక్తం, జీవోదేవస్సనాతనః। త్యజేదజ్ఞాననిర్మాల్యం సోహంభావేన పూజయేత్" త్తను సిద్ధాంతముచే తమదేహమునె యొకదేవాలయము ను అందున్నజీవుఁడె శివునిగాను భావించి "ఆత్మాత్వం గిరిజామతిః పరిచరాః ప్రాణాః శరీరంగృహం। పూజాతేవిషయోపభోగరచనా నిద్రాసమాధిస్థితిః। సంచారఃపదయోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వాగిరో। యద్యత్కర్మకరోమి తత్తదఖిలం శంభోతవారాధనం" అని వీరశైవులు జ్ఞానమార్గమున ప్రత్యేకపూజలేక తాముచేసిన

నమశ్శాంతాయ తేజసే" అని దైవము తేజస్స్వరూపము దానికి నామ రూపనివృత్తి లేదు అఖండ తేజోమయస్వరూపముగాని యవయవసమ నిత్యవిగ్రహస్వరూపముగాదు సర్వాంతర్యామి, సర్వబహిర్వ్యాప్తియుఁ గలది దైవస్వరూపము పంజరములోని చిలుకవలె నొకానొకప్పుడు తేజఃస్వరూపమైన దైవము జగదంతర్వ్యాప్తినొంది యుండు పంజర మువలె నొకానొకప్పుడా దైవమె లోకముల నావరించి బహిర్వ్యాప్తి నొంది యుండును. అట్టిదైవము నాశ్రయించి తదనుగ్రహము వడయుట కు దిక్కాలాది నిర్ణయములు లేవు. అనగా నొకదిక్కునఁగాదన్ని దిక్కు లను వ్యాపించియున్నది తేజస్సు ఒకగదిలో వెలుఁగుచున్న దీపము యొక్క కాంతి యాగదిలో నున్న దిక్కులను పూర్ణముగా నెట్లువ్యాపిం చినదో యట్లునా దైవతేజస్సంతటను వ్యాపించియున్నది ప్రొద్దుపోఁగానె లోన దీపముడి తలుపులు బిగించి మూయఁబడిన గదిలోఁ దెల్లవారువర కు నేకకాంతితో వెలుఁగునటుల వెలిఁగింపఁబడిన దీపముయొక్క వెలుఁగును జూచుటకు నారాత్రి యిన్నిగంటలకని నియమమున్నదా ? ఏనిమిషమందుఁ దెఱచిన నానిమిషముననే చూడవచ్చును ఆవెలుఁ గేదిక్కున నున్నదని నియమమున్నదా ? అన్నిదిక్కుల నేకరీతిని వెలుఁ గు చున్నది. అట్లనే మన యజ్ఞాన చక్షువులకుఁ (చర్మచక్షువులకు) గనఁబడక జ్ఞానచక్షువులచే లెస్సగాఁ జూడనొప్పు. దైవతేజస్స్వరూప ముఁ జూచుటకు కాలనిలయము లేదు దిక్కు నిర్ణయము లేదు ఏకాల మందయినను నేదిక్కునందయిన నేకరీతిగా నది పూర్ణముగ వెలుఁగు చున్నది. జ్ఞానోదయమైన తక్షణమె గనిపించును. మఱియు నాదైవతే జస్స్వరూప భావము గుర్తెఱుఁగుట స్వానుభూతి ప్రమాణము. అనఁగా నెవ్వరెంత మాత్రమెఱుంగుదురో యంతె. చెరువులోనున్న నీటిని దెచ్చుకొనుట కెవ్వరెంత పాత్రఁ గొనిపోవుదురో యంతియె నీరువచ్చు నుగాని యధికము వచ్చునా ? పెద్దకుండ, బిందె, గూన, కాబు,

గోలెము, పిడత, చట్టి, తుదకొక యుద్ధరిణె వీనియందేది చేతఁ బట్టుకొనిపోయిన దానెడు నీరె కొలుతును. అట్లనే గురుబోధామృతవశమున నెవ్వరికెంత యనుభవము కలుఁగునో యంతయె యనుట. దీనికొక యుదాహరణము — నలుగురు గ్రుడ్డివాండ్రు గజస్వరూపమును దెలిసుకొనఁగోరి యొక మావటివాని నాశ్రయించిరి. వాఁడా నలుగురినిఁ గొనిపోయి పండుకొనియున్న యొక యేనుఁగును జూపి నలుగురిని గజమునొద్ద విడిచెను. అందులో నొకనికి దానికాలు దొరికినది. అది తడవిచూచి యిది యేనుఁగు రూపమనుకొనెను మఱియొకనికిఁ జెవిదొరికెను వాఁడది తడవిచూచి యదియె దాని స్వరూప మనుకొనెను. వేఱొకనికి తుండము దొరికెను. వాఁడది తడవిచూచి యదియె దాని స్వరూపమనుకొనెను ఇంకొకనికి దానికడుపు దొరికినది వాఁడది తడవి చూచి యదియె దాని యాకారమనుకొనెను పిమ్మట మావటివాఁడు వారి నేనుఁగును చూచితిరా యనవారు చూచితిమని యొకఁడు కాలు తడవిన వాఁడు రోలు వంటిదనెను. మఱియొకఁడు చెవితడివిన వాఁడు చేటవంటిదనెను. వేఱొకఁడు తుండముఁ దడవిన వాఁడు రోఁకలివంటిదనెను ఇంకొకఁడు కడుపుఁ దడవిన వాఁడు గాదెపాణక వంటిదనెను. ఇట్లెవ్వఁడేయవయవస్పర్శము నొందెనో వాఁడు దాని పోలికను చెప్పుచుండెను గాని యట్టివాడే సర్వావయవములను స్పర్శించి పూర్ణముగాఁజూచిన యెడల రోలువంటి కాళ్ళును, రోఁకలివంటి తొండమును, చేటవంటి చెవులును, గాదెబుట్టవంటి కడుపునుగలది యేనుఁగని చెప్పును అట్లనే దైవతేజస్వరూపమును గురుబోధవలనను, తనచక్షుర్దృష్టివలన నెంతగ్రహించునో యంతయె వానియనుభవ మనఁబడును కొందఱు కొంతకాలము మాత్రమనుభవింతురు మఱికొందఱు నుఱికొంతయధిక కాలమనుభవింతురు. కొందఱు యోగులు ప్రాణాయామాది వాయువినోదనమున నైక్యానుసంధానపరులై యట్టియైక్యమును తమతమయ

భ్యాసానుసారముగా కాలపరిమితినిబట్టి నిలుపుచుందురు. సర్వదాయట్టి యభ్యాసము చేచేయుచు "యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్యకర్మసు" మనియెడునియమము జరుపుకొనుచు నభ్యసించువారు తమయోగబలమున మృత్యువును సైతము జయించి సర్వకాలములయందు చిరంజీవులై యుందురు మార్కండేయాదు లట్టివారే. ఇదినిర్గుణ పరబ్రహ్మస్వరూపము ఇక సగుణస్వరూపమువిను:డు. అట్లు సర్వవ్యాపకిత్వమును, సర్వశక్తిత్వమును, సర్వతంత్రస్వతంత్రమునుగలిగి, కాళ్ళులేక నడచునదియు, చెవులులేక వినునదియు కన్నులులేకమాచునదియు, చేతులులేక చేయునదియు మనస్సులేక యాలోచించునదియు నిట్లు వాక్పాణిపాదపాయూపస్థలను కర్మేంద్రియములైదును, త్వక్చక్షుశ్శ్రోత్రజహ్వఘ్రాణములైదుగను బరియు మనస్సును పదునొకండవదియునగు నింద్రియములేనిదయ్యు నాయాయింద్రియములు గావించు కృత్యములగు వాచకకరణగమన మూత్రమలవిసర్జనాది కార్మిక కార్యములును, స్పర్శ, రూప, శబ్ద, రస, గంధంబులను ననుభవకార్యములను జేయునిర్గుణబ్రహ్మము చిద్విలాసములో భూతసృష్టిసేయు నిచ్ఛగలిగి యాకాశాది పంచభూతములను సృజించి యవియు, వానితన్మయంబులగు శబ్దస్పర్శరసరూపగంధములు, ననుపపరియును: దనప్రకృతి గా నేర్పఱచి యందుభూతపంచక సమ్మేళనమున వానివాని సూక్ష్మాంశలచే దేహమను నొక స్వరూపమేర్పఱచి యాశరీరమందు ప్రాణాపానవ్యానోదాన సమానములను ప్రధానభాగములుగాను, నాగకృకరకూర్మ దేవదత్త ధనంజయములను తత్సూక్ష్మభాగములుగా వాయువును పదిభాగములుచేసి యందుంచి యావాయువులచే దేహమనువిగ్రహమున కేర్పఱుపఁబడిన పైని చెప్పిన కర్మేంద్రియ జ్ఞానేంద్రియ కృత్యములను జరుపుటకు నవయవములను పేర నాపరియుంగంబుల నిరూపించి వానిచే నాభూతకృత్యంబులగు తన్మాత్రలను భూతాత్మకదేహముచేతఁ జేయించుచు నాపదివా

ప్రతికార్యము వారికి సమర్పణచేసితిమను తంత్రమును సృష్టిపఱచుదురు. అట్టివారిలో కొందఱు మనోదార్ఢ్యము కొంచెము తక్కువగాఁగలవారు లింగాకారమును సూక్ష్మముగా నొకశిలతో నేర్పరచి దానికి గుడికిమాఱుగా నొకకరండరూపమగు నొకమహారజత తామ్రాదిలోహములతో నేదైన నొకదానిచే వారివారివిత్తానుసారమొక బహిరావరణమేర్పఱచి యాసూక్ష్మలింగము నాయావరణమునందుంచి దానికి లింగకాయమని పేరిడి (లింగకాయమనఁగా గుడియు నందున్న దేవుడును) దానిని, హృదయము జీవుఁడును పరమాత్మయునుండు తావుగా వున హృదయగతమగునట్లు మెడలో నొకసూత్రముతో గ్రుచ్చి వ్రేలఁగట్టుకొని నిత్యకృత్యములను దేవునికి నివేదించుచుందురు ఇదియె ప్రధానమగు వీరశైవమతము. ఈవీరశైవులకు సమస్తము తనమెడలోనున్న లింగమూర్తియె "

ఇట్లని బహువిధములుగా సోదాహరణముగా సశాస్త్రయుక్తముగా వీరశైవమతసిద్ధాంతమును చేసియు, జైనులకది యెంతమాత్రము బోధపడకుండుట "నో జైనులారా! మీకీ సిద్ధాంతము లేవిధము బోధపడదు. వలసిన నిదర్శనములు మీకుఁజూపెదను. చూడఁగలరా" యనియడుగ వారు వీని నెట్లయినఁ జంపవలె నని యూహించి యొక కర్కోటకాది మహావిషసర్పము వంటి విషముగల శుద్ధస్వచ్ఛమగు తెల్లత్రాఁచుపాము నొకదానిని బట్టితెచ్చి యొకకుండలోనుంచి దాని పైని మూఁకుడు మూఁతవేసి సభలోనికిఁ దెచ్చి "మీశివుఁడు సర్వాంతర్యామి యంటివిగదా యీకుండ యందున్నాఁడా? అట్లున్నయెడల దీనినుంచి మీలింగమూర్తి యాకారముతో నున్న శివునియాకారమును పైకిదీయు"మని గంభీరముగా బలికి ఇఁక నీ యుపాయమున నాతఁడు తప్పక మరణించునను ధైర్యముతోననిరి.

ఆకుండ యందున్న పాము బుస్సుబుస్సుమని బుసకొట్టుచుఁ జప్పుడు పైకి విన్పఁబడునట్లు రోఁజుచుఁ దోఁకతోఁ కుండను గొట్టుచు లోపల గడబిడఁ జేయుచుండుట సభాసదులందఱికి వినఁబడుచు నందు పామున్న సంగతి వారికి గోచరమయ్యెను. వారందఱు దాసయ్యతో" నిజముగా దానియందు పామున్నది. సాహసింపవద్దు. దానికాటుదగిలి విషమువల్ల బ్రాణహాని సంభవించును వాదమింతటితోఁ జాలును. ఎవరి మతము వారిదెగాని యొకరిమతము నొకరవలంబింపనక్కఱలేద"ని దాసయ్యను బోధించుచుండిరి. రాజుభార్యయుఁ దనగురువున కోటమి సంభవించునని చిన్నబోయిన మొఖముతోఁ జూచుచుండెను. రాజుబహు గంభీరముగా దనగురువు గెలుచుననుధైర్యముతో భార్యముఖముచూచుచుండెను. అప్పుడు దేవరదాసయ్య సభాసదుల నవలోకించి "యీకుండయందున్న లింగమూర్తిని నేను బయటఁదీసెదను, నిజముగా నిందున్నవాఁడు సర్వాంతర్యామియగు మాలింగమూర్తిగాని పాముగాదు. అదియె నిజమైనయెడల నీరాజును వీరిగురువును వారియితరశిష్యప్రశిష్యులును నాకు శిష్యులై శివదీక్ష గైకొనియెదరా ? ఈవిషయము మీరుస్థిరపరిచితిరేని నేనీప్రత్యయమును మీకందఱికిఁ గనఁబఱతు"నని యె. అంతనాసభికులు జైనగురువును రాజును దానికొప్పుకొనువారుగా నియమించి యొప్పుకొంటిమని వారిచేననిపించిరి. అంత దాసయ్య నిశ్చలచిత్తంబుతో ' శివశివేతిశివేతివా, భవభవేతి భవేతిభవేతివా। హరహరేతిహరేతివాహరేతివా। భజమనశ్శివమేవ నిరంతరమ్మ్'ను శివమానసబోధ శ్లోకముననుసరించి సర్వదా సర్వకాలసర్వావస్థలయందు శివమతస్తత్వరుఁడై సమస్తచరాచర జంగమస్థావర స్వరూపములనెల్ల శివస్వరూపముగా భావించువాఁడు గనుక తొల్లియొక శివభక్తుని బలవంతముగా విష్ణ్వాలయమునకు రాజుతోడ్కొనిపోయి మీశివునకునమస్కరింపుమని విష్ణువిగ్రహము నగుపర్చి బలవంతపెట్టుటయు నాతఁడు

॥వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం। వందే పన్నగ
భూషణం మృగధరం వందే పశూనాంపతిం । వందే సూర్యశశాంకవహ్నిన
యనం వందే ముకుందప్రియం । వందే భక్తజనాశ్రయంచవరదం వందే శి
వం శంకరం॥ అని ధ్యానించుచు కన్నులుమూసి తెఱచుసరికి నక్కడ
విష్ణువిగ్రహము లేక లింగాకారము పానవట్టసమేతముగాను సోమసూ
త్రముతోను ప్రత్యక్షమయినను లనేక ధ్యానశివనిష్ఠాపరాయణులం దై
తన శివతన్మయత్వంబున నిశ్చయముగా

1 బ్రహ్మమురారి సురార్చితలింగం । నిర్మలభాసురశోభితలింగం।
జన్మజదుఃఖవినాశనలింగం । నౌమిసదాశివ పన్నగలింగం॥

2 భక్తజనార్చితపావనలింగం । భక్తహృదంతరభాసురలింగం।
భక్తమనోరథపూరకలింగం । నౌమిసదాశివ పన్నగలింగం॥

3 భక్తగణాశ్రయభావితలింగం । భక్తజనావన భావనలింగం।
భక్తజనస్తుతవర్ణితలింగం । నౌమిసదాశివ పన్నగలింగం॥

అను నీమూడుశ్లోకములచేత ధ్యానించి యొకబిల్వదళము చేతఁబట్టి

॥త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచత్రియాయుధం । త్రిజన్మ
పాపసంహారం ఏకబిల్వం శివార్పణం॥" అని కుండమూఁత మూఁ

కుడుకొంచెమెత్తి యాబిల్వదళము దానిపై నిడినంతలో నదివరకున్న బుస్సురోఁజుట మొదలగు సందడి లేక కుండనిశ్శబ్దమయ్యెను అదిచూచి సభికులును రాజభార్య దాసయ్య గెలుచునేమోయని కొంచెము ధైర్యపడనాగిరి. రాజును జైనులును తమకోటమి రాఁగలదేమోయని మేటమొగములు వేసిరి. ఇట్లు బిల్వదళము సమర్పించి దాసయ్య యొక్కపర్యాయము హుంకరించి పంచాక్షరీ మంత్రోచ్చారణపూర్వకంబుగా ॥నమోరౌద్రిలింగం నమస్స్వచ్ఛలింగం । నమశ్శుద్ధలింగం నమోబుద్ధలింగం । నమోజైనలింగం నమశ్శైవలింగం । మమప్రాణలింగం నమస్తే నమస్తే" అని స్మరించుచు మనసాష్టాంగ నమస్కృ

తపూర్వకముగా మూఁకుడుమూఁతఁదీసి క్రిందబడవైచి పడగఁబట్టి పాముబైటఁదీయఁగా నందఱుఁ జూచుచుండ నాపాము సర్పాకారముగా బైటవచ్చి దాసయ్యచేతిలో మండివేసి కూర్చుండుటకు చుట్లుచుట్టుచున్న దేమో యనునట్లు గనిపించి తుదకతనిచేతికి సరిపడు లింగంపానవట్టమునై చేతిలోనిమిడెను అదిచూచి రాజును జైనగురువును సిగ్గుపడి దాసయ్యకు సాష్టాంగదండము పెట్టి తత్క్షణమె శివదీక్షఁబొందిరి. తక్కినజైనులందఱు నొక్కమాఱు దీక్షబొంది లింగధారణముఁగావించిరి. ఇట్లు జైనులువేయుప్రశ్నల కుత్తరములిచ్చి గెల్చినయా స్ఫాటికశుద్ధస్వచ్ఛలింగమూర్తి నచట నుత్తరేశ్వరుఁడను నామమునఁ బ్రతిష్ఠించెను. ఓసీ, జైనా! చూచితివా, మా దాసయ్య మీజైనులనెట్లుగెల్చి వారి నోడునూఁగువసతులు తెప్పించి శివభక్తులఁ జేసెను వింటివా వానిప్రభావము. మఱియు వినుము చెప్పెద.

నాచిదేవయ్యకథ

మారుడిగెయను పురమున నాచిదేవయ్యయను శివభక్తుఁడుండెను అతఁడప్పురముననున్న జైనులనెల్లఁ బొరిగొనకగాని యీశ్వరునికుపహారంబియ్యనని బిరుదుపలికి యాపురంబు విడిచిచని పండ్రెండుదినంబులలో పండ్రెండు శివభక్తులఁ గూడఁబెట్టి వారును తాను నామారుడిగె పురంబుపై దాడివెట్టి ముట్టడించి యప్పురంబుననున్న జైనులఁ బొరిగొనుటకు వారుదక్కఁ దక్కిన యాబాలగోపాలమును వారిపై దాడివెడలుఁడని చాటించి పురప్రవేశంబు సేయ నందున్న జనులలో శివనులను పేరుగల యొక జాతివారు లేచి భక్తసముదాయమును నిలిపి వారు పదిమందిమాత్రము వీరావేశంబున జైనుల నెదుర్కొని బాహాబాహి కేశాకేశిని ముష్టాముష్టినిట్లు మల్లయుద్ధంబునఁ గొందఱఁబరిమార్చి పిమ్మట నాయుధహస్తులై తమశిరంబులు దామనఱికికొని వానినెడమచేతం బట్టుకొని కుడిచేత నాయుధంబు ధరించి వీరా

లాపంబు లాకసంబుముట్ట చిట్టచివర కొక్కఁడును మిగులకుండునటుల నందఱు జయినులం గడతేర్చి తమ్ముఁజూచి జైనులు భయంబునఁ బాఱిపోవుచుండుఁ గాంచి పోనీయక క్రీడావినోదంబున నేఁడు నూఱు జైనవసతులలో జైనప్రతిమలున్న తావుల నాప్రతిమల తలలూడ్చి దానియందున్నలిపి యార్చి యందొక్క శివలింగంబును ప్రతిష్టించి యిట్టి జైన నిర్మూలంబుచేసి యాపగుగుకు తమతలలు మఱల నట్టల పైఁబెట్టినమాత్రంబున నవియంటుకొని వారు జగజ్జట్టులన ప్రమథగణ ప్రధానులై తత్పట్టభద్రులైరి నాచిదేవయ్య మహాత్మ్యంబు చిరకాలమునాఁటిది కాదు దరిమిలాదే నీవువినలేదా ? అని యటుండనిమ్ము. పాటివేల్పులని మీరు పాటించి కొలుచు మీ మేటివేల్పుల పాటులం జూచితివా ? పశువులగుమిమ్ము మాభక్తులు పఱచుపాట్లు కిదియొక చోద్యమా ? మీరింకను మాచే పంచత్వంబుఁబొంద నర్హులు మఱియు వినుబు

సోమన్న కథ

హుళిగిరయను పట్టణమున సోమన్నయను నొకభక్తుఁడు వర్తమానభూత భవిష్యత్ జ్ఞానసంపన్నుఁడై శివభక్తి పరిపూర్ణుఁడై ప్రతిదినము ముప్పొద్దును శివలింగదర్శనము చేయనిది భుజింపనను నియమముగలవాఁడై యట్లసేయుచునుండ నాతనికిఁ గన్నులుడుకులెత్తి తెరవలేక గుడికిఁబో నశక్తుఁడై మూఁడుదినము లుపవసించెనుగాని కన్నులు కుదురలేదు. ఆపురమున నాతఁడొక్కఁడు దక్క దక్కినవారందఱు జైనులే. వారుగుమిగూడి యొకనాఁడాతని వంచింపనెంచి దురాలోచనసేసి యాతనియొద్దకుఁబోయి ,,సోమన్నా ! యేలయిట్లు దినదినము నుపవసించెదవు ? 'ఆయురన్నం ప్రయచ్ఛతి' యనివినలేదా ? అన్నగత ప్రాణమన్నము లేనిచోఁ బ్రాణహానివచ్చుఁ గనుక నేమును న్న శివాలయమునకుఁ గొనిపోదుమురమ్ము. నమ్ము. మనమందఱము

శ్రయూరివారము ఒకరికొకరు సహాయము చేసుకొనకలేరా'' దని నమ్మించి యాతనిచేయిఁబట్టి యుండఁడుఁ దోడరానొక దొకపొన్నచెట్లవనములోనికిఁ గొంపోయి యట నొక జైనగురు ప్రతిమఁజూపి చేతఁదడివించి యిదిగో! మీగుడిలోనికి వచ్చితిమి మీశివుని స్పర్శింపుమని చేతికా ప్రతిమనందించెను వాఁడా ప్రతిమను దాకి లింగమూర్త్యాకారమునఁ దన చేతికిఁ దగులునంతలో "శాంతం పద్మాసనస్థం శశధరమకుటం పంచవక్త్రం త్రినేత్రం శూలంవజ్రంచఖడ్గం పరశుమభయదం దక్షభాగేవహంతం నాగంపాశంచఘంటాం ప్రళయహుతవహం సాంకుశం వామభాగే। నానాలంకారయుక్తం స్ఫటికమణినిభం పార్వతీశం నమామి'' యని ధ్యానించునంతలో జైనులందఱొక్కపెట్టునఁ "గో" యని ఘోషించి "చాలుచాలు! మా జినేశ్వరుఁడు మెచ్చుకొని నిన్ను మాలో గలుపుకొనెను నేటినుంచి మాలోనొకడవై జైనుడవై బ్రతుకు'' మనిరి అవివింతలో ద్రొక్కఁబడిన త్రాచువలె బుస్సుమనిలేచి "ఛీ ఛీ! పాపాత్ములారా' నేను మీజినేశ్వరునకు గినేశ్వరునకు మ్రొక్కితినా? శివాలయమున శివలింగమూర్తికి మ్రొక్కితిని రండీ యాలయంబులోనికి లింగమూర్తిదర్శనము మీకుగావింతు'' నని బలిమిని కన్నులుతెఱచి చూచునంతలో దానున్నచోటు యాలయముగను తాస్పర్శించిన జైనప్రతిమయె శివలింగమూర్తిగాను, చూచువారికన్నులు మిఱుమిట్లుగొనినట్లు ప్రాదుర్భావమొందిన నాయాలయంబును లింగాకారమును జూచి జైనులాశ్చర్య భయపూరితులైరి. అదియెకదా నేటికిని సోమనాథదేవళమై హిందూదేశచరిత్రలో బ్రసిద్ధికెక్కి మహమ్మదీయుల దండయాత్రలో గొల్లపెట్టఁబడినది. ఆసోమన్నని మానుషప్రభావమునకు మాజినేశ్వరుడెసాక్షి. మీ దుమా సోమన్న మీజనులకెట్లు గర్వప్రాయచిత్తము సేసెనో! ముందేలి కంకణమున శద్దమేల? మఱి యు వినుము.

వైజకవ్వ కథ

పరమగేయను పురమున వైజకవ్వయను నొకశివభక్తురాలుండెను. ఆమెభర్త జైనుల నాశ్రయించి వారిమతమవలంబించి వారితోఁ గలసిమెలసి తిరుగుచుండును. అతఁడొకనాఁడు జైనసమారాధనము సేయఁదలంచి, యింటవలయుషడ్రసోపేతములగు భోజనసామగ్రి సమకూర్చి వంటచేయించి జైనులఁబిలువనరిగిన నతనిసతియు బహువిధపదార్థభోజనప్రియత్నమంతయుఁజూచి "బాహ్యుల కొఱకుఁగు నాయాహారపదార్థబాహుళ్యమంతయు వృథకదా? శివభక్తుఁడొకఁడైనఁగనఁబడకూడదా! ఒక్కఁడైనను దొరికె నేని వానికిముందు భుజింపఁబెట్టి యులికి వేసి పిమ్మట జైనులకుఁబెట్టుదు"నని శివభక్తునకొఱకుఁ బరివరించుచు నెదురుచూచుచుండెను. భక్తమనోరథపరిపూరకుండగు భగవంతుఁడు తనభక్తురాలికోరికఁదీర్చుటకై యొక మునివేషమున రుద్రాక్షకిరీటభసితత్రిపుండ్రరేఖలతో నెదురుపడి "శంభో! శంకర! మహాదేవ! పార్వతీవల్లభా!" యనుచునిలిచెను వైజకవ్వయాతనికి సాష్టాంగంబాచరించి లోనికిఁదోడుకొనిపోయి త్వరత్వరగా "స్వామీ! నామగఁడు దుర్మార్గుఁడు జైనులను బిలువఁబోయెను. అతఁడు రాకముందు స్వాములవారు భిక్షగైకొని తృప్తిగాభుజించి విజయంచేయుఁ"డని వడ్డింపఁగా నాకపటముని యుఁదినుటకారంభించి నిమిషమాత్రమున నామె యొడ్డింప నాప్రయత్నమంతయుఁదాభుజించి జైనులకొక బలుసాకైన లేకుండునటులఁజేసి యామెభర్తవచ్చువంతలో నదృశ్యుండయ్యెను భర్తవచ్చి మఱుఁగుపడినమునిఁజూచి మఱిఁగానలేక భార్యపై గోపించి "యోసీ! దుశ్శీలా, నామతమునకు విరుద్ధమగుమతమవలంబించుటయేగాక నమ్మనాసికొంపగూలెనన్నటులనే నతిప్రయత్నమున సంపాధించినరుచ్యంబులగు భోజనపదార్థములన్నియు నొకమునివరుపాల గావించి వాని నెందుదాచితివిచూపవే, లంజా, లండీ, అంకులాడీ, అ

కుమగనికిఁబెట్టి వానినిదాఁచుకొంటివా! పూర్వము సప్తమహర్షులవంటి యేడుగురుబైరాగిమతస్థులు తమభార్యలు వ్యభిచరింతురనివారలఁదమ కమండలువులలో దాచుకొని మోయుచుండుదురు వారొకయూరనొక గృహస్థునియింటి కతిథులై యేగి యరుగుపైఁగూర్చుండ గృహమేధి యింటనున్నవారికి లెక్కప్రకారము విస్తళ్ళు (భోజనపాత్రలు) కుట్టియు బైరాగులకేడు విస్తళ్లు కుట్టఁగా వారు యజమానునిఁజూచి "అయ్యా! మే మేడుగురము కాము పదునలుగురము మేము గృహస్థధర్మమందున్న వారము. మాభార్యలు మాతోనున్నవా" రని కమండలువులలోని భార్యలను బయటవెడలించి చూపిరి. ఆవాస్తవ్యుఁడదిగని యాశ్చర్యపడి పదునాలుగు విస్తళ్ళను కుట్టెను ఆభార్యలేడుగురా భవనభర్తంగని నమస్కరించి "యయ్యా! మే మేడుగురమె కాము మఱియేడుగురు మాతోనున్నవారు. వారు మామనఃప్రియులు. మేము కులటాధర్మమందున్నవారము. కులటయనగా తన వివాహితభర్తకు శుశ్రూషసేయుచు నాతని కేలోపము లేకుండ నాతని సంరక్షణసేయుచు దదాజ్ఞాబద్ధయై లేశమైన నాతనియందు నాదరభావము లేక కర్మవశంబుననైన జాతిభేదమున నొండొరుల స్త్రీపురుషజాతులు భిన్నములైనందున వానివలన నింద్రియసౌఖ్యము వడయలేక దానికొఱకొక సజాతీయుడగు పురుషు నేర్పఱచుకొని వానితో నొక్క రాత్రిపూటమాత్రము భర్తృశుశ్రూషపూర్తియై భర్తృపదసేవ నొనరించి యందువలన నాతండు నిద్రింపగనే మేము మేలుకొని మఱల వానిని దాచుకొనుస్త్రీ. మే మట్టికులటలమె. మీపురుషులు మాకొప్పులలో నున్నవారు చూడుమని కొప్పువిప్పిచూపిరి. అందు నేడ్గురుపురుషులుండుట జూచి యాశ్చర్యపడి "మహామాయా మహాసత్వా మహాశక్తిర్మహామతి" యనునటుల మహాశక్తిస్వరూపము స్త్రీయని చెప్పినవాడు వెఱ్ఱివాడా ? "కృతేతు రేణుకాశక్తిః। త్రేతాయాంశక్తిర్జానకీ। ద్వాపరే ద్రౌపదీశక్తిః కకా

శక్తి గృహేగృహే" యనుటయును వాస్తవము. ఆమహాశక్తు లెట్లుత
ము కొప్పులలో నంకుశముల దాచికొనునట్లనే నీవును నీయంకుశమును కొ
ప్పులో దాచితివా" యని కొప్పునట్టియూడ్చి యచ్చుకులాగి యీమహాశ
క్తి నిజూచితిరా యేనూరు జైనులకు జేసిన ప్రయత్నమంతయు నొక్క
యంకుశమునకికి బెట్టి వానిని దాచుకొన్నది ఇట్టిశక్తికట్టి భోక్తాంశగల పు
రుషుడెగావలె గాని నేనెపాటివాడను. మాదుదు నేడు దీనియాపుమా
పెద" నని కాలఁ జేతఁ దన్నుచు, నేలనీడ్చుచు, చెట్లరాయుచు నరుగుపై
నుండి నేలఁబడవైచుచు బొర్లించుచు బొర్లించుచు నోడలరక్తధారలు
గారుచుండగా నిష్కరుణముగా బాధించుచుండెను గాని యీమహా
సాధ్వి తృణమాత్రమైనను భయములేక క్లేశమునొందక తొల్లిప్రహ్లా
దుఁడు తండ్రిసేయు మారణప్రయత్నముల నన్నిటిని సైచినట్లు తనమ
గడు సేయుశిక్షలు సైచి "పార్వతీశా! శంభో! శంకర, దీనదయాపర,
భక్తపరిపాలకా! నీపాపిని కాపాడు భారము నీయది" యని ధ్యానించు
చుండెను అప్పుడు సాక్షాత్కరింపగు భవానీభర్త తొల్లిపట్టన్నచేత
సంగవిముక్తతని రావజట్టికి తట్టుపట్టుకొనిపోయి మన్ను మోసిన చందము
న నందమగునొక బుడుతవడుగు వేసముదాల్చి యాసమ్మర్దములో నా
యవ్వకడ్డుసొచ్చి యామెపై భర్తచేయు గ్రుద్దులు దెబ్బలుమున్నగునవి
యామెకు దగులకుండునటుల సేయుచు నడచుచుండ జైనులువానిగని
"యోరి వడుగా! కడకుఁబోరా" యని యతనిపై దెబ్బలు వేయఁజొచ్చి
రి ఆదెబ్బలువానికిఁ దగులక రాజభటులకు దగులుచు వారలాం గొలం
గజేయుచుండుటయు నానైజకవ్యకొకటియుఁ దగులకుండుటయు జైనుల
లోనొక బుద్ధిమంతుడు గనిపెట్టి యామెకు నీవునరించు శిక్షలన్నియు
జూచి దేవేల్పన నేయిచందమయ్యె ఈమె దైవభక్తియుక్తురాలు. నీవి
ల్లనియెడల నీమె నొలఁగఁబొమ్మనుము గాని వృథాయాసము గలుగఁ
జేయకుమని యామెభర్తకు బోధించి వానిచెలివిడిపించి "యయ్యా!

నీమగఁడు నిన్నొల్లఁడాఁ డేనిఁబో" మ్మని విడిపించెను. అంత నాకాంతామ ణి నిశానమయంబున నెందుఁబోదునని దారింబోవుచు నటనొక జైనాలయం బొకటి గనఁబడినది. శివాలయంబని భావించి యందుఁబ్రవేశించి యందున్న జినప్రతిమ నొకదానిని లింగాకారమనుకొని యాలింగము ను కౌఁగలింపఁగా నదినిజముగ లింగమూర్తియును జైనాలయము శివాలయమునైనవి. ఇట్లు వైజకవ్వభర్త శివమత విరుద్ధమార్గప్రచారియై తన్నువిడనాడినను దాను శివమతస్థురాలై తొల్లి మునులభార్యలలో నాలాయనియు పనసూయయు భర్తలచేవిడువంబడి శంకరుభక్తురాండ్రై సద్గతినొందిరట్టుల నీమెయునట్లు సద్గతినొందెను. మఱియొక్క విశేషము.

తిలకవ్వ కథ

తొల్లి తిలకవ్వయను నొకవనిత శివభక్తురాలై యుంట నామె మగఁడుకని తానవలంబించిన జైనమతము నేలయవలంబింపఁగూడదని మతవిరుద్ధమార్గస్థురాలగు నామెనువధింప నుంకింప భయమున నామె పాఱిపోయి యొక దేవాలయముసొచ్చి యందున్న లింగాకారము వెనుక దాఁగెను. వాఁడును తోడనె వెనుసని యామెనులాగి చంపువాఁడై కేశములను బట్టిలాగఁగా మఱవాఁడై పోయెను. శివభక్తిప్రభావము చూచితివా? అట్లనే భక్తిప్రాబల్యముచేత వైజకవ్వ శివుని దనవశముచేసికొన్నదని జనులాడఁగ నేఁడు ప్రత్యక్షముగ జూచితిమి. ఆవైజకవ్వ నిర్మలభక్తికి మెచ్చి ప్రత్యక్షమైన యీశ్వరుఁడు వైజనాథుడనుపేరుతో నేటికిని బరివనిగపురమున వెలసియున్నవాఁడని జనులు బహుముఖంబులనాడుకొనుట నీవు వినలేదురా జైనుఁడా? పూర్వుల చరిత్రములిట్లున్నవి. వానిదాక యేల? ఇప్పుడు మీయాటోపమడఁచుటకు మేమే చాలుదుము. మాహారుమయ్య యనేకుల వాదములకు బిలువబంచి గెలుచుట చూచుచున్నావుకావా? ఇట్లనిపలుకుచున్న యేకాంతరామయ్యకు జైనుఁడిట్లనియె——"శివమతమె యాదిమతమని నిదర్శనములతో స్థిరపఱుపఁగల

చేని యట్లు సేయుము. కాదేని మానముద్గ్రహించి యూరకుండుము." అనుటయు రామయ్య వానితో "ఓరీ, జైననాథమా ! నీకేమి నిదర్శనము కావలెను. నన్ను చూపెదను మీ జినేశ్వరుని ప్రతిమ శతఖండమ్మై కూలిపోవు నింతకన్న మతేమి కావలెను ?" అని వానిని ముట్టికొందఱు జైనులను తోడ్కొనిపోయి యాప్రతిమదిక్కు తీవ్రదృష్టితో జూచున రికి నది నూఱువ్రయ్యలై యొఱగిపడెను. ఇటులనె జైనుల పసుదేవ విగ్రహములను రూపుమాపి వానిని గొందఱు జైనులనుద్దేశించి "యోరీ ! చూడు మిదిగో నిప్పుడే నా శిరంబీశ్వరునకు సమర్పించి యేమఱికము లట్లనె యుండి మరల నా శిరంబు నేను బొందెద. అట్లు సేయకుంటినేని మొదటిదమకందుకు శిష్యుడను గాను ఈశ్వరభక్తుడను గాను. ఈయూర నున్న మీజైనులనెల్ల గాఱదొంగల నామదినిశ్చయించితి" నని బిగ్గఱగా జెప్పునంతలో జైనులందఱుకొప్పుకొని యొకవంకనిలిచిరి. బసవేశ్వరులవారును వాని భక్తిదార్ఢ్యమున కచ్చెరువంది వానికడనె నిల్చియుండెను. బిజ్జలరాజును చూచుకుతూహలముతో వచ్చి చూచుచుండెను. పురజనులెల్లఱును గూడ నేలయీనినట్లు వచ్చియుండిరి. అప్పుడు రామయ్య యొకవాడియైన కత్తిని కుడిచేతఁబట్టి యెడమచేతఁ దన కేశపాశము బట్టుకొని పెద్దయెలుంగుతో "ఇదిగో నాశిరం బర్పించుచున్నవాఁడనని" యందఱకు నివఁజెప్పి కుడిచేతిఖడ్గముతో నొక్కవ్రేటున దనశిరంబు దేహమునుండి బాపి యెడమచేతబట్టుకొనెను. అప్పుడు మొండెమట్లనె నిలిచి మందహాసము చేయుచుండెను. బసవేశ్వరుల వారేకాంతరామయ్య యంతభక్తుడు మఱిలేడని పొగడెను. పురజనులందఱు కెవ్వునఁ గేకవేసి "భళిర ! యేకాంతరామ నీభక్తికి నీవే సాటి" అని చప్పట్లు వాయించుచు తాళములుగొని యవివాయించుచు గీతములం బాడుచు నాట్యమాడఁదొడఁగిరి. ఏకాంతరామయ్య మొండెము కుడిచేతఖడ్గము ను డాచేత శిరంబును బట్టుకొని మందహాసము సేయుచు నడుగుతప్ప

కలయకు ననుగుణ్యముగా నడుగులు వేయుచు సింహనాదము సేయుచు నాట్యమాడుటఁగని యుండినజను లందఱు నాశ్చర్యరస నిమగ్నులైరి. ఇట్లేడు దినములవఱకు నా యేకాంతరాముని మొండెమా స్థితిలోనె యూరెల్లఁ దిరిగి యెనిమిదవనాఁ డుదయమున శివాలయమున కరిగి తోడ నేగిన యనేకజైనులను ఎలచేతనున్న కత్తితో సైగచేసి సరిగా నిలుచుండని చెప్పినటుల వారికి ద్యోతకమగునటుల నొనర్చి వారట్లు నిలుచుండ డా చేతనున్న శిరమును మీఁది కెత్తఁగా నా శిరము జైనులను బిగ్గఱగా "ఓ జైనులారా! చూచితిరా నా ప్రభావము. నేనన్న యేడుదినంబులు గడిచినవి మఱల నా మొండెమునకు నే నదుకుకొని మీకో బహుగా ముచ్చటించెదను చూడుఁడని వారలు చూచుచుండ కబంధమునకు శిరంబు నగిలించిన నది కొంచెము మొఱిగియున్నను తొందరచె నట్లనె యంటుకొనిపోయెను. పిమ్మట నేకాంతరామయ్య మరల మందహాసము చేయుచు "ఓ జైనాధములారా! చూచితిరా, నాశిరంబును మరల నేఁబడసితిని ఇది కొంచెము మొఱిగియున్నది. అది నా బుద్ధితక్కువవలన నట్లు కాలేదు. పాపాత్ములగు మీ ముఖములు చూచుటకు నాకిష్టము లేదని లోకులకెల్లను వెల్లడిసేయుటకొఱకె నేనట్లొడిగితిని. ఇకనైన సిగ్గుపడి జయపత్రికయిచ్చి లేచిపొండు" అని యందఱను గదలించి యాలయంబులోనికరిగెను. జైనులు సిగ్గుమొగంబులతో జయపత్రిక రాజుచేతఁబెట్టి తామును శివభక్తులయి యా పట్టణములోనే యుండుమని మొఱ్ఱపెట్టగా నేకాంతరామయ్య యనుమతిని రాజు, వారలఁ దనకల్యాణపురమున నిలిపెను. కోఱలుకోసిన పామువలె నోడినవారెచటనున్న నేమని రామయ్య వారల నుండుడనెను. బసవేశ్వరులవారేకాంతరామయ్యను రెండవ యీశ్వరునిగా భావించి సేవించి యాతనివలనఁ దత్త్వోపదేశమును బొంది యాతని సేవించుచు దనయొద్దనే యుంచుకొనెను. రాజును పరమాశ్చర్యభరితుండై యేకాంతరామయ్యను బసవేశ్వరుల కప్పగించి "బసవ

మంత్రీ ! యీరామయ్యసేవ నాకుమాఱుగా నీవే సర్వదాచేయుచుండుము ఈతఁడెమనకు ప్రత్యక్షదైవము పరశివుండు. మనసంగబసవేశ్వరుఁడు” అనిచెప్పి యంతఃపురంబున కరిగెను. జైనులు రామయ్యకు పాదాక్రాంతులై శివభక్తులై యాతనినే శివునిగా భావించుచు నాప్రాలుననె నివసించియుండిరి. ఈయేకాంతరామయ్య చరిత్రము విన్నను కోరికతో వ్రాసినను పెరభక్తులకుజెప్పినను మారీభయాదిమారక రోగభయమును చోరభయమును క్రూరమృగభయమును దుష్టవిషసర్పభయంబును శత్రుభయమును నానావిధమగు ననారోగ్యభయము నపమృత్యుభయమును తొలంగిపోవుటయెగాక యట్టివార లాయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్రప్రపౌత్ర సంతతితోఁ దమయిచ్చవచ్చినంతకాల మిచట సుఖవృత్తినుండి పిమ్మట స్వచ్ఛందవృత్తిని దివ్యవిమానమునెక్కి తమ పూర్వాపరవంశస్థుల నూటయొక్కతరములవారిని వారివారి సకలపరివార సమేతముగాఁ గైలాసమునకుఁ గొంపోయి యచట శాశ్వతపదవి ననుభవించుచుందురు

పోడ్దలదేవు బాచయ్యకథ.

మఱియు నీధరామండలమున బిజ్జలరాజునొద్దనే పోడ్దలదేవు బాచనార్యుఁడను మంత్రిపుంగవుఁ డొకఁడుగలఁడు అతని సుగుణాతిశయములు నతిశయోక్తిలేక వర్ణించుదుమన్న నొక గ్రంథసంపుటము చాలదు అతిశాంతచిత్తుఁడు, ఇంద్రియనిగ్రహుఁడు, అరిషడ్వర్గమును జయించినవాఁడు, వేదవేదాంగపారంగతుఁడు, బుద్ధియందు బృహస్పతియు, భాషయందాదిశేషుండును, తపశ్శక్తియందు విశ్వామిత్రుండును భోగమం దింద్రుడును, దానమందు బలిచక్రవర్తియు. బ్రహ్మజ్ఞానమందు సనకసనందనాదులును, వేదములందు బ్రహ్మయు, పురాణములయందు వ్యాసమునీంద్రుఁడు, తర్కమందు గౌతముండును, వ్యాకరణమందు పాణినియు, జ్యోతిషమందు సిద్ధాంతవేత్త కర్తృత్వముల

కవిప్రౌఢలగు నృసింహ సూర్యచంద్రాదులును, వైద్యశాస్త్రమందు ధన్వంతరియు, రతికళాశాస్త్రములయందు వాత్స్యాయన కొక్కోక జయదేవులును ఛందోనీతిశాస్త్రమందు కవియు, సర్వజ్ఞత్వమందు నందికేశ్వరుఁడు, ఏకలింగనిష్ఠయందు భృంగియు, రౌద్రంబున వీరభద్రుండును, సాత్త్వికంబున గణపతియు, రజోగుణంబునఁ గుమారస్వామియు, కీర్తియందు పృథుదధీచ్యాదులును తనకీడుగారనఁ బ్రసిద్ధికెక్కినవాఁడునై యేకశివాచారతత్పరుఁడై, వీరశైవప్రధానుఁడై పరమతావలంబక మత్తేభ మదకంఠీరవుండునై కల్యాణపురమునందె బిజ్జలదేవుప్రధానమంత్రియై యుండి ప్రతిదినమునను, సౌరాష్ట్రనగరమునకుఁబోయి రాత్రిశివరాత్రిగా పాలించుచుండును పామరులకు యేడాదికొకరాత్రి శివరాత్రిగాను, శివభక్తులకుఁ బ్రతిరాత్రియు శివరాత్రియే. ఇట్లుండ నొకనాఁడు నిజమైన శివరాత్రియేగుదెంచిన బాచయమంత్రి రాజనుమతిచేఁ బోవలెనని యెంచి ప్రభుసముఖమునకుఁబోయి, సౌరాష్ట్రనగరంబున కేగి శివరాత్రిఁ బాలించుకొని వచ్చెదనని యనుజ్ఞనడిగెను. రాజు మంత్రింగని నేఁడు నీవు పోవుట కెంతమాత్రము వీలుపడదు. పనిచాలగలదు. ధనధాన్యభాండాగారముల జమాఖర్చుచూచుకొని మనపురమున శివరాత్రిపనులు చూచుకొని జరిపింపవలసియున్నది అదియంతయు నీతలనపెట్టినవాఁడను. నీవుపోయిన నాపనిజరుగదు. ఒక్కొక్కతేపను నొక్కపనిగాని రెండు పనులొక్క సమయమున సమకూడునా? ఒకటి రాజసేవకాకున్న దైవసేవ కావలెనుగాని "అవ్వ బువ్వ" యనునటుల రెండును కావలెనన్న నెట్లుసమకూడును? బాలెంతరాలికి లంజెతనమెట్లు సేయనగును? బాలెంతితనము దీరినవెనుక గాని లంజెతికములోనికి దిగవలెను. అట్లున నీరాజసేవపూర్తిగా నెఱవేర్చి దైవసేవకుఁబొమ్ము కాదేని మాయొద్దకొలువు చాలించుకొని పోవలెనన్నఁ బోవచ్చును. నీస్థాన

మూన వ్రతియొకనిని నియమించుకొని పనిజరుపుకొందును. ఇంతయేల! ఆసౌరాష్ట్ర శివుఁడెచటికివచ్చెనేని నీవ్రెక్కరుండవు కాదు మనమందఱము మహావైభవముతో నిటనే సేవింతము" ఇట్లని యూఁతిమ్ము నృపవాక్కులువిని బాచరాజు తనమనంబున నొక్కింత విచారము కలిగించుకొని యీరాజాపకలబుద్ధి విన్నవాఁడు నామతవిరోధులెవ్వరో యీతనికి బోధించిరి లేనియెడ నిట్లాడునా? ఇతనిమాట పెడచెవిఁబెట్టి నాకు బోవదగదు. అట్లుసేసితినేని మూర్ఖుడ ననిపించుకొందును. గనుక రాజు సెలవిచ్చినట్లు సౌరాష్ట్రవిభుఁడు నేఁడిచ్చటికే వచ్చి నాచేత కొలిపించుకొనును కాదేని నన్నుఁ దన సదనమునకుఁ గొనిపోవునుగాని నానియమము చెఱచునా?" అని ధ్యాననిశ్చయముతోఁ బోక నిలిచెను ఇట్లు నిలిచి ధనధాన్యముల జమాఖర్చువ్రాసుకొనుచు ధనము లెక్కపెట్టుచు ధాన్యము శివాలయంబులకు వంటవారికి వారివారి మామూళ్ళప్రకారము కొలిచి పళ్ళుకొలఁది నుచ్చుచున్న బాబామాత్యునొద్దకు నొకభూపచిత నొకనందికేతనముగల చేటుబట్టివచ్చి యీలేఖ నతనిచేతికిచ్చి "నేను సౌరాష్ట్రసోమనాథుని పరిచారికుఁడను. నేఁడు శివరాత్రి. స్వామివారిటకు వేంచేతురు నాయంసంధ్యాసమయమున నిట నామూలగాడె బుట్టక్రింద సోమనాథలింగమూర్తి యావిర్భవించును. గనుక నాగాడె నొకమూలకుఁద్రోయించి కనిపెట్టిచూచుచుండుఁడు. మీరు చూచుచుండఁగానే తటాలున నొక్కమాఱు లింగాకారము గుబుక్కునఁ బైకిలేచి నద్యోభిషేకోచితముగా సోమసూత్రసహితముగా నమరియుండును తప్పక నేఁటిసాయంకాలము సోమనాథుఁ డిచటికరుదెంచును. కాచియుండుఁడో కల్యాణపురజనులారా!" యని మేఘగంభీరస్వరంబునఁ బురజనులకెల్ల వినఁబడులాగున నొకసింహనాదంబుసేసి యందఱు చూచుచుండఁగానె యదృశ్యుండయ్యె. పురజనులందఱదిగని "యోబాబామాత్యా! యీవచ్చినవాఁడు కేవలము

నుష్యమాత్రుఁడుగాఁడు. పరిచారికవేషమునఁ బురహరుండగు సోమనాథుఁడే యిటకేతెంచి తన భవిష్యదాగమన ప్రకారంబు మనకు వెలిబుచ్చి వెళ్లిపోయినవాఁడు. ఏలయట్లు నిశ్చేష్టితుఁడవై యోచించెదవు? తప్పక స్వామివిచ్చేయును. భక్తవత్సలుఁడగు భగవంతుఁడు భక్తుల యిండ్లకుఁ బోవుట యొక గొప్పపనిగాదు. మున్ను గుండయ్య భక్తికిమెచ్చి వానియున్న సదనమునకుఁ దాఁబోయినవాఁడుగాఁడే యీశ్వరుఁడు? నీభక్తికిమాత్ర మేమిలోటు? అంతకన్న వేయిమడుంగులెక్కుడని చెప్పవచ్చును. ఏలయన స్వామి యితరభక్తులయిండ్లకుఁ బ్రచ్ఛన్నవేషమునఁ బోయి వారికిఁ దననిజరూపు చూపక సేవచేయించుకొని పిమ్మట సాక్షాత్కారములఁ జూపెను. నీవిషయములోనో. ఇపుడో వచ్చుచున్నాను. నానిజమగులింగాకారమున సాక్షాత్కరించెదను. కాచియుండుమని ముందుచెప్పి పిమ్మట వచ్చుచున్నవాఁడు. గనుక నీపుణ్యమువంటిపుణ్యము మఱియెవ్వరును జేసియుండలేరు. లౌకికవ్యాపారము వేగఁ దుదముట్టించి స్వామిపూజకు వలయు పదార్థముల నాయత్తపఱచి గాదె బుట్టఁదొలఁగించి స్థలశుద్ధిసేసి నీవును నీమిత్రులును నాఁటిమంత్రులును రాజును కాచియుండుఁ'' డని వేవిధంబుల నాతనిఁగొనియాడుచుండ లెక్కజమాఖర్చు వేగము పూర్తిచేసి రాజునొద్ద సెలవు తీసికొని పురములో శృంగారింపఁబడి జనంబుల కాజ్ఞాపించి బిల్వపత్రిపుష్పఫలాదులను గొనితేరఁ దగువారల నియమించి గాదెచుట్టు దీసిన స్థలమునలికించి ముగ్గులువేయించి పంచవర్ణచూర్ణమున రంగవల్లిగావించి స్నానకృత్యంబునకుఁ దాఁ జనునంతలో సూర్యాస్తమయమై యుపరగోళపరిపాలనార్థమై రవి యేగెను అప్పుడు బాచయమంత్రియు నితరమంత్రులును, బసవేశ్వరులవారును రాజును పురజనులును 'స్వామి యెప్పుడువచ్చును. ఎప్పుడు మేమంచవఱము నేకముఖంబుగా భృంగారానీత శుద్ధజలంబుల లింగోద్భవకాలము పర్యంత

మభిషేకమొనర్చి హాలాహలభక్షణ మాత్రమునఁ గలిగిన తీవ్రతాపో శమనంబు గావింతు"మనుచు నొకరినిమించి యొకరుఁ జూచుచుం డఁగా నాకసంబున దేవదుందుభులు మ్రోగుచుండఁగా వానిధ్వనులు "అదిగోవచ్చె నిదిగోవచ్చె" నను ధ్వనులు వినఁబడులాగున వారి మనంబులకుఁ దోచుచుండ నొక్కలిప్తమాత్రమున నందఱు చూచు చుండఁగానె తనకై యలంకరింపఁబడిన గాడెబుట్టక్రింద భూభాగ మును భూమిబ్రద్దలు సేసికొని యేకశిలాస్వరూప సోమనాథలింగమూ ర్తి లింగాకారముపైకిఁ దోఁచి కనిపించఁ జూచినవారెల్ల రాశ్చర్య రసనిమగ్నులై చేతులుసాచి మ్రొక్కుచుండ ముందుగారాజు సమీ పించి లింగమూర్తికి సాష్టాంగదండప్రణామంబొనరించి నిలుచుండ బురజను లొక్కరొకరే యేగిమ్రొక్కుచుండ నాయాశ్చర్యకృత్యము నకు బసవామాత్యుం డమందానందమునొంది బాచామాత్యు ననేక విధంబులఁ గొనియాడెను అప్పుడందఱు నేకముఖంబునఁ "సొల్లిసిద్ధ రామయ యను భక్తుఁడు శ్రీశైలమున కేగి శ్రీమల్లికార్జునస్వామి వారి ననేకవిధంబులఁ బ్రార్థించి తనయున్నచోటునకుఁ గొంపోఁ గలిగెను గాని యిట్లురమ్మని తానపిలువకుండనే యిదిగోవచ్చెద నని ముందు కింకరకృతంబుగా వార్తనంపి పిమ్మట గాడెబుట్టయున్నచోట నావిర్భవించునట్లుగా నిట్లు తనయున్నచోటికి నీశ్వరు రప్పించుకొనిన మా బాచామాత్యునివంటి భక్తపుంగవులు మఱెందుగలరు ? అని బాచరాజును కీర్తించిరి. అంత రాజాసోమనాథునకు గొప్ప యాల యము మణిస్తంభరత్నగోపుర కుడ్యమంటపసింహాసన ద్వారాదులతో గడురమ్యముగాఁ గట్టించి నిత్యభోగపూజాభిషేక ధూపదీప నైవేద్య ములకుఁ దగువసతి నేర్పఱచి యనేకులఁ బూజారుల నియమించి తాను ప్రతిదినముఁ దద్విధం బరయుచుండెను,

ఇట్లు పరమతసాగర కుంభసంభవుండగు బాబామాత్యుని లోకు లెల్లరుఁ గీర్తించుచుండ రాజు శివకేశవులయందు దనకుఁగల సమత్వం బు లోకులకుఁ దేటపడునట్లుగా నాబాచయమంత్రి వీరశైవత్వము నట్లు మెఱుంగఁబడునట్లుగాను తత్క్షణమె యొకవిష్ణ్వాలయముఁ బ్రతా పనారాయణపురమునఁ గట్టించి యందు బ్రతాపగోవిందుఁడను పేర నొ కవిష్ణువిగ్రహంబు చెక్కించి మంచిముహూర్తమునఁ బ్రతిష్ఠగావించి యె ల్లరు సేవించుచుండ దానచ్చటఁ గొలువుదీర్చియుండి నలుగడలంగల యందిలకించి వచ్చియున్న యందఱి తనపురజనులతో నిట్లని ప్రసంగించె "అందఱు వచ్చియుండ మనబాచరాజచ్చటికి రాలేదు. కతంబేమియై యుండు? తాను వీరశైవుఁడనియా? యీగుడి నేను నిర్మించి ప్రతి ష్ఠించినట్లు తానెఱుఁగఁడా? ఎఱిఁగి నేని విష్ణుమతస్థుఁడు కాకపోవుట చేఁ దనశైవమునకు హానివచ్చుననియా? లేక మాకొలువు చాలించు కొనెనా?" యని యనేకవిధంబులఁ బలవించి కటకటంబడుచుండ విని బసవేశ్వరులవారు రాజుతో నిట్లనిరి

బసవేశ్వరులవారు బిజ్జలరాజునకు ఘంటకర్ణాది శివభక్తుల చరితంబు సెప్పుట

ప్రభువతంసమా! బాచయమంత్రి చరితంబు సంపూర్ణముగా తెలిసికొనియు నిట్లాగ్రహపడుట న్యాయమా. ఆతండు తమకొలువేల చాలించుకొనును? మీరొసంగిన పని యెన్నఁ డేనిఁ జేయక త్రవదాటె నా? మీయందనాదరభావము గనఁబఱచెనా? వీరశైవులకు ముఖ్య మగు శివరాత్రిదినమున దానేట దినదినము నియమముగాఁ బోవు చుండెడి సౌరాష్ట్రసోమనాథుని దర్శనమునకు మీరువద్దన్న తత్క్షణము మానివేసి మీయాజ్ఞానుసారముగా నాభగవంతు నెనునపురికి రావించి సర్వదాయాతని దర్శనము మన కెల్లర కబ్బునటులచేసిన మహానుభావుఁ డు. అట్టి వీరశైవుఁడై యుండి కరలింగపూజానిష్ఠులగు శివభక్తులలో న

గ్రగణ్యుఁడై తన మతమునకు విరుద్ధముగాఁ బరదైవదర్శనమున కెట్లువ చ్చును. అట్టి వీరశైవులు పరదైవ ప్రశంస చెవులవిందురా? ఇట్టియా కారములం గనులఁ గందురా? వీరశైవుల చరిత్రంబు తావకము నొకతం బమ్మ్యనేఁ గాన బాచయామాత్యు నిట్లు నిరిఁగికొను. వినలేదా, తొల్లి బాచేశ్వరుఁ డేకశివాచారపరాయణుండు, శివ నామోచ్చారణ శివపూజ శివదర్శనము తప్ప తుదకు శివుని యర్థాంగి యగు దక్షసుతను సైతము లక్ష్యముసేయనివాఁడు శివుని వామాం గమునఁ బార్వతి యుండుటచే నాభాగము తనకుఁ బూజార్హము గాదని స్త్రీరూపమగు నావామభాగము మాని పురుషరూపమగు దక్షిణభాగ లింగమూర్తినే తన కరమున నిడుకొని పూజించుచు శివ దర్శనమున కాలయమున కేగునపుడు వామభాగ సమీక్షణంబు మా ని దక్షిణభాగమునకె పోయి యాదిక్కు నమస్కరించి దర్శించి వచ్చు చుండెను. ఇట్టిది కదా యేకలింగ శివదీక్ష. మఱియు ఘంటాకర్ణుఁడను నొకభక్తుఁడు తన రెండుచెవులకు రెండుగంటలు వ్రేలఁగట్టుకొని వాని సర్వదా మ్రోగునటులఁ జేయుచు నితర దైవనామంబులు తత్ప్రశం లుఁ దనచెవిని బడకుండ నేకశివాచార తత్పరుఁడై శివభక్తిసమ గ్రత్వంబున ముక్తిఁగొనఁడె? మఱియు నఱువదిముగ్గురు తొంటివీర శైవుల కాచార్యుండై మహోంద్ర మంగళపురమున యతియమాఖ్యతఁ బరికింపఁ బడు నొక వీరశైవుని చరిత్రము బహుచోద్యము. దానిఁ జెప్పెద వినుము.

ఆతండు శివనామముఁ దప్ప నితరదైవనామము దనముందఱ నెవరును వక్కాణింపఁగూడదు. అట్లుచ్చరించిన వాని తలఁదునిమెదనని యొకయుగ్రవ్రతము బట్టియుండెను. అట్టివాని యింటికొకనాఁ డొక బ్రాహ్మణభిక్షుఁడు భైక్షార్థంబు శివనామోచ్చారణంబు సేయుచు నరిగిన నాయింటిగృహస్థు గని తానుస్వయముగా భిక్షఁగొనివచ్చి యత

ని జోలిలో వైచుచుండఁ గొంతయన్నము నేలవడియెను. అదిచూచి యాభిక్షుఁడన్యదైవ నామోచ్చారణంబు సేయ నరియు ముందుగుర్రై కోప మాచుకొనలేక యట తనచేతనున్న యొకభీకరదర్వీ కరమునఁ (తెడ్డుతో) గడుపుమీఁద గ్రుచ్చికొట్టె. ఆదెబ్బతోడనే యాభిక్షుక బ్రాహ్మణుఁడు తక్షణము మృతినొందెను అపుడు పురినున్న బ్రాహ్మ ణులందఱు గుమిగూడి "యేమి వీనియాగడము "బ్రాహ్మణోనహం తవ్యః" యనిశ్రుతులు చాటుచుండఁగా వీఁడిట్టి దుర్ణయంబుచేసి పాత కమున గొడిగట్టెను. వీనిని రాజునకొప్పింతము. బ్రహ్మహంతకు రాజ దండన మవశ్యకర్తవ్య మని రాజునొద్దకుఁ బోయువిన్నవించిరి రాజా తనిఁ బిలిపించి "యేల యిట్టిపని సేసితి" వని యడుగ నాతండు "నేఁజేసి నది బ్రహ్మహత్యయె యైనను నేనెందుకట్లు చేసితినో యాశివుని కే తెలియును గాని మీకుఁదెలియ"దనెను అంతట రాజు కోపించి "యీ చచ్చిన బ్రాహ్మణునితోఁగాటు వీనినిఁజంపుఁడు పొం"డనెను. అంత నాతనిఁ జంపుట కాయుధహస్తులై రాజకింకరులు రాఁగని యావీర శైవుఁడు "నన్నుఁజంపుటకు మఱుపుటకు నా యీశ్వరుఁడు కర్తగాని మీరట్లుసేయఁ గలుగుదురే! నే మీచేతఁ జచ్చువాఁడనే?" యని వీథి వెంబడిఁ బఱతెంచు నెడ నొకశివాలయము గన్పడిన నందుఁజొచ్చి "స్వామీ! శివ! శంకరా! హరా! భవా! అన్యథా శరణం నాస్తి త్వమేవశరణం మమ"యని దేవా! నీవీరశైవమతస్థుఁడనగు నేను నా చేసిన శపథమునకు వెలితిరాకుండ బ్రాహ్మణుఁడైనను శంకలేక నేఁజంపి నావ్రతపరిపాలనంబు సేసికొంటిని అట్టిపాపిష్ఠి బ్రాహ్మణుని తోఁ బాటు నన్నును వీరుసంపఁ జనుచునున్నారు. నేనే తెంచి నీశర ణంబు సొచ్చితి" నని "పాహిమృత్యుం జయా! పాహిమృత్యుం జయా! పాహిమాం పాహిమాం పాహిమృత్యుంజయా!" యని మొఱవెట్టి నిలుచుండ, "పరమకారుణ్యావలంబకుఁడగు భవితో సమానముగా వీరశైవ

మతావలంబకుఁడవగు నీవు పావనస్థుండవుగావు. నాయురమ్మునసొత్తు' మని తక్షణంబు విప్పెను ఆబ్రాహ్మణుఁడందుఁ జనఁదొడనరుదెంచి భటునుబోవంబోవ నొకయెడ నరియుచూఖ్యుఁ డదృశ్యుండై యాతని యుత్తరీయము మాత్రము మూరెడు చెంగు పన్నగభూషణుని భూషణములపైఁ గప్పపడి యగుపడెను. దానింజూచి భయపడి రాజకింకరులు మఱలిపోయి రాజున కాసంగతి విన్నవించిరి మావీరశైవుల కదియె నిదర్శనము. మఱియువినుము

వీరశంకరయ్యకథ

వీరశంకరుఁడను నొకభక్తుఁడు స్వప్నమందైనను పరమతదైవ బోధల వినని యొకగట్టివ్రతము బట్టియుండ నొకానొకదినమున రాత్రి కలలో నొకశాక్తుని తానంటుకొనినట్లు కలగని విచారించి యన్యమతచండాలుని స్పృశించిన యీశరీరము కుక్కముట్టిన కుండ వంటిదికాదా! యీకళేబరమేల దీనిఁ గాల్పనాయని ప్రొద్దునలేచి నిశ్చయించుకొని తత్క్షణమ శ్రీశైలమునకుఁబోయి తన యవయవముల దా ఖండించుకొని యినుపకాగులలో నూనెఁ గ్రాగవెట్టి బాగుగా మరిగిన నూనె మొసలిలో దుమికి యుడికి ముద్దయై మహాన్మాయియై పోయెను. మఱియు వినుము

శివవెంకమంచయ్యకథ

శివవెంకమంచయ్యయను శివభక్తుఁడొకఁడు శ్రీ కాశీపట్టణము లోనివసించియుండి ప్రతిదినము తాను మున్ప్రొద్దు శివపూజాసమయములందుఁ దనచేతి పదివ్రేళ్ళను ఖండించి శివునికి సమర్పణచేసి మఱల వానినెప్పటియట్ల పొందుచుండును ఇట్టిమహిమగల వీరశైవుఁడై పరవాదుల గెల్చి శివమతప్రతిష్ఠాపనముచేసి శివుఁడెదైవముగాని వేఱుదైవములులేరని యొకయేనుఁగుపైని జండావేయించి చాటుచుండెడివాఁడు ఇతరమతస్థులదిచూచి సహింపలేక యుందఱు నొక విష్ణ్వాలయము

నొద్ద గుంపుగూడి మంచయ్యను వాదమునకు రమ్మని పిలిపించిరి. పిలువఁబడి పోకున్నఁ బరాజయమని తలఁచి మంచయ్యపోయి వారలేమే వాదములుచేసిన వానివానిలో వారితోవాదించి గెల్చినవారు సహింపలేక మాకు నీచదువులతోను నీవాదములతోను నిమిత్తములేదు ఏదైననొకనిదర్శనముఁ జూపినయెడల మేమందఱమీతనము శివభక్తులమయ్యెదమనిరి. అందుకు మంచయ్య "మీకేమినిదర్శనముకావలెను? ఒక్కటిచూపించెదను నమ్మెదురా? అదియేమన మీవిష్ణుదేవుఁడు వచ్చి శివునికి సాష్టాంగనమస్కారము చేయునటులఁ జేసెదను చాలునా" అనెను. అందుకువారందఱుఁ జిన్నఁబోయిన మొగంబులతో నూరకుండిరి. అంతమంచయ్య సాంబసదాశివపరబ్రహ్మమును మరియు ధ్యానించి తద్దాసులను సంస్మరించి శ్రీవిష్ణూనుద్దేశించి ఓకృష్ణా సర్వజగదాధారుండగు సర్వజగద్భర్తయగు సర్వమంగళాభర్తకు నమస్కరించుటకు వేగముగా లేచిరమ్మా" యని యొకకేకవేయునంతలో విష్ణుగుడిలోనుంచి శ్రీబిందుమాధవస్వామి యందఱుఁగనుచుండ తనప్రత్యక్షవిష్ణురూపముతో వక్షస్థలస్థిత లక్ష్మితోడను సమస్తాభరణములతోడను వచ్చి ముందుగా మంచయారాధ్యులకు దండముపెట్టి పిమ్మట శివాలయమునకుబోయి విశ్వేశ్వరునకు సాష్టాంగనమస్కారంబు గావించెను. అందఱు బరమాశ్చర్యము నొందిరి. ఇట్లు సాక్షాద్విష్ణువు శివభక్తులయందుఁ దనకుగల గౌరవము గనపర్చి "శివభక్తః ప్రభుర్మమ" అనెడు లోకోక్తిని స్థిరపఱిచెను. ఇదియొక యాశ్చర్యముగాదు. "దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనంతు దైవతం తన్మంత్రం బ్రాహ్మణాధీనం బ్రాహ్మణోమమదేవతా" అని బ్రాహ్మణవిషయములో నిజము తాన చెప్పెను. అట్లనె శివభక్తప్రశంసలో "పశవ స్సర్వలోకాశ్చ పశూనాంపతిరీశ్వరః। సశివోభక్తవశగస్సన్మాభక్తాః ప్రభుర్మమః శివభక్తః ప్రభుర్మమ, తస్యభక్తః ప్రభుర్మమ అనిపాఠాంతరము)

అని భక్తులయొక్క యుత్కృష్టత నంగీకరించెను. మఱియు లక్ష్మి యొకనాఁడు శ్రీమహావిష్ణువు "స్వామి! అంతర్బహిర్వ్యాప్తి గలిగి సమస్తజగంబులకు నీవేకర్తవు భర్తవునై యుండఁగా నిన్నే సకలదేవమానవులు ధ్యానింపవలెను. నీకన్న వేఱుదైవము లేదుగదా! నీవెవ్వరిఁ గూర్చి సమాధినిష్ఠలో నుండి జపము సేయుచుందువు? అని యడుగ యడుగ స్వామి లక్ష్మికి యిట్లనియె "దేవి! నాయిష్టదైవమెవరో చెప్పుమంటివా? అయితెవినుము "మహాదేవం మహేశానం మహేశ్వర ముమాపతిం । మహాసేనపతింవందే మహాభైరవనాశనం" అని సర్వదా నేనాపరమాత్మునిఁ దగు శివుని ధ్యానించుచుందును ఆశివుని మహత్త్వ స్వభావవ్యాప్తిగాఁ జెప్పుటకు వేనోళ్ళు చాలవు ఇంతయేల, పదునెనిమిది పురాణములలోఁ బదిపురాణములు కేవలము శివమాహాత్మ్యమునే దెల్పుచుండును వాయుపురాణము పద్మపురాణము అగ్నిపురాణము మొదలగునవి యాయాదేవతలును గూర్చి వారే సర్వోత్కృష్టదైవములని బోధించుచు నాయామతోద్ధారకులకు నాధారములైనవి ఇన్నిపురాణములలో నాప్రశంస గలవి రెండు మూఁడుండుఁగాని యెక్కువలేవు ఇంతకు నేను కర్మకు లోనైయున్నవాఁడను. అవతారాది భేదములచే జననమరణములకు లోనైయున్నవాడను. అయితే నాతపోబలము చేతనే నెప్పుడెప్పు డెందునిమిత్తమే యే యవతారముల నొందితినో నాకుఁ దెలియును మర్త్యులది యెఱుఁగరు గనుకనే నేను మానవులకు దేవుఁడనైతిని. జననమరణములులేక యాద్యంతశూన్యుఁడై సర్వదా యేక శివస్వరూపమున వెలుఁగుచున్నవాఁడు గావున నీశ్వరుఁడు దేవులకు దేవుఁడుగనుక పరమేశ్వరుఁడయ్యెను. ఇది లక్ష్మీనారాయణ సంవాదము. అట్లువిష్ణువు కాశీవిశ్వనాథుని యాలయములోని కందఱు నూచుచుండఁగావచ్చి స్వామికి సాష్టాంగపడి మఱిలేవక యట్లనె యుండిపోయెను ఇప్పటికిని విశ్వేశ్వ

రాలయములో లింగమూర్తియెదుట సాష్టాంగనమస్కారముచేసియట్లె పడియున్న యొకవిష్ణువిగ్రహము కనుపించును. ఎల్లరు చూతురు గనుక భూమిని శివభక్తుల మహాత్మ్యమును తెలిచి చూడఁగూడదు. తెలిచినవారికి పాపము సిద్ధించును. భక్తులలిగిన నింద్రాదులయిన చెడుదురు. వారు కటాక్షించిన బరమసుఖముల గనుదురు.

శంకరిదాసయ్య ప్రశంస

శంకరదాసయ్య యనుభక్తుఁడు రెండవశంకరుఁడై శంకరునిమెప్పించి మూఁడవకన్నుబడసి యగ్నినిభంబగు తన్నేత్రమున నన్యదైవమతావలంబకులతు తదారాధన విగ్రహములను జూచుసరికి నవియుఁ గాలి నీఱైపోవుచుండును అదిసహింపలేక బల్లహునిదగ్గఱనున్న జగదేకమల్లుఁడునాఁబడు నొకమాయావి యెదురుకొనిన వానిం దీవ్రదృష్టితో గనుడు రాజును, రాష్ట్రజనులును, చూచి యాశ్చర్యపడునట్లుగా నామల్లుని నీలదేహము దహింపఁబడి బూడిదెయయ్యె నేఁటికిని నిదర్శనముగా నాబూడిదె గనిపించుచుండలేదా? రాజచూడామణీ! భక్తులయెడనెన్నడు దోషములేదన్న సంగతి నీకును దెలుసును ఇక నిట్టిపెక్కుమాటలేల? బాచనమంత్రి యాధిక్యమైన భక్తియింకను గనరాదు. నీవు వలదన్న బోవుటమాని సౌరాష్ట్రసోమనాధుని మనప్రోలికిఁబిలిపించుచున్నవాఁడుగదా. తమకొట్టులో ధాన్యము మానెడుకర్లకుఁ బళ్ళుపెట్టునప్పుడు కొలిచి పోయ్యడమెగాని వారలపేరులు జాబితావ్రాయఁడు కవిలెనిండ పంచాక్షరీమంత్రము వ్రాసినింపును. నీవడిగినప్పుడు తప్పకపనివారిపేర్లతోఁగూడా జమాఖర్చుచెప్పి పిరమువ ప్పులేకుండునటుల తేరీజు కనఁబఱచి నిలువ సరిగా గనిపర్చుచుండలేదా? ఇది నీవెఱింగినదైనను నేఁజెప్పవలసివచ్చినది. ఇఁకమీఁద నాతనిమహాత్మ్యంబింకను నీవు నాలిదూరకాలంబునఁ జూడఁగలవాఁడవని యిట్లు బిజ్జలరాజునకుబసవేశ్వరులవారువచ్చఁజెప్పి బాచయమరత్నునివర్తమానముంచెను.

ఆకబురువిని బాచయ తనమనంబున నిట్లని వితర్కించె— "బసవన్న నన్నుఁగూర్చి రాజునకేత చెప్పెనను. భూమీశుఁడు పరులమాటలను నమ్మి నన్ను పదేపదే తలఁచుచున్నాఁడు. అక్కడి వారందఱు నన్ను వాదమునకు రమ్మని పిలుచుచున్నారు వాదమునకు నాహూతుఁడనై యనాదరణంబునఁ బోవకుండుట చనదుగానఁ బోయివచ్చెదగాక" యని వితర్కించి తక్షణమునఁ బయలుదేఱి యచ్చోటికిఁ బోయి యటున్న శివభక్తులకు నమస్కరించి చిన్నఁబోయిన మొగంబుతో నిలుచున్న బాచామాత్యునిఁగని రాజు మిగుల గోపదృష్టితో నాతని కిట్లనెను. సకలలోకనాథుఁడగు విష్ణుమూర్తి ప్రతిష్ఠనేగావింప నీతోఁటి మంత్రులందఱు బోయినప్పుడు నీవేలయచ్చోటికి బోలేదు. ఇదియేనా కొలువుగొలుచు తెఱఁగు?" అనిపలుకు రాజునుసైత మొకమోస్తరు కోపదృష్టితో వీక్షించి యందఱు వినుచుండ నిట్లనియె

బాచరసామాత్యుఁడు శివునికన్న వేఱుదైవము లేదని నిరూపించుట

"పుట్టుచుగిట్టుచు భవసాగరమున నీదుచు కష్టసుఖము లనుభవించుచుండు నితర చిల్లరదైవములను కర్తలని భర్తలని లోకంబులకు నీవేర్పఱచెదవు. సమస్తలోకములకు కర్త, భర్త, హర్త, యెట్లు చూచినను నాస్వామి భవానీభర్తయు, మృత్యుహర్తయు సృష్టికర్తృకర్తయునగు నాయాదిశివుఁడునక్క దక్కినవారికట్టి యాధిపత్యములు గలుగనేర్చునే? కర్తలకు గర్తయు భర్తలకు భర్తయు, హర్తలకు హర్తయు నగు సాంబసదాశివుఁడు గాక కొదువ వారు కర్తలనువారినోట బురుగులురాలవా? విష్ణువె "మమకర్తా మహేశ్వరః" అని స్పష్టముగా నొప్పుకొనుచుండుట వినియు శివునికి విష్ణువల్లభుఁడని నామాంతరమున్న సంగతి శివసహస్రనామములం గనియు జగత్కర్తృత్వము మున్నగునవి విష్ణ్వాదులయం దారోపించుట మూఢతనముగాదా? సృష్టికర్త

బ్రహ్మ యగునందుమేని తన శిరము శివునిచే ఖండింపబడినప్పుడు మరల మొలిపించుకొనఁగూడదా ? విష్ణువందమా, తనకొడుకును జావకుండ గా పాడుకొనఁగలిగెనా ? జైనబుద్ధులు దైవంబులగుదురా ? వారు త్రయీ సిద్ధాంత దూరులు కేవలపశువులు. ప్రతిమార్చకులు. నిజమైన దైవ మాహాత్మ్యమును వారు కనిపెట్టలేకపోయిరి. మదపుటేనుఁగు వెంబ డించినప్పుడు భయంబున బాటియెందైనను జొరఁదగును. గాని, జైనదే వాలయములో మాత్రము దూరఁగూడదు. మాయవలన సృష్టియగుచు న్నదని యొకసిద్ధాంతముకలదు అట్లగుట నామాయను దైవమనవచ్చు నా ? ఒకవేళ ననుటకు వీలుపడినయెడల దానికె దైవమని పేరుబెట్టఁ గూడదా. మాయ యనుటయేల ? బ్రహ్మయు విష్ణుడును దైవంబులు కానేరరు. వారు శివునియధికారమునకు లోబడినవారు. బ్రహ్మముఖ తః పుట్టినవయ్యును సోమకాసురునిచే నపహృతంబులయిన వేదములు తత్కాలమున నమయొద్ద లేమిఁజేసె వారు వేదబాహ్యులైరి. ఇట్లుపైన జెప్పిన యైదుగురు (అనగా బ్రహ్మ, విష్ణు, జినుఁడు, బుద్ధుడు, మాయ) దైవతములుగాదు జగత్కర్తృత్వము వీరికిలేకపోవుటచే వా రినిమించిన యాశివవాడీశ్వరుడు తత్కర్తృత్వము వహించి షడ్దర్శన ములచే గీర్తింపబడుచున్నవాడు. (దర్శనమనగా శాస్త్రము) షట్శాస్త్ర ములును వేదమున కంగములు ఆవేదాంగములే యీశ్వరుని ప్రతిపా దించుచున్నవి. వేదములనేయేల యీశ్వరునిఁగాఁజెప్పి సృష్టికర్తృత్వ మావేదములకేల నిర్ణయింపగూడదు ? అవి సోమకాసురుని యపహర ణంబునకు లోనైనవి. భూమిని దైవమందుమేని మలమూత్రములకు నది నెలవైనది. జలము దైవమందుమేని యొకయతి యరచేతిగుంటలో నది యిమిడిపోయినది. అగ్ని దైవమందుమేని సర్వభక్షకత్వంబున దూష్యభావంబునొందె. వాయువు దైవమందుమేని వికృతిమై యొక మూల నడఁగియుండు. ఆకాశమును దైవమందుమేని దానికిని బ్రళ

యుంబుగలదు. ప్రమథులు దాని నాక్రమింతురు. సూర్యచంద్రులు దైవములందుమేని వారలకొకచోట నిలుకడలేదు పోనిమ్ము ' సర్వజగద్వ్యాపకోటికంతరాత్మగా నున్న జీవాత్మనే దైవమందుమేని దానికి లింగదేహాధిష్ఠత్వంబున జన్యజనకభావంబులు గలిగియుండును ఇంతకు సర్వంబును కర్మవశము కర్మచేతనె జన్మకలుగును. కర్మచేతనె జన్మరాహిత్యముకలుగును. కనుక నాకర్మమునే దైవమందుమేని జడత్వప్రతిపాదితం బగునది దైవమెట్లగును? కర్మ యనుభవయోగ్యముగాన నొకరిచే ననుభవింపబడునది ప్రవర్తకత్వమునకు సరిపడునా? కర్మనుచేయువాడొకడు ననుభవించువాడొకడు నుండినచెను. చేయువాడె కర్తయు ననుభవింపబడునదియె కార్యము లేక క్రియలేక కర్మయె యనబడును కర్మనుచేయు కర్తకు సృష్టికర్తృత్వము గల దైవమందుమేని దక్షుడు యజ్ఞముచేసియే యనికారమునొందెను? తుదకు దన శిరముగోల్పోయి చీమిడిగారుచుండు గొర్రెశిరము నతికించుకొనెను. “అవశ్యమనుభోక్తవ్యం కృతం కర్మశుభాఽశుభం” అను వాక్యము కర్మానుభవావశ్యకత్వ ప్రతిపాదకముగాని కర్మకర్తృత్వా వశ్యకత్వప్రతిపాదముగాదా. దీనికొకదృష్టాంతము—ఒకియూరనొక బ్రాహ్మణుడు తన నలుగురుకొడుకులను దనయవసానకాలమున బిలిచి తాఁబఁడుకొనుమంచమునకు నాలుగుకోళ్ళక్రింద ధనముదాచియుంచిన సంగతిజెప్పి నలుగురును త్రివ్వుకొని దానివలన జీవింపుడనిచెప్పి మరణించెను తండ్రికుత్తరక్రియలు పూర్తిచేసి కొడుకులు నలుగురు ప్రత్యేకముగ నాలుగుకోళ్ళక్రిందను త్రవ్వుకొనుటకు కోళ్ళువేఱువేఱుగా నెంచుకొని యెవరికి దొరికినది వానిదేగాని యితరులకు వంతులేదని నిర్ణయించుకొని త్రవ్విరి. ముగ్గురికి సూమనసంచులు ధనముదొరికినది నాలుగవవానికొక తాటియాకుముక్క దొరికె దానియందు ' నాభుక్తి” యని వ్రాసియుండెను. ధనముదొరికినవారు ముగ్గురు బహుసంతోషముతో వ్యాపారము

చేసికొనుచు గొంతకాల మనుభవించుచుండిరి. లాటియాకుముక్క బోటికినవాడవి పట్టుకొని యొకయరణ్యమార్గమున బోయిపోయి సాయంకాలముసరికి నొకరాజపట్టణము చేరుకొనెను ఊరుబైట నొకచెరువునొద్ద స్నానసంధ్యావందనాదులు దీర్చుకొని యొకపాడు దేవళములో బ్రవేశించి యందుదూర్పు గోపురములో బండుకొని నిద్రించుచుండెను ఆరాజున కొకకూతురును, ప్రధానమంత్రి కొకకూతురును షరాబుధనాల పోలిశెట్టి కొకకూతురును కొత్వాలు హీరాసింగు కొకకూతురును నలుగురు కూతుండ్రు దేసితండ్రికదియె యేకపుత్రికవిషయముగానుండి మిగుల గారాబముతో బెరుగుచుండిరి వారందఱు దమ సహపాఠకుడగు ద్వితీయమంత్రికుమారునితో గలసి పాఠశాలలో జదువుకాలమున నాతనియందు మోహముగలవారై యీడువచ్చి చదువుచాలించుకొన్న సమయములో దేనితలితండ్రులకది చెప్పక మంత్రికుమారునితో దేశాంతరము పోదలచి యందఱు నొకనాఁటి రాత్రి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థయామములలో పురమునందున్న శివాలయగోపురములలో తూర్పు, దక్షిణ, పశ్చిమోత్తర గోపురములలో మంత్రికుమారుని వచ్చియుండుమని యానవాలు చెప్పి సాంకేతమేర్పఱచి తామురానైయుండిరి. ఆసాంకేతికదినమే యా "నాభక్త" బ్రాహ్మణుడు పోయినదినము. మంత్రికుమారుని చదువు, తండ్రియాదినమునఁ దాను స్వయంగాఁ బరీక్షించుచు తెల్లవార్చినందున నాతఁడు సాంకేతికస్థానమునకుఁ బోన వీలు లేకపోయెను. ఆయాఁడుపిల్లలు నలుగురికి నాసంగతి తెలియక తమతమ సాంకేతికముల ప్రకారము రా నారభించి యందుతొలుదొల్త గొత్వాల్ హీరాశింగు కూతుఁరు తూర్పుగోపురమునకువచ్చి చీకఁటిలో నున్నయాబ్రాహ్మణుని తనకరస్పర్శవల్ల దగ్గఱదీసికొని నిండుతమకముతో నున్నదె కావున స్వేచ్ఛగా మదనక్రీడసల్పి యావైని చేతనున్న మైనపువత్తి వెలిఁగించి వాని మొఖము

జూడ వింతముఖమాయెను. మనస్సువిఱుచుకొని యింక బశ్చాత్తాపము వలనఁ బనిలేదు ఫిపిని వెంటనె తతిమి మంత్రికొమారుని రాక కెదురు సూతునని వానిని నీవెవ్వఁడవని యడిగెను వాఁడు తనపేరుచెప్పక చేతనున్న తాటియాకుముక్కను చూపెను వెంటనె దానియందున్న "నాభుక్తి" యను దానితోసరిగా "క్షీయతేకర్మ" యని తనచేతి నున్న చేగంటముతో వ్రాసి తాఁదెచ్చిన ఫలహారపదార్థములలో కొన్ని వానికిచ్చి వెంటనేపొమ్మనెను. వాఁడు దక్షిణగోపురములోనికి బోయి పండుకొనెను అచ్చినది మంత్రికుమారుఁ డొకయడుగు వెనుక ముందుగా వచ్చునను నాశతోఁ గాచికొని పండుకొని నిద్రబోయెను. తొలిజాము గడచెను రెండవజామున పోలిశెట్టికూఁతురు దక్షిణగోపురమునకు వచ్చి కొత్వాలు కూతురువలెనే జరుగవలసిన పనులన్ని జరిపివేసి వానిముఖముచూచు నంతలో నిశ్చేష్టురాలై స్వయంకృతాపరాధమునకుఁ దన్నుఁదానె నిందించుకొని వాఁడు తనచేతికిచ్చిన యాఁ తాటియాకు ముక్కపైని "నాభుక్తి క్షీయతేకర్మ", యని చదివి కొత్వాలుకూతురు తనవలెనే భ్రమపడ్డదని గ్రహించి మంచిది తనకు సహవాసికురాలామె యున్నదిగదా యని ధైర్యమునుపొంది "కల్పకోటిశతైరపి" యనివ్రాసి తాఁదెచ్చిన ఫలహారములలో గొన్ని వానికిచ్చి పంపివేసి మంత్రికుమారునిపై యది యాసతో గాఁచికాచి నిద్రించెను రెండవజాము గడిచెను. ఆబ్రాహ్మణుఁడు పశ్చిమగోపురమునఁ బండుకొనియుండెను ప్రధానమంత్రికూతురు తనసాంకేతము ప్రకారము వచ్చి పండుకొనియున్నవానిని లేపి మంత్రికుమారునిగా భావించి తొలియుద్దఱివలెనే తాను తొందరగా మదనక్రీడాసుఖము ననుభవించి తానును వారివలెనే వానిముఖముచూచి వాఁడిచ్చిన తాటియాకుముక్కలో వ్రాసియున్న భాగము "నాభుక్తం క్షీయతేకర్మ కల్పకోటిశతైరపి"యని వ్రాయబడిన తనచెలికత్తెలరెండు వ్రాఁతలనుచూచి యావ్రాఁతలను

బట్టి వాని చెలికత్తియలుగా గ్రహించి ధైర్యముతో "అవశ్యమనుభో క్తవ్యం" అని వ్రాసి వానినంపివేసి తాను మంత్రికుమారుఁడు వచ్చునను నడియామంతో గాచికాచి నిద్రించెను. అంత వాఁడును పోయి యుత్తర గోపురమున బండుకొనెను మూఁడవజాము గతించెను నాలుగవ యామమున రాజకూతురు తన సాంకేతికము ననుసరించి వచ్చి వైముగ్గురి వలెనే తానును తొందరగా నిండుతమకమున గండువయసున నున్నది గావునఁ నాలుగాల్తనే సురతసుఖము ననుభవించి యాపిమ్మట వారి వలెనే వానిముఖముచూచి వాఁడు తనచేతికిచ్చిన తాటియాకుముక్కనుచూచి దానియందు వ్రాయఁబడిన మూఁడులిపులనుజూచి తనచెలికత్తెయలు ముగ్గురును, దాను నొక్కనోమె నోచితిమని యనుకొని విచారించవలసిన పనిలేదని ధైర్యముతో దానియందు వ్రాయఁబడిన "నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి| అవశ్యమనుభోక్తవ్యం" అను వేఱు వేఱు లిపులతోనున్న భాగములకు సరిగ దానును "కృతం కర్మ శుభాశుభం" అని వ్రాసి శ్లోకముపూర్తి చేసి మఱియొకసారి చదువుకొని మఱితాను నిదురించక వానితో నిష్టాగోష్ఠిగా సరససల్లాపములాడుచు వానినే తన భర్తగాభావించుకొని తాను పద్మినీజాతిస్త్రీ గనుక అది తనకు సహజముగా లభించిన తెల్లవాఱుజామున సుఖమును మఱల మఱల వానితోడ ననుభవించుచు భయపడుచున్నవానికి ధైర్యము గలుగఁజేయుచు "మేము చేసుకొన్నకర్మ మాకనుభవింపక తీరదు ఇంతకు నీవు స్వచ్ఛమగు బ్రాహ్మణజాతివాఁడవు. మాపూర్వపుణ్యము ఫలించినది మేమునోచినది మంచినోమె తక్కువజాతి వారమయ్యు నెక్కువజాతివాఁడవగు నిన్ను వివాహము గాంధర్వవిధానమునఁ జేసి కొంటిమి. ఇఁక మాతల్లిదండ్రుల యనుమతంబున నిన్ను మేమునలుగురము నేకముహూర్తమున వివాహమై మాయింట నిన్నిల్లఱికముంచుకొని యీరాజ్యమంతయు నీయిచ్ఛావిలాసముగా బరిపాలించుటకు నీకి

చ్చెదను భయపడ" వద్దని యనేకవిధంబుల బుజ్జగించి భయముదీర్చి తెల్లవారినవెనుక నాగుడిపూజారి వచ్చినవెంటనె యాతనిచే దనతండ్రి యగు రాజుగారిని, తన చెలికత్తియల తండ్రులగు ప్రధానమంత్రి, పోలిశెట్టి, కొత్వాలు వీరుముగ్గురిని దేవాలయమువద్దకు రమ్మని వర్తమాన మంపి యాబ్రాహ్మణుని స్వామివెనుక దాచి తామునలుగురు స్వామి సమక్షమందునిలిచి మనస్సులో "స్వామీ ? నీయెదుట మేముచేసిన పాపకృత్యమునకు మమ్ము క్షమించి కామినులము గనుక కామకృత్య మును జేసితిమి సురతసౌఖ్యముయొక్క యుత్కృష్టత మేము వేఱచె ప్పనక్కఱలేకయె యొకనిముసమైన నెడములేక సర్వదా దాని ననుభ వించుచు పౌరుషము సగము గోల్పోయి మన్మథునిదహించన వాఁడవ య్యు వాని బాణములయొక్క ధాటికు నీవును దాళలేక భూధరాత్మజా ధరామృతమున బ్రతికె సగమాఁడురూపును గలయర్థనారీశ్వరుఁడవై య నవరత సురతలంపట సుఖస్థితి యందున్న నీవే స్వానుభవముగాన నోదే వా! మాతండ్రులు నుమ్ము క్షమించి మాయధాకర్మఫలప్రాప్తుండగు భర్తతో మమ్ముఁగూర్చి పెండ్లిసేయునటుల ననుగ్రహింపుమని ప్రార్థిం చుచుండిరి. అంత రాజును ప్రధానమంత్రియు, పోలిశెట్టియు, కొత్వా లును జేపకడవచ్చి యతినిష్టాగరిష్టత్వంబున ధ్యానయోగావలంబకులై యున్న తమబిడ్డలం గాంచి వారు కన్నులు తెఱచు వఱకు నట్లనే కాచి యుండిరి వారుకన్నులు విప్పిచూచి యందఱునేకముఖమున నొక్క సారి రాజుగారికి సాష్టాంగదండంబువెట్టి "శరణు శరణు" అని ము మ్మారుపలికిరి. పిమ్మట ప్రధానమంత్రి కూఁతురును, పోలిశెట్టికూఁతు రును, కొత్వాలు కూఁతురును తమ తమ తండ్రులకుఁ బ్రత్యేక నమ స్కారంబులు గావించి వారును బ్రత్యేకముగా "శరణు శరణు" అని ముమ్మారు పలికిరి. "మీకభయము, మీభయము తీర్చెదము. నిజ ము చెప్పుఁడని వారడుగ నందఱితరపున కడసారిది కొత్వాలు కూఁతు

రు ముందుగాఁ దాబడ్డదిగా స్పష్టముగాఁ జెప్పి పిమ్మటఁ దక్కినము గ్గురివృత్తాంతమును నిజముగా యున్నదియున్నటులఁ జెప్పి తాటియకు ముక్కను తాముచేసిన శ్లోకము పూర్తియుఁ గనబఱిచి యాపిమ్మట "నాభుక్తి" గాడినిదెచ్చి రాజుపాదములపై బడవైచిరి. బ్రాహ్మణుఁ డగుటచే రాజుముందుగా తానే వానికి నమస్కరించి వానియాశీర్వా దమును గ్రహించి, తక్కిన ముగ్గురునట్లనే చేసిన యికమీరు తప్పు చేసితిరని మిమ్ము ను శిక్షించుట గతజలసేతుబంధనము. ఇంతకు మీరు వరియించిన వాఁడు సద్వంశ్యుఁడగు రూపయౌవన సంపన్నుఁడును విద్యాపరిపూర్ణుఁడునగు బ్రాహ్మణుఁడుగాని హీనజాతి మానవుఁడు గాఁడు. విష్ణుశర్మవలెనె మీకును వీనివలన వరరుచి, భట్టి, విక్రమార్క, భర్తృహరివంటి బిడ్డలుంగని యీరాజ్యపరిపాలనము చేసికొనుచు మీయనంతరము సుఖముగా నుండుఁడని వానికి వారలఁజెందఁజేసి క్రమముగా కొద్దికాలములో వారు వానప్రస్థాశ్రమమునకుఁబోయిరి" కాఁబట్టి చేయఁబడిన కర్మయొక్క యనుభవ్యతయె యావశ్యముగాని కర్మచేయుట యావశ్యకముగాదు చేసినను చేయకపోయినను సరే గాని చేసినకర్మ మాత్రమనుభవించక తీరదు, గాన సాధ్యమైనంత వఱకు సత్కర్మనే చేయుచుండవలెనన్న "ఏకఏవరుద్రో నద్వితీయః" అని శ్రుతులు ఘోషించుచున్నవి. కనుక కర్తలకు కర్త, మదనమద హర్తయగు సర్వమంగళభర్తగాని మఱియొక్కఁడు తగఁడు. హరిపుర స్సరదజనురాదులు కారు. వీరందఱును పశువులు. పశుపతి శివుండు. నియంతృయంత్రతపారతంత్ర్యంబున కార్యకరణప్రవర్తకులై యవాంత రకర్మలం జేయువారై చెప్పినపనుల సేయువారలాపనులకు, తత్ఫలం బులకుఁ గర్తలుకాఁగలరే ? కర్తలుగాఁజాలమికి మర్త్యత్వంబునను సకలజనాది మతములకు విస్పష్ట ప్రత్యక్షప్రమాణములను జెప్పెద నాలింపుఁడు. గోరుమీఁటుదానికి గొడ్డలియేల ? ఒక్క నిదర్శనముఁ

జూడుఁడు. శివాలయము యొక్క గోపురము శిఖరము మొదలగువాని యందు విష్ణ్వాది దేవతల యాకారములు వారివారియవస్థాంతరములతోఁ బ్రతిమలగాఁ జిత్రింపఁబడినవో లేవో యోచింపుఁడు అనేక శివాలయ గోపురములపైని కృష్ణునిరాసక్రీడ, జలక్రీడ గోపికావస్త్రాపహరణము మొదలగు చిత్తరువు లున్నవో లేవో గమనింపుఁడు వీనిఁ బట్టిచూడ వారు శివుని పరిచారకులు గారా? విష్ణ్వాలయముపై నెచటనైనను, శివప్రతిమ యొక్కటైనఁ గందుమా? మఱియు నీక్రిందిక్రమమున శివునకు నితర దేవతలకుఁ గల తారతమ్యములు చూడుఁడు. దానిం బట్టి శివున కితర దైవములు తెల్లు సరియగుదురో మీరే యూహించుకొనగలరు.

	శివుఁడు.		ఇతర దైవములగు బ్రహ్మవిష్ణ్వాదులు
1	అప్రతిమాకారుఁడగు లింగమూర్తి	—	ప్రతిమాకారులై చరించు వారలు
2	నిర్మలనిత్యనిష్కర్మదేహుఁడు	—	దుర్మలదుష్టదుష్కర్మదేహులు
3	శుద్ధ ప్రబుద్ధానిరుద్ధదేవుఁడు	—	అప్రసిద్ధ బౌద్ధ జినులు
4	చావుపుట్టువులు లేని దేవదేవుఁడు	—	చావుపుట్టువులుగలవారు
5	బ్రహ్మమయాకారపశువులకుఁ బతియగు పశుపతి	—	బ్రహ్మవిష్ణుపురోగులకు పశువులు
6	విష్ణుశంకాళధరుఁడు శంకరుఁడు	—	శంకితమనస్కులిందిర్యశంకరులు
7	ప్రళయకారకుఁడు	—	ప్రళయభీతులు
8	మునిగణార్చితపాదయుగళుఁడు	—	మునిశాపహతులుభీతులు
9	సకలలోకపూజ్యుఁడు	—	అర్భకులు. అర్చకులు
10	మూఁడుకన్నులుగలవాఁడు	—	రెండుకన్నులుగగవాడు
11	హాలాహలాగ్నినంహారకుఁడు	—	హాలాహలాగ్నిదగ్ధులు

12	త్రిపురదానవభంజనుఁడు —	త్రిపురదానవబాధితులు
13	అంధకాద్యసురసంహారకుఁడు —	అంధకాద్యసురభయార్తులు
14	బ్రహ్మకపాలము నుధరించినవాఁడు—	బ్రహ్మకు తండ్రి
15	విష్ణుని వెన్నెముకధరించినవాఁడు —	ఆవిష్ణుని బూజించువారితరులు
16	అవతారాదిభేదములు, జనన మరణములు లేనివాఁడు —	అవతారాదిభేదములు గల వాఁడువిష్ణువును తదితరులును
17	సమస్తమునాక్రమించిన మహాలింగమూర్తి —	ఆలింగమునె చిహ్నముగా ధరించువారు
18	పరమేశ్వరుఁడు —	కేవలమీశ్వరులె
19	సర్వజ్ఞుఁడు —	అసర్వజ్ఞులు

ఇట్టి తారతమ్యము లెన్నెన్నియోగలవు సమస్తపురాణ సమస్తాగమ సమస్తవేదనాద పరిశోధకుఁడను మహాతార్కికుఁడును సూత్రభాష్యకారుఁడునగు హరదత్తాచార్యులవారు కంచిలో వైష్ణవులకు శైవులకుఁ గలిగినభేద బుద్ధికనుగుణ్యముగా శివాధిక్యమును స్థిరపఱచి వైష్ణవులకు బుద్ధిచెప్పి శివదూషణ మెన్నఁడును చేయకుఁడని బోధించి శైవులకు వైష్ణవులకు సమాధానపఱచిన శివోత్కృష్ట హరిహర తారతమ్య శతశ్లోకియను గ్రంథమున అష్టోత్తరశతప్రశ్నల సమాధానపూర్వకములుగా నున్నవి. వానిఁగనిన శివునియాధిక్యత స్పష్టముగా గలదు.

మఱియు హర, సర్వేశ్వర, భవ, పరశివ, పరమేశ్వర, మహాదేవ, పశుపతి మొదలగు నుత్కృష్టనామంబు లితరులెవ్వరికిగలవు ? ఇంతియగాదు. "తద్విష్ణోః పరమంపదం" విష్ణునిదెపరమపదమని, విష్ణునిపరదైవమనియు జెప్పుచుండు వేదమె "పశ్యంతి సూరయః" అని శివుని విష్ణువంటి కృతార్థులె చూడఁగలరుగాని యితరులు చూడలేరని చెప్పుచున్నది. అట్టి వేదప్రమాణము నెఱింగియు గొందఱు మందభాగ్యులు తమయజ్ఞానంబున సద్గతికి బాహ్యులై కుతర్కంబుల గొన్ని నమ్మించు

శివునిఁగాక యన్యదైవముల సేవించి ముక్తిఁగానలేక స్వర్గాదిలోక ములఁ జననమరణాంబుల నొందుచున్నారు రాజా! అట్టివాని విశేష భాషణములతో మనకుఁబనియేమి? మఱియు వినుము. విష్ణునకు జననమరణములె లేనియెడల వీరశైవుఁడగు మాభృగుశాపమున నవ తారాదుల నేలనొందుచున్నవాఁడు? మఱియుఁ బితామహునకు లలాటంబున శివుండును గుణంబున విష్ణుండును, జనించిరి. దానం జేసి విష్ణునకు నధోక్షజనామంబు నెగడెనని సామవేదప్రమాణము ముఖ సంభవుఁడు పెద్దయగు నాగుదస్థానంబునఁ బుట్టినవాఁడు మేటియగు నా? ఇదియేల! ఇంద్రావరజుండై యదితిగర్భంబున వామనరూపం బునఁ బుట్టలేదా? ద్వాపరంబున బాదరాయణుండని వ్యాసరూప మున జనించినవాఁడు గాఁడా? "వ్యాసా నారాయణస్సాక్షాత్తని శ్రుతిప్రమాణములు గలవు ఈకలియుగమున కృష్ణనామంబుతో నెగ డుచున్నవాఁడు. గాదె. ఇంతయేల విష్ణ్వాలయములలో విష్ణుపదము గోరి తపస్సుచేసెని. వారల కావిష్ణుపదము నిచ్చువాఁడు శివుండె. విష్ణు నిమాయలు వానిపాట్లు వానికె తెలుసును. మున్నొకముని వక్షంబునఁ దన్ను వానికాలు గోకి యందున్న నేత్రమును బెరికివైచి వక్షస్థలంబున వాపువలనఁ బడినమచ్చయె యిప్పటికిని గనుపించుచున్నది. మున్ను దుర్వాసుఁడు రుక్మిణీకృష్ణుల నొకబండికిఁబూన్చి వారలచే నదిలాగిం చుచుఁ దానుబండివాఁడై కశాఘాతంబుల వారలవీపుల నొప్పింపఁడె? మఱియు నుపమనుపమన్యుఁడను ముని మహాతపముఁజేసి పాలకడల నీశ్వరునిచేఁ బడసి క్రోలుచుండ నందున్న యాంబినారాయణుండు గళం బునఁబడఁ గాండ్రించి యుమ్మివేయఁడె? జలంధరుండను రాక్షసుఁ డంబరమున విష్ణునెకిమ్చి గెలువఁడె? జరాసంధుఁడు దన్ను వెన్నుదవిలిన నోడిపాఱి సముద్రమధ్యమున నగరంబుఁ గావించుకొనఁడె? మృగ చండాల గర్దభః" అనిమృగజాతి చండాలంబగు గర్దభము నాశ్రయిం

చి కూయుకుండఁ జేసికొని తనప్రాణమును గాఁపాడుకొనలేదె? గజా
సురాది రాక్షసులు విష్ణువియుద్ధమున ననేకపర్యాయములు పాఱిపోవు
నట్లు చేయరె? వారిని శివుఁడెగదా సంహరించెను విష్ణుమూర్తి
దధీచిపైని జక్రప్రయోగము సేయ నాదధీచి వీపాగి చక్రమును
విఱిచివైచి తన్ను వెన్నడింప బంటియై పాఱిపోయిన వాఁడుకాఁడె?
దేవాసురులు పాలకడలిఁ ద్రచ్చి యందుఁబొడమిన విషమును భరింప
లేక మొగముమొగములు సూచుకొనుచు శివునిఁ బ్రార్థింప నతండా
విషమును దా గళమం దిడుకొని వారల కమృతంబొసంగ దానినార
గించుటకు విష్ణువు మగతనము లేక యాడుదై పోయెనో లేదో మీకే
చెప్పుఁడీ! బలిని వంచనచేసి భూమియంతయు నాక్రమించిన పాపమున
విష్ణువు భూమియందుండుటకుఁ దావులేక సముద్రమధ్యమున నుండు
టకుఁ బోయెనుగాదె? భృగుపత్నిని జంపిన దోషమున నాతని శాప
మునఁ దాను భార్యావియోగమునొంది యావిరహమును వేయి
సంవత్సరము లనుభవించి తుదకు భార్యలేకుండఁగనే రాముఁడవతార
ము చాలించెను గాదె? వాలిని మ్రాయచే చాటునుండి బాణమేసి
చంపిన దోషమునకుఁ దాను కృష్ణావతారమున ఘోరారణ్యమున
నొక్కబోయవాని యలుఁగుదెబ్బదిని ప్రాణములు విడిచెనుగదా?
వెన్నదొంగిలించి గొల్లభామల మూతులకుఁ బూసి వారితో జారత్వ
ము సల్పినవాఁడు గాఁడా విష్ణుఁడు! నందికేశునితో నెదుర్కొని విష్ణు
డాతని నాసానిలముచేతఁ దూలింపబడ్డవాఁడెకాఁడె? మఱియు తాను
దైవమని విఱ్ఱవీఁగుచు నాదిమహాలింగమూర్తి నిజరూపుచూడలేక
పోయెను గాదె? ఇదిగాక సంతానముకొఱకు నిష్ఠతో ననేకయుగ
ములు మేఘరూపమున సేవించుచు శివునిఁగూర్చి తపంబొనర్చిన వాఁ
డుగాఁడె? మత్స్యమును బరిమార్చి దానిపేగులు తలఁదాల్చినట్లు
హర్మమును బరిమార్చి దానికపాలమును హారముగా శివుడు ధరిం

చేసెను. ఈమత్స్యకూర్మములు రెండును విష్ణునియవతారములుగావె ? విష్ణువు శరభరూపమునఁ జిత్రభ్రమణంబొనర్చుచుండ శివుఁడా శరభమును బరిమార్చి దానిచర్మమును ధరించెనని శరభాధ్యాయమునఁ జదువలేదె ? ఆదివరహాము దంష్ట్రము శివునిహస్తమున నున్నదిగాదా ? త్రివిక్రముని వెన్నెముక హరునిచేత ఖట్వాంగమువలెనున్నదిగాదా ? ఈ యాదివరహామును, త్రివిక్రమమును విష్ణురూపములుగావా ? మఱియు విష్ణునికన్ను శివునిపాదములపైఁ బడియుండలేదా ? విష్ణునిదైవమని యెట్లు గొలువవచ్చును ? ఏమన విష్వక్సేనుని శిరము శివుడు శూలమునఁ బొడిచి మీఁదికెత్తిన నట్లనేయుండి వ్రేలాడుచుండలేదా ? శివునియెదుట విష్ణునిదేహమంతయు నెత్తురువరదయై పాఱలేదే ? దానంజేసె గాదె శివునికి హరహరుఁడను నామంబు ప్రసిద్ధంబయ్యెను. "హరిహరంతం" అని వేదప్రయోగమును గలదు. "యజ్ఞస్యశిరచ్ఛిన్నం" అని శ్రుతిప్రమాణము కలదు. యజ్ఞధ్వంసి శివుడు యజ్ఞపురుషుఁడు విష్ణువు గనుక యజ్ఞధ్వంసకాలమున వెన్నునిశిరముఁ బన్నగభూషణుఁడు దుంపలేదె ? ఆదిమహాయజ్ఞమున మదాంధుఁడైన విష్ణువు శివునిచేత శిరచ్ఛేదము నొందలేదె ? అతఁడననేల, శివునిచేతదెబ్బతినని వారెందు నెవ్వరు గలరు ? మఱియు నాసమయంబున శివప్రేరితుండై యొకయక్షుఁడీ భూమిపై నొక తృణంబువైవ దానినెవ్వరైన నెత్తజాలిరే ? బ్రహ్మకైదు శిరంబులు గలుగుకాలమున నాబ్రహ్మ యాటోపము మాన్పుటకుఁ బంచముఖుఁడాతని పంచమశిరంబును పుటుక్కునఁ ద్రుంపఁడె ? మఱియు మృగరూపమునఁ గూఁతుఁగవయఁబోవు బ్రహ్మశిరంబును శివుఁడు మృగవ్యాధుఁడై రేయలేదె ? ఆబ్రహ్మమానసపుత్త్రుఁ డహంకరింప నాతనినుష్ట్రసంజాతునిగా శివుఁడు సేయలేదె ? మఱియు వ్యాసుఁడు చేయిమీఁదికెత్తి విష్ణునివేఱదైవము లేదని చెప్పుచున్నతఱి నాతని భుజమేమయ్యెనో

శివకీర్తనములను గ్రంథమున వినలేదె? రావణుఁడు కైలాసము నెత్తినప్పుడు పార్వతి కంపింపఁగా శివుఁడా పర్వతము నంగుష్ఠముచే నొత్తఁగా వానిపదిశిరంబులందుఁ జిక్కుకొనవాఁడుశివునిఁ గీర్తించి యాయుపాయమును బాయఁడె? మన్మథుఁడు శివునిపై మోహరించి భస్మమయ్యెనుగాడె? దానికిసూచకముగా నేఁటికిని కామదహనమును నుత్సవము జరుగుచున్నది. దక్షుఁడు గర్వించిశివనింద చేయుటనెగదా వానితలగొట్టబడి గొఱ్ఱెపుఱ్ఱె యతుకఁబడినది భృగుమహాముని యరకాలఁ గన్నుగలిగి సకలలోకముల నే నీకన్నుచేఁ జూతునని గర్వించిన శివుఁడాకన్నుఁ బెఱికివైవఁడె? శివదూషణము సేయుటనెగదా వీరభద్రుఁడు పూషునకుఁ బండ్లురాలఁ గొట్టుటనేనే జగత్ప్రాణుఁడనని విఱ్ఱవీఁగుటనెగదా గాలికి శివుఁడు కాళ్ళు తెగఁగొట్టెను శివద్రోహిదక్షునివీట నాహుతులు గ్రహించుటనెగదా యగ్ని జిహ్వలు, శాఖలు గోలుపోయెను ఇంద్రునిచేతులు నదితిముక్కును, వీరభద్రాసులు ఖండింపలేదె? చంద్రునిఁ గాలంజమరఁడె? సరస్వతికి ముక్కును, స్వాహాకు చన్నును గోయలేదె? వారట్లు యజ్ఞమునకు వచ్చినందుకు ఫలముగా నట్లుచేసెను. మఱియు గర్వంబున యజ్ఞభాగములకై వచ్చిన చిల్లరదేవతల నెట్లు చెండాడెనో వినలేదె? లోకమునంతయు నొక్కమాఱు ముంచివైతునని గర్వముగా వచ్చు గంగా ప్రవాహమును మెలమెల్లఁగాఁ గరపల్లవంబునం గ్రహించి జగద్రక్షణార్థంబు జటాజూటమున నిముడ్చికొనడె శివుండు? భూమినంతయు నొక్క పడగపై మోయుచున్న శేషుని నొక్కచిటికెన వ్రేలి యుంగరమువలెఁ దాల్పఁడె శివుఁడు? మఱియు నాకసమంటు నొకదాని నొకటి గలయక చిత్రభ్రమణంబులఁ గ్రీడించు కలుకురక్కసుల పురంబులు మూఁటి నొక్కటిగఁ జేర్చి విష్ణుని బాణముగాఁ జేసికొనియు బాణమున వారలముప్పురనొక్కసారిమర్దింపఁబడెనె? మఱియును దధిమథనసంజాత హాలాహలము జంబూఫలంబుక్రియ గళంబున నుంచుకొన

వె? అంధకాధిరాక్షసుల వెక్కండ్రవధించి లోకములగాపాడఁగాదె?
ఇంత లేసిపనులకుఁ బ్రత్యేకము శివుఁడే కావలెనన్న మాటలేదు. అతని
చతుర్గుణంబుకంటెఁ నొక్క చిఱుబ్రాయపు బాలుఁడొక్కరుండ బ్రహ్మాం
డంబులనన్నిటి నొక్క వ్రేటికిఁ బ్రోగుచేసి మంటవెట్టఁగలండు. అట్లు
గావున మాశివుని బోలు దేవుఁడెండను లేడని నిశ్చయముగా నొక్క
చెప్పఁగలను రాజా! ఇంకొక్క సంగతి చెప్పెదవినుము. శివుఁడొక్క
డె నిత్యుఁడు. విష్ణ్వాదుల నిత్యులనుటకు నొక్క నిదర్శనము చాలదా?
యేమన విష్ణుని వెన్నముకను బ్రహ్మయొక్క శిరంబును శివుఁడు చేత
దాల్చినవాఁడనుటలో అయుద్ధతి నట్లు చేయుట నేగగా వారిలయత్పత్తి
క్తిని నాశనంబునకును శివుఁడె కర్తయనుటకు సందేహము లేదు భూ
మీశా! యింకొక రహస్యము వినుము విష్ణువు పమన్యుఁడను మునిచే
త శివదీక్షబొంది యింద్రనీలలింగమును సజ్జలోనిడుకొని యెల్లపుడు
మూఁడువేళల మిక్కలి శ్రద్ధతో లింగమూర్తి పూజ సేయుచుండును.
శివుని వేయికమలములచే విష్ణువు పూజించుచుండగా నతనిభక్తి గనిపె
ట్టుటకు శివుఁడందు నొకకమలమును మాయసేసిన దానికిమారుగాఁ
దనకన్న వెలికి వాడములపై బడనైచి అఖరునామమునకు నేత్రపుష్ప
ము ధరిత్రచేసెను దానికిమెచ్చియెగడా శివుఁడు చక్రమును తానుదా
చిన కమలమునె కన్నుగా నొసంగెను. దానికిఁగదా విష్ణునకు గమలా
క్షుఁడను నామముగలిగెను. కమలాక్షుఁడనగా బద్మమువంటి నేత్రము
గలవాఁడని గాదు దానివ్యుత్పత్తి. అట్లయిన నందఱికన్నులు పద్మము
లతోడనె పోల్పఁబడును. దానవిశేషమేమున్నది? పద్మమె నేత్రము
గా గలవాఁడని దానిభావము. ఇంతియగాకను విష్ణువు మత్స్యావతార
మున పన్నగాలంకారుని మత్స్యేశ్వరుఁడను నామంబున బ్రతిష్టించి బ
హు నిష్టతో బూజించినవాఁడు కూర్మావతారమున సాగరఫేనమున
కూర్మేశ్వరుని బ్రతిష్ఠించి యర్చించినవాఁడుగాఁడా? అన్నియేల సమ

స్త్రావతారములలోఁ బూర్ణావతారమగు రామావతారమున ముందుగా సేతువుగట్టి యందు రామేశ్వరుని బ్రతిష్ఠయొనర్చి తాను పూజించి యాపైనిగదా రావణునితో యుద్ధముసేసి వానిగెల్చెను. అంతకుముందు విష్ణువు శ్రీరామావతారంబున రామేశ్వరునుపాసింపలేదా? ద్వారకానగరమున గోవిందేశుఁడని కొడుకునకు బేరుపెట్టుకొని కృష్ణుఁడు శివునిఁ బూజింపఁడే? మఱియును లంపూరి బ్రహ్మేశ్వరుడని పూజించుచున్నవాఁడుగాదె ఇట్లనె యింద్రుండు నింద్రేశుఁడని శివునిఁ బూజించుచున్నవాఁడుకాఁడా? వ్యాసుఁడు శ్రీకాశిలో వ్యాసేశ్వరులని లింగప్రతిష్ఠఁజేసి వ్యాసకాశియను తనపేరిట కాశిలో బూజించుచుండలేదా? వీరువారనక యెల్లవారును వారణాసియందు దమపేళ్ళ లింగంబులం బ్రతిష్ఠించి బూజించుచున్నవారుగదా? కావున శివునకుదక్కనవేల్పులకు కర్తృత్వము నుపాస్యత్వము గలదా? శివుఁడే యర్చితుండై యభిమతార్థంబుల నిచ్చుచుండును. ఇది సకలశాస్త్రపురాణాగమ నిగమసంసిద్ధము. దేవతలకుగాని, మనుజులకుఁగాని, యక్షరాక్షసులకుగాని యెవ్వరికైనను శివుఁడిచ్చిన వరములేమోందు. విష్ణు బ్రహ్మలిచ్చినవి యరుదు

కాళిదాసు శివునకుఁ దన రెండు కన్నులతోనున్న శిరంబే పూర్ణాహుతిగా నొసంగుచు నిట్లు తొమ్మిదిజన్మముల నఖండశివపూజయొనర్చినందున నాతనికి శివుఁడు సర్వతశ్చక్షుస్సంపన్నమగు సర్వజ్ఞతం బొసంగె. శివనాగమయ్య చేసిన యఖండపూజకు మెచ్చి ప్రతిసోమవారమును దర్శించు దివ్యచక్షుస్సుల నాతనికిచ్చుచుండెను. మయూరుఁడు సూర్యనారాయణమూర్తిని సేవించినను పోని కుష్ఠరోగమును పోఁగొట్టి యాతనికి దివ్యదేహమిచ్చెను. బాణుని నాఁకిట కావలియున్న యీశ్వరుఁడు వానికిఁ గృష్ణునిచే ఖండింపఁబడిన సహస్రబాహువుల మఱల మొలిపింపలేదా? దండి తన్నుఁ గీర్తింపఁ విష్ణునిచేఁ బూని నేత్రరోగ

మఱిచిత్రముగా శివుఁడు పోఁగొట్టఁడె? తనకు ధూపమర్పించిన రోబ శయ్యను చేతిగంటతోఁ గూడ తనపురికి శివుఁడు గొంపోవఁడె? దేవరదాసయ్యకు ధననిధి యొసంగలేదా? సుస్మరిగుడయ్యకు నిండుప్రాయ మొసంగలేదా? ప్రమథులుచూచి యాశ్చర్యపడు వడుపున కరికాలచోడవిభుని పురమునఁ గైడివాన గురిపింపలేదా? బసవనికిఁ గనకగద్దియ యొసంగలేదా? మున్ను నిమ్మవ్వకు నేడుదినములు తట్ట మోసి పనులుచేయలేదా? జక్కయ్యచేతఁజచ్చిన వనమృగములను తనపురికి గొనిపోలేదా? కుమారపాలభూవరుండు తన్ను భయకర్మలచేత నర్చింపఁగా వాని యాత్రతంత్రములతో తనపురికి గొనిపోలేదా? అంతలనె పల్లనయనారను మహాత్ముని తనపురముతోఁ గూడ కైలాసమునకు గొనిపోయినవాఁడు గాఁడే? పరగొంతపెరుమాణి నండలు చూచుచుండఁగాఁ గైలాసమునకు దీసికొనిపోవఁడె? శంకరదాసు పన బ్రమోలఁబాడఁగా మెచ్చుకొని తానుతాళమువేసి తనపురికి గొంపోఁడె? నేఁటికిని గనబడుచున్న షోడశమహాపీఠములను నిలుపలేదె? తెరసగణమువారను పరివుండి వీరత్వమున జైనులను బాఱఁదోల వారి పౌరుషమునకు మెచ్చి వారికిఁ గైలాసమొసఁగఁడె? మృగమును వేటాడఁబోయి దానికై గాచి తెల్లవారుదనుక మేలుకొనియున్న చెంచు వానికి నాఁటిదినము శివరాత్రియగుటచే జాగరణఫలము వానికొసగలేదా? తొంటిచనిన శివభక్తుల చరితము లిట్టివియెన్నియో కలవు వానినన్నిటి నేల యిప్పుడు మఱల మఱలఁ దలపోయవలెను.

శివునికి సనూనములు గలరనుటయు యేకాత్మవాదమునుగూర్చి యెల్లప్పుడు గట్టిగ చర్చించుచుండుటయు శివుఁడెక్కువ విష్ణువెక్కువ వాఁడా, శివశబ్దములో విష్ణుశబ్ద మంతర్భూతమనుటయు ఈశ్వరునికెనిమిది యాకారములు గలవనుటయును, దుష్టులను లోకోత్కృష్ట భక్త సంతతితో సరిపోల్చుటయును వారి కష్టతరణత్వములను వినుచుండుట

యు మనోపాతకములని శిష్టులా చెంతకుఁబోరుగాన నో భూపాలా! నన్ని పుడు పిలువఁబంపిన హేతువున నేనిటకువచ్చితి నావలనఁ గల ప్రయోజనమేమి? ఆజ్ఞకుబద్ధుఁడనై దోసిలియొగ్గి యున్నవాఁడను సెలవిమ్మనుటయు, రాజుపరమతస్థుల మోములఁ జూచెను. వారును తలలు వంచి పెదవులు దడుపుకొనుచుఁ గొయ్యబాఱినట్రోటలవలె నిలువఁబడి యొకరిమొగము నొకరు చూచుకొనుచు నోటమాట రాక నిలువున నిశ్చేష్టులై నిలుచుండిరి. అట్టిపరవాదులను రాజునుగాంచి తాఁ జేసిన పొరబాటునకుఁ దనలోఁ దానే సిగ్గువడుచు చిన్నబోయిన మొగముగలవాఁడయ్యెను. కుక్కమొఱిగి పెబ్బతిన్నట్లు క్రొవ్వునఁ దార్కికులు వితండవాదములు సేయుచు బాచనను మనుష్యమాత్రునిఁగా భావించి యాతనియెడ ద్రోహముదలఁచినవారు దములోఁదామె సిగ్గుజెంది తమతప్పునొప్పుకొని బాచయ్యను కేవలము సాక్షాత్కారుఁడగు రుద్రునిగాఁ దలఁచెమె యందఱిమొదట నొప్పుకొని దండములువెట్టి తారుమారుఁ ద్రోవలఁ బాఱిపోయిరి వారట్లు పాఱుటఁజూచి బిజ్జలరాజును సిగ్గుతోఁ దనయంతిపురికి బోయెను. అచ్చటనున్నయార్యులెల్లరుఁ దన్నుఁ గీర్తించుచుండఁగా బాచయమంత్రియు బసవేశ్వరులవారును, శివభక్తులెల్లరును, తమతమ యునికిపట్లకుఁ జేరిరి.

ఈషోడ్లలదేవు బాచయ్య పవిత్రవిచిత్ర చరిత్రమెవ్వరు భక్తిశ్రద్ధలతో శివభక్తసభాంతరాళము నెల్లరు వినునట్లుగా వక్కాణింతురో యెవ్వరిట్లు నుడువంబడు మహానుభావుని ప్రత్యక్ష నిటలాక్షుని బాచయామాత్యుని యుత్కృష్టచరిత్ర శ్రద్ధతోడను, భక్తితోడను, వింటురో యట్టివారు యమధర్మరాజునకు వాహనమైన యెనుబోతుమెడలో దృఢమైన త్రాటితో గట్టఁబడి యామడలకొలఁది దూరమునకు వినబడులాగున గణగణమని బిగ్గఱగా ధ్వనిచేయు ఘంటానాదమును స్వప్నమందైనను వినక కైలాసమున నందివాహనముపై నుమాసమేత

ముగా సకలపరిగణసమేతుఁడై స్వారి వెడలు మహాదేవుని వెంట నాతని ప్రమథులతోఁ బాటు సకలవైభవముల నొందుచు నత్యుత్సాహముతోఁ గైలాసలోక సంచారులై భూలోకమండలి శివభక్తులంగని మెచ్చుకొనుచు మూఢులంగని వీరెప్పుడు శివభక్తులై యీలోకమున మాతోసరిగాఁ గలసిమెలసి మసలుచుందురనుచు వారలకు శివభక్తి గలుగు మార్గములు వరులమూలముగా గనబఱచుచు 'లోకాస్సమస్తాస్సుఖినోభవంతు' అని కోరుచుందురు.

బసవపురాణము.

సప్తమాశ్వాసము

శివనాగమయ్యగారి కథ

పరమారాధ్యుడును భక్తిరసపుసూనపీయూషనిరంతాస్వాదిత తమోదిత హృదయుఁడునగు బసవుఁడు యాతాయాతజంగమ సంఘమున కందరాని ప్రతిపత్తులనర్పించి యిష్టార్థంబులనేర్చి, యభీప్సితంబులదీర్చి నాబంతులగూర్చుచుండుటయు శివనాగమయ్య యాతిథ్యమగ్రేసరమై నిత్యమంగళప్రదుఁడగు బసవుని పరిపాటికి సాటిలేని కపటముగా నుండెను. అసూయాపూరితులును, విద్యాగంధవిహీనులును, విమతులునగు విప్రులీమంగళహృదయుని, భక్తజనమధ్యస్థుని పరమానందము, శివనాగమయ్య నాత్మస్నేహోత్సాహము, విలో

కించి యనమంజిన మైత్రిగా సూచించి భక్తిపూజ్యుఁడగు బసవుని ప్రఖ్యాతికి వైరఖ్యాతిఁ బూరింప నదనుగా నెద గొని బిజ్జలుని పజ్జ కేగి లజ్జనుజ్జగించి జ్యావతీ! పరాధీనులకడ, యిష్టులపై నిష్ఠురములు కష్టమొనష్టము వెట్టును! అయినను పత్యాక్షము పరమాపదము మా చెప్పి నచొవ్వలు తవ్వలై ముప్పలుప్పతిల్ల జేయునే యనుఁడు. వింకికి నిర్దుష్టమగు దృష్టి ప్రామాణ్యముకదా! బసవుఁడు భక్తాగ్రేసరుఁడు, పారమార్థికుఁడు, లిఁగావిష్టుఁడని నమ్మికఁగొంటిమికదా! వారిప్రమత్తత జిత్తగింపుఁడు అగ్రాధమవర్ణంబుల నిర్ణయింపఁజాలక, చాలక యారాధ్యులవంకఁగొనక నంబిసెంబలుల నతిథిసత్కారంబుల నంతమెరుగని మెంచిమించి పురవీథులన పాంక్తేయుల రీతి నస్పృశ్యులపగది, నబ్రాహ్మణ్యమునట్లు మముగాంచ కైంకర్యము మాలి మెగ్గుబెట్ట నేటికి కుమతపరిజుష్టముగా శైవసామ్రాజ్యమునక చెల్లినది జియ్యా! బసవుని రప్పించి మెట్టయెదుట యీవర్ణనాంకర్యము, కైంకర్యముగా దనియు, మతనాశంకర్యమనియు మందలించినఁగాని సందర్భము లావిర్భవింపవని పల్కి యుల్కి బిజ్జలుఁడు సజ్జనాపవాదంబు నాదరింపకయు గాదన జాలక, నేలికవడువున గడువుండక నండకు రమ్మని బసవు నాజ్ఞాపించుటయు, ప్రభుచిత్తాయత్తుఁడును, భక్తాయత్తచిత్తుఁడునగు పరమార్థవిద్ధుఁడగు బసవఁడుత్రాస మేల, మేలయని శివనాగును శైవంకరమగు శిబికారోహణ మొనర్చి భక్తాఁకరిచర్యల నెరిగించుచు నేతెంచిన సంచితపుణ్యుని బసవుని యాలించి తిడ్రించి నృపాలుఁడీ యన్యాయంబు నమాంగళ్యమేమి, అని ధిక్కరించుటయు, భక్తసాయుజ్యాండగు పూజ్యుఁడు దిగులుమాని పనిబూని! ఒజ్జాబిజ్జలా! నాస్తికులరీతి, పామరులవలె స్త్రీవిద్యావిష్టులభాతి, జైనబౌద్ధుల మాడ్కి జాడ్కిరాని వైష్ణవవర్ణాచారములు (శివ శివ! పట్టుబడినట్లు జాతివైషమ్యముల తరింపఁ సంపత్కరించునే! ఆరాధ్యున కన్యాత్వమారోపింప జెల్లదు.

అణిమాదుల కభ్యాత్మికచింతయే స్వభావము. అష్టాదశసిద్ధులకారా ధ్యుడే యాత్మీగ్రాహము ద్వంద్వాగ్రుడగు ప్రణుతసిద్ధుడీ శివనాగమయ్యణి. అట్టియెడ జన్మకాప్తికమగు వర్ణనిర్ణయము బూనెదవా పూర్వాశ్రి యుండగు గొడగరమాచనార్యు స్వర్గధేనుజానువున నీసర్వైశ్వర్యరాజ్యం బును హేయమన్న నిమ్నజాతియే యగు. కామధేను సంతాన ముగా జూపించు నీలోక సంతానమున కింతరాయము చేయనీయకొ న్నమిన్నలకీ తెన్ను లెన్నుటసన్నకాగు యజ్ఞాచారమగు పిష్టి, స్వర్గసం యోగంబగు పశుకాండలో దుండగమున్నదన్న హోమశేషమారగించు నశేషమనీషివృందంబున కీవర్ణసాంకర్యదోష మాపాదింపనగును. శై వారూఢమున పరివర్తక నివర్తకమను మతద్వయభేదము లుత్పన్నమై నవి అందు తొల్లిటిదిభవజన్మ జడము ప్రాకటశివసంస్కృతుఁడు నివ ర్తుఁడు, భక్తిజ్ఞానవైరాగ్యంబగు వర్ణంబెసముత్తీర్ణము. శైవులు నిరా కృతులుగాని పరాకృతులుగారు పురాకృతమగు జడలోకము, మూఢ త్వమునుఁజేసి తిరస్కరించిన సంచితార్థములు శైవసంధానమున కను సంధానము లేయని నమ్మిన నాసిద్ధాంతమంత రాద్ధముకాని వ్యర్థముకా దు గారీవరా! భైషజము లేల! భక్తునకు లేల! శివనాగుని సాగమ నమే శైవ సుగమనమనజాలక మనజాలక యీలీలవిమతులు పేలజాల మాలునే! కరికిపంది, హరికికుక్క, హేళికిఖద్యోతము, చంద్రునకునక్షత్ర ము, క్రందలుగంగకు సముద్రమునకుకుల్య, కామధేనువునకు గార్దభము, కల్పమునకుగచ్చ, సరిపోల్చుట తగువరులపనియగునా! ఒక్కశివభక్తు నకు వేయిజన్మబ్రాహ్మణ్యము నాణ్యముకాదని వాదించి మోదింప నా దరింప బోధమతివై సంగతివై యనంతఫాలాక్షు సత్సభాభ్యంతరాళ మునకుండి శ్రీపతిపండితయ్య స్థూలనిర్మితదుకూలమునఁబోలిన లోకా లోకసంహారకమును, సర్వభుక్త్యమునగు హరుని త్రినేత్రమున నము త్పన్నమైనకీలలఁ దనకేలనవలీలఁబట్టి పరిశోధింపలేదా! ఆరాధ్యులప్ర

క్క ప్రాలిసమషికంబులకైన నీజాతిబ్రహ్మకూటంబులు సాటికావు, ఇందుకు తార్కాణ మొక్కగాదార్థంబు కలదుగా?

కల్లిదేవయ్యగారి కథ.

తొల్లి హేలాపురంబను గ్రామంబున యశోధనుండును రుద్రావతారుండునగు ప్రసిద్ధభక్తుఁడౌను ఆతని నామధేయము కల్లిదేవరయ్య. తద్గ్రామంబున నీశ్వరాలయ మొకటి గలదు ఏతదాలయమంటపమున నాగమొండు శైవసాన్నిధ్యమునకై వెడలుభక్తులఁబట్టి సాయుజ్యంబు నొందించుచుండెను. సామాన్యు లాశాపాశబద్ధులగుటచే ప్రాణప్రియమని యోచునిహంబునహించి పాపసంహారమునకు భయభ్రాంతులై మఠప్రవేశంబునకు జంకివంకలఁబోవుటయు విని భక్తాపాయ భుజంగగారుడమణియగు దేవయ్య శైవసాక్షాత్కార మొనరింప పరివారలు వలదని వారించిన సారించక మండపప్రవేశ మొనరించుటయు యధారీతియని దుష్టభుజంగము జంగముదేవర పాదములు పాదాక్రాంతమైనట్లు బిట్టుగఁగుట్టి విషభుక్కని తక్కవగా మక్కువకుని లింగదేహమును భంగపఱుప తెరపిలేక చాకలించుటయు నెల్లరువిలోకించి కించమాని విగతపాపరూపంబును జేపడిచూచుచుండ దేవరమహత్వంబు సహత్వంబుగా నాచచ్చినపామును తనయిష్టదైవతాలంకారమని బాలిగాని పునఃప్రాణప్రతిష్ట జేయుటయు నీవార్త యాబాలగోపాలము జనవిద్దూరమై యప్రతిమానశక్తి సారూప్యమాపాదించుచుండెను. అంతగృహదాసి నర్ఘ్యంబునకై యుదకంబు దేభాండముగొని తటాకంబున కేగుచుండుటయు జనసమ్మర్దమగు మధ్యేమార్గంబున నొకవిప్రుని కరస్పర్శచే నామె 'శివశివ' అని యాకుండను దండగబెట్టి విభూతిధారణమైన వెనుక నూత్నభాండోదకము గ్రహించుటయుఁగాగల యాచారంబులకందలి విప్రులొక్కవడువున పంకించి కట్టుగానొక్క పెట్టున నేకాం

తమున నున్నను మాకాంతప్రియమానసుండగు దేవరవై దాడివెడలి మీదాసిమే భార్యసికి మాసంపర్కము విప్రస్పర్శ మోఁతవిషమైనదో వింటిరా. మాతాకిన దీనికి దుర చాఁ మంట మీపాటిచేసి యీబోటి నిమాట యెత్తమెఱిమి ఇట్టిసంప్రదాయములు వేదోక్తమా, శ్రుతివక్తమా, పురాణోదితమా, శేషమా, యుజమానులకడ నిర్ధారణచేసి విడుచుట సంభావ్యమనుటయువిని పరతిరస్కారగమెల్లని సల్లలితహృదయుడయ్యు దేవరప్రతివాదుల వర్ణితిహ్యాముసహ్యాము గాని మానసమున భూవరుల నుద్దేశించి ఆర్యా ! వితర్కములేల! మిమ్మంటరాదంట శైవశిద్ధాంతము. భక్తావాస స్థితతర్కశాలికిని మీపోకుతగదు అట్లుంగాక (బ్రహ్మణి చరంతీతి [బ్రాహ్మణాః) పరతూర్ధముసాకారము పరశబ్దముత్కృష్టపదంబు గావున శశిఖండభూషణుని కాయర్థముసార్థకము కావున వ్యాకరణోక్తముగా సంస్కరించిన [శైవంపరమోత్కృష్టం, ఉత్కృష్టంపరమ్ ఏవా, ఏవమ్ బ్రాహ్మణోశైవం, శైవాఏవై బ్రాహ్మణాః ఏతాన్ శైవంవేదా!] అనుప్రమాణభాష్యములు స్ఫురించును. బ్రహ్మమతబండనకు వాక సహజకోపోద్రిక్తులై దేవరా ! మన్నించుచుండుమనియూ యీదురాలాపము శైవేతరమెల్ల వేదబాహ్యమనియు శైవేతరులు శునులనియు నీయుత్కృష్ట అట్టియెడ సర్వతోముఖమును శర్వాంతరార్థకమునకు సోదహరణముగా ప్రయుక్తంబగు నొండుస్వరయుక్తంబులగు ఋక్కులు సల్లపింపుచునుటయు భక్తవశంకరుండగు శంకరుడు కాలభైరవాంతర్గమనుండై ప్రత్యర్థులు వ్యర్థకుడ దేవరపాలబడుటయు నాయింటిజాగిలము వేగిరము ద్వైవాదత్తనుగు వైదికాసనములంకరించి దేవరయావర్తముల కెల్ల ప్రత్యాపన్నములు సమర్థించగా గన్నవిన్న విప్రవరులెల్ల తెల్లబోయిరి. అంత విజయాత్ముఁడగు దేవరవిప్రులఁ దిలకించి ,కూపస్థమండూకములక, గాని యీయుబ్బురమేల! సర్వసిద్ధియగు సిద్ధరాయని మరంబున నొకసారమేయ మహాపరవేద విద్యా

ప్రసక్తమైయున్న దానిగురువింత వింతకాదు ఇట్టిభక్తాంకితముల జల్లు
గొన్నలాలాజలంబులైన మట్టుకట్టడిజాతికి చెల్లునే తొల్లి శైవుం డౌ
క్క-రుఁడు కోటివేద విప్రులకు మేటియను మాప్రత్యక్షసిద్ధాంతము
న్నది. అది మీరాగమ్యము కానోపును అని దేవరధిక్కరింప ప్రతివా
దిభయంకరుఁడగు నప్పటి బాడనల నిరాకరింపనొల్లని బనగుబావలా
పడదేవర పాదాక్రాంతులై పండితవాక్యము రిత్తవోవునా! నేర్చిన
యంతకునీతి మనీషులముందు మామాట సత్యమైనను లోటుపడకు
న్నే? ని గ్రహానుగ్రహసమర్థుల ప్రత్యక్షములగు వాక్యపరంపరయే పటి
గానిమాసత్యసూక్తి వాదనబలములేమిచే సామెతకాదు దేవర శైవమ
హత్వముత్కర్షించి మూఢతార్కికుల సద్ధిగావస్థల గస్తిచేయనెంచి
విప్రనాయకులారా! శునకమన్న గిరిపిరి జంతుసారూప్యార్హులు కార
ని నే తెలియనైతిని అంతకు నీచాతినీచమై పరమాత్ముల పాదధూ
ళిసోకినమాత్రన యుత్కృష్టమగు జడమునైనగాంచి సాదృశ్యము గొ
నసగును ఇదిగో యీపాదరక్షకు సతుల్యమైన యుత్తములిం దెవ్వరుం
దురో! యని తులాభారిమువేయు భక్తపాదరక్షకైన నావాదవేదబృంద
మునాటి రాజాలక దేవరప్రదర్శనమునకు శైవాదర్శమునకు విమర్శ
చేయలేక సిగ్గుజెంది పగ్గపీగి యథాయథలైరి

బిబ్బబాచయ్యగారికథ

నృపాలోత్తమా! సత్తువమాని శత్రుభావమున శైవోత్త
ముల నుత్తడీకొనిన మూఢులగతి రిత్తవోవునే! తొల్లి విప్రాగ్రహా
రంబని పేరందిన గొబ్బూరను గ్రామవిశేషమూఁడు. అందు శైవతత్ప
రమానసుండును, భక్తజనాగ్రగణ్యుడును నిరంతర జంగమార్చనా
తత్పరుఁడునగు నొకమహామహుఁడు వెలయుచుండు. అతనినామధే
యము బాచయ్య స్వగ్రామంబుననే కాన దూరభారంబున నెంచక

పరిపాంథితము లెంకదద్వైన నారాధనపేరువిన్న పులకితగాత్రుఁడైయ్యు భక్తసంవాపాప మా రూపంబు నగ్రహారంబుపై పడి యుండ్లదహించెను మేకలమూడ్చెను, కొట్టములముట్టడించెను, మిద్దెలగూల్చెను, గాదెలగాల్చెను, వేదపాఠశాలల నేలమట్టమొనరించెను, గేహసీమలు పేరుమాసెను, దేహళులు మట్టిగొట్టెను. రాజవీథులు బగ్గముపాలయ్యెను, బజారులు హజారములు బట్టబయలయ్యెను, గ్రామాశేషమిట్లు భక్తునిశాపవశమున ముట్టుకొనుటగాంచి బాచన యపారభక్తియుక్తుఁడు అట్టివానితిరస్కరించుటచే నొఁడారుగాక సమూలాపాటము సంభవమయ్యెను. హాస్యమునకై యగ్గిదాకిన కాలకుండునా! అదిగో! యింటిపశువులాధారహీనమై యల్లాడుచున్నవి! వత్సహీనమై, వగచుచున్నవి. స్త్రీలుపాతలు లేక రోతబుట్ట చేతులజేతమ్ములమోవి విలపించుచున్నారు! శిశువులు వ్యసనముతో నున్న మాతల నడుతల నుబ్బిన వేడిబొబ్బల నుబ్బరముల బొబ్బ బొబ్బయని భ్రమసి సొమ్మరిల్లుచుండిరి. అంతకు నిష్కారణవైరమే కారణభూతమయ్యె. గతన్నాస్తి పూర్వకృతమునకు వగవనేల! ఇంతటికి మేల్కొని బాగుపడుట ధర్మమని యన్యోన్యము సంప్రతించుకొని వాదముడిగి సాదరమున నాదయాపరు శంకరహృత్పరిసరిసరసకు జేరి కరములు శిరములఁజేర్చి, పాదములఁబ్రవాద మొనర్చిఁ దిక్కేమని యొక్కుమ్మడి దుఃఖముగ దురవదురు పాపులుతీరని మాహాత్మ్యమునకు బాచడు సహజకోమలహృదయుడు, శరణాగత భక్తవత్సలుఁడు మెల్లనిజూపులఁజూచి తెల్లని చిఱునగవు వెల్లనిమోమున జిలుకాడ, చల్లనిమాటల వెల్లుగానాస్వాసించి పరామృశించి తేర్చి యూరార్చి మందలించి గర్వభంగమగునట్లు లార్యా! ఇదేమి వెతండికము. త్రుటిపూర్వమున నంటకూడదంటిరే! మఱుక్షణము మాపుల్లెల, పాతల రోతగొనక బూసికొందురే! అగ్రవర్ణముల స్పాశ్యాల విమర్శించుటలు చెల్లుచు. దర్శింపనొల్లునే! పామరలోకంబున

కగు జాతివైషమ్యమేల లెండు. సర్వశివంకరుండగు గౌరీపతి జతవెతగా నెంచి, తద్భక్తుల ననురక్తుల ముక్తిసంగుల భంగపుచ్చ మచ్చరమూనుట దేహమ్ముపై గినిసి తను వినాశ మొందుటగు. అట్లైనను సాయుజ్యమగును కాదన్న చౌక్కానిభ్రమలేల' అని నిజమహత్వమున నారుద్రాగ్ని నుపసంహరించుటయు నయ్యెడి లక్క పండువలె, పవడముకొప్పిరీతి బాచని శంఖహస్తముల జేరుకొనియెను. తెల్విగొన్న బాపలు సామర్థ్యంబున గాంచ అగ్రహారము చెక్కు చెదరకుంటయు నేతద్వృత్తాంతమంతయు కలగాంచెను బాచనిశైవ సందేశమున కమితానందమంది స్వయంకృతాపరాధములకు వగచుచు క్షమార్పణవేడి బాడబులెందేచనిరి. దేవికితభక్తియుక్తుండై యాకర్ణాంత నిజవిశాలఫాలభాగంబున విభూతిదాల్చి రుద్రాక్షలరుతలేల, పట్టినముం జేబట్టి, చర్మంబుకటిబెట్టి లలితాలంకృతమును శైవమందిరంబుగు శిబికకు పట్టువులంగప్పి పడగలదిప్పి విభూతినరిచి, మల్లెలపోదెవి మంచిగంధముపూసి మారేడుల మూసిప్పి గద్దెముద్దెమొసుప్రసిద్ధమై నందికేశ్వరు బేరుగొనని యల్లారుముద్దగువెల్లయెద్దును పాదమున కందెవులు కొమ్మున పానుగొట్టములు నడుత రుద్రాక్షపేరులు నంకమున పడగలు ప్రక్క త్రిశూల లాంచనము పార్శ్వమున పన్నగాలంకారము లలాటమునం బైడిపట్టము కంఠమున జేగంట ప్రకాశింప దవ్వుల శృంగారంబుగదోచు రాకేందుబింబమో యనునట్లు శకటమ్ముబూన్చిన యమంగళతూర్యనాదంబు లుప్పతిల జంగమార్చనలపాల్గొని భక్తభుక్తశేషంబు లపారముదంబున నెత్తిబెత్తిమెయి బండిలోనిడి పరమేశ్వరుని భజనచేయుచు బోయి తత్ప్రసాదంబున తోడిభక్తులదనిపించు బాచయ్య యమాయక స్వభావమును గాఢవిశ్వాసమును నిగూఢభక్తిని గ్రహింపజాలక ఆయూరి వేదవాచ్యలమని యగ్రేసరులమని యగ్రజులమని యపభ్రమించు పండితులెల్ల మత్సరబుద్ధులై యొక్కనాడానందపరవశులై సాటిదేవరుల యుత్సా

హామునఁ బాల్కొని పరవశుఁడైన బాచని వేచని వెరచబాపలు అంత్యజా! నీకెంతపొగరు. చచ్చుడిహూటములకూడి అగ్రహారమురచ్చల విప్రులమచ్చలనిట్లు సైపులేని కైపున మైలజేయ జెల్లునే, ఆహా! పుల్లెల బువ్వకు మడిగట్టి యీళ్లోడిముచ్చెలగాండ్రతో నోడలెఱుగని సివమూనుటంతయు కైంకర్యమేగాబోలు నేర్చుబోతివిలే అని యెగతాళిజేయ భక్తహృదయము జలింప బాచడాగ్రహయుక్తుడై పదార్థవాదులగు సోదరులారా! ఇదే గొప్పప్రసాదము కాదందురా! శైవలోకము హసించుగాక తమకింపక డాయుఁడని విప్రులు మాటగాయుని విలోకించునంతలో భుక్తశేషాన్నముగాదె, కుంకుమరాశివలె, బాలసూర్యకిరణవితతియట్ల కోమలలతికాగ్రములట్ల నరుడావిప్తములగు సూక్ష్మాణువులు దృగ్గోచరమగుటయు చెనుకీయని కోపావేశంబున బాచడా సిప్పకల గ్రహించి రుద్రపూజ్యమగు మందారదళములట్ల భ్రమించి వెలయ రాజుకణంబులజిల్క యొడలంటి గడ్డములుకాలి పట్టలంటుకొని పేదబాపలు కచ్చలువిచ్చుకొని దోవతులూడ్చి యాత్మసంరక్షణార్థమన్న భయమునకు దాళలేక జంగములవ్యథాదూలిన గాలిసోకునకు ముక్కుచు దవ్వేగియుంటయు నిష్టభక్తపరివృతుఁడై బాచడు యథాపూర్వకముగా మంగళగానతత్పరుఁడయ్యెను

మాదర దూడయ్యకథ

ప్రమథగణాధిపభక్తులకు యుక్తుల వంచించు సంచితంబు సామంజస్యమగునేపో! భక్తాగ్రణుల మానసికశక్తుల గ్రహియింపక కొఱమాలిన బేలుపోకలసాకున వర్ణభేదములెంచు కుత్సితుల తలదన్ను వన్నెలపున్నముగొన్న వెన్నెలదాలుపు వేలుపుగొలుపు కథ నుదాహరించెద విందువుసుమ్ము, విప్రవర్తమను బ్రహ్మావాటి పరిసరిని పేదయు శంకరపదారవిందధ్యాన నిరంతరాయమానుఁడగు నొక బడుగు మాలడొక కుటీరమున జంగమార్చనల సల్పుచున్నంతకు పరమేశ్వరునిపై

భారముంచి సత్కాలక్షేప మొనర్చుచున్నంత నొకనాడు నడురేయి యింటికేగ దారితప్పి యొందేచఁ గనుగొన బ్రాహ్మణవాటవాసియు సర్వాంగకుష్ఠయు నగు విప్రుడు పరిభూములగుచున్నరి చీకటిచాటున క్రిందుమీఁదుతెలియక దూడయ్య యింటిపొంత నంతులేని పుంతలోదిగి పడి లేచి యిల్లుశేరి పాదప్రక్షాళన మొనపెదప దేహము గాంచుటయు దొంపి గొన్న యంగికములు తేజోవంతములై యుంట గాంచి దిక్కుదోపని మూపంతియు దేపక దేజోపుగానుండి లింగదర్శనమున వేగి వేవేగ నాజాయపచ్చుచుండెను. దూడయ్య యంతను లింగమహాత్మ్యమున మేల్కాంచి నిత్యకృత్యంబులవీర్చి భృంగీమాహాత్మ్యకమను యంత్రరాజమున తేజోమూర్తియై గురులింగార్చన మొనరించుటయు తత్ప్రదేశమును గురించి ఏతత్క్షేత్రశంఖుస్థాపన కన్నులారగాంచుట నావిప్రుడీ స్థానవిశేషమునకీయన మాహాత్మ్యమే కారణభూతమగునని గ్రహించి "శరీరమాద్యం ఖలుధర్మసాధనమ్" అనియెంచి భగవద్భక్తుని కులగోత్రముల పృచ్ఛింప నిచ్చగింపక వచ్చి యాతని పాదోదకము పాదమస్తకము స్నానమాడుటయు సతనిరోగము భృంగిభూషను సేవాతత్పరుని ప్రభావంబున నివారణగుటయు నావిప్రుడు సంతసిల్లి గురుభక్తియుక్తుడై నీచమనక యగు బాగు దూడయ్య యుపశిష్యమాన శైవభావంబు లోకంబున జాటుటయు తదితరులమాటలేల నేడువందల విప్రులాతని పాదములసన్నిధిఁబడి మ్రొక్కి నిరామయులై వెడలిపోవుచుండిరి. లోకవిభాకరుండగు ప్రభాకరుండు నీశ్వరారాధనఁజేసి తన యంగమచ్చమునుఁ బాయుటఁజేసి ద్వాదశరుద్రుఁడై లోకారాధ్యుడయ్యెనుకదా ! సామవేదుండను విప్రోత్తము డాశాపథంబున బోవుచు నరణ్యామధ్యమున బ్రాహ్మణులకు తొలిగిమెలగ కపలలము సలిలమున పక్వముజేయుచు నిటలాక్షునకు 'సోశంభో మాంపాహి' యని నైవేద్యమిడుచున్న యాతని నిర్లక్ష్యమునకు సామవేది రోషించి కషాయకంఠుఁడై, శురా ! ఎగ్గంచని పగ్గకుపో

యి మమ్మున్నగ్గువ చేయుచుంటివా! ఉల్లితిని మల్లెలు ముడుచుకొందువు
గాని, ఏగూటిపిట్ట యాపలుకు లనే పలుకును మసిబూసిన మారేడగునా!
నీసిగ్గుమాల! ఆలగ్గుమాంసముబొచ్చె, చెచ్చెంచెప్పులసందు నుంచిన
నీమాలకుని భక్తపరాయణుడని మోసపోవుదుననుకొంటివా! కొంటీ!
నాపేరు సీతీరేచెప్పక చెప్పవని యధిక్షేపించుటయు శ్వపచయ్యనా నో
ప్పనా శంభుభక్తుడు సాధూత్తముడయ్యు నాధనోక్తుల నామూఢద్విజుని
కి ఋజుమార్గము, ప్రయోజనమార్గము, ముక్తిసంసర్గము భర్గునసర్గళ
ప్రభావము ప్రబోధింప దయయుంచి కించుబూనెను అదృష్టిపటుత్వ
మున విప్రుడు గనుంగొనుయుక్తికి నిశ్చేష్టుడగుటయు తన్మహత్వభావ
మున చకితభక్తివిజ్ఞానుడై తక్కుగలబాడబులు సహితము ప్రక్కజే
సి మక్కువపడి దూడయ్య యొసంగు ప్రసాదంబుల మాంసాదనంబని
యెంచక పంచియిచ్చి భక్షించుటయు నతనికి ప్రణమిల్లి శిష్యులై యీ
జగన్నాథ ప్రసాదము మహాధనముగా నానాటి బాడబులెల్లరు గొల్లగ
నొసవిరి ఈశ్వరోపాస్తిలేని ద్విజునికంటె సీమనాంతరంగికకొల్వు నల్పు
శ్వపచుండెన్నిభంగుల నుత్తమసంజాతుడగుగా!

ఉద్భటార్యుని కథ

హేయకార్య విసర్జితుండును, సర్జితదుర్మతవార ప్రభాసురుండును,
లింగార్చనావత్సలుండును, అఘవిదూరుండును, కైంకర్యయుక్తుండునగు
నుద్భటార్యుడు వల్లకియను పట్టణము నిజమహత్వంబున సర్వపవిత్రము
నరించుచుండెను ఏతత్పట్నమునకు భోజపతినాథుడుగా నుండును.
అతడు సుశీలుడు సద్గుణసంపన్నుడు. భక్తసౌహార్దుడు విమతభీషణు
డు. దుష్టసంహారకుడు. శిష్టపరిరక్షకుడు. గురుసేవాపరుడు. శైవరహ
స్యవేది. ఉద్భటార్యుని పరిబోధమున మంగళప్రదుని నిస్సంగును సంగ
తులు సాంగముగనెఱింగి లింగార్చనాకౌతూహలమానసిరై సిద్ధాంతి
యగు గురుకైంకర్యమున నశ్వరలోకార్థము లనర్థములని నరకు జేయక

సుస్థిరసాయుజ్యపదవికి యుదను వెదకుచూటయు, శైవరహస్యవిదూరులు ను కర్మభ్రష్టులునగు పామరజనము నృపాలుడీలీల నిలనేలమాని మా నని మందిమేళముల వేడబముల నుక్కటుని భటునివలె చిటివోటి శివగీ తముల జేతుల మూతుల సోతగా బూతినాది బూతమూర్తిగా కితకిత లాడుచుండునా. కానిమ్ము క్షుద్రమార్గము బాపి రాజ్యపారతంత్రమున కు దిప్పనిమనల గొప్ప యుప్పుడేలచెప్పవలెను అని బిట్టువగచి యొ క్క పెట్టున భోజునకీ స్పష్టమతము రాజ్యాలిప్తమనియు, ఉద్భహార్య్యు డుత్తమపీఠ్యుడు కానందు నతడా వేళకుని యుపదేశములు దేశీయమూలు కాశాలనందుు విసర్జనీయములనియు, నీచపంజాతుల సంగతి యుత్తమ కులజుల కసభ్యములనియు వాదబలీయముగా పెద్దనుద్దులెత్తి పొత్తము ల సత్తువులం జూపినను గురుపదారవిందధ్యానా యత్తచిత్తుండును, శైవ సేవాప్రథానుండునగు భోజుడు బ్రహ్మజిజ్ఞాసువుల పశువులుగానెంచి ప శుపతియందె డెందముంచుటయు నాకూటబాపలు మూనతోపక ప్రాపు గానక కానకపోయిరి. ఇంత కొంతకాలమునకు విమతుల నధోగతి పా లేసి తానుత్తమపథము నలంకరించెనో యన నుద్భటుడు లింగదేహ ముచాలించి శాశ్వతసాయుజ్య పట్టభద్రుడయ్యెను ప్రతివాదభీతిలేమి నైష్టమదుర్మతగులు చెలరేగి చెడవాసి యుద్భటార్యున కగ్నిసంస్కార ము శేయ ప్రేతభూమికిం గొంపోయి యుంచుటయు తత్పరిసరవటజూటం బుల మాటుననున్న భూతపిచాచంబులు చమ్మలుమాని కుతూహల ముగా విలోకించునంతలో ప్రేతహోమమగుటయు తద్ధూమోద్ధూత ములైన కింకరవర్గముసహితము తమపూర్వకృత పాపపరిపక్వమై కైలా సగిరిచేరెను అందొక్క భూతమగు వెనుకంజని జట్టులేక దిట్టముడిగి దగ్గిలుటయు నాయులికిడికులికి భోజుగు భూజము రోజుటయు నాభూత ము నద్దడగి కొయ్యోద్దికజేరి ! ఏలికా ! నేను భూతమును. నాదొకమనవి. నాపరోక్షమున బందుగులెల్ల యుద్భటార్యుని ప్రేతధూమ ప్రభావంబు

న వీతకల్మషులై పూతచారిత్రులై భూతాధినాథుని రాచకార్యముపైన న్వీడిపోయిరి ఇదియు నాయదృష్టమే కావునను భయతారకముగా నొక్క షక్కనొక్కి చెప్పెద. కాదనరాదు ఈప్రేతసంచయము గావించు ధూమము పెంపుననే నిలింప పదవినందెద౯ తోడనె నీవీవటవృక్షము నాశ్రయింపుము నావెంట౯ నీవును ముక్తిసంగుడవు కానేర్తువు ఇట్లు భయత్రకార్యసిద్ధియగునని విని గురుసంసర్గ మీమార్గముననైన లభించుగాక యని నిశ్చయించి వటముక్రింద సంచయనవిధు లాచరించి బంధుయుక్తముగా భోజుండా వృక్షారోహణ మొనర్చుటయు భూతములో డ్పాటున భక్తధూమ ప్రభావంబున భోజుండు గురుసాన్నిధ్యమును శంకరుసాన్నిధ్యమును సాధించెను భక్తాశ్రయమున నోడతోడి పడవ వలె నల్పుడు నుత్తీర్ణుండగును అల్పజ్ఞులు తృణముల సంగ్రహించి భవ జలధిలో మునిగిపోదురుకదా!

డోహారకక్కయ్యకథ

మదనవైరియంఘ్రి మదినిలిపి తదావేశంబునకుం బురికొల్పి, తద్భక్తపరుల నర్చించి, తత్ దైవతమున స్మరించి, వర్ణించి, కీర్తించి, యాశ్రయించి, వరించి, నైహికంబగు గాహ్యావైరంబుల తన్మహాత్మ్య ప్రభావంబున సూర్య కిరణంబుల నిహమువలె, ఝంఝావాతంబున జీమూతంబువలె ప్రత్యర్థించి ప్రబలవిజయము గాంచిన సంచితపుణ్యులలో నగ్రగణ్యుడనం దగు దోహారకక్కయ్యావధారుకలయున చరిత్రంబువినపవిత్రంబును పాప లతికాలవిత్రంబునుకదా! విశిష్టవేదపురాణనిలయంబని తనివిలేని పేరెన్నికగన్న కపటవల్లియను బ్రాహ్మణవటి తొల్లికలదు. ఆగ్రామమే కక్కయ్య స్వస్థానము అప్పురమున విద్వాంసుడొక్కరుండు జేరి మీరిన పెరిమతో పురాణగాథల శ్రోతలుజోతలు పెట్ట కట్టుదిట్టంబుగా వివరించి సవరించుచుండును అతని యుక్తికౌశల్యము బహుళవ్యమును బహుజనసంస్తవ్యమును, నవ్యమునువిష్ణుప్రభాసం

భావ్యమును, హరదూషణానంతవ్యాప్తియుండును. విష్ణుదశావతారములు వివరించినచోట హరవిశ్వాసందర్శనము నభివర్ణింపఁడయ్యె. విష్ణుమధువైరియన్నపట్ల హరుడు మదనవైరియనఁడయ్యె, విష్ణుజగన్మోహినియన్నచో కరకంఠుడుగ జగన్మోహి' యనన్నొల్లఁడు విష్ణువు విమతులగు రక్కసుల నుక్కడించెనన్నచో, నందికావల్లభుఁడు వైష్ణవ సంతానము సంహరించెనని నుడువఁజాలఁడు. విష్ణువు ఖగపతివాహనుఁడన్నచో, గరళికంధరుఁడు నందివాహనుఁడని ప్రశంసింపఁడాయె పురాణస్థములైన యాదికథల వినియుంపని పెడబుద్ధి పుక్కిటపురాణములెత్తి జనాకర్షణమునఘనాకర్షణమే భక్తసంతర్పణమును పరావకర్షణమునిహరణముజెందునా మందునియందము మాలిఁచాదమునుగాంచిపామరులుభ్రమయుదురుగాక, శివతన్మయత్వమునంది, లింగమూర్తితో నైక్యమందిన కక్కయ్యకీపౌరాణికములు వెక్కసమానుగాని యక్కరయగునే! శివభక్తులట్టివేకదా! విమతకథల నారము గ్రహించెను ఉత్సహించెను సంకల్పించెను. ఇష్టదేవతను సంప్రార్థించెను దైవబలము తోడ్పాటుగా, తోడ్తోవచ్చి, సభ సంభ్రాంతినొంద, పౌరాణికుడు పరువెత్త, నువ్వెత్తుగావచ్చి పాత్రమును సంగ్రహించి కక్కయ్య దానిని చించి చిదరఁజేసెను అపరరుద్రుఁడోయని భక్తావేశంబున కాగ్రించి యావిప్రునిపైఁబడి సింగముకురంగమునట్లు దేహము లేహముజేసి, యెమ్ములదుమ్ములవైచి, ప్రేగులనాగులమెడవైచి, క్రొన్నెత్తురుల కుంకుమపూరసమువలె మైనలది, పునుకజేగొన్న మూఁపరకుభీభత్సంబుగాకక్కయ్య విలయకాలక పాలధారివలె,నటరాజమూర్తివలె నద్భుత కృత్య మొనర్చుటయు. భక్తపరాయణుఁడగు కక్కయ్య నెదిరింప సాహసించు వైష్ణవులు మందునకైన కానరారైరి. నిజభక్తి యన నిట్టిదికదా! శైవకృత్యంబులు సదా జయప్రదముకదా!

భోగి దేవయ్యకథ

నృపలా! ఈశ్వరభక్తులు సముచితశక్తియుక్తులనుట తెల్లము కదా. నిగ్రహాయుతులగు గంగాధరకింకరు లరిభయంకరు లనుటకొక కథ చిత్రకథను జెప్పుదను. తొల్లి కెంచావియను భూసురాగ్రహారముకలదు అందు భోగి దేవయ్యను విప్రోత్తముడు వసియించుచుండును. అతడు అశేషభోగిభూషభక్తజన భక్తిభావనాసక్తుడు. అతడారీతిని లింగజంగమసపర్యాసక్తుడైనంత శితికంఠుడు ఏతత్ భక్తప్రభావంబు స్వభావంబునో, స్వరూపంబునఁ బరీక్షింప నెమ్మదినెంచి నెమ్మదిగా లింగదూత మెడపై గీలించి, యాపాదమస్తము బూతిధారణమొనర్చి రుద్రాక్షల రక్షగట్టి, త్రిశూలము గేలదాల్చి, శ్రుతులరోగిపడగలు వ్రేలించి, హరశంభో అని శంఖముపూరించి భోగియొట్టయెదుట నొక పంచతరూపమున వచ్చినిలచెను దేవయ్య యట్లరుదెంచిన జంగమదేవరను దేవరనభివర్ణించి ప్రత్యుత్థానముజేసి శివద్రవ్యంబు లనుచితసత్కారములఁ బూజించి, యుచితాసనాసీనుంజేసి సద్గోష్ఠిసల్లాపంబుల గుశలప్రశ్నల గడపుచున్నంతలో లింగనైమిత్తికంబగుటయు దేవరయ్య భక్తిసంపన్నుండై యభ్యాగతినర్చింప యత్నించుటయు నాకుమానా మానుషవేషధారి గ్రహించి సాక్షాత్ శివహృదయముగావునఁ దావచ్చిన కార్యమవార్యమగుట దేవరయ్య ముఖారవిందమవలోకించి యవధార్యా! అశనాతురత యేల! నావిన్నపమాలింపుము. నాదలంపు వచన మీవ చిరమునఁ బొనర్చుకున్ననాతిన్న సార్థకము లేదు. వెయ్యానుదెచ్చియారగింప జేసితివా? నాభక్తహృదయము సాదువడి నీకష్టముసఫలమగును. అనినను భక్తులయెడ సంకోచమనంగీకారమగుట చేయసభ్యమనియెంచక మించిన దేమని తలంచి యొక మొదవును వంచించి యామాంసము రుచ్యంబుగావించి జంగమదేవరను సంతృప్తి పరచుటయు నీవర్తమానము గ్రామమామూలాగ్రము కీర్తమానమయ్యెను. ఉ_

మ బ్రాహ్మసంజాతుఁడగు దేవర నీచస్నేహమున వర్ణసంకరుఁడై మతి మాలి తాసిరూళ్లు కర్కశులకుగారవించి విందుచేయుటవిని యులికిపాటి ల్వాజులు మేటిబడిఁరులఁ గొని దేవరయిల్లుజుట్టి యశ్లీలములబలుకువారు, అనర్థముల నడపించువారు, తలుపుల సడలించువారు గోడలబెకలించు వారు లోనివారల నదరించువారు నై యీవలకు రాకపోకల బోయిన గుడిసెలాగి యగ్నిహోత్రము దాగొల్పెదమని బహువిధాలాపంబుల నాథ క్తవరుల వంచింపఁ బూనుటయు దేవయ్య యాకుమతిసంఘముల నుల్లంఘింపనెంచి దైవభారమెంచి యీవలనరుదెంచి, ధైర్యోత్సాహ ములు రెట్టింపఁ అయ్యలారా! మీరెల్లరువర్ణనిర్ణేతలగు ప్రముఖులు, నేనువర్ణసంకరుఁడను. నాసహచరులా నీచాతినీచులగు మాలమేళము. అట్టివానినన్ను విప్రోత్తములు దృష్టిశంక జేయుట శంకరుని వంకబెట్టుట సంభావ్యమే. ఈపొంతవీడుట యుభయులకుపాడియే కావున నిదేనాదే వుని నమ్మి మీసమ్మి సహింపలేక యీ వీడు నేడు వీడిపోవుచుంటిని. అని కలహము చాలించి గేహముప్పీడి మిత్రునిగూడి పురబాహ్యప్రదేశ మునవిడిసెను భక్తులు సంకల్పసిద్ధులుకదా! శైవప్రతిష్ఠితంబులగు పజ్జ లింగములు, శార్ఙ్గధరాంభుజగర్భముఖ్యదేవాళిని సంప్రతిష్ఠితములగు లింగములు స్వయంభూవర లింగమూర్తులును భోగయ వెంబడి గోవు వెంట వత్సములట్లు దశదిశల నెగయుచుండెను పీఠములుశాయును, దేవళులప్రక్కలించును, సోమసూత్రముల కంతల దాటును, పూవురా ళ్ళబెకల్చును, హిమనగజాత్మజను విడిచిపోవును తామరతంపరై చను న్నుఁ డీకొనివెంటబడును, పంతగించి యతిక్రమింపజూచును, దోర్లులాడు ను, కలహించును, సహించు, ఈవిధమున గ్రామమునగల లింగమూ ర్తులు పర్వతపంతలవలె బంతులవలె భోగయ్య వెన్నంటి స్వేచ్ఛావిహార మొనరించుటయు కెంచావిదై వాపరాధంబున భక్తజనాగ్రహంబునకు గురియై పాముగోరుచుండెను. వెండియు మేదినీమండలికంపించెను, తారలు

రాలెను. నభోవీథియల్లాడె సూర్యచంద్రులు తెన్నుతప్పిరి. చిమ్మచీకట్లుగ్రమ్మెను సస్యములువాడెను. బావులుపూడెను ఘూకరాకములు కూడెను, వాయువు స్తంభించెను ధూమము ప్రకోపించెను. నిప్పువానకురిసెను. తెప్పలుమునిగెను. గుండులు తేలెను. పురములంటుకొనెను. వనము జలమయమయ్యెను. ఇట్టిభయోత్పాదములు తటస్థింపవంచనాపరతగానెంచి బుద్ధివచ్చి యచ్చటి విప్రులు చెచ్చెరవచ్చి నొచ్చుకొని దేవయ్య పాదముల జాతములబిగబట్టి దీనులై స్వయంకృతాపరాధమునకు పశ్చాత్తప్తహృదయము లైనట్లు కన్నీరుమున్నీరుగా బాష్పజలంబున నాపరమ శివునిపాద ప్రక్షాళన మొనర్చుటయు దైన్యోద్బోధనమే ప్రధానాంశమును భక్తప్రశంసనమే ప్రాణప్రదముగా గొను దేవయ్య బాపనయ్యలమొక మిత్రత్వముగాని వారివేడుకోలు నపురప్రవేశమగుటయు నాతని ప్రభావంబున తొల్లియధా యధమైన లింగములు యధాపకార్యముగా స్వస్థానంబుల నలంకరించుటయు గాంచి మిథ్యాజంగము సహితము గొనియాడి వేడిచనియెను.

గుడ్డవ్వ కథ.

తొల్లి పాండుపుర మను క్షేత్రముకలదు, అందు వేదవిదులను వదనుగొన్న పదుగురు బాపలు కాపురముందురు. ఏతత్ క్షేత్రప్రాంతమున నొక్క మాలపల్లెయుండు, అందొక పేదరాలు వృద్ధురాలు వసియించును ఆమెను గడ్డవ్వయని పిలుతురు ఆమె దిక్కుమాలినది నర్వాంగ కుష్ఠిసీడిత. పట్టరాని పరమేశ్వరుని భక్తురాలు. ఒకనాడామె పని వడిపాండుర పురమునకు బోవలసెను. పండిన పొడలకాయవలె, కాయమునిండ గంటులు, చమ్ములు గొనుర సిస్రావము, పైవ్రాలు మతకలు, పుచ్చువడిన యంగములు, తుంటెములై నవ్రేళ్లు, ఆవికృతరూపము, బాధాస్వరూపము, గాంచి జాలిపడుటకు సాయపడుటకు మారు కర్కశహృదయులు, మర్కటహృదయులు ఆనాటి విప్రనా..

లు; హేయెవడి ఆమెతో ! చిత్తచోర్పీ ! నాపాపము నిన్నుకట్టి కుడు పుచున్నది కానవా ! ఒడలెరుగని పొగరున తొలిపుట్టునే బెట్టిదమునే గొంపకూల్చితి వ్రాయీనాటికి పెద్దరోగమువచ్చెను. తా చెడ్డకోతి వనమెల్లచెరచును. ఈ యంటువ్యాధి యీవీధులవారికి పంచిపెట్టి వచ్చితివా ! కాని జాతి వానవు. పడగెంటనైన భయమగునట్లు మాచోట్టిల పాలటి దయ్యమువలె యమువలె నిట్లు సాహసించినందుకు చెప్పవలె అని బెగడింప నామె హృదయము చలించినది. మదిగదలెను వ్యాకులముహెచ్చె, భక్తులశపథము శాస్త్రబద్ధముకదా ! పరమేశ్వరునిచిత్రింపకు. ఈ నికృష్టజీవనముకంటె నాసేవయేలగ్గు. ఈ జరాభారము కంటె నీచరణసన్నిధియే మేలు నిక్కంపుబత్తిమెయి నిను నేనారత ము మ్రొక్కిన దైవసాక్షాత్కారమై యీహేయకాయము బాసి నాశత్రువుల గ్రమ్మనగాతమని నిశ్చయించి సోమేశ్వరుని దర్శింప గిరుక్కునమరలెను. శిలయిడాక నొడలు జల్లదరించెను వ్రేళ్లు తెగిపడెను. పాదములు నొచ్చిజల్లెడ తూట్లువలెను. నీలమండ లుల్లెను. పాదభ్రష్ట మయ్యెను. పదభ్రమకముతో సాగెను. కడక కుంటివడి తుంట్లుబారెను. భక్తిరసాన్వాదనమున ప్రమత్తులగువారిని బాధలుపీడింపవుగా. చేతులతో శిపుబలెపాకెను. గండురానేల నొరసిహస్తములు గ్రస్తముల య్యెను. జరుగు నాధరము సహితము మృగ్యమైన నామెవెత హృదయపీఠనధివసించి యున్న తేజోమూర్తి నిగాశకుదావీయదయ్యె. ఆమె నేలబడి బండవలె దేహాభిమానము మాని దేవుని దయఁ బూని స్వామి కైంకర్యమునకు బోవుచుండుటయు భక్తవత్సలుండును, శరణాగత రక్షకుండును గౌరీవల్లభుఁడునైన కపర్దికృపాంతరంగుండై యామెనెదురొని, మన్నించి, కార్యమరసి వరము వేడుమనుటయు నామెయిట్లని యె "దేవాదిదేవా ! లోకైకనాథా ! భక్తజనకల్పవల్లీ ! ప్రమథాధినాథా ! బృందారకులకు సహితముజూడ గూడని నాదివ్యస్వరూప

నాకన్నులకాంచు భాగ్యము నాపుణ్యమున చేకురినది నాజన్మతరించి నానోములు ఫలించినవి త్వదీయ సందర్శనమున నేను చరితార్థనైతి. వేరకోరిక లేదు'' అని సంతసించి సంస్తుతించుచుండు నామె భక్తిశ్రద్ధ చ్చెరువడి యవ్వా! చల్లనివచ్చెము తి దాచనేల, నాకటాక్షమున నాకువజ్రకాయము గును. నీలోటు వెంచి గేటుసలిపిన మూఢబుద్ధులకే వ్యాధిని పక్షపాతముగా బంచిపెట్టితి, అన్నంత అనుభవింపక తీరునా, అని అంతర్థానమై యామె నిత్యసేవకనుకూల మగునట్లా పురమున నీశ్వరుండు లింగరూపమును దాల్చి యవతరించెను ఈభక్తురాలు శాపవశమున నప్పురమున బ్రాహ్మణులెల్లరు పైత్యరోగముచే బాధ పడుచు కర్మపరిపక్వమగుటచే నోపు తమవ్యాధి మూలము గ్రహించి చింతించి కడజాతియని మెడిచులువిరచిన గుడ్డవ్వను దర్శించి తమతప్పు లనొప్పుకొని దయయుంచునదిగా పాదములబడి ప్రార్థించుటయు సహజాకమలహృదయ మగు కోమలి హృదయమున వారియెడ దయకుదిరి 'నిరామయులగుదురట్లు' వరమిచ్చుటయు నాబాపలును రూపములుస్ఫురద్రూపములుగా మారుటయు నెల్లవారలీమె నిష్టదైవతముగా నిత్యారాధనల పూజించుచు భుక్తిశేషంబుల నారగించుచుండుదురు. నృపాలోత్తమా! భక్తవరుల వర్ణప్రకర్షము బొలయముకదా! నామతులకు శంభుండ తండ్రి. పార్వతియెతల్లి. పరివర్తులే బందుగులు. పాటిభక్తులే సోదరులు. మసిపాతనుజుట్టినను మాణిక్యంబగు. అడుసునబుట్టిన తామరదైవపూజ్యము కంపల పుట్టిన యనలము పూర్వక్రియలకెల్ల పూజ్యము. వ్యాసుడు బోయెతకుపుట్టడా. వాల్మీకి శబరుడు కాడా. తక్కుగల యోగుల సాంప్రదాయములు నైచ్యములని యెంచి లోకమహాత్ములః బ్రశంసించునేకాని పూజింపమానెనే. వారు లోకారాధ్యులుగాకపోయిరే! బిజ్జల భూవల్లభా! కపర్దిపదారాధనా నిధానులగు భక్తులు దుర్దమశక్తులుకదా! ఛిన్న

చండాలురని డాయనోడిరియు కూతలకేమికొలుత. కర్మచండాలురని యొప్పు విశ్వాస రహితుల, వృథాజల్పుల,కపటుకోన్యాసుల, విండవాదుల కుహనాథక్తుల, జాతివైష్ణవ్య చర్చలతో మీలాంట్లకు భగవత్తత్వ రుల కుపన్యాసమేల! భక్తనిరపన దైవ దూషణము కదా! మూఢుల పెంపున మీరిట్లు కానివదువున శివ నాగమయ్య, మా యయ్యను విమలసంఘమున వగుబాటుకు బురిగొల్ప జెల్లునే యనుట యు బసవారాధ్యుని సాహసవచనములకు బిజ్జలుడు తొకట్రొక్కిన త్రాచువలె కోపాటోపమ్మాదయుఁడై బసవునివైపు మోమై! అయ్యా రే! అన్యాదిసృష్టి పర్యంతము శైవంబనియు, తత్ద్వేష్టుల భేద్యులని యు నీబరిడవాదము శైవశిష్టత్వము నాదృష్టికి దురూహ్యము నీపక్షపా తబుద్ధి యీసిద్ధాంతములకూత కోలయిచ్చుచున్నది శివనాగమయ్యపై వాలినమక్షికము లింగాక్షిక మని నీయూంతర్యము. ఈభక్తుని యొడలు జిడిపిన క్షీరముని వైష్ణవుని దేహ మొకిపిన రక్తముచిందునా అని ప్ర తిక్షేపించెను బసవడదెయుదనని యెడనెంచి నృపాలునీక్షించి ప్రకాశ ముగా దేవా! వారుతమభేదముల నధికారరీతులెంచి తమతోడికొను టకీకొన! అయినను సమయమగుట ప్రత్యర్థిపరముగా నీమన్యలనిరా దితముగా పరిష్కరించి నాహృదయమును దైవికముగా వంచింపజాల. ఇదే శైవసాంప్రదము సూచించెద తనహత్వము తేటతెల్లమగును, చూతము; నిశితకరవాలమును చేబూని భక్తిపరవశమున శివనాగుని హస్తద్వయము రయమున చెండాడుటయు నాపరమేశ్వరుని కృపాప్రా బల్యమున నాగమయ్య నరకవడియు వడిచెడక దిగులుపడక శివసహస్ర పారాయణ మొనర్చుచుండెను. భక్తపాదరేణువగు బసవడు భక్తదేహ మునుండి పాలుగొను దుగ్ధంబుల మొనవుకడ లేగవలె మూగి జొరవ డి గడువడి గ్రోక్కిలిపుటయు జూఫరకబ్బురమయ్యెను. వెరపుగానక మూఢక వైష్ణవులెల్లరు వేగవై శివనాగుని దుగ్ధపాన మొనర్చుచుండు

టయు బిజ్జలనాథుఁడు కలవరము వారించి రాజచిహ్నంబుల పరిత్యజించి కిరీట ముజ్జగించి, సింహాసనము వర్జించి దిగివచ్చి శివనాగుని భక్తమూర్తికి వలఁగొని దండప్రణామము నాచరించి తన దుడుకుపాటునకు క్షమియింప ప్రార్థించుటయు శివనాగుఁడు రాజును లేవనెత్తి హృదయమును హత్తించి తత్త్రగమును నెపి యజ్ఞానకృతమగు నపరాధము విరోధము కాదని బుజ్జగించునంతలో దైవకటాక్షమున ఖండితహస్తద్వయము యథాపూర్వముగా నుండుటయు దవ్వులను పారజూచు పౌరజనములు వెనుకటి కయ్యములుమాని నెయ్యములుబూని శివనాగుని పాదపద్మములకువాలి క్షమార్పణ వేఁడుటయు నాతఁడందరి నూఱార్చి పంచాక్షరి నుపదేశించుటయు వారు శైవాచారములొనర్చి కైంకర్యము నర్పిరి. బిజ్జలనాథుఁడు శివమెక్కి శివనాథుని శిరోభూషమై యేనుఁగుపై నెక్కించి శివనామస్మరణ చేయుచు నగరసంకీర్తన మొనర్చుటయు బసవని శివనాగుని దైవభక్తి లోకమెల్లమై తన్నామస్మరణ చరితపారణ మయ్యెను.

భక్తులు : పాస్వాదనకథ

శివనాగుని దైవాదేశము దేశదేశముల నల్లుకొనుటయు బిజ్జలరాష్ట్రమంతయు శైవాచారమయ్యెను. తొల్లింటి వర్ణభేదము లంతరించెను మతకక్షలు మటుమాయమయ్యె. బహుదైవతావాదనలు పటాపంచలయ్యె. జాతివైషమ్యములు సమసెను వితండవాదనలు గొంటుబడియె శైవమతోద్ధారకుఁడని బసవున కప్రతిమాన గౌరవప్రపత్తు లలరవడియె. తత్కాలమ్మున దేశసంక్షోభ మడఁగి జనసామాన్యమున సర్వతోముఖముగా దైవభక్తి వర్ధిల్లుటయు దర్శన వనవాస మొనరించు శాక్తేయులు ఏహితమునకు సైపక బసవని యేలికనైన పరాభవించి తమవ్యాప్తికి మార్గమరయ నిశ్చయించుకొని చేడియలకెల్ల నకాండగములట్లు అప్పనరంబుల నుపహారంబులఁ దెచ్చి బిజ్జలున కందిచ్చి సెలవు

బతసినపిదప కార్యనివేదిముగా భూపా ! మాపాపమేమనందుము. అనా దినుండియు శైవప్రధానులమై ప్రసాదంబుల కర్తలమైన మేము ఈబ సవుని గుర్వంతకారణంబున వనములమధ్య నూంసముతైన మాడుచుం టిమి. పూర్వశైవులమగు మమ్మిట్లూరడిసేయుట మతోద్ధారకులకు సమ్మతమగునే ! వైష్ణవమత సాంప్రదాయములకుగంటె శైవముమో సెత్తెనని యూసగొన్న మాగాసితగునే. న్యాయమరయ బంపుండనునం తలో బసవడు మంగళవీరికకు వచ్చుటయు బోయనవ్యాజమంతయుఁ బూసగ్రుచ్చినట్లు బసవనికి నివేదించుటయు నృపాలుని, కృపాళుని పేరో లగంబున బసవనమంత్రి యిట్లనియె, ప్రభూ ! వీరు పూర్వశైవులమని కదా వాదము అట్టిచో వీరశైవుల సాటంతి వీరికెవ్వరిత్తురో చూతము గా. వీరశైవ ముద్రగలింగారాధన కాన తక్కుకర్తలు విషప్రసాదమును నాస్వాదించుట కర్తవ్యము భిన్నము, విచ్ఛిద్రము, అలటీకము, పా టీకము, విశ్వటత్, భైరవము, ఉగ్రము, అను శైవనాదులలో తొలి మూడు పూర్వములనియు తక్కుంగల వారమనియు సుప్రసిద్ధమగుట, ప్రాణాపత్యులకు విషప్రసాదము పరమార్థికము కావున కర్పూరము, కాలకూటము, గస్తూరి, కర్పరము, గరళము పంచాపస్త్రిత్రి పిటమున పంచభక్ష్యము కేయుంచి ప్రసాదములిప్పింపుఁడన రాజు వల్లెయనుట యు నుపకర్యముల పుటముకాకకు కల్వములు కాలిపోయెను రోకళ్ళం టుకొనియెను. నేల బాగులుకొనియెను. విషవాయువు లుప్పతిల్లెను. జల ము జ్వలితమయ్యెను. ఆవిద్ధూరప్రసాదము మెసవుచెట్టుల నువులు నిలు చు చెట్టులను సందేహముఁన నొండొయల మోముల దీనులై జూచు శాక్తేయుల రమ్మని చేరజీరి బసవడు తోడిబత్తులతో సాపాటుబెట్ట వ రవిశ్వాసమున శాక్తేయులు విషమని తాగివెరచి కొండము మానివ చ్చినవారిఁ బోవుటయు బసవని యాశీర్వాదమున వీరశైవులు విష ము మృతప్రాయముగా త్రావివర్ధిల్లిన భక్తి యిట్టిదికదా !

జగదేవుని కథ.

తొల్లి యెల్లవిద్యలకు నొజ్జయగు బిజ్జలుపురమున జగదేవుడను దండనాథుఁడుండెను. అతఁడు మహారథికుండయ్యు సత్వగుణప్రధానుడు. రాజ్యకార్యజ్ఞుఁడయ్యు భగవత్పరాయణుఁడు దండనాథుడయ్యు కర్మయోగరతుండు. మండలాధీశ్వరుండయ్యు చంద్రధర పదసేవామండనుఁడు. ప్రవిమల చారిత్రుఁడు. ధూర్తజనదూరుఁడు అతఁడు యతిరాజగు బసవరాజ. భూమణుసేవా పరతక పరిమితానందమంది యాతని మందిరమునకేగి విభూతిసమృద్ధుండును కింకరజన పరివృతుండును, బిల్వదూర్వాసనుండును, రుద్రాక్షమాలికా సహస్రభూషిత దేహుండును, నిరతరశివపూజాధరుఁడునగు యోసంపన్నుని యిష్టదైవతాసుప్రసన్నునిమున్నుగాంచి ముకుళితహస్తుఁడై, వినయ వినమిత గాత్రుఁడై మెల్లనవివరించి కైంకర్యముజేసి సమాధినొక్క మోల హెచ్చుభాషింపక యొదిగి యుండుటయు బసవఁడు యోగనిద్రమేల్కొని జగదేవుని వందనము లందుకొని కుశలప్రశ్నించి దండనాసనమిచ్చుటయు మన్నించి పనియడిగెను. అంత భక్తానురాగుడగు జగదేవుఁడు గురురాజగు బసవని యాంతర్య మెఱిఁగి భక్తాగ్రణీ! సర్వార్థసిద్ధులగు సిద్ధుకెరుగని రహస్యములున్నే! అయిన నదుత్తరమిచ్చుట నాకర్తవ్యము. తాన మనవి సేతు, గురుకటాక్షమున దేవరయనుజ్ఞనొంది దేవతార్చన సలుపనెంచి తమసన్నిధానమున నా తాత్పర్య మెఱిఁగింపవచ్చితిని. గురువులాజ్ఞ శిరసావహముకదా! ఈ సమారాధన నిర్విఘ్నముగా నిర్వహింప తమదే భారము. సర్వజంగమ సంయుక్తంబుగా దయచేసి నాయిచ్చునల్పార్చన సుముఖముగాగ్రహించి యీభక్తపాదరజము నుత్సహింప వేడుచున్నాను తమదర్శనమున మాపాపవేశములు పరిహారమగును. గురువులు మెట్టిన మందిరము సుపవిత్రమగును. మీరుత్రొక్కినధూళి సర్వాంగరక్షయగు. మీపాదోదకము సర్వవ్యాధి నివారణమగు తీర్థము. మీయు

చ్ఛిష్టములు మాపితరులకు సద్గతులు, ఆతిథ్యమంగీకరించి నాయాహ్వానము నాశీర్వాదింపుడను జగదేవునిదైవజ్ఞానకు సంతసించి భక్తప్రియత్వాహము గురుకార్యముకాన విభూతియుతముగు బెట్టుజగదేవుని పిలుపునకు సమ్మతించుటయు కనపిడగొని జగదేవుఁడు గృహాభిముఖుఁడయ్యెను. బసవఁడు యథాపూర్వముగా సమాధిలో ప్రవేశించెను. జంగమదేవరలు రుద్రజపముల మునిగిరి. జగదేవుఁడింటికేగి స్త్రీజనముల తాలించి భక్తజనసంతుష్టముగా గురుదేవర వచ్చు గావున యథాశక్తి వంటకములన సద్దచేయక వడ్డింపుమనుటయు వల్లెయని గృహదేవతలు తమపతనా చాతురికి బసవఁడు బహుమతించునట్లు యుక్తమొరసి వివిధరుచ్యములు, భక్ష్యభోజ్యముల మద్రడనపరిపాక శాకములు, రమ్యతరంబగు సన్నుతాన్న పాయసదధిదుగ్ధమాదిగల యెల్లపదార్థము, భోజనార్హ వస్తుసమితి వండివాడ్చితగ దొంతులు పేర్చియుంచిరి. అపరాహ్నమ్మతిరిగినది. వంటకములు చల్లారినవి. చనుబాలైన సొంటని బాలలు గోలుమనుచుండిరి. జంగమదేవతలెల్ల పిలుపందివచ్చియుండిరి పార్థివము చేయువారు. లింగాష్టకము చేయువారు. రుద్రజపము సల్పువారు. పంచాక్షరుల వల్లించువారు రుద్రసహస్రము జూచువారు. దేవతార్చనలు సల్పువారు. లింగాయతులందరు విచ్చేసిరి. దేవరలు చాలుటీర్చిరి. ఆరాధ్యులు సత్తులు చర్చించుచుండిరి. శివపూజాద్రవ్యములు సంసిద్ధమయ్యెను. బసవలింగము మాత్రము గానరాడయ్యె. అతిథులన్నాతురతై యుంటనుంట భావ్యముకాదని యెంచి జగదేవుఁడు లింగధారుల రావించి యాలస్యము బాపుట కర్పించి యవసర నైవేద్యముకావించెను. బసవడు తన పరిచారికవిస్రముచే తానచటకు రాకమున్న తామల కాత్మ్యగడిఁగి జగదేవు డాభ్యర్చకముగావించిన తెలంగొతెంగి సమగ్రాగ్రహాయత్తుఁడై యాలనింటికేబో నలిగిమెలగుచుండెను. జగదేవుడీయపరాధము గ్రహించి బసవని యనుసరించి తోడితేర మార్గముజో

చ్చెను జగదేవుని రాక బసవని కోపాగ్ని కింధనము వలె నగుటయు బసవడు మంటపే తొంటికున్నవల నున్న జేసి తనకడనున్న కింకరులతో 'శివవిశ్వాసఘాతుకుని మోముజూడరాదు' అంగపట్టము కట్టుడగత్యమైన యర్థము లవకాశించితము. అని జాగుగానక మృషాలింగారాధ్యా! నీవిపుడ శేలనేర్చితివి. నీవు శివగేహము బయులువెడలుము. నిరంతర శివసేవారతులును, అతులమహిమాన్వితులును, జంగమార్చనా సంగతులు నగు భక్తవర్యుల నార్యుల సత్కరింపమాని మూఢుల గ్రస్థాన మిచ్చిన నీమతము మాబోంట్లకు విమతమగుగాక సమ్మతమగునెట్లు? విహితవిధుహానీయుం బవశ్యాన్నమగుచు! కుతంత్రులు, మతస్వతంత్రులు, విమత పరతంత్రులు నగు నీబోంట్ల సమాదరము మాపట్ల సమాధానముకాదు. భక్తులనీవిధి తిరస్కరించుటకాక నీయుద్దేశ మేమికానోపు? అర్థండుకోటీరుశుద్ధ నిష్కళంకభక్తిప్రకారము సాధనలేని కర్మచండాలుల కెట్లవగాహనమగును? ఏకదైవతారాధ్యులలో విశేషజాతము లబ్బజాతము లుండునెట్లు, అచ్ఛిద్రమగు భక్తకోటికి ఛిద్రోపాసనము చెల్లునెట్లు! ఏకతరుజనితమగు శాఖ లన్యోన్యప్రాబల్యమున కంతఃకలహములు పడినట్లుండును. సముద్రాస్తతరంగములు రూపసంఘర్షమునకు దిగినట్లుండును క్షేత్రమున సస్యమే పునరుఃద్రోపులాడినట్లగు సంశయవ్యాదయులే పాపాత్ములు. వారికి ఆత్మవిశ్వాసమే లేదన్నచో గురుభక్తియు దురుకెట్లు? భక్తినిశ్చయము సూన్యమైన పరమార్థమెట్లు సువ్యక్తమగును? స్థానబలిమికాని తనబలిమి' కాదన్నచో; ఆత్మవినాశమును జడము సుశాశ్వత మగుచున్నది. అట్టిచో నేకేశ్వరారాధనమున కగత్యము కానరాదు. జగదేవా! పరపత్వము లేనివాడు భక్తుడెట్లగును? “భక్తిలేనిపూజ పత్రిజేటు” ఒక కథకలదు విను:

ఏలేశ్వర కేతయ్యకథ.

పూర్వము వేదబ్రాహ్మణ సామ్రాజ్యమని మిగుల వన్నెకెక్కిన శంఖపత్తనమగు పురంబున కేతయ్యయను శూద్రుఁడొకఁడు కాపురముండెను. అతఁడు శంభుభక్తులకెల్ల మిక్కి అతని సువ్రతంబు సన్న్యాసామాన్యము పుత్ర మిత్ర కళత్ర సగోత్రజనులను యింటనున్న బానిస పశు గోపాలురను, శునకమార్జాలమూద పెంపుఁడుమృగములకు తన గేహాన క్షేత్రమున కేక లింగపట్టాభిషేక మొనర్చెను. తానొకప్పుడైనఁ భవి, తప్పక చూడఁడు. మాటలాడఁడు అహీనుల నాత్మలోనైనఁ దలంపఁడు వారల నూష్యవాక్యముల కర్ణపుటములఁ జొరనీయఁడు అధములవేశ్మములఁ ద్రొక్కఁడు. ముట్టుకోఁడు. వారితో బేరమున కొనఁడు, అమ్మఁడు. వార పరిహిత జనులన్న ప్రేతివివరింపనేల ? వారిని నేల నడువనీయఁడు. కొందనిబుంటనీయఁడు. ఎదుటఁబోనీయఁడు. శిరసావహించి యల్లాయుముద్దుగా నాత్మవత్సములవోలె భుజమున వీపున వహించి మురియును. అట్లు భవినహాసంచార రహితుఁడు, భక్త్యారూఢమతియునై సత్కాలక్షేప మొనర్చు కేతయ్య పవిత్రచారిత్రము పాపకర్మకంటక మగుటయు నాఁడునాటి వైష్ణవనామములెంచి యెన్నినెగులుల బొగిలించినను, నిజమహత్త్వమున కేతయ్య తృణప్రాయములుగా నెంచి యవిలేనియట్లరే తొలఁగు భానుకీర్తనవలె కేతన ద్విగుణితభక్తియుక్తుఁడై శివావధూతయని ప్రబల విఖ్యాతిపరుఁడై యుండె అట్లుభవులా భక్తుని చిత్తం బెత్తెరంగునకైన మెత్త్రంబసమికి నుత్తలపడి యతనివిత్తుల గాదులంత గాల్పింప నుంచి పెకపడను చెపకుండ మళ్ళలో నేమివిత్తునో చూతముకాకని యా కులువలు గాములనుం జిమ్ములుపెట్టిరి. ఆయెడఁ గేతనాద్యుషా మోచుల మోన మెఱింగి కొట్టాణములు రగిలి సెగలెగయు, ధూమము మేఘములుగట్టి ధాన్యమంతిక ముసుగొట్ట, ధైర్యముపీడక, శౌర్యముబూనక తాగ్రహమ్మరక, పరులరమ్మనక, చిచ్చార్చబోలు కింకరుల శంకఁజేసి

నిర్భీతుఁడై యాజ్వలన జ్వాలలకొఱటఁబడి పరీక్షయాగ్నిముఖమున కాల
రుద్రునివలె భద్రుఁడై యుండి మడిసీరుపడిన యదుమత యాబుగ్గి ను
డిలో విత్తించుటయు దైవబలమున కేశయ్య కాసాయల ఫలసాయము
వర్ణనాతీతమగుటయు నీభక్తి విరాజితుని నీరాజనములు మంత్రాక్షతలు
గా భక్తవరులు తలదాల్చి 'ఆహా! ఏమిచోద్యము: పూర్వము శివబ్ర
హ్మయ్య మాన్యములు ధాన్యములు వేయకనే ఫలించెనని దీనికి ఇపుడు
కనులారఁగాంచిన యీచిత్రము పూర్వచారిత్రమును బలపఱచుచున్నది.
శివభక్తులెంతకు జాలరని, జంగమపుంగవులు కేశయ్యకీర్తి సంకీర్తనము
తో ప్రొద్దులుపుచ్చుచుండ విఫలప్రయత్నులగు విరోధివర్గమంత పరాభ
వమునకు సహింపక కేశయ్య నంతకైన వంచించి వైష్ణవాధిక్యతకు
లోకములో పట్టముగట్టుటకుగా ప్రబల ప్రయత్నములు చేయుచుండిరి.
వైష్ణవుల మూఢులని యాక్షేపించు కేశయ్య పశు భక్తి యెట్టిదో
పరీక్షింతము. అని నిశ్చయించి యొక చీకటిరాత్రి పశువులశాలలోఁ
జొరఁబడి, వానిని కట్రాళ్లువిప్పి, మెడత్రాళ్లు ద్రెంచి, సాలఁ దెరవించి
గ్రామముఁ దప్పించి నూత్నమార్గముఁ బట్టించి యెందేనిఁ జనిరి ప్రాణ
లింగములు తమ శాలలో నుండుచే పశువులెంత జిజ్ఞాసువులో నివశన
వ్రతమూనెను మొలచిడివి పచ్చికలనోనిల్పిరి పైరుపచ్చలకుఁ బ్రోలిరి.
కంటకములు నట్లు మొదవులాదరికేగ కకుంటువలె పదములదము కరా
లిగి మెలఁగుచు లింగదర్శనము లేక సీగముచుట్టుట వ్రతాభంగమని
యెంచి కుత్తుకబంటి జలమునఁ దిగమరల్చినను బ్రోదులఁ ద్రిప్పి. వాల
ము లెత్తి వెన్నువాలునువాల్చను ఇట్లేడహోరాత్రములు నోరెరుగని
కసవు మేయు పశువులయ్య వ్రతనిష్టను దాహాశనములుమాని నియతి
యూని యుంటచోరహృదయమున మునదయగదువార 'లయ్యారే!
పసిబూన్చువారే కాని, పాపము పంచుకొనువారెవ్వరు ? మనలయకృ
త్యమున నీసాధువులు నిత్యకృత్యములుమాని ప్రాత్యవాయము బూని

నని యీపశుహింసా దోషము మనకట్టైల ఘటింపకమానదు. ఈపాప
మొడిగట్టుకొంటి ఘనకార్యమని లోదలంచి యాపశువర్గమును లందవెడ
లించి యెప్పటిదారికిఁ జొప్పించుటయు రాహుముక్తచంద్రునివలె నవి
యిలుపాపించుటయుఁ గని సహజకోమలహృదయుఁడయ్యు, పరసంప
ర్క విముఖుఁడగుటచే కేతయ్య తనతువ్వాలు వైరికిఁ జిక్కి శైవ మిడివె
నని భ్రాంతించితివి యూరాకకు పరోక్షుఁడగుటయు పశువులు నిష్టాయ
త్తములన్నట్లు బారుగువారలు పులుద్రోసిన మూఁచెట్టుక కట్టుగట్టెను.
యజమానుని తాటస్థ్యము సహేతుకమని నిశ్చయించి నాలనున్న వత్స
ములు తమ తల్లులపరామృశించి చుటయు నుడిగెను; గోవులు లింగమూ
ర్తి పూజావులుదీపించి తద్దర్శనమునకు కన్నులనీరుగ్రక్కుచుండెను కేతయ్య
యిందలిసంకేతము గ్రహించి గోవులు నిర్దోషములని మన్నించి వానిని
మందఁ బెట్టుటయు వత్సములగాంచుటమాని యాగోవులభక్తి యుట్టిప
డ ప్రాణలింగమునకు ప్రదక్షిణములుగావించి, మోరలతో మేరలకుద్ధి
జేసి, లింగాతసున తమస్థవ్యదారలు వర్షించుటయుగాంచి కేతయ్య
మానుషభక్తికంటె, పశుభక్తి యెన్నిమడుంగులధికంచెనో కదా! ఇట్టి
సాధువుల భూంతరంగిక పారిభాష్యముఁ దప్పిదమాష్యమని వృథాబాధఁ
బెట్టితి! నాయఘము బాయుటెట్లని పశ్చాత్తాపముతో వానిని ప్రణ
మిల్లుటయుఁ జూపరకత్యానంద సంధాయకమయ్యెను. కుమతులు
కేతయ్య భక్తితాత్పర్యములకును, సమభావమునకును, భూతదయకును,
కరుణామతికిని మెచ్చుకొని తమయకార్యములకు నొచ్చుకొని యటపై
నాతని యాంతరంగిక శిష్యులైరి

సవరద నాచరయ్యకథ

త్రొల్లి శైవాచారసంపన్నంబని సన్నుతిగని ప్రఖ్యాతలింగారా
ధ్యులకావాసంబగు శివనేరను పట్టణరాజమొండు కలదు. అందు శైవ
భక్తాగ్రగణ్యుఁడై నిరంతర జంగమపూజావిరాజిత గేహరాజియై, విరా

జితలింగార్చనా తత్పరమతియు నాన్యేతరమతియునై నిష్టాగరిష్ఠుండని
పేరెన్నికఁగన్న నాచరయ్య దేవరప్రతివాది భయంకరుఁడై ప్రియవాది
మోదితుండై యనాదిలబ్ధ శివసేవాకృతపుణ్యుఁడై నాణ్యుఁడై, యసా
మాన్యుఁడై, మాన్యుఁడై వర్తిల్లుచుండును. అతని కాంత యుమాకాం
తసదృశ భక్తిసమాక్రాంత హృదయాంతరాళ భక్తసంపూజితనయు
శీల. ఒండు చాలాలగుటయు నాచరయ్య యామె లింగముగ్రహించి
యర్ధోదయగాలంబునఁ బ్రతిష్ఠాపించుటయు నావె కాంత వ్యత్యయము
న జంటశిశువు గంటయుఁ జేడియనుడువ విని నాచరయ్య చెవులకు ము
లుకులుగా పుత్రోత్సాహమునూని ‘వీనికి మున్నలింగము సంగ్రహిం
పఁబడమి వీఁడుపదహీనుఁడు. ఇచ్ఛిష్టముగావున దవ్వులనైపుఁడు. అంత్యీ
తుని మోముగాంచ మెంచరాని దోషముబ్బును. శరణోక్తసరణి నర్ధో
దయకాలంబునంద గురులింగసాంగత్యంబు సంభవింపదని నాచరయ్య
యా యఖిలభక్తలోకము విలోకింప తన తనయుని విసర్జించెనన వినియు
వేదోక్తసన్మార్గంబు విసర్జించి, భక్తులవిర్జించి, దుర్మార్గంబవలంబించి
పంచశరభంజను భక్తి మూలంబె సంగని తాత్రటమాలల సగ్రేసరులని
యాధ్యాత్మికులని, యారాధింప సభ్యమగునే పశుపాలపతియగు భర్గు
డుండగ పశుప్రాయులై యచిరభ్రంశంబునఁజేసి యాతన జీవులగు వారి
మాట నుడువనేల అతులిత శుద్ధ శైవాచార మర్మములు వంచనమ
తుల కేమి బోధపడును. ఇక్షుగార్ధభ మడుగులరుచి యెరుఁగునే పాల్లు
మెసవుఁగాక ! అంధుఁడు, పదార్ధమూఢుండు, లోకబాంధవుని యాది
త్యుని సర్వతమోసంహరుని, కర్మయోగుని దివ్యప్రభాసంపత్తి నెట్లుగాం
చనేర్చు, చేకిమాక పూర్ణిమాచంద్రు సత్కళానిరతి నెట్లు వాక్కు
వ్వఁగలు. బధిరుఁడు నాగస్వరమాకొనుటెట్లు ! కోతి రత్నపరీక్ష నెరుఁ
గునే ! కుక్క స్వర్గమునందునే ! ప్రాజ్ఞులకుగాక యజ్ఞులకు కాలకంధ
రుని కింకరుల ప్రాశస్త్యము తెల్లమగుటెట్లు ! ధరలో లింగనైష్ఠికత,

ముంజేతికంకణము, కరతలామలకము; ముంగొంగు బంగారము, ముంగిటపెన్నిధానము అట్టి సద్భక్తిమార్గము వదలి వదరుట ఖండశర్కర యుండగాదస తవుడు బొక్కుటయగు. శివసేవయను నిశితచంద్రహాసమునఁ బాపవల్లరుల ఛేదింప నుసాధ్యమగును. బందకత్తులబూనవచ్చునే చేరువనున్న కల్పతరువుమాని మిట్టపై రొట్టఁ జేబట్ట గిట్టునే! సంసారజలధి నుత్తరించు నోడవీడి భవజలధి కల్లోలమగు ప్లావముఁ గోరనగునే! రమణీయమగు రత్నరాజిఁ గోనాడి గాజుపెల్లల మూటఁగట్టనగునే! దొడ్డిలోని గామధేనువు మాని సంతలోని గొడ్డుఁ గొననగునే! మాంగళ్యము మాని దుష్టకర్మకలాపము జేయుటేల? 'తేనసహసంవసేత్' అను శ్రుత్యర్థ మప్రామాణ్యముకదా! శుద్ధగాంగోదక స్నానమున వాయసము విమలీరక్తము గాంచునే! నైజవక్రమగు శునకపుచ్ఛము గంధపుఁ గ్రోవినిఁ జుట్టఁ దిన్ననగునే! యుగములుగా జలధిలో నానినను కటికిరాలు కఱగి మెత్తబడునే! కామధేనువుపాలతోఁ బ్రోదిసేసినను వేములు తియ్యఁగాంచునే! మసిపుటము పెట్టిఁ మకిలిబోవునే! కట్టిస్వభావములు సులువుగా వదలుట దుర్లభము అట్లేయగుగాక పసిడినాగటఁ గసవుగట్టి చిక్కకుండ బెక్కుచాణ్డమున్నములకై విత్తులు వెదబెట్టునధమునిరీతి నారచనసార భూరుహములఁ గూల్చి చెముడుదొంకల పాతనగునే! పవిత్ర పీఠిహాశాస్త్ర మధ్యంబున నపవిత్ర మూత్ర పురీషముం జేసె తీర్థమని వేదకూద్రుని పగిది. మృడలింగపరాఙ్ముఖానేకాన్యదైవభజనంబులు తమ్ముఁలుగా లేల రాజరాజసఖపరాఙ్ముఖ ప్రజలు ఓటికడవలోని నీరములు నీడలేని ధారుణీరుహములు, జలలేని దిగుడుబావులు, యెన్నెత్తనిపైరు. అకలి యుడిగిన జీర్ణప్రాణములు, అనాధ్యాయములేని చదువులు; వెలుగులేని వెన్ను, త్ర్యక్షపరాఙ్ముఖుఁడై యజ్ఞమాచరించిన దక్షుఁడు శిరచ్ఛేదమందెను. 'కలధన్న మెల్ల ముందర జగన్నుత విప్రులకిచ్చి' అనిశపథము వహించిన పరశురాముఁ డేగతిఁ బొందెను. గురుహితోక్తుల నిత

సించి, నిర్దయుండైన 'బద్ధమైన హరుడైనఁ గాని వారిదైన వారిజాభవుం ... తిరుగఁ గానేరదు నాదుజిహ్వా' అన్నబలి వైష్ణవపూజామహాత్మ్యమెంతయు దెల్పెను॥ వేదరహస్యవేది, పృథివీ సురకోటికి అత్యాదరబుద్ధితో నిష్టార్థసత్కారమొనరించిన ఫలము, శంభుభక్తి సంపాదకుఁడైన యొక్కభక్తునకు బట్టుబిడుఁ జేసినఁగను తాదృశవైదికోక్తులకుఁ దప్పచరించుట సాహసముకదా! అని బహుభంగుల బసవఁడానతిచ్చిన జగదేవుఁ డశ్రుపూరిత నేత్రుండై, స్వగుణనిహ్నవపూర్వకముగా బద్ధాంజలిపుండై భక్తపరాయణుండై యిట్లు ప్రస్తుతించెను దేవా! కృతాపరాధిని, దైవవంచకుఁడను భక్తుల తిరస్కరించితిని. కర్మబంధుఁడను. కష్టుఁడ. ఖలుండను దుర్మదాంధతోపేతుఁడను, దుష్కృత్యములయుండను ప్రజ్ఞమాలిన యజ్ఞానపాతకుఁడను. శంకలేని యనాచారసంపన్నుఁడను, వేయేల? నేను సర్వాపరాధిని నాయొనరించిన పాపమెందును వినఁబడదు. ఈహీనకళేబరమునోర్లను ఈనీచప్రాణికిసహింపను. మొంఁడికబ్రతుకు మోయలేను. ఈపాపజీవనము గడుపలేను ఈప్రారబ్ధకర్మ మనుభవింపజాలను. ఈస్వయంకృతాపరాధము నోర్వలేను కావున గుర్వాజ్ఞయైనచో భవత్సన్నిధానమున నే ప్రాణముపరిత్యాగమొనర్చి శాశ్వతశర్వలోకసిద్ధినందెదను. అని దీనుఁడై పలుకుటయు బసవన్న భక్తానుమతియై యిట్లువక్కాణించెను శిష్యా! ఇంతసాహసమవివేకమనిపించుకొనును. వైగా ప్రాణహత్యాదోషమున శివద్రోహము వాటిల్లఁగదు అపరాధులకుపశ్చాత్తాపమే ప్రాయశ్చిత్తము. మరియు పిపీలికాది రుద్రపర్యంతము సకల చరాచరభూతకోటికి సృష్టిస్థితి సంహారకారకుఁడై, స్వయంభువగు నీశేశుఁడీ ప్రాణికోటికినిజమహాత్మ్యముప్రసాదించియుండుటచే నేత్పద్భక్తులువిరక్తులై జీవత్యక్తులగుట దైవపాతకమగుసదాగతియగు ప్రాజాపత్యమున దైవసంఘటనమునఁజేసిబహుళకార్యంకరములు తప్పనగు. అయుత్సవముల దైవకృముచేతార్థాది భక్తప్రతిష్ఠాపనమొనర్చుటకొకపురుషుఁ దుద్భవించియుం

డు. శైవరాజ్యమున ననంతారిష్టము లల్పకాలమున సంభవించుసూచన లున్నవి ఆకష్టములఁగడిదేర్ప, మతమును పునరుద్ధరింపు మహాత్ముఁడగ ల్యముఁగదా! అట్టిశోభన సంస్కారములు నీయందభావ్యములు. కావు న నిరాశఁజెందకుమని యూరడించెను. జగదేవునియందు వాత్సల్యముఁ జూప బసవఁడు శిష్యబృందము లుభృంగీకైవారలు జేయ, కింకరులు బిళ్వ దళ పూఁజనోసర్ప, దాసీజనము నాగపట్టముబట్ట, భటులుపట్టినత్రిశూ లములమోయ, జంగమ దేవరలు సంకునినదంబుసలుప, ఆరాధ్యులు'లమో రుద్రమన్యవ్యుడమే' యనునమోవాక్యము లుచ్చరింప జగదేవుని మందిరమునకు అతిథియై మంగళతూర్య సహితముగా నేతెంచుటయు భక్తపాదరజము జగదేవు డుద్వాజనీకృతపూర్వోత్సాహుఁడై గురుజంగ ములప్రాంగణమునవనిల్పి కుటుంబసహితముగానెదురేగి యతిథిసత్కార ములశాస్త్రసమ్మతముగా నెరపియోపినకొలది వివిధాన్నపానములు ల మృష్టిభోజనసంతృప్తులఁ జేసి భక్తాభీష్టిసంసిద్ధినికృతార్థుడయ్యె

మల్లయ్య మధువయ్య కథ.

బిజ్జలపురంబున శైవభక్తపరాయణులగు నిద్దఱు క్షుద్రసోదరు లుండిరి. పేదయయ్య యీశ్వరకృపాపారతంత్ర్యమునవారు నిత్యజంగమా ర్చనాథ్యులై బహుదినములగాంచుటకు వైష్ణవులగు నాయూరి విప్రులు వృథాసూయాపరవశులై వారినెవ్విధినైన బరిమార్పకృతనిశ్చయులై బిజ్జలునిసభఁజేరి రాజభూషణా! మాపాలపుట్టిన జెట్టలనేమందుము. ఈ పాషండమతగుల తిరస్కారములముంచు 'దిన దినగండము నూరేండ్లా యున్న' కదా! దురాచారసంపన్నులును, మతవిపన్నులును, రాజద్రో హులగు; తక్కిన శైవుల కేల, మల్లయ్యామధువయ్యలు, మాపాలిటిదూ తలుకదా! అని తేఁపోని నేరములనూరిపోయుటయు, సహజవిప్రపక్ష పాతియగు బిజ్జలుడదేయదనుగా వారిని రాజసభకీడ్పించి వారి నేత్రగోళం బులఁ ఖరికించెను. ఆనిష్కారణవంచనకు ప్రకృతియలిగి దేశారిష్టిముల

న్నియోత్కర్షను. అతివృష్టి యనావృష్టి యీతిబాధలుతరచయ్యె దోపిళ్లు హెచ్చెను. అగ్నిహోత్రభయముకలిగెను అర్భకులుమరణించిరి ఆమయములతిశయిల్లెను ఋతుభేదము సంఘటిల్లెను. కాటకములుకలిగెను బూటకములు ప్రబలెను ఈ దురంతముల బిజ్జలునియావత్ రాజ్యము సంక్షోభమందుచుండ వెరవెఱుఁగక నృపాలుఁడు రాజ్యవినాశమునకు బెంగగొని యుండెను శైవులీమతవంచకునిగతియెట్టిదని బసవని సహితముగా జగదేవునిదర్శించి ఆర్యా! మున్ను శైవసిద్ధాంతమురిత్తముగాదు. మల్లయ్యమధువయ్యలను-నిరుపమారాధ్యులను భూపుఁడొనర్చిన యపకార మీసర్వ విపన్మూలమైనది లోకమిదివరకుఁగాక భక్తలోకము, త్రిలోచన విలోకన మీవంచనసహించునె! భక్తసంత్రాణుఁడవు నీవయని పురిగొల్పుటయు శివప్రసన్నతచే రక్షణకర్తవ్యమూహించి, భక్తసమూహంబు నాహ్వానించి వారి యాశీర్వాదముల నంది బిజ్జలునిఁ బరిమార్చి సజ్జనుల రక్షించుటకభయహస్తమిచ్చి, దేవునెంచి, హస్తమునకరవాలమూని నిండుసభయను నెలకొని యార్తావనులగు వార్తావహుల సందేశములకు వందురు బిజ్జలునియెట్టయెదుట లయకాలరుద్రుని భాతి, భీతి దోప నిలిచి తత్ మస్తకమును తనకరవాలధారల ధునిమెను. సభికులెల్లరీ యపగ్ధమవగా హనగామిదండధరుఁడే ధరణీపాలుని పాలిట మృత్యువగుట తమకేగలియని మతిచెడి వెతపడి పికాపికలై పారిపోయిరి. మూఢులు ప్రాణాపాయంబని దిక్కెఱుంగక యథా యథలగుటయు శైవులువిజృంభించి రాజకులంబును ముట్టడించి తత్ బంధుసందోహంబును మిత్రవర్గంబును బరిమార్చిరి బిజ్జలరాజ్యమంతయు శైవశోపోపహతమగుటయు వైష్ణవాళి తమకు వేరుగతిలేమికివగచి బసవునిపాదముల శరణుజొచ్చి లింగధారులైన తనపూర్వారిష్టములఁ బాసి తరుణోపాయముగాంచిరి. మల్లయ్య మధువయ్యలకు పరదైవతము భక్తిపెంపున, పరమభక్తులకు జగదేవుడు, బసవ

మంత్రి, మహత్త్వమున బిజ్జలునివల్ల నష్టమైన దృష్టి పునఃప్రసాదిత మయ్యెను, ఇట్లు వైష్ణవరాజ్యసంహారకుఁడును, శైవమతసంపాదకుఁడు నైన జగదేవుని యపారభక్తికిచ్చ మెచ్చి కైలాసవిభుఁడు-బృందారక సేవ్యుఁడును, కింకరభజనానువర్తకుండును, షణ్మాతృకాసహితుండును, ఢుంఢివిఘ్నేశ్వరపరిసరుండును, గౌరీసమేతుండును, నందివాహనారూఢుండును, కుబేర విహితుండునై సాక్షాత్కరించి జగదేవుని సతానసహితముగా పుష్పక విమానారూఢుల గావించి వియన్మార్గంబున ననర్గళతుంబురని నాదంబులు చెలంగగ శాశ్వతసాయుజ్యపద పట్టభద్రునిఁ గావించెను. భూలోకమున బసవమంత్రి కొంతకాలము శైవసంఘసంస్కారముఁ గావించి, శైవదిగ్విజయ దశదిశల వెలయించి, యప్రతిమానశైవ నిష్ఠాప్రతిష్ఠప శిష్యవర్గముల కుపదేశించి యిక భూలోకమున పరమత భయమ్ము స్వప్నతుల్యమగుటచే నైహికంబుల విసర్జించి, యేకాంతవర్తియై, తృణజలసమృద్ధంబును, శైవక్షేత్రంబునగు బల్లణాపురీసంగమేశ్వరు ప్రాపుఁజేరి తనమంత్రబలమున నాయతిశక్తిని స్వాదీనముఁ జేసికొనునట్టి యీ బసవని శైవమునకు మెచ్చి సంగమేశ్వరుఁడు ప్రత్యక్షమై బసవని తనలో నైక్యమొనర్చి తాను నిజాంశ నొందెను ఇట్లు పరభక్తిసంయుక్తులైయైహిక శైవాచారసామ్రాజ్యమునకు బసవరాజప్రోత్సాహకుఁడును జగదేవుఁడు కారణకర్తయునై తమనిష్ఠాప్రపత్తులనిహమున భక్తిసామ్రాజ్యమునకును పరమున ముక్తిసామ్రాజ్యమునకును పట్టభద్రులయిరి ఈబసవపురాణము పఠించినవారికి భక్తిపదంబును, విన్నవారికి విభవంబును, చదివించినవారికి సకలసామ్రాజ్యములును, వ్రాయించినవారికి పాపనాశంబులును, నిత్యపారాయణులకు సాయుజ్యపదవియు గలుఁగును.

సర్వము సంపూర్ణము.

శ్రీ చింతామణిముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.